తుపాను

[సాంఘిక నవల]

అడివి బాపిరాజు

త్రివేణీ పబ్లిషర్సు
మచిలీపట్టణము

ప్రథమ ముద్రణ 1945
ద్వితీయ ముద్రణ 1955

[ఈ నవలలోని పాత్రలు కేవలం కల్పితం]

త్రివేణీ ముద్రణాలయము
మచిలీపట్టణము



అంకితము

శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావుగారికి

మంచిగంధం చెట్టు వోయీ
ఓ నేస్తకాడా
ముంచి తేల్చే పరిమళావృతుడా!

పసలపట్టీ చేరవచ్చును
మిసమిసలుగా వెలిగిపోతూ
మేలి సర్పము లెన్నో నీకడకూ
ఓ రామకోటీ
శిల్పపతులట కావ్యపతులంటా!

నీకు నాకూ పూర్వబంధము
నీకు నాకూ నేటి స్నేహము
నిత్య నిర్మల కాంతి పుంజమురా
ఓ రామకోటీ!
నీకు ఇది నా ప్రేమచిహ్నమురా

తుపాను

ప్రస్తావన

1

పూర్వకాలం వాళ్ళందరికి ప్రణయతత్త్వం ఏమి తెలియదని నా అనుమానం. ఏమీ తెలియ దని నా దృఢనమ్మకం.

పూర్వనాయికలు ప్రేమించారు. నాయకులకై విరహం పొందారు. మదనజ్వర తాపోపచారాలు చేయించుకున్నారు. లేత అరటాకు విసనకర్రలు, చిగురుటాకు పాన్పులు.

'ఆ మన్మథాకారుని చూడలేని కన్నులు గాజుకన్నులు' అనుకున్నారు.

అలాగే ఏమేమో లాంఛనాలలో మునిగిపోయేవారు. వాళ్ళ ప్రేమ గ్రుడ్డి పట్టు ప్రేమ. ఒక మనిషిని ప్రేమించడం అంటే వానితో దాంపత్యసౌఖ్యం అనుభవించాలన్న ఆశేనా? పక్కన వాళ్ళంతా అన్నలూ, తమ్ముళ్ళూనా?

అంతే!

కాని యీ రోజుల్లో నాబోటి యువకులకు 'విస్తృత ప్రణయతత్త్వం' ఉన్నది. ఆనాటి యువతీ చరిత్రలాగా ఈనాటి యువతీ చరిత్ర అస్పష్టం కాలేదు.

నా బోటి చదువుకున్న, నవయువ్వనంలో ఉన్న యువకులూ కొందరం కలసి మా భాషలో ఉండే ప్రేమ తత్త్వాన్ని తెలుసుకోడానికి ప్రయత్నిద్దాం అని ఆలోచించాము. పూర్వకాలంలో స్త్రీ పురుషులలో ఉండే సంబంధం రసస్వరూపంలో ఆలోచించారు గాని మానవజాతిలో ఉండే ప్రేమను సూక్ష్మంగా ఆలోచించలేదు. ప్రేమ, ప్రణయం అనే పదాల్లో ప్రేమకన్న ప్రణయానికి ధ్వని సంబంధం కనపడడంచేత, 'ప్రణయం' అనే మాటే మేమంతా వాడుకున్నాం. ప్రేమ అనే పదం 'తేనె' ఉన్నట్లుగా ఉంటుంది; పెళ్ళికి దాన్ని తోసేశాము. ప్రణయానికి మేము చెప్పుకొన్న అర్థం విచిత్రం, అనన్యం, అత్యంతక్లిష్టం, అస్పష్టం, ఆశ్చర్యకరం.

2

నా ప్రణయ వస్త్రములోని అల్లిక జంటపోగులలో, నాలుగు పోగుల్లో, రంగురంగుల మేలువాటపు ఇంద్రచాపాల కలయికలలో ఉండిపోతున్నాయి.

నేను నలుగురిని ప్రేమిస్తున్నా, కాదు ప్రణయిస్తున్నా, నలుగుర్నీ. శ్రావ్యమైన కంఠం కలిగినది ఒకరు, మంచి రూపం కలిగినది ఒకరు, మాటలపోగు ఒకరు, మౌనం కలిగింది ఒకరు.

నిశాపతిరావు పేరుమాత్రం సార్థకంచేసుకోలేదు. వట్టి నిశాచరావు అనవచ్చును. నల్లగా, సన్నగా, పొడుగ్గా ఉంటాడు. తెల్లని కళ్ళు, నవ్వితే తెల్లని పళ్ళు తప్ప చంద్రుని పోలిక అతనిలో ఎక్కడా లేదు. కాని అతని కంఠంలోమాత్రం ఉంది చూశారూ, మహాసముద్రగంభీరతను మథించి తెచ్చిన వెన్నలాంటిది. మనిషిని చూస్తే చీకట్లు కమ్ముతాయి, గొంతుక విప్పితే కువలయాలు విచ్చుతాయి. ఆ ప్రకాశంలో అతడూ కలిసిపోతాడు.

'నీ చేతులూ కడుక్కుని 'స్వానింకు బాటిల్సు' నింపి వర్తకం చేసుకోవచ్చు. నా తెల్లని చీర యిలా అంటకు, చీర నల్లబడిపోతుంది' అనేదాన్ని. ఇలా యేడిపిస్తూంటే అతనికి కళ్లనీళ్ల పర్యంతమూ అయ్యేవి. అతన్ని యేడిపించుకు తినటంలో ఇంతైనా జాలి కలిగేదికాదు నాకు.

అతను గొంతుక విప్పాడా ప్రవహించేది ఒక గాన పరిమళం; మధురాతి మధురమైన మధువు; ఉత్సాహ కోలాహలం యేరుచేసుకుని పరవళ్ళుతొక్కే మహానది. ఆ నాగస్వరం యెదుట ఊగే పన్నగిని నేను. సుడిగుండాలలో పడి కరిగిపోయిన చిన్న వాగును! అతని గొంతుక సమ్మోహనాస్త్రం! దానిలో ఏదో తెలియని బాధ ఉండేది.

ఆ గొంతుకలో ఏ రాగమో, ఏ పాటో ఆలాపిస్తూ, చైతన్యరహితురాలనైన నన్ను అతను ఏమిచేసినా, దేహమూ, మానమూ, ప్రాణమూ అర్పించి ఉండేదాన్ని. ఆ గాన దావానలం ముందర నా గర్వం కరగిపోయి, నా రసజ్ఞత, నా హృదయము బయటికి స్రవించి ఆ మంటల్లో పడి బుగ్గైపోవలసిందే.

ఇంత మహాశక్తి అతనికి ఉన్నా, అతనిలో ఒక పెద్ద లోటు ఉన్నది. నిశాపతిరావు పౌరుషంలో మార్దవంలేదు. అతనికి స్త్రీలు భోగవస్తువులుమాత్రం అనుకుంటాడు. 'ఎలాంటి కౌశల్యము కలిగిన స్త్రీ అయినా, ఎలాంటి విజ్ఞానవతి అయినా, ఎంతటి విద్యావంతురాలైనా, అలాంటి స్త్రీ మరింత ఉత్తమమైన భోగవస్తువుగామాత్రమే అవుతుంది' అని అతని వాదన. ఇట్టి తుచ్ఛ పశుత్వభావం కలిగి ఉండడంచేతనే, పురుషుడైన నిశాపతికన్న, గానమూర్తియైన నిశాపతికన్న నగమెరుక. స్త్రీని ముట్టుకుని గొంతుక యెత్తలేడు. గొంతుక సారించి స్త్రీని ముట్టుకోలేడు. స్త్రీ స్పర్శమాత్రాన అతను పశువైపోతాడు. ఒళ్లు వణకిపోతుంది. మధుపానమత్తునిలా కళ్లు కెంపులెక్కి తూలిపోతాడు. కొంకర్లుపోయే అతని వేళ్లు వనితావక్షాలపైకి, ఊరువులపైకి వాలిపోతాయి.

అతని గొంతుక అంటే వెర్రి మోహంలో పడతాను. అతని గొంతుక ఆగిన మరుక్షణంలో నిండు మెలకువ వస్తుంది.

నిర్వచింపలేని అతని మధురగంభీర కంఠంనుండి స్వరమధుప్రవాహాలు ప్రవహింపచేస్తూ అతను ఆక్రమించివస్తే కిక్కురుమనకుండా సర్వార్పణచేసి ఉండేదాన్ని. సంగీతం పాడకుండా గాఢకాంక్షతో అతడు నన్ను ముట్టుకునేటప్పటికి అతని గొంతుక కొడిగట్టిన దీపంలా తుస్సున ఆరిపోయేది. అప్పుడు అతన్ని

చూచి నా కళ్ళు కెంపులెక్కేవి. అతను కుంగి వణికిపోయేవాడు. అందుచేత మే మిద్దరం ఒకళ్ళొకళ్ళం గౌరవించుకుంటూ దూరదూరంగా ఉంటూంటాము.

3

కల్పమూర్తి సింహంలాంటి మనిషి. అతని వక్షం విశాలమైనది. అతని భుజస్కంధం దిమ్మెలాంటిది. అతని మెడ పోతపోసిన కంచు. బలం మూర్తి కట్టి, కోట్లకొలది వానలకు తడిసి, నునుపెక్కిన రాతిబండల్లాగ బిరిగిపోయిన చేతులూ కాళ్ళూ! వీనికి తగిన ఉన్నత శరీరము. తీరైన ముఖము. కల్పమూర్తి గ్రీకు అపోలోను మించిన సౌందర్యమూర్తి.

కాని కల్పమూర్తి తన మెదడును క్రిందటి జన్మలో మరచిపోయి వచ్చాడు. చెప్పింది త్వరగా అర్థంచేసుకోలేడు. అర్థంచేసుకున్నది అతికించలేడు. అతుకు లేని అతని భావాలు అతన్నే కంగారు పెడతవి.

తండ్రి కావలసినంత సంపాదించి యిచ్చాడు. బంగారానికి ఏమీ కొదువ లేదు. ప్రయివేటు మాష్టర్ల కష్టఫలితంగా అయిదవ ఫారంవరకూ యీడ్చుకు వచ్చాడు. స్కూలుఫైనలు పరీక్షకి ఎంత గొప్పవారి అభిమానమున్నా సున్నలకి మార్కులు కలిపి అతన్ని పైకి ఎట్లా నెట్టగలరు? అంతటితో చదువు చాలించాడు.

అతని హృదయం నవనీతం. కల్పమూర్తి ఒకళ్ళకి రవగింజంతైనా కష్టం కలిగించలేడు. పెద్ద డేనుకుక్కలా నా చెరకొంగుల వెనకనే తిరుగుతూంటాడు. ఆ విశ్వాసము, ఆ భక్తి, ఆ వెట్టిపూజ ప్రపంచ శిఖరితమైన అతని మూర్తి, అతని భాగ్యమూ చూసి, ఇంకో స్త్రీ అయితే, అతనికి దాసానుదాసులు కావలసిందే. సమంగా కోలగా ఉన్న అతని ముఖం చూస్తాను. విశాలమైన ఫాలము, విస్తృతాలైన నేత్రాలు, విపంచిరూపంగా ఉన్న నాసిక, పిల్లయి పగడాలు చేర్చుకున్న పెదవులు, వియద్గంగావికసిత హేమపద్మముకుళంలాంటి చిబుకము, బంగారపు అతని ఒళ్ళు, అకల్మష హృదయం ప్రతిఫలించే అతని నవ్వూ చూస్తూ ముచ్చటపడిపోతాను. ఒక్క నిమిషం అతను లేకపోతే నాకు తోచదు. అంతే!

దృఢమైన తన బాహువులతో అతను నన్ను హత్తుకుంటాడనే ఊహ నాకు కంపరం పుట్టిస్తుంది. నా పెదవులను అతని చక్కని పెదవులతో, తనివితో తాకడం అనే ఊహ నన్ను కుంగచేస్తుంది. అతన్ని నా పురుషుడిగా నా భర్తగా భావించుకోలేను. అతను నా రసజ్ఞతకు ఆలంబమైన ఒక వస్తువు మాత్రము.

మోటారు బాగా నడపగలడు. టెన్నిసులో యోధుడు. కుస్తీలో అందెవేసిన చెయ్యి. ప్రయాణాల్లో పెట్టెలు ఖాళీచెయ్యడం, టిక్కెట్లు తెప్పించడం, సర్వసౌకర్యాలను సమకూర్చడం అతనికి ఉగ్గుబాలవిద్య. ఎంత కొత్తవాళ్ళయినా అతనికి భయంలేదు. వాళ్ళతో అతడు బాగా స్నేహం చేయగలడు. రైల్వే ట్రాఫిక్ మానేజర్లు, స్టేషనుమాష్టర్లు, రైల్వే ఇంజనీర్లు, కలెక్టర్లు,

పోలీసు సూపరింటెండెంట్లు, డిప్యూటీ సూపరింటెండెంట్లు, ఎక్సైజు అసిస్టెంటు కమీషనర్లు, యినస్పెక్టర్లు – యీ జాబితాకు అంతులేదు——అతని స్నేహితులు.

తన ప్రేమ ప్రణయాన్ని నాకు తెల్పడంలో నిశాపతికీ కల్పమూర్తికీ చాలా తేడా వుంది. 'నీ అందం ఓ లక్ష గులాబీలపోగు హేమసుందరీదేవీ! నీ కళ్లలోని గాఢపుదమ్మి నా కంఠంలోని అతిగభీరాలను గానమధువుతో అంచులంటా నింపగలదు, మోహనమూర్తీ!' అంటాడు నిశాపతి.

'హేమా! నా సర్వస్వమూ నీది. సౌందర్యానికి నిగ్గులుదిద్దే దేవతాస్త్రీలు నీముందర వికారంగా వుంటారు. మా అమ్మ నిన్ను ఎప్పుడు కోడలుగా వస్తావో అని కలవరిస్తోంది. ఈ కాలంలో చదువుల తేడాలు పరిగణించవలసిన అవసరం...అవసరం...లేదని నా మనవి. అది నిజం కాదూ? కాదూ!' అని అతి విశ్వాసపూరితమైన వృషభనయనాలతో నా పాదాలు స్పృశిస్తూ మోకరిల్లుతాడు కల్పమూర్తి.

4

కల్పమూర్తి నీడలా వస్తాడు తీర్థమిత్రుడు. తీర్థమిత్రుడు కర్పూర శలాకలాంటివాడు. ఆడదాని సౌందర్య మాతనిది. కప్ప కన్నన్‌బాల కళ్ళలా నవ్వుతాయి; కాంచనమాల కళ్ళలా కాంతిస్తవి; పుష్పవల్లి కళ్ళలా పులకరాల పూజలు సమర్పిస్తవి. ఎప్పుడూ నవ్వుతూంటాయి. ఉంగరాల అలకలు తేలు జుట్టూ, చిన్న ఫాలమూ, గుండ్రని మోమూ ఎప్పుడూ నవ్వుతూనే ఉంటవి. సన్నపైన ముక్కు, కాయ శరీరము, ఉజ్జ్వల శ్యామలచ్ఛాయ స్పష్టత తాల్చిన మూర్తి. మిట్టమధ్యాహ్నపు లేతరావి చిగురులా ఉంటాడు. పొట్టివాడు.

తీర్థమిత్రునితో నడిచివస్తుంది సంతోషదేవత. విషాదంలో కూలిపోయిన వారుకూడా అతడు వచ్చేటప్పటికి సంతోషాకాశంలో తేలిపోతారు. అతని అడుగుల చప్పుడు వినేటప్పటికి నా హృదయంలో సంతోషరాగాలు ఉద్భవిస్తాయి. నా పని ఇంతైనా నన్ను చేసుకోనివ్వడు. అతడు సమీపంలో ఉంటే తోచకపోవటమనేది దగ్గఱకురాదు. ఎన్ని గంటలయినా గణగణ మాటలాడుతాడు. అతనికి ఒక్క విషయమూ తెలియగు, తెలియని విషయమూ లేదు. అతడు ఏ పుస్తకమూ చదవడు, అన్ని పుస్తకాలూ చదివినట్లు కనపడతాడు. అతడు ఏ పత్రికా చూడడు, పత్రికలలోని వార్తలన్నీ చెపుతాడు.

తీర్థమిత్రుడు సంగీత పాటకుడు కాడు. అయినా తియ్యగా పాడగలడు. తనపాటల్ని తాను హార్మోనియం మీద వాయించగలడు. వాయించుకుంటూ పాడగలడుగాని అతని గొంతుకలో లోతులు లేవు. రాసుకున్న పది నిమిషాలవరకు మాత్రం సువాసనవేసే అత్తరులాంటిది అతని గొంతుక.

'ఆడమ్మాయి' వలె మాట్లాడుతాడు, 'ఆడమ్మాయి' లా నడుస్తాడు. మామూలు మాటల్లోకూడా అతని గొంతుక ఆడగొంతుకే. స్త్రీ సహజమైన

జాగ్రతతో అలంకరించుకుంటాడు. 'క్రీజులు' 'పాదప్లు' 'సెంట్లు' వాసనలోకంలో నాతో సమానమైన చెయ్యి. సిల్కులలా మెరిసి, సిల్కులలో వేలుతాడు.

కల్పమూర్తితో సమానమైన చెయ్యి టెన్నిసులో. బేస్ లైన్ ఆటలో ఇతన్ని మించినవారు లేరు. 'చాపెంగ్'లో 'హాఫ్‌వాలీ'లో మహా మాంత్రికుడు. మా స్నేహితులు చాలామంది ఇతని ఆటని 'జిడ్డు ఆట' అంటారు. గంటలకొద్దీ, సునాయాసంగా, షట్టు చెమటతో సుంతయినా తడవకుండా టెన్నిస్ ఆడగలడు. తాను 'పాయింటు' తియ్యలేడు. ఇతర్లని తీసుకోనివ్వడు. ఇతన్ని నెగ్గాలంటే 'స్మాష్' తోటి, 'నెట్ డ్రాప్'లలోటి నెగ్గవలసిందే. ఒక్క కల్పమూర్తి తప్ప ఇతన్ని టెన్నిసులో గెల్చేవా రెవ్వరూ లేరు.

తీర్థమిత్రుడు కవిగాదు. కాని కవిత్వంలాంటి పాటలు అప్పటి కప్పుడు కల్పించి పాడుతూంటాడు. వీళ్ళ పాటల్లోంచి ఓ పాదం, వాళ్ళ పాటల్లోంచి ఓ పాదం కలేసి విచిత్రమైన రుచులు అందిస్తూంటాడు. ఎవరైనా అతనికి కొత్తలేదు. ఏలాంటి వాళ్ళతోనైనా నిమిషంలో స్నేహం చెయ్యగలడు.

5

ఇంక, త్యాగతి శర్వరీ భూషణుడు కురూపి కాడు, అందమైన వాడూ కాడు.

ఆలోచిస్తే అన్నీ అందమైన రేఖలే, అన్నీ చక్కని వర్తులాలే. వైలక్షణ్యమైన విచిత్రమూర్తిత్వము అతని శరీర సౌష్ఠవములో ఉన్నది. అతన్ని మరవలేము. అతన్ని 'త్యాగతి' అని మాత్రం పిలుచుకుంటాము.

నవ్వడు. నవ్వుకన్న విలాసమయిన దేదో అతని పెదవుల్లో నాట్యమాడుతూంటుంది. అతని ఫాలాన అతిగభీరకాసార నిశ్చలత గోచరిస్తుంది. అతని మూర్తిలో ఏవో భావాలూ, ఏదో తీక్ష్ణత, ఏమో నమ్రత ప్రత్యక్షమవుతూ ఉంటవి.

అతనికళ్లు చిన్నవీకావు పెద్దవీకావు; కనుబొమ్మలకు దిగువుగా లోతుగా ఉంటవి. అయినా వాటి మూర్తిమాత్రం అతి అందమైన తామరపువ్వు రేకలు. కనురెప్ప వెంట్రుకలు చాలా పొడుగు. కళ్ళల్లోని నీలిపాపలు స్పష్టమైన వర్ణము కలవి. ఆ కంటిపాపల్లో ఏవో వెలుగులు ఎప్పుడూ నాట్యమాడుతూంటవి. ఆ కళ్ళసుందర ఎవ్వరూ అబద్ధాలు చెప్పలేరు. అసత్యాలు ఆలోచింపలేరు. ఆతని చూపులయెదుట నా హృదయం నగ్నమూర్తి అయిపోతూంటుంది.

త్యాగతి ఎప్పుడూ మాట్లాడడు. మాట్లాడాడా రెండు ఎత్తైన కొండల మధ్యనుంచి ప్రవహించే మహానదుల గంభీరధ్వనిలా ఉంటుంది. రాత్రి పన్నెండు గంటలకు నిశ్శబ్దంలో వినపడే సముద్రఘోషలా ఉంటుంది. 'సెల్లో' వాద్యం మందరం తీగలా ఉంటుంది. ఏ సంభాషణలోనన్నా అతను ఒక్కమాట చెప్పితే ఇకెవ్వరూ జవాబు చెప్పలేరు. అందరు నిరుత్తరులైపోవలసిందే. త్యాగతి అంటే నాకు భయం, భక్తీకూడాను.

త్యాగపతి ప్రసిద్ధుడైన ఉద్యోగస్థుడు కాడు. కాని గొప్ప శిల్పి చిత్రకారుడు. నాకూ, అతనికీ ఆర్టిస్టులలో ప్రథమ పరిచయం కలిగింది. అతని మాటలలోని మృదుత్వం, కళాత్మకమైన శక్తి నన్నాకర్షించింది. మా పరిచయం గాఢమై స్నేహంగా పరిణమించింది. సూర్యుడన్నా కాలం విషయంలో అశ్రద్ధగా ఉంటాడేమో కాని త్యాగపతి రోజూ సరిగా సాయంత్రం అయిదు గంటలకి మా యింటికి వచ్చేవాడు.

త్యాగపతికి ముప్పది సంవత్సరములు వయస్సు ఉంటుంది. ఖద్దరు తప్ప యితరవస్తులు ఎప్పుడూ ధరించడు. ఆ దుస్తులు ఎప్పుడూ అందంగా కుట్టబడి ఉంటవి. అవి ఎంతో శుభ్రముగా ఉంటవి. త్యాగపతి ఎప్పుడూ ఏదో అతి సున్నితమైన సువాసనాద్రవ్యాన్ని ఉపయోగిస్తాడు. వేసవికాలంలో వట్టివేళ్ళ అత్తరు, వానాకాలంలో మల్లె అత్తరు, శరత్కాలంలో కేతకి, శీతాకాలంలో హెన్నా. వసంతంలో గులాబి అత్తరు వాడేవాడు. చక్కని ఏనుగుతల చెక్కిన పొన్నుకర్ర అతని చేతిలో ఎప్పుడూ ఉంటుంది.

త్యాగతికి నా రహస్యాలన్నీ చెప్పబుద్ధివేస్తుంది; కాని ఏమీ చెప్పలేను. నా జీవితంలో ఎప్పుడైనా ఏ ఉపద్రవమయినా సంభవిస్తే త్యాగతి పట్టుకొమ్మ కాగలడనే నమ్మకం నా హృదయాన్నావరించి ఉంటుంది. ఎందుకమ్మా నీకీ ధైర్యం అంటే అందుకు జవాబు చెప్పలేను.

6

ఈ నలుగురు స్నేహితులు కొంచెం హెచ్చుతగ్గుగా రోజూ మా యింటికి చేరుతూ ఉంటారు. అయిదుగురం కలసి సినిమాలకి పోతూ ఉంటాము. లేదా మా కారుమీదో కల్పమూర్తి కారుమీదో మనోహర ప్రకృతి నాట్యప్రదేశాలకి విహారార్థము వెడుతూంటాము.

ఆ రోజు 'గార్బో' నర్తకి నటించిన 'క్వీన్ క్రిష్టినా' చిత్రాన్ని చూస్తున్నాం. ఇద్దరు ఇటు, ఇద్దరు అటు, మధ్య నేను.

నా కుడివేపున కల్పమూర్తి. ఎడమవేపున తీర్థమిత్రుడు. కల్పమూర్తి ప్రక్కన నిశాపతి ఉన్నాడు. తీర్థమిత్రుని ప్రక్కన త్యాగతి ఉన్నాడు. మంచు తెరలమధ్య హోటలులో చిక్కుపడిపోయిన క్రిష్టినారాణి అఖండ ప్రణయ సముద్రంలో పడిపోయింది. ఆ ప్రణయంయొక్క విచిత్రస్థితి అభినయించదగినది ఒక్క గార్బోయే! ఆమె ప్రణయం చూచి, తీర్థమిత్రుని రక్తం ఉప్పొంగిపోయింది. తీర్థమిత్రుడు నా ఎడంచెవి దగ్గర పెదవిపెట్టి అన్నాడు:

'దేవీ! మా జీవితానికి మహారాజ్ఞివి. లక్ష్మిని హృదయంలో మాత్రమే ధరియించాడు విష్ణువు. శివుడు పార్వతిని అర్ధదేహంలో దాచుకున్నాడు. తన సరస్వతిని బ్రహ్మ నాలుకమీదమాత్రమే నాట్యమాడిస్తున్నాడు. కాని నిన్ను నేను నా జీవిత సర్వస్వము నింపుకొని పులకరించి భువనాలునిండి పోతాను.'

'పిచ్చిమాటలు మాట్లాడక చిత్రం సరిగా చూడనయ్యా' అని విసుగుగా అన్నాను.

తీర్థమిత్రుడు మళ్ళీ నా చెవులో:

'ఎన్నాళ్ళిల్లాగ ఒంటిగా ఉంటావు? రాణీ క్రిస్టినాకూడా, తనకూ తన జీవితానికీ ఏమీ అడ్డం రానివ్వలేదు. చూశావా?'

'స్స'

ఇంక కొంత సేపటికి కల్పమూర్తి మెల్లిగా నా చెయ్యి పట్టుకున్నాడు:

'ఎంత మెత్తగా, నున్నగా ఉంది! ఎంత అందంగా ఉంది!' అన్నాడాతడు.

'మూర్తీ! మీరెవ్వరూ నన్ను కథ చూడనివ్వరేమిటి?'

నా హస్తతలం అతని ఎడంచేతులో ఒక్క నిమేషం ఇమిడిపోయింది.

ప్రణయ కల్పనలు, కాంక్షాపూరిత అస్పష్ట వాక్యాలు, నిగూఢతా నిబిడమైన వ్యంగ్య కలాపాలు, ఘంటానుఘంటాలుగా నన్ను ముంచివేయగా నిశాపతి కొంత నవ్వుకున్నా నాపక్క కూర్చున్నాడు.

'నువ్వెవరవు? మహాగాయకుని గాఢరాగాలా? నా గొంతుకలో మిన్నేరురవ్వ బంగారు ఝుంకృతులతో ప్రవహించి పోనివ్వు గానీ; నా హృదయంలోని మూర్ఛనల తాళాలకు ధిమి ధిమికిత నృత్యం సలుపనివ్వు గానీ.'

'క్రిష్టినా చూచి అందరికీ మతిపోయినట్టుంది' అన్నాను నెమ్మదిగా. కాని సౌష్టవములై, మేలిమి బంగారుఛాయలలో మిలమిలలాడుతూ ఉన్న వక్షోజాల వెనక దాగిఉన్న నా యువతీ హృదయం నిర్వచింపలేని ఆనందంతో వివశత్వం పొందింది.

ఎవరి ఇళ్ళకడ వారిని దింపి, నేనూ త్యాగతీ మాయింటికి చేరుకున్నాం. కారును షెడ్డులో పెట్టి ఇద్దరం యింట్లోకి వచ్చాం. సిగరెట్టుతీసి వెలిగించి పొగ వదులుతూ నాపక్క మానాలంకారుడై నడిచి వస్తూన్న శర్వరీభూషణుని చూడగానే, నా మెదడులోని మత్తులు పటాపంచలైనాయి. ఆటలాడి అలసట పడిన చిన్నశిశువునైపోయాను.

ఉస్సురని నిట్టూర్పు అప్రయత్నంగా నా హృదయంలోనుంచి వచ్చింది. కొంచెం తూలి ముందుకు పడబోయాను. తల్లిచెయ్యిలాంటి చేతిని నావీపున ఆనించినాడు త్యాగతి.

'హేమా! క్రిష్టినాకథ ఎవరికైనా తలక్రిందులు చేస్తుంది. కొంచెం పళ్ళరసం తాగి ఏ ఆలోచనా లేకుండా పడుకొని నిద్రపో. సుడిగుండంలో దూకడం మొదట్లో ఆటగానే ఉంటుంది.'

నాకేదో భయంవేసింది. త్యాగతి భుజంమీద చెయ్యివేసి ఒక నిమిషం కదలకుండా నుంచున్నాను.

త్యాగతి మౌనమే అత్యంత శమనమయింది.

ఇంట్లోకి వెళ్ళగానే సాత్కుడి బత్తాయిపండ్లు కోసి, రసం పిండి, వడబోసి, అందులో 'ద్రాక్షాసవం' అరఔన్సు వేసి త్రాగమని నా చేతికిచ్చాడు

త్యాగతి. నాకు కొంచెం గర్వం వచ్చింది. మనస్సును ఏదో నిర్వచింపలేని ఆనందమూ ఆవరించింది.

'నేను బట్టలు మార్చుకువస్తాను, పదినిమిషాలు ఉండవూ?' అని అంటూ లోపలికి పరుగెత్తాను.

నేను బట్టలు తొడిగి వచ్చేటప్పటికి నీలి పచ్చని ఎలక్ట్రిక్ దీపపు వెల్తురులో హాలులో పడమటిగోడకి వేళ్ళాడుతూన్న, తాను రచించిన నా చిత్రాన్ని చూస్తూ నిల్చుని ఉన్నాడు. తెల్లటి పట్టులాగున్నూ, మోకాళ్ళవరకు జీరాడుతూ ఉన్న తెల్లటి పట్టుచొక్కా తొడుక్కుని, తెల్లటి వల్లెతో గుమ్మందగ్గర నుంచుని అతన్ని చూస్తూన్నాను.

'ఆ డ్రెస్సు నీకందం అలా ధరించి వచ్చావు?'

నేను రావడం అతనికి తెలియదనే అనుకున్నాను. నాకు ఆశ్చర్యం వేసింది.

'ఇది పంజాబీ డ్రెస్సు.'

'పంజాబీ స్త్రీలకే పంజాబీ డ్రెస్సు అందం.'

'ఒకరికి అందమైనది ఇంకొకరికి అందం కాకూడదా?'

'అందం అనేది వస్తుసంబంధాన్ని బట్టి ఉంటుంది.'

'ఆ సంబంధమే మనమూ చూపించకూడదా?'

'అన్ని సంబంధాలు మనము చూపించగలమా? వాతావరణం?'

'మధ్యాహ్న భోజనానికి వస్తావన్నాను తెలుసునా?'

'మంచిది' అని అక్కడఉన్న ఓ సోఫామీద కూర్చున్నాడు. సిగరెట్టు ఆష్ట్రేలో ఆర్పివేశాడు.

7

ఆ మర్నాడు, త్యాగతితప్ప మేమంతా టెన్నిస్ ఆడుకుంటున్నాము. కల్పమూర్తి, నేనూ ఓపక్కని ఉన్నాం. నిశాపతీ, తీర్థమిత్రుడూ ఓపక్కని ఉన్నారు. చెట్టుక్రింద క్యాంపు కుర్చీమీద కూర్చొని చెట్లఆకులు చూస్తూ త్యాగతి ఏలోకాల్లోనో విహారంచేస్తున్నాడు. అతనివి చూచీచూడని చూపులు. నిశాపతి కళ్ళతో నన్ను కబళిస్తున్నాడు. కల్పమూర్తి అక్షులతో అర్చిస్తున్నాడు. తీర్థమిత్రుని దృష్టులు నా నిర్మల సౌందర్యస్నాతాలై సానందమత్తత తేలుస్తున్నవి. త్యాగతి చూపులో ఏమీ గోచరించడం లేదు. అవి అపహాస్యం చేస్తున్నవో, అత్యంత పరవశత్వం చెందుతున్నవో!

టెన్నిస్ అయాక అందరం వచ్చి త్యాగతిపక్కనే కుర్చీలమీద చతికిలబడ్డాం. మా సేవకుడు అందరికీ పానీయాలు తెచ్చి అందించాడు.

తీర్థమిత్రుడు: స్త్రీపురుషులు కలిసి పాశ్చాత్యదేశాలలో టెన్నిస్ మొదలైన ఆటలాడడం, నృత్యం సల్పడం అవీ చేస్తూంటారే, పూర్వకాలంలో మన దేశంలో ఇలాంటి ఆచారాలేవన్నా ఉండేవా? ఏమీ కనపడవు.

నిశాపతి: పాశ్చాత్య స్త్రీలు పురుషులు జంటగా సంగీతం పాడుతుంటారు. మన దేశాల్లో ఎక్కడ?

కల్పమూర్తి: పాశ్చాత్యదేశాల్లో, స్త్రీ పురుషుల ఏకకాలస్వేచ్ఛావలయు చూసినప్పుడు బట్టి ఏర్పడలేదూ!
తీర్థమిత్రుడు: ధనాన్నిబట్టా?
నిశాపతి: వాటిమీదే ఆధారపడేట్టున్నాయ్.
నేను: ఎవరి అభిరుచి వారిదయినా కొందరు కొంపలు తీస్తున్నారు.
త్యాగతి: (మౌనం)
కల్పమూర్తి: పాశ్చాత్యదేశాలు మనకి వరవడా?
నేను: వారికల్లా మనం నేర్చుకోవలసింది చాలా ఉన్నాయి—!
త్యాగతి: (మౌనంతో సిగరెట్టుపొగ వదులుతూ ఉన్నాడు)
తీర్థమిత్రుడు: మనలో లక్షలాట్లు ఉన్నప్పటికీ ఇతరుల ఏర్పరచిన కట్టుబాట్లను సరిగ్గా నడిస్తే మన జీవితం సునాయాసంగా అవుతుంది.
నిశాపతి: మనదగ్గర మాత్రం వాళ్ళు నేర్చుకోవలసినవి లేవా?
తీర్థమిత్రుడు: ఒకటో రెండో మంచిసంగతులు కొన్ని నేర్పుతునే ఉన్నారు.
కల్పమూర్తి: ఏమిటా ఒకటో రెండో?
తీర్థమిత్రుడు: కొద్దిగా వేదాంతం, అత్తరుపూలు గిత్తపట్లు ఉపయోగించడం…
నేను: అయితే మనదేశం ప్రపంచానికి ఏమీ యివ్వలేదంటావా?
త్యాగతి: (మౌనంతో సిగరెట్టు ఆర్పి, సిగరెట్టు బూడిద గిన్నెలో వేశాడు)
తీర్థమిత్రుడు: అనారోగ్యాలు, చాదస్తాలు, దైన్యాలు, దేవతలు, భయాలు నేర్పుతోన్నావా!
నేను: నీ వాదనంతా మన దేశంమీద అసహ్యాన్ని, పరదేశాలమీద భక్తితో బయలుదేరినదే కాని, న్యాయాన్యాయ విచారణ దృష్టితో బయలుదేరింది కాదు.
త్యాగతి: ఒకదేశానికీ, ఒకదేశానికీ సమానసంబంధం కలిగిఉంటే, వారి ఆచారాలు కొన్ని వీరికి, వీరి ఆచారాలు కొన్ని వారికి వస్తాయి. అందులో కొన్ని చాలా అందంగానూ, కొన్ని చాలా అసహ్యంగానూ కనపడతాయి. బానిసలకీ ప్రభువులకీ సంబంధంలో, బానిసలకి ప్రభువుల ఆచారాలు బాగున్నట్లు కనపడ్డం సహజం.
అందరూ మౌనం.

౩

మర్నాడు పొద్దున్నే నేను నిద్రలేచి, ముఖం కడుక్కుని, యివతలికి వచ్చేటప్పటికి తీర్థమిత్రుడు తయారు. కాఫీ పుచ్చుకొని తోటలోకి షికారు వెళ్ళాం. మా యిద్దరి మధ్యా దక్షిణపుతోట, నందనవనానికి సొంపులు నేర్పే సొబగులాడి. ఆ వనదేవత మమ్మల్ని కౌగిలిస్తోంది. ఆ పుష్పాల సువాసన నాకు పిచ్చెల్లెం కలిగిస్తున్నది. నా యౌవనం సాఫల్యానికై చేతులుచాస్తున్నది. రంగువేయని ఎట్టిని నా పెదవుల్లో అమృతాలు ఆస్వాదనకై పరవళ్ళు త్రొక్కినవి. నా మనసులో కల్పమూర్తి పూజా నయనాలతో మోకరించి

నాను. నా హృదయంలో నిశాపతి ఉదితుడు కాగా, ... ప్రత్యక్షమైంది. ఎక్కడినో మబ్బులో కాల శర్వరీభూషణుడు ... కనుకు విడిచి వున్నది. ఎదుట తీర్థమిత్రుడు.

ఎంతోసేపు తీర్థమిత్రుడు నన్ను కౌగిలించుకొని వుండిపోయాడు. నేనాతని త్రోసివేసి ఇవతలకు పరికి, కొంచెం కోపంలో, కొంచెం విసుగుతో, 'అబ్బా! ఉండవయ్యా! అస్పష్టతవీడని నా హృదయం నాకు దారి చూపించడంలేదయ్యా' అన్నాను.

అక్కడఉన్న ఓ వనవేదికమీద కూలబడ్డాను. అప్పుడు అమ్మయ్యో... తీర్థమిత్రుని కళ్లలో ఏవో భయంకరమయిన కాంతులు తళుక్కుమని, మాయ మయ్యాయి అది నా భ్రాంతి అయి ఉంటుంది. దైన్యహాస కాంతులు వెద జల్లుతూ, కరుణార్ద్రాలైన అతని కన్నులు కర్కశక్యతు లెల్లా వెదజల్లగలవు? కాని నాకా భ్రమమాత్రం ఎందుకు కలగాలి......? తీర్థమిత్రుడు ఒక నిట్టూర్పు విడిచి 'నా ప్రాణమే రూపందాల్చిన యీ తన్వంగి నా దురదృష్టంచేత నా పూజను గ్రహించడంలేదు.

ఈ విధిని దాటులేే
   ఈ విధిని పొందులేే
నా జన్మ తపసయ్యో
   నా ఉన్మనమె వృథా!
కలువ పూబాలికను
   కౌగిలింపగరాదు
త్వరపడితేనే ఫలము
   దాపురించె నమాస!
తంగేటి జున్నుకై
   పొంగిపోయిన నేమి?
భంగమొందించేటి
   భృంగాలు పొంచుండె'

'రా, లోపలికి వెడదాం. స్నేహితులు వచ్చేవేళ అయింది' అని, తల వాల్చుకొని నడిచా. 'ఈతని పూజ గొప్పదేకాని అతనికి భార్య ఉన్నదా!' అనుకుంటూ అడుగులు తడబడుతూ లోపలికి నడచాను.

9

అక్కడ శర్వరీభూషణుడు తాంబూలం వేసుకుంటూ, యాలుక్కాయ వొలుస్తున్నాడు. కనురెప్పవాల్చని గంభీరదృష్టులు అతడు నాపైన ప్రసరించి నాడు. ఆ చూపులు నా గుండెలకి భయమును అద్దినవి. ఎప్పుడూ పొందని సిగ్గు శాలువలా నన్ను కప్పివేసినది. త్యాగతి ఎవరని మేము నిశ్చయించుకొనే వాళ్ళం.

తీర్థ: అతడు అఘోర సన్యాసి అని నా ఉద్దేశం!

కల్ప: అతను మంచివాడు. మనుష్యుని వెనకాల అతన్ని వెక్కిరించడం పురుషలక్షణం కాదు.

నేను: ఆయనకూ, నాకూ పరిచయం కలిగినది ఈ ఏడాదిలోనే. అయినా ఎంత స్నేహితుడైనాడు!

కల్ప: ఈవాళే ఆ ప్రశ్న మనలో పుట్టిందేమిటి?

నిశా: ఆ ప్రశ్న — మనస్సులో ఎప్పుడూ ఉండనే ఉన్నది.

తీర్థ: అడగనా నువ్వొకడని?

నేను: అలాంటి తెలివితక్కువ పనులు చేయకు.

కల్ప: ఆయన ఎవరో పూర్తిగా తెలపటం అనే ఇటువంటి ముఖ్యమయిన విషయంలో ఆయన ఉదాసీనత వహించగలడా? ఎవరి రహస్యాలనైనా మనం మన్నించాలి.

నిశా: ఈ ఏడాదినుంచీ రహస్యం వీడని స్నేహం అంత గొప్పదా మనం గౌరవించడానికి?

నేను: అలాంటి స్నేహాన్ని నేను మాట్లాడకుండా గౌరవించాను కాదా? పైగా ఏమి రహస్యాలున్నాయి ఆయన జీవితంలో. మహాశిల్పి, చిత్రకారుడూ అతడు.

తీర్థ: నిన్నుబట్టి మేమంతా గౌరవిస్తున్నాము; లేకపోతే...

నిశా: ఈ జిడ్డుఆముదం ఎవరికి కావాలి?

తీర్థ: తంటసాన్ని ఎవరు కోరుకొంటారు కావాలని!

కల్ప: ఈ రోజున మాకందరికీ జ్ఞానోదయం అవుతున్నది.

నేను: అయితే మాతంగ్రిగారి కతడంటే ఉన్న గౌరవం టంగుటూరి ప్రకాశం గారన్నా లేదు.

తీర్థ: ముసలివాళ్లు ముసలివాళ్లని గౌరవిస్తారు.

కల్ప: ఆయనకు ముప్పై, ముప్పైఒకటి కన్న ఎక్కువ వయసు ఉండదు. ఇరవై అయిదేళ్ళ యువకునిలా ఉంటాడు.

నిశా: మామయ్యగారు అరవైఏళ్ళవారులా ఉంటారా? ముప్పైఏళ్ళ మూర్తిలా ఉండరుమరి!

నేను: ఇదంతా కుష్కువాదన. ఏకారణం అయితే ఏమి, త్యాగతి నా స్నేహితుడు.

ఈలా ఒకనాడు త్యాగతి లేకుండా వాదన జరిగింది. అదంతా ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది.

ఈ ఆలోచనలన్నీ త్యాగతి యాలక్కాయ నోట్లోవేసుకొనే లోపుగానే నా హృదయంలో మెరుముల్లా మెరిసి మాయమైపోయినవి. తీర్థమిత్రుడు పెదవులతో నా దేహాన్ని స్పృశించినంతమాత్రాన్నే నేను మైలపడిపోయాననుకునే ఛాందసురాలిని కాను. ఇష్టతాయిష్టతలు యే కారణాలనుబట్టి యేర్పడతవో? ఇష్టతాయిష్టతలు మానవ జీవితచరిత్రకు యెన్నిరకాల ప్రకరణాలను సృష్టిస్తున్నవో? ఆడదాని జీవితము మొగవాడి జీవితములో కలిపివేసుకోవడమన్నోనే

ఆఖరాకి [illegible] అయిన అంద
మైన [illegible] స్వచ్ఛమైన [illegible] రాగాంగాలు, స్నిగ్ధ [illegible] వర్ణాలు, [illegible] కనుము, బంగారు [illegible] —ఇవన్నీ [illegible] కామాగ్నికి [illegible] నాలుగువేల సంవత్స రాల [illegible] నాగరికతయందు స్త్రీ అని [illegible] స్త్రీని [illegible] మాయ మంచులు కప్పి [illegible] అంటూ స్త్రీ అభ్యం తరం చెప్పక [illegible]

ఇంక నేను ఈ [illegible] సంచరించే విధానంలో ఉండే అర్థం ఏమిటి? త్యాగతి [illegible], తక్కిన ముగ్గురూ నాలోని ఏ ఉత్కృష్టమైన ఆకృతినాన్ని చూసారో యేమో, నన్ను గాఢమైన కాంక్షతో వాంఛిస్తున్నారు. త్యాగతిమాత్రం... [illegible] ఏలాటి కోర్కెలున్నవో యెవరికి తెలుసు ?

10

ఏ స్నానము చేస్తున్నప్పుడో నా యీ దేహముయొక్క అందము చూచు కొని నేనే ముచ్చట పడుతూంటాను. రెండు నిలువుటద్దాలమధ్యన నిలిచి చూచుకొన్నాను నన్ను నేను. మోకాళ్ళవరకు [illegible] నా తలకట్టు ఒక్క మహామేఘంలా ఆవరించుకొంటుంది. గనిలోనుంచి తీసిన నీలాలలా మెరుస్తూ, చంద్రవంకనది ఎత్తిపోతల ధారలా పతనాలవుతూ, కృష్ణవేణిలా ప్రవహిస్తూ ప్రసరిస్తూ, విరిసి పూచిన నీలమందార వృక్షంలా వికసిస్తూ, విడం బిస్తూ నా యీ తలకట్టు అద్భుతంగా దివ్యసంపదగా నన్ను అలంకరిస్తుంది.

నా ఫాలం నిశ్శబ్దంగా ఉదయకాలపు చిరుఎండలు ప్రతిఫలించే చెరువు లోని బంగారపు నీరు, పూర్ణిమనాటి శారదాకాశము, బాగా వికసించిన తెల్ల తామర పూవు రేకు, లేత తుసితమంచపాకు. నా కనుబొమ్మల్లో నేనే చిన్న బిడ్డల నవ్వులని, రసోన్మత్తమైన మహాకవి స్వప్నాల్ని చూస్తుంటాను. అవి నల్లని గండుకోయిల పాటలు. నాసికామూలాన నాతిదూరముగా పొంగాఉండి, విస్ఫారిత మధ్యాలై, వసంతేశ్వర ఒందుపుల్లలాంటి పొడుగాటి కనురెప్పలచే పొదుగబడి, పాతాళగంగా నీలవర్ణగంభీర కాష్టాయుతాలై, నన్నే సమ్మో హింప చేస్తున్నవి నాకళ్లు.

కొరలైన్ డి ఆర్డెన్ పూవురేకులు, వేదులవారి గీతికలు, ప్రత్యూష పాటలకాంతీ, వికసిత కకుబాలు నాకర్ణాలు. మృదులాలై, కోమలాలై, నిర్మల హారితారుణ ప్రభాపుష్పగుచ్ఛాలై, రోహిణీస్వర్ణోజ్వలహాసాలై, నాత్యున్నత నవ నీత గోళాలై, నవతుషారార్ద్రిజపాకోరకమూర్తులై, ప్రణయసర్వకళామాలా లంకారాలై ప్రభాసింపుతూ, కైశికీవృత్తిప్రధాన లాస్యసమానాలై, అప్స రోంగనాస్వప్నపూరితాలై, నామిం మి నవయవ్వనపు వక్షోజాలు నన్నే సమ్మో హింప చేస్తున్నవి. హేమఫణిఫణా సదృశహస్తతలాలలోకాని, నవరత్నకళశ

జనితామృతధార లైన [illegible] నా జంఘు లలోకాని, మోహనంకాని [illegible]

బి. ఏ. తెలుగు [illegible] యూనివర్సిటీ పాండిత్యము నా [illegible] పనికివచ్చి నది. [illegible] నాకు ఈనాయి మనస్సులో [illegible] స్త్రీల మోములవలె [illegible] జేవు రించిపోతూఉండగా, [illegible] ఒలిచి నోట్లో వేసుకొంటున్న త్యాగ[illegible] వంచిన తల ఎత్తనే లేను.

త్యాగతి: నిశాపతిగారు [illegible] ఆయన్ను నేను కలుసుకొన్నాను. [illegible]

నేను: నిశాపతి మనలను [illegible] (తప్పు[illegible] నా మనస్సును కుదటపరచుకొన్నాను)

తీర్థమిత్రు డింతట్లో [illegible] 'ఎ[illegible]...' అని అంటూ ఉండగానే త్యాగతి [illegible] చాల ముఖ్యమైన పనుండ [illegible] వచ్చినదట [illegible]' అని [illegible]న్నాడు. ఇంతలో కల్పమూర్తి 'రేడియోలో [illegible] వినబడు తుంది' అంటూ వచ్చాను.

త్యాగతి: రేడియోసెట్టు [illegible]

నేను: నాకు నువ్వు ఒక మంచి [illegible]

12

ఒకనాటి వెన్నెలరాత్రి త్యాగ[illegible] మీద వాహ్యాళికి వెళ్ళినాము. [illegible] ప్రతిఫలించే జ్యోత్స్నలు త్యాగతి కళ్ళల్లో [illegible] త్యాగతి మధుమాసశుభ్రాంశునిలా ఉన్నాడు.

'హేమకుసుమదేవీ! అర్చన[illegible] పూజా, పూజాఫలమూ ఉంటవిసుమా! ఉపా[illegible] అర్హుడగుటే మహాప్రసాదం'

'అవునయ్యా, అర్చనకై వచ్చిన [illegible] ప్రసన్నత కావాలిగదా ఆ దేవికి?'

'పూజాసౌలభ్యం వరప్రసాద[illegible]'

'వరప్రసాదానికి నలుగురూ అర్హులైతే?'

'ప్రకృతిని కలుపుకొని ఆస్వాదించడం ధర్మవిరుద్ధం. ఏ ధర్మమూ అలా బోధించదు.'

'సంకీర్తనవాదులు ఒంటిగా ప్రకృతిని పూజించే వుద్యమం కాలేదా?'

'సంకీర్తనవాదులు భక్తిభావంయొక్క అనేకత్వాన్ని మాత్రమే తెలియచేస్తున్నారు. ఒక్కొక్క భావానికి ఒక్కొక్క భక్తుడే భగవంతునిలో లీనమయ్యారు. నరసింహావతారానికి ప్రహ్లాదుడు, వామనునకు బలి, రామునకు హనుమంతుడు, కృష్ణునకు ఉద్ధవుడు.'

ఆతని మాటలు నన్ను దాటిపోతున్నవి. నదిలో ప్రతిఫలించే చంద్రుని నవ్వులు నిశ్శబ్దంలో లీనమై అలరిస్తున్నాయి. మందమలయానిలుడు మాఘమాసపు శీతలపుష్పసౌరభాలను పన్నీరు చల్లుతున్నాడు. శశికాంతాకాశనైర్మల్యము చేతులు చాచి తన నీలిమ్నానికి దివ్యప్రకృతిని అనుమకొంటున్నది. సర్వవర్ణాల లోని స్పష్టతా కరిగిపోయి ఏకవర్ణంలో కలసిపోతున్నది. త్యాగతి విశాల ఫాలంలో పూర్ణకాముకల్ల ఆలోచనా తారకాకాంతులన్నీ పుంజీభవించినవి. అప్పుడు ఆతని గొంతుకతో

'గాలై ప్రసరిస్తే
వానై ప్రవహిస్తే
మలయపవనమై
మందాకినినై
రారా నారాజా!
యీ రాజ్యంలో
నే నొంటినిరా!

కాంతై జ్వలియిస్తే
శాంతై పులకిస్తే
శరత్సుషమయై
ఉషాహాసమై
రారా నారాజా!
యీ రాజ్యంలో
నే నొంటినిరా!'

అని పాడినాడు.

'ఎవరిదయ్యా యీపాట?'

'నేనే రచించుకొన్న గీతిక యిది'

'ఏమయ్యా! నీవున్నూ తీర్థమిత్రునిలా కవిలాగున్నావే.'

'నేను కవి నెట్లా? నా గొంతుక అవ్యక్తం. అస్పష్టం. ఏవో సంధ్యా భావాలున్నవి. తీర్థమిత్రుడంటావా, స్పష్టతతాల్చిన జ్వాలాశిఖవలె ప్రజ్వరిల్లుతూ ఉంటాడు.'

'అవి వెలుగులు కావేమో! ఏకాకి బాటకు, పాతగిట్ట మండించిన పొగచూరిన మంటల్లా ఉంటవి' అని ఒక కవి వ్రాసెను. అతను రాసిన పాట విను నీకే తెలుస్తుంది!

'బ్రతుకలేనే ఓ ప్రియా!
కత లెరిగి నీ వెంట
వెత మెరిగి శ్రుతి మరచి
గతి తప్పి అడవిలో
గీతము తెలియని నేను
బ్రతుకలేనే ఓ ప్రియా!
కత లెరిగి నీ వెంట...'

'ఈపాట అతను ఎందుకు రాసినాడు?'

'ఈ పాటలో నా అందాని కొంతగా శోభను అర్పిస్తున్నాడట!'

'నిన్ను ముద్దుపెట్టుకున్నప్పుడు రాసాడా?'

'నిశాపతి ఢిల్లీకి వెళ్ళిన రోజున తోటలో అతనూ నేనూ తిరుగుతుంటే, తటాలున నాచేయి ముద్దుపెట్టుకొని 'నన్ను ప్రేమిస్తున్నావా' అన్నాడు. ఆ మరు నాడు ఈ పాట రాసుకొచ్చి నాకు చూపించాడు.'

'నీ యౌవనం సాఫల్యం అనుభవించలేదా? ఆ ముద్దు నీ అందానికి హారతి కాలేదా?'

''హారతో, నివేదనమో నాకు తెలియదు కాని, అతని స్నేహానికీ, ఆ ముద్దుకు శ్రుతి కలిసిందికాదు. నాకు అసహ్యం వేసిందన్నమాట నిజం. ఆ రోజున నీవు బల్లవద్ద నుంచొని ఉండగానే, నేను పెట్రాలు నీటితో చేయి కడుక్కొనే వచ్చాను.'

త్యాగతి మాట్లాడకుండా తల క్రిందకు వాల్చుకొని చేతితో నేలమీద యేవో గీతలు గీస్తున్నాడు.

అందరూ నాకర్థమయ్యారు కాని త్యాగతి నాకర్థంకాడు! అతని మౌనంలో యేమేమి భావాలు నిశ్చలపక్షాలు చాపి తేలిపోతున్నవో!

'నేను హైస్కూలులో విద్యార్థినిగా ఉన్నప్పుడు, ఇద్దరు ముగ్గురు బాలకులు నన్ను ముద్దు పెట్టుకోబోయారు: నాచుట్టము కాయన, నాక్లాసు మేట్సు యిద్దరు. నాకు అసహ్యము వేసింది; ఏదో సంతోషమూ వేసింది. ఆ సంతోషముయొక్క తత్వముకాని, ఆ అసహ్యంయొక్క తత్వముకాని నాకీనాటికీ తెలియడంలేదు. నా కనుబొమలు ముడివడడంలోని కోపం చూచి ఆ ముగ్గురులో ఇద్దరు అక్కడనే ఆగిపోయినారు. నాకళ్ళపాపలలోని సంతోషము చూచికాబోలు ఆ ముగ్గురులో ఒకడైన నా క్లాసుమేటు రెండోసారి నన్ను కౌగిలించుకునే ప్రయత్నం చేయబోయాడు. అప్పుడు నాచేత వాడు లెంపకాయ తిన్నాడు. అంతటితో ప్రణయ కావ్య కలాపము చల్లారిపోయింది.'

ఆమాటలని ఆలోచనలో పడ్డాను. ఇద్దరం కొంతవరకూ మౌనంగా ఉన్నాం.

'పెళ్ళి[illegible] చెప్పాన ఇచ్చేట్లయితే యీ పాటకి కొన్ని [illegible] గతి.

ఉలిక్కిపడి [illegible] "[illegible] యీయవలసి ఉండవచ్చా? [illegible]" అని నేనన్నాను.

'[illegible] అమా హోమం' అని నిషాపతి నంతో ఏదువైపు చూచి[illegible]

13

పదిహేనాలయిన [illegible] ఉదయమే నా కళ్ళల్లోని నిద్ర సగమావలికి పోయి [illegible]

'[illegible]
[illegible]!
[illegible]!
[illegible]యిని
[illegible]
[illegible] తేజరిల్లే
[illegible] మేలుకో!
కలలు [illegible]
[illegible] విలువమీరిన
పూజ యిదిగో
వేగలే వరవరిని
వేగలే సురవర్ణిని?'

అన్న పాట [illegible] వినబడింది. ఉలిక్కిపడి తొడుక్కున్న పట్టుకుచ్చులలాగు సవరించుకొని, లేచి, కళ్లు నులుముకొన్నాను. చిత్రవర్ణమైన పల్చని నా పట్టుచొక్కాగాని, నా పట్టులాగుకొని, తప్తజాంబూనదకాంతులను వెదజల్లే నా శరీరచ్ఛాయలను దాచలేకపోతున్నవి.

'ఎవరూ?' అని కేక వేశాను.

'ఎవరా? ఒక యోగి! దివ్యత్వంకోసే ఒక తపస్వి'.

'ఆ తపస్వి యిక్కడకు ఇప్పుడెందుకు వచ్చాడు?'

'వరం కోరడానికి...'

'ఏమిటా తపస్సు! ఏమిటా వరం? ఇక్కడ తపస్సూ లేదు. సిద్ధీ లేదు. తపస్వి వెళ్ళిపోవచ్చును'.

'ఇక్కడ లేవూ! ఏ దివ్యమూర్తి సాక్షాత్కారంకోసం ఇన్నాళ్ళు దివ్య గాంధర్వం ఉద్భవింపజేశానో, ఏ దివ్యమూర్తి నామమంత్రం జపిస్తూ భ్రూయుగ్మం మధ్యచూపు నిలిపానో అద్భుత సంకల్పసమాధిలోనికి పోయానో, ఆ దివ్యమూర్తి ప్రసన్న అవుతుందని ఈ ఉదయమే నాకు ఆకాశవాణి వినబడినది. కాబట్టి,

తెరవకే తలుపుల్లు. చేపి
తెరచకే కిటికీలు పరచకు
తెల్లని నా భక్తిపూలకు త్వరగా
నా గుండె వాంఛలిచ్చి
కలలలో కోపాను చెప్పకోయి

ఏమిటా సంగీత మాధుర్యము! బైగల్ గొంతుకకన్న గంభీరత, అబ్దుల్ కరీం గొంతుకకన్న మాధుర్యం, పంకజమల్లిక్ గొంతుకకన్న గాఢసురభిళత, వసంతదేశాలు కంటున్న కలస్వప్నాలు ... నిశాపతి యెప్పుడు వచ్చాడు? అతని గొంతు విని యెన్నాళ్ళయింది! నా పందిరిమంచంమీదనుంచి, విమానంలోనుంచి దేవకన్యలా దూకాను. నా నరనరాన పిచ్చి కెరటాలై, వరదలై, సుడులై ప్రవహించింది. తలుపు గభాల్న తీశాను. ఎదుట నిశాపతి. హృదయాభిరామంగా అలంకరించుకొని ఉన్నాడు.

'కలలలో కోపాను చెప్పకోయ్' అంటూనే రాగం ఏలో కాలకో పోనిచ్చి, సాలెగూడును కలిపి తెచ్చినట్టు తలుపును తోసుకొని మాటాడకుండా అతితీక్ష్ణపు చూపులలో, అతి తన్మయత్వం నిండిన గళంతో సున్నితమైన పట్టు కుచ్చులలోంచి తొంగిచూచే నా అంగాల యౌవనాన్ని పరిశీలిస్తూ ఒక్క నిముష మట్లాఉండి,

'ఎవ్వరికీ, యెన్నడూ దొరకని నీ సూర్యాచ్ఛాదిత ప్రాతఃకాల దర్శనం నాకు లభించింది' అని తమితో అస్పష్టంగా పలుకుతూ, సుడిగాలిలా నన్ను చుట్టివచ్చినాడు. ఒక్కసారి నా ముఖాన్ని దగ్గరికి పైకెత్తుకొచ్చింది. నా చూపుల్లో యెర్రమంచులు కప్పినవి. నా దేహం వివశత్వం పొందింది. నా యౌవనం ఒక్కసారి ఉప్పెనలా పొంగింది. ఒళ్ళు వేడెక్కిపోయింది. అప్రయత్నంగా ఒక అడుగు ముందుకు వేయబోయినాను. ఇంతలో నాకు తెలివిన మెలకువవచ్చినట్లయింది. వెనక్కి నడచి గబగబ ఆయాసంతో రొప్పుతూ నా పందిరిమంచపు పక్కమీదికి వచ్చిపడ్డాను. నేను భరించలేని యేదో బాధ నన్నలమి, నన్ను మూలమంతా కదిల్చివేసే యేదో భయం నన్నావరించింది.

ఎప్పుడూ నే నెప్పుడూ యెరగను. అప్పుడు నిశాపతి భయంతో నావద్దకు త్వరగా వచ్చినాడు. తెల్లపోయి అక్కడే నిలుచుండిపోయినాను.

'హేమం, నేను మృగంలా ప్రవర్తించాను. నన్ను క్షమించు. నా ప్రేమ అలాంటిది. అంత అగ్నితప్తమైంది. అంత ఉత్కృష్టమైనది. సంగీత కచ్చేరి అయిందో లేదో నిన్ను తలంచి పరుగెత్తుకొచ్చాను.'

'ఓయి వెర్రివాడా, యీదినం నాకేదో భయంకరమైన ఆనందం కలిగింది. నీవు నన్ను అలమికొనవచ్చినప్పుడు నాకేదో విపరీతానందమూ, వింతభయమూ ఆవరించినవి. అదే ప్రేమంటావా?'

'నువ్వు మాట్లాడినప్పుడల్లా నీ పెదవుల్లోని ఆ మాటల్నే తనివితీరా ఆస్వాదించి దివ్యసంగీతంగా వెదజల్లుదామనే కాంక్ష కలుగుతుంది.'

నిశాపతి నా పాదాలకడ మోకరిల్లినాడు. అతని తల నా కాళ్ళకు తగలడం గ్రహించి నా కాళ్ళు రెండూ పైకి లాక్కున్నాను. 'నిశాపతీ, ఆ

సోఫాలో కూర్చో. అభిమానాలు, మాయలు లేకుండా మన యిద్దరిసంగతీ యిప్పుడే విచారించుకొని ఒక నిర్ణయాని కొద్దాము' అని నేనన్నాను.

'ఆకాశనదీ స్వర్ణపద్మాలు పోగుచేసి నిన్ను కైవసంచేసుకోడానికి యే దివ్యుడూ తగడు. నేను హీనుణ్ణి, ఆశాజీవిని.'

'తగిఉండటం ఉండకపోవటం నిర్ణయము అనేక విషయాలమీద ఆధార పడి ఉంటుంది' అని అంటూ కాశ్మీరపు పాష్మినా శాల్వ నాచుట్టూ కప్పుకొన్నాను.

'చిన్నతనమునుంచీ నాకంఠం అత్యద్భుతంగా ఉంటుందని అందరూ అన్నారు. ఆ చిన్ననాడే తల్లిదండ్రులకి చెప్పకుండా, టిక్కట్టులేకుండా అలహాబాదు పారిపోయాను. నాకంఠకలోని తీపితనాలు గమనించి అలహా బాదులోని ఒక సేట్‌జీ ప్రసిద్ధుడైన బాబూరావు త్రిపాఠీదగ్గర సంగీతం నేర్చు కోమని నన్ను లక్నో పంపించారు. ఏకదీక్షగా పదేళ్ళాయనవద్ద నేర్చు కొన్నాను. మూడేళ్ళు కష్టపడి సారంగి నేర్చుకొన్నాను. ఉత్తరాదిలో ప్రసిద్ధికెక్కిన అన్నిబాణీలూ కైవసం చేసుకున్నాను. మాయింటిపేరైన చతు ర్వేదులను 'చతుర్వేది' యని పెట్టుకొన్నాను. ఉత్తరాది 'చతుర్వేది' వారు నేనూ ఒక్కటేనని ఉత్తరాదివారి ఊహ. ఇతడు మహోత్తమ గాయకులలో ముఖ్యుడు అని జేజేలు పొందాను. మద్రాసువచ్చి నిన్ను చూశాను. నీకు దాసుణ్ణయాను. అప్పటినుంచి మదరాసే నాముఖ్యమకాముగా చేసు కొన్నాను.'

'అవును. ఇవన్నీ నాకు తీర్థమిత్రుడే చెప్పాడు.'

'ఇవన్నీ తీర్థమిత్రుడు నీకు చెప్పిఉంటాడు. ఎవరైనా చెప్పిఉండ వచ్చు. కాని నేనిదివరకెవరికీ తెరిచిచూపని కవాటాన్ని తెరిచి నాజీవితంలో అతి నిగూఢమైన చరిత్రభాగాన్ని యీదినము నీకు గోచరింపచేస్తున్నాను. అదే నా పరమ నివేదన నీకు. నాసంగీత కళాపరిశ్రమలో ఒక్కొక్కపథమే గడిచి పైకిపోతూండే రోజులవి. అందరూ నన్ను ప్రేమించేవారు, గౌరవించే వారు. నా ప్రతిభకు నాశక్తికి ఆశ్చర్యపడి పోతూండేవారు. నాకు యౌవనం వచ్చింది. కళాజీవిని కామవాతారణం యెప్పుడూ చుట్టుకొని, ఇంత సందు దొరికితే లోనికి ప్రవేశించి, అతని జీవితంలో తానే రాజ్యంచేసే స్థితిని తీసుకొస్తుంది. నాకంఠమహిమ, నాగానవైచిత్రి సందర్శించి యెందరో బాలికలు పాదాక్రాంతలయినారు. నా బ్రహ్మచర్యాశ్రమం పాడుచేసు కొన్నాను. నా గానప్రజ్ఞతోపాటు నా కామతృష్ణ మహారణ్యం అయినది. ఇప్పటికి నాలుగేళ్ళక్రితం నిన్ను చూచినంతవరకూ నా తుచ్ఛ జీవితము నన్ను పాదివికొనే ఉన్నది. అద్భుతములైన నీ కన్నులు నావైపు తిరిగి, పరమతేజా లైన నీ చూపులు నాపై ప్రసరించి ఆ పిశాచాన్ని దగ్ధంచేసి వేసినై. ఆనాటి నుంచీ నీరూపమే తల్చుకొంటూ, నీ నామమే జపంచేసుకొంటూ, నీకోసం నిజమైన బ్రహ్మచారినయ్యాను. నువ్వు మన పెళ్ళికై అనుమతియ్యి. నా గాన శక్తి, నాజీవితము నీ రెండుపాదాలదగ్గర సర్వార్పణము చేస్తున్నాను.'

నేను వంచిన తలెత్తి నిశాపతిని చూడలేకపోయాను. 'నిశాపతీ, నీస్నేహము నాకు పూర్ణిమనాటి వెన్నెలలాంటిది. నీ గానము నాజీవితానికే ఆధారమయినది. ఇదివరదాకా నా వివాహ విషయంలో ఎప్పుడూ నిశ్చయం రాలేదు. స్త్రీ తన యిష్టంవచ్చినట్టు సంచరించవచ్చో, వివాహమే అవసరమో నేను తెలుసుకోలేదు. అవసరమైతే ఆ కోరుకోవలసిన పురుషుడెవరో నేను నిశ్చయించుకోలేదు. మనస్సు ప్రేమించే మనిషిఒకరు, దేహం ప్రేమించే మనిషి యింకొకరు ఉంటారేమో; అదిన్నీ తెలియలేదు. కాని... నేను... నాకు... నీవంటే... విపరీతమైన... సో...ద...ర...భావంమాత్ర ముండేదని...'

నిశాపతి క్రుంగి నిట్టూర్పుపుచ్చి సోఫాహస్తంమీద నున్న తనహస్తంపైన తలవాల్చి, ధ్వనిలేని గుండె బ్రద్దలయ్యే యేడ్పులో ద్రవించిపోయినాడు. భయంతో అతనివద్దకే వెళ్ళలేకపోయినాను.

ఇంతలో 'అమ్మాయీ! ఆరున్నరయినా క్రిందికే రాలేదని బోయీలు చెప్పటమువల్ల యెల్లాగున్నావో చూదామని వచ్చాను' అని మెట్లుకువెళ్ళే గుమ్మంలో నుండి అనిర త్యాగతి మాటలు వినబడినవి. 'ఇదుగో వస్తున్నాను. నిశాపతి వస్తే యేదో మాట్లాడుతున్నాను' అని నేను నా స్నానాల గదిలోనికి పరుగెత్తాను. నేను స్నానంచేసి బట్టలుకట్టి వచ్చేవరకూ నిశాపతి యిదివరకు కూర్చున్న చోటనే కూర్చుని ఉన్నాడు.

నా స్నానాలగదిలోకి వెళ్ళి ముఖం కడుక్కొని 'రావయ్యా నిశాపతీ! నేను క్రింద ఉంటాను. నీకూ నాకూ యింతవరకున్న స్నేహము ఇంకను నిత్యమై, నిర్మలమై ఉండాలి! నిన్ను నా సహోదరునికన్నా యెక్కువగా నాకు...సన్నిహితునిగా చూస్తున్నాను' అంటూ మెట్లు దిగి వెళ్ళిపోయాను.

నిశాపతి అక్కడే మ్రాన్పడి నిలుచుండిపోయాడు.

14

నిశాపతి ప్రణయ రాగాలాపంలోంచి త్యాగతి మాటలు నాకు పూర్తిగా మెలుకువ తెప్పించినవి. రేడియం చూపులు కలిగిన త్యాగతి చూపులకు కూడా నిశాపతికీ నాకు జరిగిన సంఘటన గ్రహించడానికి వీలులేని పద్ధతిగా నేను మేడ దిగాను. త్యాగతి యేమీ తెలియనివాడిలాగే కనబడ్డాడు. అయినా నాలుగురోజులు పోయిన తరువాత మేమిద్దరమే ఇంట్లో భోజనం చేసే ఓ మధ్యాహ్నంవేళ, 'హేమాకేపీ, నిశాపతిని నీవేమన్నావు?' అని అడిగినాడు.

'ఏమయ్యా, అలా అడుగుతున్నావు?'

'నిశాపతి మొన్న నాతో అంతా చెప్పినాడు.'

'ఏమి చెప్పాడు?'

'ఈ మహాయుద్ధంలో విజయ దివ్యమూర్తియై నిశాపతి మనకు కనబడుతాడు. లేదా ఇంకనూ అధోగతికిపోయే పరమ రాక్షసుడై మన కంటికి కనబడకుండా పోతాడు.'

త్యాగతిమాటలు నాకర్థమవుతున్నా అర్థంకానట్లే నటించాను. 'నిశాపతికీ యుద్ధానికీ సంబంధ మేమొచ్చింది?' అన్నాను.

'మొన్ననే మొదలుపెట్టిన ఇంగ్లండు, ఫ్రాన్సు, జర్మనీ నూతన సంగ్రామానికీ నిశాపతికీ యేమీ సంబంధం లేదని నీకూ తెలుసును, నాకూ తెలుసును. నిశాపతి నిన్ను వాంఛించిన విషయమూ, నీవు కాదన్న విషయమూ నేను గ్రహించాను. నీ జీవితం ఒక అసంభవపథంలో విహరించాలంటే ఆతడు నీకు సరియైనవాడు. మొదటి దినాల్లో పరివ్రాజకుడై, సంగీత సత్యాన్వేషణలో, చీకట్లో దారి తడుముకొన్నాడు. ఈనాడు నిశాపతి ఉత్తమపథం చేరినాడు. ఆతన్ని నీ వెందుకు వివాహం చేసుకోకూడదో నా కర్థం కావడములేదు.'

'నీదగ్గర మేమేమీ రహస్యాలు దాచుకోనక్కర లేదన్నమాట. ఆతడు చెప్పినాడా, నీవే గ్రహించావా?'

'ఆతడు చెప్పలేదు హేమా! ఈ రహస్య మతని కవితాపవిత్ర మయినది.'

'నీవే గ్రహించావూ? అప్పుడే అనుకున్నాను! ఒక వస్తువు మంచిదే. ఆ వస్తువు నీ కిష్టమో లేదో ఏదైనా ఒక విచిత్ర సంఘటన జరిగినప్పుడుగాని తెలియదు.'

త్యాగతి మౌనంగా ఉన్నాడు.

'ఆరోజు ఉదయము ఢిల్లీనుంచి రావడముతోనే, తాను రాత్రిలాగో గడిపి ఉదయమే నేను నిద్రలేవకుండానే నన్ను వచ్చి లేపాడు. అంతకుముందే ఎప్పుడో మా నాన్నగారిని కలుసుకొన్నాడట. మా అమ్మగారు కుశలప్రశ్నలు వేసిందట.'

'మీ అమ్మగారి దయాంతఃకరణాలు మమ్మల్ని ముంచి తేలుస్తూనే ఉంటవి.'

'ఆతనిరాక నాకు చాలా సంతోషమైంది. నిద్రమంచంమీదనుంచి వచ్చి తలుపు తీశాను. తన ప్రేమ తెలుపుతూ నన్ను సుడిగుండంలా కౌగిలించుకోవాలని ప్రయత్నించాడు.'

త్యాగతి మౌనం.

'మొట్టమొదటలో నా యౌవన రక్తం పొంగిందికాని, మరుసటి క్షణంలో నిశాపతి అంటే నాకేమీ ప్రణయంలేదని, ఆతడు నాకు పురుషుడు కాదని స్పష్టంగా నిస్సందేహంగా తోచింది. ఆతన్ని ఆపుచేసి ఆ సంగతి...'

'ఆతనితో చెప్పావు. ఎంత కఠిన హృదయమమ్మా నీది! అయినా ధైర్యంకలదానవు. నీవు సంపూర్ణంగా నేటికాలపు మనిషివి!'

'ఆ మర్నాడతడెక్కడికో వెళ్ళిపోయినాడు.'

'ఔను. మైసూరులో నందిపర్వతానికి వెళ్ళనాడు. నీవు తిరుగులేని నిశ్చయానికి వచ్చినట్లేనా? ఆతడు పెండ్లి చేసుకొంటానన్నాడు. నీవు కాదన్నావు. జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయమిది. నీవు తొందరపడలేదు కదా?'

'అలాంటి విషయాల్లో తొందరగానే నిశ్చయానికొస్తాము. రావడం తొందరేకాని, వచ్చినదిమాత్రం తిరగని నిశ్చయం.'

చాలా సేపటివరకిద్దరమూ మౌనంగానే ఉన్నాము,

నా హృదయం మహతీవీణ కాదు. మహామహతీవీణ. వేయి తీగలతో, వేయిమెట్లతో లోకాలు ఆవరించుకొన్న నిప్రకృష్టమైన మహామహతీవీణ. ఆ అద్భుతవల్లకి తంత్రులలో తెలిసో తెలియకో పంచమస్వరమాధుర్యమైన ప్రాణతంత్రిని మీటి నా జీవితాకాశంలో కాకలీస్వరాలు మారుమ్రోగించినాడు త్యాగతి. ఎవరీత్యాగతి? రాత్రల్లా సగం తెలిసిన నిద్ర కలలు పూసిన కాళరాత్రి. గంభీర రూపాలు ఆవహిల్లిన అనంతధామము. ఊహలో ఎచ్చటనో ఉన్నాడితడు.

15

నాకు ఇద్దరు యువతీమణులు స్నేహితులున్నారు. స్నేహితులంటే చాలా సన్నిహితురాండ్రై, నాతో జీవకోటివులలాగ మెలిగేవారని నా అభిప్రాయం. వీళ్లుకాక నాతో చదువుకున్నవారు, నా సతర్థలు అయిన చెలిమికత్తెలు చాలామంది ఉన్నారు. అందులో కొందరు కొంచెం దగ్గరగా ఉంటారు, కొందరు కొంచెందూరం, ఇంకా కొందరు ఇంకా కొంచెందూరంలోనూ ఉంటారు.

నేను కాలేజీలో టెన్నిస్ బాగా ఆడేదాన్ని. విద్యార్థినీబృందంలో నన్నుమించిన ఆటకత్తెలు లేనేలేరు. వరసగా రెండేండ్లు నేనే ఛాంపియన్‌షిప్పు టెన్నిస్‌కప్పు విజయం పొందాను. పరుగులో దిట్టమైన బాలికను. సంచిపందెం పగ్గిరాలలో ఒకటోస్థానమో, రెండోస్థానమో వచ్చేది. ఈ ఆటల సందర్భంలో ఎందరో బాలికలు స్నేహితురాళ్ళయ్యారు. వీరందరినీ కలుసుకుంటూ ఉంటాను. మా యింటికి విందుకు పిలుస్తూంటాను. ఆటలకు పిలుస్తూంటాను.

నాకు అత్యంత సన్నిహితులైన ఆ ఇద్దరు స్నేహితురాండ్రనూ ప్రాణస్నేహితురాళ్ళంటాను. మా ముగ్గురిలో రహస్యాలు లేవు. అక్కచెల్లెళ్ళు కూడా అంత దగ్గరగా ఉండరు. అక్క చెల్లెలికి రహస్యాలు చెప్పకపోవచ్చును, చెల్లెలు అక్కకు చెప్పకపోవచ్చును. కాని ప్రాణస్నేహితురాండ్రు మాత్రం తమతమ రహస్యాలన్నీ ఒకరికొకరు చెప్పుకుంటారు.

వెనక కాలంలో ఆడవారిలో స్నేహితులు అంత సన్నిహితంగా ఉండేవారు కాదట. స్త్రీ తన రహస్యాలన్నీ ఎవరితోనూ చెప్పదనే అంటారు. అందులో నిజం లేకపోలేదు. మా హృదయాంతరాలలో ఉన్న రహస్యాలు సర్వాంతర్యామియైన భగవంతునికే తెలియనివ్వము. కాని చిన్నతనంలో ఈ స్త్రీవిద్యాదినాలల్లో నెచ్చెలులకు కాస్త మా రహస్యాలు చెప్పుకుంటున్నాము.

పురుషులు రహస్యాలు దాచుకోలేరు. ఏ స్నేహితునితోనో ఎంత నిగూఢ రహస్యాలైనా చెప్పేస్తారు. స్త్రీపురుష సంబంధాలైన రహస్యాలేవన్నా బయటపడ్డాయంటే పురుషునివల్లనే అని సంపూర్ణంగా నమ్ముతాను.

ఇంతకూ నాకు ఉండే రహస్యాలేమిటి? నేనేమీ వ్యాపారాలు చేయటం లేదు. ఇంక నాకున్న ప్రణయ కావ్యకలాపం అంత నిగూఢమైంది ఏముందిగనక?

అయినా నామనస్సులో ఉన్న రహస్యభావాలు కొన్నీ, ఆ నా ఇద్దరు ప్రాణ స్నేహితురాళ్ళతో చెప్తూ ఉండడం, వాళ్ళ హృదయాలు వాళ్ళు నాకు తెలియజేయడం మాకు పరిపాటి. నేం ముగ్గురం ఎక్కడో కలుస్తూనే ఉండేవాళ్ళం.

అందులో ఓ అమ్మాయికి మద్రాసులో ఒక బాలికా పాఠశాలలో ఆంధ్రోపాధ్యాయిని పని అయింది. ఆమె రూపు రేఖా విలాసాలంటారా? ఉంటాయి ఒకమోస్తరు. ఆ అమ్మాయి అతి ఆడపిల్ల. చూపులో దగ్గిరవస్తువులు కనబడుతాయి. అందుకని షార్ట్‌సైట్ అద్దాలు పెట్టుకుంటుంది. ఆ అమ్మాయికి నేనే లోకేశ్వరి అని పేరు పెట్టినాను. ఆ అమ్మాయి అసలుఊరు ఒంగోలు. అసలు పేరు దూర్వాసుల వెంకటరత్నమ్మ. నెల్లూరులో తన చుట్టాల ఇంటికడ ఉండి, చదువుకొని, స్కూలుఫైనలు ప్యాసయి చెన్నపట్నం ఇంటరు చదువుకని వచ్చింది.

అప్పటినుంచీ నాకూ 'లోకా' నికీ చూపులతోనే ప్రేమకుదిరింది. లోకం ఎంత తెలివైనది! చెన్నపట్నంలో మా యింట్లోనే నాతోపాటే ఉండి చదువుకోమని పట్టుపట్టినాను. మా ఇంట్లోనే భోజనంచేసేది. మా నాన్నగారూ, మా అమ్మగారూ లోకం అంటే ప్రాణం ఇచ్చేవారు. కన్నకూతురైన నాకన్న వాళ్ళిద్దరి దగ్గరా ఆమె ఎక్కువ చనువుగా ఉండేది. మాయమైపోయిన మా అక్కని మరపించేటంత అపేక్షగా ఉండేది. మా అక్క ఫొటో తనగదిలో పెట్టుకొని పూలదండలు వేసేది. రెండుమూడుసార్లు మాఅక్క బొమ్మను హృదయాని కద్దుకొని కంటినీరు పెట్టుకోడంకూడా నేను చూశాను.

లోకమే మా అమ్మనీ, నాన్ననీ సినిమాలకు, నాటకాలకు, అడయారుకు, బీచికీ తీసుకువెడుతూ ఉంటుంది.

మా అక్కను పూర్తిగా జ్ఞాపకం చేసుకోలేను. మా అక్క అమృతమూర్తట, దివ్యసౌందర్యవతట. నా ఆరవఏటనే మా అక్కకు పెద్ద జబ్బుచేసి వెళ్ళిపోయింది. మా అక్కా, నేనూ ఒక్కటేపోలిక. మా అక్క పోయేటప్పటికి పదహారేళ్ళది. నాకు పదహారేళ్లు వచ్చినప్పుడు అచ్చంగా మా అక్కలాగే ఉన్నాను. మా ఇద్దరి ఫొటోలు పక్కపక్కగా పెట్టితే ఒక్కరిఫొటోలే అని చెప్పవలసిందే. ఏమాత్రమూ తేడాలేదు ఆ రెంటికీ.

మా బావను తలుచుకుంటే ఏదో కలలో చూసిన మనిషిలా జ్ఞాపకం వస్తాడు. నన్ను స్తమానం ఎత్తుకునేవాడు. మా అక్క అంటే ప్రాణం ఇచ్చేవాడు. మా అక్క మా బావనూ, మా బావ మా అక్కనూ ఒక నిముషమూ వదిలిపెట్టి ఉండలేకపోయేవారు.

నా చిన్నతనంలో మాఊళ్ళోనేఉన్న మా అక్కగారి అత్తవారింటికి వెళ్ళినా, మా అక్కా బావా మా ఇంటికి వచ్చినా ఒక్క నిముషం ఇద్దరూ వదలి ఉండేవారా? నేను మా అక్కదగ్గరకు వెడితే ఇద్దరూ ఒక కుర్చీలోనే కూర్చునో, ఒక మంచంమీద ఇద్దరూ పడుకొని మాట్లాడుకొంటూనో ప్రత్యక్షం అయ్యేవారు.

ఈ ఈడులో ఆనాటి మా అక్కా బావల ప్రణయం లోకాతీతమైనదని తెలిసింది నాకు. మా బావ ఇప్పు డెక్కడున్నాడో? బ్రతికి ఉన్నాడో, లేదో?

ఇంతకూ మాలోకం మా అక్కను ఒక దేవతగా ఎంచి, ఆమె ఫోటోను పూజించేది. ఆ ఫోటోపై పూవులూ, కుంకుమా చల్లేది. రోజూ ఆ చిత్రానికి పూలదండలు వేసేది.

ఇదంతా మా తలిదండ్రులను టోపీలో వేసుకొనేందుకు కాదని నేను నిస్సందేహముగా చెప్పగలను. ఎందుకంటే, ఒంటిగా ఉన్నప్పుడుకూడా మా లోకం నేనుగాని, మా స్నేహితురాండ్రుగాని ఎవ్వరూ చూట్టంలేదనుకొన్నప్పుడే, అక్క బొమ్మ హృదయానికి అద్దుకొని కళ్ళనీళ్ళు తిరిగిపోతూఉండగా, ఏవో పెదవులలో గొణుగుకుంటూ కుర్చీమీద కూర్చొనిఉండేది.

మా లోకానికి మా అక్కఅంటే అంత ప్రేమ ఎందుకు కుదిరిందో? ఆ ప్రేమకు కారణం ఏమిటో తెలిసికోవాలన్న ప్రయత్నం చేశాను.

నేను మా అక్కలా ఉంటానని లోకం, మా అక్క పోయేముందు మా బావతో తీయించుకున్న ఫోటోలో మా అక్క వేసిన వేషం నాకు వేసి, నా ఒళ్ళో తలపెట్టుకొని కళ్ళనీళ్ళు కార్చేది.

ఒకరోజు నేనూ లోకేశ్వరి నా విద్యామందిరంలో మాట్లాడుకుంటున్నాం. ఇంతట్లో మందగమనంతో అవతరించింది నా రెండో ప్రాణస్నేహితురాలు సోఫీ.

సోఫీ భారతీయాంగ్లబాలిక. ఆమె తండ్రి నీలగిరిలో కాఫీతోటల యజమాని, లక్షాధికారి. తల్లి చిన్నతనంలో ఈమెను కని ఇంగ్లండులో చనిపోయింది. సోఫీ ఇంగ్లండులోనే చిన్నతరగతులు మాతామహుల ఇంటనుండి చదువుకుంది. తండ్రి ఆమెను వదలి ఉండలేకపోయినాడు.

కళాశాల చదువుకు హిందూదేశమే తీసుకువచ్చాడు. ఆమె నాతో పాటే ప్రెసిడెన్సీ కళాశాలలో ఇంటరు చదువుకుంది. ఇప్పుడు నాల్గవసంవత్సరము ఎం. బి. బి. యస్. క్లాసు వైద్యకళాశాలలో చదువుతున్నది.

తండ్రి, తాతలు ఇంగ్లండులోనే పుట్టినా జీవితాలు నీలగిరి కొండల్లో గడపటంచేత, వాళ్లు సంపూర్ణంగా భారతీయులే అయ్యారు.

సర్. విలియంస్ విలియంగారికి సోఫీ ఏకపుత్రిక. ఆమెను అల్లారుముద్దుగా పెంచుకుంటున్నాడు.

నాకూ సోఫీకి ఎందుచేతనో విపరీతమైన స్నేహం కుదిరింది. సోఫీ మగరాయుడు. రూపంలో గాదుసుమండీ! రూపంలో రతీదేవే! తండ్రి థియాసఫిస్టు అవడంచేత ఈవిడా థియాసఫిస్టే. అందువల్లనే ఆమెకూ నాకూ గాఢస్నేహం అవడానికి కారణం అనుకుంటాను.

'నువ్వు నాతో ఇంగ్లండు రావాలి' అని వేధిస్తూఉంటుంది. నాకు వెళ్ళాలనీ ఉంది.

'యుద్ధం అవనీ సోఫీ! తప్పక వస్తాను' అన్నాను.

'మనం ఇద్దరం నర్సులుగా చేరిపోదాం.'

'[illegible] సిగరెట్టు [illegible] పూర్తిచేసి, ఏ లేడీ మేజుముక్కలో [illegible].'

'ఎలాగైతేనేం ఈ యుద్ధం ఉంటుందా? ఈ జర్మనీ, ఇటలీల పని మనం కూడా [illegible]కపోతే ఎట్లా హేమ్?'

'జర్మనువాడి నెత్తిమీదనే ఉంది. రష్యాను చావగొడుతూ చొచ్చుకు పోతున్నారు.'

'ఎంతకాలం అల్లా నెగ్గగలడని?'

'మా ఇంగ్లీషువారూ, అమెరికావారు తిన్నగా సహాయం చెయ్యకపోతే, రష్యా [illegible] ఏం చేస్తారో అంటే, నిద్రపోతో కూర్చున్నారు ఈ మిత్రమండలివారు. ఆఫ్రికాలో రోమెల్ విజృంభించి ఇంగ్లీషువారిని పరుగెత్తించి అలెగ్జాండ్రియా వద్ద తిష్ఠవేసుక్కూచున్నాడు.'

'ఎంతకాలం కసుకుంటావు హేమ్! నేనే జనరల్నయితేనా అసలు, రోమెల్ను రానిస్తానా?'

'[illegible] పులుముకుంటావా? లేక కొరడా పుచ్చుకుని వెనక్కు కొట్టి కొట్టి తరుముతావా?'

అప్పుడు [illegible] లోకేశ్వరి సోఫీ వైపు తిరిగి 'సోఫీ ఈ యుద్ధం మా భారతీయులకు ఏమీ ఉత్సాహ ప్రోత్సాహం కలిగించడంలేదు. మాకు అవసరం కాని ఈ యుద్ధం సంగతి మా హేమ కెందుకు చెప్పు' అని అన్నది.

సోఫీ: నీ మాటలు, నిన్ను ఎప్పుడూ యింతేనే! గాంధీమహాత్ముని శిష్యురాల నంటావు. అహింసావాదానికి ద్రోహం చేస్తున్నావు. ఈ యుద్ధం భారతీయులదే కాదు, సర్వ ప్రపంచానికినీ. మా బ్రిటిషువాళ్ళు భారతీయుల్ని అన్యాయం చేయలేదని నేను అనను. మీ దండర్ హెడ్డుల సహవాసంచేసి నాలో ఉన్న బ్రిటిషుతత్వం అంతా చంపుకున్నాను. స్లేడుకుమారి శ్రీమతి మీరాబెన్ గారే నా గురువుగారు. దుర్మార్గశక్తులు నీరసులమీద దాడి వెళ్తే ఆ దుర్మార్గులమీద సాగించే యుద్ధం, భారతీయుల యుద్ధం ఎందుకు కాదు? భారతీయులు జర్మనీ పక్షం చేరరు కదా!

లోకే: ఈజిప్టువారెవరిపక్షం చేరారు? భారతదేశం ఈజిప్టుకన్నా తీసిపోయిందా. ఏం? మనదేశం జర్మనీమీదగాని, ఇటలీమీదగాని కత్తిగట్టి యుద్ధంచేసే స్థితిలో ఉందా? బ్రిటిషువాడిపాలన పుణ్యమా అని, భారతీయులు ఎంత నీచస్థితిలోకి వెళ్ళాలో అంత నీచస్థితిలోకి వెళ్ళారు. ఆ భారతీయులపేరున తామే యుద్ధం ప్రకటించారు!

హేమ్: ఏమర్రో! రాజకీయ నీతంతా ఈపూటే నిర్ధారణ చేసేటట్టున్నారు మీరిద్దరూను! ఏ త్యాగతిగారో వింటే ఏమంటారు?

లోకేశ్వరికి కొంచెము కోపంవచ్చింది. చురుకుగానే మాట్లాడడం సాగించింది. కాని, నా మాటలవల్ల గప్పున కరిగిపోయి, సోఫీని కౌగిలించుకొని, 'సోఫీ! ఏదో కాస్త చురుకుగా మాట్లాడాను క్షమించాలి' అన్నది.

సోఫీ లోకేశ్వరిని గుండెకదుముకుని 'లో! నీకూ కోపములేదు, నాకూ కోపములేదు. నువ్వు వాదించడము ప్రారంభిస్తే నేనూ మళ్ళీ సిద్ధంగా ఉన్నాను. వాదనలకు స్నేహానికి సంబంధంయేమిటి?' అని కోకిలస్వనాల పలికినది.

హేమం : బాగుందిలెండి నాటకం! మీరిద్దరు మన తీర్థమిత్రునిలాగే వాదించారు.

సోఫీ : తీర్థమిత్రుడంటే జ్ఞాపకం వచ్చింది నిశాపతి ఎక్కడా కనపడడం లేదేమిటి?

17

ఈ ఇద్దరు స్నేహితురాండ్రూ ఆ నలుగురు పురుష స్నేహితులంటే, నేనున్నంత ఎక్కువ అన్యోన్యంగా ఉండరు. చనువుగానే ఉంటారుకాని, ప్రాణస్నేహంగా ఉండరు. ఒక్కొక్కప్పుడు ఏడుగురం కలిసి సినిమాలకు వెళ్తాం! ఒకనాడు ఏ ఎన్నూరు రేవు బంగాళాకో పోయి, స్వంతంగా వంటలూ పిండి వంటలూ చేసుకుని అల్లరిచేసి వస్తూంటాము.

మా లోకేశ్వరి మాత్రం నిశాపతి సంగీతం అంటే, చెవికోసుకుంటుంది. సోఫీకీ, నిశాపతికీ భారతీయ సంగీత సంప్రదాయాన్నిగూర్చి, పాశ్చాత్య సంప్రదాయాలను గూర్చి వాదప్రతివాదాలు జరుగుతూ ఉండేవి. సోఫీ పాశ్చాత్య సంగీతం బాగా నేర్చుకుంది. ఆమె గొంతుక మంచి సోప్రానో, కోకిల స్వరయుక్తము.

ఇంక నా సంగీతం అంటారా, నేను పట్నం సుబ్రహ్మణ్యంగారి శిష్యునికి శిష్యుడైన నీలకంఠయ్యరుగారి దగ్గిర గాత్రం నేర్చుకున్నాను. కర్ణాటక బాణీలో అందెవేసిన చేయనే నన్ను అంటారు. వీణ ఓ మోస్తరు బాగానే నేర్చుకున్నాను. మా లోకేశ్వరి కర్ణాటక బాణీ అంటే అంత ఇష్టపడదు. కాని ఉత్తరాది బాణీ అంటే మహాప్రేమ. నిశాపతివద్గిర శుశ్రూష నెరపి, చక్కగా పాడుతుంది. సినీమా పాటలు కన్నన్‌బాలవీ, కుర్షీద్‌వీ, దేవికా రాణీవీ, శాంతాఆప్టేవీ, శాంతా హుబ్లికర్‌వీ పాటలు అచ్చం వారివలెనే పాడుతూంటుంది.

కళ్ళు మూసుకొని ఆపాటలు వింటూంటే, ఆయా తారలు పాడుతున్నారని అనుకోవలసిందే!

తీర్థమిత్రుడు కొంచెం లోకేశ్వరి అంటే విసుక్కుంటాడు. సోఫీ అంటే చెవికోసుకుంటాడు. సోఫీని వెన్నంటుతాడు. ఆమె అందాన్ని పొగడుతాడు. ఆమె ఏదిచేస్తే అదే బాగుందంటాడు. ఆతణ్ణి సోఫీ చివాట్లు పెడుతూ ఉంటుంది. ఆట్టే అల్లరి చేస్తే రెండుమూడుసార్లు చెంపకాయలుకూడా తగిలించింది.

కల్పమూర్తి లోకంతో స్నేహంగా ఉంటాడు. కాని సోఫీ అంటే కొంచెం నిగ్రహపడతాడు! ఇంగ్లీషు గట్టిగా మాట్లాడలేడు. కాబట్టి సోఫీ ఏమనుకుంటుందో అని అతని భయం. అంచేత సోఫీ ప్రశ్నలు వేస్తూఉంటే, 'అవును' 'కాదు' అనే అంటాడు. అయినా సోఫీ కల్పమూర్తి అంటే చాలా గౌరవం చేస్తుంది. అతని మూర్తిత్వం గ్రీకుల మూర్తిత్వం అంటుంది. అతడు పూర్వజన్మలో ఏ ఎథీనియన్ శిల్పియో అని, ఆనందం పడుతుంది.

కల్పమూర్తి ఏ ఎన్నేరులోనో సముద్రంలోనో ఈదుతూఉంటే, అతనితో పాటు ఈదుతూ. మా అందరికన్న ముందు పోతుంది సోఫీ.

నేను బాగానే ఈదుతాను. ఐనా మా సోఫీవలెనే పాశ్చాత్యుల ఈత దుస్తులు తొడిగి, ఈతకు వస్తే నాతో ఉంటాడు తీర్థమిత్రుడు. త్యాగతి సాధారణంగా ఈదడు. బాగా ఈత వచ్చునన్న సంగతి నాకెలా తెలుసునంటే, ఓ రోజున మేమందరమూ ఎన్నేరులో పడవలమీద వెళ్ళి ఈత ప్రారంభించాము. త్యాగతీ, నిశాపతీ, లోకేశ్వరీ పడవలమీదే ఉన్నారు. లోకేశ్వరికీ, నిశాపతికీ ఈత అంటే హడలు.

ఇంతలో పక్కన వెళ్ళే ఓ పల్లెవారి పడవలోంచి ఓపిల్లాడు మమ్మల్ని తెల్లబోయి నిల్చుని చూస్తూ, నీటిలో పడ్డాడు. వాడు పడడ మేమిటి దగ్గరగా తేలుతున్న మా పడవలోనుంచి త్యాగతి నీటిలోకి ఒక్క ఉదుటున ఉరికి, ఆ కుఱ్ఱ కుంక దగ్గరకు బారఈతలో పోయాడు. వాడికీ ఈత బాగా వచ్చును కాబోలు బెండులా తేలుతూ ఈదుతున్నాడు.

త్యాగతి దిట్టమైన ఈతకాడని అప్పుడు తెలిసింది.

18

నిశాపతి వెళ్ళిపోయాడని సోఫీ ప్రశ్న వేయగానే జవాబు చెప్పాను.

సోఫీ: వెళ్ళిపోయాడంటే?

నేను: నందిపర్వతం ఆ ప్రాంతాలకు వెళ్ళిపోయాడట.

లోకే: ఎందుకు వెళ్ళాడు?

నేను: సరే! మీ ఇద్దరూ లాయరు ప్రశ్నలు వేస్తూ ఉంటే నేను జవాబు చెప్పకపోతే బ్రతకనిస్తారు గనకనా! వినండి. నిశాపతి నన్ను ప్రేమించాడు, పెళ్ళిచేసుకోమని కోరాడు. నేను పెళ్ళి చేసుకోనన్నాను. అతడు కించపడి వెళ్ళిపోయాడు.

అక్కణ్ణుంచి వాళ్ళ ప్రశ్నలు, నా జవాబులు. జరిగిన సంగతి అంతా చెప్పాను. వాళ్ళు తెల్లపోయారు.

సోఫీ: హేం, నీకోసం ఈ నలుగురు పురుషులు కాసుకుని ఉన్నారంటావా?

లోకే: తీర్థమిత్రుడికి ఇదివరకే పెళ్ళి అయినది. అతని భార్య చక్కనిచుక్క. ముగ్గురు ముద్దులు గులికే వెన్నముద్దల పాపలు. రెండేళ్ళవాడు అతనికి కొడుకున్నాడు. ఎనిమిదేళ్ళూ, అయిదేళ్ళూ గల బాలికలిద్దరు. కనక తీర్థమిత్రుడుకీ మన హేమానికీ పెళ్ళేమిటి? ఇక కల్పమూర్తి? హేమం తల్లి

తండ్రుల్ని అడిగితే వాళ్ళిద్దరూ తమ అభ్యంతరం లేదనీ, అమ్మాయి యిష్ట మనీ అన్నారు. ఈ అమ్మాయిగారు జవాబు చెప్పదు. పైగా కల్ప మూర్తిని ఏడిపిస్తుంది. ఆతణ్ణి వదలదు. ఆతనికి ఆశా వదలదు.

సోఫీ: పాపం, వట్టి వెఱ్ఱివాడు. త్యాగతి నాకో పెద్ద సమస్యగా కన బడుతాడు.

నేను: ఆంగ్ల స్త్రీలకు భారతీయ పురుషు లెప్పుడూ సమస్యలె సోఫీ!

సోఫీ: భారతీయ స్త్రీలకు ఆంగ్ల పురుషులు సమస్యలు కారా ఏం?

లోకే: మీ మగవాళ్ళు మాకు సమస్యలుకారు. మీ ఆడవాళ్లే మాకు పెద్ద సమస్యలు. మీ జాతిమాత్రం మాకు పెద్దసమస్య. మా దేశం మీవాళ్లు ఒదలరు. ఏవో మాటలంటారు. మీ జాతి మాట నిలబెట్టుకొనే జాతి అంటారు. మా విషయంలో మాత్రం మీ మాట నీటిమూటే!

సోఫీ: భారతీయులు ఒక్కమాట మీద నిలుస్తారు. మీ గాంధీగారికే రోజు కో కొత్తగొంతుక. ఇవాళ ఓటి అంటాడు, రేపు ఓటి అంటాడు.

లోకే: గాంధీమహాత్ముణ్ణి అంత బాగా అర్థం చేసుకున్నావు?

నేను: మళ్ళీ మీ ఇద్దరూ వాదం మొదలు పెట్టారు; మా మేడ కొంచెం కదలి పోయిందేమో చూస్తాను. అసలు త్యాగతి సంగతి మొదలుపెట్టి ఇటు పక్కన గాంధీగారి దగ్గరకు వచ్చి ఊగుతున్నారేమిటి మీ యిద్దరూ?

ఇంతలో త్యాగతే మా దగ్గరకు వచ్చాడు.

లోకే: మిమ్మల్నిగురించే మాట్లాడుతున్నాం. మీరు వెయ్యేళ్ళు ఆయుర్దాయం.

19

త్యాగతి: ఏమిటి అంత తీవ్రంగా మాట్లాడుతున్నారు?

లోకే: గాంధీమహాత్మునిగురించి వాదన వచ్చింది, ఇద్దరికి.

ఆమె వాదనసంగతి త్యాగతికి విపులంగా చెప్పింది, లోకేశ్వరి.

త్యాగతి: హిమాలయాలనుగురించి వాదనవస్తే ఎంతో, మహాత్మునిగురించివచ్చినా అంతే! అమ్మా సోఫీ, ఆంగ్లరాజ్యానికి చర్చిల్ ఇప్పుడు ముఖ్యపురుషుడు. అతను లేకపోతే ఆంగ్లేయులు యుద్ధం విజయం పొందడం దుర్ఘటంకదా! కాని ఆయన చిత్తవృత్తులు మనం అర్థంచేసికోగలమా? మా మాట అలా ఉంచు. మీ ఆంగ్లజాతిలోని ప్రముఖులు అర్థంచేసికోగలరా? అలాంటి సందర్భంలో ఆధ్యాత్మిక దేశమైన మాదేశంలో ఆధ్యాత్మికపురుషుడైన మహాత్ముడు మీకు అర్థంకాడు. కాని మీలోని మహానుభావు లనేకు లాయన్ను అర్థం చేసుకొన్నారు. అలాగే మాలో కొందరు చర్చిలును సంపూర్తిగా అర్థంచేసికొన్నవాళ్ళూ ఉన్నారు.

నేను: భౌతికం, ఆధ్యాత్మికం అంటావు. ఏమిటా భౌతికమూ, ఆధ్యాత్మికమూ?

త్యాగతి: క్షేమం! ఒక్కసంగతి అడుగుతాను. మనకీ, పశువులకూ తేడా ఏమిటి?

నేను; పశువులకు మెదడు లేదు, మనకు మెదడు ఉంది,

త్యాగతి: పశువులకూ మెదడు ఉంది కాని అది చిన్నది; మనుష్యుల మెదడంత క్లిష్టమైనది కాదు. సరే మనుష్యుడూ తన పిల్లల్ని ప్రేమిస్తాడు, జంతువులూ ప్రేమిస్తవి. ఆ రెంటి ప్రేమలో తేడా ఉందా?

సోఫీ: ఉండకేం? జంతువు అవసరం ఉన్నంతసేపే, తర్వాత ప్రేమనే మరిచిపోతుంది.

త్యాగతి: కాని మనుష్యుడు జీవితం ఉన్నదాకా ఎందుకు ప్రేమిస్తాడు? చచ్చిపోయిన చుట్టాల్ని, స్నేహితుల్ని, గొప్పవారిని ఎందుకు ప్రేమిస్తాడు? దేశం అని ప్రాకులాడుతాడు, మానవలోకం అని గగ్గోలుపడతాడు ఎందుకు సోఫీ?

20

ఆడవాళ్ళకీ మగవాళ్ళకీ ఉండే సంబంధానికి—మతానికీ ఏం చుట్టరికం ఉంది? నైతికం అంటే యేమిటి? కామపరమైన స్త్రీ పురుష సంబంధము నైతికంగా మానవుల్ని అధోగతిలో పడేస్తుందని ఎలా నమ్మగలము?

ఈ ఆలోచనలు ఒంటిగా ఉన్నప్పుడల్లా నాకు వస్తూనే ఉన్నాయి. ఈ విషయాలనుగురించి నాతో సమానంగా ఆలోచిస్తుంటాడు తీర్థమిత్రుడు. నైతికమనేది మానవులలో ఒకరి కొకరు కష్టం కలిగించకుండా ఉండడము. అందుకనే మనుష్యుణ్ణి మనుష్యుడు చంపడము తప్పైనా, వారూ వీరూ ఒప్పుకుంటే యుద్ధంలో ఒకర్నొకరు చంపుకోవచ్చును. కాని అది దేశపరం కావాలి అంతే.

అలాగే స్త్రీ పురుష కామసంబంధము! ఈ పక్షం ఆపక్షం ఒప్పుకుంటే నీతిదూర మెట్లా అవుతుంది? పిలిచేవారు పిలవబడేవారు ఒప్పుకొనికదా భోజనాలకి వెడుతున్నారు? అలాగే పిలిచేవారు పిలవబడేవారు ఒప్పుకుంటే స్త్రీ పురుష సమాగమం నీతిదూరం కాదనే నాకు తోస్తూఉంటుంది.

ఈవిషయంలో నాకూ, త్యాగతికీ భేదాభిప్రాయాలున్నాయి. మా కల్పమూర్తి ఈ వాదన ఒచ్చేటప్పటికి చెవులు మూసుకుని పరుగెత్తుతాడు. ఈ వాదనలో సోఫి నన్ను బలపరస్తూనే ఉంటుంది. కాని ఆ బలపరచడం వట్టి వాదనకోసమేనని నా అనుమానం! లోకేశ్వరిమాత్రం తన అభిప్రాయమేమిటో ఎప్పుడూ చెప్పదు.

చదువుకోని భారతాంగనల్లో వివాహంవినా, స్త్రీ పురుష సంబంధము నైతికానికీ మోక్షానికీ కొన్ని వేలకోట్ల యోజనాల దూరము ఉందని సాధారణాభిప్రాయం. మనోబలం కొంత తక్కువగా ఉన్నప్పుడు కొందరు స్త్రీలు మగవాడి మాయలకు లోబడి, ఎప్పుడైనా తమ దేహాల్ని వాళ్ళ కప్పచెప్పడం ఉన్నది. ఇవి సాధారణ కుటుంబాలలో అప్పుడప్పుడు జరిగే రహస్యసంఘటనలు. అవి లోకానికి కొంచెముగా తెలియవచ్చును, తెలియకనుపోవచ్చును. అనేక యుగాలనుంచి వచ్చింది గాబట్టి కాబోలు యీ నైతిక ఆధ్యాత్మికాభిప్రాయం, నేను నాలో ఎంత వాదించుకున్నా నాకు తెలిసియున్నా తెలియకుండానున్నా కూడా నాచుట్టూ గోడలు కట్టుతూ ఉంటుంది.

నాకు ఒక్క పురుషుడూ నచ్చడు. నాలో ఏదో ఒక మహత్తరమైన శక్తి ఉన్నదనీ, నాలోని స్త్రీత్వము అద్భుతమైన స్వరూపము తాల్చిందనీ, నాలోని స్త్రీత్వము ఒక విధమైన పరిపూర్ణత పొందిందనీ నా చిన్నతనాన్నుంచీ మహోవధికమగు భావము పెంపొందివస్తూనే ఉంది. ఈ భావమే నా హృదయంలోని గీటురాయిమీదగీసి వాళ్ళ పురుషత్వాన్ని పరీక్షచేస్తూంటుంది, నామనస్సు.

నా పురుషస్నేహితులు నలుగుర్ని ఆ గీటురాయిమీద గీసుకుని స్నేహం చేయలేను నేను. ఏ కారణాలవల్ల వీళ్లు నాకు స్నేహితులయ్యారా అని నేను ఆలోచిస్తూంటాను.

అయితే స్నేహానికి కారణాలు వెతికితే దొరక్కపోవు. కొన్ని విషయాలు సంభవించడము కారణాలు చూచుకొని సంభవించవు. అవి సంభవించిన తర్వాత కారణాలు వెదికితే దొరుకుతాయి.

ఆడదానికీ ఒక ఆశయపురుషుడు ఉంటాడు. నాకు వయస్సు వస్తోంది అన్నప్పుడు కామభావాలు కలిగేవి. కాని వాటి తత్వము నాకు ఏమీ తెలియదు. యవ్వనము పొందిన బాలకులు నన్ను చూస్తే నాకప్పుడు ఆనందం. వాళ్ళకు తెలియకుండా వాళ్ళని చూడడమూ ఆనందంగానే ఉండేది. ఈ వికారాలు అనేక విచిత్రమైన పోకళ్ళు పోయేవి. కరకాగారు వ్రాసినట్లు భారతీయ స్త్రీలకూ పురుషులకూ కామవికారాలు అంతంత దూరంలోనే ఉంటూ ఉంటాయి.

ఇంతకూ నా ఆశయపురుషుని రూపం నాకు రిజ్మాత్రంగానే నా భావనేత్రాలకు గోచరించేది. కాని, ఇది అని నేను నిర్ధారణ చేసుకునే స్పష్టత లేకపోయేది. యవ్వనం ముద్దకట్టినవాడు, దేహం కండలు తిరిగి, సన్నగా గంధం చెక్కతో చెక్కిన పరిమళం, సౌమ్యమూ కలిగినవాడు, సంతతానందమూర్తి, గంభీరకంఠనర్తితగానం కలవాడు, కళామూర్తి, సర్వవిజ్ఞానకోవిదుడు, ముఖ్యంగా ధనలేమిలేనివాడు, సకల సద్గుణసంపన్నుడు.

ఇల్లాంటి ఉత్తమపురుషు డెవ్వరు, ఎక్కడ? ఆతన్ని ఊహించుకొని నేనూ పాటలు రాసుకునేదాన్ని.

ఎచ్చటుంటివోయీ? ఓ పురుషమూర్తీ
ఏల రావైతివీవూ!
పసిమి పచ్చని బలము బంగారు పండునో
మిసిమి యవ్వనకాంతి మేలమ్ములాడునో?
ఎచ్చటుంటివోయీ ఓ పురుషమూర్తీ
నీ యెడద మింటిదెస మావరించిన నేను
నిత్య భాసిత సుధా నిర్గతానందమును
ఎచ్చటుంటివోయి!
నీవేన నాధుడవు! నీవేన ఈశుడవు!
నీ లోననే నేను నృత్య మయ్యెడి దాన
ఎచ్చటుంటివోయీ!

21

మా అమ్మగారూ మా నాన్నగారూ ఆదిలక్ష్మీహరులు! మా నాన్నగారి పేరు వినాయకరావుగారు. మా అమ్మగారి పేరు వెంకటరామమ్మ. మా అమ్మ మా నాన్న రెండవ భార్య అని ఎవ్వరూ అనుకోరు. మా తలిదండ్రులకు నేనే ప్రాణం, నేనే బ్రతుకు.

మా అక్క చిన్నతనంలో పోవడంవల్ల అప్పటికి ఆరేళ్ళ బాలికనైన నన్ను తీసుకువచ్చి, విసుక్కొంటూ చికాకుపోయి మదరాసులో కాపురం పెట్టారు. మేము వచ్చిన రెండేళ్ళకు మైలాపూరులో, ఆళ్వారుపేటలో పిఠాపురంవారి 'డెన్మోర్‌హౌసు' స్థలాల్లో ఒక అందమైన మేడ కొన్నారు మా నాన్నగారు.

సంగీతానికి ఒక మేష్టరు; ఇంగ్లీషు, లెక్కలు, ఫిజిక్సు, కెమిష్టరీ మొదలయినవానికి ఒక బి. ఏ.; తెలుగు, సంస్కృతం, చరిత్ర, భూగోళంకు ఒక తెలుగు సంస్కృతం ఎమ్. ఏ. గారు నాకు ముగ్గురుపాధ్యాయులు. నా ఇష్టం వస్తే చదివేదాన్ని. లేకపోతే మానేసేదాన్ని. మా భవనంలో నేనే రాణిని.

మా నాన్నగారికి అరవై రెండేళ్ళు వచ్చాయి. మా అమ్మకు నలభై మూడు. అయినా వాళ్ళిద్దరూ చిన్నవాళ్ళల్లాగే ఉంటారు. మా నాన్నగారు కొంచెం బొద్దుమనిషి అయినా మరీ అంత ముసలివానిలా ఉండరు. కాని, చిన్నతనంలో ఉన్నశక్తి అవీ లేవంటూ, ఏదో మూల్గుతూనే ఉంటారు. డాక్టరు వెంకటప్పయ్యగారు వారానికి మూడురోజులు మాయింటికి రావలసిందే.

మా అమ్మగారు నలభైమూడేళ్ళకే తల నెరసిపోయి, పండులా అయిపోయింది. రహస్యంగా నాకు తెలియకుండా ఎంత ఏడ్చేదో! అందుకోసమే ఆవిడ కళ్ళకు ఎప్పుడూ జబ్బులే. ఎప్పుడూ కళ్ళవైద్యమే! కళ్ళాస్పత్రి కోమన్ నాయరుగారు ఆమెకు ఎప్పుడూ ఏదో వైద్యము చేస్తూనే ఉంటారు.

మా అక్కకోసం మా అమ్మ ఏడ్వని రోజు లేదు. ఎవరైనా చుట్టాలు రావడం మా కందరికీ భయం. ఏ పండుగ వచ్చినా భయమే! నన్ను చూచి కళ్ళు తుడుచుకొని వెడనవ్వు నవ్వుతుంది. "ఎందుకే అమ్మా ఆ కళ్ళనీళ్ళు" అని అంటే తన కంటిలో ఏదో నలక పడిందంటుంది. 'అమ్మా మళ్ళీ ఏడుస్తున్నావూ' అని నే నంటే 'ఛా! నేనేడ్చానా నాన్నా? నువ్వు వట్టి వెఱ్ఱితల్లివి నాన్నా! నీకు అస్తమానం నాకళ్ళల్లో నీళ్ళే కనపడతాయి' అని అంటుంది.

మా అమ్మా మా నాన్నా దుఃఖం చూస్తే, మా అక్కకోసం అంతా ఏడుస్తారు. ఆవిడ ఎంత మంచిదో అని అనుకుంటాను. మా అక్కపేరు శకుంతల. మా అక్క అంత నాకు జ్ఞాపకం లేకపోయినా మా అక్కను గురించి అన్ని కబురులు వినడంచేత, మా అక్కను చూచినట్లే ఉంటుంది నాకు.

మా పినతండ్రి పినపాపారావుగారున్నారు. వారు అప్పుడప్పుడు సకుటుంబంగా మదరాసువచ్చి మాదగ్గిర ఓ పదిహేను రోజు లుంటూ ఉంటారు. మా పినతండ్రి అంటే మా నాన్నగారి పెదతండ్రికొడుకు. మా పాపారావు

బాబయ్య నవ్యసాహిత్యకవుల్లో ఒకరు. ఆయన కవిత్వం అచ్చంగా రాయప్రోలు సుబ్బారావుగారి కవిత్వంలాగే ఉంటుంది. ఆయన మా అక్కను వర్ణించి చెప్తూ ఉంటే నా కళ్లు చెమరించి, నా గుండె దడ దడ మని, ఈ లాంటి అక్కను ఎల్లా పోగొట్టుకొన్నానా అని, నేను రహస్యంగా కళ్ళనీళ్ళు తుడ్చుకునేదాన్ని.

పాపారావు బాబయ్యకూ మా త్యాగతికీ ఎందుకో అపరిమితమైన స్నేహం.

మా నాన్నగారు, మా అమ్మ మా త్యాగతితో అంత చనువుగా ఉండడం మా స్నేహితలోకాని కందరకూ ఆశ్చర్యం వేసేది. ఎవ్వరీ త్యాగతి?

ఓరోజున మా లోకేశ్వరి మా పాపారావు బాబయ్యతో చాలా సేపు మాట్లాడి నా దగ్గరకు వచ్చింది. ఆ రోజున లోకేశ్వరి హృదయంలో ఏదో రహస్యవిషయం ప్రవేశించిందని ఆశ్చర్యపడ్డాను.

మా బాబాయి గుంటూరు వెళ్ళిపోతూడూ సకుటుంబంగా. ఆయన కుమార్తెలు నా చెల్లెళ్ళు వనకుమారి, రాగమాలికాదేవి నన్ను కౌగిలించుకొని 'అక్కా గుంటూరు ఒక్కసారి రావే! పెదనాన్నగారు మదరాసు కదలరు. నువ్వూ మదరాసు కదలవు! వెడితే విశాఖపట్నం ఉపన్యాస పరీక్షకు వెళ్తావు. బొంబయి వెడతావు, కలకత్తా వెడతావు. గుంటూరుకూ యూనివర్సిటీ వచ్చిందిలే. నీ చదువు పూర్తి అయింది. మా చదువులు చూడడానికైనా రావే!' అని అన్నారు.

వాళ్లిద్దరని కౌగిలించుకొని, ముద్దుపెట్టి, ఎన్నో బహుమతులు ఇచ్చి పంపాను. రైలుకువెళ్ళి ఇంటరులో కూచోబెట్టి వచ్చాను.

ఇంటికి రాగానే మా లోకేశ్వరి నా చేతిలో ఓ కట్ట పెట్టింది.

'హేమం ఇదంతా ఈరాత్రే చదువు! నా చేతికి ఈ ఉదయమే వచ్చింది. స్కూలులో పాఠాలు ఎల్లా చెప్పానో, కాని వ్రాతపుస్తకం మాత్రం పూర్తి చేశాను' అని పారిపోయింది.

ఆ చక్కని బైండుపుస్తకం పైపేరు చూస్తే 'త్యాగతి కథ' అని ఉంది.

అది చూడగానే ఎందుకో నా చేతులు వణికినవి. నా కపోలాల చిరు చెమటలు పట్టినవి.

త్యాగతి కథ

1

సముద్రంలో ఎక్కడనో ఒక అలపుట్టి, పైకి ఉరికి, లోతులకుదిగి ప్రపంచ సంచారానికి బయలుదేరినది. మహా నక్షత్రగోళంలోంచి విడవడి ఒక తేజః ఖండము తన ప్రథమ గ్రహస్థితిని పొందినది. గుంటూరుజిల్లా తెనాలితాలూకా భట్టిప్రోలు గ్రామంలో ఇప్పటికి ముప్ఫైఏళ్ళ క్రితము ఒక విచిత్ర ముహూర్తములో నా మొదటి యేడ్పు లోకము, రాత్రి, నక్షత్రాలు విన్నవి. ఆ ఊరు మా మేనమామల ఊరు. మా అమ్మకు నేను నాల్గవ కొన్పు. మూడవ

కొన్ని మా స్వంత గ్రామమైన కొల్లిపరలోనే సంభవించినది. కుమారుడు పుట్టి నష్టపడినాడట. కొట్టి నా జననం మా మేనమామగారింటనే. జాల తండ్రిగండాన పుట్టినాను కాబోలు! నా మూడవ యేటనే తండ్రిదిక్కులలో లీనమైపోయినాడు.

సాలుకు ఏడువేల రూపాయల ఆదాయము వచ్చే ఆస్తికి నేనొక్కణ్ణే కుమారుడను అవడంచేత, జనకుడి సంపాదించినవాడనని నన్నందరూ హేళన చేసినప్పటికినీ నా చిన్నతనం మాత్రం రాజభోగంగా జరిగిపోయింది. నన్ను చూచుకొని మా అమ్మ దుఃఖమంతా దిగమింగి అహల్యాబాయిలా రాజ్యపరిపాలన చేసింది. వీధిలోనికివచ్చి మొగం చూపించకపోయినా భూములు కౌలుకియ్యడంలో, తమలపాకుల తోటల మగతా వసూలుచేయడంలో, పది యెకరాల స్వంత వ్యవసాయము పర్యవేక్షణ చేయడంలో మా అమ్మగారు వీరనారీమణిలాగే ప్రవర్తించేవారు. నేను నిద్రపోతున్నాననుకొన్నప్పుడు ఒక్కొక్కరాత్రివేళ తన భర్తను తలచుకొని వాపోయిన సమయాలు నేను కనిపెట్టినవి ఉన్నవి. అప్పుడు నేను పక్కమీదినుంచి గభుక్కున లేచి మా అమ్మ మెడ కౌగిలించుకొని 'అమ్మా, ఏలవకు, అమ్మా ఏలవకు' అని నేనున్నూ ఏడ్చేవాడనట.

దూరదూరాన్నుంచి దర్శించిన విగ్రహంలా నా తండ్రిగారు జ్ఞాపకం. ఆయన ఎడమచేతికి నాలుగు ఉంగరాలుండేవి. పొడుగాటి మీసాలు, చెవులకు రవ్వలకమ్మలు. కోలమోము. చక్కని చామనచాయ, తీక్ష్ణమైన చూపులతో నన్ను చూస్తూ పైకెత్తి 'నాన్నా నీవు పుట్టావు, ఇక నేను వెడుతాను' అని ఆయన అన్నమాటలు ఇప్పటికీ నాకు ఏవో వేదమంత్రాలులా తోస్తూ ఉంటవి.

మా అమ్మ అంత అందమైనది కాదు. కళ్ళల్లో ఉన్న ప్రేమ కాంతులు తప్ప కనుముక్కు తీరుల్లో సౌందర్యము తక్కువ. కాని మాతృదేవతా కాంతులెప్పుడూ ఆమె ముఖంలోంచి ప్రసరిస్తూ ఉంటవి. నాకు జ్ఞానం వచ్చినప్పటినుంచి తెల్లటి వస్త్రము కట్టుకొని ముసుగు వేసుకొన్న రూపమే! కాని, సర్వభూషణాలంకృతయై, సౌభాగ్యవంతమైన ఆమె కురులు జడగా ముడిచి, సిగ చుట్టుకొని బనారస్ చీర కట్టుకొన్న ఆమె రూపము నేను మా యింట్లోని ఫోటోలలో మాత్రనే చూచినాను. పూజాపీఠము ముందు కూర్చొని జపం చేసుకుంటుంటే మా అమ్మ పీతాంబరధారిణియైన యోగినీ దేవతలా ఉండేది.

ప్రతి పండుగకీ మా అక్కయ్యలిద్దరూ వస్తుండేవారు. మా పెద్దక్కయ్య నాకన్నా పదేళ్ళు పెద్ద. మా రెండో అక్కయ్య నాకన్నా ఏడేళ్ళు పెద్ద. నా నాల్గవయేటను మా పెద్దక్కగారు తన అత్తగారూరైన బందరుకు కాపురానికి వెళ్ళినది. మా పెద్దక్కగారి పెళ్ళి మా తండ్రిగారే చేసినారట. నాకేమీ జ్ఞాపకంలేదు. నా ఐదవ ఏటను మా చిన్నక్కగారి పెళ్ళి జరిగినది. పెళ్ళివారు గుంటూరునుంచి తరలివచ్చినారు. మా మేనమామవైపువారు, మా అన్నదమ్ములవారు మమ్మాదుకొని వివాహము అత్యంత వైభవముతో చేసినారు. అప్పుడే నావడుగు కూడా అయింది.

మా అమ్మ నా చదువు కొరకు రేపల్లెలో కాపురము పెట్టినది. అక్కడా మాకు పెద్దకామాటంగానే ఉండేది. మా క్లాసు మాస్టరే నాకు ప్రయివేటుగా చదువు చెప్పేవాడు. క్లాసులో మొట్టమొదటగా ఎప్పుడూ ప్యాసవుతూ ఉండే వాణ్ణి. సెలవలకు ఇంటికి రావడమంటే ఎంతో సరదాగా ఉండేది. తోటల వెంట తిరగడం, పొలాలవెంట తిరగడమంటే నా చిన్నహృదయం ఎగిరి గంతు వేసేది. నాకు కమ్మవారబ్బాయిలు, గొల్లబాలకులు, బ్రాహ్మణార్భకులు చాలా మంది స్నేహితులుండేవారు. వీళ్ళందరకీ నాయకుణ్ణి నేను. తెనాలిలో సెకండు ఫారం చదువుతున్న నూరపరెడ్డీ, వెంకటాద్రియయ్య చౌదరీ కూడా నా మాటంటే గీచినగీటు దాటేవారు కారు. నా కోసం మా అమ్మ ఎప్పుడూ ఏదో చేస్తూనే ఉండేది. మినపరొట్లో, చేగోడీలో, పకోడీలో, జంతికలో ఏవో అవి మూటలు పట్టుకొచ్చి, నా స్నేహితులకు విందులు, ఫలహారాలు పెట్టేవాణ్ణి. ఏ స్నేహితు నింటికి వెళ్ళినా ఆ స్నేహితుని పెద్దలందరూ ఎంతో ప్రేమతో నన్ను పల్కరిస్తుండేవారు.

ఆ రోజుల్లోకూడా ఘంటి వినాయకరావుగారు నేనంటే చూపించే ఆపేక్ష నిరుపమానమైంది. ఆయనకూ మా తండ్రికీ పరమస్నేహము. ఆయనకు పిలక ఉండేది. పద్ధతినియోగ మంటే అపరిమితమైన ప్రేమ. నందిరాజా దీక్షితులవారంటే ఎంతో భక్తి. నియోగ మహాసభలకు వేలకువేలు ఖర్చుచేస్తుండే వారు. మా తండ్రిగారికి పద్ధతియందు నమ్మకముండేది కాదట. మా నాయన గారిని శ్రీ ద్వైవద్వైతమతస్థాపక దీక్షితులుగారెప్పుడూ హెచ్చరిస్తుండేవారట. పద్ధతి నవలంబించిన వినాయకరావుగారికిని, పద్ధతి నవలంబించని మా తండ్రిగారైన శేషాచలపతిగారికిన్నీ కృష్ణార్జున మైత్రివంటి గాఢస్నేహమని పెద్దలు చెప్పుతుండేవారు.

ఘంటి వినాయకరావుగారు నేను కనబడగానే 'ఒరే మూర్తీ!' అని దగ్గరకు పిలిచి ఒళ్ళో కూర్చోపెట్టుకొని నా తలను వ్రేళ్ళతో సవరిస్తూ 'నీకు మీ అమ్మగారి పోలికలు, మీ నాన్నగారి తెలివితేటలన్నీ ఉన్నాయిరా. పరీక్షలన్నీ ఫస్టుగా ప్యాసై గొప్పవాడివై లోకంలో పేరు ప్రతిష్ఠలు సంపాదించుకో' అని అనేవారు. ఈ ముక్కలు ఎన్నివేల సార్లన్నారో ఇప్పటికీ నా చెవుల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటవి.

నా చిన్నతనంలో చంటిబిడ్డలంటే అసహ్యం. వాళ్ళు బట్టలు మలినం చేస్తారని పెద్దక్కగారి బిడ్డల్ని ఎప్పుడూ ఎత్తుకునేవాణ్ణి కాను. దూరంనుంచి ఒకవేలుతో ముట్టుకునేవాణ్ణి. మా మేనమామగారి బిడ్డల్నీ అంతే. అలాంటి నా చిన్న హృదయానికి ఒక బాలికంటే అదేదో విపరీతమైన అనురాగముండేది. ఆ బాలిక పుట్టినప్పటినుంచి 'నీ పెళ్ళాము నీ పెళ్ళా'మని వాళ్ళ అమ్మా, నాన్నాకూడా నన్ను వేళాకోళం చేసేవారు. ఆ చిన్నప్పటి మాటే నాకు పరమ వాక్కయినది. నా అయిదవ ఏటను ఆ బాలిక జన్మ తాల్చినది. పాలబుగ్గల పైన ఉన్న ఆ నాటి నాకళ్ళకే, పొత్తిళ్ళలోని ఆ వెన్నముద్దల బాలిక సర్వ

సౌందర్యాలకు నిక్షి అనాలోచేని. ఆశాలిక్కుతల నిలపనం వచ్చి అయినా సెల వంచి కూడా నే నెక్కడ పడవేస్తానో అనే భయంలోనే ఎప్పుడుంటుండే వాణ్ణి. ఎంత చిక్కుల్లో ఉన్నా 'శకుంతల' అని నేననగానే ఆ పాప ఊకొట్టేది. ఆ అమ్మాయి వినాయకరావుగారి ప్రథమ సంతానం.

వినాయకరావుగారి ప్రథమ భార్య, పిల్లలు లేకుండానే ఇరవై రెండవ యేట కాలము చేసింది. అప్పుడే రెండో భార్యను చేసుకొన్నారట. రెండవ భార్యకు చాలా కాలమువరకు కాన్పు రాలేదు. శేషాచలపతిలో నియ్య మందుటకైనా నాకు బిడ్డలు కలగలేదే అని ఆయన దిగులుపెట్టుకునే వారట. మాతండ్రిగారు పోయిన రెండేళ్ళకు వారి ప్రథమ పుత్రిక ఉద్భవించినది. అందాల ఆ చిన్నపాప నేనెత్తుకొన్నప్పుడు చాకలి తెచ్చిన బట్టలైనా సరే, ఆమె అశుభ్రపరచినా మాట్లాడకుండ ప్రక్కనే ఉన్న మా యింటికి పరిగెత్తుక వెళ్ళి ఆ బట్టలువిడిచి శుభ్రమైన బట్టలు కట్టుకొని వచ్చేవాడిని. నేను చదువుకు వెళ్లేసరికే శకుంతల తప్పటడుగులు వేస్తుండెది. మొదటిసారి సెలవలకు వచ్చినప్పుడు, ఆమె ముద్దుమాటలు మాట్లాడినది. రెండవసారి సెలవలకు వచ్చినప్పుడు, మొదటనన్ను చూచి క్రొత్తచేత సిగ్గు పడినా రెండవదినం నా మెడచుట్టి నన్ను వదిలింది కాదు.

బంగారపు తీగల ఒళ్ళు, ఒత్తు జుట్టు ఆ పాపకు. నేనక్క తీసుకపోవడము తెలిసేదికాదు. జుట్టుమధ్యనుంచే కళ్ళతో చూస్తూ మాట్లాడేది. 'బావ వత్తేలు ఓతికత్తులు తెత్తి పెత్తాడు' 'నాన్నా బావను పెల్లి తేసుకుంతా' అని అంటూ ఉంటే దేహ మనః ప్రాణాలతో కాంక్షించి పెళ్లిచేసుకొన్న నవయౌవనుని హృదయంలా నా హృదయము దడదడ మనేది, పాలకడలిపొంగులా పై కుబికిపోయేది.

నేను పదేళ్ళ కుర్రవాణ్ణి, ఆమె అయిదేళ్ళబాలిక. మే మిద్దరం చిన్నతనాన్నుంచి ఒకే కంచంలో తినడ మలవాటు. వాళ్ళింటికి వెళ్లినా వాళ్ళమ్మ ఒకే వెండికంచంలో మాకు అన్నం పెట్టేవి. ఒకొక్కప్పుడు మా యింట్లోనే రాత్రులు నా మంచంమీదనే, నా ప్రక్కన పడుకొని నిద్రపోయేది. మా నిద్దురలో ఆమె నాన్నగారు వచ్చి ఎత్తుకొని తీసుకపోయేవారట. వాళ్ళమ్మ ఏమి పెట్టినా నాకు పెట్టకుండా తినేదికాదు. నే నేమి సంపాదించినా శకుంతలకు పెట్టకుండా తినేవాణ్ణి కాదు.

నేను విన్నకథలు, చదివిన కథలు ఆమెకు చెప్పేవాణ్ణి. ఆమెకు వాళ్ళ అమ్మమ్మ చెప్పిన ఈగ పేరు మరచిన కథ, రాజుకు ఏడుగురు కొడుకుల కథ, పేను కథ, కాకీ పిచ్చుక కథ, తన తియ్యనైన లేత మాటలతో,

'పేదరాసి పెద్దమ్మా
పెద్దమ్మ కోలుకా
కోలుకుచేతి గొడ్డలా
గొడ్డలి కొత్తే చెత్తా
చెట్టుమీద వాలిన పిత్తల్లాలా

పిత్తలుతాగే నీల్లా
నీల్లల్లో తిరిగే తేపల్లాలా
తేపల్ని పత్తే జాలరివాలా
నా పేరేమిటి?

అని కథ చెప్పుతుంటే, నా ఆ చిన్ననాటి దశలోనే ఆ మాటలతో కలిసిపోయి ఏ లోకాలలోనో పోయేవాడిని. ఆమె ఆకథ ఎన్నిమారులు చెప్పినా క్రొత్త అందాలతో కనబడేది. గుజ్జనగూళ్ళ ఆటలాడే వాళ్ళము. 'నేను బువ్వ వండుతాను, నీవు కత్తెరకు వెళ్ళిరా బావా' అని ఆమె అన్నప్పుడు ఆ బొమ్మరిల్లే మహాభవనమై ఆ వేయించిన కందిపప్పే పంచభక్ష్య పరమాన్నాలై, ఆమె నా దివ్యసుందరి గృహిణియై, రాజ్యభారము వహించిన ఒక ఉన్నతోద్యోగిని నేనై, అవ్యక్తంగా క్రీడలలో నా కా రోజుల్లో మహదాశ్చర్యమైన ప్రపంచమొకటి ప్రత్యక్ష మయ్యేది. ఒక్కొక్కఏడు నాకు పైపడుతున్న కొలది, మాయిం దొకరి కొకరి కున్న ప్రేమ ద్విగుణీకృత మయ్యేది.

ఒక రోజున మా స్నేహితులకు ఆట యుద్ధమునుంచి నిజమైన యుద్ధము వచ్చినది. తోలు బొమ్మలాట చూచిన ఫలితమని. ఒక జట్టు పాండవులు, ఒక జట్టు కౌరవులు. నేను అర్జునుణ్ణి. పడిపోయిన దుర్యోధనుడి తలపాగా కోస్తున్నట్టు నేను నటిస్తున్న సమయంలో ఆ దుర్యోధనుడి జుట్టు కొంచెము లాగినాను. పధ్నాలుగేళ్ళ రెడ్డిపిల్లవాడు కోపముతో లేచి, అయిదువేళ్ళు అంటేట్టు చెంపపెట్టు ఇచ్చినాడు. ఒక నిమిషం తెల్లబోయినాను. రెండవ నిముషం కళ్ళ నీళ్ళు తిరిగినవి. మూడవ నిముషం వెర్రికోపంవచ్చి పొట్టమీద తన్నినాను. ఆ మరునిముషంలో వాడిజుట్టు నేను, నా జుట్టు వాడు పీకోవడము, గ్రుద్దుకోవడం, తన్నుకోవడం. స్నేహితులందరు చుట్టుగూడి నవ్వడం. ఈ మహాయుద్ధంలో ఎక్కడనుంచి వచ్చిందో శకుంతల, వాళ్ళ నాన్నగారి పేపబెత్తము పట్టుకొని గబగబవచ్చి దడదడ ఆ రెడ్డిస్నేహితుణ్ణి నాలుగు తగిలించింది. సోగలైన ఆమె కళ్లు అప్పుడు స్ఫులింగాలు ఆర్చినవి. మహాగ్నిహోత్రాలై వెలిగినవి. 'మా బావను కొడతావా వెధవా నిన్ను చంపేస్తా'నని మహాకోపముతో పలికినది. ఆ రెడ్డిబాలుడు తెల్లబోయి, నాజుట్టు వదిలినాడు. నేను తెల్లపోయి వాడిజుట్టు వదిలినాను.

నన్ను థర్డుఫారంలోకి వేసినప్పటికి నాకు పండ్రెండవ యేడు, శకుంతలకు పదవ ఏడు. బావతోవెళ్ళి రేపల్లెలో చదువుకుంటానని ఆమె పోరు పెట్టింది. పుత్రికమీద ప్రేమతో వినాయకరావుగారు రేపల్లెలో కాపురము పెట్టి పిల్లను అక్కడ ఆడపిల్లల బడిలో చేర్పించినారు. అప్పుడామెకు కలిగిన సంతోష ముత్తుంగ తరంగము లైనది. మా మా స్కూళ్ళనుంచి రావడంతోనే మేము కలుసుకొనేవాళ్ళం. 'నాకు సంగీతం చెప్పించు నాన్నా' అని ఆ పదేళ్ళ బాలిక. సంగీతం కూడా ప్రారంభించింది. రోజూ క్లాసులో చదువుకొన్న పాఠాలు నాకు ఒప్పచెప్పేది. పాఠంలో ఏమాత్రం అనుమానం వచ్చినా నన్నడగవలసిందే.

తన ప్రయివేటుమాస్టరుకన్నా నేను బాగాపాఠం చెప్పగలనట. ఆ చిన్ననాటి రోజుల్లోనే నేను బి. ఏ. చదువుతున్న కుర్రవాణ్ణి అన్నట్లు సంచరించేది.

తన చుట్టాలతో మాట్లాడేటప్పుడు 'మాబావకు సంగీతం బాగా వచ్చును, మాబావ కథలు బాగా చెప్తాడు, మాబావ ఎంతో తెలివైనవాడు, మాబావ అన్ని క్లాసుల్లోను ఫస్టుగా ప్యాసవుతాడు' అన్న అపర్వమైన ఆమె పూజలో నేను జవహరులాల్ నెహ్రూ అంతటి వాణ్ణా అనుకొనేవాణ్ణి. తెలియకనే ఆ చిన్ననాటి కలలు, ఆ భావాలు, ఆ చిత్రాలు కౌశీపటముల పెట్టెలోని బొమ్మలవలె అవ్యక్తమై మధురమై తిరిగిపోయినవి. పెద్దవారి మాటల్లా ఆడబోయిన మాటల్లో అర్థము లేదు. అర్థవత్కృతులుమాత్ర మున్నవి. ఆ నీడలలో గాఢ తమస్సులు లేవు. సంజెవెలుగులు పరిమళపూర్ణాలై లేచిపోతుంటవి. ఆ రోజులలో గ్రీష్మాతపములు లేవు. సువ్యక్తదినకాంతులు లేవు. నిష్కల్మష ప్రేమలు నిర్మల హృదయాలు!

జాబిల్లి వంకలో చదలేటి ఊటలున్నవి. చుక్కల వెలుగులో మక్కువల మహిమలున్నవి. పండుగలే ప్రపంచ రాజకీయాలు. ఆటలే జీవితపు గాఢ కష్టాలు. ఆనందమే జీవిత పరమావధి. ఆరోజులలో చేయికలుపువారు బాలకృష్ణుడు, బాలరాముడు. మంచినీటికై మబ్బుల జంతువులు. అవి ఆవులో తేనెల ప్రోవులో!

ఓ చిన్నబాలికా! నీచిన్ని అందాలచేతులే ఆనాటి నా మొరకుచేతులను పట్టుకొని నన్ను మెల్లిగా నడిపించింది. మాదొడ్డిలోని గులాబిమొగ్గల ఎరుపులను సేకరించుకొని వంకరలు తిరిగిన నీచిన్ని పెదవులు, ఆనాడు దివ్యమంత్రముల నెన్నో ఉపదేశించినవి. సోగలై దివ్యత్వమునే కూర్చుకొన్న అద్భుతములైన నీ కళ్ళ కాంతులు ఈ సృష్టిలోని ఏదో రహస్యాలను వెలుగులతో దూరదూరాన చూపించినవి.

2

చిన్ననాడో జేమచెట్టున
చిట్టచివరకు ఎక్కి పళ్లను
చిలకలా తింటున్న నన్నూ
చిట్టిదానవు చూచి గంతున
చేరగా పరుగిడుచు వస్తివి,
నీలిపావడ కూర్చు కుచ్చులు
గాలిలో నర్తించె శంపా
లీలలో!

పసిడి దేహం తోనలు మెరిసెను
పాణికీ బంగారు గాజులు,
పిల్లకాసుల పేరు గలగల

కంఠమున గొలుసుల్లు పేటలు
చిక్కుపడి పులిగోరుతో నే
చెదిరియాడెను హృదయసీమను.

దువ్వపోయే కురులుగోటను
గోలగ చేస్తూ పరుగువస్తివి,
ఘల్లుమన్నాయ్ కాళ్ళగజ్జలు
ఝల్లుమన్నది చిన్నగుండే.
చెట్లపళ్లూ కోయునన్నా

'చిన్న బావా, చూడు మాడూ
దోరపండు ఒకటి ఇయ్యవ్
మారుపెడతా తాయిలమ్మా
మాట నిజమ'న్నావు.

'తాయిలమ్మా నాకు వద్దూ,
మాయమాటలు నేను విన్నా
పెళ్లి ఆడ్తా బావ నిన్నని
వేయి చేతిలో చేయి' అన్నా.

మాటలో అర్థాలు తెలియదు
మాటలో మంత్రాలు ఎరగను
మిన్ను మొగమైచూచు కన్నుల
చిన్నిసిగ్గులు నాట్యమాడెవ్.

చెట్టునుంచీ దుమికి, చెంగున
జేరి నిన్నా బాలరాణిని,
చేర్చితిని నా చిన్న హృదయం,
లజ్జపడి, గద్గదికమైతివి.

జేబులో ఉన్నట్టి పళ్ళూ
చేతిలో ఉన్నట్టి గుటకలు
మొకరిలి దోసిళ్లు పట్టితి
మోముదించితి శోకహృదినై.

చిట్టి చూపులు చిన్నిచేతులు
చెంప లట్టీ మోము నెత్తీ
'చిన్నబావా నిన్నె పెళ్ళి
మాటయిస్తా మాట తప్పను
పళ్ళకోసమె కాదు నిజమూ
పళ్లచెట్లూ సాక్ష్యమ'న్నావూ!

కళ్ళలో ఆడేను చుక్కలు
గళములో చేరాయి బరువులు
బాలహృదయం మధురమౌతూ
కలలు కన్నాదీ!

నేను హైస్కూలు క్లాసులు మూడూ గుంటూరు టౌను హైస్కూలులో చదివినాను. గుంటూరులో మొదట నేను చేరినప్పుడు అరండల్ పేటలో మేము కాపురమున్న చోటినుంచి హైస్కూలుకు చాల దూరమవడంచేత మా అమ్మ నాకొక చిన్న సైకిల్ కొనిపించి యిచ్చింది. నా సైకిల్ బి. ఎస్. ఎ. తళతళ లాడుతూ వేటకుక్కవలెనున్న నా సైకిల్‌ను చూస్తే నాకెంతో గర్వంగా ఉండేది. లాంతరు, గంట, క్యారియర్, స్టాండ్ మంచి ఖరీదు గలిగిన లూకాస్ కంపెనీవారివి. గుర్రపు జీనలాంటి జీను - బ్రూక్స్ సాడిల్, ఇంకా ఇతర అంగసౌష్ఠవాలు కలిగి పరుగెత్తడానికి ఉరకబోయ్యే అరబ్బీ గుర్రంలా ఉండేది. ఆ బండిమీదే తొక్కడం నేర్చుకొన్నాను. ఒక్కరోజులో వచ్చిందా విద్య నాకు. అప్పటి కింకా పొట్టిగానే ఉండేవాణ్ణి. అయినా ఆ సైకిల్ మా యింటికి వచ్చిన మరుసటి క్షణంనుంచి, నాకూ దానికీ గాఢస్నేహం కలిగింది. నా మనస్సులోని భావం గ్రహించి నడిచేది. వెళ్ళితే మేఘాలమీద పరుగు. లేకపోతే వెనక్కు నడిచినట్టు నడక. నాకే ఎదురు సలహా చెప్పేది. ఎంతటి జనసమ్మర్దమైనా, దారి ఎంత ఉక్కిరిబిక్కిరిగా ఉన్నా, బళ్ళూ, జట్కాలు, కార్ల వత్తిడి ఎంత ఎక్కువగా ఉన్నా, అతి నేర్పుతో వత్తిగించుకొంటూ నన్ను తేల్చుకొనిపోయేది. నేను మీద చేయివేస్తే ప్రేమతో ఉప్పొంగేది. రాత్రిళ్ళప్పుడు నేను సైకిల్ తొక్కి వెళ్లుతుంటే ఏదైనా గొయ్యికాని, రాయికాని ఎదుట ఉన్నప్పుడు, తాను బ్రేకుపడినట్లు ఆగిపోయేది. ఎప్పుడూ సైకిల్‌ను బాగుచేసుకునేవాణ్ణి. బాగుచేసుకొన్నప్పుడు సైకిల్ పకపకమని నవ్వేది.

నేను సైకిలెక్కి తొక్కి వెళ్ళుతూ అందరూ నన్నే చూస్తున్నట్టు భావించుకొనేవాణ్ణి. అందరి కళ్లు నా సైకిల్‌మీదే ఉన్నట్టుగా తోచేది. నా సహాధ్యాయి ఎవరడిగినా, నేను నా సైకిల్ ఎప్పుడూ ఇయ్యలేదు. నేను క్లాసులో ఉన్నప్పుడు రెండుసార్లిద్దరు స్నేహితులు నా సైకిలెక్కి త్రొక్కాలని ప్రయత్నించారు. కాని ఎక్కిన తక్షణమే తల్లక్రిందులుగా పడి గడ్డం బ్రద్దలుకొట్టుకొన్న వాడొకడు, ఎడమ ముంజేయి విరగకొట్టుకొన్న వాడొకడు! నా సైకిల్‌కు రంగైనా చెదరలేదు.

అలాంటి నా సైకిలు మా శకుంతలను చూచేటప్పటికి, నాతోపాటు ఆనందంతో పొంగిపోయింది. పెడలు అందకపోయినా పరికిణీ వెనక్కు విరిచి కట్టుకొని అతి సునాయాసంగా సైకిల్ త్రొక్కడం నేర్చుకొన్నది. మా ఊళ్ళో కాలువగట్టుమీద డొంకల్లో మా శకుంతలను కూర్చోపెట్టి సైకిల్ త్రొక్కుతుండేవాణ్ని. ఇది ఫోర్తుఫారం శెలవలకి నేనింటికి వెళ్ళినప్పుడు జరిగిన

సంగతి. నాతో గుంటూరు చదువుకు రావాలని తండ్రిగారితో పోరుపెట్టింది. కాని ఇంటిదగ్గరే ప్రయివేటుగా చదువు చెప్పించారు వినాయకరావుగారు.

* * * *

ఆ రోజు ఉదయం తోటలోంచి హేమ ఏదో ఒకవిధమైన తొందరతో ఒక విధమైన సిగ్గుతో, ఒక విధమైన పరుగుతో ఆమెకు సహజమైన గంభీరనదీ ప్రవాహంవంటి నడకగాక, భయము నిండిన నడకతో తోటలోనుంచి నా దగ్గరకు వచ్చిన క్షణంలో, నాయీ చిన్ననాటి జీవితము అద్భుత వేగంతో ప్రత్యక్షమై, మాయమైపోయింది. ఆమెను తోటలో తీర్థమిత్రుడు తన ధూర్తత్వముతో బాధించినాడని నా కామెను చూడగానే అర్థమైనది. పురుషులలోని పశుత్వము తన కోరలకు ఆడదాని వేడినెత్తురు తగిలితేనే గాని, తృప్తి అంటూ పొందదు. చక్కని గులాబీ పువ్వును చేతికిస్తే కొందరు రసిక శ్రేష్ఠులు శేకుశేకుత్రుంపి, కొన్ని చేతుల్తో నలిపి, కొన్నిటిని పళ్ళతో కొరికి, ఆ సుందర కుసుమాన్ని అయిదు చిటికలలో రూపు మాపేస్తారు. మనోజ్ఞమైనినీ జీవితాన్ని కూడా మనుష్య పిశాచులు కొందరు ఖండఖండాలుగా చీల్చి, నలిపి గిరవాటు వేస్తారు. తీర్థమిత్రుడు ఎంత కర్పూర శలాకలాంటి శరీరంకలవాడో అంతటి కఠిన హృదయుడు. ఆతని జీవిత రేఖలన్నీ హేమకుసుమదేవి చూచాయగా కనిపెట్టినట్టే తోస్తుంది. కాని ఏమో?

అయినా నిప్పుతో చెలగాటూ లెందుకాడుతోందో? చపలాక్షులైన స్త్రీల హృదయం ఎంతటివానికైనా అగోచరముకదా? హేమదేవి తీర్థమిత్రుని ప్రేమిస్తున్నదా? అయితే ఆ ప్రేమ ఎలాంటిది? నాదివ్య దేవతైన శకుంతల చెల్లెలు తుచ్ఛప్రేమకు దాసురాలు కాగలదా?

దివ్యదేవీ శకుంతలా! నువ్వు నడిచినది సర్వకాలము పవిత్రవ్యోమనదీ తీరాలేకదా! దివ్యలోకవాసినివైన మహాదేవివి నీవు. కారణ మాత్రుణ్ణాయి నీ జీవితంలో ఒక అణుమాత్రం పంచుకొన్నాను నేను!

మళ్ళీ నా మనస్సు నా చిన్ననాటి కథ మీదికి పోయింది.

* * *

శకుంతల ఎప్పుడూ అబద్ధము చెప్పి ఎరుగదు, కొని తియ్యటి ముద్దుమాటలతో చిన్న పిల్లలకు తగిన హాస్యపు సంభాషణలతో సర్వకాలమూ సంతోషముతో ఉప్పొంగి పోయేది. ఆమె వేళాకోళాల కందరము గురి ఔతుండే వాళ్ళము. వాళ్ళమ్మమ్మ మాఊరు వచ్చినప్పుడ నేది 'అమ్మమ్మా! నీ ఆచారం కోసం ప్రపంచమంతా తడిపేసేట్టున్నావే! మనింటి ముందర గేటును బిచ్చగాడు ముట్టుకోవస్తే అంటైపోయిందని, గేటుకడిగి వేస్తావే! వంటిల్లున్నందుకు యిల్లంతా కడిగించవేం' అని. నేనొక రోజున యిప్పుడే వస్తానని తోటకువెళ్ళి మూడుగంట లాలస్యం చేసి వచ్చాను. 'మూర్తిబావా, ఇప్పుడే వస్తానన్నావు, యిప్పుడంటే ఎన్ని గంటలో?' అన్నది. నేను తెల్లబోయినాను, ఆమె పకపకా నవ్వినది.

ఆ నవ్వులో వెన్నెలలు విరిసినవి. ఉదయకాలపు ఎఱ్ఱని కిరణాలు ప్రసరిస్తుంటే కృష్ణానది చిరుకెరటాలలా ఆనవ్వు అన్నివేపులా ఆక్రమించినది. ఆ నవ్వులో కోకిలలు పాటలు పాడినవి. తమలపాకు తీగ లేత ఆకులు తొడిగినది. మా అమ్మగారి పూజావేదికపైన చిత్ర చిత్ర పుష్పముల ఆ నవ్వు సౌరభాలను వెదజల్లినది.

నేను ఊళ్ళో ఉన్నానంటే, నిమిషానికో వింతకైసేత చేసికొనేది. 'ఈ పరికిణీ బాగుందా బావా? ఈ చొక్కా అందంగా ఉందా?' అని నేనేదో సమాధానం చెప్పినదాకా అడిగేది. నేను బాగుండలేదంటే బట్టలు మార్చుకొనివచ్చేది. నేను బాగున్నాయంటే గంతులు వేసుకుంటూ వాళ్ళమ్మవద్దకు పోయి 'అమ్మా, ఓ అమ్మా! నాబట్టలు బాగున్నాయన్నాడే బావ!' అనేది. "అల్లాగటమ్మా. బావ మెచ్చుకున్నాడటమ్మా, నాతల్లివిగా' అని వాళ్ళమ్మ సంతోషముతో మాట్లాడేది.

ప్రతి ఆభరణమూ నేను మెచ్చుకోవలసినదే. లేకపోతే ఆనగ ధరించేదే కాదు. ఒక్కొక్కప్పు డల్లరితో తన హారాలన్నీ నా మెడలోవేసి 'బావ నగలు పెట్టుకొంటే ఎంత అందంగా ఉంటాడు. రా! మా అమ్మ చూస్తుం'దని నన్ను వాళ్ళమ్మగారివద్దకు తీసుకపోయేది.

"అమ్మా, బావ పెండ్లికొడుకులా లేడటే?'

"బావ పెళ్ళికొడుకులాగున్నాడు, నీవు పెళ్ళికూతురులాఉన్నావు"

"నాతో వేళాకోళా లాడొద్దమ్మా."

"నీతో నాకు వేళాకోళాలేమిటే పిచ్చితల్లీ, నిజం చెప్పాను."

"అబ్బా నాకు సిగ్గువస్తుంది" అని తుర్రున పారిపోయింది.

3

విష్కంభము

హేమసుందరి ఇంతవరకు ఆ వ్రాతప్రతిని చదువుకొన్నది. ఆమె హృదయం ద్రవించిపోయింది. ఏమిటీ, త్యాగతి తన బావగారా! త్యాగతి పేరేమిటి? ఎంత తన్ను మోసపుచ్చినాడు! తన తల్లిదండ్రులు ఆ మోసంలోనే చేరారూ! ఏమిటి దీనికంతకూ కారణం? ఎందుకీ సంవత్సరముపాటూ త్యాగతి తనకు బావగారని తెలపకపోవటం. అందుకనే తనతండ్రి కతడంటే అంత ప్రేమ, అంత గౌరవం! తనతల్లి అతడు వచ్చాడనేటప్పటికే ఎంతో ఆనందంతో పొంగి అల్లుణ్ని చూసుకొన్నట్లు చూచుకోవడము.

త్యాగతికథ చక్కని పట్టుబైండు పుస్తకంలో వ్రాసిఉంది. ఆ పుస్తకం నిండా భారతీయ చిత్రలేఖనా విధానాన అలంకారచిత్రములు నిండియున్నవి.

తన అక్కగారి చిన్ననాటి చిత్రములు, తన బావగారి చిత్రము, తండ్రీగారివి, తల్లిగారివి ఎన్నో ఉన్నవి. వాని అన్నింటిలో తన అక్క చిత్ర మెక్కడ రచింపబడినా అది ఒక దేవలోక సుందరి చిత్రంలా ఉన్నది.

తన పడకగదికి ముందున్న చదువుగదిలో హేమం సోఫాలో పడుకుని తలకు ఎడమప్రక్కగా చిన్న రోజుచెక్కబల్లమీద పద్మములోనుంచి వచ్చే కర్ణికలా ఉన్న విద్యుద్దీపం వెలుగున ఆ పుస్తకం చదువుకుంటున్నది.

కథ రెండు ప్రకరణాలు జరిగేసరికి హేమం ఎందుకో పడుకుని చదవలేక పోయింది. పుస్తకం హృదయాని కద్దుకుంది. ఆమె కళ్ళవెంట జలజల నీటి బిందువులు రాలినవి.

తన స్మృతిపథంలో చిన్ననాటి రోజులలో సంచరించిన దేవవీరుడై వెలిగి, దేశాల తెగించి పారిపోయిన తన మూర్తిబావే త్యాగతా? ఆ ప్రశ్న ఆమె ఆశ్చర్యమున లీనమై ఆమె హృదయమునకు మరియు ఆందోళన తెచ్చినది.

ఈ సంఘటనలోని వ్యవహారరహస్య మేమిటి? ఆమె తీవ్రాలోచనలలో మునిగినది. ఒకసారి కోపం ఒకసారి విషాదం ఆమెను అలమివేసినవి.

త్యాగతీ! ఎంతవాడవయ్యా నీవు? నిన్ను బావా అని పిలవాలా? లేక త్యాగతీ అని సంబోధించాలా? అహా ఎంత అందంగా కథ మొదలుపెట్టాడు. బావ అనే మాటలో ఉన్న ఏదో చిత్రానుభవము ఆ కథాసౌందర్యంలోనుంచి తొణికిసలాడి, వెల్లువలై ప్రవహించివచ్చి, తన్ను ముంచివేసింది.

ఈ రహస్య వ్యక్తతలోనుండి బయలుపడిన బావ తనకు ఎక్కువ సన్నిహితుడా? లేక తన స్నేహితుడై తనకు పెట్టని కోటయై, వివిధరీతుల గురువైన త్యాగతి తన కెక్కువ సన్నిహితుడా? ఈ బావా. ఈ త్యాగతీ తన హృదయంలో ఇంతలో ఏకీభవించడంలేదేమి?

చిన్నతనాన్నుంచి తన అక్క తన కొకదేవతే. ఇప్పుడు ఆ అక్క చరిత్ర ఎంత చక్కగా వర్ణించాడు ఈ కవి. తన బావకవి. త్యాగతి శిల్పి మాత్రమని తాను విన్నది. ఆతని చిత్రాలూ, ఏవో తన ఇంటికి తెచ్చి చూపించిన లోహవిన్యాసాలు తక్క, ఇతరాలు తానెప్పుడూ చూడలేదు. ఆ లోహ శిల్పాలు కొత్తఅందాలతో, భావాలతో నిండి, మనోహరంగా ఉన్నవి.

తానీ లోహశిల్ప విధానము నేపాలులో నేర్చుకొన్నానని త్యాగతి చెప్పినాడు. తన చరిత్ర పూర్తిగ ఒక్కనాడైనా ఆతడు చెప్పలేదు. కారణము? పాపారావు బాబయ్య రాగానే ఏదో సంచలనము కలిగినది. ఆ కారణంగా తన కీ గ్రంథము వచ్చిఉంటుంది.

హేమసుందరి ఆ గ్రంథము మూసివేసి హృదయమునకు మరల నొకసారి అద్దుకొని, ఇటునటు పచారుచేసినది. ఒకమారు పడకగదిలోనికి పోయి, హృదయమున నా గ్రంథ మద్దుకొనియే ఆమె తన మృదులపల్యంకముపై బోర్లగిల పండుకొన్నది.

లోకేశ్వరికి మొదటినుంచీ ఈ రహస్యము తెలుసునా? తన అక్క అత్తగారు తమ్ము చూచుటకు రెండు నెలల క్రిందట వచ్చినది. ఆవిడ తన్నెంతో ఆదరించినది. తన్ను కౌగిలించుకొన్నది. ఉన్నంతసేపూ తనదగ్గరనే తను

కూర్చుండబెట్టుకొన్నది. తనకామెను చూచినప్పు డెంతో జాలి కలిగినది. తన కోడలికై, దేశాలు పట్టిపోయిన కొడుకుకై ఆమె హృదయము వ్రక్కలై యుండునని, ఆమె జీవచ్ఛవంలా ఉన్నదని తాను భావించి ఆమె దగ్గరగా తాను ఒదిగిపోయినది.

“హేమం అచ్చంగా శకుంతల పోలిక” అని ఆమె అన్నప్పుడు తాను ద్రవించిపోయినమాట నిజం. తాను ఇంతైనా భేదంలేకుండా అన్నిమూర్తులా అక్కపోలిక అని అందరూ అంటూఉంటే పొందిన విచిత్రభావాలకంటె, అక్క అత్తగారన్నప్పుడు పొందిన ఆనంద మేదో విలక్షణమై, ఇదమిద్ధమని తేల్చరానిదై పోయినది.

త్యాగతి తన బావని కల్పమూర్తికీ, తీర్ధమిత్రునికీ, నిశాపతికీ, సోఫీకి తెలియనే తెలియదు. తెలిసిఉంటే తనకూ తెలిసిపోయి ఉండును. లోకేశ్వరి ఇంత రహస్యము దాచుకోగలిగిందా? తలిదండ్రుల ఉద్దేశ మేమిటి? ఆమె హృదయంలో ఏవో ఆలోచన పుట్టింది, ఆమె మోము కెంపెక్కింది.

ఆమె మోములో చిరునవ్వులు నృత్యమాడినవి.

ఆమె హృదయం అమితవేగముగ పరుగులువారింది.

వెంటనే ఆమెకు కోపంవచ్చింది. కోపము తల్లిదండ్రులపై, త్యాగతిపై, లోకేశ్వరిపై—అందరిపైనా వచ్చింది.

వెంటనే తనకోపానికి తాను నవ్వుకొంది.

మంచమునుండి లేచి గ్రంథము తీసికొని చదవడానికి సోఫాపై చేరింది.

(త్యాగతి కథ తిరిగి ప్రారంభము)

దసరా శెలవులకు నే నింటికి పోయినప్పుడు టెన్నిసు లాగు, షర్టు ధరించి, నీలపు వెనీషియన్ కోటు ఎడమ మోచేతివంకలో చమత్కృతిగా వేసుకొని, కాలికి టెన్నీసుజోడు తొడుక్కొని, చేతిలో టెన్నిస్ రాకెట్టుతో మా ఊళ్ళో దిగాను. బండి మాయింటికి వెళ్ళకుండా నే శకుంతల యింటికి గబగబ వెళ్ళినాను. “బావా, యిదేమి వేషమోయ్” అని పరుగెత్తుకొనివచ్చి అతి ఆనందంగా శకుంతల నన్ను ‘బావ పెద్దవాడవుతున్నాడు, నేనూ పమిట వేసుకుంటా’నంటే మాఅమ్మ కోప్పడుతుంది. నీవు బంతి ఆడుతున్నావా? నాకు కూడ నేర్పుతావా బావా?”

నేను:- టప్. ఆడవాళ్ళు బంతి ఆడకూడదు. ఆడవాళ్ళు ఒప్పులకుప్పా వొయ్యారిభామా, చెమ్మచెక్కా చేరడేసి మొగ్గా ఆడుకోవాలి.

శకుం: పోనీలేమ్మ! నాకు నేర్పకపోతే నేను నేర్చుకొంటున్న సంగీతపాటలు నీకు వినిపించనే వినిపించను. నాకు సంగీతం మాష్టరు వచ్చాడని నీకు తెలియదు కాబోలు! నీబ్యాట్ కంటె నావీణ చాలా అందంగా ఉంటుంది. నావీణ నీకు చూపిస్తానా? నాకు సరిగమలు వచ్చాయి, స్వరజతులు

పూడయాయ్. మా మాష్టర్ నాకు ఎంతో తొందరగా సంగీతం వస్తుం దన్నాడు.

నేను: అంతా బడాయ్. నీకు సంగీతంకూడా వస్తుందా?
శకుం: నీకు బంతి ఆట వస్తుందా! బడాయికి బ్యాట్ తెచ్చుకొన్నావు!
నేను: గుంటూరు వచ్చిచూడు తెలుస్తుంది.
శకుం: నేను సంగీతం పాడుతుంటే వచ్చి విను!
నేను: ఓ తాయిలంగారికి నేను తెచ్చిన బొమ్మలన్నీ యిస్తానా?
శకుం: నేను ఓతాయిలంగారికోసం కుట్టిన జేబురుమాళ్ళు ఇస్తానా?
నేను: నాకూ ఉన్నాయి కావలసినన్ని జేబురుమాళ్ళు.
శకుం: నాకు ఉన్నాయి కావలసినన్ని బొమ్మలు.
నేను: అయితే నేను తక్షణం యింటికి వెళ్ళిపోతాను.

శకుంతలకు కన్నీళ్ళు తిరిగినయి.

"అమ్మా, చూ త్రిబావ నామీద కోపంవచ్చి నా జట్టు ఉండకుండా వెళ్ళిపోతున్నాడే!" అని కళ్ళనీళ్ళు తుడుచుకొంటూ కోపంతో గిరుక్కున తిరిగి లోపలి హాలులోకి వెళ్ళిపోయింది. గుమ్మందగ్గరే వాళ్ళ నాన్నగారు నుంచుని "ఏమిటి తల్లీ! బావమీద కోపం వచ్చిందా?" అని గభుక్కున ఎత్తి గుండె కదుముకొన్నారు. నా హృదయం ద్రవించిపోయింది. నా కంఠము బరువెక్కినది. పైకిరాని నా కంటినీరు నా కళ్ళను మండించినవి. తండ్రి మెడ కౌగిలించుకొని శకుంతల వెక్కి వెక్కి ఏడుస్తూ, ఆయన భుజములో మోమును దాచుకొన్నది.

వినాయకరావుగారు "ఇదేమిటోయ్, ఎప్పుడూ లేనిది, ఇద్దరూ దెబ్బలాడుకొన్నారు! ఏమిటా తగాదా?" అని ప్రశ్న వేశారు.

శకుంతల గభాలున తండ్రి మెడ చుట్టిన చేతులు వదిలి, క్రిందకు జారి, నాదగ్గరకు పరుగెత్తికొనివచ్చి, "బావా నామీద కోపము పోలేదూ?" అని అడిగినది. "నాకు కోపము లేదు; వేళాకోళంగా అన్నాను" అని, నవ్వాను. "నే నివ్వాళ మీ యింట్లోనే భోజనం చేస్తాను. రా, మాయింటికి పరుగెత్తి వెళ్ళి, నా పెట్టెతీసి నీ బొమ్మల్ని ఇస్తాను. ఆ పెట్టంతా నీకోసం తెచ్చిందే! వెళ్ళి రామా, మామయ్యగారూ?" అని తలవాల్చి వినాయకరావు మామగారి నడిగినాను. "పరుగెత్తుకొని వెళ్ళండి" అని ఆయనగారన్నారు. చేతులు చేతులు పట్టుకొని మా హృదయాలు కలిసిమెలిసి, మా నవ్వులు పైకిపొర్లి ప్రవహించి మేము గాలిలో మా యింటికి తేలిపోతిమి.

నాకు పదమూడవయేడు జరుగుచున్నప్పుడే, వినాయకరావుగారికి రెండవ కుమార్తె జన్మించినది. శకుంతల ఒక్క నిమిషం చెల్లెలిని వదలి ఉండేదికాదు. చెల్లెలికి హైమవతి అని వినాయకరావుగారు నామకరణం చేసినారు. హేమ కుసుమదేవి అని ముద్దుపేరయినది. చెల్లెలిని ఒడిలో పడుకోపెట్టుకొనేది. చెల్లెలి ప్రక్కలో పడుకొనేది, చెల్లెలి మాటలే సర్వదా నాతో చెప్పేది. ఒకనాడు

నావద్దకు పరుగెత్తుకొనివచ్చి "బావా, ఎన్నాళ్ళకు నాకో చెల్లాయ్ పుట్టిం దోయ్! నన్ను అక్కా అని పిలుస్తుంది. నేనంటే అభిమానాలు కదతూవుంది. ఎంత తెలివైందనుకొన్నావ్! ఆకలేస్తేకాని ఏడవదు" అని గబగబా చెప్పింది.

నాకు వాళ్ళ చెల్లాయి అంటే అసూయపుట్టింది. నామీదుండే ప్రేమంతా వాళ్ళ చెల్లాయిమీదే శకుంతల చూపిస్తుందని బాధపడ్డాను. ఏదైనా వంకతో ఆమెను ఆటలకు తీసుకునిపొయ్యేవాణ్ణి. చెల్లాయి కబుర్లు చెప్తుంటే యితర విషయాల్లోకి ఆమె మనస్సును తిప్పుతుండేవాణ్ణి.

నేను గుంటూరులో స్కూలుఫైనలు క్లాసులో చేరడానికి వెళ్ళేసరికి హేమ కుసుమానికి రెండోయేడు వచ్చింది. "మా చెల్లాయి నొక మాటెత్తుకొని మరీ వెళ్ళుబావా" అని నన్ను బరబర ఉయ్యాలదగ్గరికి శకుంతల లాక్కునిపోయినది. రెండు చిటికెలువేసి 'హేం! హేం' అని పలకరించి శకుంతలను మాయింటికి లాక్కునిపోయినాను. ఆరోజున మేమిద్దరము ఒక నిమిషమైనా విడిచి ఉండ దలుచుకోలేదు. శకుంతల పారాల కొదినము శెలవే పుచ్చుకొన్నది.

నాతోబాటు నా పెట్టెలన్నీ సర్దినది. 'అత్తయ్యా! నేనూ మడికట్టుకు వచ్చి నీకు ఆవకాయలవీ సర్ది పెట్టనా" అని అడిగింది. మా అమ్మ "అక్కర లేదు నా బంగారు తల్లీ. నేనే సర్దుకొంటానమ్మా, నీవు బావకు సహాయంచేయి. చెల్లాయ్ ఆడుకొంటూఉందా? మేము దసరాకు వచ్చేసరికి చెల్లాయ్ నడవడం ప్రారంభిస్తుందిలే. వారానికో ఉత్తరం రాస్తుండేం" అని మా అమ్మ అన్నది.

"తప్పకుండా రాస్తానత్తయ్యా, బావచేత నాకో ఉత్తరం రాయిస్తుం డండి. నేను నిరుడు రాసిన నాలుగింటికీ వొక ఉత్తరానికే జవాబిచ్చాడు. యివ్వేళ వస్తుంది, రేపు వస్తుందని ఎదురుచూచి ఉత్తరం రాకపోతే నాకు ఏడుపు కూడా వచ్చేది."

"ఈపట్టు బావ ఉత్తరం రాయకపోతే బావతో మాట్లాడకు."

"నేను మాట్లాడుతానా! గుంటూరు వెడతాడు. స్నేహితులతోనూ టెన్నిస్ ఆటలతోను మునిగిపోయి నన్ను మరచిపోతాడు."

"అమ్మా, శకుంతల మాటల్ని నిజమని నమ్ముతావేమో? ఏమిటీ రాసేదని, నేను నిరుడు రాయలేదు. ఈయేడు తప్పకుండా రాస్తాను."

4

హేమా, నీ వానాడంత పాపవు. ఈనా డింత బాలికవు. ఆనాడు ఈనాటి అద్భుతమూర్తిగా ప్రత్యక్షమాతావని నే నూహించుకోనైనా ఊహించు కోలేదు. ఇంగ్లీషు బాలికలవలె ఇట్టి స్వేచ్ఛామూర్తివైన విచిత్రవ్యక్తివి కాగల వని నీవు ఉయ్యాలలో కాళ్ళూచేతులు ఎగరవేస్తూ కేరింతలాడేటప్పుడు, కల నైనా కనలేదు.

ఆ ఉదయాన్ని జరిగిన సంఘటనవలన నిశాపతి క్రుంగి కూలిపోయి 'శర్వరీ భూషణరావుగారూ, అందరికన్నా నన్నే ఆమె ఎక్కువగా ప్రేమిస్తుందని, అనుకొన్నాను. అపవిత్రమైన నా జీవితాన్ని పవిత్ర పథాలకు మళ్ళించినాను,

వివాహము వాంఛించినాను. కల్మషరహితురాలై పవిత్రురాలైన ఆ బాలిక తన మోము అటు త్రిప్పినది. నేను బ్రతికిఉండీ బ్రతుకనివాడనే...'' అని కంట నీరు పెట్టినాడు. నే నతనికడకు రెండంగలలో వెళ్ళి "నిశాపతిరావుగారూ, నేను మీకో అద్భుతరహస్యాన్ని చెబుతున్నాను. హేమకుసుమదేవి అసలు పేర్లు హైమవతి. ఈ బాలిక నా మరదలు. చాలాకాలం ఉత్తరాదిని సంచరించవచ్చిన నన్నానవాలు పట్టలేదు. ఈ బాలిక చిన్నతనంలోనే, నేనూ మా అమ్మగారు ఉత్తరాదికి వెళ్ళిపోయినాము. ఆమెను వివాహము చేసుకొనుటకు మీరు మిక్కిలి అర్హులని నా నిశ్చితాభిప్రాయం. అయినా యీ బాలికలో కల్మషం లేదు. అబద్ధము చెప్పలేను. ఆమె అభిప్రాయము మార్చరానిది. నీ ఆవేదనల్ని ఉత్తమ క్షేత్రసందర్శనంలో నెమ్మదినెమ్మదిగా మాయంచేసుకోవచ్చు. అదీకాక పరమరహస్యము మనుష్యుడు గ్రహించలేడు! తన్ను ప్రేమించినవారున్నారని అతనికి తెలియదు. మీ హృదయం మీ ఆత్మ అర్థంచేసుకొన్న ఒక ఉత్తమవ్యక్తి ఉన్నది సుమండీ! ఆమె ఎవరో మీకే ముందు వ్యక్తం అవుతుంది. దాపురించిన కల్మషాన్ని దహించుకోవాలంటే మనచుట్టూ దావానలాన్ని చెలరేగ చేసుకోవాలి'' అని అస్పష్టమైన మాటలతో ఆయనకుకూడ వినబడనంత మెల్లగా చెప్పినాను. నిశాపతి మరునాడు మైసూరులోని నందిపర్వతానికి ప్రయాణమై పోయినాడు.

అడ్డు రానంతవరకు మనుష్యుడు మహాప్రతాపవంతుడు. ఇనపజోళ్ళు తొడుక్కొని నడిచే మనుష్యుడు నేలక్రింద నలిగిపోయే కోమల స్వరూపాల్ని చూస్తూ వికటానందంలో ఊగిపోతాడు. ఆ ఇనపజోళ్ళనుకూడ ఛేదించే కఠినత్వం అడ్డుతగిలినప్పుడు, కంటినీటితో తనకుతానే జాలిపడుకుంటూ కూలిపోతాడు.

నేను స్కూలుఫైనలు పరీక్షనిచ్చి, మా అమ్మగారితో కొల్లిపరవచ్చిన కొద్దిరోజులకు మా మేనమామతో, మా అన్నదమ్ములవారితో వినాయకరావు గారు మాయింటికివచ్చి, తన పెద్దకుమార్తె శకుంతలను నాకు వివాహము చేయుటకు సంకల్పించినామనిన్నీ, అందులకు పెద్దలందరూ అంగీకరించవలెననీ కోరినారు. 'శుభమస్తు! తథాస్తు' అని పెద్ద లందరూ ఆశీర్వదించినారు. మంచి ముహూర్తాన తాంబూలాలు పుచ్చుకొన్నారు.

నేనూ, శకుంతలా భార్యాభర్తలముగా చిన్నతనాన్నుంచి పెరిగినాము. ఆ జీవితానికి ఫలంగా నాకీ వరము ప్రసాదింప బడింది. తాంబూలాలు పుచ్చుకొన్న మరునాటినుంచీ, పది ఏళ్ళ ఈడునే శకుంతల నా కళ్ళకు కన బడదు. తుర్రున బంగారు పిచ్చుకలా పారిపోయేది. అందమైన ఆమెనవ్వుల మోము దూరంగా కనబడి మాయమయ్యేది. నాకూ ఒక విధమైన సిగ్గువచ్చినది. పదిమందిలోనూ ఆమెతో నేను మాట్లాడుట తప్పేమో అనుకొన్నాను. తాంబూలాలు పుచ్చుకొన్నప్పటి నుంచీ నన్నొక క్రొత్త వ్యక్తిత్వ మావహించినది.

మునుపటి విధంగా కాపోవు అత్తగారింటికి తరుచుగా వెళ్ళడము మాని నాను. మాయింట్లోనూ పెళ్ళిపనులు ప్రారంభించినారు. వివాహము వైశాఖ శుద్ధ దశమినాడు. ఒక నాడు మా పురోహితుని భార్య మా అమ్మగారిదగ్గరకువచ్చి ఏవో మాట్లాడుతున్నది. ఆ ప్రక్క గదిలో కలలు కంటున్న నాకీ మాటలు వినిపించాయి. 'వాళ్ళిద్దరి స్నేహము అలాంటిదండి. నేను కాపరానికి వచ్చి యిప్పటికి నలభై ఏళ్ళయినది. అప్పటినుంచీ వీళ్ళిద్దరి స్నేహ మెరుగుదును. కృష్ణార్జునుల్లా ఉండేవారు. వినాయకరావుగారికీ, మీ వారికీ సంతానము కలిగినప్పటినుంచీ వియ్యం అందడమనే గాఢమైన కోర్కె మీ రెరుగనే ఎరుగుదురు. ఆ కోర్కె యిప్పటికి ఫలించినందుకు శేషాచలపతిరావుగారు కళ్ళారా చూచి ఎంతో ఆనందించి ఉందురు. కళ్ళెంట నీళ్ళు పెట్టకండమ్మా. శుభసమయంలో మంచిదికాదమ్మా. ఎప్పటి దుఃఖాలప్పటికి భగవంతుని చేతిలో విడిచి సంసారము మోస్తూనే ఉండాలి.' ఆ మాటలు వింటూనే నేను లేచి మా తండ్రిగారి ఫొటో దగ్గరికి వెళ్ళి ఆయన కళ్ళల్లోనికి దీర్ఘంగా పారకించి చూచినాను. నాకు కళ్ళనీరు తిరిగింది. ఏవో భక్తీ, ఏదో సంతోషము నన్నావహిస్తున్నవి.

శుభముహూర్తంలో కన్యాదాన ఫలం చూరగొంటూ, వినాయకరావుగారఖండవైభవంగా తమ ప్రథమకుమార్తె వివాహముచేసి ధన్యుణ్ణయ్యాననుకొన్నారు.

ఠీవిగా అలంకరించుకొని మే మిద్దరము ముత్యాల పల్లకిలో ఊరేగినాము. మా అక్కగార్లిద్దరూ ఆడబిడ్డ లాంఛనాలకై చెరియొక వేయి రూపాయిల మాటలు అతిగర్వముగా అందుకొన్నారు. ఆ ఐదురోజులు మా అమ్మగారు బయట కానరాలేదు. ఆమె లోలోన ఏమి కుళ్ళికుళ్ళి దుఃఖించినదో, పైకి మాత్రం అతిశాంత గాంభీర్యాలతో వచ్చిన చుట్టాలను వేయికళ్ళతో కనిపెట్టి చూచినది. శకుంతల నా ఎడమ చిటికెనవ్రేలు పట్టుకొని నాతో అగ్నిహోత్రముచుట్టూ ఏడడుగులూ వేసినది. వసిష్ఠులు మా చేత ఏ మంత్రాల్ని పఠింప చేశారో కాని ఆ పవిత్ర మంత్రాలనుకూడ అతీతమైన మహామంత్రభావమే నన్నప్పుడొక ఋషితుల్యుని చేసినది.

నా చిన్ననాటి యీ అందాలబాల నాతో ఈ జీవితమార్గాన్ని ఏడు కాదు ఏడుకోట్లడుగులున్నా నడవవలసిందే! ఆమె అడుగు లతిసుకుమారములైనవి. పవిత్రరేఖా చిహ్నితములు. ఆ అడుగులపైన ఎర్రటి పారాణి నా హృదయంలో రాగాలు దిద్దినది. అన్నట్లు నా శకుంతల దేవివలె ప్రకాశించినది.

'నేనూ, శ్రీనాథమూర్తి బావా వచ్చినాము, తలుపుతీయండి' అని ఆమె అన్న పలుకులు, న న్నంతవరకూ ఆవరించుకొని ఉన్న బాల్యత్వాన్ని క్రిందకు లాగి పారవేసినవి. నేనప్పుడు పురుషుణ్ణయి, 'నేనూ, శకుంతలా వచ్చినాము, తలుపు తీయండ'ని నెమ్మదిగాను అతి గంభీరంగాను సుమంగళీ సమూహము ఎదుట పలికితిని.

5

హేమకుసుమ దేవి చేతిలోని బొమ్మలము మేమంతా... ఈనాడు. నిశాపతి నందిపర్వతము వెళ్ళుటగాని, అక్కణ్ణుంచి తిరువాన్కూరు రాష్ట్రము వెళ్ళడము కాని కల్పమూర్తికి, తీర్థమిత్రునికి నిజం గోచరించలేదు. సంగీత కచేరీలకో, సరదాకో వెళ్ళినాడని వాళ్లిద్దరూ అనుకొన్నారు. నిశాపతి వెళ్లిన నెలరోజులకు హేమకుసుమ నన్ను చూచి, 'ఏమయ్యా త్యాగతీ, నువ్వు నాకు అడయారులో కనపడినప్పటినుంచి నిన్నెక్కడో చూచినట్లే జ్ఞాపకం. మా నాన్నగారు, 'ఈయన మనకు బంధువుడు, నాకు చాలా స్నేహితుడు. ఇతనంటే నాకు కుమారుడికన్న ఎక్కువ ప్రేమ. నీ చిన్ననాడే దేశాంతరాలకు వెళ్లిపోయినాడు. ఇన్నాళ్ళకు తిరిగివచ్చాడు' అని అన్నారే! నువ్వు దేశాంతరాలకు వెళ్ళకమునుపు మాయింటికి తరుచుగా వచ్చేవాడివా' అని ప్రశ్నించింది.

నేను: ఔను. కాని నీకు జ్ఞాపకము ఉండనంత చిన్నతనము.

ఆమె: నే నతిచిన్నబిడ్డనై ఉన్నపుడుకూడా నన్నెరుగుదు వన్నమాట!

నేను: సందేహము లేకుండా! నిన్ను ఎత్తుకున్నాను. నీకు నీళ్ళుపోశాను, నీకు బట్టలు కట్టాను. నిన్ను......

ఈ మాటల్ని నే ననడముతోనే, ఆమె అతిసిగ్గుపడిపోయి తల వాల్చుకొన్నది. ఆమె సిగ్గును గమనించనట్లు నటించి "కాని, అవన్నీ ఏనాటి మాటలో! నే నిప్పుడు ముసలివాణ్ణి. నీవు తగిన వరునితో నీ సంసారయాత్ర అతిసుఖంగా సాగించడం చూచి, సంతోషించాలని కనిపెట్టుకొని ఉన్నాను" అన్నాను.

"నీవు ముసలివాడి వేమిటయ్యా? నీకున్న శక్తి కల్పమూర్తికికూడా ఉందో లేదో. శిల్పశాస్త్రప్రకారంగా నీ ముఖము మహా అందమైనదని చెప్పలేము. కాని ఏదో నిర్వచింపలేని రేఖాసంయోగంచేత, ఏదో భావాతీతమైన సౌష్ఠవకల్పనచేత నీ మోము మహా సౌందర్యపూరితమే అయినది. నీ ప్రఫుల్ల ముఖం ముందర నేను అందమైన వనుకొన్నవారి అందరి ముఖాలు తెలతెలపోతూంటవి. నీ వెప్పుడూ మూలిగి ఎరగవని నా దృఢాభిప్రాయము. నీ మనసులో కలత కాని, నీ హృదయంలో బాధకాని, నీ భావంలో వక్రతకాని ఉంటుందని నే నూహించుకోలేను. కాని ఇంకా నీవు నాకు క్రొత్తే! నీలోని అద్భుతమైన అతి సుందరములైన, అతి దివ్యములైన పథములు కొన్ని తెరమరుగునే ఉన్నవని నేను నిశ్చయించుకొన్నాను.

నేను: వెర్రిఅమ్మాయీ, నేనూ అందరిలోటివాణ్ణే! ఈ లోకంలోని పరమ రహస్యాలన్నిటిలోనూ సంచరించాను. పరమపవిత్ర ప్రదేశాలలోనూ సంచరించాను. ఆ అనుభవముతప్ప నాలో ఇంకేమీ లేదునుమా.

నా మాటలకు ఆమె ఆలోచనలో నిమగ్న అయినది. నేనూ ఆలోచనాలీనుడ నయ్యాను.

ఈ ఆలోచన లటుంచి మళ్ళా కథ ప్రారంభిస్తాను.

నేను స్కూలు ఫైనలు పరీక్షలో ఫెయిలవక తక్కువకాని మార్కులతో కృతార్థుడ నైనాను. “అమ్మాయి కాలు పెట్టిన వేళ మంచిది, అబ్బాయి ప్యాసయినాడు” అన్నారు. మా మామగారు నేను చెన్నపట్టణములో చదవడము మంచిదని నిశ్చయము చేసినారు. మా మామగారూ, మా అమ్మా, నేనూ ముగ్గురము కలిసి చెన్నపట్టణము వెళ్ళినాము.

చెన్నపట్టణము బయలుదేరేపూర్వము శకుంతలను చూచి, మాట్లాడి వెళ్ళాలని నాకు కోరిక కలిగింది. ఇంతవరకు ఒక్క నిముసముకూడ వదలి ఉండే వాళ్ళము కాదుకదా! మా వివాహమే మాకు అడ్డమురావాలా? ఏమిటీసిగ్గు? భార్యాభర్తల కీ సిగ్గు ఎందుకో? వారిద్దరికీ రాబోయే స్త్రీపురుష సంబంధమువలన జనించిఉంటుంది. కాని రానురాను నవవధువున కదే అలంకారమైన ఆనందము సమకూరుస్తుంది. ఈ వ్రీడ నవవధూవరుల నడుమ తెర కావడమేకాక, వధూవరుల ఇరువురిచుట్టూ తెర అవుతుంది.

బాలవే నీవెపుడు
గోలవే బేలవే!
పరమ సౌందర్యాలు
పడతి నీ కన్నులే
కన్నుల్లో దాగనే
కమ్మన్ని సిగ్గొకటి.
బాలవే...

ఉదయసంధ్యల ఎరుపు
పెదవుల్ల తేనెలే
తేనెల్లో ఒదిగింది
తీయతీయని సిగ్గు.
బాలవే...

తంత్రుల్లు మీటుతూ
తలవాల్చి పాడుతూ
ననుముంచు నీ పాట
నవ్వువెన్నెల సిగ్గు.
బాలవే...

నీలి కనురెప్పలో మేలమాడే సిగ్గు
అందాల నీ పెదవి అలమిపోయిన సిగ్గు
దివ్య గాంధర్వాన నవ్యమయ్యే సిగ్గు
సిగ్గులను మాలగా చేర్తువే నా గళము?
బాలవే...

మా అత్తగారే మే మిద్దరమూ కలుసుకోవడానికి కారణభూతురాలైంది. శకుంతల గదిలో ఉందని మా అత్తగారు నన్ను బలవంతాన గదిలోనికి త్రోసింది. ఆమె తలగడ్డకానుకొని జార్లపెట్టుకొంటున్నది. నేను వెనకాలే వెళ్లి శకుంతల కళ్ళు మూశాను. ఆమె మూర్తి అంతా మెరుపులా సిగ్గు ప్రసరించి మాయమైనట్లు ఎదుటి నిలువుటద్దములో స్పష్టమై కనబడినది. ఆమె పెదవులలో చిరునవ్వు మధురలాస్యము ఆడినది. అతి స్పష్టమైన పెదవి కదలికతో 'బావ' అన్నది. ఆ పెదవు లతికోమలములు. ఆ పెదవుల వట్రువులు, ఎరుపురంగులు, ఆ పెదవులలోని ఆర్ద్రత, ఆ పెదవులలోని నునుపు నీతలు చూస్తూ ఆ బాలికతలను నా హృదయమునకు వంచుకొని వణికిపోతూ, సిగ్గుపడుతూ, ఉప్పొంగుతూ కరిగిపోతూ, ఆ సుమసేత వెలుగుల జిలుగు పెదవులను ఒక్కసారి ముద్దు పెట్టుకొన్నాను. కళ్ళనుంచి చేతులను తీసినాను.

ఆమె మోము ఎంత ప్రఫుల్లమైపోయింది! ఆమె తలవాల్చుకొని 'చెన్న పట్టణమునుంచి ఉత్తరం...'

నేను: నువ్వు ఎప్పుడూ ఉత్తరాలు రాస్తుంటావా?

ఆమె: నేనూ, అమ్మా ఎప్పుడో చెన్నపట్నం వస్తాము.

నేను: స్టేషనుకు వచ్చి నిన్ను కారుమీద ఇంటికి తీసుకపోతాను.

దీర్ఘాలై, నల్లనైన కనువెంట్రుకలతోడి రెప్పలు ఒకసారి పైకెత్తి క్రిందకు చూచినది.

నేనూ: ఇలారా; సోఫామీద కూర్చుండి మాట్లాడుకొందాము.

ఆ సోఫామీద కూర్చున్నాము. మా మౌనమే అనేక విషయాలను మాట్లాడినది, మా హృదయమే పాటలు పాడినది, మా మౌనమే మేమింతలో విడి పోవు దుఃఖాన్ని అశ్రువులుగా రాల్చినది. ఆమె చేతులు రెండూ నా చేతులలో ఉన్నవి.

6

నా చేతులు అందమైనవి. నా వ్రేళ్ళు అంత అందమైనవి కావు. అవి పొడుగాటివి, బలమైనవి, సూక్ష్మస్పర్శకలవి. నా చేతులు చూచిన ఇద్దరు ముగ్గురు పెద్దలన్నారూ, 'ఈ అబ్బాయివి డాక్టరు చేతులు' అని. బాహ్య రూపంలో కూడా ఎట్టి సూక్ష్మమైన తేడాలనైనా, ఎట్టి అవ్యక్త స్పందనానైనా స్పృశించినంత మాత్రాన తెలుసుకోగలిగిన వేళ్ళు! వేళ్ళతో చేయ గలిగిన పని ఏలాంటి దృఢమైనదైనా, ఏలాంటి సున్నితమైనదైనా నాకు పండు వొలిచినట్లే.

ఇంటర్ పూర్తిచేసి డాక్టరు చదువుకు వెళ్ళుదామని సంకల్పము నాకు. మదరాసులో ఒకనాడు నేనూ నా స్నేహితులు కొందరూ కలిసి సిద్దప్ప శిల్పాశ్రమానికి వెళ్లినాము. సిద్దప్పగారు కొడగుదేశపు ఉత్తమ కులీనుడు. ఆయన పాశ్చాత్య దేశాలకుపోయి పాశ్చాత్య శిల్పవిద్య సర్వతోముఖంగా నేర్చుకొని వచ్చినాడు. ఇటలీలో, పారిస్‌లో అతనికి బహుమతులు, యోగ్యతాపత్రాలు

అనేకము సమర్పింప బడినవి. అతని శిల్పకళా వైదగ్ధ్యాన్ని పొగడుతూ పాశ్చాత్య దేశాలలోని వివిధ పత్రికలు ప్రశంసించాయి.

స్వదేశానికి వచ్చినవెనక హిందూదేశమంతా సంచారంచేసి మదరాసు నగరంలో శిల్పాశ్రమం ఒకటి స్థాపించినాడు. మహారాజులు, కోటీశ్వరులు, ప్రసిద్ధులు, రాజకీయవేత్తలు అనేకులు తమతమ మూర్తుల్ని పాలరాతిలోనో, లోహంలోనో, రాతిలోనో రూపం పొందించుకొన్నారు. పాశ్చాత్య శిల్ప విధానంలో భరతదేశంలో అతన్ని మించినవారు లేరు. అతనియశము తీగ లల్లుకుపోయినది. అతని విగ్రహాలలో పాశ్చాత్యుల కందరాని ఏదోస్పర్శ భారతీయమైనది, ఆశయస్వరూపమైనది ఉన్నదని రసజ్ఞులు భావించి, ఆయన విధానాన్ని సంభావిస్తారు. ఆయన నిర్మించిన శిల్పాశ్రమము గౌరవము సముపార్జించి, అనేక విద్యార్థులను వివిధప్రాంతాలనుండీ ఆకర్షిస్తూ ఉంటుంది.

ఆ రోజున మేమంతా ఆయన ఆశ్రమాన్ని దర్శించినాము. సిద్దప్పగారు రచించినవీ, విద్యార్థులు రచించినవీ ఎన్నో విగ్రహాలను ఆనందంతో సందర్శించినాము. ఆ శిల్ప దేవాలయంలో నా హృదయము చైతన్యం తప్పింది. ఏదో నిర్వచింపరాని ఆనందము నన్ను ముంచివేసింది. నాలోన నేను పొంగి, నాలోన నేను తాండవించి, నాలోన నేను భువనాలకు ప్రాకిపోయినాను.

మట్టితో, మైనంతో పాఠాలు నేర్చుకొంటున్న విద్యార్థుల పరిశ్రమచూచి నా వ్రేళ్ళలో ఏదో వణుకు, ఏదో విద్యుల్లత ఉద్భవించింది. నాలోన వివిధ మూర్తులు అస్పష్టమై నాతిమూరాన గోచరించాయి.

ఒక విద్యార్థి దగ్గరనుండి పైనంలా తయారుచేసిన మట్టిముద్ద ఇంత తీసికొని ఎదురుగా ఉన్న ఒక విగ్రహ శిరస్సును అనుకరిస్తూ, పది నిమిషాలలో తల నొకదాన్ని రచించినాను. ఇంతలో శిల్పగురువు మా కడకువచ్చి ఒక నిమేషము నా రచనను పరిశీలించి చూచినారు.

"మీ చేతిలో అపారమైన శిల్పశక్తి గర్భీకృతమై ఉన్నది. ఇదివరకు మీరీ విద్యను అభ్యసించి ఉన్నారా?"

"లేదండి"

ఆయన నన్ను కళ్ళలో కళ్ళుగా ఒక క్షణము చూచినాడు. నాకేదో ఆనందపు ఏవో కాంతులు నన్ను చొచ్చినవి.

"మీరు మద్రాసులో ఏం చేస్తున్నారు?"

"నేను ఇంటరు చదువుతున్నాను ప్రెసిడెన్సీ కాలేజీలో."

"నా అదృష్టము! కళాశాల చదువులో మీకు తీరుబడి ఉన్నప్పుడల్లా ఈ ఆశ్రమానికి వస్తే ఈ ఉత్తమ విద్యను మీకు చెలియలుగా అర్పించగలను."

"ఎంతో కృతజ్ఞుణ్ణి."

ఆనాటినుంచీ ఒక మహాయోగంలో దీక్షాపరుడనయ్యాను. సిద్దప్ప గురువర్యులు నాలోని పాతాళగంగను పైకి ఉప్పొంగించి, ప్రవహింపచేశారు. మను

ష్యుని బాహ్యమూర్తి, లోనిమూర్తి కంఠాది అవయవాల కండరాలు, నరాలు, రక్తనాళాలు, అంతరింద్రియాలు, ఎముకలగూడు, వాని స్వరూపాలు అన్నీ నాగురువులు నాకు ఉద్బోధించినారు. జంతువులు, పక్షులు, వృక్షాలు వాటి మూర్తులు అంగాంగ సౌందర్యమూ వారు పరిశీలించి, ఉపన్యసించారు. సిద్ధప్పగారి ప్రతిభాపూర్ణ దేశికత్వంలో దినదినాభివృద్ధి నంది నా వ్రేళ్ళు పరమేష్ఠి సంకల్ప రూపాలే అయినవి. విశ్వకర్మ దేవుని దివ్యహాసము నాలోన వెన్నెలలు నిండించింది. సూక్ష్మ విన్యాసాలు తీర్చుటలో, స్థూలాంగిక భంగిమములు దిద్దుటలో, భావాలు సర్వ మూర్తిలో ప్రతిష్ఠచేయుటలో ప్రవీణుడ నయినాను.

దసరా సెలవలకు మా ఊరు వెళ్ళువరకు మైనముతోనూ మట్టితోనే అభ్యాసము చేసినాను. నేను విరచించే మట్టిబొమ్మలకన్న నా ఆత్మేశ్వరీ దివ్య విగ్రహము ఎదురాడలేని సందేశము నాకు పంపించినది.

దసరాకు తప్పక రమ్మని ఆ బాలిక నాకు ఉత్తరాలు వ్రాసినది. ఉత్తరాలలో ఇదివరకు బావా అని సంబోధించేది. వివాహం అయిన వెనుక ఏ సంబోధనమూ లేకుండగా చిత్రంగా వ్రాయడం సాగించింది. 'బావా' అని ఎందుకు వ్రాయకూడదని నా ఉత్తరం పృచ్ఛచేసింది. అందుకు జవాబు రాలేదు. కాని తాను క్రొత్తగా అవలంబించిన విధానంతోనే ఉత్తరాలు వస్తున్నాయి. ఏమిటీ ఉత్తరాలు! ఆ ఉత్తరాలంటే అంత ఆనందమెందుకో? ఆ పదకొండేళ్ళ బాలికకూ ఉత్తరాలు వ్రాయడం ఎంత చిత్రంగా అలవడింది!

కొల్లిపర, 18-9-1925

శ్రావణ మంగళవారం నోములు బాగా జరిగాయి. వరలక్ష్మి పూజకు అత్తగారు రావడం మా అందరకు ఎంతో సంతోషమైంది. మీరే కొన్నారుట చీర! మనదేశంలో అలాంటి చీరలు ఫాషనుకాలేదు. కాని ఎంత అందంగా ఉంది. అంత ఖరీదు ఎందుకు పెట్టారు? చబుల్ దాసులో కొన్న ఆ కొత్త పాపను గొలుసు మెళ్ళోవేసుకొని అత్తయ్యగార్కి దణ్ణము పెట్టితే ఆమె కళ్ళ నీళ్ళు నా తలపై వెచ్చగా పడ్డాయి. దసరాకు తప్పక రావాలి. వదినగార్లిరువురూ వస్తారు.

చిత్తగించవలెను
శకుంతల

7

ఉత్తరాలు మనస్సులో ఎందుకు ఆనంద తరంగాలు విరిగిపడజేస్తాయో? కొందరు స్నేహితులకన్న వారి ఉత్తరాలు ఎక్కువ ఆనందం సమకూర్చుస్తవి. కొందరు స్నేహితులూ ఉత్తరాలూ సాయంత్రం బంగారు కాంతిలా, వెన్నెల తుంపుర్లులా, నిలువెల్లా పూలు వికసించిన పొగడచెట్టులా ఆ ఆనందం ప్రాభృతం ఇస్తారు.

శకుంతల ఉత్తరాలను ఏమని వర్ణించుకోను? పరీక్ష ప్యాసు అయ్యావు అని చెప్పే వార్తాపత్రికను కూడా ఉత్తరాలతో పోల్చడానికి వీలులేదు. హిమా

లయపర్వతాలలో ప్రభాసించే ప్రత్యక్షంగానాన్ని రక్షించవడి నానందమును ఆనందానికి పోల్చవచ్చునని ఊహించుకొంటాను.

బెజవాడ నుంచి పెళ్ళిచేసుకొని వెళ్ళినప్పుడు, మా ఊరు నాకు వేరై కన్పించింది. కొత్తపట్నంలో ఎన్నో కొత్త అందాలు చూచాను. ఇప్పుడనుకుంటాను శకుంతల ఆ దేవతా విగ్రహాల్లో అలా ఆరాధించేవాళ్ళు, దానిలో ఉండే నిజతత్త్వం ఏమిటి అని! ఆ పూజ స్త్రీ పురుష సంబంధమయినదా? నాలో ఉదయిస్తూఉన్న పురుషత్వము ఆమెలో ఉదయిస్తూ ఉన్న స్త్రీత్వాన్ని ఆశించిందా? అలాగు స్త్రీని ఆశించడమే అయితే, స్త్రీత్వోదయం నవనవలాడుతూ మిసమిసలాడే నా సహాధ్యాయినులు ఎంతమందో ఉన్నారే! అందమయినవాళ్ళున్నారే! ప్రౌఢత్వాన్ని పరిమళింపచేసే చమత్కారిణులున్నారే! వారంతా స్త్రీలుగా వాంఛనీయులుగా నాకు ప్రత్యక్షం కాలేదే!

కాని అసలు ప్రేమమాత్రం స్త్రీ పురుష సంబంధమనే విచిత్ర స్థితిలోంచే ఉద్భవించిందని కొందరు విచిత్ర పాశ్చాత్యశాస్త్రజ్ఞుల వాదన. శకుంతలా స్వరూపమే నన్ను దివ్యోన్మత్తుణ్ణి చేసింది. అది స్త్రీ పురుష ప్రేమమైతేనేమి, ఇంకో విచిత్ర తత్త్వమైతేనేమి? నాకు సర్వమూ ఆమె అనుకొంటే చాలదా!

మా అత్తగారూ శకుంతలా కలిసి దసరా బొమ్మలు ఒక గదిలో అలంకరించారు. శకుంతలకు నేనూ ఒక పెట్టెడు బొమ్మలు పట్టుకొని వచ్చాను. విక్టోరియా మందిరములో అమ్మే కొండపల్లి బొమ్మలు. ఇత్తడి బొమ్మలు, వెండి బొమ్మలు, మైసూరు గంధం బొమ్మలు, తిరువాన్కూరు దంతం బొమ్మలు రకరకాలవి ఆ పెట్టెనిండా నిండిఉన్నవి. నూరు రూపాయలైతే నేమి? కళలు ఊటలూరే బొమ్మలు అవి.

నాకు జపాను బొమ్మలంటే అసహ్యం. కీ ఇస్తే పరుగెత్తేవి, తల ఆడించేవి, గంతులు వేసేవి, పల్టీలు కొట్టేవి, కప్పలు, పక్షులు, సర్కస్ మనుష్యులు, గుర్రాలమీదవాళ్ళు, మోటారుబళ్ళు, సైకిళ్ళు, అమ్మా అనేవి, తక్కువ రకం సంతోషం కలుగజేసేవి, హేయమైనవి అని నాకు మా గురువుగారైన సిద్ధప్పగారు ఉద్బోధించారు. ఆ వాదన బాగా నా బుర్ర కెక్కింది. వారన్నారుగదా.

“పాశ్చాత్య దేశాలల్లోవారు ఏదోవిధంగా కళ తొలుకుతు ఉంటేనేగాని బొమ్మలను గౌరవించరు. డ్రెస్డెన్ చీనాబొమ్మలు, లిమోజేస్ బొమ్మలు, ఇటలీ వెండి బంగారు బొమ్మలు, కర్రబొమ్మలు అన్నీ కళాకాంతులు వెదజల్లేవి. పెద్ద పెద్దలు తమ మందిరాలు అలంకరించడానికి కొన్నివందల పౌనులు ఇచ్చికొంటారు. దేశప్రదర్శన శాలల్లోకూడా అలంకరించిన వేలకొలది కాసులు ఖరీదుచేసే బొమ్మలున్నవి. ఓడల బొమ్మలు, చరిత్రలో ప్రసిద్ధికెక్కిన ఓడల నమూనాలు, బ్రిటిషు ప్రదర్శనశాలలో నూరులున్నవి” అని.

ఈ ముక్కలు నా తలకు బాగా పట్టినవి. శకుంతల గదిలో పుదుచ్చేరి బొమ్మలు, తిరుపతి చందనం బొమ్మలు, జపాను, జర్మను, ఇంగ్లీషు బొమ్మలు ఉన్నవి. ఆ పుదుచ్చేరి బొమ్మలంటే నాకు ఉద్భవించిన రోత రోహిణీకార్తె గాడ్పులా

విసిరింది. శకుంతల చిరునవ్వుతో, పూ... ...నాలతో సగర్వంగా నాకా బొమ్మలు చూపించింది.

"ఎలా ఉన్నాయి?"

"సరే! సరే నేను ... ... మతి పట్టుక వచ్చాను. అవన్నీ మనం అలం...ద్రా"

'నేను పర్ది... ...బొమ్మలు బాగా ఉన్నాయా?'

'చాల బాగున్నాయి! కాని ఈ ప్రసిద్ధ బొమ్మల ...కోలు అందరి ఇళ్ళల్లో ఉంటూనే ఉన్నాయి; ... చెప్పకూడదు. నేనో విచిత్రమైన బొమ్మ ...పట్టుకొచ్చాను. అది మధ్య పెట్టి, ఈ ప్రసిద్ధ బొమ్మలు కొన్ని దాచేసి అనవసరంగా అలంకరించాలి బొమ్మలు.'

'నే నలంకరించిన వానిలా బాగా లేకపోతేనో?'

'శకూ! ఇలా చూడు, నా కళ్ళల్లోకి మహా కోపం వచ్చిందే. ఓ అమ్మాయి గారు ఒకరికి ఓ ఉత్తరంలో 'నేను విష్కారాలనైన బొమ్మలు తయారు చేయడం నేర్చుకుంటా' అని వ్రాశారు. శిష్యురాలు ... ... బొమ్మ అలంకరించడం బాగా వచ్చునని ఆ ...వద్దూ?'

శకుంతల ... ...క నవ్వింది. '... ...కి నమస్కారం.'

'సత్వర శీఘ్ర...ప్రాప్తి ...స్తు.' ... నవ్వు ... ... లీనమైపోయింది.

శకుంతలా ... ... అలంకరించటంలో ఉల్లాస ప్రవాహంలో తేలిపోయాము. ... ... వచ్చి తొంగి చూసింది.

'శకూ! బావను తలుచుకోగానే, చెల్లాయి మాంతిస్తుందట. ఈ బొమ్మలగదిలో ఉన్నారంటే ఈ పాటికి పరుగెత్తుకొని ఇక్కడికి రాక పోయిందా!'

తప్పటడుగులు వేసుకుంటూ ... ... హేమకుసుమ నేను చెన్నపట్నంనుంచి వచ్చాననగానే అని, 'బావ వచ్చాడు. బావ వచ్చాడు' అని చక్కా వచ్చింది. ఎగ్గుకుంటే ... ...

ఆ రోజుల్లో ... 'బావా' అని పిలిచిన హేమకుసుమ నేను నన్ను ఆనవాలే పట్టలేకపోయింది. నేను బావగా హేమకుసుమను చూచినది ఆఖరు సారి ఆమెకు తొమ్మిదేళ్ళప్పుడు. నా రూపు రేఖావిలాసాలు పూర్తిగా మారి పోయినవి. నాలో ఒక కొత్తతనం వచ్చింది. నాముఖంలోని గుండ్రని నున్నని రేఖలుపోయి తీక్ష్ణమైన స్పష్టరేఖలు ప్రత్యక్షమైనవి. తొమ్మిదేళ్ళకు తర్వాత అడయారులో ఆమె. నన్ను ... ...నది. నన్ను ... చూచినట్టామె కేమీ ...లేదు. అక్క బావల గాథ ఒక పురాణంగా ... ఆమెకు స్మృతి ఉండి ఉండాలి.

8

చెన్నపట్టణంలో మామామగారి భవనంలో అక్కడక్కడ గోడల అలంకరించి ఉన్న శకుంతలా శ్రీనాథమూర్తుల ఛాయాచిత్రాలు అనేకం ఉన్నాయి.

అందులోని శ్రీనాథమూర్తికీ ఈనాటి త్యాగతికీ ఎంతో తేడా ఉంది. నన్ను నేను ఆనాటి కప్పుకోలేక పోయినాను.

సముద్రం చూడాలని నేనూ, హేమా, కల్పమూర్తి, సీతాసుందరి అనే హేమ స్నేహితురాలు ఒకతే నలుగు మేమూ హేమ కారు నడుపుతూండగా వాహ్యాళికి వెళ్ళినాము. నున్నటి మెరీనారోడ్డుమీద హేమ ఆక్సిలేటరుమీద గట్టిగా నొక్కింది. మా ముందు కార్లు నిముసంలో వెనకపడ్డవి. రోడ్డు పక్క నిలబడ్డ కార్లు అన్నీ కలిసి ఒక మాలికై పోయాయి. అంతవేగంతో వెళ్తూన్న కారును ఒక్కసారిగా వేగం తగ్గించి, మైలాపూరు వీధులవెంట తీసుకొని పోయి, అడయారు నదిదాటి అడయారు కెల్లెటు సముద్రతీరందగ్గర ఆపింది హేమకుసుమం. వెనుకసీటులో కూచునిఉన్న నేనూ, కల్పమూర్తీ దిగి ముందు కూచునిఉన్న సీతాసుందరికిన్నీ హేమకుసుమకున్నూ తలుపులు తీసినాము.

నీలాలైన ఆ సముద్ర కెరటాలు మమ్మాహ్వానించినవి, సముద్రం హోరులో భైరవరాగాలాపన పరమాద్భుతమై నాకు వినిపించింది. మేఘాలు లేని నీలాకాశం, కొంచెం పడమటకు వాలిఉన్న సప్తమినాటి చంద్రుడు. వెన్నెల కిరణాల్లో భైరవరాగమూర్తికి ప్రణయదేవియైన దేవక్రియా రాగిణీ దేవి తన కిన్నెరకంఠమును సవరించుకొని శ్రుతికల్పినది. నేనా బంగారపు ఇసుకమీద ఒక్కిన ముఖ్యాగి వెనకాల శకుంతలా స్మృత్యారాధన శాంతిలో నిశ్చలుడనై కూర్చుంటిని.

ఆ విచిత్రబాలిక హేమ నీకు ప్రజ్ఞాపరమిత అని అబోధాచార్యులు నాకు సెలవిచ్చినారే? అతడు తన దివ్యశక్తితో ఈ బాలికను పొరచూచినాడు. ఈ బాలికకోసమేనా నన్నా పవిత్రత్రివిష్టప ప్రదేశాలనుండి పంపించినది? ఆ కైలాస పర్వతమూల దివ్యభూములనుండి ఈమె కొరకేనా నేను వచ్చినాను? చదువు కొన్నది. కళారహస్యార్థము చేసుకొంటున్నది. అత్యంత సూక్ష్మగ్రహణ శక్తిగలది, ప్రతిభావంతురాలు ఐనా యీమెలో ఏమిటో లోటు. ఇంకనూ చిన్నబిడ్డా? ఈ బాలిక పరమాద్భుత బాహ్యసౌందర్యమూ, ఆ సౌందర్యంలో ఒదిగింపబడిన ఒక తేజస్సూ, అన్నింటికన్నా నాదివ్య దేవీమూర్తికి సరిపోవు పోలికలూ నన్నీమెకు దాసుణ్ణి చేసినవి. నా హృదయ మామె తెలిసికొనలేదు. ఆమెకు నాపైనిఉన్న భావము నాకు సువ్యక్తము. హేమకుసుమదేవీ! నీలో తుపాను చెలరేగ బోతున్నది.

చంద్రుడు పశ్చిమానికి దిగుతున్నాడు. వాళ్ళు ముగ్గురూ కిలకిలాడు తున్నారు. హేమ 'త్యాగతీ! రావయ్యా, అంతా బడాయే' అన్నది.

* * *

శకుంతల ఫొటోలను చూచి నా హృదయంలోని ఆమె మూర్తిని తలుచు కొని ఒక శిల్పం వెనక రచించాను. మా గురువుగారు మెచ్చుకొన్నారు. కాని అసలు శకుంతలకు ఈబొమ్మను ఎలా పోల్చగలం? ఆ బొమ్మను ఆ దసరా బొమ్మల మధ్య అలంకరించాను. ఆ బొమ్మచుట్టూ నేను మదరాసునుంచి తీసుక వచ్చినవీ, శకుంతల బొమ్మల్లోని మంచివీ అమరించినాను. ఉదయమే శకుంతల

హేమను తీసుకు వచ్చింది. తన బొమ్మను చూసుకొని ఆశ్చర్య పడిపోయింది. ఆమె చిన్న హృదయంలో ఎలాంటి భావాలు ఉదయించాయో! ఆమె తేజస్సులో వెలుగుతూ ఒక దివ్యపూజామూర్తిలా తన చెల్లెలి చేయిపట్టుకొని నిలిచిపోయినది. పండుగైన వెనక చెన్నపట్నం వచ్చాను.

రోజూ పదిగంటలకు కళాశాల తెరుస్తారు. కార్లమీద వచ్చేవారున్నారు. ఆడపిల్లలూ మొగపిల్లలూ, విక్టోరియా హాస్టలులోనూ ట్రిప్లికేనులోనూ ఉండే వారంతా నడిచేవస్తారు. ఎక్కువభాగం సైకిళ్ళమీద వస్తారు. విద్యార్థినులు కొందరు రిక్షాలమీద కూడా వస్తూంటారు. గంటకొట్టి పనిప్రారంభించే లోపుగా వరండాలో తిరుగుతూంటాము. క్లాసుల్లోకే వెళ్ళి కూచుంటూ ఉంటాము. బాలికలు మాత్రం వారి విశ్రాంతి మందిరంలో ఉంటారు.

మా విద్యార్థులు ధరించుకునే దుస్తులు మాత్రం ఎంత వివిధత్వాన్నైనా ప్రదర్శిస్తూంటాయి. ఇంగ్లీషు డిన్నరు పార్టీకి వెళ్ళే మొదటి తరగతి ఆంగ్లో సాక్సన్ దొరలాగా తయారై వస్తాడొకడు. ఫస్టుక్లాసైన సాంబారయ్యరులా తయారై వస్తాడొకడు. గాంధీ సేవాసంఘం లోకి వెళ్ళే అహింసా వాదిలాగ ఖద్దరులాల్చీ, ధోవతి, టోపీ పెట్టుకుని ఒకడు. వారం రోజులై మడతలుపోయి దుప్పటి గుడ్డల్లా ఒదులైన డ్రాయర్సు తొడుక్కుని రైల్వేదొరల కోట్లంటి కోట్లు ధరించి ఈ రెండింటికీ గూడా అపశ్రుతి అయ్యే టై బిగిలించుకొని ఒకడు. పూర్వాచారానికి విరుద్ధంగా ఉండడాని కిష్టంలేక ఉంచుకున్న సండెడి కురులనూ హాట్లక్రింద దాచటానికి వీల్లేమ గాబట్టి, మా సంస్కృతం అయ్యరు మాష్టారుల బ్రహ్మాండమైన తలపాగా వంటివి చుట్టుకువచ్చే విద్యార్థులు కొందరు.

ఆక్స్‌ఫర్డులోనూ, హార్వర్డులోనూ ఇంకా ఇతర ఇంగ్లీషు, అమెరికన్ కళాశాలల్లో విద్యార్థులందరికీ ఒకటే రకం డ్రస్సు ఉంటుందని విన్నాము. కాని హిందూదేశంలో ఏయిద్దరు విద్యార్థులకూ ఒకే రకమైన దుస్తులు మాత్రం ఉండవు. దుస్తుల విషయంలో మాకున్న భిన్నత్వం మరేజాతిలో ఎప్పుడూ ఎక్కడా ఉండదని ఘంటాపథంగా చెప్పవచ్చు.

కాలేజీకి వచ్చే విద్యార్థినులంతా ఎంతో అందంగా అలంకరించుకొని వస్తారు. వారు కట్టే చీరల్లో, ధరించే రెవికల్లో, అలంకరించుకొనే భూషణాలలో, తలమీద మనోజ్ఞంగా తురుముక్కునే పువ్వులలో ఎంతో వివిధత్వమున్నా, అద్భుతమైన సుందరత్వము తొణికిసలాడుతూ ఉంటుంది. వారి అలంకారాల్లో ఒక విధమైన అమరికా ఉంటుంది.

మాలో అన్ని భాషలవారూ ఉన్నారు. తెలుగువారు, అరవవారు, కన్నడులు, మలయాళులు, సిరియన్ క్రిష్టియన్లు, సిరియన్ యూదులు, యూరేషియన్లు, తంజావూరి మహారాష్ట్రులు, పారశీకులు, మహమ్మదీయులు, హిందువులు, బౌద్ధులు ఆర్యసమాజిస్టులు, వైష్ణవులు, హైందవ క్రిష్టియన్లు, ఒకరనగా నేమిటి, మా కాలేజీ ఒక ప్రపంచమే! భాషలనుబట్టి మతాలననుసరించి, జిల్లాలను లెక్కించుకొని స్నేహాలు జట్టులు ఏర్పడుతూంటాయి. సాధారణంగా తెలుగువాళ్ళు ఒకటౌతారు. అందులో జిల్లాల భేదాలు వస్తూంటాయి కూడా.

ఇంకె మాకూ, ఆచార్యుల వారికీ ఉండే సంబంధము సాలె తంతి అల్లికవంటిది. వారెవరో మేమెరుగము. మేమెవరమో వారెరుగరు. క్లాసులోకి వచ్చి కూచోగానే ఆచార్యులవారు చక్కావస్తారు. అటెండెన్సు తీసుకుంటారు. అక్కడనుంచి ఆయన ఉపన్యాసం ప్రారంభిస్తారు. అతి జాగ్రత్తైన విద్యార్థులు అది నోట్సు తీసుకుంటారు. మధ్యరకంవారు శ్రద్ధగా వింటారు, మూడోరకంవారు వింటూ ఉంటారు, వినకుండానూ ఉంటుంటారు. నాలుగోరకంవారు నావెల్సో ఏవో చదువుకొంటూంటారు. ఐదోరకంవారు నిద్రపోతారు ఆచార్యులవారు కనిపెట్టకుండాను! ఇంతకన్న మాకూ ఆచార్యుల వారికీ ఉండేసంబంధం ఏమి ఉంది?

౨

నేను లెక్కలూ, పదార్థవిజ్ఞానశాస్త్రమూ, రసాయనశాస్త్రమూ పార్శ్యములుగా ఏసుకున్నాను. క్రొత్తలో ప్రెసిడెన్సీ కాలేజి అంటే భయమే వేసింది. కాని, విద్యార్థుల విశృంఖలత్వమే ఆ భయాన్ని చాలా తీసివేసింది. నేను జాగ్రత్తగా వేసుకున్న సూటును చూసి ఎవరేమనుకుంటున్నారో అనే ఆలోచన! నేను పట్టి కొల్లిపర తెలుగులో ప్రసంగించాలేమో అనే భయము! మా విద్యాశాలనుంచే వచ్చిన ఇంకో విద్యార్థి నేనూ ఒకరికొకరు సహాయమూ అన్నట్టుగా ఒక్క నిముషమైనా వదలకుండా క్లాసులో కూచోడం, క్లాసు వదలగానే ఇంకో క్లాసుకు వెళ్ళడం చేస్తూ ఉండేవాళ్ళము. అక్కడినుంచి కొంచెం కొంచెంగా దారిమీద పడ్డాము. మదరాసంటే భయం వదిలింది. ప్రెసిడెన్సీ కళాశాల ప్రాబల్యం పోయింది. మూడుమాసాల పరీక్షలో కొంచెం బాగానే మార్కులు పైకొచ్చినందుకు వచ్చేటట్టు చూశాను. కాని అరవ వాళ్ళలో పోటీచేయడమంటే సాహసమే. తెలుగువాళ్ళల్లో నేను మొదటివాడనైనా, అరవవాళ్ళల్లో ఇంగ్లీషులో పదిమంది వెనక ఉన్నాను. సాంబారులో ఉందేమో ఆ మహత్తు! ఆవకాయ పదోప్లేసు తప్ప ఇంకేమివ్వగలదు?

నా స్నేహితుని పేరు విశ్వనాథం. అరిపిరాలవారు. మంచివాడు. నా కతను అర్జునుడు, నేనాతనికి కృష్ణుణ్ణి. ఇద్దరం లేకుండా చెన్నపట్నంలో తిరగనేలేదు. ఆనర్సు ఐదవతరగతికి చదువుతూన్న మా చుట్టాలలో ఒకాయన నన్ను తన అండకు జేరదీసుకున్నాడు. డబ్బుగల చుట్టం, పలుకుబడిగల స్నేహితుడూ ఎవరికైనా వాంఛనీయులేకదా! వీరిద్దరు గాకుండా నాకింకా నలుగురైదుగురు దగ్గరగాచేరిన స్నేహితులేర్పడ్డారు. మదరాసు చదువూ, జీవితమూ చక్కగా సాగింది.

సిద్ధప్పగారి ఆశ్రమానికి ఎలాగో అలాగు తీరికచేసుకుని వెడుతూనే ఉన్నాను. సతీర్థుడైన మా చుట్టమే నన్ను సిద్ధప్పగారి ఆశ్రమానికి తీసుకువెళ్ళి నాడు 'ఒరే మూర్తీ! కళలో మునిగిపోయావంటే చదువు సముద్రంలో కలుస్తుంది. అవతల బొమ్మలేస్తున్నావు. ఒకపక్క టెన్నిసు దంచేస్తున్నావు,

ఇంక హూణోపక్క చగువు పిండికొట్టేస్తా నంటున్నావు. వీరాధిరాజు కుమారుడవు మాత్రం కావద్దు నాయనా!'

'మన్నన్ను ఈ చదవు మహాంభం ఎక్కించి వ్యామోహం మాత్రం కావద్దని మనవి'.

'ఓరి పిట్టపిడుగా! నీకావ్రా బ్రహ్మాస్త్రం!'

నేను: టెన్నిసంటే నాకెంతో ఇష్టం ఉంది మహారాజా. నేను ఏ కోర్టులో ఒక్కసారైనా ఆడాలని ఉంది. సైతే ఏ కోర్టులోనైనా ఎవరితోనైనా సవాల్ చెయ్యాలని ఉంది. మాజిల్లాలో హైస్కూలు టోర్నమెంట్సులో నేను ఫస్టుప్రయిజు కొట్టింది నీకు తెలిసే ఉంటుంది. నా ఆట చూస్తున్నావు. నాకేమైనా ఛాన్సు ఉండకూడదా?

అచ్యుతరావు: ఏకోర్టునైనా ఛాంపియన్ అయ్యే ఛాన్సు నీకున్నాయి. నీ ఆట చూశాను. కాని, కొన్ని రోజుల్లో ఏం. యూ. సి., ఏం. సి. సి. టూర్న మెంట్లున్నాయి. ఆ పందేలలో మంచి పేరున్న ఆటగాళ్లు ఆడతారు. అవి చూసి కొన్ని మెళుకువలు నువ్వు నేర్చుకోవలసి ఉంటుంది. ఏ కోర్టులో కొంచెం మధ్యరకంవాళ్లని సవాల్ చెయ్యి, కాని రాక్షసుడులా మాత్రం పరిశ్రమ చెయ్యాలి.

* * * * *

నాకు టెన్నిస్ ఆటవచ్చునని తీర్థమిత్రుడికీ, కల్పనాశక్తికీ, హేమకుసుమకూ ఏమి తెలుస్తుంది? ఆవరాను రాజధానిలో కొన్నాళ్లకు జరిగే పందెములలో నేనొక సంవత్సరం మొదటిపందెం నెగ్గానన్న, ఆరోజే ఏం. యూ. సి. పందెములలో గూడా ప్రథమ విజేతనయ్యాననీ పిల్లకు తెలియదు.

ఒకరోజున హేమకుసుమ టెన్నిసుకు తనస్నేహితురాలైన సోఫీని పిలిచింది. ఆమె రాలేదు. నిశాపతి శాంతగ్రుప్తులై నప్పటినుంచీ టెన్నిసు ఆడుటకు ఇతర స్నేహితులు చాలామంది వస్తూండేవారు. అప్పుడప్పుడూ వచ్చేవారనుకోండి. ఇప్పుడు సర్వసాధారణంగా వస్తూన్నారు.

ఈ రోజున ఆటయు పీరు నిగ్గులేకున్నాను. హేమకుసుమ చాలా కతి హాలింది. నన్ను 'ఒక్కసారి రాకెట్టు చేతులో పట్టుకొని ఆడకూడదా' అని. నేను టెన్నిస్ ఆట మానివేయ్యడానికి అనేక కారణాలున్నాయి. నా చరిత్ర వికసించకోలదీ అనీ వ్యక్తిగతమాట. త్రివిక్రముని కన్నులలోని అసహాయాస్త్ర కాంతులు చూసినా నాకు ఆడాలనే ఉత్సాహం కలుగలేదు. నేను రెండు ఏరు నవ్వులు విసిరివేసి ఊరుకున్నాను. ఇంతలో హేమకుసుమ నా దగ్గరకు సుడిగాలిలా పరుగెత్తుకొని వచ్చింది. ఆమెతో సుగంధాలునూ పొర్లుకొని వచ్చినవి. నా యెదుట నుంచుని, నా రెండు చేతులూ పట్టుకున్నది. ఘోరంగ వానకురిసి మేఘములు విడిపడిపోయిన నిర్మలనీలాకాశవనంలో ముత్యాలైన తారకలులా ఆమె కన్నులు నా కన్నులలోనికి ఉజ్వలిస్తూ చూచినవి. ఆ కన్నులలో ఒక అద్భుతమైన ప్రశ్న ఉన్నది. ఒక్క నిమేషం నేను సర్వప్రపంచం మరచిపోయినాను. ఆ కన్నులలో హిమాలయ శిఖరాలపై ఆకాశనీలాలు కనపడినవి.

ఆ దీప్తపీలాలలో మహాదూరపథాలను దర్శించినాను. ఆ దూరపథాలలో ఏదో దివ్యగాంధర్వము విన్నాను. ఇంతలో ఆ విశ్వము నాకు దూరమైనది. నవ్వే ఆమె కన్నులే. ప్రజ్వలించే ఆమె కన్నులే! అప్పుడామె మనోహరమైన నాసిక కనబడినది. పాలసముద్రపు ఆకులాంటి ఆమె ఫాలము కనబడినది. సర్వకాలమూ కలలు కంటూ పాటలు పాడుకొంటూ నృత్యమనోహరాలౌతూ, ఉషాబాలిక హృదయపు పొంగులౌతూ ఆమె పెదవులు కనబడినవి.

ఈ విచిత్ర సంఘటనంతా ఒక నిమేషంలో జరిగింది. నాకది ఒక దివ్యానంద తత్వమైనది.

'సరే, హేమా! నీకోసం ఆడుతా. పద కోర్టులోకి. నన్ను చూచి మాత్రం నవ్వకండి. చిన్నతనంలో ఎప్పుడో ఆడాను.''

తీర్థమిత్రుడు — మేమంతా ఉన్నాము గాదయ్యా నీకు సహాయము చేయడానికి?

'మీ సహాయంవల్ల నాకు చిన్నతనంలో చాతనైన ఆకొద్ది ఆటా తగలడుతుందేమో, పిల్చి తద్దినం కొనుక్కోకుండా మాత్రం చూసుకోండి' అని అంటూ నేను టెన్నిస్ కోర్టులోనికి వెళ్ళాను.

ఆట ప్రారంభించాము. నేనూ కల్పమూర్తి ఒకవైపున, తీర్థమిత్రుడూ హేమకుసుమా ఒకవైపున. నాలో కొంచెం భయం ఉదయించింది. నా చేతికి బ్యాటే కొత్త కొత్త అనిపించింది. కల్పమూర్తిని కుడివైపున ఉండమన్నాను. తీర్థమిత్రుడు ఆట ప్రారంభించాడు. కల్పమూర్తి నాకేమీ ఆటరాదన్న ఉద్దేశంతో కోర్టంతా తానే విజృంభించి విశ్వరూపం తాల్చాడు. అతన్ని తప్పించుకొని వచ్చిన బంతుల్ని నేను తీయలేక పోయాను. తీర్థమిత్రుని సర్వీసులు రెండుమూడు తీయలేక పోయాను. 'మీకు ఆట వస్తోందండో' అని తీర్థమిత్రుడు కేకవేశాడు. హేమకుసుమ కళ్ళల్లో ఏదో బాధ కనిపించింది. నేను మావైపున కుడివైపు కోర్టుకు వెళ్ళినప్పుడు హేమకుసుమ నాకు వీలుగా పాయింట్లు తీసేటట్టుగా సర్వీసు చేసింది. ఆపాయింట్లు కొత్తగా నేర్చుకొనేవాడైనా తీయగలడు. ఐనా మేమే ఓడిపోయినాము. కల్పమూర్తి సర్వీసు గేము ఒక్కటే మాకు. తక్కిన రెండుగేములూ వారివి. ఇక నేను సర్వీసు చేయవలసి వచ్చింది. వారికోర్టులో కుడివైపున నా కెదురుగా మూలగా తీర్థమిత్రుడు వానలులేని వర్షాకాలపు ఆకాశంలోని అపహాస్యంలా మొగము పెట్టుకుని నిల్చున్నాడు. ఆ బ్యాటు అక్కడ ఉంచి కల్పమూర్తి దజను బ్యాటుల్లోంచి నిశితమైన కృపాణంలాని కౌంతుల్లాంటి తీగలు కలిగిఉన్న దానిని, భీమసేనుని గదలాంటి సమున్నతమైన దానిని, మంచిపాంకౌలున్న పారశీకాశ్వముయొక్క వేగంగలదాన్ని బ్యాటును తీసుకొన్నాను. కోర్టులోనికి వచ్చినాను. సాధారణంగా ఏగొప్ప ఆటగాడూ సెట్టుకొకుండా బ్యాటు మార్చడు. నాపని మరింత అపహాస్యానికి పాలై ఉంటుంది. తీర్థమిత్రుని కండ్లలో నాకివన్నీ కనిపించనే లేదు.

సర్వీసు చేశాను. బంతి తీర్థమిత్రునికి కనబడలేదు. 'ఫాల్ట్' అనడానికి కూడా వీలులేదు. తీర్థమిత్రుడు వెల్లమొగము వేసినాడు. కోర్టు మార్చినాను.

రెక్కలు చాచుకొని విచిత్రగతితోవచ్చి భూమినివాలే హంసలా నాబంతి హేమకుసుమకు వెళ్ళింది. ఆమె ఆ బంతిని నాకే తిరిగి పంపించింది. ఆమె పంపిన సంగతే ఎరుగనుగాని తిరిగి నాకల్ల పంపబడి ఆతని కుడికాలి బోటు యొక్క ముందు భాగాన్ని ముక్కలుచేసిన తీవ్రసంఘాతము తీర్థమిత్రునికి తెలియదు.

ఎవ్వరీతడు! ఈఆట యెక్కడిది! అని ఆశ్చర్యపడుతున్నట్లు కల్పమూర్తి తాను ప్రేక్షకుడై పోయినాడు. వారలకు మళ్ళీ గేములేకుండా అరగంటలో సెట్టయిపోయినది. తమ్మలమిన ఆశ్చర్య విభ్రమాలలో మునిగిపోతూ చైతన్య రహితుల్లావచ్చి కుర్చీలమీద చతికిలబడ్డారు, కల్పమూర్తీ తీర్థమిత్రుడూ హేమ కుసుమదేవీ. నేను కోర్టులోనే బ్యాటుపుచ్చుకొని సైంధవ వధనాటక్ అర్జునుడులా తల పైకెత్తి ఆకాశం చూస్తూ త్రివిష్టపపథాన్ని ధ్యానిస్తూ నిలుచుండి పోయినాను.

*　　*　　*　　*

అలాంటి టెన్నిస్ ఆట నాది. ఆ ఆటలో పేరు సంపాదిస్తూ మా రాజధాని కళాశాలకు ఎన్నో కప్పులు, వెండిడాళ్ళు బహుమతులు తెచ్చాను.

ఆ రోజుల్లో మా హృదయాలల్లో ఏమిభావాలు ఉద్భవిస్తాయి? చదువు, పెద్దవాళ్ళని గూర్చి అపవాదులు మాట్లాడుకోవడం, స్నేహితులతో తిరగడం, సినీమాలకు వెళ్ళడం, సాయంకాలపు బీచివాహ్యాళి—ఇవీ మాపనులు. పెద్దకవులూ విమర్శకులులా కాళిదాసుని, షేక్స్పియరును చీల్చి చెండాడేవాళ్ళం.

నేను : ఒరే! షేక్స్పియరు ముందర కాళిదాసు దివిటీముందర దీపంవంటి వాడురా.

అచ్యుతరావు : నక్కపుట్టి నాలుగు వారాలు కాలేదు తుపాను గిపాను దానికేం తెలుసురా. నువ్వు కాళిదాసును చదివావూ?

నేను : ఆ! వీరేశలింగంగారి తర్జుమాలు చదివాగా?

అచ్యు : ఏడిశావుగా!

విశ్వ : ఒరే శ్రీనాథం! నీకా అభిప్రాయం ఏలావచ్చిందో కాని, నా ముందరా, ఇబ్సెను ముందరా? వీళ్ళిద్దరూ పనికిరారురా.

ఈలా వెళ్ళేవి మా వాదనలు. అంతే! లోతుల్లేవు. పిచ్చిభావాలు. గట్టిగా పట్టవస్తే ఒక్క విషయం తెలియదు.

10

ఈ రోజుల్లో మదరాసు పట్టణము ఎరుగని వాళ్ళెవరున్నారు! ఆంధ్ర దేశంలోని రెండుకోట్లన్నర జనాభాలోను ఏడాదికి ఏ ఏభై వేలమందో మదరాసు చూస్తూనే ఉంటారు. వ్యాజ్యాలకు హైకోర్టు అపీలు ఉంటుంది గదా! వైద్యానికి చెన్నపట్నం పెద్దచెయ్యి. విశాఖపట్నంలో ఒక్క పాశ్చాత్యవైద్య విధానమే ఉందిగాని చెన్నపట్నంలో గొప్ప ఆయుర్వేద వైద్యులూ, మళయాళ వైద్యులూ, యునానీ వైద్యులూ, దేవీసిద్ధ భస్మమూ, ఒకటేమిటీ, అన్ని

వైద్యాలూ అక్కడ ఉన్నవి. రామేశ్వరాది యాత్రలకు, తిరుపతి యాత్రకు, చెన్నపట్నం వచ్చితీరాలి గదా!

ఈ రోజుల్లో సినిమాలు కూడా వచ్చాయి. సత్యపట్నమే కాకుండా తెలుగు అరవటాకీలకు హెడ్క్వార్టర్స్ కూడాను చెన్నపట్నం. కంపెనీ మేనేజర్లు, మెంబర్లు, డైరెక్టర్లు, ఆర్ట్ డైరెక్టర్లు, మ్యూజిక్ డైరెక్టర్లు, యాక్టర్లు, తారలు, తారలలో ఉండే పమేంద్రాద హంసేవకం! సినిమిటీ, వాదేమిటీ, అదో మహా ప్రపంచం. అదీ కాకుండా రేడియో ఒకటి వచ్చింది. ఇవి ఎల్లా ఉంటోంటే పులిమీద పుట్ర అన్నట్లు హైరాగెటిక్కెట్లు వచ్చిపడ్డాయి. జేబులో పది రూపాయిలు ఉన్నవారు ఏలాగా చెన్నపట్నంవచ్చి పడాల్సిందే. క్రిస్టమస్‌లో జరిగే కాన్ఫరెన్సులకు లెక్కేమిటి? ఆంధ్రదేశంలో ఏ కాన్ఫరెన్సు ఎక్కడ నెగ్గకపోయినా చెన్నపట్నంలో నెగ్గితీరుతుంది. సంగీతసభలు, ప్రదర్శనాలు, స్వదేశవస్తు ప్రదర్శనాలూ! ఇవన్నీ ఇలాఉంచి సర్వకాల సర్వావస్థలయందు వర్తకం ఉండి తీరిందిగదా!

చదువులకోసం తన్నుకువస్తున్నారా చెన్నపట్నం! చెన్నపట్నం చదువు చెన్నపట్నం చదువే! మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజి, లా కాలేజీ ఉన్నాయి. రాయలసీమవారంతా చెన్నపట్నం రావలసిందేగదా.

కాని నేను చదువుకొనే రోజులకున్నూ ఇప్పటికిన్నీ చెన్నపట్నం చాలా మారిపోయింది. 19:5 లో పిచ్చిపిచ్చి హోటళ్లు ఉండేవి చెన్నపట్నం నిండాను. సత్యరాజాచార్యులవారు దేశయాత్రకు వెళ్ళినప్పుడు చూచిన 'దుడ్డు పుచ్చుకొని భోజనం వేయబడును' అనేరకం హోటళ్ళు. ఎండిపోయిన పచ్చి పప్పూ, చెండాలపు వాసన కొట్టే నెయ్యి, ఏవో కూరముక్కలు నాలుగు ఉడకబెట్టి ఇంత ఉప్పూ కారం చల్లిన శాకాలూ, నిన్నటి పప్పు ఇవ్వాళ వేసిన సాంబారూ, వీటన్నిటికన్న శిరోమాణిక్యంలా కన్నడ తైరు! అందుకనే, విక్టోరియా హాస్టల్లో సీట్లకోసం పోట్లుపోట్లయి పోయేవారట.

కాఫీ హోటళ్ళల్లో ఇడ్డెన్లమీద నెయ్యి వేసేవారు కాదట. కావలిస్తే పుష్కరం రోజుల్నించీ పకోడీలు వేయిస్తున్న నువ్వులనూనె (లేకపోతే ఆముదం అనుకోండి) అలాంటిది ఇడ్డెన్‌మీద వేసుకోమనేవారు. కాఫీ తప్పకుండా జిడ్డు ఆముదం. ఆపరమ దౌర్భాగ్యపు కాఫీని ఎత్తి తాగాలని దెబ్బలాటే వాడు అయ్యారు. అక్కణ్ణించి తెలుగు విద్యార్థులు 'గ్రేట్ వార్' డిక్లేరు చేశారట. అన్నంలోవేసిన నెయ్యి వాసన చూట్టం, అయ్యర్ పళ్ళు మైలు దూరంలో పడేటట్లు పళ్ళేల్నని కొట్టడం. మంచి నెయ్యి వెయ్యకపోతే ఇడ్డెన్లు వాడిముఖాన వేసి రుద్దడం. శుభ్రంగా కడుపు నిండేటట్లు కాఫీకరిచి త్రాగడం. అయ్యరు ఆ అన్నాడా, ఆ కాఫీ కప్పు అతని నోట్లోవేసి కడుపులోపలికి దూర్చడమే.

దెబ్బలాటకు తెలుగు కుర్రాళ్ళకి క్రాపులు బాగా పనికివచ్చేవట. అరవ వాళ్ళని హతమార్చడానికి కుడుములు బాగా దొరికేవట. కన్నడతైరు వేశాడా, ఆతైరూ అన్నం యావత్తు అయ్యర్ను తలంటేవారట. అప్పణ్ణించిటండీ చెన్న పట్నంలో నిజమైనమార్పులు రావడం ప్రారంభించాయి. వెన్న

నెయ్యీ, పాలు తోడుపెట్టిన పెరుగూ, పోపులు పెట్టిన ఊరగాయలూ, చక్కని పిండివంటలున్నూ. ఎక్కడో గుర్తుగా ఉన్నవి నిజమైపోయాయి. వసతికీ భోజనానికీ చక్కని ఏర్పాట్లున్న హాస్టలు జీవితం సాగించాయి. పొద్దున్నా సాయంత్రం ఒక పంపరకాయ కొనుక్కుని తినడం ... ఈ రోజుల్లో పెద్దపెద్ద కాఫీహోటళ్ళలో దొరుకుతాయి.

ఇవన్నీ మా అచ్యుతరావు మాకు ప్రత్యేకించి చూపించాక 'ఈ చెన్నపట్నం మనదిరా' అన్నాడు ఆవేశం దట్టిస్తూ!

'రేపు ఆంధ్రరాష్ట్రం వస్తే చెన్నపట్నం మన తెలుగు రాజ్యానికి ముఖ్య పట్నం అన్నమాట. అంతేనా?'

'నిశ్చయంగా.'

'అయితే, ఉన్న అరవాళ్ళందర్నీ ఏంచేద్దాము?'

'యూయమ్ మహానదీగర్భవీచికా సమర్పణమస్తు.'

'తథాస్తు.'

అసలీ సంభాషణంతా రావడానికి కారణం శకుంతల దగ్గరనుంచి నాకు వచ్చిన ఉత్తరం నేను చదువుకొంటూంటే ఒక అరవ మహా పెద్దమనిషి 'క్రోస్టూడెంట్' తొంగిచూసి 'క్షమించండి, సార్!' అని ఇంగ్లీషులో అన్నాడు. నా క్షమార్పణ వాడి చెంపమీద ఫెళ్ళున పగిలింది. ఆ పవాత ఏం జరుగుతుందో ఏమోనని భయపడి నా అచ్యుతరావు మామయ్యతో చెప్పుకున్నాను.

'ఏమీ పరవాలేదురా. మన ఆంధ్రసోదరులకు ధైర్యం అనే వస్తువు రామేశ్వరం దగ్గరే నిలబడిపోయింది. వాడు ఆధిక్యతతో ఫిర్యాదుచేస్తే ఎక్కడనువ్వు సాగదీసి తంతావో అని భయం. ఇలా కొంచెం కొంచెం మధ్యమధ్య మనం విజృంభిస్తేగాని మన ప్రావిన్సు మనకు రావొద్దూ!'

ఈ చెన్నపట్నంలో మహాభయంకరమైన దారిద్ర్యం. ఈ మహా పట్టణారణ్యంలో ఎక్కడో ఒకమూల ఏ స్కూలుపెట్టె బాపతు చితుకులో, వీధి తుడవగా మూల పోగుచేసిన తుక్కో నిప్పుచేసుకొని, పొద్దుటించీ సాయంత్రందాకా రిక్షాలు లాగి, కూలికి బరువుబండ్లు లాగి అణాడబ్బులు సంపాదించుకొని, అరణా బియ్యం గంజికాచుకొని, తక్కిన అర్థణా డబ్బులతో ఒక నిత్య పరమావధి నిర్వర్తించుకొనే అతికరుణమైన దారిద్ర్యము 'కోటీశ్వరులు' నాపై తిరుగుతోంది.

ఎప్పుడైనా సరదాపుట్టి తోటి విద్యార్థులతో బజార్లవెంబడి తిరిగినప్పుడు నాకు కళ్ళంబట రహస్యంగా నుడిగుండాలు తిరిగేటట్టు చేసే కుష్ఠురోగుల బాధలు, వికలాంగులైన బిచ్చగాళ్ళ కష్టాలూ, గుండె తరుక్కుపోతూ ఉండేవి.

సాధారణంగా సినిమాలలోనూ నవలలు మొదలైనవి చదువుకోవడంలోనూ మనస్సు సంతోషంతో గంతులు వేసేది. కథలోని కథానాయకుని హృదయంలా నాహృదయమున్నూ సముద్రతీరంలో రాత్రి ఒంటిగా చీకట్లలో ఉన్నప్పుడు విచిత్ర గాంధర్వాలు ఆలాపించేది.

నేను ఇంటరు సీనియరు చదువుకు వేళ్ళేదు మా శకుంతల వ్యస్తరాలయిందన్ని మా అమ్మగారిక ఉత్తరం వచ్చింది. ఆవార్త నాకు సిగ్గు కలిగించింది.

ఎవరికైనా ఈ వార్త తెలిస్తే నన్ను హేళన చేస్తారేమో నన్న భయం. శకుంతల నాకు శ్రోత్రదై తోచింది ఆమె నా ఆలోచనాపథానికి వచ్చినప్పుడు నా కామె దూరమై పోయిందని భావించాను. ఇప్పు డామె నాకు స్నేహితురాలు కాదేమోనని భయంవేసినది. ఇప్పుడామె సిగ్గుపడుతున్న భార్య అయినది.

ఆమె నాకు ఉత్తరములు వ్రాయుట మానింది. అది నాకెంతో బాధా, అశాంతి కలిగించింది. ఈయేటి పండుగలకు వెళ్ళినప్పుడు శకుంతల నన్ను చూసి తుర్రున పారిపోయినది. శకుంతల ఏదని నేనడిగితే అందరూ నన్నుచూసి నవ్వేవారు. నా స్నేహితురాలైన శకుంతలకు, నాకు ఏదో విచిత్రమైన అడ్డమువచ్చి వాలింది. తెరచాటున నీడగామాత్ర మా మెను నేను దర్శించే వాణ్ణి. ఎందుకు ఈ విచిత్రమైన అవమానం నాకని నేను కలతపడిపోయాను.

11

నాకునూ హేమకుసుమకునూ ఈతీరెన్నాళ్ళు? ఓ తెరచాటునమూర్తీ! తెరచీల్చబడదా? ఒక్క మహాపవిత్రమైన ప్రేమకు అతినీరసుణ్ణై, హీనుణ్ణై, తన నీరసత్వానికి లోకాన్ని తిట్టుకునే వాణ్ణినై, ఆ నీరసత్వపు కసిని కాశీపట్నపు గల్లీలలో బురదలో తొక్కి పంకలం చేసుకొన్న మూర్ఖుణ్ణి నేను. అయినా, అత్యంతానందంతో ఈ లోకాన్ని ఎవరూ ఒసంగా చూడగలుగుతూ ఉన్నాను. చూడలేకా ఉన్నాను.

శకుంతలను మరిచిపోలేని నేను, నా శకుంతలను తన చెల్లెలైన హేమ కుసుమలో దివ్యలీలా వినోదినిగా ఆ పవిత్రముహూర్తంలో చూచినప్పణ్ణుంచీ సాక్షిగానూ ఉండలేను, జీవితసముగోన్ముఖుడనూ కాలేను. కాని ఏదో మహాశాంతి, ఏదో దివ్యశీతలము, ఏదో పర గాచ్ఛత నన్ను పొదివికొని నాచేతులను పట్టి ముందుకు తీసుకొని పోతున్నది.

* * * *

నేను బి. ఏ., జూనియర్ చదువు పూర్తిచేసి వేసవికాలంలో కొల్లిపరవచ్చి నప్పుడు నాకు పందొమ్మిదవ ఏట, మా శకుంతలకు పదునాలుగవ ఏటను ఇగ్వ రకు పునస్సంధాన మహోత్సవం జరిగింది. ఈ ఏడాదిలో శకుంతల అందం సెలఏటి ఊటలా విజృంభించింది. విశాలమైన ఆమె కళ్ళు అరమూతలు వహించినవి. ఆకళ్ళల్లో నిర్వచింపలేని మాధుర్యాలు నర్తించినవి. ఆమె మోమున స్నిగ్ధత పరీమళ పూరితమైనది. మంచుతో కూడుకొనిన ఫాల్గుణ మాసపు ప్రత్యూషారుణ కాంతిలా అతిఆర్ద్రిత తాల్చినది.

ఆ మహోత్సవంలోని ఆమెసిగ్గు చెట్టును పండగా కోసిన జహాంగీరు మామిడిపండు రుచిని మించినది. ఆమెకు ఎక్కడాలేని నెమ్మది అలవడినది. ఎచ్చటనూలేని ఘామేదాతనం హత్తుకు పోయినది. ఇదివర కామె మాటలో ఎప్పుడూ కని విని ఎరగని ఒక ప్రసన్నత, ఒక ఉత్కంఠత, ఒక గంభీరత, ఒక మధురత తీగెలల్లుకొని పోయినట్లయినది. ఆమూధుర్యోజులు మేమిర్వురము సర్వ లోకాలను మరచిపోయినాము.

మనుష్యుని జన్మలో అంతటి ఆనందము ఉండునా ? ఆనంద కల్లోలము యొక్క పరమ శిఖరము ఆరోజులు. మా యిద్దరి జీవితముల ఆ ఆనందమే కరడుగట్టి, శిల్పరూపమై శాశ్వతముగా సృష్టి ఉన్నంతవరకూ ఉండి పోయేడిదేమో !

ఏలాగు పరీక్షలకు చదివానో, ఏలాగు కాలేజీరోజులు గడిపానో, అదంతా ఇప్పటికీ నాకు స్పష్టంగా తోచని ఒక్క మహాస్వప్నం. సెలవిచ్చేటప్పటికి కొల్లిపరలో హాజరు. సెలవలిశ్లే పోయేవి. కొల్లిపరలో ఉంటే ప్రతిరోజూ ఇరవై నాలుగు గంటలూ మతిలేని ఒక మహామధురత. అనంతమై తీవ్రమైన మానసిక మత్తత.

శకుంతలను ఒక్క నిమిషము విడిచి ఉండలేక పోయితిని. ఆమె నా కౌగిటిలో ఒదిగి ఉండని క్షణములే కొలదిగా ఉండేవి. మాకు నిద్రలులేవు. ఆహారాలూ లేవు. అనిమిషత్వమూ ఆనందామృత భోజనము. దసరా సెలవలై చెన్నపట్నం వెళ్ళవలసి వచ్చినప్పుడు మాకు ప్రాణములే లేవు. శకుంతలా నేనూ కళ్ళనీళ్ళ ప్రవాహాలైనాము. మహాకవులు రచించిన విరహము మాకు పేలవమై తోచినది !

చెన్నపట్నమునుంచి నేనూ, కొల్లిపరనుంచి శకుంతలా రోజురోజూ ఉత్తరాలే ! పొద్దుననుంచి సాయంత్రందాకా ఉత్తరంవ్రాసి, ఉత్తరం పోస్టులో పడగానే మళ్ళీ ఉత్తరం ప్రారంభించి, చదువులుపోయి, నిద్రలుపోయి, సర్వమూ ఒకే బాధయైపోయినది. ఆ నాటి నా విచిత్రస్థితి ఒక దివ్యోన్మాదమయి ఉండునని అనుకుంటాను.

నేను క్రిస్టమస్‌కు వెళ్ళినప్పుడు మా ఆనందం ఇంద్రియ పరిమూఢతనుంచి దివ్యానంద స్వరూపమైన చేతనత్వస్థితికి వచ్చింది. పాటలు పాడుకొన్నాం. నాట్యాలాడినాము. గిలిగింతలు పెట్టుకొని సెలవులువార నవ్వుతూ, నవ్వ లేక ఉక్కిరిబిక్కిరవుతూ, అల్లరులలో దొర్లిపోయినాము. రాత్రిళ్ళు చలిలో, వెన్నెలలో మైడాబామీద కూర్చొని చక్కని కౌశ్మీరశాలువలో ఒదిగి గాఢ మైన తియ్యటి కథలు చెప్పుకున్నాం. పేకాడుకున్నాము. చదరంగ మాడు కున్నాం. కాలవగట్టున మా మామిడితోటలోకి వెళ్ళి ఒకరోజల్లా గుజ్జనకూడు లాడుకొన్నాము. ప్రేమికుల చుంబనములో ఉండే మహామంత్ర మేమిటో గంగోత్రిలో గంగానదీ ప్రథమ జలబిందువులు స్రవించడంగాని, వసంతకాలంలో మల్లెపొదలో మొట్టమొదటి మొగ్గ ఉదయించి వికసించడంగానీ, దాహబాధాత్మకమైన శాలిభూమిపై తొలకరి జడి అవతరించడంగానీ యవ్వన ప్రణయపూరిత చుంబనానికి పోల్చలేము.

దివ్య సౌందర్యపూరితమైన శకుంతల మోములో అప్పుడప్పుడే వికసించిన గులాబీరేకుల పాటలవర్ణ మున్నది. వికసించే నందనవన పారిజాత పుష్పాల తేనీయలను స్రవింపజేసుకొని సురభిళమై, సురుచిరమై, సాద్భుతమైన ఆ యధర చుంబన దానము ఊహాతీతమైనది, భావాతీతమైనది, ఆనందాతీతమైనది.

కర్పూరమైన [illegible] పూరితమయిన నా దృఢ పరిష్వంగంలో అందాలకు నిధి, ఆమె [illegible] శకుంతలాగా ఒదిగా ఒదిగిపోయి, అక్కడనే ఉష్ణ [illegible] పోయింది. ఆమె ప్రతి అణువూ నా ప్రతి అణువులో లీనమైపోయింది, ప్రథమ ప్రణయానికి సాఫల్యము చేకూర్చింది.

ఇంక శకుంతలా నేనూ విడవడి ఉండలేము. విడివడిఉంటే మా ప్రాణాలే విడివడిపోయేవి. ఇద్దరం ఏకప్రాణమైనాము. చెన్నపట్నంలో ఆ మూడు నెల్లూ మూడు నిముషాలైపోయినవి. చదువు పుస్తకాలలోనే ఆగిపోయినది. స్నేహము నేమాట మరచిపోయినాను. సిద్ధప్పగారి ఆశ్రమము కలల వెనకాలే దాగిపోయింది. షికారు వెళ్ళినాము. సినిమాలు చూచినాము. శకుంతలకు రోజుకు ఒక [illegible] కున్నాను. చెల్లారామ్ కొట్టులో సగం చీరెలూ రవికెలూ మాయింట్లోనే ఉన్నవి.

(2)

చెన్నపట్నంలో ఒకనాటి రాత్రి నేనూ శకుంతలా భోజనము చేసి తాంబూలాలు వేసుకుంటూ మా [illegible] హాలులో కూర్చున్నాము.

శకుంతల నన్ను చూచి, ఆమె విశాల నయనాలు వాలుగన్నులుకాగా, ఆమె దీర్ఘ వినీల పక్ష్మాలవెంట జాలే నవ్వుతో చూపులు నాపై ప్రసరించి,

'ఈ ఇంగ్లీషు సినిమాలల్లో ప్రేమని చెప్తూ వారే ఆ ప్రేమ ఏమిటండీ?'

'నీకు నామీద ఉండే భావం!'

'నేను ఒప్పుకోను! నాకు మీమీద ఉండే ప్రేమ ఏలాంటిదంటారు?'

'ఇంకా మరీ ప్రేమ!'

'మీకు నామీద ఉన్న ప్రేమ?'

'మరీమరీ ప్రేమంటాను!'

'ఈ రెంటికి తేడా ఏమిటి?'

'ఇంకా ప్రేమకు, మరీ ప్రేమకు తేడా ఏమిటని నీకు తోస్తుంది శకూ?'

'బాగా ఉన్న వంటకంటే ఇంకా వడ్డించు అనే మోస్తరు ప్రేమ నా ప్రేమని మీ భావం!'

'సరిగ్గా గ్రహించావు, నారాణి!'

'అయితే మరీ ప్రేమంటే నిరాక్షిప్తమున్న వస్తువును మరికొంత వడ్డించుకు తినడమన్న మాటా?'

'అసలు అర్థం చెప్పుకున్నావు!'

'మీరెంత చెప్పండి, ఇంగ్లీషు సినిమాలలో చెప్పే ప్రేమ అసలు ప్రేమ కాదు.'

'ఏమి? ఎందుకు కాదు పంతులుగారూ?'

'బ్లాక్ పైరేటు అనే బొమ్మకు వెళ్ళామూ మనం మొన్న? అందులో ఆ రాజుగారి కూతురికి నాయకుని మీద మొదట కోపం, తర్వాత ఇష్టం! అదేం ప్రేమండీ?'

'ఎలా ఉండాలంటావు?'

'అతన్ని చూడగానే ఆమెను, ఆమెను చూడగానే అతనికీ సర్వ ప్రపంచం మాయమైపోవాలి. ఆమెకోసం అతడూ, అతనికోసం ఆమె జన్మించాలి, జీవించాలి.'

నేను ఆశ్చర్యంతో మౌనం వహించి ఆమెవంక తేరిపార చూచాను.

'ఒక స్త్రీకోసం పురుషుడూ, ఒక పురుషునికోసం స్త్రీ అనాదినుంచీ జన్మల్లో ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. ఇద్దరూ ఒకళ్ళకోసం ఒకళ్ళు జీవిస్తారు. వాళ్ళిద్దరూ ప్రతిజన్మలోనూ కలుస్తూ ఉంటారు. ఆ కలుసుకున్నప్పుడు వీళ్ళిద్దరే. ఇంక ఎవ్వరూ వాళ్ళకు ఉండరు. ప్రపంచం మాయమైపోతుంది.'

'వాళ్ళిద్దరూ కలిసికోడానికి వీల్లేకుండా ఒకరు అమెరికాలో, ఒకరు ఇండియాలో పుడితే? లేక ఇద్దరూ వేరు వేరు కులాల్లో పుడితే?'

'ప్రేమదేవత ఎప్పుడూ అలా చెయ్యదు. అమెరికాలో ఆమె పుట్టితే, ఇతడు ఎక్కడపుట్టినా అక్కడకు పోతాడు. వేరువేరు కులాల్లో పుట్టితే, వాళ్ళ ప్రేమ కులాలను మించిపోతుంది!'

'రామీ, చండీదాసుల ప్రేమలాగా?'

'అవును! వాళ్ళప్రేమ తుచ్ఛంకాదు. వారు పెళ్లిచేసుకొని మనో వాక్కాయకర్మల వారు ఒకరిలో ఒకరు లీనమై పోతారు. పెళ్ళిచేసుకునే వీలు లేకపోతే బ్రహ్మచర్యం అవలంబిస్తారు.'

'లోకంలో అన్ని ప్రేమలు అలా ఉన్నాయంటావా?'

శకుంతల మోము దివ్యహాసంతో వెలిగిపోయింది. కుర్చీనుండి లేచి నా దగ్గరకు వచ్చి నా పాదాలకడ కూర్చుంది.

లేచి నడిచివస్తూ ఉంటే వెన్నెల కిరణాలన్నీ ముద్దకట్టి ప్రవహించి వచ్చినట్లుగా కనబడింది. ఎంత మహోత్తమ ప్రేమ ఈమెది! ఈ పదునాలుగేళ్ళ పడుచు, సౌందర్య పరమావధి అయిన అందాలబాల నన్ను ప్రేమిస్తున్నదన్న భావం నాకు భయమూ కలిగించింది, అమృతత్వమూ ఇచ్చింది.

ఆమెను నా హృదయాని కదుముకున్నాను. నాకు మైమరపు కలిగింది! ఆమె సువాసనాలహరి! ఆమె సర్వరసాధిదేవి! ఆమె ఆనంద విశ్వమూర్తి. ఆమె సౌకుమార్యం నా మొరకుతనంలో నలిగిపోయినది.

'దేవీ! ఈ దేహము శాశ్వతము కాదుగదా? దేహానందంకోసం కదా ఈ భార్యాభర్తల సమాగమం! దేహానందం తుచ్ఛం కాదా?'

'అలా అంటారేమిటి?' ఆమె మాటలు నా చెవిలో బుల్ బుల్ పాటలులా ధ్వనించాయి. ఆమె తన పెదవులతో నా చెవిని ముద్దుగొని, 'దేహానందం, మనస్సు ఆనందానికి పునాది కాదండీ? మనస్సూ దేహమూ ఆత్మకు పునాది. మొన్న నాతో విద్యుచ్ఛక్తిని గూర్చి, మీరన్నీ చెప్పలేదా ఏమిటి? తీగైనా ఉండాలి, గాలైనా ఉండాలి, మరో వస్తువయినా ఉండాలి ఆశక్తి ప్రవహించడానికని మీరనలేదూ?' అన్నది. తల ఊపాను.

'విద్యుచ్ఛక్తి ఆత్మ అనుకోండి. మనదేహాలు అందుకు ఉపాధికాదూ! మీరు దొంగలు, నాకు పాఠం చెప్పేవిధానం కాబోలు ఇది.'

ఆ మర్నాడు సాయంకాలం బీచికిపోయాము. ఇద్దరం కెరటాలు చూస్తూ కూచున్నాము. సర్వ ప్రపంచము మమ్మల్నిద్దరినీ తేరిపార చూస్తూ ఉంది. అందరికళ్ళూ ముఖ్యంగా నా శకుంతలమీదే!

'నా' శకుంతల అంటే నేను కొన్నానని కాదు. నా కృష్ణపరమాత్మ అంటే ఎంతో, నా శకుంతల అన్నా అంతే!

వెన్నెల కెరటాలమీద వాలి కెరటాలకు జీవంపోస్తున్నది.

'ఆ వెన్నెల కెరటాలమీద ప్రేమలా వాలుతున్నది కాదండీ!'

'శకూ! కెరటాలలో కూడా ప్రేమికులున్నారు సుమా?'

'అదే కాబోలు ఒక పెద్ద కెరటం వెనకాల ఒక చిన్న కెరటం వస్తూ ఉంటుంది.'

'పెద్ద కెరటం భార్య, చిన్న కెరటం భర్త.'

'అబ్బా! అన్నీ తప్పులు చెప్పి, నాచేత వాగించాలని మీ ప్రయత్నం. కేస్తు ఘో కన్న పెద్దదాన్నా?'

ఆ

'భర్తవెంట భార్య వస్తుందన్నా?'

'ఇద్దరూ కలిసివస్తారు. మధ్యమధ్య ఒక పెద్ద కెరటం వస్తూ ఉంటుంది. ఎ భార్యా భర్త లిద్దరు ఏకమై రావటం.

ఏలాగో బి. ఏ. పరీక్షలు పూర్తిచేసుకుని, సామానూ, గీమానూ అంతా సర్దుకొని, మా అమ్మా, శకుంతలా, నేనూ కొల్లిపర వచ్చాము. మేఘసందేశమైన వెనక, శాపము తీరి ప్రియురాలిని కలుసుకొన్న యక్షుడు, ప్రియురాలితో విహరించే అతి మహానందంకూడా కుంటుపడే దివ్యానందంతో నేనూ శకుంతలా ఆ వేసవికాలంలో కొల్లిపరలో గడిపాము.

నిజమైన ప్రవరుణ్ణి కలుసుకొన్న వరూధినీ యోష పొందు అద్భుతానందము, నన్నుకూడి ఉన్న శకుంతలాదేవి పరమానందము ఎదుట, జీవకళా కాంతి రహితమై పోవలసినదే.

శకుంతల రోజుకు మూడుసారులు స్నానంచేసేది. నీళ్ళలో పన్నీరులు కలుపుకొనేది. ఒంటికి అత్తరులు అలదుకొనేది. రోజుకు నాలుగుసారులు చీరలు మార్చేది. ఉదయం ఉప్మా, ఇడ్లీ. పెసరట్టు, దోసె ఏదో చేసేది. కాఫీ అమృతమే. చెన్నపట్నంలో అయ్యవరంవారి సావాసం చేసి నేర్చుకుంది. ఆ గురువులను మించిపోయే పాకంతో తాను తయారు చేసేది. సాయంకాలం మళ్లీ కాఫీ, రకరకాల పిండివంటలు చేసేది. రోజూ మామామగారు ఫలహారానికి రావాలి. మా హోమం అగ్నిహోత్రమూ మాయింటిలో ఫలహారాలను రుచిమూడవచ్చేది. నా శకుంతల అత్తగారికి సేవ, మడిగట్టుకోడం, రాత్రిళ్ళు వంటా, మా ఇల్లంతా కలకలలాడిపోయింది.

13

ఒకనాడు మా పురోహితుణ్ణి నాకూ నా శకుంతలకూ సరిపోయిన మంచి ముహూర్తము పెట్టుమన్నాను. ఆ ముహూర్తము రాత్రప్పుడు ఉండాలన్నాను. 'ఎందుకయ్యా శ్రీనాథమూర్తి' అని ఆయన నవ్వుతూ నన్నడిగినాడు.

'అది వేరేసంగతి. మీరు ముహూర్తం పెట్టండి, అన్నిరకాలా బాగుండేది' అన్నాను. ఆయన వైశాఖ శుద్ధతదియనాడు రాత్రి 8-30 గంటలకు ముహూర్తం పెట్టినాడు. ఆ ఉదయమే శకుంతలను తలంటించుకొమ్మన్నాను. నేనూ తలంటింపించుకొన్నాను.

చెన్నపట్నంనుంచి ఆరోజు ఉదయానికి తెనాలికి నా పేర వేలకొలది గులాబిపూలు వచ్చే ఏర్పాట్లు చేశాను. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి బుట్టలు బుట్టలు మల్లెమొగ్గలు వచ్చేటట్లు చూచినాను. అనేకరకాలైనపళ్ళు చెన్నపట్నం నుంచి వచ్చినవి. చబుల్‌దాసునుండి నగలప్యాకెట్టు వచ్చినది.

నూటయాభై రూపాయల బెంగుళూరి చీర జిలుగుల తళుకులున్నది కుసుంబాపువ్వువన్నె కలది కొన్నాను. దానిమ్మపూవురంగు పట్టురవిక కుట్టించాను.

మా పురోహితుడు పెట్టిన ముహూర్తం పది నిమిషాలుందనగా శకుంతలను ఆచీర పసుపుపెట్టి కట్టుకోమన్నాను. ఆరవిక తొడుక్కొమన్నాను. మా గదిలో తూర్పువైపు గోడదగ్గర కమలపు పట్టువేశాను. వెండి పువ్వులపీట వేశాను. ఆపీటపై సరిగపూల పట్టు రుమాలు పరచినాను. దానిపై వేయి గులాబిపూవులు చల్లినాను.

ఆ పీఠంపై శకుంతలను కూర్చోమన్నాను.

'ఇదేమిటండీ?'

'శకూ, నేను చెప్పినట్లు చెయ్యి. దీనిలో ఒక పరమార్థముంది. అది తర్వాత చెప్తా!'

శకుంతల వెరగుపడిన చిరునవ్వుతో ఆ పీఠంమీద కూర్చున్నది. ఆమె మోము కోలనైనది. స్నిగ్ధమై మెత్తనై, కమలకుట్మలాలైనవి ఆమె చెక్కిళ్ళు. వెడదలై, సోగలై, నల్లని పొడుగాటి రెప్పలు కలిగిన వామె కన్నులు. సమంగావచ్చి, చిట్టచివర సెలయేటి వంపుతిరిగిన దామెముక్కు. పల్చనై, వెడల్పు తక్కువైన కనకాంబర పూపుటము లామె ముక్కుపుటములు. కుడి ముక్కుపుటాన ఏడురవ్వల బేసరి ఉంది. పై పెదవి పై భాగము ఒత్తుగా వికసించిన కాశ్మీర కుసుమ క్షేత్రంలా ఉంది. మధ్య నొక్కు చిన్న పాలయేరులా ఉంది. ఉదయించే సూర్యుని పై అంచు వంపుకు, అందాలు దిద్దే పై పెదవి రేఖకు రెండు వంపుటంచులు. ఆ పై పెదవి సూర్యకిరణాలు ప్రసరించిన పాలసముద్రపు వీచిక. వీచికల తాకుడుచే మథింపబడి, తేలిన వంపు వెన్న రేఖపై అరుణకిరణాలు ప్రసరించిన క్రింద పెదవి.

కొంచెం విడివడిన ఆ రెండు పెదవులమధ్య, తురిమిడిపట్టిన ఆణిముత్యాల సరస ఆమె పళ్ళు. వసంతకాలపు మధ్యాహ్నాలమాల ఆమె పలు వరుస, పాలసముద్రంలోని సహస్రకమల్ల ఘుళ్ళమాల్లై చిబుకము,

ఆకసపు లోయలోని స్వర్ణది ఆమె కంఠము. ఆమె బుజాలు ఉదయ సాయంకాలాలు. లోకంలోని మధురాలు సేకరించి, కరిగిన బంగారులో ఒలికించి, పోతపోసి, మొనలు తేల్చి, ఆ మొనలపై స్విన్నత నందిన సరస్వతీ కంఠ హారశోణరత్నాలు పొదిగినవి, ఆమె ముగ్ధ వక్షోజాలు.

ప్రాణము పోసుకొన్న బంగారు వర్ణం ఆమె దేహకాంతి. శిల్పుల తపః ఫలం ఆమె రూపం.

ఆమెను పూజించాను. ఆమెకు షోడశోపచారాలు అర్పించాను. మల్లెపూలు వర్షము కురిపించాను. గులాబిపూలు ధారలు కట్టాను. మాలతీ జాజీ మాధవీ పుష్పలు దోసిళ్ళ అర్పించాను. ఆణిముత్యాలు గుప్పిట సేసలు చల్లాను. నగల అర్పణలిచ్చాను.

ఆమె ఎదుట మోకరిల్లాను. మృదులాలై, సౌందర్యశ్రీలు చెన్నారే ఆమె చిన్నారి పాదాలు నాహృదయాన్ని చేర్చుకొని ఫాలాన అదుముకొని ప్రణివేలు, పాదము యావత్తూ తనివోవ ముద్దుపెట్టుకొన్నాను.

ఆమెను సువ్వన పూలమాలలా ఎత్తి నా హృదయాని కద్దుకొని, తీసుకొనిపోయి, మాతల్పంమీద పరండపెట్టాను. ఆమె వివశయై ఈ లోకంలో లేదు.

ఆమె మోమున దివ్యకాంతులు ప్రసరిస్తున్నవి. 'శకుంతలా! శకుంతలా!' అని భయముతో, డగ్గుత్తికతో పిలిచాను. ఆమె చైతన్యరహితయై మారుపలుక లేదు. 'శకుంతలా! శకుంతలా!' అని అస్పష్టంగా ఒణికిపోతూ, నా కన్నుల నీరు జల జల వర్షిస్తుండగా పిలిచినాను.

ఆమె చిరునవ్వు నవ్వుతూ కన్నులు తెరిచింది. బంగారువెన్నెల కిరణాలైన ఆమె చేతులు రెండూ నా వైపు చాచి 'నేను మీ పూజకు తగుదునా ప్రాణేశ్వరా?' అన్నది.

'నా సర్వస్వము, నాతపస్సు, నాజన్మాశయం, నీపాదాలమ్రోల కాదా శకూ!'

'ఈ కల వినండి! మీరు పూజించగానే, నేనో గంధర్వ బాలికనై ఒక విమానంలో ఎగిరి వెడుతున్నానట. నా ప్రాణేశ్వరుడేడీ అని దిక్కులు చూస్తూ వణికిపోతూ విమానంమీద కూర్చున్నాను. ఆ విమానం తిన్నగా చంద్రలోకం పోయిందట. అక్కడ ఓ కలవపూవుపై నా మూర్తే పవళించి నిదురపోతూన్నదట. నేను వెళ్ళగానే ఆమూర్తి పెదవులు కదిపి 'నేను పూర్ణరూపాన్ని, నువ్వు నాలో సగం. పూర్తిగా మన తపః ఫలాన్ని నువ్వేలా అనుభవిస్తావు?' అన్నదట! భయపడి ఆమెపాదాల మీద వాలానట. ఇంతట్లో మీరు 'శకుంతలా' అని దూరాన్నుంచి నన్ను పిలిచినారు. వినికూడా లేవలేక పోయాను. మళ్ళీ మీపిలుపు వినబడింది. లేచాను. ఇంతలో నాకు మెలకువ వచ్చింది. నాకు చాలా భయం వేసిందండీ!'

'శకుంతలా! నువ్వు లేవకు. తలగడపై చెయ్యి ఉపధానం చేసుకు పడుకో! నీమీద చేసిన నా పాట ఫీకర్ సంకేతం ఇవ్వాలి. నీవు రాణివి, నేను నీ కవిని.

'ఓ దేవి! నీ దివ్యజన్మకే
నాదు సర్వస్వమ్ము ఇత్తునో!
నా జన్మ, నా బ్రతుకు, నా కలలు
ఏ జీవితాద్భుత రహస్యమ్మో
ప్రత్యక్ష మొనరింప వచ్చెనో
ప్రజ్వలిత మొనరింపవచ్చెనో!
ఆ దివ్యసిద్ధియే నీవునై
ఆ దివ్యమోక్షమే నీవునై
నీ పరమ పాదాబ్జముల నేను!
నీ పవిత్రహృదయాన నేను'

అని పాడి, మంచముకడ మోకరించి, పసుపు అంచునున్న ఆమె పాదాలపై నా మోము నుంచినాను. ఆమె లేచి నా చేతులు రెండును పట్టి తనకడకు లాగుకొని, నీరు తిరుగు కన్నులు వానవెలిసిన చంద్రకాంతిలా మెరిసిపోవ, నా మోము చూస్తూ 'మీరు నా దేవుళ్లు, నా సర్వస్వమూ మీలోని భాగం. మిమ్ము మీరు పూజించుకుంటారా? మనం ఇద్దరం కలిసి పూర్ణరూపం అవుతాము. ఆ పూర్ణపురుషునిలోని దివ్యత్వం మీరు, నేను మానవత్వాన్ని. నేను మిమ్ము పూజించాలి. అదేకాదూ సీతా, సావిత్రి మొదలైన వాళ్లు చేసింది? అదే నిజం!' అన్నది.

'శకూ! పురుషుడు ఇంతవరకు మనుష్యుడు. ప్రపంచంలో కృషిచేసేవాడతను. అతనిజాతికి అమృతత్వం ఇచ్చి, అతనికి వెనకాల బలమైన స్త్రీ అతనిలోని దివ్యత్వం.'

'ఈ రోజున నాలో ఏదో పవిత్రత వచ్చింది. మీకూ నాకూ అర్థం కాని ఏదో మహాభావం నాలో చేరినట్లు నాకల నాకు భావం కలిగిస్తున్నది.'

14

మా అత్తగారైన వెంకటరామమ్మగారు శలాకలా పొట్టిగా, బంగారు బొమ్మలాంటి మనిషి. ఎంత ఈడువచ్చినా చిన్నపిడ్డలా ఉండే కాయశరీరం కల ఆరోగ్యవంతురాలు. చారెడేసి కళ్ళు, ఉంగరాలు తిరిగిన జుట్టూను. ఎనిమిది కాన్పులు వచ్చినా ఇద్దరు బిడ్డలు మాత్రమే బ్రతికి ఉన్నారు. అయినా ఆమెలోని యవ్వనపు బిగి ఏమాత్రమూ సడలలేదు. తల్లీ, పెద్ద కొమరితా కలిసి వస్తూ ఉంటే అప్ప చెల్లెళ్ళలా ఉండేవాళ్ళు. ఆమె వెర్రి బాగుల మనిషి. ఆమెకు లోకంలోని వాళ్ళందరూ మంచివాళ్ళే. అనవసర సంబంధాలు కలుగజేసుకొనేదికాదు. కాని తన దృష్టిపథంలోకి వచ్చినవాళ్ళ నందరినీ నిష్కల్మషమైన అపేక్షతో చూచేది. భర్త అంటే ఎంతో గౌరవం, భక్తీ.

లోకంలో సర్వసాధారణంగా కొన్నేళ్ళ వివాహం భార్యలకు, భర్తలు దాసానుదాసులుగా ఉంటారు. తన భర్త అలా ఉండిపోటానికి వీలులేకుండా చేసింది మా అత్తగారు. వినాయకరావుగారికీ, రాజ్యలక్ష్మమ్మగారికీ మధ్య ఇరవై సంవత్సరాలు తేడా ఉన్నది. అందులో మా అత్తగారు బంగారు తీగలాంటి మనిషికీ, మా మామగారు విఘ్నేశ్వరుని పేరు సార్థకం చేసుకునే శరీరం కలవారున్నూ అవడంచేత మా అత్తగారు మా మామగారికన్నా ఏ నలభై ఏళ్ళో చిన్నదిలా కనుపించేవారు.

మా మామగారు వినాయకరావుగారు ఉత్తములు. ఉదాత్త హృదయం, ఉత్కృష్టరూపం కలవారు. అయిదడుగుల పదకొండంగుళాల ఎత్తు, ఆ ఎత్తుకు తగిన లావూ, పుష్టీ కలవారు. 'ఊఁ' అని మూలిగిఎరగని మంచి ఆరోగ్యం కలవారు. శుభ్రమైన భోజనమూ, శుచివంతమైన నడవడి, సూక్ష్మ గ్రహణశక్తి, ఉత్తమ ఆలోచనలూ వినాయకరావుగారిని మా చుట్టుపక్కల గ్రామాలలోకి ముఖ్యపురుషుణ్ణి చేసినవి. ఆయన పలుకుబడి అనంతము. మా జిల్లాలో ఆయన్ను గౌరవం చెయ్యనివారు లేరు.

కొంచెం బొజ్జ ఉన్నా అతి సునాయాసంగా ఎంతదూరమైనా నడవగలరు. తన స్వంత పనుల్లో కూలీలతో పాటూ, పాలేళ్లతో పాటూ, తానూ రాక్షసునిలా పని చేసేవారు. భోజనప్రియు లవడంచేత మా మామగారు సమస్త శాకపాకాదులూ, చివరకు విదేశీయ జాతులుకూడా తన దొడ్లో పండించుకొనేవారు. ఏ ముష్టి లక్ష్మీనారాయణగారినో సలహా చేస్తూ ఉండేవారు.

మా మామగారు ఎక్కడ ఏ మీటింగు జరిగినా హాజరు. జాతీయవాది, ఖాదీవస్త్రవాది. సీతారామశాస్త్రిగారు వైదీకులైనందుకు కొంత విచారించినా, కాంగ్రెస్ వాదైనందుకు సంతోషిస్తూ ఆయనకు ఎంతో సహాయం చేస్తూఉండే వారు. గాంధీ మహాత్ముడు అవతారపురుషుడని నమ్ముతాడుగాని, హరిజనోద్ధరణ విషయంలో ఆయనకు బాగా తెలియదేమోనని అనుమానపడ్డారు.

ఆహితాగ్ని. ఆచారసంపన్నుడు. ఆచారాలవల్లనే భరతవర్షం ఈమాత్రమైనా బ్రతికి ఉందని ఆయన వాదిస్తారు. మా మామగారింట్లో ఎప్పుడూ నిత్య దేవతార్చన, జపతపాలు జరుగుతూ ఉండేవి. ఏడాదికి మూడునాలుగుసార్లయినా ఏసత్యనారాయణ వ్రతమనో పేరు చెప్పి, చుట్టాలందర్నీ పిల్చి, బట్టలు పాతలూ బహుమతులూ పెట్టి, బ్రాహ్మణులకు తదితర వర్ణాలవారికి పంచభక్ష్య పరమాన్న భోజనాలు పెడుతూ ఉంటారు. ఒకరోజున నన్ను కబురంపించారు. 'మూర్తీ నువ్వు బి. ఏ. ప్యాసయిన తర్వాత ఏం చేస్తావు?' అని అడిగారు.

'నాకు గవర్నమెంటు ఉద్యోగంమీద ఏమీ నమ్మకం లేదండీ.'

'అయితే బి. యల్. కు వెడతావా?'

'ప్లీడరు వృత్తంటేనే నాకు అసహ్యం. మనిషినీ, ఆత్మనూ చంపుకోవాలంటే ప్లీడరు వృత్తి తీసుకోవాలి గాని, లేకపోతే గడకర్రతోనయినా దాన్ని ముట్టడానికి వీల్లేదని నా గాఢమైన నమ్మకం.'

'ఆ విషయంలో నేను నీతో ఏకీభవిస్తానోయి. ధర్మశాస్త్రాలు తెలియని వాళ్ళు, ఆచార వ్యవహారం సంగతి తెలియనివాళ్ళు ప్రజాసామాన్యంయొక్క ఆశయాలూ, భావాలూ, గ్రహించలేనివాళ్ళు మనమతాలను గురించి వాదించడం, వాళ్ళల్లోంచి వచ్చి, తమమధ్యలో పెద్దలు కట్టుకొన్న మునసబులూ, జడ్జీలూ, మన మత విషయాలల్లో తీర్పుచెప్పడం. మనదురదృష్టం కొద్దీ ఏర్పడ్డ ఒక విచిత్ర సంఘటనగానీ ఇంకోటికాదు. ఇంతకూ నువ్వేమాలోచన చేశావు?'

'పెద్దలు సంపాదించి, మా తాతగారు వృద్ధిచేసిన ఇంత ఆస్తి ఉన్నది. ఆ ఆస్తికోసం కాదు గదాండీ నేను ఉద్యోగం చెయ్యవలసింది. ఇంక వ్యావృత్తి కోసం. శిల్పకళంటే నాకు చాలా ఇష్టం. అసలు వైద్యానికి వెళ్దామనుకున్నాను. ఈ శిల్పకళయందుండే అభిరుచిచేత, నాదారి ఆ వైపు మళ్ళింది. ఈ ఊళ్ళోనే ఒక శిల్పాశ్రమం ఏర్పాటుచేసి, కళాసేవ చేద్దామని సంకల్పం ఉంది.'

'అదీ బాగానే ఉంది. ఇవతల వ్యవసాయమూ చూచుకుంటూ ఉండవచ్చును. శిల్పాన్ని మళ్ళీ పునరుద్ధరించడము చాలా గొప్ప కార్యం.'

'అదే అనుకుంటున్నానండీ మీ ఆశీర్వచనం ఉంటే.' ఆవిషయమూ, స్వంత వ్యవసాయం విషయమూ ఆలోచన సాగింది నాకు. మనం స్వంత వ్యవసాయం ఎలా చేయించగలం? చదువుకున్నవారు స్వంత వ్యవసాయం చేయించగలరా? ఎందుచేత చేయించగూడదూ? సర్వాధారమైన భూదేవికి వ్యవసాయంవల్ల సన్నిహితులం కామూ? సర్వకాల యవ్వనంతో సకల సౌరభావృత, దివ్యగర్భ అయిన ధరిత్రీమాత తన దగ్గరకు చేరిన అనుగుబిడ్డలకు సర్వసృష్టి రహస్యాలనూ ఉపదేశించదా? పూర్వకాలంనుంచి ఆశ్రమాలలో ఉండి, విద్య పూర్తి చేసుకొని, పల్లెటూళ్ళలో భూమాత ఒడిలో పెరిగిన మహాశిల్పులే అజంతా ఎల్లోరా, వాతాపి మొదలైన గుహలను నిర్మించారు. ధాన్యకటక, నాగార్జునకొండ మొదలైన పవిత్ర స్థలాలలో స్థూపాలను నిర్మించారు. కాకతీయ శిల్పులు, పల్లవ శిల్పులు, చాళుక్య శిల్పులు, విజయనగర శిల్పులు ఈ మహాభాగులే! అసత్య నాగరకతలోబడి, నకనకలాడే పురుషుల్లా కొట్టుకుంటూ ఉన్న పట్టణ వాసస్థులకు శిల్పహృదయం ఏమి తెలుస్తుంది? కర్కశమైన ఒక గింజను భూమిలో పాతి, లాలిత్యము ఒరుసుకొనిపోయే సర్వవర్ణ సమన్వితమైన మొక్కను భూమిలోనుంచి తీసుకొని రాగలిగిన కర్షకుడు విద్యావంతుడే అయినట్టయితే ఉత్తమశిల్పి కాకుండా ఎట్లా ఉండగలడు?

ఈ ఆలోచనలతో శకుంతల దగ్గరకు పరుగెత్తుకొని వెళ్ళినాను. 'ఓహృదయ సింహాసన రాజ్ఞిగారూ! ఇలా వినండి. నాకేసి చూడండి. ఆ అందమైన నీలితెరలు జిలుగులాడే తమకళ్ళ నిలా తిప్పండి. తళుకులు ప్రసరిస్తూ మధువులు తొంగలించే ఆ పెదవులను ఆట్టే నావైపుకు తిప్పకండి. అన్నీ మరిచిపోవలసివస్తుంది. అందుచేత ఆ పెదవులను కాస్త బిగించండి. ఏదీ తమ బంగారులతలు, ఆ రెండుచేతులూ ఇట్లా ఇవ్వండి కాస్త ఈ మెడ చుట్టూ గట్టిగా చుట్టనివ్వండి. లేత తమలపాకు చెవిని నా పెదవిదగ్గర పెట్టండి. ఒక రహస్యం చెప్పాలి.'

'రహస్యం చెప్పబోతున్న ఓ పెద్దమనిషిగారూ! నా చెవి కొరికేస్తారా ఏమిటి? రహస్యం చెప్పడం మానేసి నా కళ్ళూ, బుగ్గలూ, జుట్టూ, ముక్కూ, తినేసేటట్టున్నారు. నా ఎముకలు విరుగుతున్నాయి.' అంత గట్టిగా అదుముతారేమి? అబ్బ! ఉంగురూ. ఇదా మీరు చెప్పే రహస్యం. అందుకనేనా అంత గబ గబ పరుగెత్తుకొచ్చారు...'

'రహస్యమా! ఈ ఊళ్ళోనే ఒక శిల్పాశ్రమం మనం ఏర్పరచుకోడం నిశ్చయం చేశాను. మామగారు చాలా ఫస్టుక్లాసుగా ఉందన్నారు. రవీంద్రనాథ టాగూరుగారి శాంతినికేతనంగూడా దీనిముందర ఎందుకూ పనికిరానటువంటిదనే ఆశ్రమం పెట్టాలి. మన కొల్లిపరకి దేశదేశాలనుంచీ తండోపతండాలుగా జనం వచ్చి ఈ పవిత్రక్షేత్రాన్ని కొలిచి వెళ్ళేటట్టుగా చెయ్యాలి.'

'ఇక్కడుంటే తోస్తుందా మీకు? మన ఊళ్ళో బీచిలేదు. సినీమాలు లేవు. టెన్నిసాటలు లేవు. అయినా బొమ్మలు చెయ్యడం మీ కెంతో ఇష్టంగా? నా బొమ్మను మాత్రం అస్తమానం చెయ్యకండేం!'

'ఓయి వెర్రిదానా! ప్రపంచంలో నీకన్న అందమైనవాళ్ళెక్కడున్నారు? సరస్వతిగా, లక్ష్మిగా, లలితాదేవిగా, నిన్నే మూర్తిస్తాను. ఒక్కొక్క శిల్పికి ఒక ఆశయదేవత ఉంటుంది.'

'మీకైనా సిగ్గు ఉండాలి. ఆ మాటలు అలా ఉంచండి. ఇక్కడుండటం బాగానే ఉంటుంది. మా అమ్మ సంతోష పడుతుంది. హేమ బావగారిని వదలి ఒక్క నిముషం ఉండలేదుకూడా! కాబట్టి, నేను మీ అభిప్రాయాన్ని బలపరుస్తున్నాను.'

15

ఇంతట్లో ఏడేళ్ళ బాలిక మా హేమకుసుమ అక్కడికి పరుగెత్తుకు చక్కావచ్చింది. 'అదేమిటే అక్కా! బావ అట్లా గట్టిగా పట్టుకుంటాడు నిన్ను? మంచిబావ కాడు. నన్నెత్తుకుని అస్తమానం నలిపివేస్తాడు. బావతో మాట్లాడకూడదనుకుంటాను. కాని ఎంతో మంచికథలు చెప్తాడు. నాకూ అస్తమానం బావను చూడాలనే ఉంటుంది. బావకు అమ్మ ఫలహారాలు చేసిందట. త్వరగా తీసుకురమ్మంది మీ యిద్దర్నీ.'

హేమకుసుమ ముద్దులు మూటకట్టే బాలిక. అచ్చంగా అక్కగారి పోలిక. ఆ ఈడులో శకుంతల ఎల్లాఉండేదో అలాగే అచ్చుగుద్దినట్టు హేమకుసుమా ఉన్నది. కాని మహా అల్లరిపిల్ల. తన ఈడుకు మించిన ఆలోచనలు. కొంటె మాటలు. ఎవరిని పెళ్ళిచేసుకుంటుందో కానీ, ఆ భర్తను సంతలో అమ్ముకు చక్కావస్తుంది. నేనంటే విపరీతమైన ఆపేక్ష. అక్కగారిని ఒక్కనిముషం వదిలి ఉండలేదు. ఎన్నిరాత్రిళ్ళో మాదగ్గిరే పడుకొని నిద్రోతుండేది. మా అత్తగారు వచ్చి, ఆమెను ఎత్తుకొని తీసుకువెళ్ళుతూ ఉండటం జరుగుతూ ఉండేది.

హేమకుసుమా! ఆనాటి దివ్య స్వప్నంలోనుంచి ఈ 1941 ఫిబ్రవరి నెల లోకి వచ్చినాము. మహాయుద్ధము లోకాన్ని భయంకర రాక్షసిలా కబళిస్తూ ఉన్నది. వేలకొలది గ్రీసువాళ్లు, ఇటలీవాళ్ళు, ఫ్రెంచివారూ, ఇంగ్లీషువారూ, జర్మనులూ అనుదినమూ ఈ రాక్షసికి ఆహుతులైపోతున్నారు. జగత్సంహార మైన ఘోర యుద్ధంవల్లగాని మనుష్యులు తమతమ కాంక్షలకు తృప్తి ఇవ్వలేరా? ప్రేమ అనేది వట్టి హుళక్కేనా? మానవుని జీవితమంతా రక్తం పీల్చుటకేనా? ప్రేమనే పల్చనిపొర లోకాన్ని మాయచేసేందుకే కప్పుకొని ఉంటాడా మనుష్యుడు? 'సౌందర్యోపాసి' అని మనుష్యుణ్ణి పిలవడం ఒక భయంకరమైన అసత్యమా? నా చిన్నతనంలో జరిగిన మహాయుద్ధం కన్న ఈ యుద్ధం ఇంత భయంకరమైపోయిందేమి? మహాత్ముని పవిత్ర వ్రతము ఏనాటికైనా సఫలత పొందగలదా?

హేమకుసుమ తనతో యుద్ధంమాటే తీసుకురావద్దంటుంది. ఆడవాండ్లను శాసనసభికులుగా ఏర్పాటుచేస్తే, ఏదేశమూ యుద్ధాలలో దిగదని వాదిస్తూంటుంది. వాళ్ళు శాంతవ్రతులట. ఆనందజీవికలట. రసపిపాసలట. అట్టివాళ్ళు లోకాన్ని సౌందర్యంతో నింపుతారట. వాళ్ళ మాతృహృదయము యుద్ధ పిశాచాన్ని లోకంలో లేకుండా తరిమివేస్తుందట.

తీర్థ: హేమా! ఆడవాళ్ళు కాళికా స్వరూపిణులు కూడా కదా!

హేమ: అది మీరు కవులై వ్రాసిన వ్రాతగానీ, ఎంత నీచస్త్రీ ఐనా నోటియుద్ధముతో సరిపెడుతుందిగాని కత్తిగట్టి యుద్ధంచేసే స్త్రీ ఎవత్తయ్యా త్యాగతీ!

తీర్థమిత్రుడు—మొన్న 'ఉమెన్' అనే ఇంగ్లీషు ఫిల్ము వచ్చింది గదా! అందులో ఆడవాళ్ళు జుట్టూ, జుట్టూ పట్టుకొని దెబ్బలాడలేదుటయ్యా!

నేను—అది కథ. మనం కల్పించుకున్నది. ఆడమళయాళం స్త్రీలు యుద్ధం చేశారని, యమజాను స్త్రీలు యుద్ధం చేశారనీ పురాణాల్లో చెప్పుకున్నాము. అంతేనేగాని యుద్ధం అంటే ప్రీతిపొందే స్త్రీ ఉంటుందని హేమతోపాటు నేనూ నమ్మను.

వినాయకరావుగారు—నిజమేనయ్యా త్యాగతీ! మనుష్యులలో ఉండే సంహారశక్తిని కాళికా స్వరూపిణిక్రింద వర్ణించాము కానీ, రక్తం కళ్ళచూచేందుకు వెరవనిది మొగవాడే! అంత కష్టంవస్తే స్త్రీ తన నాశనమే కోరుతుంది గాని ఎదుటివాణ్ణి, తన్ను అవమానం పరిచే పురుషుణ్ణయినా, స్త్రీ నాశనం కోరలేదు. ఎంతో అవసరంవచ్చి గాని స్త్రీ కత్తిగట్టలేదు. పురాణాల్లోని సత్యభామ, ప్రమీల, కైక క్షణమాత్ర విక్రమం చూపించారు. వాళ్ళు పూజ్యచరిత్రలు. చరిత్రలో ఉండే ఝాన్సీలక్ష్మీబాయి, రుద్రమదేవి యుద్ధంకన్న శాంతమే యెక్కువ ఆశించారు.

కల్పమూర్తి—అవునండి మామగారు, అహల్యాబాయి యుద్ధంలేకుండా ఎంత ప్రేమతో రాజ్యం పాలించింది?

హేమకుసుమ—నేను ఆడవాళ్ళు ప్రపంచ శాంతి కోరారన్నాను. ఆ మాత్రానికే మీరు ఆడవాళ్ళని పిరికిపందలక్రింద జమకట్టి చూస్తున్నారు. మీ కెప్పుడూ మేము బానిసలుగా ఉండాలేమి?

రాజ్యలక్ష్మమ్మగారు—ఓసి వెర్రితల్లీ! నీకెందుకమ్మా పౌరుషం. ప్రేమను కోరే ఆడవాళ్ళు బానిస లెట్లా అవుతారమ్మా!

హేమకుసుమ—ప్రేమ! తేమ! లోకంలో ప్రేమ ఉందంటావా? ఓ వెర్రమ్మా! మనుష్యుడు అవసరం వచ్చినప్పుడు నాలుగు తీపి మాటలు మాట్లాడుతాడు. దానికి ప్రేమని ఓచచ్చుపేరు పెట్టాడు. మనం అంతా పశువులం. పశుధర్మం నిర్వర్తిస్తాం.

వినాయకరావుగారు—ఏమో! బొత్తిగా ఈ కాలందానవై పోయావు. ఈ నాటివాళ్ళ భావాలు మా ముసలాళ్ళ కేమీ అందవుగదా!

నేను—అవునండీ. వీళ్ళంతా నవజవానులు. ఛల్ ఛల్ రే నౌ జవాన్! కత్తిగట్టు నౌ జవాన్! గజ్జెకట్టు నౌ జవాన్.

హేమకుసుమ—దద్దమ్మలా పడుకోకు నౌ జవాన్.

కల్ప—యుద్ధంవచ్చి ధనమానప్రాణాలు రక్షించుకోవలసి వచ్చినప్పుడు తప్పక స్త్రీ కత్తి పట్టవలసిందే! రష్యాలో స్త్రీలు యుద్ధానికి సిద్ధమట! కాని...

హేమ—కానిలేదు, అర్ధణాలేదు. స్త్రీ యుద్ధం కోరదు. స్త్రీకి యుద్ధం అక్కరలేదు. కాని యింతవరకు స్త్రీని పురుషుడు అణగదొక్కి ఉంచాడు. పురుషుడు తన కామప్రీతిలో ఏవో కొన్ని అధికారాలు దయచేశాడు. ఆయన మాకు యిచ్చిన గృహాధికారం ఆయన యిచ్చిందేమిటి? మాకు ఇవ్వక ఆతనికి తప్పలేదు. పిల్లలను కనేవాళ్ళం, పెంచేవాళ్ళం, వంట చేసేవాళ్ళం అందుకని గృహాధికారం. లేకపోతే ఆ అధికారమూ పురుషుడే ఉంచుకొని ఉండును. ఎంతమంది పురుషులు స్త్రీలను అవమానాలు చేయలేరు? బట్ట విప్పించి దుర్యోధనుడు అవమానం చేస్తే' జూదంలో పందెంపెట్టి ధర్మరాజు అవమానం చేశాడు. అంతే మనుష్యులు. ఏవిషయంలోనైనా స్త్రీ పురుషులు సమానులే! మేమూ యుద్ధం చేస్తాం. దేహబలం అవసరంలేని సైన్స్ రోజులివి.

నేను—అవును హేమా! నువ్వు చెప్పిందంతా నిజం. నేను కాదనను. ఒక సంగతి మాత్రం చెప్తాను. ఎవరిదోషం వారే అనుభవిస్తారు. మనం ఇంగ్లీషువాళ్ళని అని ఏలా లాభంలేదో అల్లాగే స్త్రీలు పురుషులను అని లాభం లేదు. నీలో నీరసత్వం ఉంటే రోగాలు దాపురిస్తాయి. రోగాలు అందుకే ఉన్నాయి. అలాగే హిందూదేశం నీరసంగా ఉండడంవల్ల యవన, హూణ, మ్లేచ్ఛ, తురుష్క, ఫ్రెంచి, డచ్చి ఆంగ్లజాతులవారు వచ్చిచేరారు. నువ్వు వారి తరలించేయి. ఎవరూ కాదనరు. నీలో జబ్బుల్ని కుదుర్చుకోవూ? అలాగే! ఆడవాళ్ళు నీరసులవడంవల్ల మొగవాళ్ళు అధికారాలన్నీ వహించారు. వారితో యుద్ధంచేయి, వారి మనస్సులు కరిగించు, వారితో సమానం అని పని చేసి చూపు! నీ స్థానం నువ్వు ఆక్రమించుకో!

హేమ—అదే చేసి చూపెడతాం!

నేను —ఎక్కడి మాటలు. మీ సౌందర్యం మీరు వదలరు. మీ కులుకులు మీరు మానరు. మీ సొగసులు మీరు మరచిపోరు. మీ అలంకారాలు మీరు అవతల పారవేయరు.

తీర్థ—అలంకారాలు అడ్డం వస్తాయా?

నేను—రావు! రావు! అలంకారం అయ్యేవరకూ అవసరాలు ఆగుతాయి. కాలం నిలిచే ఉంటుంది!

* * * * *

ఈ హేమ ఆ నోజున హేమబాలికగా అల్లా అంటూంటేనే మేము మా కౌగిలింత వదలినాము. నేను హేమనెత్తి ముద్దులు కురిపించాను.

'అల్లరిపిల్లా! ఇంకో పదిసంవత్సరాలు ఉండు నీకూ ఈలాంటి కష్టాలు వస్తాయిలే అన్నాను.

హేమ—నేను పెళ్ళిచేసుకోనుగా!

శకుంతల—వద్దే నాన్నా నీకు పెళ్ళి! మీబావవంటి మొగుడు దొరికితే ఈలాగే వేపుకు తింటాడు.

16

అందరి జీవితంలోనూ అంతే! మూలసూత్రం ఒకటే. నదులూ, పర్వతాలూ, సముద్రమూ జీవితయాత్రను తమ ఇచ్చవచ్చిన దారులకు తీసుకొనిపోతవి.

ఒక్కొక్క నది ఒక్కొక్క రీతిగా మనుష్యులను నడుపుతుంది. కృష్ణానది శిల్పులనది, గోదావరి కవుల నది అన్నారు. పెన్నా తుంగభద్రలు విక్రమజీవనమిస్తాయట. కావేరి గాంధర్వానికి అమృతజీరలు వరమిస్తుందట. గంగానది తపస్వినిఅట, యమున భక్తిమాల.

మేము కొల్లిపరకు అనతిదూరంలో కృష్ణానది ఒడ్డున శిల్పాశ్రమం నెలకొల్పాలని నిశ్చయించాను. అందు భూమి, ఆలయాలు, విహారాలు, మందిరాలు, గృహాలు నిర్మించడానికి లక్షరూపాయలు అవుతాయనుకున్నాను. అక్కడే మా మామగారి భూమి ఉన్నది.

ఆ భూమి చక్కనితోట అవుతుంది. ఆలాటి ఆశ్రమం కలలు కంటున్నాను.

కాని ఆకల లన్నిటికి కౌస్తుభమణి నా శకుంతల. నా శకుంతల ముందు కాళిదాస శకుంతల కామధేనువు ముందు నందినీధేనువే! గౌరీశంకర శృంగం ముందు కాంచనగంగ మాత్రమే.

శకుంతలకు పదహారు సంవత్సరాలు వచ్చాయి. అమృతములోకడిగి తుడిచిన బంగారు కమలంలా వికసించిపోయింది. ఆమె బంగారు చాయలో పాలసముద్రంచాయ కలిసిపోయింది. ఆమెకన్నులఆకాశంలో స్వర్గధామాలు నృత్యాలుసల్పినవి. ఆమె పెదవుల మందారాలలో విష్ణుహస్తాలంకార లీలాపద్మ మధువులు చేరుకొన్నవి. ఆమె గానసుధలో సరస్వతీదేవ్యంగుళీ సంతత నర్తిత వల్లకీశ్రుతులు మేళవింపాయి.

ఆమెను తేరి చూడజాలక నేను, ఆమెయెదుట మోకరించి నేను, ఆమెను హృదయాన ధరించి నేను, ఆమెజీవిత కిరీటాలంకృత సార్వభౌముణ్ణి నేను.

ఆమెతో కృష్ణానదిలో, నావపై విహరించాను. ఆమెకోసం చిన్న మోటారుకారు తెప్పించాను. ఆకారులో అమరావతి, నాగార్జున కొండ, ఓరుగల్లు, ఔరంగాబాదు, ఎల్లోరా, అజంతాలు విహరించాను. ఆమె మెచ్చిన బొమ్మ నాకుఆశయము. ఆమె ఆనందంపొందిన పటాలు నాహృదయఫలకాన, ఆమె ఆలపించిన రాగం నా జీవిత విపంచిలో, ఆమెనడచిన నడక నాఆత్మపథాల.

శకుంతలాదేవీ! అందాలబాలా, ఆనందదేవీ, అమరకన్యా! ఆనాడు నీకు జ్వరము వచ్చిందా! మనం దేశాలు తిరిగివచ్చిన నెలరోజులకేనా?

నాకు నీ దర్శనానందంలో శతాంశం అనుభవానికి రాలేదే! నీ జన్మకాంతులు నాపై సహస్రాంశం ప్రసరించలేదే? నీ ప్రేమామృత కలశాంబోధిలో ఒక్క కణము నా జన్మలో ప్రసరించలేదే? ఇంతలో నేనా నువ్వు జ్వరతల్పం అధివసించావు దేవీ! నీభక్తునిపై, నీసేవకునిపై, నీస్నేహితునిపై, నీభర్తపై నీలోని భాగానిపై, అప్పుడే విరక్తివచ్చిందా దేవీ! దేవీ! నా ఆత్మేశ్వరీ! నాముక్తీశ్వరీ!

అది టైఫాయిడ్ జ్వరమట? ఎక్కడనుంచి వచ్చిందా జ్వరం? అది మృత్యుకీలగాని జ్వరంకాదట! ప్రపంచంలోని వైద్యులందరూ నీకువచ్చిన జ్వరాన్ని తగ్గించ లేక పోయారా? మదరాసు వైద్యవృషభులు పెదవులు విరిచారా? నువ్వు ఏమైపోయినావు?

మా శకుంతల వెళ్ళిపోయింది. తపస్సుచేయగా ప్రత్యక్షమైన దేవి వరమీయకుండానే అంతర్థానం అయిపోయింది.

ఏమిజరిగింది? మాయింట్లోలేదా? ఆమె పుట్టింటికే వెళ్ళలేదా? వైద్యాలు హుళక్కా? మంత్రాలు చచ్చుమాటలా? మొక్కుబళ్లు మొరకుతనాలా? దేవుళ్ళు రాళ్ళా?

లోకంలో ధర్మంలేదా? నేను ఎవరికీ మాటలోనన్నా కష్టం కలిగించి ఎరగనే! నాకున్నవి ఉత్తమ ఉద్దేశాలే!

నా దివ్యమూర్తి ఏమయింది? చిన్ననాటినుంచీ నన్ను తననీడలో పెంచుకొన్న నా తేజస్విని ఏదేశంపోయింది?

ఎందుకీ సూర్యుడు? సన్యాసి సూర్యుడు! ఎవరికి కావాలి ఎండ?

ఇది నా యిల్లా? ఈమె నా అమ్మా? వీరెవరు? నా శకుంతల తండ్రే! అయ్యో మహాభాగా! నీకడుపున ఉద్భవించిన అమృతకలశాన్ని ఎవరు ఎత్తుకుపోయారు? గరుత్మంతుడా? రాక్షసుడు! పిశాచి, నరహంతకుడు!

నేను తపస్సుచేసి సంపాదించిన వరం. ఏదీ! ఎవరుతీసుకొన్నారు? నా వరం నాకివ్వండి. నావరం! నాజీవిత పరమావధి! నాసర్వం. నా...నా...

* * * * *

ఓ హేమదేవీ! ఈ నాకథ నీకోసం రాస్తున్నా. నువ్వు చదివేరోజు వస్తుంది. నీతో సహవాసం చేస్తూ, నిన్నుగమనిస్తూ, రోజూ నాకథ రాస్తున్నాను,

చివరదాకా చదివిందాకా నన్నుగురించి అభిప్రాయాలేమీ నిర్ణయించుకోకు. ఆరోజు రాగానే నీచేతికి ఈగాథవస్తుంది. అంతా చదివి నన్ను అర్థంచేసుకో.

నేను శ్రీనాథమూర్తిని. నేనే త్యాగతిని. త్యాగతి పేరేమిటి? ఎందుకా పేరు నాకు వచ్చింది? ఎవరిచ్చారు? ఎందుకు నీతో మొదటనుంచీ నా నిజకథ చెప్పలేదు? ఇవన్నీ నీకు మనవిచేసేరోజు ఇది. నువ్వు నా శకుంతలకు చెల్లెలివి! నా శకుంతలా, నువ్వూ ఏకగర్భజలు. ఎంతచిత్రము!

నా దుఃఖాన్ని నువ్వు ఊహించలేవు. నేనుమాత్రం ఇప్పుడు ఊహించుకో గలనా?

నేను నాదేవి వెళ్ళిపోయినతర్వాత పదకొండురోజులు స్పృహలేక జీవచ్ఛవంలా ఉన్నాను. ప్రాణంపోలేదు. నన్ను కారుమీద వేసుకు డాక్టర్లు ఆమంచర్ల చలపతిరావుగారు, గోవిందరాజుల సుబ్బారావుగారు తెనాలి చేర్చారు. అక్కడ ఒక మేడలో పెట్టారు. మా అమ్మనూ నాతో వైద్యానికి తీసుకు వచ్చారు. ఆమెకు నాదేవి అంతర్ధానమైన రోజునుంచే మూర్ఛ పట్టుకుంది. ఆమెకు తిండిలేదు. సర్వకాలం కళ్ళవెంట నీళ్ళు. మా కిద్దరకూ పరిచర్యకు మా అక్కగార్లిద్దరూ వచ్చారు.

విష్కంభము

ఇంతవరకు ఆవ్రాత పుస్తకం చదివేటప్పటికి హేమకుసుమ వెక్కి వెక్కి ఏడుస్తూ సోఫామీదనుంచి లేచింది. తూలుతూ వెళ్ళి మంచంమీద వాలిపోయింది.

చిన్ననాడు సంభవించిన అక్కగారి అకాలమరణ కథఅంతా కళ్ళకు కట్టిపోయినది. అక్కగారిని తాను చిన్ననాడెంత ప్రేమించినది! ఆ ప్రేమ పరిమళాలు ఈనాటివరకూ తన జీవిత పథాలన్నీ ఆక్రమించలేదా? ఆమె తన కెప్పుడూ దేవబాలికలానే మనఃపథాల ప్రత్యక్షమవుతూ ఉండేది.

ఆమె దుఃఖము భరించలేకపోయింది. కన్నీళ్ళు అఖండ ధారలైనవి. గుండె బరువెక్కినది. 'అబ్బా' అని ఆమె దుఃఖించింది. 'అక్కా! ఎక్కడికి పోయావే' అని రోదించింది.

ఈబాధ భరించలేననుకొంది. తన గదిలో ఉన్న విద్యుత్ ఘంటికను మీటనొక్కినది. ఆగంట పరిచారికగదిలో మోగింది. ఆ అమ్మాయి పరుగెత్తుకొని వచ్చింది. తలుపు ఏలాగో తీసి హేమకుసుమ మళ్ళీ మంచంమీద వాలింది.

'ఏమిటండి అమ్మా! ఎందుకు అలా ఉన్నారు'? ఆకొల్లిపరనుంచి చిన్నతనంలోనే వీళ్ళతో మదరాసు వచ్చిన ఆబాలిక అడిగింది.

'త్వరగా......వెళ్ళి......లోకాన్ని......తీసుకురా!'

ఆ పనిగత్తె పరుగెత్తి వెళ్ళి అయిదు నిముషాలలో లోకేశ్వరిని తీసుకు వచ్చింది. లోకేశ్వరి రాగానే హేమ ఆబాలికను గట్టిగా కౌగిలించుకొని ఇనుమడించిన దుఃఖంతో వణికిపోయింది.

'హేమా! ఏమిటా ఏడుపు? మతిపోయిందా? మీఅక్క చనిపోయి పది హేను ఏళ్ళయింది.'

'................................'

'నీ స్థితి అర్థం ఉందా? ఇది హిస్టీరియాగాని ఇంకోటికాదు. ఇంత నీరసురాలి వయ్యావేమిటి? ఇంతకన్న అవమానం ఇంకోటి ఉందా? పుస్తకం చదువుతూ అంత ఏడుస్తారా ఎక్కడన్నా! లే, కళ్ళుతుడుచుకో. నేను ఈ రాత్రి నీ దగ్గరే పడుకుంటాను.'

'లోకం త్యాగతి నా బావ. మాఅక్క ఎంత,............'

'మీ అక్క దేవత. పదిహేనుర్రోజుల క్రిందట ఈ పుస్తకం త్యాగతి నాచేతి కిచ్చాడు. అందులో చదివిన విషయాలు ఎవ్వరికీ చెప్పవద్దన్నాడు. నేను చదివి పొందినబాధ, దుఃఖము వర్ణించలేనిది. హేమా మనం చదువు కొన్నవాళ్ళం. మనకూ మూర్ఖునికీ కూడా దుఃఖం ఒకటే! అయినా మనం దిగ మింగి లోపల కుళ్ళుతాం. వాళ్ళు పైకిఏడ్చి బాధనుండి విముక్తులవుతారు. అంతే తేడా! నీ దుఃఖం పవిత్రమైంది. నువ్వలా ఏడ్వడం మంచిదే కాని దుఃఖాన్ని కూడా మనం సాక్షులమై దర్శించాలిగాని, మనంకూడా దుఃఖంలో భాగమైతే ఇంకేముంది? లే! కాఫీచేసి తీసుకురానా?'

'నేనూ వస్తాను వంటింటికి. పద.'

హేమ లోకేశ్వరిని కౌగిలించుకొనే వారిద్దరూ వంటింటిలోనికి వెళ్ళారు.

హేమకు కంటెదుట ఆమె అక్క కనుపించింది. ఆమె చిన్ననాడు తనపై చూపిన గంభీరప్రేమ కళ్ళకట్టింది. 'అక్కా! నువ్వు ఎందుకు బ్రదక లేదు. నీవిప్పుడు ఇరవైఆరు సంవత్సరాలు ఉండిఉండేదానవు. నీ బిడ్డలు పరమ సౌందర్య మూర్తులుగా ఉందురు. నీ ప్రేమలో నేను ఎన్నిజీవిత రహస్యాలు తెలిసికొని ఉండేదాన్ని' అని హేమ అనుకొంటూ కన్నీటివెల్లువ తుడుచుకొంటూనే ఉంది.

లోకేశ్వరి వెనక్కు తిరిగి చూస్తే నే కళ్ళనీళ్లు తుడుచుకుంటూ కాఫీతయారు చేసి హేమకు ఒకకప్పు ఇచ్చింది. ఇద్దరూ చెరొకకప్పు కాఫీతాగి మళ్ళీ పడక టింటిలోకి వచ్చారు. అక్కడ క్రిందపరచిన తివాసీలపై పరిచారిక పడుకొని నిద్దురపోయినది.

ఒకరి దుఃఖం ఇంకొకరి కేమి అర్థమవుతుంది! ఆమెకు యజమానురాలి ఆవేదన ఆశ్చర్యం కలిగించింది. ఆతర్వాత సానుభూతి నాళాలు స్పందనం కాగా కళ్ళనీళ్లు పెట్టుకుంది. అది మానవసహజం.

లోకేశ్వరి విద్యుద్దీపం చిన్నది వెలిగించి, పెద్దది ఆర్పి, పరిచారికను లేపి, వెళ్ళి పడుకోమనిచెప్పి తలుపు వేసి పందిరి మంచంపై హేమ పక్కను పండుకొని ఆమెను గట్టిగా హృదయాని కదుముకొంది.

హేమకు నిద్రపట్టదు. లోకేశ్వరికి నిద్రపట్టదు. వారేమీ మాట లాడుకోలేదు. గంటకు లోకేశ్వరికి నిద్రపట్టింది.

త్యాగతి, శ్రీనాథమూర్తి, తనబావ. తన అక్క ఎక్కడఉంది? అంత వరకు అక్క బ్రతికి ఉన్నట్లు, తాను చిన్నబిడ్డ అయినట్లు హేమ భావిస్తూ

ఆనందపడింది. ఒకనాడు మాయమైన ఒక అనుభూతి మరలివచ్చి, మరల మాయమైంది. నెమ్మదిగాలేచి సోఫామీదకు పోయి త్యాగతి పుస్తకం తెరచి అక్కగారి బొమ్మను కళ్ళకద్దుకొని తిరిగి కథ చదవటం ప్రారంభించింది.

17

నాకు ప్రాణంమీదకు వచ్చిందని మా మేనమామ కస్తూరి రఘురామయ్యగారు కుటుంబంతో వచ్చి వాలారు. మా అమ్మగారికీ పోయేప్రాణం వచ్చే ప్రాణం.

కొల్లిపరలో మా అత్తగారు మూడురోజులు ఏమీ స్మారకంలేకుండా పడి ఉన్నారట.

మా మామగారు వేదాంతి. సర్వ సముద్రాలుగా పొంగివచ్చిన దుఃఖాన్ని అగస్త్యుడులా మింగివేసినారు. లోకులను దహించివేసే దుఃఖాన్ని శివుడులా కంఠంలో దాచుకొన్నారు. నడపవలసిన తంతు నడిపినారు. కంటనీరు లేదు. కీళ్లు పొదిగించిన కొయ్యబొమ్మ. కాని భోజనంలేదు. మూడురోజులలో నల్లగా ఉన్న ఆయన జుట్టు తెల్లబడిపోయింది. బుగ్గలు వాలిపోయాయి. ఒళ్ళంతా సడలిపోయింది. కళ్ళు గుంటలు కట్టినాయి.

మా అత్తగారి పుట్టింటివారు, ఇంకా దేశంనిండా ఉన్న సర్వ బంధువులు వచ్చి వాలారు. కోటీశ్వరశర్మ, శాస్త్రిగారు వచ్చారు. ఆయన వేదాంతం కురిపించారు. ఎవరు ఏమిచెప్పినా మామగారికి ఏమీ వినిపించలేదట. కుమార్తె ఆఖరుక్షణాల్లో 'నాన్నా నేను వెడుతున్నాను. మీ—అ ల్లు—ణ్ణి——సర్వ—కాలాలు — కనిపెట్టి — ఉండండి—నేను మళ్ళీవస్తా—నేను—పూర్తిగా వెళ్తున్నానా — ఇక్కడే—ఉంటాను—అ—య—న్ను—మీకు—కొ—డు—కు. అ—మ్మ—దుఃఖం—వ—ద్దు—చెల్లె—కా—పా—డు—ఆ—య—న—పాదజలం – ఇ—వ్వం—డి—పు—ణ్యం—నా—కు—' అని, మంచంమీద కొయ్యై స్పృహ ఏమీ లేని, నా చేయితీసుకొని కళ్ళకద్దుకొని 'దేవీ...వస్తు...న్నా!' అని మాయమైన విషయమే ఒక్క లిప్తవ్యవధైనా లేకుండా ఎదుట కనబడుతో ఉండేదట ఆయనకు.

ఒక్క పరమ సుశీల లోకాన్ని వదలి మా అందరి ప్రాణం తనవెంట రాబోతే అపుచేయించింది కాబోలు.

మా వైద్యులు నా కాంతి దేవత ప్రాణం కాపాడలేనివారు నా ప్రాణం మా అమ్మ ప్రాణం, మా అత్తగారి ప్రాణం కాపాడారు. నాకు ప్రాణం మీదకు వచ్చిందంటే, మా అమ్మ బ్రతికింది. హేమ తల్లిదగ్గరకు పోయి, 'అమ్మా అక్కతోబాటు నువ్వూ వెళ్ళకే. నే నెల్లాగ! అమ్మా, అమ్మా' అని అంటే మా అత్తగారు బతికింది.

నేను మొండివాణ్ణి, తుచ్ఛుణ్ణి, పాపిని. నాకు ప్రాణం ఎందుకు పోతుంది! నాలో విషబీజాలు ఉండడంచేత, పరమపవిత్ర చరిత్ర నా శకుంతల వెళ్ళిపోయింది. నే నామె సంపర్కంవల్ల పవిత్రుణ్ణి కాలేనంత పాపిని అవడం వల్ల నా శకుంతల వెళ్ళిపోయింది.

నాకు కొంచెం తిరిగినడిచే ఓపిక వచ్చేటప్పటికి మూడునెలలు పట్టింది. మళ్ళీ కొల్లూరు మొన్నమొన్నటివరకూ వెళ్ళలేదు. ఎంతమంది బతిమాలినా వెళ్ళలేదు. నేనూ నా ఉజ్వల సౌందర్యదేవి విలాసాల జీవించిన ప్రదేశం ఆమె లేకుండా ఎలా వెళ్ళగలను?

మా అమ్మపేర పదిహేనెకరాల సుక్షేత్రం రాశాను. ఇల్లు వ్రాశాను. మా అక్కగార్లిద్దరకు చెరొక పది ఎకరాల భూమి వ్రాశాను. శకుంతల పేరున ఒక మహిళావిద్యాలయం పెట్టడానికి ఇరవై ఎకరాల భూమి వ్రాశాను. మిగిలిన పదెకరాల భూమి అమ్మి ఆ ఇరవైవేలు మా అమ్మగారి పేరున బాంకిలో వేశాను. బాంకిలో నా సొమ్ము పద్దెనిమిదివేలు పెట్టబోయే మహిళావిద్యాలయానికి భవన నిర్మాణానికి ఇచ్చాను.

ఇవన్నీ అమలులోకి రావడం పక్షంపైనే పట్టింది. అందాకా నా మేనమామను, నా స్నేహితుడైన డాక్టరు సుబ్బారావుగారిని, తెనాలిలో పెద్ద వకీలైన వెంకట్రామయ్యగారిని ట్రస్టీలుచేసి ఆస్తి పెంచవలసిందని ఆ దస్తావేజులో రాసి, ఎవ్వరికీ తెలియకుండా రిజిష్టరుచేసి, మిగిలిన తొమ్మిదివేల ఆరువందల రూపాయలు చేతులో పట్టుకొని కాశీ మా అమ్మతో వెళ్ళిపోయాను.

మా అమ్మగారికి పుట్టింటివారూ, మా అమ్మమ్మ ఇచ్చిన ఆస్తి పన్నెండెక రాల సుక్షేత్రమైన మాగాణి ఉంది. ఆరోజులలో సాలుకు పది పన్నెండు వందల ఆదాయం వచ్చేది.

కాశీ వెళ్ళాను. మా అమ్మ ఏమీ అనలేదు. నే నేదిచెపితే అదేనన్నది. కాశీలో ఊరుచివర ఒకచిన్న బంగాళా నలభైరూపాయలకు అద్దెకు తీసుకున్నాను. మాబంగాళా విజయనగర భవనానికి కొద్దిదూరంలో ఉంది.

నాకు స్నేహితు లవసరంలేదు. నాకు చుట్టాలు అక్కరలేదు. నాకు పుస్తకాలు ఒద్దు, కళవద్దు, నాకు భగవంతుడువద్దు, భక్తి అక్కరలేదు.

భగవంతుడు? ఎవ్వరీ భగవంతుడు? ఎక్కడ? పరమాత్ముడట? దీనజన రక్షకుడట? కరుణామయుడట? ఆపద్బాంధవుడట.

హ్హా! హ్హా! ఏమివెఱ్ఱి మనవాళ్ళకు? భగవంతు డెవడు? మనందరిపైన ఓ పెద్ద అధికారా? ఇప్పుడు చేసిన తప్పులకు ఇప్పుడే కష్టపెడితే అనుకోవచ్చు. ఎప్పుడో కొన్ని జన్మలక్రింద చేసిన తప్పుకు ఇప్పుడామనల్ను శిక్షించడం? ఎంత మంది అలాంటి అధికారులు? ముస్లింలకు ఒకరు, క్రైస్తవులకు ఒకరు, బౌద్ధులకు ఇంకొకరు, హిందువులకు కోటిమంది! ఎందుకీ పాడుదేవతలు, దెయ్యాలు.

దేవతలు వేరు, దేవుళ్ళు వేరు. వేదాంతుల దేవుడు ఏమీ చెయ్యలేని బ్రహ్మ పదార్థము! మనకర్మ మనమే అనుభవించవలసి వస్తే మనకు తెలిసే అనుభవించే శిక్షకర్తం ఉంటుంది. ఒకణ్ణి చంపితే చంపినవాణ్ణి ఉరితీస్తారు. అదీ శిక్ష. దొంగతనం చేస్తే ఖైదువేస్తారు. అనంతమైన కాలంలో, సృష్టిలో కోటికోటి సంవత్సరాలు పుణ్యాగ్ని తేనేమి, పుడకైతే నేమిటి?

నా దేవిని బ్రతికించలేని దేవుళ్ళు నాకెందుకు? నిజమైన ఆనందం చూచి ఓర్వలేని దద్దమ్మలు లోకాలను ఏలుతున్నారు. మనుష్యునికి మూఢత్వమెందుకు?

ఎందుకీ లక్షలకోలని గుళ్ళు గోపురాలు? క్షేత్రాలు, తీర్థాలూ! ఎందుకీ మొక్కుబళ్లు, నిలువుదోపిళ్ళు? యాత్రలెందుకు? పవిత్రనదుల స్నానాలట! స్నానాలు మురుగుగుంటలో చేయకూడదా!

నా హృదయంలోని నీరసాలు పోయాయి. నా దేవుళ్ళు నా శకుంతలతోనే పోయారు. వాళ్ళమీద యుద్ధం ప్రకటించాను. నాకు వాళ్ళతో నిమిత్తం ఏమిటి? భక్తట? ఓహో! మెడళ్ళలో రాళ్ళు పాదిగించుకొని, భక్తని బయలుదేరే చచ్చుదద్దమ్మలకు బుద్ధి చెప్తా! ప్రపంచంలో న్యాయం మోక్షం కోసం కాదు.

నాపళ్ళు బిగించి, నా గుప్పిట్లు ముడిచి దేవుళ్ళరాజు విశ్వేశ్వరుడు మీద మొదటి యుద్ధం ప్రారంభించాను.

18

శకుంతలాదేవి, నీవు నాకు లేకపోయినావు. ఎక్కడకు పోయినావు? ఎక్కడకు పోయావు దేవీ?

నిన్ను గాఢంగా కౌగిలించుకున్నప్పుడు నాకెంత ఆనందం కలిగేది? ఎంత విచిత్రానందం! ఎన్నిరకాల కౌగిలింతలు చూపావు నాకు? ఒక రోజున వెనకనుంచి వచ్చి కన్నులు మూశావు. నా కన్నులు కప్పిన ఆపూవుల మెత్తందనాన్ని కరస్పర్శం చేశానా నేను? అవి చేతులా దేవీ? పారిజాతాపహరణంలోని పద్యాలకు స్నిగ్ధత్వం లాలిత్యం నేర్పే అద్భుతరూపాలు కావా?

నా వీపుమీద వాలిన నీ ఉరోజస్పర్శామృతము నా ఒంటికి వివశత్వం కలిగించలేదా? నా మెడచుట్టూ చేతులు చుట్టావా శకుంతలా?

ఒకనాడు నిద్రపోయినట్లు నటించి, నేను నీమీద వాలినప్పుడు నాకన్నులు మూసి, నా తల నిమిరి, నాన్నొసట ముద్దిడినావా? అది వట్టి చుంబనమా? జీవితం కూలంకషంగా కదిపివేసే పరమ వరప్రసాదంగాని.

నేను సోఫామీద కూర్చుని బొమ్మల పుస్తకం ఒకటి చూస్తూ ఉంటే, నా ఒళ్ళోవాలి ఒదిగిపోయి, నా హృదయాన నీమోము మద్దుకొని, నా విశాల వక్షంలో నీమోము తిప్పుతూ పుణికినావే! ఆనాడు నేనేమైపోయాను? ఆనందమే క్షీరమైతే, ఆక్షీరం మథించిన నవనీతం కడుపార సేవించిన శ్రీకృష్ణుణ్ణేనా నేను!

శకుంతలా రాజ్ఞీ! నా హృదయం నీ హృదయంలో గాఢంగా అదుముకొని నిద్రపోయేదానవు. నిద్రలోనైనా అటుతిరగడానికి వీలులేక పోయేది. నీవు కదలక చిన్నపాపవలె గాఢనిద్ర పోయేదానవు. నేను కొంచెం కదిలితే, ఆ నిద్దర్లోనే, నన్ను అల్లుకు పేదానవు.

నీ కళ్ళల్లో కళ్ళుపెట్టి ఎన్ని యుగాలు చూచినా తృప్తి తీరుతుందా దేవీ? ఆ కళ్ళ అందాలు వర్ణించగలనా? కాటుకకళ్లు ఎంత వెడల్పు అవి? ఆ వెడల్పుకు తగిన కనీనికలు. ఆ కనీనికలలో ఎంత లోతులు, ఎంత గాఢనీలాలు! అరమూతలతో చెన్నారే ఆ కళ్ళు దూరాననుండిమాత్రం దర్శింపగలిగేవాణ్ణి. కన్నులు నావైపు తిప్పి నా శకుంతల నన్ను చూస్తే, నేను ఎదురు చూడలేక

పోయేవాణ్ణి. ఆమె కన్నుల బొమ్మలలో వేయగలిగిన చిత్రకారుడు లేడు. మొనేనా కాని, అజంతా చిత్రకారులుగాని ప్రయత్నించినా వాని అందాలలో ఒక అంశమాత్రం చిత్రించగలరో, లేదో!

మా ఆనందంలో దేహవాంఛ లేదనను. నాకు పూర్తిగా ఉంది. కాని దేహాతీతమైన ఏదో మహత్తరానందము నన్నా రోజులలో ముంచెత్తేది. నాలోని ప్రతి అణువు పులకరించిపోయేది. ఆమెపై కామవాంఛ లేకుండానే నేనామె ఎదుట ఉంటేనే చాలనిపించేది. ఆమె దేహసౌందర్యము తనివోవచూచి అనను భూతిమత్తతతో మైమరచేవాణ్ణి. ఆమె నా ఎదుటే అలంకరించుకోవాలి. ఆమె సిగ్గుతో కుంగిపోయేది. 'ఈలాంటి వేళలలో మీరు నాకు కొత్త అని కాదండీ' అని శకుంతల అనేది. ఆమెకు సిగ్గుమాత్రమే! నిలువుటద్దం ఎదుట ఆమెనూ, గ్రీకువీనసు విగ్రహాన్నీ నిలుచుండబెట్టితే వీనస్సే తేలిపోయేది.

ఆమె చెవులు, ఆమె భుజాలు, ఆమె వడుం, ఆమె జఘనము, ఆమె పాదద్వయం ఊహించుకోలేని పరమమూర్తిత్వంలోని దివ్యగ్రుతులే!

ఇవన్నీ నాకు సన్నిహితంగా లేని ఒక క్షణం లేదు. రాత్రిళ్ళు నాకు నిద్ర లేదు. నా ప్రక్కలోని సర్వలోక నిధి ఏదీ? ఆమె నా ప్రక్కనే ఉందనుకొని, గుండె నీరయి, నీరసపడి, కన్నీరుమున్నీరై వెక్కి వెక్కి ఏడ్వలేక, అసురసురయిపోతూ ఉండేవాణ్ణి.

ఎవరు నా దుఃఖము తీర్చేది? నా శకుంతలే నా దుఃఖము తీర్చగలదు! మనుష్యులు మరల బ్రతికివస్తారా? ఆమె దేవతై నాదగ్గిరకు రాకూడదా? ఆమె ఆత్మ నా కౌగిలింతలో ఇమడకూడదా?

ఆమె నాదగ్గిరకు వచ్చినట్లు భావించుకొని ఒళ్లుఝల్లుమని, ఆమెను ఆ భావంలోనే ఓగియార కౌగిలించుకొని మోము నా మోముకు చేర్చి, ఎలుపువెన్నెల పూవులైన తీయపెదవులను గాఢంగా ముద్దుపెట్టుకొనేవాణ్ణి!

ఆమె చీరలు, రవికలు, బాడీలు, లో పరికిణీలు, వల్లెలు, నగలు బీరువా నుండి తీసి పెట్టెలలో సర్ది వెంట తీసుకువచ్చాను. ఆ చీరలు నా హృదయానికి అదుముకొనే వాణ్ణి. అవే గాఢంగా కౌగలించుకొని పడుకునేవాణ్ణి!

ఆ రవికలపై ముద్దులు కురిపించేవాణ్ణి. ఆనగలు తలపై ధరించేవాణ్ణి ఈ కర్మకాండ ఇంటిదగ్గిర ఉన్నంతసేపూ జరిగేది.

ఏడ్చిఏడ్చి సొమ్మసిలి పోయేవాణ్ణి. నా ఏడ్పుకు నేను అడ్డురాలేదు, నన్ను నేను సమాధానం పెట్టుకోదలచుకోలేదు. ఏడ్చి ఏడ్చి ఏడ్చి ప్రాణం పోవాలనే ఆశించాను. పోతుందనుకున్న ముహూర్తాలూ ఉన్నాయి. అప్పుడు వికటానందం పడి, 'మృత్యుదేవీ! రా' అని అరచాను.

శకుంతలా! ఇవి నీనగలు, ఇవి నీచీరలు, ఇవి నీరవికలు. ఏమి చెయ్యాను వీనిని! నీతో నన్ను ఎందుకు సహగమనం చేయనియ్యలేదు? ఈ చీరలతో నగలతో సహగమనం చేయకూడదూ? ఇవన్నీ పోగుచేసి కిరసనాయిలులో తడిపి వానిని నా గొంతుకవరకు పేర్చుకొని, ఒక్క అగ్గిపుల్ల వెలిగించుకోగూడదా, అని ఆ ప్రయత్నం ప్రారంభించాను.

ఛా, ఆమెచీరలు నా అపవిత్ర దేహంతో ఎందుకు దహించుకుపోవాలి? అని ప్రశ్నించుకొన్నాను. ఒక చీర చాలు! అంతా సిద్ధం చేసుకున్నాను.

19

పాతగుడ్డలూ, కొన్నిదుప్పట్లూ పోగుచేశాను. వాని నన్నిటినీ కిరసనాయిలులో తడిపినాను. నాచొక్కా, నాపంచె కిరసనాయిలులో తడిపినాను. అన్నీ సిద్ధపరచి, గదిలో వస్తువులన్నీ అంటుకునే ఏర్పాటుచేశాను.

ఉత్తరాలందరికీ రాశాను. మాశకుంతల ఫొటో ఒకటితీసి గంటల కొలదీ హృదయాని కద్దుకుని నా చదువుగదిలో కూర్చున్నాను.

శకుంతలా! నాప్రేమ నీచమైంది కనక నీతో రాలేకపోయాను! ఒకరో ఇద్దరో తప్ప మనుష్యులలో ప్రాణప్రియవెంట ప్రాణము వదలిన వారెవరు? మగ వాళ్లకు ప్రేమతక్కువ. మగవాళ్లు కర్కశహృదయులు. మగవాళ్ళు రాక్షసులు.

నా శకుంతలను వదలి ఇన్నాళ్ళు బ్రతికి ఉండగలిగిన నేను పరమపాపిని.

నా పళ్ళుబిగించుకొన్నాను. కళ్ళు జేవురించాయి. మనస్సు నిశ్చలం చేసుకున్నాను. ఆ ఫోటోతో జేబులో అగ్గిపెట్టెతో మేడమీద నా సహగమన మందిరానికి వెళ్ళడానికి హాలులో మెట్లదగ్గరకు పోయాను.

ఇంతలో వంటింటిలోంచి మా అమ్మగారు వచ్చి 'నాయనా! ఈరోజు కూరలేమీ తెప్పించలేదేమీ బాబూ! ఏమిచెయ్యమన్నావు తండ్రీ!' అన్నది

'నాకు ఆకలిలేదమ్మా! సాయంకాలం తెస్తాను. అప్పుడు కూరవండ వచ్చును లే!' అని మెట్లెక్కిపోయాను. నా సహగమనపు గదిలోకి వెళ్లాను.

ఇంతలో నావెంటనే మా అమ్మగారు కూడా వచ్చి, గది ప్రవేశించింది. అంతా కలయచూచింది. 'నాతండ్రీ, ఇదేమిరా బాబూ!' అని మూర్ఛలో విరిగి పడిపోయింది.

నేను తెల్లపోయినాను. వెంటనే ఆమె కడకు ఉరికి ఆమెను లేవనెత్తి గబగబ మేడహాలులోనికి తీసుకువచ్చి పనిమనిషిని పేరెట్టి పిలిచాను. 'నీళ్ళు, నీళ్ళు!' అని కేకవేశాను. మాతో కొల్లిపరనుంచి వచ్చిన పనిమనిషి నీళ్ళు పట్టుకొని పరుగెత్తికొని వచ్చింది.

కాశీలో చాలాకాలంనుంచి ఉన్న ఒక తెలుగుబ్రాహ్మణ యువకుని, సహాయంగా ముప్పదిరూపాయలు జీతంయిచ్చి ఏర్పాటుచేశాను. ఆ అబ్బాయి మేడమీదకు పరిగెడి వచ్చాడు. అతన్ని 'డాక్టరు' అని కేకవేసి చెప్పాను. అతడు వెంటనే పరుగెత్తిపోయినాడు. ఈలోగా నీళ్ళుపెట్టి నుదురూ, తల తడుపుతూంటే మా అమ్మకు మెలుకువ వచ్చింది. ఆమె మాటాడలేక పెదవులు వణికిపోగా నాచేయి ఘట్టిగా పట్టుకొని, మళ్ళీ మూర్ఛపోయింది. గురక, నోటి నురుగు, చేతుల్లు కొంకర, పళ్ళు బిగిసిపోయాయి.

అయ్యో మాతల్లి ప్రాణం విడుస్తుందా? అమ్మా! ఎంతటి ఛండాలపు కొడుకును కన్నావు? గుండె దడదడమంటూ, కళ్లనీరు కారిపోగా డాక్టరుగారికోసం ఎదురు చూస్తున్నాను. నీళ్ళతో మా పనిపిల్ల అమ్మ తల తడుపుతో నేఉంది.

ఇంతట్లో కారుచప్పుడైంది. డాక్టర్ను వెంటపెట్టుకొని గంగాధరుడు వచ్చాడు.

నేను వణికిపోతూ అమ్మవిషయం చెప్పాను. నా కిరసనాయిలు గది సంగతి చెప్పలేదు. ఆయన పరీక్షచేశాడు. ఏదో సంగట్టం తీసి, ఇంజెక్షను ఇచ్చాడు. ఒక చిన్నగొట్టం బద్దలుకొట్టి ముక్కుకింద వాసన చూపించాడు. అమ్మ నెమ్మదిగా కళ్ళు తెరిచింది.

'అమ్మా డాక్టరుగారు వచ్చారు. నీకు ఇంజెక్షను ఇచ్చారు. నేను నీకు నా శకుంతల సాక్షిగా, నువ్వనుకున్నపని చేయనని ఒట్టు పెట్టుకుంటున్నా అమ్మా!' అన్నాను.

డాక్టరుగారు నన్నుచూచి, ఇంగ్లీషులో 'ఏమయ్యా మీ అమ్మగారికి హృదయం చాలా నీరసంగా ఉంది. అది తాత్కాలికమే. నాలుగురోజులు జాగ్రత్తగా ఉండాలి. రెండు మూడు ఇంజక్షనులు ఇస్తాను. మందుకు సీసా పంపించండి' అన్నాడు. మందుకోసం ఆయనవెంటే మా గంగాధరుడు వెళ్ళినాడు.

మాఅమ్మ ఎదుటే నీళ్ళబాల్చీ తెప్పించి కిరసనాయిలు గుడ్డలన్నీ నీళ్ళల్లో వేశాను.

మా అమ్మకు బాగా కులాసా చిక్కేవరకు నేను కొంచెం ఎచ్చుతగ్గుగా నెల్లాళ్ళాలూ, ఆమె దగ్గిరే ఉన్నాను. కిరసనాయిలు బట్టలన్నీ పదిసార్లు సబ్బు నీళ్ళల్లో ఉతికించి, బాగుచేయించి, చాకలివానికి వేశాను.

మా అమ్మ పదిరోజులైన వెనుక నన్నుపిలిచి, 'నాయనా, నిన్నుచూసుకునే ఇన్నాళ్లు బ్రతికి ఉన్నాను. లేకపోతే మీ నాయనగారు పోయిన వెంటనే నాప్రాణాలు పోయిఉండేవి. శకుంతలకు నువ్వు ఈలాంటి దుర్మరణం పొలవడం ఇష్టమౌతుందనా? ఇక నేను నిన్నెలా నమ్మను తండ్రీ!' అని కళ్ళనీళ్ళతో అన్నది.

'అమ్మా నాలో మండిపోతున్న దుఃఖం కొద్దీ ఏ పిచ్చిపనులన్నా చేస్తానేమో కాని, నాప్రాణం మాత్రం తీసుకోను. నీపాదాల సాక్షి, నాన్నగారి స్మృతి సాక్షి, శకుంతల మృతిసాక్షి!'

'సరే నాన్నా! మనస్సుమాత్రం కుదుటబరుచుకోవద్దూ? ఆడదాన్ని నేను మీ నాన్నగారు వెళ్ళిపోయిన వెనుక నీకోసం కదా బ్రతికిఉంటిని. నాయనా చచ్చిన వాళ్ళతో చస్తామా? అయితే ప్రపంచం అంతా ఇదివరకే నాశనం అయిపోయి ఉండును కదా? ప్రేమలులేకే ప్రజలు బ్రతికి ఉన్నారా? ఎంతప్రేమైనా, బ్రతికి ఉన్నవారి విషయంలోనే. మనధర్మం పాలించవద్దా నాన్నా! ఏదో వ్యాపకాలు పెట్టుకో! కాశీవచ్చింది మరికొత్త గుండెబద్దలు కొట్టుకోడానికనా?' తలవాల్చికొని 'అమ్మా నన్ను నమ్ము' అన్నాను.

20

కాశీపట్నం విచిత్రంగానే ఉంటుంది. పట్నంలో ఒక వీధీ పెద్దది కాదు. అన్నీ వంకరటింకర గల్లీలే. గంగానదీతీరం పొడుగునా అన్నీ

గల్లీలే. గంగానదీతీరం పొడుగునా అన్నీ స్నానఘట్టాలే— దశాశ్వమేధం, కేదారం, మణికర్ణిక, హరిశ్చంద్ర అంతటా వేలకొలది మెట్లు. గంగానదికి వానకాలంలో వరదలు. వేసవికాలంలో వరదలు, శీతాకాలంలో మాత్రం నీరు నీలంగా ప్రవహిస్తుంది. ఇదివరకు నా నమ్మకాలన్నీ మరిచిపోయాను. ఈనాడు నేను నాకే వెరగయ్యాను. నాకు గంగానది ఏమీ పవిత్రంగా కనబడలేదు. నాకది నదీ, మురుగుకాల్వల కలయికలాగ తోచింది. నాకు విశ్వేశ్వరుడు భారతీయుల మూఢత్వ హిమాలయ పర్వతానికి శిఖరంలా కనిపించాడు. ఇక్కడ అన్నపూర్ణ అన్యాయాల ముద్ద. అన్యాయాలు చేసి, అబద్ధాలాడి, మోసాలు కలిపి కాశీవాసులు అన్నం సంపాదిస్తారు. అనేకాబోలు అన్నపూర్ణ విశాలాక్షి. డబ్బు. డబ్బు. డబ్బు! విశ్వేశ్వరుడికి డబ్బు, పూజారులకు డబ్బు, పండాలకు డబ్బు, గంగాపుత్రులకు డబ్బు, చచ్చినవారు అగ్నికి ఆహుతి కావడానికి డబ్బు! ఏదో నెమలిపింఛం నెత్తిమీద పెట్టి ఆశీర్వదించి, డబ్బు అడుగుతాడు; ఇవ్వకపోతే నానాతిట్లు తిడతాడు. నీ మోక్షంకోసం, నీకు సర్వసంపదలు రావడంకోసం కుంకం ఇచ్చేవాడు, విభూతి ఇచ్చేవాడు, పువ్వులిచ్చేవాడు. అవి అక్కర్లేదంటే, శాపనార్థాలు! పండాలకు గంగాపుత్రులకు నీతి నియమాలులేవు. అబద్ధాలకు వెరవరు, మోసం చేయడానికి వెనుదీయరు. వాళ్లకు భక్తిలేదు, భయంలేదు. ఎప్పుడూ కనబడే విశ్వేశ్వరుడు వాళ్ళనేం చేస్తాడు? ఆ విశ్వేశ్వరుడు ఒక పెద్దమోసం అని వాళ్ళకు పూర్తిగా తెలుసు.

ఆ విషయం నేనూ తెలుసుకున్నాను. నేను బురదనీళ్లు అభిషేకం చేసినా ఊరుకున్నాడు; కుళ్లుపూవులు నెత్తిమీద వేసినా ఊరకున్నాడు; ఏరాయి ఊరుకోదు?

భారతీయుల కిలాంటి మూఢనమ్మకాలు ఎందుకువచ్చాయి? ఎవరో కెమల్ పాషావంటి మహానుభావుడు హిందూమతానికి కావాలి! యజ్ఞోపవీతాలు పోవాలి, కులం తేడాలు చావాలి, మొక్కుబళ్ళు నశించాలి, పూజలు మాయం కావాలి, యాత్రలు ఎగిరిపోవాలి, తీర్థాలు కుంభమేళాలు, పుష్కరాలు, అర్ధోదయాలు, వైకుంఠ ఏకాదశులు, కృత్తికా నక్షత్ర ప్రవేశాలు, పండగలు, పబ్బాలు రూపుమాసి మండిపోవాలి.

ఓయి వెఱ్ఱిదేవుడా నీపని అయింది. నేను కత్తిగట్టాను నాబోటి వాళ్ళు ఈ దేశంలో అప్పుడప్పుడు ఉద్భవించకపోతే చెలరేగిపోదువునువ్వు. నీకు సిగ్గులేదు, నీ భక్తులకు లజ్జలేదు. నువ్వు బానిసత్వానివి. నీవల్ల ప్రపంచంలో కోటియుద్ధాలు వచ్చాయి. కోటి కక్షలు ఏర్పడ్డాయి.

ఏం చేయగలిగావు నువ్వు? ఓయి విస్సయ్యా! నీపెళ్ళాం విస్సమ్మను ఎంత అవమానమైనా చేశాను. నేను శివపురాణం, స్కాంధపురాణం రాసే గంజాయి దమ్ముగాణ్ణికాదు. మద్దతు పిల్చేవాణ్ణికాదు, భంగుతాగేవాణ్ణికాదు. నువ్వు లోక మోసానివిరా విస్సయ్యా! నీ తమాషా నేను కనుక్కుంటాను.

నువ్వేఉంటే నా శకుంతలను ఎందుకు తీసుకుపోయావు? నువ్వులేవు, లేనేలేవు.

ఇదే, నాపాపం! ఇదే నా ఉద్యమం. నేను విశ్వేశ్వరునిపై సాగించిన యుద్ధం అన్ని రంగాలలో విజృంభించింది. నా చిన్ననాట సంభవించిన ప్రపంచయుద్ధం ఈ యుద్ధమంత సర్వతోముఖంగా నడవలేదు. అసలు నాతో యుద్ధం చేసేందుకు ఏడీ ఈ మగవాడు విశ్వేశ్వరుడు? దద్దమ్మ, హీనుడు, సిగ్గులేనివాడు, పాపంపసు షండుడు! రమ్మనండి. త్రిపురాసుర సంహారం చేశాడట. రాత్రిళ్లు నాలో కామం ప్రకోపింపసాగింది. నా శకుంతలా వియోగం నాకు తీరని బాధ. నాకు కలిగే కామవాంఛకు నేనే సిగ్గుపడ్డాను.

కాని శకుంతలా స్మృతియే నా కామవాంఛా ప్రవాహానికి ఆనకట్ట అయినది.

ఏమిటి నీతి? ఎందుకు? నా ప్రేమంతా వెళ్ళిపోయిన ఒక పరమ పవిత్ర బాలికకు ధారపోశాను. ఇంక నా కామవాంఛా ప్రవాహానికి ఆ పవిత్ర బాలికా ప్రేమభావం ఎందుకు అడ్డంరావాలి?

నా ప్రేమను హరించిన ఈ దేవుళ్ళను అవమానం చేయాలంటే స్త్రీ వాంఛయే ఉపాయమనే నిశ్చయానికి వచ్చాను. ప్రసిద్ధి కెక్కిన ఉత్తరాది భాగంవాళ్ళ ఇళ్ళకు వెళ్ళాను. చెమటలు పట్టాయి. పదిరూపాయలు దగ్గించుకొని పారిపోయివచ్చాను. ఆ మహాపట్నంలో కొందరు సంసారిణులు గూడ ధనంకోసం ఈవృత్తిచేస్తూ ఉంటారు. యాత్రికులే వారికి విటులు. అట్లని అన్నిరకాల విటులను చేరనివ్వరట.

అలాంటివారిలో ఒక పండా రెండవ భార్యతో నాకు స్నేహం కుదిరింది. ఆ అమ్మాయికి నాఈడే ఉంటుంది. చాలా అందంగా ఉంది. ఉత్తరాది సంగీతం చక్కగా పాడేది. చీరలని, రవికలని రెండుమూడువందల రూపాయలు ఆమె కోసం కర్చుచేశాను. అయిదారుసారులు అప్పుక్రింద పాతిక ముప్ఫై, పదిహేనుసొమ్ము ఇచ్చాను. ఆ అప్పు తిరిగివస్తుందని కాదు. ఆ వంక పెట్టిగాని ఆ అమ్మాయి డబ్బు పుచ్చుకునేది కాదు. భర్తకు మా ఇద్దరి స్నేహం తెలుసును. ఇద్దరం అల్లరి చేసేవాళ్ళం, పాడుకునేవాళ్ళం. ఆ అమ్మాయికి తెలుగువచ్చును. ఎందుకంటే ఆవిడ భర్త, తెలుగువాళ్ళ పండాలలో ఒకడు. ఆమె పేరు సుశీలాదేవి! ఆమె నాతో చెప్పడం ఇంతవరకు నావంటి స్నేహితుడామెకు దొరకలేదట. కాశీవిశ్వవిద్యాలయంలో చదువుకొనే ఇద్దరు తెలుగు విద్యార్థులు అప్పుడప్పుడామె కడకు వస్తారట. ఆమెకు కామసంబంధం ఉందట. వాళ్ళు డబ్బూ బాగానే ఇచ్చేవారట. నేనామె జీవితపథంలోకి రాగానే ఆమె వాళ్ళిద్దరినీ ఇక రావద్దందట! ఎంత స్నేహం అయినా సుశీలాదేవితో ఇంతవరకు కామసంబంధం కలిగించుకో లేక పోయాను. ఆటపాటలతో, కేరింతలతో సరిపోయేది.

ఒకరాత్రి సుశీలాదేవి తమిపట్టలేకపోయింది. నామీద వాలిపోయింది. నా మొగమంతా ముద్దులు కురిపించింది. బంగారు తీగెలాంటి తన శరీరం నా శరీరానికి అతిగాఢంగా, గాఢంగా అదిమివేసి అలుముకు పోయింది. నాలోని కాంక్షలు, ఒక్కసారిగా పైకి విజృంభించాయి.

'మూర్తీ! మూర్తీ! నా కోర్కె తీర్చు. నీకోసం బ్రతుకుతున్నా!' అన్నది ఆమె. నాకు ఒళ్లు తెలియలేదు. ఇంతలో మెలకువ వచ్చింది! ఏది నాకు మెలకువ తెచ్చిందో తెలియదు. అంతే!

నాకు బొటబొట కళ్ళనీళ్ళు కారిపోయినవి. మంచంనుండి జీవచ్ఛవంలా లేచాను. నా చొక్కా తొడుక్కున్నాను. సుశీలాదేవి లేచి జాకెట్టు తొడుక్కుని, చీరకట్టుకుంది.

'మూర్తీ! కోర్కె తీర్చకుండా, వెళ్ళిపోతావా? నేనేంచేశాను? నేను స్వచ్ఛమైన దానిని కాననా నీ ఉద్దేశం? అవును మాబోటి నిర్భాగ్య జీవితాలలో నిర్మలత్వం, ఎక్కడ వస్తుందీ!'

'సుశీలా! నీతో సహవాసంచేసి, నీమతి విరిచిన తప్పు నాది. అంతే! నేను ఇప్పుడు స్త్రీ పురుషధర్మం నిర్వహించకుండా వెళ్లిపోవడానికి నువ్వు కారణం కాదు. నేనే కారణం. నాలో భయం దాగివుంది. పూర్వవాసనల నీరసత్వం నన్ను కుంగదీస్తున్నది.'

'నువ్వు నాస్నేహం చేసినప్పటినుంచీ ప్రేమ నేది ఏమిటో తెలుసుకున్నా. ప్రేమకు ఫలం ఇవ్వవా నాకు? నేను ప్రేమించగలిగిన వాడు దొరికితే చక్కని కొడుకుని, అందమైన బాలికను కందామని ఎదురు చూస్తున్నా. ఈ రోజా నా ప్రేమ తృప్తి, నా ప్రేమ ఫలం వాంఛించి సిద్ధమయ్యాను మూర్తీ! నువ్విలా వెళ్ళి పోతావా? నాజన్మలో ఇక రాజపుత్రస్థానపు ఎడారులేనా?'

'సుశీలా నన్ను ఆలోచించుకోనీ. నీకు భర్త ఉన్నాడు. ఇద్దరు విద్యార్థి స్నేహితులున్నారు...'

'నోరుముయ్ మూర్తీ! నీ నిర్దయవల్ల నన్ను చంపేయడమే కాకుండా, నన్ను దెప్పుతున్నావా? మీ మగవాళ్ళంత తుచ్ఛులు ఎక్కడన్నా ఉన్నారా? పట్టుకుపో నీ డబ్బూ, నీవిచ్చిన బట్టలూ. ఆడదానికి అభిమానం లేదనుకున్నావా?'

'సుశీలా! నా చరిత్రంతా నీకు చెప్పలేదు. రేపు సాయంకాలం వచ్చి, నా జీవితం యావత్తూ నీకు నివేదిస్తా. నువ్వే నాకు న్యాయాధిపతివి అవు! ఇంతకన్న ప్రస్తుతం మాట్లాడలేను.'

అని విసవిస వాళ్ళింటిలోనుంచి వచ్చేశాను. ఆ గల్లీలలో తిరిగి తిరిగి ఇంటికి చేరుకున్నాను. అప్పటికి పదిగంట లవుతుంది. రోజూ పదకొండు గంటలలోపుగానే ఇంటికి చేరుకునేవాణ్ణి. ఏవో రెండు మెతుకులు నోట్లో వేసుకొని పడకగదిలోకి పోయి, మంచంమీద కూలిపోయాను. పాపం సుశీల కామవాంఛ తీర్చలేకపోయాను. నా పిరికితనానికి నన్నే తిట్టుకున్నాను. ఎందుకు వచ్చిందో ఈ పిరికితనం? ఎందుకామె వాంఛ తీర్చకూడదు? దేవు

శృంకే ఎగసిపడిన నా ఉద్రేకాలూ. నైతికధర్మాలు గణించడం ఏమిటో! నాకో గావాలు నా శకుంతలతో నే వెళ్లిపోయాయి. కాని పిరికితనం పోలేదు. పిరికితనం యుద్ధంలో పరాజయం తెస్తుంది. దేవుళ్ళతో యుద్ధం చేయడంలో పిరికితనం తిరిగి ఎదురొచ్చిన నా రాయబారా స్త్రం వంటిది.

దేవుళ్ళతో యుద్ధం మన హృదయరంగంలో పూర్వనమ్మకాలకీ, అందుకు వ్యతిరేకం అయిన విప్లవ భావాలకూ యుద్ధమే కదా! నాముందు వేలకొలది పూర్వీకుల నమ్మకాల కోటలు బురుజులతో ఆకాశం అంటే అతి మందం గోడలతో ఉన్నాయి. నాకు బలం ఇచ్చేవాళ్ళే, పాశ్చాత్యులలో కొందరూ. అంతే!

ఆ గోడలు నాకు సుశీల గదిలో కనపించాయి. నా దగ్గిర యంత్రా యుధాలు తక్కువగా ఉన్నాయి. సుశీల అందం బలం యివ్వలేదు. ఆ గోడలమీద నా శకుంతలను భావించుకొన్నాను కాబోలు.

తెల్లవార్లూ నిద్రపోలేను. పక్కమీద దొర్లుతూ ఉన్నాను. తల వేడెక్కి ఉంది. ఉడుకెత్తిన నా రక్తం చల్లారలేదు. సుశీల వాక్యాలు నా గుండెను అదిరించి వేశాయి. లేచి రెండుమూడుసార్లు వీధి తలుపు దగ్గరకు వెళ్ళాను, సుశీల దగ్గిరకు వెడదామనే! మళ్ళీ సిగ్గుపడి వెనక్కు చక్కా వచ్చాను.

22

సుశీలాదేవి ఇంటికి నేను వెళ్ళడమే మానేశాను. మానివేసిన మూడు రోజుల్లో సుశీలభర్త మాయింటికి వచ్చాడు. అతణ్ణి చూడగానే నేను సిగ్గుచేత నేలలోనికి కుంగిపోయాను. ఏ తగాదా వస్తుందో అని భయపడిపోయాను.

సుశీలభర్తపేరు జగత్ రాం పండా. జగత్ రాం పండాకు సుశీల రెండవ భార్య. భార్య కోరినకోర్కె నెరవేర్చడం అతని తపస్సు. ఆమె సంతోషంగా ఉంటే విశ్వేశ్వరుడు ప్రత్యక్షమైనట్లే అతడు సంతోషించేవాడు.

'పండిజ్జీ! నా భార్య భయంకరమైన జ్వరంతో పడిపోయింది. జ్వరం సంధితో ప్రారంభించింది. సర్వకాలం నీపేరే గొణుక్కుంటుంది. 'వచ్చాడా శ్రీనాథమూర్తి?' అనే ప్రశ్న బాబూజీ! నువ్వు వెంటనే ఒక్కసారి మా యింటికిరావాలి. నా సుశీల నన్ను విడిచి వెళ్ళిపోతే ఒక్క నిముషం బ్రతకలేను. నువ్వు వెంటనే రావాలి. నన్నూ నా భార్యనూ బ్రతికించు. నా బగ్గీమీద పోదాంరా బాబూజీ!'

ఆమాటలు వింటోంటే నా ప్రాణాలే పోయాయి. నా శకుంతలతో పాటు దేశంలో ఉన్న ఆడవాళ్ళందర్నీ చంపడానికే పుట్టానా అని వణికి పోయాను. వెంటనే బయలుదేరాను జగత్ రాం పండా ఇంటికి. ఇల్లంతా చుట్టాలతో కిటకిటలాడుతూ ఉంది. ఆ పట్నంలో ప్రసిద్ధికెక్కిన ఆయుర్వేద వైద్యుడు వైద్యరాజ్ పండిత్ భోలానాథ్ రోగిమంచందగ్గర ఉన్నాడు. సుశీల మంచంపై ఇటూ అటూ కొట్టుకుంటూ ఉన్నది. ఆమె కళ్లు అరమూ

తలుగా ఉన్నాయి. ఆమె మొహంపై ఏదో మందు పట్టివేశారు. వైద్యుడు రోగినాడి పరీక్షచేస్తున్నాడు.

జగత్‌రాం పండా, నేనూ గదిలోకి రాగానే వైద్యుడు మావైపు తిరిగి నావైపు తీక్ష్ణంగా చూచి, 'మీరేనా శ్రీనాథమూర్తి?' అని అడిగినాడు. 'చిత్తం పండిజ్జీ' అన్నాను.

'ఈమె బ్రతకాలంటే కష్టంగా ఉంది. ఈవిడకు జ్వరం మెదడుకు పట్టింది. గుండె చాలా నీరసంగా ఉంది. నువ్వు ఈ గది అత్యంతావసరాలకు గాని వదల కుండా రాత్రింబగళ్ళు మందివ్వడం, మంచినీళ్ళివ్వడం వగైరా అన్ని పనులు చేయాలి. అప్పుడు ఈ అమ్మాయి బ్రతకడానికి సావకాశాలున్నాయి. లేక పోతే రెండురోజులకన్న నేను ఎక్కువ పూచీ పడలేను.'

నేను గుండె రాయిచేసి వాయిస్తూ ఉండగా సరేనని తలఊపాను.

'శ్రీనాథ్! నువ్వు నాకు దక్కనీయకుండా... వెళ్ళిపోతావా?...... ఇన్నాళ్ళనుంచీ...నా మీద...ప్రేమ...దొంగ...ప్రేమా' అని గొణుగుతున్నది సుశీల.

నాకు చెమటలు పట్టాయి. ఆ వైద్యుడి మొఖం చూడలేక పోయాను. సుశీల మంచంమీద మొగం వాల్చుకుని కూచున్నాను. ఆమె చేయి నా రెండు చేతులతో పట్టుకున్నాను. కళకళ కాగిపోతోంది ఆమె ఒళ్ళు.

'ఆమె నుదురుమీద చేయివేసి, ఆమె చెవిలో 'సుశీలా' అని పిలుస్తూ ఉండు. తల్లిలా కుమారునిలా నువ్వు సంచరించాలి. జ్వరంతగ్గి తెలివివచ్చిన తరవాత నేను మందులు మారుస్తాను' అన్నాడు వైద్యుడు.

ఆమె నుదురుమీద చేయివేశాను. అబ్బా! నాకెన్ని పరీక్షలు? 'ఆలాగే నాకళవంతలను నాకోసం బ్రతుకు' అని ప్రార్థించాను. అయ్యో! శకుంతలా దేవి! నా కెలాంటి పరీక్షలు పెట్టావు ప్రాణేశ్వరీ!

సుశీల చెవిలో 'సుశీలా! నేను శ్రీనాథమూర్తిని, నీకోసం వచ్చాను. నెమ్మదించు సుశీలా!' అని కళ్ళనీళ్లు కారిపోతూ ఉండగా పిలిచాను.

సుశీల కొంచెం శాంతించింది. కదలకుండా పడుకుంది. నేను నా చెయ్యి, ఆమె నుదురుమీద ఆలానే ఉంచాను. ఆ గదిలోకి ఎవరినీ రాకుండా భర్త గుమ్మందగ్గిర కాపలా! నేనూ, వైద్యుడూ లోపల. వైద్యుడు 'పాశు పతాస్త్రము అనే మందు ఇస్తున్నాను. ఇది ఇచ్చిందగ్గరనుంచి చాలా జాగ్రత్తగా ఉండాలి నాయనా!' అన్నాడు. ఏమిటూ జాగ్రత్త అని భయపడి పోయాను. తేనెలో రంగరించి, ఆయన ఆ మందు సుశీల నోరు తెరిచి నాలిక కు రాసినాడు. 'నేను మళ్ళీ వస్తా' నని చెప్పి వైద్యుడు వెళ్ళిపోయినాడు. పండా గుమ్మందగ్గిరే రాయిలా కళ్ళనీళ్ళతో సుశీలవైపు చూస్తూ, చేతులు నలుపుకుంటూ నిలుచున్నాడు. సుశీల చెవిదగ్గిర నానోరుంచి 'సుశీలా! నేను శ్రీనాథమూర్తిని, నువ్వు మా అందరికోసం బ్రతికాలి! సుశీలా! నేను ఇదివరకే ఎంతో కష్టం అనుభవించాను, సుశీలా! నా నెత్తిపై ఇంకో చావు కూడా పెట్టకు సుశీలా!' అన్నాను. నా కంటినీరు ప్రవాహాలై కారిపోయినాయి.

సుశీల నావైపు తిరిగి 'వచ్చావా? మూర్తీ, నా పెదవులు ముద్దు పెట్టుకో!' అన్నది.

భర్త నాకు నమస్కరిస్తూ, 'పెట్టుకోండి బాబుజీ!' అన్నాడు పాపం!

నేను కౌగిలాయే సుశీల పెదవులను ముద్దెట్టుకున్నాను. సుశీల జ్వరంలోనే చిరునవ్వు నవ్వుతూ నావైపు తిరిగి నాచుట్టూ చేయిచుట్టి ఒళ్ళో తలపెట్టి చంటిబిడ్డలా నిద్రపోయింది. నేను కదలలేదు. నడుంనొప్పి పెట్టింది. ప్రాణాలు కుంగిపోతున్నవి. అలాగే కదలకుండా కూర్చున్నాను. ఒక గంటకే కొన్ని వేల గంటలు కూర్చున్నట్లు తోచింది. కాళ్ళు గుదికట్టినవి. రక్తం స్రవించటం మానింది. వీపున సూదిపోటులు. సుశీలకు చెమటపట్టుట ప్రారంభించింది.

ఇంతట్లో వైద్యరాజు వచ్చాడు. మెల్లిగా నన్ను చుట్టిన చేయి సడలించి, నాడీ పరీక్ష చేశాడు. 'రోగి బ్రతికే ఆశలున్నాయి. బాబుజీ మీరు మెల్లిగా తలతీసి ఆదిండుపైన పెట్టండి' అన్నాడు. నేనామె తలను దిండుపైన పెట్టాను. సుశీల కళ్ళు తెరచి 'ఆకలి' అన్నది. వైద్యుడామెకు పళ్ళరసం ఇప్పించాడు. నేను మంచంమీదే కూర్చుని ఉన్నాను. సుశీల నన్ను చేరి, గట్టిగా అదుముకొని మరల నిద్రపోయింది.

23

సుశీలాదేవికి జ్వరం నిమ్మదించింది. కాని ఆ నీరసస్థితి నుంచి కోలుకొనేటప్పటికి ఆమెకు మూడు నెలలు పట్టింది. ఆమెకు బలంపట్టి ఊడిపోయిన జుట్టు మళ్ళీ గిరజాలులావచ్చేటంతవరకూ అంత భయపడలేదు, నేను. ఆడుతూ పాడుతూ కాలంబుచ్చాను. ఆ కొద్దిరోజులూ శకుంతలా స్మృతి కొంత వెనక్కు పడింది.

అలసటపడి ఇంటికివచ్చి నిద్దురపోయేవాణ్ణి. సుశీలచేత వేళకు మందులు తినిపించడం, సుశీలను ఒళ్లు మసాజ్ చేయించుకునేటట్లు చూడడం, పళ్ళరసాలు, పాలు మొదలైనవి తినేటట్లు చూడడం ఇది నా నిత్యకృత్యం. ఆ రోజుల్లో నాకామె స్నేహితురాలు. ఆమెను నేను వాంఛించలేదు. ఆమె నన్ను వాంఛించలేదు. నా కాగొడవే మనస్సుకు తట్టలేదు. కాని, దేశంలో సంచరిస్తున్న అనేక భావాలు ఆ నాళ్ళలో నా ఎదుట బడ్డాయి. నేను బి. ఎ. సెకండుక్లాసులో విజయం పొందినా ఇంకా బాలుణ్ణే. ఒక్క భార్య విషయంలోనే పురుషుణ్ణి.

నేడు కొంత కాశీ విశ్వవిద్యాలయ విద్యార్థుల స్నేహం లభించింది. సుశీల ఇంటికివచ్చిన ఆంధ్రవిద్యార్థులతో నాకు స్నేహం లభించింది. వాళ్ళిద్దరూ సామ్యవాదులు. వాళ్ళకు కారల్ మార్క్సు జగద్గురువు. అలా అని అంటే మీద విరుచుకుపడతారు. అతడు విజ్ఞానవేత్తఅనీ, 'గతితార్కిక' శాస్త్ర పరిశోధనచేత, ఈలాఉంటే, నిజమైనశాంతి ప్రపంచంలో ఏర్పడుతుందని కనిపెట్టినాడని వాళ్ళవాదన.

నేను: అవి శాస్త్రరీతిగా ఉన్నాయని ఎల్లా చెప్పగలవు రామకృష్ణా?
రామ: మనకు ఆలోచనలకి ఉందంటావా?
నేను: అందరి ఆలోచనలకీ ఒక రీతిగా ఉంటుందా?
విశ్వమూర్తి: (ఇంకో స్నేహితుడు) అందరికి సమమైన రాజకీయానికారం సమమైన ఆరోగ్యం, ఉత్తరోత్తరా ప్రపంచ రాజకీయాంబోళన సమసి పోతుందిగదా?
నేను: ఓయి వెఱ్ఱిబ్బాయి! అంతటితో మన సమస్య పూర్తవుతుందా? ఒకడు ఎక్కువ అధికారాలు వాంఛిస్తాడు. ఒక సంఘం ఎక్కువభాగం ఆశిస్తుంది. ఒక దేశం ఎక్కువ లాభం కోరుకుంది. అప్పుడీ సమానత్వం ఏమాతుంది?
రామ: ఏమోయీమూర్తీ! నీవాదం వితండంగా ఉంది. మనం ఇల్లు కట్టించుకుంటున్నాము. పెద్ద భూకంపంవచ్చి ఇల్లు పడిపోతుందనుకో అన్నట్టుగా మాట్లాడుతున్నావు.
విశ్వ: మనుష్యుల్లోని నీరసత్వాలవల్లా, అన్యాయ కాంక్షలవల్లా ఇప్పటి భయంకర స్థితి ప్రపంచానికి దాపురించింది. అవన్నీ పరీక్షచేసి, మానవస్వైజం సంపూర్ణంగా గ్రహించి కారల్ మార్క్సు తన 'డస్ కాపిటల్' రచించాడు.
నేను: అవునయ్యా! సరిగా 'డస్ కాపిటల్' గ్రంథంలో ఉన్నట్లు రష్యా సోవియట్ రాజ్యం స్థాపన అయిందంటావా విశ్వం?
విశ్వ: ఏ ఉత్తమ విషయమైనా ఆచరణలో పెట్టేటప్పటికి కొన్ని తాత్కాలికాలూ, స్థానికాలూ అయినమార్పులు వస్తూనే ఉంటాయి. గాంధీగారి తత్వంప్రకారం కాంగ్రెసు నడవగలుగుతోందా మూర్తీ?
నేను: అందుకనే నేను చెప్పేది, ఆచరణ వేరు, ఆశయాలు వేరుగా ఉంటాయని. కనుక ఏనాటికైనా కారల్‌మార్క్సు ఆశయాలు వృథా అవుతాయి.

ఈలా మా ముగ్గురికీ వాదనలు ప్రబలాయి. నా మనస్సులో ఉన్న ఆశయాలన్నీ నా శకుంతలతోనే వెళ్ళిపోయాయి. నాకు బోల్షివిజం అయినా ఒకటే, గాంధీ ఇజం అయినా ఒకటే. ప్రపంచంలో కొట్టుకు తినడానికి మనుష్యుడూ జంతువులూ ఉద్భవించారు. ఎవరివస్తువులు వారు కాపాడుకొంటూ ఉంటారు. కొట్టుకు తినడానికీ కాపాడుకోడానికీ ఎప్పుడూ యుద్ధం. అందుకనే వెనకటి ప్రపంచయుద్ధం వచ్చింది అనే నమ్మకం స్థిరపడిపోయింది.

నా స్నేహితులు నాకు చదువుకోమని అనేక గ్రంథాలు ఇచ్చారు. రహస్యంగా రష్యానుంచి అనేక కరపత్రాలు వస్తూఉండేవి. కూలీలను, రైతుకూలీలను, బీదరైతుల్ని లేవదీయడం, కోటీశ్వరులను జమీందారులను కూల్చివేయడం, ప్రజావిప్లవం తెచ్చి సోవియట్టు ప్రభుత్వం స్థాపించడం, ఇవి ఆ కరపత్రాలలో ఉండే ముఖ్య విషయాలు. ఒకసారి అన్నిదేశాలలో సామ్యరాజ్యాలు స్థాపనంకావాలి అని భావించాను. ఒకసారి ఏరాజ్యం లేకుండా దేశాలన్నీ నాశం కావాలనుకున్నాను. కాని అన్నింటికీ వెనకాల చిన్ననాటి

నుంచీ మా శకుంతలకోసం నాటి పూరించిన సత్యాగ్రహానికి అహింసాభావం నన్ను కదలక స్తంభంలా పట్టుకుంది.

ఇలా నాళ్ళు తేలిపోయింది. ఏరోజూ సాయంకాలం నేను సుశీల ఇంటికి వెళ్ళను. నా మనస్సులో ఆవేశాలు ఉప్పొంగుతున్నాయి. నాకు ఒక్క చైతన్యం కాని, జ్ఞానముకాని లేక, ఏదో బొమ్మలా తిరుగుతూ ఉన్నాను. మా అమ్మ ఏమిచేసి పెడుతోందో, ఏమి తింటున్నానో నాకా రోజుల్లో తెలియాలే తెలియదు. అప్పటికి ఒక పెద్ద జబ్బు నెమ్మదించి నాలుగు నెలలయింది. వసంతకాలం రోజులు, వస్తున్నాయి. ఆరోజు సాయంకాలం సుశీల ఇంటికి వెళ్ళగానే, ఆ నాలుగంతస్థుల [illegible] మేడపై, డాబా మీద కుండీల్లో పూలమొక్కలమధ్య, తివాసీపై పరచిన దిండ్లమీద ఆనుకుని పడుకుని ఉంది.

నేనామెదగ్గరకు వెళ్ళాను. ఆమె ఒయ్యారం, కులుకు, అప్పుడే నస్తున్న నీరజాల జుట్టు, కొత్తరకం! వేసంకాలంలో హిమాలయాలలో పొంగి వచ్చే హైమావతినిలాంటి క్రొత్తతనంతో వరూధినిలా ఒరిగిఉంది. నేను రాగానే 'ఈలాగ, మూర్తీ!' అంది.

నేనామె దగ్గరకు వెళ్ళి కూర్చున్నాను. ఆ డాబామీదవాళ్ళు పక్క డాబామీద వాళ్ళకు కనబడకుండా చుట్టూ ఎత్తుగా తడికెలు కట్టి ఉన్నాయి. 'మూర్తీ! నీకోసం బ్రతికా సుమా!' అని ఆమె అన్నది.

24

నేను మౌనంగా సుశీలప్రక్కనే కూచున్నాను. నా శకుంతల కూడా ఈలా బ్రతక రాదా? ఆమె బ్రతికితే! ఓ దౌర్భాగ్యుడా! నీకంత పవిత్రవరం ఎక్కడ దక్కునురా! ఓయి ఛండాలుడా! నీకు సర్వరస పరిపూర్ణ మహాభావం గ్రహించే ప్రతిభ ఎక్కడరా? ఓయి నష్టాత్ముడా! ఆ అప్రతిమాన సౌందర్యనిధిని అనుభవింప సెవెక్కడ తగుదువురా! ఓయి మురికికోతుల పాల్గాడేపందీ! నీకా అసదృశ దివ్యతేజస్సు భరింపశక్తి ఎక్కడరా?

సుశీల నాతో ఏమి మాట్లాడిందో తెలియదు. కొంతమనస్సు ఇటు తిరిగే టప్పటికి సుశీల నన్ను గట్టిగా, అప్పుడే పొంగి వచ్చేల తమ తొల్లింటిపీనత్వం సంపాదించుకునే వక్షోజాలకు అదిమి నామోమంతా ముద్దులతో మింగివేస్తున్నది. ఈ హీనావస్థ నాకు నేనే తెచ్చుకున్నాను. నాగోయి నేను తప్పుకున్నాను. నాకు మతిలేదు. శకుంతలా స్మృతి మాయమైంది. ఏదో శూన్యభావమే నా ఎదుట, నా చుట్టూ, నాలో!

సుశీలాదేవి, ఎన్నివిలాసాలు కురిపించిందో! నాకు చైతన్యం ఏదీ? ఆమె నాలాల్చీ విప్పి అవతలవేసిన సంగతి నాకు తెలియదు. చిన్నపిల్లవాడివలె ఊరుకొన్నాను కాబోలు! లాల్చీలోపల బనీను విప్పుతుంటే ఊరుకున్నాను కాబోలు!

సుశీల ఉదయకాల హిమాచలసానువుల నాక్రమించిన సువర్ణమేఘశకలంలా నన్ను ఆక్రమించి ఉండగా స్పైలకువ వచ్చింది.

నాలో ఇంతకాలం అణగిపెట్టుకున్న అతిపవిత్రభావాలు ఉప్పొంగి పోయినాయి.

* * * * *

రాత్రి ఎనిమిది గంటలు కొట్టుతుండగా ఇద్దరమూ మామూలు మానవత్వానికి వచ్చాము. గదిలోనూ వెన్నెలానందంలో చిరుగాలులు వీస్తూ ఉండగా కలకలలాడే వెన్నెలరేయిలో కలల పూవులా ఉంది. నేను మనో నిరసత్వంతో అక్కడనుంచి లేచివచ్చి పక్క మేడ డాబామీద ఆటలాడుకొంటున్న బాలికలను చూస్తున్నాను.

ఇది మహాదోషమా, కామకాండమా? పుణ్యమా, పాపమా? శకుంతలా స్మృతి ఒక్కసారిగా ఎగిరివచ్చి నామీద వాలింది. ఆమె పేరు ఉచ్చరించడానికి అర్హత తీసివేసుకున్న ద్రోహం చేశాను నేను. హీనుడను, హీనుడను, హీనుడనయ్యా! చెవిలో గింగుర్లు పెట్టింది.

పుణ్యమేమిటి, పాపమేమిటి? అన్నభావం వచ్చింది. ఎంత నీచుణ్ణి! నాకు నేనే శత్రువునా? విరోధినా, ప్రబలహంతకుణ్ణా?

సుశీల ఎరుపెక్కిన బంగారు కిరణంలా నా దగ్గిరకువచ్చి డాబా పిట్టగోడ నానుకొన్న నా పక్క నిలబడింది.

'నువ్వే నాభర్తవు మూర్తీ! ఇక నిన్ను వదలలేను.'

నేనేమి మాట్లాడగలను?

'మూర్తీ! ఈరోజు నేను తల్లినయ్యే సన్నాహంలోనూ ఉన్నాను. నీకు భార్యనయ్యే మధుర సంసిద్ధతలోనూ ఉన్నాను. నేను సర్వదేవతలను, దేవీమూర్తులను ప్రార్థించా! నువ్వు ఈవాళ నాభర్త కావాలని, నేను గవ్వలకృష్ణుకు మొక్కుకున్నా కూడా! నా కోర్కె ఫలించింది. నువ్వు నాకు బంగారుపాపాయిని యిస్తావు.'

నా గుండె గుభేలుమని ఆగిపోయింది. నేను ఎంతపని చేశాను! ఈ మెరుకు ఈ దొంగరకమైన భర్తనయ్యాను. నా శకుంతలను రెండవసారి చంపుకున్నాను. సుశీల తన తుచ్ఛవాంఛను (కామాన్ని) తీర్చుకోడానికి దేవతల్ని ప్రార్థించి నెగ్గింది. నా దేవిని నేను ప్రతిష్ఠించలేక పోయాను. నా ఒళ్ళు గజగజ వణికింది. సుశీల నామీద చెయ్యివేసి, 'అమ్మో! నీ ఒళ్ళు ఈలా కాలిపోతోందేమిటి! రా లోపలికి రా' అని నా చేయిపట్టి, నా మెడచుట్టూ చేయివేసి నన్ను తనకు గాఢంగా అదుముకొని క్రిందకు తీసుకువెళ్ళింది.

ఎల్లా వెళ్ళానో! నాకేమీ తెలియదు. మెదడు వేడెక్కింది. ఒళ్ళు తిరుగుతోంది. కళ్ళు మూతబడిపోయినాయి. ఆమె నాకు కాశ్మీర శాలువలు కప్పింది. మెత్తటి ఉన్ని పచ్చడము కప్పింది. శీతాకాలంలో వాడుకొనే రగ్గు కప్పింది. నా వణుకు తగ్గలేదు.

నాకు 107 డిగ్రీల జ్వరం వచ్చిందట. మా అమ్మకు కబురు వెళ్ళిందట. మా అమ్మ డాక్టరుకోసం గంగాధరుస్వామికి కబురు పంపిందట. ఆయన కారుమీద ఆ యింటికివచ్చి నాకు మెదడు మలేరియా అని నిశ్చయం చేశాడట. ఆ యింట్లో

చావుబ్రతుకులమధ్య ఇరవైరోజులున్నానట. మా అమ్మ మా మేనమామకు టెలిగ్రాం ఇచ్చిందట.

మా మేనమామ పరుగెత్తుకొని కాశీ వచ్చాడట. ఆ ఊళ్ళో ఉన్న ఇద్దరి పెద్దడాక్టర్లను, అలహాబాదులో ఉన్న పెద్ద డాక్టర్ని పిలిపించారట. మా మేనమామ నాకోసం ఆరోజుల్లో వేలు ఖర్చు చేశాడట. వైద్యమే నన్నా రోజుల్లో రక్షించింది. ఆయుర్వేదం నన్ను మనుష్యుణ్ణి చేసింది. సుశీల ఆరోజుల్లో తిన్నగా తిండి తినలేదట. మా అమ్మతోబాటు నాకు సపర్యచేస్తూ ఉండేదట.

నాకు జ్వరం నెమ్మదించడం సుశీల పిచ్చిదానిలా చేసిన, ఒక పిచ్చి పని వల్లనేనట.

25

సుశీల ఇంటిలో నేనలా జ్వరంవచ్చి పడిఉండడంవల్ల, సుశీలకు మతి పూర్తిగాపోయి, గవ్వలక్కాకు మొక్కుకొని, అన్నపూర్ణకూ, ఢుంఠి వినాయకునకూ, అనేక పూజలు చేయించింది. ఏడ్చింది, దొర్లింది.

ఒకరోజు రహస్యంగా ఒక హిమాలయవాసి, సన్యాసి ఒకాయన దగ్గరకు పోయిందట. ఆయన మన్ను నలిపి ఇస్తే ఆడే మందన్న ప్రతీతి ఆ మహానగరమంతా వ్యాపించి ఉంది. ఆయనకు సుశీల తనింటికి వచ్చిన ఓ తీర్థవాసికి చాలా జబ్బుగా ఉందనీ, అతడొక్కడే బిడ్డడనీ, తల్లీకొడుకూ కలిసివచ్చారనీ, ఆ బాలకుణ్ణి రక్షిస్తే వాళ్ళవారిని వాళ్ళు పోతారని చెప్పిందట. పైటకొంగున ముడి గట్టిన పాతిక రూపాయిలూ సన్యాసి చేతిలో పెట్టిందట.

ఆ సన్యాసి తన సంచిలోనుండి ఒక మందుతీసి, అది కొంచెంమాత్ర చేసి తనవంటి బూడిదతీసి పూసి, 'ఇది యిస్తే బ్రతుకుతాడు. ఈ రాత్రి ఇంకో పాతిక రూపాయిలు పట్టుకురా' అన్నాడట. ఆ మాత్ర ఎవ్వరూ చూడకుండా నాతో మింగించిందట. నాకు స్పృహే లేదట. ఆ సన్యాసికి పాతిక రూపాయిలు పంపించిందట. ఇది రాత్రి జరిగిన పని. ఆ తెల్లవారగట్ల, నాకా జ్వర తీవ్రతలో కడిపెడు విరోచనమై, కాళ్ళు చేతులు చల్లబడి వాతం గమ్మింది. ఇంగ్లీషు వైద్యులువచ్చి గ్లూకోజు మొదలైన వేమేమో ఇంజక్షను లిచ్చారట. లాభంలేదని చక్కాబోయారుట. అప్పుడు జగత్‌రాం పండాను సుశీల పోరుపెట్టి, కవిరాజ్ వైద్యరాజు పండిత భోలానాథ్‌ను రప్పించిందట. మాఅమ్మ నేను చచ్చిపోయాననే మూర్ఛపోయింది. మా మామయ్య మాత్రం విపరీత ధైర్యంతో మా అమ్మకు ఉపచారం చేయిస్తున్నాడు. నేను బ్రతుకుతానన్న ఆశ అతనికీ పోయిందట.

భోలానాథ్ వచ్చి నాచేయి నాడి చూచి, 'అయ్యో మనిషిని అక్రమంగా చంపారని, వాతరాక్షసం, వాతగజకేసరి, వాతజ్వరాంకుశం, సూతికాభరణం, సన్నిపాతం, కస్తూరి, మహాపాశుపతం, గరళం నవరత్న చింతామణి, అన్నీ కలిపి నూరి, బొడ్డుకుపట్టు, మాడుపై చిన్నగాయంచేసి అందుపై పట్టు, గుండెలకు పట్టు

వేయించి, ఒళ్ళంతా వెల్లుల్లిపాయి పసుపూ తేనె నూరించి రాయించి, అరగంట, అరగంటకు పై మహాపాశుపతాదుల మంత్ర నాలికకు రాయించినాడట.

93 డిగ్రీల వాతం! ఇరవై నాలుగు గంటలయిన తర్వాత నెమ్మదిగా వేడందుకొంది. ఇంకో ఇరవై నాల్గు గంటలకు నాకు వేడి 97 డిగ్రీలకు వచ్చి, నాడి కొంచెం బాగుపడిందట. మా అమ్మకూ ఆయనే వైద్యం చేశాడు.

వైద్యం అంతా అయినతర్వాత నిజం తెలుసుకొని సుశీలను బాగా చివాట్లు పెట్టి, తర్వాత ఆమందే ఆ మహాజ్వరాన్ని తగ్గించగలిగిందని మెచ్చు కున్నాట్ట. ఆ సన్యాసికోసం నాకు మహావాతం చేయగానే వసాత్తితే ఆత డక్కడ లేడట.

ఆ జబ్బు నెమ్మదించగానే ఒక రాత్రివేళ నాకు మెలకువ వచ్చింది. సుశీల నా మంచంప్రక్కనే కుర్చీలో కూర్చుండి, నిద్రవచ్చి, నా మంచంమీద తలవాల్చి గాఢనిద్రపోతున్నది. ఆ గదిలో వేరొకచోట చాపపైన మా అమ్మ నిద్రపోతున్నది. గుమ్మంఅవతల చావడిలో మా మేనమామ మంచంమీద పడు కొని నిద్రపోతున్నారు.

శకుంతలవచ్చి నన్ను లేపినట్లు కలవచ్చి 'అయ్యో బ్రతికివచ్చిందా?' అను కుంటూ చెమటలుపట్టి, శకుంతలా అంటూ లేచాను. నామాట ముద్దమాటలా వచ్చింది.

అందరూ ఒక్కసారి లేచారు. మా అమ్మ నాదగ్గిరకు పరుగిడివచ్చి 'నాయనా బతికావురా!' అని కంటనీరు కారిపోతూ ఉండగా, వెక్కి వెక్కి ఏడ్చి నన్ను కౌగిలించుకుంది. మా మేనమామ 'అక్కా ఊరుకోవే! వాడు బతికాడు, అదే పదివేలు. కొంచెం కులాసాచిక్కగానే మాఊరు మనం అంతా వెళ్ళవచ్చును' అంటూ కళ్ళనీళ్లు వరదలు కట్టించాడు. సుశీల కంటి నీరు జడివానగా, 'విశ్వేశ్వరా తండ్రీ! నీ దయే ఇదంతా!' అంటూ వణికి పోయింది.

జగత్‌రాం పండా కళ్ళు నులుముకుంటూ పరుగెత్తికొని వచ్చాడు 'ఎంత సంతోషం! ఓ విశ్వేశ్వర ప్రభూ! నువ్వు రక్షించావు మమ్మల్నందరినీ!' అని చేతులతో మొగం కప్పుకొని, నవ్వుతూ, ఏడుస్తూ, కళ్ళనీళ్లు తుడుచుకుంటూ దేవతార్చన గదిలోకి పరుగెత్తాడు.

నాకు కొన్నిరోజులవరకూ ముద్దమాటలే! కొన్నినాళ్ళవరకూ భోజనం సహించలేదు. మా అమ్మ ఇంత రససింధూరం, మిరియాలు నూరి మాత్రలు చేసి వేసేది. పులికడుగుచారు పెట్టేది. అప్పటినుంచి నాకు ఆకలిపుట్టింది. అన్నీ తినాలని బుద్ధి పుట్టింది. అతి జాగ్రత్తగా నాచేత పథ్యం చేయించారు. ఆపట్టుపట్టు ఆరునెలలకు కోలుకున్నాను. నాకు జబ్బు నెమ్మదించిన నెల రోజులకు నేనూ, మా అమ్మా నా ఆరోగ్యంకోసం హిమాలయాలలో 'ముస్సోరీ' వెళ్ళవలసిందని డాక్టరుగారు సలహా ఇచ్చారు. మా మేనమామ తన కొడుకు కస్తూరి సుబ్రహ్మణ్యాన్ని పంపించాడు. సుబ్రహ్మణ్యం నాకన్న రెండేళ్ళు

పెద్ద, అంత పెద్ద చదువు లేదు. కాని చాలా మంచివాడు. వ్యవహారవేత్త. మా హేమ అతన్ని చూసింది రెండుమూడుసార్లు. (జ్ఞాపకం తెచ్చుకో హేమా)

మేమంతా ఆ వేసవికాలం జూన్ నెల ఆఖరువరకూ మస్సోరీ నగరంలోనే ఉన్నాము. నేను మస్సోరీ వెళ్ళేటప్పుడు సుశీల ఎంత ఏడ్చిందో వర్ణించలేను. నన్ను అమిత గాఢంగా కౌగిలించుకొని వదలలేదు. ఆమెకు ఏడవనెల గర్భం. ఆమె భర్త జగత్‌రాం పండా అన్నీ ముచ్చట్లూ జరిపించినాడు.

'మూర్తీ నువ్వు నా జీవితంలోంచి వెళ్ళడానికి వీలులేదు. నువ్వు బ్రతికావు! నేనూ బ్రతికాను. నువ్వు మస్సోరీనుంచి ఇక్కడికే రా. మా ఇంట్లో ఉండు. ఉంటావుకదూ?' అని ఎంతో బ్రతిమాలింది. నేనామెను ముద్దు పెట్టుకుంటూ 'తప్పక వస్తాను సుశీ' అని వీడుకోలిచ్చాను.

నేనాక్షణంలో ఏమీ ఆలోచన చేయలేని నల్లరాతిలా అయిపోయాను.

26

మస్సోరీలో మొదటి రెండుమూడువారాలు నేనూ మా సుబ్బులుబావ, మహా ఆనందంగా గడిపాము. సుశీలా, శకుంతలా ఎవరూ నా హృదయంలో లేరు. ఆ తర్వాత నాకు కాశీ విషయాలన్నీ జ్ఞాపకంవచ్చాయి, రాత్రిళ్ళు నిద్రపట్టక పోవడం తిరిగి ప్రారంభించింది.

బలం త్వరలో పట్టడంచేత ఆ మహాపర్వత సానువులన్నీ మా సుబ్బులుతో తిరిగేవాణ్ణి. దూరాన మాకు ధవళహిమకిరీట సుందరాలైన ఆ పర్వతరాజు శిరములెన్నో గోచరించేవి. ఆ కొండల్లో ఒక్కొక్కరోజు గంటలకొలదీ నడిచేవాళ్ళము. చెట్లను కోసిన ఆపిల్సుపండ్లు, దానిమ్మపళ్లు, ద్రాక్షపళ్ళు విపరీతంగా తినేవాణ్ణి. నడిచి నడిచి వచ్చి, సొమ్మసిలి నిద్రపోయేవాణ్ణి. ఈ నడకలు శకుంతలా సుశీలలను దూరంగా తోలటంకోసమే! నాలో సుడిగాలులు వీస్తున్నవని మా సుబ్రహ్మణ్యానికేం తెలుసును!

నెలరోజులుండేటప్పటికి, మస్సోరీ నాకు విసుగు పుట్టించింది. ఆ ప్రపంచంలో నే నొంటివాణ్ణయ్యాను. నా శకుంతలను మరచి, ఒకవిధంగా స్వైరిణి అయిన సుశీలతో కామవాంఛ తీర్చుకున్న ద్రోహిని నేను. శకుంతల నాపై దీనదృష్టులు పరుపుతోన్నట్లే భావించేవాణ్ణి.

సుశీలమాత్రం ఏంతప్పుచేసింది? ఆమెధర్మం ఆమె నిర్వర్తించింది. నేనే నీరసుణ్ణి. ఏమిటీ ప్రేమ? ప్రేమకోసం జీవితాలు బ్రహ్మచర్యానికి అంకితం ఇస్తారా? వెనకటికథలే నిజమైతే విశ్వామిత్రుడు మేనకతో, వేదవ్యాసుడు మరదళ్ళతో నిర్వహించిన ధర్మం ఏమిటి? పుణ్యపాపాలు సత్యంలా సర్వకాలాలు ఒకేరీతి ఉండాలి. అవి కాలాన్నిబట్టి మారితే సుశీలకూ నాకూ ఆ సాయంకాలం సంభవించిన కామవాంఛా నిర్వహణం పాపం ఎలా అవుతుంది?

నెమ్మదిగా నా ఆలోచనలు నశించాయి; ఒకవిధమైన స్థాణుత్వం వచ్చి చేరింది. మార్తాండుడు సర్వప్రపంచంపైన అమితక్రోధం వహించినట్లుగా నాకు అన్నింటిమీదా కోపం ఆవహించింది. మా సుబ్రహ్మణ్యంపై ఉదయాత్తు

సాయంకాలంవరకూ నాకు విసుగూ కేకలు ప్రబలాయి. మా అమ్మపై కస్సు బుస్సులు సాగించాను. ఆమె నేనెన్నన్నా ఎప్పుడూ నవ్వుతూ చాకిరీ చేసేది. మా సుబ్బులూ గంగిగోవులా ఏమీ మాట్లాడకుండా నాకు పరిచర్య చేసేవాడు. సేవకులమీద కోపం, బండివాళ్ళపై, కూలీలపై, అందరిపైన కోపం. మా అమ్మ రహస్యంగా కంటనీరెట్టుకొనేదట, బక్క కోసం ఎక్కువైంది మా వాడికని. అన్నీ భరించేది మా అమ్మ.

'నేనిక మస్సోరీలో ఉండలేనురా' అంటే మా సుబ్బులు కాశ్మీరం పోదామన్నాడు.

కాశ్మీరం పోయాము. అందరికళ్ళబడే షాలిమారు ప్రమదావనం, దాలు సరస్సు, జీలంపై కాశ్మీరునాకా యాత్రలకన్న, అక్కడ అనంతంగా పండే పళ్ళయినా తినడానికి పైసాలేని బీదవాళ్ళ స్నేహం ఎక్కువైంది.

నాదృష్టి ఎప్పుడూ అందమైన స్త్రీలమీదనే. ఎన్నివస్త్రాలు ధరించిన జవ్వనినైనా నా మనస్సులో విగతవస్త్రను చేసి ఊహిస్తూ, నా నీరసత్వానికి పళ్లు కొరుక్కుంటూ ఉండేవాణ్ణి!

అయోధ్యప్రాంతాల స్త్రీలు పట్టపగలు ఆడవాళ్ళచేత స్వల్పవస్త్రాచ్ఛాదితలు మాత్రమై వళ్ళు పట్టించుకోడం చూస్తూ నా రాక్షసహృదయానికి ఆనందం సమకూర్చుకున్నాను. అలాగే ధనంఇచ్చి, చక్కని పిల్లలను శ్రీనగరగల్లీలలో ఏరితెచ్చి, అక్కడ నాకేర్పడిన నేస్తం ఒక స్త్రీ వ్యాపారిణి ఇంట్లో రహస్యంగా వాళ్ళను దిగంబరలచేసి, ఆ బంగారు మలామా దేహాంగాలను తనివోవస్పృశిస్తూ ఆనందం పొందేవాణ్ణి. వాళ్ళూ తమ దేహాలు కామతృప్తికి బలి యివ్వకుండా, ఆ బలివల్ల వచ్చే రుసుంకన్న స్పర్శానందం ఇచ్చేరుసుం ఎక్కువగా దక్కడానికి సంతోషిస్తూ, నాకు సలాములుకొట్టి, నా చెంపలు తాకి మెటికలు విరుచుకొని వెళ్ళిపోతూ ఉండేవారు.

ఈ నా పిచ్చిచేతలు మా సుబ్బులుకు చూచాయగా తెలిశాయి. ఓ సాయంకాలం నావ పైతట్టుపైన కూర్చుని దాలు సరస్సులోని అందాలు ఖాళీ చూపులతో చూస్తున్న నాదగ్గరకు మా సుబ్బులు చేరాడు.

'ఒరే మూర్తిబావా! ప్రపంచంలో అనేక కష్టాలు పడ్డవాళ్ళూ ఉన్నారు, భార్యలు పోయినవాళ్ళూ ఉన్నారు. వాళ్ళు మతులు పోగొట్టుకుంటారురా! పోనీ ఏమీ తెలియని పిచ్చికాదు, ఇదేమి పిచ్చి నీకు?'

'సుబ్బులూ, నా వ్యవహారాలలో నువ్వు జోక్యం కలుగజేసుకోకు. నేను చావడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, మీ నాన్నవచ్చి నన్ను బ్రతికించాడు. ఆపని నువ్వు పూర్తిచేశావు. మామయ్యకూ నీకూ నాదేహం వలిచి ఇచ్చినా బాకీ తీరదు. నిజమే. అంతమాత్రాన నా జీవితానికి మీరు నాధులు కారు, నేను మీకు బానిసను కాను.'

'అల్లా నువ్వు మాట్లాడితే, నేనేం చెప్పను?'

'నువ్వేం చెప్పక్కరలేదు. నేను వినక్కరలేదు. లేనిపోనివన్నీ కలుగజేసికొని నాకు ఈ కాస్త సంతోషం లేకుండా చేయకు.'

'అయితే సరే! నేను రేపేబయలుదేరి మా ఇంటికి వెళ్తాను. నువ్వు ఏమయితే, నాకేంగావాలి? కాని నీవిషయం తెలుసుకొని అత్తయ్య పడే వేదన చూస్తూంటే నాగుండె తరుక్కుపోతోంది!'

'మా అమ్మా, మీ నాన్నా నన్ను కాశీలో చచ్చిపోనివ్వక పోయారూ, బాధవిరగడై పోవునుగా! మీ కందరికీ ఒకటే మాట చెప్తున్నాను, నేను బతకాలని మీకుంటే నాదారిని నన్ను పోనీయండి, లేదంటారా, ఇంతవిషం తెచ్చి నాకు పెట్టండి!''

మా సుబ్బులు ఒక్కసారిగా లేచి బొట బొట కన్నీళ్లు కారుతూ ఉండగా క్రిందకు వెళ్ళిపోయాడు. నాకోపం ఆరాత్రి పన్నెండు గంటలవరకూ చల్లారలేదు.

'ఓయి వెధవదేవుళ్ళోయి! ఈ అవస్థ నాకేమిటట్రా!' అని పొలికేక పెట్టాలని బుద్ధి పుట్టిందినాకు.

27

ఇక కాశ్మీరంలో ఉండలేకపోయాను. మేనెల రెండవవారం ప్రవేశించింది. దేశం ఏమయితే నాకేం కావాలి? కాంగ్రెసు విజయం పొందకపోతే ఏమి కావాలి? స్వరాజ్యపార్టీవారు శాసనసభల్లో మొగ్గలు వేస్తోంటే ఏమి కావాలి?

మా అమ్మ మరీ చిక్కిపోయింది. కాశ్మీరం నుంచి తిన్నగా బయలుదేరి లాహోరు వచ్చాము. లాహోరులో హీరామండి వెళ్ళిచూశాను. ప్రపంచంలో అంత ఘోరమైన భోగంవీధి లేదనుకుంటాను. ఆ మండిలోకి టాంగామీదనే లాహోరు చేరిన మధ్యాహ్నం వెళ్ళాను. టాంగావాడు ఒక శిక్కుసోదరుడు. నా వైపు దయార్ద్రదృష్టులు పరపి,

'బాబూజీ! కీఖరాబ్ రాస్తే దేవిచ్ ఫంజ్ గేయో?' (బాబుగారూ! చెడ్డ తోవ పట్టేరేమిటి?')

నేను మౌనం,

'త్వాడీ జిందగీ దీలోడ్ నై?' (జీవితం బాగుచేసుకోవాలనే ఉద్దేశం నీకు లేదా?)

నేను: చుప్ రాహ్. అప్ నీ కిస్మత్ కా బాదుషా మై యా, తు? (ఊరుకో, నా భాగ్యాన్ని నిర్మించే వాణ్ణి నేనా, నువ్వా?)

టాంగామనిషి పెదవివిరిచి ఊరుకొన్నాడు. మే మా గల్లీలో ఆగాము. నేనాతనికి డబ్బిచ్చి దిగాను. బండిమనిషి బండితోలుకు వెళ్ళకుండా అక్కడే ఉన్నాడు.

నేను దిగి ఇటూ అటూ చూస్తూఉన్నాను. వెంటనే ఎదురుగా ఉన్న మేడలోంచి నలుగురు ముసల్మాను భోగంపిల్లలు నన్ను చుట్టుముట్టారు.

ఒకతె: తుకిన్నా సోణాఐ! అప్నేమకాందేవిచ్ ఆ సడ్డీకూప్ సూరత్ లీ దేక్. (ఎంత అందంగా ఉన్నావయ్యా నువ్వు, మాయింట్లోకి వచ్చి మా అందాన్ని చూడు.)

నేను తెల్లబోయాను.

ఇంకొకతె: అపనే సంగీత్ సుణు! నాచ్ నా వేక్! అపనే ఘర్ మే ఫలోందేవిచ్, కిసీఏక్ నూ చుక్ లే! (మా సంగీతం విను! మా నాట్యం చూడు! మా ఇంట్లో మంచిపండ్లల్లో, ఒకపండు రుచి చూడు)

అని అంటూ ఆ నలుగురూ నన్ను బర బరా తమ మేడమీదకు లాక్కొని పోయారు.

అక్కడ నన్ను నలిపేశారు. నా జేబులో చేయిపెట్టి ఒకత్తె నా పర్సు లాగేసింది. అయిదారుగురు నాకు ఊపిరాడకుండా నలిమివేశారు. తుదకు ఒకత్తె 'ఓసోణియో! త్వన్ను కాహేధర్ (ఓ అందగాడా! ఎందుకు నీకుభయం) అంటూ దరిజేరింది. తక్కినవాళ్ళు నవ్వుకుంటూ పారిపోతూ తలుపు వేసేశారు. నాకు ముచ్చెమటలూ పట్టాయి.

ఏలా లేచానో అమ్మాయిని తోసేసి నాకే తెలియదు. గదిగుమ్మం తెరచి, అక్కడ ఎవ్వరూ లేనందుకు సంతోషిస్తూ, సగం ఏడుస్తూ వీధిగుమ్మం దగ్గరకు పరుగెత్తుకొని వచ్చాను.

అక్కడ ఆ శిక్కు టాంగా సిద్ధంగా ఉంది. అందులోకి ఉరికాను. ఆ చుట్టుపక్కల మేడవరండాలలోనికి ఆడవాళ్ళందరూ మూగి పక పక నవ్వటం ప్రారంభించారు. ఆ శిక్కు టాంగామనిషి మాట్లాడకుండా మేం ఉన్న సత్రం దగ్గిరకు తీసుకొని పోయాడు.

నేను ఇంట్లోకివెళ్ళి ప్రాణం పోయినట్లు భావించుకొని, నా పరుపు వాల్చి పండుకొని వెక్కివెక్కి ఏడ్చాను. నా కింతటి అవమానం కలగాలా? ఇది నాకు పరాభవమా? అవమానమా? నాలోని కోపం నన్ను దహించివేసింది. ఏం ప్రతీకారం చెయ్యగలను? కూడా పట్టుకువెళ్ళిన యాభైరూపాయిలు పోతేపోయాయి, కాని వాళ్ళని నేను ఏమిచేయగలను?

ఆ హీరామండీ (రత్నాలవిఫణి) ఏమి రత్నాల బజారు?

ఆనాడు నేననుకోపోయినా తర్వాత నన్ను నేను తర్కించుకొన్నప్పుడు మహాత్మజీ స్త్రీ విషయంలో అన్నముక్కలూ, మహాత్మజీకి ఒక స్త్రీ మండలి వారు సమర్పించుకొన్న మనవీ ఎన్నిసార్లో జ్ఞాపకం వచ్చాయి. ఆ రోజుల్లో పశువునై ఉన్న నాకు క్రోధమే ప్రధానమై నన్ను పూర్తిగా మండించింది.

28

లాహోరులో మూడురోజులు మాత్రమే ఉన్నాము. అక్కడనుంచి బయలుదేరి సింధు నదీతీరంలో ఉన్న సుక్కూరుకు వెళ్ళాము.

నా ప్రయాణాలకు అర్థం లేదు. యాత్రావిశేషాలను చూడాలని కాదు. దేశంలోని ప్రసిద్ధప్రదేశాలను చూద్దామనీ కాదు, నాలోని భరింపరాని వేదనే నన్ను ఎక్కడికో తరిమివేస్తున్నది. ఎక్కడికో అంతుదొరకని యాత్ర? ఎందుకీ అనంతమైన వేదన? నా శకుంతల నాకు ఎక్కడ ప్రత్యక్షం అవుతుంది?

నా రూపం మారిపోయింది. నేను నల్లపడ్డాను. నా మొగం చిక్కిపోయింది. నా జుట్టు ఊడిపోయి కోడిజుట్టులా అయింది. నా నుదురులో గీతలు బ్రహ్మరాతలా కఠినమై, స్పష్టమై, చెరపరాని తీవ్రత తాల్చినవి కాబోలు!

నేనద్దం చూచుకోవడమే మానేశాను. నాకు బట్టల విషయంలో శ్రద్ధ సంపూర్ణంగా మాయమైపోయింది. ఏ దుస్తులు ధరించేవాణ్ణో, అవి మాసినవో, శుభ్రంగా ఉన్నాయో అనే ధ్యాసమే లేదు.

మా సుబ్బులు 'ఒరే బావా! అన్ని మంచిబట్టలున్నాయి, ఈమాసిన బట్ట లెందుకు కట్టుకుంటావురా?' అన్నాడు.

'ఏ బట్టలైతేనేమి లేరా? ఇప్పుడు నేనందంగా కనబడకపోతే కొంపలు మునిగి పోలేదు!'

'ఏమిటో, నువ్వు తెలిసినవాడవూ కాదు, తెలియనివాడవూ కావు. 'తెలిసీ తెలియని నరుదెల్ప బ్రహ్మదేవుని వశమే?' అని చెప్పినట్లుఉంది నీ వ్యాపారం. నీకు నేనేం చెప్పగలను? నీ సంగతి చూచి, అత్తయ్య కుళ్ళిపోతోంది!'

'సుబ్బులూ! మీరంతా నామీద ఎందుకు ఆపేక్షగా ఉంటున్నారో నా కర్థం కావటంలేదు. నేను లోకానికి క్షయపురుగును. నేను పరమ చండాలాన్ని. నన్ను లోకమంతా కలిసి, వెలేసి ఏ నిర్జనారణ్యానికో తోలివెయ్యాలి. నాకు చావనేది లేదు. ఇలా ఏదో మొండివాడిలా, కజ్జలా, మొద్దులా, పురుగులా బ్రతికి బ్రతికి, నా అన్నవారినల్లా ఏడిపించి, ఏడిపించాక, ఎక్కడో పనికిమాలిన చావు నానొసట రాసిఉంది. దానికి నువ్వు బెంగపెట్టుకోడ మెందుకు, అమ్మ కుళ్ళిపోవడ మెందుకు?'

'నీ ఉపన్యాసం పూర్తి అయితే అంతే చాలురా. నీ ఇష్టంసుమా! నువ్వు ఏ భగవంతునిదయవల్లనైనా మామూలు మనిషివైతే, తిరుపతివెళ్ళి నూరు రూపాయలు అర్పించుకుంటాను.'

'ఓ వెఱ్ఱికాయా! భగవంతు డెక్కడున్నాడురా? మనుష్యునిలోని నీరసత్వం వల్ల దేవుడున్నాడని, తమకు తెలియనివి, తమకు మించినవీ, వాడికి పేళ్ళుపెట్టి అర్థంకాక తప్పుకుంటున్నారు. ఎవ రా దేవుడు?'

'మనుష్యులలో పెద్దవాళ్ళూ, చిన్నవాళ్లూ; తెలివైనవాళ్ళూ, తెలివి తక్కువవాళ్లూ అని తేడాలున్నాయంటావా?'

'ఆ!'

'అలాగే మనుష్యులకు మించిన వ్యక్తులుండవచ్చు నంటావా?'

'అన్నీ ఉండవచ్చును. లేందే?'

'లేరని నీకెల్లా తెలుసును?'

'ఉన్నారని నీ కెల్లా తెలుసును?'

'ఉన్నారని అనేకమంది పెద్దలు చెప్పుతున్నారు.'

'లేరనీ చెబుతున్నారు.'

'మనం ఇంగ్లండు వెళ్ళలేదు; అయినా ఇంగ్లండు ఉందని మనం ఒప్పుకుంటున్నామా?'

'వంకాయలు ఈ రైలులో లేవు. అయినా వంకాయలనేవి ప్రపంచంలో ఉన్నాయని ఒప్పుకుంటున్నామా?'

'అల్లాగే ప్రపంచంలో కొందరు దేవతల్ని దర్శించారు, కొందరు దర్శించలేరు. దర్శించినవాళ్ళు, దర్శించినట్లు చెప్పారు. దర్శింపని వాళ్ళు లేరని వాదించారు!'

'అంత చనకగా లేదు వాదన. లోకంలో వంకాయలున్నాయని ఎరగనప్పుడు వాద నేరాదు. కొందరు చూచారు. తిన్నారు. అవితీసుకు కొంత మందికి వానినిగూర్చి ఋజువుచేశారు. ఆ ఋజువుచేసే విధానం, జ్ఞానంకల ప్రతివాడూ ఒప్పుకునే విధానం. అల్లా ఋజువు చేయగానే లోకం అంతా ఒప్పుకుంటుంది.'

'అయితే మనం నమ్మదగిన పెద్దలు రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, రమణమహర్షి, అరవిందఘోష్, మహాత్మజీ మొదలైన పెద్దలు స్పష్టంగా దేవుడు ఉన్నాడనిన్నీ, తమకా అనుభవం కలిగిందనీ చెప్తారే, అంతకంటె ఋజువు ఏంకావాలి?'

'ఓయి పిట్టపిడుగా! ఆ పెద్దలు మంచివాళ్ళే! కాని వాళ్లు ఓ విధమైన పిచ్చివాళ్ళు. పిచ్చివాళ్ళకు మనస్సులో అనేకమైన భావాలు ఉదయిస్తూ ఉంటాయి. అవన్నీ వాళ్ళకు నిజంగానే కనబడతాయి. అంతమాత్రంలో దేవుడూ, దెయ్యమూ ఉందని ఏలానమ్ముతాము?'

లాహోరు నుంచి సాయంకాలం బయలుదేరి తెల్లారేసరికి సక్కుర్ (మనవాళ్లు సుక్కూర్ అంటారు) చేరాము. సక్కుర్‌లో మూడురోజులుండా మనుకున్నాము. అక్కడ నా పశుత్వానికి తృప్తినిచ్చింది స్నానాల రేవు. సింధ్‌లో ముసల్మానులు ఎక్కువ, హిందువులు తక్కువ. వీళ్ళకు పూర్వ పారశీక యవన పహ్లావాదుల సంపర్కం ఎక్కువ ఉంటుంది. సింధ్‌లో పురదా లేదు. కొద్దిమంది నవాబుల కుటుంబాలలో ఉందేమో? సింధు స్త్రీలవి చంద్రబింబాలలాంటి గుండ్రటి మొహాలు. వాళ్లు పైజామాలు ఉపయోగిస్తారు. కాశ్మీర పంజాబులలో సిల్వాల్ లాగు ఉపయోగిస్తారు. అవి వదులుగా వాళ్ళ లాగూలులానే ఉంటాయి.

సుక్కూరులో సింధునదికి స్నానానికి పోయాము. అక్కడ ఆడవాళ్ళు ఎంత పెద్దకుటుంబాల వాళ్లైనా స్నానం చేసేటప్పుడు పైనున్న చొక్కాలన్నీ తీసేస్తారు. ఒక చిన్న తుండు కట్టుకొని నీళ్ళలోకి దిగుతారు.

జవ్వనుల బంగారు వక్షోజాలు, కాశ్మీర పూవులలాంటి చూచుకాలతో నీళ్ళతో మేలమాడుతాయి. ఒక స్నానంకాగానే మెట్లమీదకు వచ్చి కూర్చొని, సబ్బుతోగాని పిండితోగాని సిగ్గులేకుండా ఒళ్ళంతా రుద్దుకుంటారు.

ఆడవారికీ మొగవారికీ ఘట్టాలు ఒకటే! స్నానమంతా అయి ఒళ్ళు మొగవారి ఎదుట సిగ్గులేకుండా శుభ్రంగా తుడుచుకొని చొక్కా వేసికొని, పైజామా తొడుక్కొని ఆపైన కండువా (దుప్పటా అంటారు) వేసుకుంటారు.

మూడురోజులనుకున్న మకాము ఆరురోజులయింది. రోజూ స్నానాల ఘట్టానికి ఉదయమే వెళ్ళి, పదింటికి పదకొండింటికి ఇంటికి వచ్చేవాణ్ణి!

మా సుబ్బులు ఆదృశ్యాలు చూచి భయపడ్డాడు. ఆడవాళ్ళను చూస్తే ఎవరైనా తంతారేమోనని భయపడ్డాడు.

మా అమ్మ నానాటికి చిక్కిపోతోంది. ఓనాడు నన్ను 'నాన్నా! లక్నో, హరిద్వారం, హృషికేశం చూద్దామురా?' అన్నది.

మే రెండవ వారంలోనే సక్కూరునుంచి, షికార్‌పూర్, కరాచీ, క్వెట్టా చూడకుండానే చిన్న బండిమీద ఢిల్లీ, అక్కడనుంచి ఆగ్రా, ఆగ్రా నుంచి కాన్పూరు, లక్నో, చేరుకున్నాము. లక్నో, అయోధ్యలుచూచి హరిద్వారం చేరుకున్నాము. ఎండలలో మాడిపోయాము.

29

నా హృదయానికి, నా మనస్సుకు, నా బుద్ధికి వనితాలోకం తప్ప, ఇంకోటి దృశ్యం కావటమే లేదు. ఆడవాళ్ళ ద్వారా భగవంతునిపైనా ప్రపంచం పైనా కసి తీర్చుకోవాలి. ఆస్తి పోయినవాడికి లోకంలో ధనమంతా వాడి ఆస్తే! అలాగే భార్య పోయిన నాకీ స్త్రీ దాహం విపరీతం అయింది. దాహం తీర్చుకోలేని వ్యాధి పీడితునిలా ఆ వనితాజలధి వెంట తిరగడమే కాని, అందులో మునగలేను.

శాంతను కాలేని శుద్ధ హీనాత్ముణ్ణి, నన్ను నారీలోకమంతా హేళన చేస్తోందని భావించాను. వాళ్ళను హేళనచేశాను. మా ప్రయాణాల్లో వాళ్ళు వింటూండగా మా సుబ్బులుతో ఆడవాళ్ళను ఎత్తి పొడవడం, వాళ్ళను శంకించడం, దుర్భాషలాడడం సాగించాను. కొందరు మగవాళ్లు ఆ మాటలను వింటూ నన్ను ఎత్తిపొడిచారు, కొట్టవచ్చారు. ఒకసారి రైలు కూడా ఆపుచేసేటంతవరకు వచ్చింది.

అప్పుడే ఒక మహిళారత్నం నావైపు తిరిగి, పూర్వీభాషలో 'ఓ అబ్బాయీ! ఇందాకటి నుండీ నీ పేలుడంతా వింటున్నాను. నీ మొగం చూస్తే జబ్బుతో ఉన్న మనుష్యునిలా కనబడుతున్నావు. మీబోటి తుచ్ఛులు, మా స్త్రీలను చేసే అవమానం మితిమీరిపోతూ ఉంది. నీకు స్త్రీలో కనబడేది, వాళ్ళదేహమా, వాళ్ళ అందమా? వాళ్ల తెలివి అంతా వాళ్ళ అందమైన అంగాలలో ఉందా? వాళ్ళు భోగవస్తువులా? వాళ్ళు పురుష వాంఛలు తీర్చడానికి పుట్టారా? నీ తప్పుల హిందీ ప్రలాపాలు వింటోంటే నువ్వు మదరాసీ వాడిలా కనబడుతున్నావు. మదరాసీ మొగవాళ్ళు మా ఉత్తరాది మగవాళ్ళకన్న పెద్దమనుష్యులనుకున్నాను. ఛీ! ఛీ! ఏమి బ్రతుకయ్యా నీది!

'రా! నీకు ఆడవాళ్లు పశువులో, దద్దమ్మలో, శక్తిరూపిణులో చూపుతా, మా లక్నో స్త్రీ మండలి అఖేడాకు! నీలో ఇంతైనా మానవత్వం ఉంటే ఈ లాంటి నీచప్రలాపాలు కట్టిపెట్టి నోరు సర్వకాలం మూసుకుని ఉండే ప్రయత్నం చేయి. లేదంటావా, నేనే నాలుగు లెంపకాయలు తగిల్చి నీ జబ్బు కుదుర్చ

స్తాను' అని అంటూ ఆమె నావైపు అత్యంత క్రోధారుణ నయనాలతో చూచింది.

మా వాడు ఆమెకు నమస్కారంచేసి 'అమ్మా! మావాడు చాలా జబ్బులో ఉన్నాడు. రెండుసార్లు చచ్చి బ్రతికాడు. అతని మనస్సు సరీగా లేదు' అన్నాడు.

'ఒరే! సుబ్బులూ నీ కెందుకురా నా గొడవ?' అన్నాను. ఇంతలో లేచాడో గహర్వాల్ రాజపుత్రుడు. 'ఇస్ లుచ్చేకీ బాత్ సున్కర్, మేరా బదన్ జల్ రహాహై.' (ఈ తుచ్ఛుని మాటలు వింటోంటే నాఒళ్ళు మండిపోతోంది) అంటూ నా దగ్గిరకు వచ్చాడు. నేనూ లేచాను.

నాపూర్వబలం పూర్తిగా పోలేదు. ఇద్దరం ఇంకో నిముషంలో ఎంత కొట్టుకుందుమో, మా సుబ్బులూ, నన్ను చివాట్లు పెట్టిన ఆ లక్నో వీరనారీ లేచి మా ఇద్దరిమధ్య అడ్డంవచ్చారు. వాళ్ళిద్దరూ ఆ రాజపుత్రునికి సద్దిచెప్పారు.

మా అమ్మ లేచి ఆ రాజపుత్రునికి నమస్కారం చేస్తూ కళ్ళనీళ్లు కారిపోతూ ఉండగా తెలుగులో 'అయ్యా వాడు నాకు ఏకపుత్రుడు. రెండుసార్లు చచ్చి బ్రతికాడు. మనస్సు సరిగా లేదు. రక్షించు నాయనా! వాడిమీద దెబ్బతగులుతే చచ్చిపోతాడు. వాడు చస్తే నా ప్రాణం వెంటనే పోతుంది' అంటూ గజగజ వణికిపోయింది.

ఆ రాజపుత్రుడు నెమ్మదించి 'ఖరవాసై హాయీ!' అని కూర్చున్నాడు. నేనూ కూర్చున్నాను. రైలు హరిద్వారం వచ్చింది.

హరిద్వారం గంగానదికి కుడివైపున ఉంది. హిమవత్పర్వతాల వెలువడి గంగానది ఆర్యావర్త సమపథాలలో ఇక్కడనే ప్రవేశిస్తుంది.

స్టేషనులో దిగాము. ఓ గంగాపుత్రుడు మమ్మల్ని సత్రంలోకి తీసుకుపోయాడు. వెంటనే గంగకుపోయి హరికాచరణ్ ఘట్టంలో స్నానం చేశాము.

నేను స్నానంచేయడం పుణ్యంకోసం కాదు. అది హరిచరణ ఘట్టమైనా ఒకటే అసురచరణఘట్టమైనా నాకు ఒకటే!

స్నానంచేసే ఆడవాళ్ళూ, వేసంకాలంలో స్నానవాంఛా తప్ప నాకెందుకా స్నానం?

మా అమ్మగారూ, సుబ్బులూ అతిభక్తితో స్నానంచేసి అయిదారు రూపాయలు ఖర్చుచేశారు. వాళ్ళు దగ్గిరనే ఉన్న గంగాద్వార మందిరంలోకి వెళ్ళారు. నేను బజారు చూసుకుంటూ సత్రంలోకి వచ్చి కూర్చున్నాను.

ఇక్కడ హరిద్వారంలో అన్నిరకాల అందమైన ఆడవాళ్ళూ నా కంటబడ్డారు. ప్రపంచం స్త్రీ సౌందర్యంతో నిండినట్లే నాకు కనిపించింది. రైలులో ఆ లక్నో వనిత అన్న మాటలు నామనసు కలతపెట్టుతూన్నవి. నాకు ఆ రాజపుత్రునిమీదా, ఆ లక్నో స్త్రీ మీదా పట్టరాని కోపం లోపల కుతకుతలాడుతున్నది. నేను ఉన్న గదిముందు వరండాలలో బోనులోని జంతువులా తిరుగుతున్నాను.

నాకు లోకంమీద కసితీరలేదు. దైవంమీద కసితీరలేదు. ఏమి చెయ్యను? దేవుడి గుళ్ళల్లో దొంగతనాలు చెయ్యనా? రాత్రిళ్ళు దేవుళ్ళ విగ్రహాలను ముక్కలుచేయనా? హరిచరణమట! గాడిదచెత్ర చరణం కాదూ? స్నానఘట్టంలో రాతిమీద ఓ చచ్చు ఆకారు చెక్కి, అది హరిచరణం అనే వాడు ఒక వెధవ, అది చెక్కించినవాడు మరోవెధవ, అదినమ్మి పూజించినవాడు చచ్చువెధవ. ఈ వెధవలందరు దేశాన్ని దద్దమ్మ, చచ్చమ్మ, కుంకమ్మ దేశాన్ని చేసి పాడుచేసి పారేశారు.

30

హరిద్వారం వచ్చిన మర్నాడు తెల్లవారగట్ల తిన్నగా స్నానఘట్టానికి పోయాను. ఏమిటా హరిచరణం? దానికి నా చరణ ప్రహరణం ఇస్తే ఏమవుతుంది?

స్నాన ఘట్టానికి వెళ్ళడంతోటే అక్కడ అప్పుడే స్నానం చేస్తూన్న సాధువు లెవ్వరూ చూడకుండా, ఇతర దొంగభక్తులెవ్వరూ కనుగొనకుండా హరిచరణాన్ని నాలుగు తన్నులు తన్నాను. ఏమిచేయగలిగిందా చరణం? విష్ణుచక్రం రాలేదే? గరుత్మంతుడు తన్నుకుపోలేదే? పాంచజన్య శంఖారావాలు భూనభోంతరాళాలు వ్రక్కలు చెయ్యలేదే? లోకం తల్లక్రిందులు కాలేదు. సముద్రాలు పొంగిరాలేదు. మిన్ను విరుచుకు పడలేదు. నక్షత్రాలు డుల్ల లేదు. హా! హా! హా! ఓయి వెఱ్ఱి విష్ణుపదమా! నన్నేం చేస్తావు నువ్వు? నువ్వా దద్దమ్మ పంగనామాలవాళ్ళను ఏడిపిస్తావు? నన్నేం చేయగలవు? నాకు నువ్వంటే భయమా?

వికట హాసంతో వచ్చి మెట్లమీద కూర్చున్నాను. నా ఎదుట శకుంతల నీళ్ళల్లో స్నానమాడుతున్నట్లు కనిపించింది. ఇదేమిటి! నా శకుంతల ఎక్కడనుంచి వచ్చింది? కళ్లు నులుముకుని చూచాను. ఆమె అక్కడనే స్నానం చేస్తూంది. లోతుఅని భయం లేకుండా నిర్భయంగా స్నానం చేస్తూంది. నేను చూస్తుండగానే తన రవిక విప్పి నీళ్ళల్లో పడవేసింది. అది గంగా మహా ప్రవాహంలో కొట్టుకుపోయి మాయమైపోయింది. శకుంతల కట్టుకున్న చీర, ఆ కొట్టుకపోయిన రవిక, ఆమెను పూజించినరోజున ఆమెకు నేను అర్పించినవే!

ఆమె నిర్భయంగా అంతలోతు నీళ్ళలో ఆ ప్రవాహ వేగావర్తములలో మునుగుచు తన ఘనకచ భారాన్ని విప్పి ఆ సౌభాగ్యం గంగానదికే అందం ఇస్తూండగా స్నానం చేస్తూంది.

నాకు 'శకుంతలా' అని పిలవడానికి మాటరాలేదు. కట్టెలా, రాయిలా, మొద్దులా, ఆ మెట్లమీద అలాగే కూర్చుండిపోయాను. ఆమె రెండుమూడు సార్లు వెనక్కు తిరిగి నన్ను చూచి, చిరునవ్వు నవ్వింది. ఆ నవ్వులో ఎన్ని కోట్ల సౌందర్యాలు నర్తించాయి! ఆ మందహాసంలో ఎన్ని వెన్నెల్లు వికసిం

చాయి! ఆనవ్వు పెదవుల ప్రక్క సొట్టలలో ఎన్నిపూవులు ప్రోవులై కురిసి పోయాయి.

ఆమె నా ఎదుట సిగ్గులేక ఆ నీళ్ళల్లో భయంలేక చీరవిప్పి, చేతుల్తో చుట్టచుట్టి ఆ ప్రవాహానికి అర్పించివేసింది. ఆమె ఆ దెస మొలతో నెమ్మదిగా నావైపుకు రాసాగింది. ఎందరో స్త్రీలు, పురుషులు ఆ హరిచరణ ఘట్టం మూగిపోతూన్నారు.

ఆమె ఘన వక్షోజద్వయము మప్పుడే నీటిబయటకు వచ్చింది. 'అమ్మయ్యో! శకుంతలా తప్పుతప్పు' అంటూ ఆనీళ్ళల్లో ఆమెవైపు ఉరికాను. శకుంతల దీనహస్తాలు పరుస్తూ, వెనక్కుపోవడం ప్రారంభించింది. ఆమె కంఠంవరకు పోయింది. గడ్డం మునిగిపోయింది పెదవులు మునిగిపోయాయి. నేను రెండుబారలలో అక్కడకు పోయాను.

నా శ......కుం... ..త......ల మునిగిపోయింది. నే నా ప్రవాహంలో ఆమెదగ్గరకుపోయి ఆమె మునిగినచోట మునిగి, పైకి తీసి, రక్షించుకోవాలనే ఆతురతతో ఒక్కఉదుటున అక్కడకుపోయి ఉరికాను.

ఆ తర్వాత ఏంజరిగిందో నాకేమీ తెలియదు................

'బాబా నీ శకుంతలకోసమే అల్లా ప్రాణాలు తీసుకోవడం?' అని స్పష్టమైన తెలుగుభాషలో ఓ సన్యాసి నన్ను ప్రశ్నించాడు.

నేను లేచి కూర్చుండి 'నా శకుంతల ఏదీ? ఆమె మునిగిపోయిందా? అయ్యో!' అన్నాను.

'బాబా! ఎందుకల్లా కంగారు పడతావు? నీ శకుంతల లేనేలేదు. నువ్వు భ్రమపడ్డావు. నీటిలో ఉరికావు. నీ చిత్తవృత్తే నిన్నలా చేసింది, నాయనా!'

నేను నా చుట్టు మూగిన జనాన్ని చూచాను. మా అమ్మ, మా సుబ్రహ్మణ్యం నన్ను పొదివి పట్టుకున్నారు. మాఅమ్మ దుఃఖముతో వణికిపోతూ కుంభవృష్టిలా కంటినీరు కారిపోతూండగా నాకేసి దీనదృష్టులు ఆ తలముసుగు సందులోంచే పరపుతూ నన్ను కౌగలించుకొని ఉంది.

'బాబా చూచావా! మీ తల్లిగారి దుఃఖము, మీ బావగారి దుఃఖమున్నూ? నీకు ప్రపంచం మీదనూ భగవంతుని మీద నేనా ప్రళయకాలంవంటి కోపం? నువ్వు భగవంతుణ్ణి అవమానంచేస్తే, ఆ భగవంతునికి కోపం వస్తుందనా నీ ఉద్దేశం! ఓయీ వెర్రి మనిషీ! కోపం నిన్నే దహిస్తూన్నది. నీ చదువు నీకు ఊరట కలిగించలేదు. నీ యాత్రలు నీకు శాంతి ఇవ్వలేను. నీకు స్త్రీ తుచ్ఛమైన వస్తువుమాత్రం. నీభార్యగనుక, ఆమెను నువ్వు నీ ప్రేమపాత్రమైన కుక్కకన్న ఎక్కువగా చూచి అదే ఒక దివ్యప్రేమ అనుకున్నావు. ఆమె దివ్యలోకాలకుపోతే, నీ వస్తువు, నీ స్వంతఆస్తి. నువ్వు అత్యంతంగా ప్రేమించిన నీ ప్రేమనిధానం పోయిందని, భగవంతునిమీద మండిపోతున్నావు. అంతేనా?

'సద్గురురాయా ఎటువంటి కలగంటినీ
నిర్గుణమందే గుణముల రంగులు

రంగులలోనే గంధము వాస్తిని
సద్గురురాయా, ఎటువంటి కలగంటిని'

అని మా గురువుగారు పాడినట్లు నీ బ్రతుకు ఒక పాడుకల అయింది బాబా!'

సన్యాసి మాటలు వింటోంటే నా కాశ్చర్యము కలిగింది. ఇవన్నీ మా అమ్మ ఆయనకు చెప్పించనుకున్నాను. అమ్మా, మా సుబ్బులు ఆయనకేసి తెల్లబోయి చూస్తున్నారు.

ఉన్నట్టుండి మా అమ్మ ఆయన కాళ్ళమీదపడి 'స్వామీ మా అబ్బాయిని రక్షించండి బాబూ!' అని వాపోయింది.

31

ఆ స్వామి తనతో మమ్మల్ని తమ ఆశ్రమానికి తీసుకుపోయారు. ఆ ఆశ్రమంలో అయిదారుగురు స్వాములున్నారు. అందులో ఇద్దరు గోసాయీలు. స్వామి మమ్మల్ని తన నివాసభాగం లోనికి తీసుకుపోయి అక్కడ ఉన్న కృష్ణాజినాలమీద మమ్మల్ని కూచోమని తాను లోని గదులలోనికి వెళ్ళారు. మేము ముగ్గురము మాటలు లేకుండా ఆ చాపలపై కూర్చున్నాము. ఇంతవరకు నా స్థితి ఇలాంటిదని చెప్పలేను.

నేను గంగలో ఉరుకుతుంటేగా తానూ, మా అమ్మా గంగ ఒడ్డుకు పరుగెత్తుకు వచ్చామనీ, అలా పరుగెత్తుకు రావడానికి కారణం, నా పక్కమీద నేను లేకపోవడమేనని, నేను గంగలో ఉరికి ప్రాణం తీసుకుంటానని వాళ్ళకు భయంవేసే వచ్చారనీ, వాళ్ళు వచ్చేరావడంలో ఈస్వామి గంగలో నా వెనకే ఉరికి నన్ను నిముషంలో ఒడ్డుకు చేర్చడం చూశామనీ, నేను పదినిముషాలు ఒళ్ళు తెలియక పడి ఉండడం చూచి, మా అమ్మ ఘొల్లున ఏడ్చిందనీ, ఆస్వామి మా అమ్మతలపై చెయివైచి 'అమ్మా! నీ కుమారునికి ఏమీ భయంలేదు. అతని జీవితం పూర్తిగా మారిపోయి, ఎల్లీ యధాప్రకారమవుతాడు. అతని భవిష్యత్తు బాగుంటుందని చిరునవ్వుతో ధైర్యం చెప్పారనీ, ఇంతలో నేను కళ్ళు తెరిచాననీ దారిలో సుబ్బులు నాకు చెప్పాడు.

నా కిదంతా ఆశ్చర్య మనిపించింది. ఎవ్వరీ స్వామి? ఆయన్ని చూచేటంతలో నాకూ ఏదో శాంతి కలగడమేమిటి? ఇదంతా నాలో అణిగిఉన్న నీరసత్వమేనా? నా ఆవేదన ఓ పెద్ది బోడిగుండుస్వామి అన్నమాటలతో చల్లారిపోవడమా? నా హృదయం అందుకు సంసిద్ధపడి ఉంది కాబోలు. ఇన్ని యుగాలనాటినుంచీ ఉన్న ఈ మూర్ఖభావాలు ఒక్కసారిగా పోతాయామరి? కాషాయాంబరాలు ధరించు ఓమాయ కాడూ కంటబడగానే, సాష్టాంగ దండ ప్రణామాలు చేయడానికి అందరమూ సిద్ధమౌతాము. అలవాటు చేసుకొన్న వాడికి ఎదుటివారి హృదయం నిముషంలో అవగతం అవుతుంది. ఈ సన్యాసులు ఆ విద్యలో పరమ ప్రవీణులు. నన్ను గంగలోపడి నా శవంతలతో ప్రాణీక ఈతడు నన్ను రక్షించడ మేమిటి?

ఇంతలో స్వామి లోపలనుంచి మా వద్దకు వచ్చారు. మేమంతా లేచి నుంచున్నాము. స్వామిజీ మోము అంత అందమైనది కాదు. కాని ఆ మోములో ప్రసరించే అద్భుతమైన కాంతులు, నేను వర్ణించలేను. అవి ఆ గదంతా వెలిగించినట్లే నాకు తోచింది. ఆ కనుబొమల పొడుగు, దబ్బపండు చాయ, ముప్ఫయి ఏళ్ళ పైన ఉండవచ్చును. నాకు మాత్రం ఆయన ఇరవై ఏళ్ళ యువకునిలా కనుపించారు. మమ్మెల్లందరినీ కూర్చుండ నియమించి, స్వామిజీ చిరునవ్వుతో నావైపు చూచి 'బాబా! నా ఈడు ఎంతని నీ ఉద్దేశం?' అన్నారు.

నే నాశ్చర్యంతో 'చిత్రం! చిత్రం! ముప్ఫయి ఉండవచ్చును' అన్నాను.

'నా కిప్పుడు ఏభై ఆరేళ్ళు! నీవంత ఆశ్చర్య పడనక్కరలేదు. మా గురువుగారికి తొంబది ఏళ్ళున్నాయి. ఆయన నా కన్న చిన్నవారుగా కనబడుతారు. నీ హృదయంలో అనుమానాలు పూర్తిగా వదలలేదు. వదిలితే నువ్వు అందరితోపాటే అవుతావు. మూర్తీ! నీపేరు నాకు మంత్రశక్తివల్ల తెలియలేదులే...మీవాళ్ళే చెప్పారు. నీభార్య పోయింది. నీభార్యను నువ్వు అతి గాఢంగా ప్రేమించావు. దాంతో నువ్వు ధైర్యములేక పసిగత్తె మోటారు కారు వయ్యావు. ఆకారు చివరకు గంగలో ఉరికింది. నువ్వు పట్టే భ్రమ వల్లనే గంగలో ఉరికావని నాకు తెలుసును బాబా! నేను నీకో వైద్యము చెబుతాను. నువ్వు నాతో కైలాసయాత్రకు రా! మీ అమ్మగారు, ఈ సుబ్రహ్మణ్యం మీ మేనమామల ఊరు వెడతారు.'

మా అమ్మ భయంతో చేతులు జోడించి, 'స్వామీ మా అబ్బాయిని నేనెలా వదిలి ఉండగలను?' అన్నది.

'అమ్మా! భయపడకండి. నన్ను నమ్మండి. ఆరు నెలల్లో మీ అబ్బాయి తిరిగి మీ ఇంటికి వస్తాడు. ఈలోగా మీకో చిన్నమంత్రం ఉపదేశిస్తాను. అది మీరు పునశ్చరణ చేసుకుంటూ ఉండండి.'

మా అమ్మ స్వామివైపు చూచింది. ఆయన మోము, పాదాలు రెండు సార్లు తిలకించింది. 'తమ ఆజ్ఞకు నేను బద్ధురాలను' అన్నది.

నా కిదంతా ఆశ్చర్యంగా ఉంది. నేను కైలాసమూ రాను, గియలాసమూ రాను అనడానికి సిద్ధంగా ఉన్నాను. స్వామిజీ నావైపుచూచి, 'బాబా! నువ్వు నాతో కైలాసపర్వత దర్శనానికి రా! అక్కడ అందమైన ఆడపిల్ల లెవరూ లేరు. నువ్వు భక్తితో ప్రార్థనలు చేయానక్కరలేదు. నీకు దైవము వద్దు. నేను 'దైవాన్ని నమ్ము' అని నీతో ఒక్కమాటూ అనను. ఆమాట నీకు ఇస్తాను. కాని క్షతమైన నీ హృదయానికి శాంతి ఆ ప్రయాణంలో లభించి తీరుతుంది. నీ మనస్సులో ఉన్న అనుమానాలు ఆ నిర్మల నిశ్చల ప్రదేశాలలో నివృత్తి అవుతాయి. ఆ ప్రదేశాల అందమే నీకు భోజనం అవుతుంది. ఆ ప్రాంతాలనుండి మనం తిరిగివచ్చిన తర్వాత నీఇష్టం వచ్చినట్లు నువ్వు సంచరించు. నా అభ్యంతరం లేదు. నేను, నిన్నేరకమైన వాగ్దానమూ ఇమ్మని కోరను' అని అత్యంత గంభీరంగా పలికినారు. నే నవశుడనై, 'తప్పక వస్తానండీ' అన్నాను.

విష్కంభము

హేమసుందరి త్యాగతికథ ఇంతవరకు చదివేటప్పటికి తెల్లవారగట్ల నాలుగున్నర అయినది. ఎంత విచిత్ర సంఘటన! త్యాగతి ఆలా అయినాడా? తనబావ శ్రీనాథమూర్తేనా ఈ త్యాగతి? ఎన్ని బాధలు తెచ్చిపెట్టుకున్నాడు! అతని గర్హించాలా, లేక అనుక్రోశించాలా? ఆమె ఆ పుస్తకాన్ని పక్క సోఫా మీద పెట్టింది.

సుశీల విషయంలో ఆతను పప్పులో కాలువేశాడు! కాని అతడేమి చేయగలడు? కాశ్మీరంలో, లాహోరులో, సుక్కూరులో ఆతని పోకడలు అసహ్యంగా, జుగుప్సాకరంగా ఉండలేదా?

స్త్రీ అంతచులకనా! స్త్రీ అంటే అంత పసుభావమా? కాని ఈగ్రంథం ఇంత బట్టబయలుగా త్యాగతి రాయడంలో ఉండే పరమార్థమేమిటి? ఈ గ్రంథం అచ్చువేస్తాడా?

ఆ గ్రంథాన్ని మళ్ళీ తీసింది. మొదటి పేజీ చదివింది. 'ఈ నా తుపాను హేమకుసుమ దేవికోసం మాత్రమే! ఆమె నేను ఎవరినో తెలియక నన్నుగురించి అనేక ఊహలు ఊహించుకొంటున్నది. ఇంక నేను రహస్య వ్యాజాన అసత్యదోషాన్ని ఆచరిస్తూ ఉండలేను. నేను చేసినపని గురువు ఆదేశం మీదనే! 'నీకు ఉచితమని తోచిన మరసటి క్షణంలో నీ రహస్యం నీవాళ్ళకు చెప్పు' అని గురువుగారన్నారు. అయినా ఆకాల పరిమితిని కూడా నేను కావాలని దాటబుచ్చాను.

'హేమసుందరితో స్నేహం వాంఛించాను. నాలో బయలుదేరిన సమస్యను నేను విడదీయలేక పోయాను. ఆ కారణంచేత నాగురువు ఆజ్ఞ ప్రకారం కొన్ని నెలల క్రిందటనే హేమకు నా విషయం యావత్తు పూర్తిగా చెప్పుదామని ప్రయత్నం చేశాను.

'కాని ఆలా చేయలేకపోయాను. ప్రచ్ఛన్నంగా ఉండి మాయవేషం వేసిన దోషం నన్ను పూర్తిగా అలుముకొన్నది. ఆ దోషానికి నేనే బాధ్యుణ్ణి.

'అయితే హేమా! నాకథ చివరవరకూ చదువు. అప్పుడు నన్ను క్షమించు. అంతే నేను కోరేది.'

తనకోసమేనా, త్యాగతి ఈకథ వ్రాసింది? ఆతని ఉద్దేశం?

హేమ ఆలా ఆలోచనతో కూర్చుండిపోయినది. త్యాగతి అంటే ఏవేవో స్వప్నసౌధాలు కట్టడం ప్రారంభించింది తాను. ఆతడంటే ఏవేవో విచిత్ర భావాలు తనకు కలగడం ప్రారంభించాయి అతన్ని తాను...ప్రేమిస్తున్నానా అనుకుంది. ఆతడంటే తనకున్న గౌరవం అప్రతిమానమైన స్థితికి వచ్చింది.

ఆతడు తనబావ శ్రీనాథమూర్తేనని తెలియగానే హేమసుందరి అత్యంతాశ్చర్యంలో మునిగిపోయింది. ఆతని కథ తెలుస్తున్నకొలదీ ఆమెలో ఏవేవో విచిత్ర భావాలు కలిగి అణగిపోతున్నవి. ఆతని ఆ జీవితానికి ఈనాటి త్యాగ

తికీ ఏమి సంబంధం ఉంది? లోకేశ్వరి మంచంమీద లేచి కూర్చున్నది. 'హేమా! ఎంత సేపయింది నువ్వు లేచి?'

'చాలా సేపయింది. కథలపుస్తకం చదవడం ప్రారంభించాను.'

'కళ్ళు విప్పగానే నిన్ను చూడాలనే అనుకున్నాను. నాకు మాత్రం కత్తినిద్ర పట్టింది. ఇంకా ఒళ్ళు నలతగానే. కాని నిద్రరాలా. నువ్వు పుస్తకం పూర్తికాగానే చెప్పరాదా కథను?'

ఈ ముక్కలంటూనే లోకేశ్వరి ప్రక్కమీద వాలిపోయింది. పడుకున్న పది నిముషాల్లో లోకేశ్వరి నిద్రపోయిందని హేమ అనుకుంది. కాని లోకేశ్వరికి నిదురపట్టలేదు. ఆమె అతిగాఢమైన నిద్రలో మునిగిపోయినట్లు నటించడం ప్రారంభించింది.

హేమసుందరి త్యాగతికథ మళ్ళీ తీసింది. మళ్ళీ సోఫామీదనుంచి లేచి వెళ్ళి కూజాలో నీళ్లు తాగివచ్చి, చదవడం ప్రారంభించింది.

స్వామిజీ బోధనలు వింటూ మా అమ్మ హరిద్వారంలో నాలుగురోజులు ఉంది. నేను కైలాస ప్రయాణానికి వలసిన సన్నాహాలన్నీ స్వామిజీ సలహా ప్రకారం చేయడం ప్రారంభించాను.

వేడికి ఉన్ని బట్టలు కుట్టించుకున్నాను. మంచి మేకులతో జోళ్ళు కొనుక్కున్నాను. దారిలో భోజనానికి వలసిన సామగ్రి సేకరించాను. మాతో వచ్చేందుకు ఒక లేప్చాను మాట్లాడి కొన్నాను. హృషీకేశం వెళ్ళగానే అక్కడ మా సామాను మోసుకుపోవడానికి కూలీలను పోనీగుర్రాల్ని ఏర్పాటుచేసుకున్నాను. నగారల్లో, చెప్పులు, ఉన్నికోట్లు దిట్టంగా సేకరించాను. ఒక డబ్బా కిరసనాయలు, ప్రైమస్ స్టవ్‌నూ కొన్నాను.

నా యాత్రా సంరంభం చూస్తూ స్వామీజీ నవ్వుకుంటూ ఉండేవారు. ఢిల్లీకి వ్రాసి ఒక చిన్నడేరా ఖరీదుకు తెప్పించుకున్నాను. ఆడేరాకు రెండు గుర్రాలు అదనంగా మాట్లాడాలట. ఒకచిన్న మహారాజుకైన ఖర్చు అయినది. నా సరంజాము పూర్తికాగానే మేమంతా హృషికేశ్ సాగం వెళ్ళాము.

మా తల్లికూడా నాతో ప్రయాణమయితే స్వామిజీ వద్దన్నారు. అందుకు చాలా కారణాలున్నా యన్నారు. మా అమ్మ స్వామిజీ ఉపదేశ ప్రకారం హృషికేశ యాత్ర పూర్తి చేసుకుని గయ, కలకత్తా, పూరీలమీదుగా భట్టిప్రోలు వెళ్ళడానికి నిశ్చయం చేసుకున్నది. మా అమ్మ నన్ను తనగదిలోకి రమ్మని 'నాన్నా! నాకు నువ్వు నమస్కారంచేసి చాలా రోజులయిందిరా. ఒక్కసారి నాకు నమస్కారం చేయరా!' అన్నది.

మా అమ్మగారి ప్రేమ పొంగిపోయి, నన్ను ముంచెత్తింది. కరిగిపోయిన హృదయంతో అప్రయత్నంగా, నేల సాగిలబడి, ఆమె పాదాలు రెండూ స్పృశించాను. 'దీర్ఘాయురస్తు బహుసంతాన ప్రాప్తిరస్తు. నాన్నా! నువ్వు తిరిగి వచ్చేవరకు నాపంచప్రాణాలు నీతోనే ఉంటవి. ముందు సంవత్సరం మనమిద్దరం వేసవికాలంలో మళ్ళా హిమాలయ యాత్రలు చేద్దాము. ఇప్పుడు నేను జగన్నాథం మీదుగా భట్టిప్రోలు వెళ్ళి, అక్కడ నీకోసం ఎదురుచూస్తూం

టాను' అంటూ కన్నీళ్ళు తిరుగుతుండగా కళ్ళు మూసుకొని ఆశీర్వచన హస్తం చూపి నిల్చుంది. పిమ్మట నాతల, హృదయం, భుజాలు, మోము తడిమి, పెదవులు కదుపుతూ నిశ్శబ్దంగా ఆశీర్వదిస్తూ 'నాన్నా వెళ్ళి సర్దుకో' అన్నది.

నా ప్రయాణం ఏదో క్రొత్త లోకంలోవలె పదివేల అడుగుల ఎత్తున ఉంటుంది. పదిహేను వేలు, ఇరవై వేల అడుగులదాకా ఎత్తు పెరుగుతూ ఉంటుంది. హిమాలయాలను తలచుకొంటూ, మా అమ్మను తలచుకొంటూ గంగ ఒడ్డుకు వెళ్ళిపోతున్నాను. గంగామాయీ, మా అమ్మా ఒకటిగా నాకు తోచారు. నా హృదయ కలశం ఏవో వింతభావాలతో నిండిపోయింది. ఏవో తెలియరాని వేదనలు, అర్థంకాని కాంక్షలూ, తెరచాటున ఉన్న మాధుర్యాలూ, నా జీవితాన్ని మూలమంటా కదిల్చివేస్తూ ముందుకు వచ్చినట్లయినది.

ఎవరిబాధలు ఎవరికి తెలుస్తాయి? ఆవేదనలు కాని, ఆనందాలు కాని వ్యక్తి సంబంధమైన గోప్యాలు.

నేను ఈ ప్రపంచంలో ఒక్కణ్ణే అయిపోయాను. దుఃఖం కానీ, సంతోషం కానీ, ఆవేదనకానీ అవి ఎవనిలో ఉద్భవించాయో వానికే తెలియకుండా ఉంటాయి కాబోలు. అవి వ్యక్తం చేసుకున్న కవీ, చిత్రకారుడూ, ప్రతి సహృదయుని హృదయంలోనూ ప్రతిధ్వనిస్తారు. ఇదే కాబోలు వ్యక్తిగత సృష్టిలోని విశ్వత్వము.

ఆ ఆలోచనలో నాకు కృష్ణశాస్త్రి ఆవేదన అర్థమైంది. ఆ మహాకవి మధురమైన ఆవేదనఅంతా, అందుకోలేని సౌందర్యంకోసం, ఆనందంకోసమే కదా! మహాకవీ నువ్వూ నావలెనే వేదనపడ్డావా?

మనుష్యుడు కోరే ఆ సౌందర్యం ఏమిటో? అది స్త్రీస్వరూపంగా ఎక్కువ సన్నిహితం కావచ్చును. అంతకు తక్కువ, ప్రకృతి సౌందర్యం కావచ్చును. వీటికి కొంచెం తక్కువగా మానవజీవిత సౌందర్యం రావచ్చును. కాని వీటి అన్నిటికి మించిన దేనికోసమో మనలో ఈ ఆవేదన సర్వకాలమూ ఉంటుంది. ఆ ఆవేదన మన బ్రతుకుకు సన్నిహితంగానూ, అతీతంగానూకూడా ఉంటుంది.

ఈ ఆవేదననే విశ్వనాథ సత్యనారాయణ కవిసామ్రాట్టు శ్రీకృష్ణ నిర్వేదంగా పాడారు. ఈ ఆవేదన రసస్వరూపం తాల్చబోయే దోరపండువంటి భావం. పండగానే కావ్యం అవుతుంది. ఏవో నా భావాలు నా తల త్రిప్పి వేసినవి. ఎదుట కేదారగౌళ పాడుకొంటూ గంగానది ప్రవహిస్తూంది.

గంగానదీ! నీలో ఉన్న ఆవేదన ఏమిటి అని ప్రశ్నించాను. అలా సంతతజన్మయై, సంతత వేగవతియై, సంతత జీవితయై, సంతత మరణయై, ఏదో మహాభావము సర్వవిశ్వానికి ప్రసరింపచేస్తూ ఉంది.

"గంగానదీ! నీ రహస్యము నేను నీ దారిపొడుగునా ప్రయాణించి, నీ పుట్టుపూర్వోత్తరాలు గ్రహించి నాలో నీ ఝురీవేగరాగిణీ స్వరాలాపన శ్రుతిని లయింపచేసుకుంటానమ్మా! నువ్వూ, మా అమ్మే నా ప్రపంచం. నా కింకేమీ అక్కరలేదు. ఈ స్వామిజీ నా చేయి పట్టుకుని నీ మాతృహృదయాకాశ

యానం చేయిస్తాడు, నీ ప్రవాహరహస్య గాథను అవగతం చేస్తాను' అని అస్పష్టవాక్కులతో అనుకున్నాను.

"నీవు పుట్టెదవోయి !
నీవు నడచెదవోయి !
నీలోన ఝరులుగా
నీలోన వరదలై
నేనె ప్రవహింతు నోయీ !" అని గంగ పాడినట్లయింది.

32

హరిద్వారం చేరుకున్నాము. మా అమ్మగారు 'కాశీలో, ప్రయాగలో, బృందావనంలో, గోవర్ధనంలో, హస్తినాపురంలో, లక్నోలో, అయోధ్యలో మనుష్యుల సంపర్కం ఎక్కువ. కాని హరిద్వారం వచ్చేసరికి దేవతా సంపర్కం కలుగుతున్నది' అన్నది.

హరిద్వారానికి పూర్వపుపేరు మాయావతి. మాయావతి పట్టణ శిథిలాలు ఇప్పటికీ చూస్తే హరిద్వారానికి, సంబంధించే కనబడుతున్నవి. పట్టణంలో కొంతభాగాన్ని మాయాపురి అనే పిలుస్తారు.

హరిద్వారంలో గంగానది అందమే వేరు. గంగానదిలో మాతృభావం పొంగిపోతూ ఉంటుంది. యమునలో ప్రియురాలిభావం పరవశత్వం కలిగిస్తుంది. గంగ జ్ఞానస్వరూపిణి, యమున ప్రేమ స్వరూపిణి. అంతర్వాహినియైన సరస్వతి విజ్ఞానరూపిణి.

'పూర్ణగంగామాయి తేజోరూపిణియై, ప్రాపంచిక పథాల విహరించడానికి అవతరించిన మోక్షదేవి' అన్నారు మా స్వామిజీ.

హరిద్వారంలో హిందువులు కానివారు ఆస్తి సంపాదించకూడదు. ఒక్క మసీదుగాని, చర్చిగాని హరిద్వారంలో లేవు. హరిద్వార పట్టణ పరిహద్దులలో మాంసము తినరాదు. చేపల పట్టరాదు, పక్షుల హింసింపకూడదు. సారాయి మొదలైన వస్తుపదార్థాలు పట్టణంలోకి రారాదు. ఈ నిబంధనలన్నీ ఇతర పుణ్యస్థలాల్లో లేవు. నేను సిగరెట్లు పట్నంబైటనే కొనుక్కొన్నాను. ఇచట బ్రహ్మచర్యాశ్రమాలు ఎన్నో ఉన్నాయి. ఇక్కడనుండి యాత్రికులైన స్త్రీ పురుషులు కామ సంపర్కం వదలివేస్తారు. హిమాలయవాసులకే అది ఆరోగ్యకరమటగాని, ప్రయాణీకులకు రోగకారణ మౌతుందట. వేదాధ్యయనం ప్రతిచోటా వినబడుతూ ఉంటుంది. ఇక్కడ ఉచ్చారణవేరు. మన ఆంధ్రుల ఉచ్చారణమే స్పష్టంగా, సలక్షణంగా ఉంటుంది. వానప్రస్థాశ్రమాలు, గురుకులాలు, ఆయుర్వేద కళాశాలలు, ఎన్నో ఉన్నవి.

మేము మదరాసీ ధర్మశాలలో మకాం పెట్టాము. మా సుబ్బులుకు ఈ పట్టణం కన్నుల వైకుంఠంగా ఉంది. వాడి ఆనందం వర్ణనాతీతం. గంగాద్వార దేవాలయం ఉండేదని హుయన్‌త్సాంగు వ్రాశాడు. ఆ దేవాలయం ఇప్పటికీ అక్కడ ఉన్నది. గంగాద్వారం తర్వాత ప్రసిద్ధికెక్కిన స్థలం బ్రహ్మ

కుండం. ఇక్కడ గంగానదిలోంచి పాయలలో అస్థులు కలుపుతారు. బ్రహ్మ ఇక్కడ తపస్సు చేశాడు. శ్వేతాంగుడను రాజు ఉన్నప్పుడు అతనిభార్య అతన్ని ఇక్కడకు తీసుకొచ్చి స్నానం చేయించగానే, అతడు శాపంపోయి అందమైన రాజకుమారు డయ్యాడట. ఈ కథ నిజమై ఉండాలంటాడు మా వెఱ్ఱిసుబ్బులు. తల్లి కుమార్తె ఒకళ్ళ నొకళ్లు కామించుకోగానే కుష్ఠురోగు లయ్యారట. అప్పుడు బుద్ధివచ్చి దేశాలు తిరిగితిరిగి ఈ బ్రహ్మకుండంలో స్నానం చేసేసరికి, వారి పాపాలు క్షయమై యథారూపాలు పొందారుట.

గంగానది ఇక్కడ రెండు పాయలౌతుంది; ఆ చీలికలను ధారలంటారు. చండీధార చండీ పర్వతం పక్కనే దక్షిణంగా ప్రవహిస్తుంది. రెండవధార శివాలిక్ పర్వతం ప్రక్కగా వచ్చి, హరిద్వారం, మాయాపురం, కనఖలపట్నం పవిత్రంచేసి, చండీధారలో కలుస్తుంది. ఈ ఉత్తరధార శివాలిక పర్వతాన్ని స్పృశించేచోట బ్రహ్మకుండం ఉంది. బ్రహ్మకుండం దిగువగా గంగాద్వారా లయం, హరిచరణఘట్టం ఉన్నాయి. గంగ విష్ణుపాదజ అనే భావానికి చిహ్న మీ హరిచరణ ఘట్టం. భారతదేశంలోని సంస్థానాధిపతులు, ఈ రోజులలో క్షేత్రాలన్నిటా స్నానపు గదులు మొదలైన అనుకూలా లెన్నో చేశారు.

బ్రహ్మకుండానికి దక్షిణంగా గోఘట్ట తీర్థముంది. గోహత్యాపాతకం పోతుందట. దత్తాత్రేయమహర్షి ఇక్కడే తపస్సు చేశాడుట. ఆ తర్వాత కుశావర్తముంది. తర్వాత విష్ణుతీర్థము. తర్వాత బిల్వపర్వము. ఇంతటితో శివాలిక్ పర్వతం ఆఖరు. అక్కడ బిల్వకేశ్వరుడు వెలసి ఉన్నాడు. మాయాపురం దగ్గర గణేశతీర్థము, నారాయణశిల తీర్థము ఉన్నాయి. చండీధార పక్కనున్న చండీపర్వతం మీద చండీదేవాలయం ఉంది. పర్వతపాదం కడ గౌరీశంకర దేవాలయం ఉంది. అక్కడే ఇల్లేశ్వర దేవాలయం ఉంది. హరిద్వారానికి ఎదురుగా ఈ చండీపర్వతముంది.

మా సుబ్బులు నన్ని తీర్థాలన్నీ తిప్పాడు. మా అమ్మగారు అన్ని దుఃఖాలు మరిచిపోయి, నేను కైలాసంనుంచి తిరిగి వచ్చేవరకూ ఇక్కడే ఉందా మనుకొన్నది. కాని స్వామిజీ ఆవిడ హరిద్వారంలో ఉన్నంతకాలం ఉండి, భట్టిప్రోలుమాత్రం వెళ్ళాలని ఆదేశం ఇచ్చారు.

స్వామిజీని కలుసుకొన్న పదవరోజున మేమంతా భీమగోడాతీర్థానికి వెళ్ళాము.

ఇదే మా కైలాసయాత్రా ప్రారంభం. మా అమ్మగారూ, సుబ్బులూ హృషీకేశం వరకూ వస్తారు. అక్కడ మేమంతా మూడురోజు లుంటాము. ఆ తర్వాత హిమాలయం ఎక్కుతాము. ఇది మా ప్రయాణం ఏర్పాట్లు.

మా యాత్ర సాగిన తర్వాతకూడా మా అమ్మగారూ, సుబ్బులూ కొన్ని రోజులు హృషీకేశంలో మకాంచేసి, హరిద్వారం వెళ్ళి అక్కడ ఇంకా కొన్ని రోజులుండి, ఇంటికి వెడతారు.

మొదట సప్తస్రోత తీర్థము వెళ్ళాలి. హరిద్వారానికి మూడుమైళ్ళు తూర్పుగా వెళ్ళాలి. ఇక్కడ గంగానది ఏడుపాయలుగా చీలింది. సప్త

స్రోతంలో ఏకాంతవాసంచేసే ఋషికుటీరాలు చాలా ఉన్నాయి. ఇక్కడ్నుంచి కనఖల తీర్థం హరిద్వారానికి దక్షిణంగా వెళ్ళాము. కాళిదాసు తన మేఘసందేశంలో ఈ నగరాన్ని అందంగా వర్ణించాడు. ఈ కనఖలక్షేత్రం దగ్గర పతితపావనేశ్వర, తపేశ్వర, తిలభాండేశ్వర మహాదేవాలయాలు ఉన్నాయి. ఇక్కడే సతీకుండం ఉన్నది. సతి ఇక్కడ దక్షయజ్ఞశాలలో ప్రాణాపహరణం చేసింది. పక్కనే దక్షేశ్వరాలయమూ ఉన్నది.

ఇవన్నీ మాచుకొని భీమగోడాకు పోయాము. అక్కడ స్నానంచేసి హరిద్వారం వచ్చి రైలెక్కి పదిహేనుమైళ్ళ దూరంలో ఉన్న హృషీకేశం చేరుకున్నాము.

34

హృషీకేశం ఎంతో విచిత్రమైన పట్టణం. అక్కడ శ్రీరామ మందిరమూ, భరతాలయాలను దర్శించాము.

మా స్వామిజీ మాకోసం చేసిన సదుపాయాలు అన్నీ ఇన్నీ కావు.

ఎవరీ స్వామీజీ? వీరు పూర్వాశ్రమంలో, నెల్లూరుజిల్లా కొవలిపుర వాస్తులు. వారింటి పేరు ధనికొండవారు. వారి పూర్వాశ్రమం పేరు నారాయణరావుగారు. ఎమ్.ఏ. బి. యల్. పరీక్షలో కృతార్థుడై, నెల్లూరులో న్యాయవాదిపని చేస్తూ, 1919 లో భార్య, ఇద్దరు కుమార్తెలూ, తండ్రీ ఇన్ఫ్లుఎంజా జబ్బువల్ల మరణిస్తే, జీవితాన్ని రోసి, హిమాలయాలకు వచ్చి, బదరీ, కేదార, గంగోత్రి, గోముఖి, యమునోత్రి, సత్పథాథి యాత్రలుచేసి హృషీకేశంలో అఖిలానంద భారతీ స్వాములవారి శిష్యులై, ఆశ్రమం తీసుకొన్నారు.

నారాయణరావుగా ఉన్నంతకాలం తన కుటుంబం, సంపాదన ఇవితప్ప ఇంకేమీ ఎరగరు. ఆశ్రమం తీసుకొన్న తర్వాత, సర్వకాలం తపస్సు, పఠనం ఇవి ఆయన పనులు.

వీరి గురువులు స్వామీజీకి కైలాసానంద భారతి యని నామకరణం చేశారు. వీరు ఆశ్రమం పుచ్చుకొని ముందు కైలాసపర్వత సందర్శనమూ, మూడుసారులు ఆ మహాపర్వతానికి ప్రదక్షిణమూ చేసి వచ్చారట. ప్రతి సంవత్సరమో, లేకపోతే రెండేళ్ళకొక పర్యాయమో, కైలాసానందులు, కైలాసయాత్రచేసి వస్తూ ఉంటారు. ఒక్కొక్కప్పుడు ఒక ఏడాదంతా కైలాసపర్వతం దగ్గరఉన్న బౌద్ధాశ్రమాలలో నివసిస్తూ తపస్సు చేసుకుంటూ ఉంటారు.

కైలాసానందులు సాంగవేదులయ్యారు. ప్రస్థానత్రయం కంఠోపాఠం చేశారు. భాష్యత్రయం గిరిగ్రాహంగా వచ్చును. పాతంజలి మొదలైన యోగ గ్రంథాలు క్షుణ్ణంగా వచ్చును. వారి తపస్సువల్లనో ఏమో వారికి ఏక సంత గ్రాహిత్వం అతి సులభంగా అబ్బింది. షడ్దర్శనాలు, మతేతర దర్శనాలు పూర్తిగా వచ్చును. రామకృష్ణ మఠం వారి గ్రంథాలు, రామతీర్థుల గ్రంథాలు, సత్సంఘ గ్రంథాలు, శిక్కుమతస్థుల గురుగ్రంథ సాహెబ్జీ ఉప

[illegible] కాలం చదువుతూ [illegible] క్రమం ఏర్పాటుచేశారు. [illegible] చేస్తున్నారు. త్రివిష్ట [illegible] సన్యాసులు వీరి ఆశ్రమా [illegible] అంతా ఉన్నారు. [illegible] కోసం [illegible] శిష్యులు. వీరు సన్యా [illegible] మహారాజులు, [illegible] అహింసావాదులు. [illegible] గుసాయిలు వీరా [illegible] ఆచరించారు.

[illegible] మా స్వామి [illegible]. వాపక అవసరం లేకుండా [illegible] వారి ఉపదేశాలల్లో. వీరి [illegible] చాలా [illegible] లలో అనేకులు మాతో [illegible] అన్ని విషయాలు [illegible] కనపడలేకపోయాను. ఎప్పుడూ [illegible]

స్వామికి మంచి గాయకులు. [illegible] తీపి మందరం [illegible] జనాలు లేని కాలాల్లో, [illegible] రాత్రిళ్లు ఎప్పుడూ [illegible] ఉంటారు.

హృషీకేశంనుంచి దేవప్రయాగ [illegible]. మోటారు బస్సుపై పది [illegible], మా స్వామీజీ, నేనూ ఒక రాజపుత్ర జమీందారుడూ, [illegible]. ఒక జట్టుగ హిమాలయ యాత్ర [illegible].

ఇంతవరకు స్వామి నాకేమీ [illegible] లేదు. నేను [illegible] మా అమ్మగారి దగ్గరా, మా సుబ్బులు [illegible] చేరాము. మా అమ్మగారు [illegible] ఉత్సాహంతో [illegible] ఉండే సంతోషంతో 'సుఖంగా వెళ్ళి, కైలాసేశ్వరుని [illegible] తిరిగిరా నాన్నా' అని ఆశీర్వదించింది.

ప్రయాగ అంటే నదీ సంగమక్షేత్రం. [illegible] మనుష్యప్రయాగ, [illegible] భాగీరథీ సంగమం దేవప్రయాగ. [illegible] నంద, రుద్ర, విష్ణుప్రయాగ [illegible]. అసలు గంగానది భాగీరథి. భగీరథుడు గంగోత్రి కనిపెట్టినాడు. [illegible] భాగీరథి అని పేరువచ్చింది. [illegible] ప్రయాగలన్నీ అలకనందానదికే ఉన్నాయి. భాగీరథిలో చాలా నదులు కలుస్తున్నా వాటికి ప్రయాగలనే [illegible] లేవు. అలకనందలో, మందాకిని నదికలిసే చోటు రుద్రప్రయాగ. అలకనందలో పిండారీ గంగ కలిసేచోటు కర్ణప్రయాగ; నందప్రయాగలో నందాకిని అలకనందలో సంగమించే పుణ్యస్థలం. విష్ణుప్రయాగలో విష్ణుపాదజ అయిన విష్ణుగంగ లేక ధౌలిగంగ అలకనందలో కలుస్తుంది.

మందాకిని ఆకాశగంగ. కేదారనాథ్ క్షేత్రంవద్ద ఈనది పుట్టిన స్థలము. అలకనంద అలకాపురంవద్ద [illegible] వర్ణించలేని హిమాలయాల శృంగస్థలము. బదరీనారాయణ్‌కి ఎగువగా [illegible] పదమూడు మైళ్ళ దూరంలో ఈ అలకాపురి ఉన్నది. ఒకప్పుడు యక్షజాతి మనుష్యులు (ఈ నాడూ [illegible]) [illegible] జాతివారు, టిబెట్టుజాతికి చుట్టాలు, అక్కడ ఉండేవారట. హిమాలయాలలో ఎప్పుడూ సంభవించే హిమపాతాలవల్ల అదృశ్యం అయిపోయిందని నా ఉద్దేశం.

కాళిదాసుని మేఘసందేశంలో కూడా ఇక్కడిదే వస్తుంది. ఇక్కడి నుంచే కైలాస పర్వతానికి దారి ఉంది.

35

హృషీకేశంగాని, ఆ తర్వాత మా ప్రయాణంలో మకాములుగాని నన్ను కప్పిన మంచు తెరలను చీల్చలేక పోయాయి. నా గుర్తాన్ని నేను ఎక్కడ దలచుకోలేదు. కూడా ఉండడం మంచిదని ఎంచాను.

మునికిరేతి, లక్ష్మణఝూలా, గరుడచట్టి, ఫూల్‌వాడీ, గులాబ్‌చట్టీ, నయీమోహన్, బహాదూర్‌జా, [illegible], కండుచట్టీ, బందర్‌ఫేల్, మహాదేవ్, సెమాల్‌చట్టి, కండీచట్టి, వ్యాస్‌ఘాట్, ఉంగాసు ప్రదేశాలన్నీ మోటారు బస్సుమీద వెళుతూ చూశాను. నడచి ప్రయాణం చేసిన రోజుల్లో, ఈ మజిలీలన్నీ మకాములు చేసుకుంటూ, నెమ్మదిగా చేరేవారు.

మా జట్టులోని వారికి ఈ ప్రదేశాలన్నీ చూపిస్తే 'ఉహూ' అంటూ చూచారేగాని, నా మానస ఫలకంలోని ఇవేవీ చిత్రితం కాలేదు.

దేవప్రయాగలో ఒకరోజు ఆగి, అక్కడ మా కూలీలనూ, గుర్రాలనీ కలుసుకొని మర్నాడు తెల్లవారగట్ల లేచి విశాలబదరీనాథ్‌కీ జైయ్, కైలాసేశ్వర్ స్వామిజీకి జై అని మా ప్రయాణం సాగించాము.

తెల్లవార గట్లకే వెలుగు బాగావచ్చింది. చలి లేనేలేదు. కొద్ది కొద్ది దూరాలే ప్రయాణం సాగించవలసి ఉన్నది. టీని కాచి త్రాగుతుంటిమి. ఒక సన్యాసి వంట బాగా తెలిసి నాయన మా కందరకూ వంటచేస్తున్నాడు. ఆ రాజపుత్రజమీందారు జట్టును వాడకుండే మహారాజ్ ఉన్నారు.

మేము లక్ష్మణఝూలా వంతెన దాటకుండానే గంగానది పడమటి ఒడ్డునే మోటారుమీద వచ్చాము. నాకై అయిదువేల రూపాయిలు మాత్రం ఉంచు కొన్నాను. తక్కిన రూపాయలు హరిద్వారంలో బ్యాంకులోవేసి తెనాలికి మా అమ్మగారిపేర హుండీ ఇచ్చాను. ఆ అయిదువేలలో మూడువేల రూపాయిలు నా పేర బ్యాంకీలో వేసుకోమని స్వామిజీ సలహా ఇచ్చారు. కైలాసం వెళ్ళే దారిలోనూ, నేపాలులోనూ బ్రిటిషు ఇండియారూపాయలకు బాగా చలామణీ ఉంది. నేపాలులో నేపాలు ప్రభుత్వం బ్యాంకులో మన నోట్లకు మారకపు మార్చుకోవచ్చునట. టిబెట్టులోమాత్రం మనసొమ్ముకే ఎక్కువ విలువట.

నాతో ఉన్న రెండువేలరూపాయలకు, వేయి రూపాయిలు వెండి నాణే లుగా ఉంచి, ఆ రూపాయలు ఒక ట్రంకుపెట్టి ట్రంకుకు దిట్టమైన అగ్రా నాగాలు చేశాను. తక్కిన వేయిరూపాయిలలో, 20 రూపాయలు కానుల క్రింద మార్చి ఉంచాను. నూరురూపాయలనోట్లు అయిదు ఉంచుకొన్నాను. వెండి చిల్లరగా ఏభై రూపాయలు ఉంచుకొన్నాను. తక్కిన నాల్గువందల ముఫై రూపాయిలు కూలీలకు కూలి ఏజంసీ వారికిచ్చాను. ఈ అయిదువేలు కాక మందులకని, భోజన సామగ్రుల కని, పెద్ద గుడారానికని, స్టవుకని, [illegible] కని, కిరసనాయిలుకని, గూడు చలికోట్లకు, రగ్గులకు, బనీనులకు, చేతితొడుగులకు, విద్యుత్ బాటరీలు రెండింటికి సూదులకు, దారానికి, ప్లాసుగాజు పూసలకు, తళుకు నగలకు వెండినగలు చిన్నచిన్న వానికి రెండు వేల రూపాయలు ఖర్చుచేశాను. ఇందులో కొన్ని స్వామీజీ కొనమన్నవి, తక్కినవి నా ఆలోచన. నేను కొన్న మందులతో ఓ చిన్న ఆస్పత్రి పెట్ట వచ్చును.

హేమా, ఇవన్నీ ఎందుకు ఇంత విపులంగా రాస్తున్నానో విను. నాలోఉన్న ఏదో తీవ్రావేదన, గాఢాందోళనము అణచుకోడానికే ఇవన్నీ కొన్నాను. మందులజాబితా ఇస్తే మరీ నవ్వుకుంటావు. ఇవి కొనేటప్పుడు నా తెలివితేటలు చూపించాలనే అహంకారం కూడా ఉంది. లేకపోతే రక రకాల ఇంజెక్షన్లు మూడువిధాలైన ఇంజెక్షన్ గొట్టాల పెట్టెలూ, ఆ గొట్టాలకు తగిన అరడజను సూదులు కొనడం ఏమిటి?

మాత్రలు, అరిష్టాలు, ఆసవాలు, లేహ్యాలు, తైలాలు – ఒకటేమిటి! ఒక చిన్న ఆంగ్లవైద్యశాల నాతో వచ్చింది.

ఈలా ఏమహారాజూ ప్రయాణం చేయరని మా స్వామిజీ అంటూ నవ్వు కొనేవారు.

బయలుదేరేముందు హరిద్వారంలో ఒక డాక్టరుగారి స్నేహమూ, ఒక ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యుని స్నేహమూ చేశాను. ఆయుర్వేద వైద్యులు, హిమాలయాలలో ఆయుర్వేద వైద్యం బాగా పనిచేస్తుందని ముప్పైరకాల కొప్పెలు ఇచ్చారు. మా స్వామిజీకి ఆంగ్లవైద్యమూ, ఆయుర్వేద వైద్యమూ కూడా బాగావచ్చును. ఆయన ఒక్కమాటు నన్నుచూచి, చిరునవ్వునవ్వి 'బాబా! భగవంతుని నమ్మినవారికి మందు లెందుకయ్యా!' అన్నారు.

నేను వెంటనే 'భగవంతుని నమ్మనివారికి మందులుకావాలి కదండి!' అన్నాను. స్వాములవారు పకపక నవ్వారు.

36

ప్రతి మకాములో స్నానంచేస్తూనే ఉన్నా, నేను గంగలోమాత్రం స్నానం చేయటంలేదు; ఇన్నినీళ్లు కాచుకొని స్నానం చేసేవాణ్ణి. మాతో వచ్చే రాజపుత్రజమీందారు, ఆయన వర్గమూ నన్ను చూచి ఆశ్చర్యపొందారు. 'ఎందుకీ జంకుభయం మనతో?' అనే ప్రశ్న వారందరు లోపల వైచుకున్నారు

కాబోలు, మా స్వామీజీ బిల్వకేదారం దగ్గిర వారినిచూచి 'ఈ అబ్బాయిని ఆరోగ్యంకోసం నాతో తీసుకుని వెడుతున్నాను' అన్నారు.

జమీం: గంగాస్నానంకంటే వేరే ఆరోగ్యకరమైన విషయం ఉందాండి?

స్వామీ: ఆరోగ్యం కుదిరినకొలదీ గంగాస్నానం ప్రారంభిస్తాడీ బాలుడు.

జమీం: చాలా ఆరోగ్యంగా కనబడుతాడు.

స్వామి: దేహారోగ్యం రెండుమూడుసారులు చెడిపోయింది. ఇప్పుడాతనికి నరాలజబ్బు.

జమీందారుడు కారణంలేక స్వామీజీ నా తరఫున వాదించరని ఎంచి కాబోలు ఇంతటితో ప్రశ్నలు మానేశాడు.

అవసరం అవుతుందని నేనుకొన్న పన్నెండు కప్పుల థర్మాస్ ఫ్లాస్కులో ప్రతీ ఉదయ మకాములోనూ టీ చేయించి పోసి ఉంచేవాడిని. నాలుగు కప్పుల ఫ్లాస్కులో నాకోసం కాఫీ స్వయంగా తయారుచేసుకుని పోసి ఉంచేవాడిని.

కైలాసానంద స్వామిజీ ఆదారిలో అందరికీ పరిచయమే. అందరు ఆయన్ను గౌరవించేవారు. మా నడకలో ఎన్ని మకాములవరకో స్వామిజీ, ఇంకా కొందరు సన్యాసులూ, జమీందారుగారి జట్టులో కొందరూ ముందు పోతూఉండేవారు. నేను నెమ్మదిగా నా ఆలోచనలే నాతో సంభాషిస్తుండగా ప్రయాణం చేస్తూ ఉండేవాడిని. ఆ ఆలోచనలేమిటో ఇప్పటికీ నాకు జ్ఞాపకంలేవు.

మలాస్‌చట్టీ, రాణీబాగ్, కొల్టా, రామాపురం బిల్వకేదార్, మకాములు గడిచి శ్రీనగరం చేరుకున్నాము. శ్రీనగరంలో కాలాకంబళీవాలా సత్రంలో మకాము చేశాము. కాలాకంబళీవాలా ఒక సన్యాసి. ఈయన హిమాలయ యాత్రలు విరివిగా చేశాడు. అనేకమంది హిమాలయ యాత్రలు చేసేటప్పుడు పడేబాధల్ని గమనించి, అక్కడినుంచి దేశమంతా తిరిగి చందాలు వసూలుచేసి, హరిద్వారంలో, హృషీకేశంలో, దేవప్రయాగలో, శ్రీనగరంలో ఇతర మకాములలో ధర్మశాల లేర్పాటుచేశాడు. ఈయన పెట్టించిన సత్రాలలో, బీదలకు, సన్యాస్సులకు సదావర్తి లిస్తారు. వైద్యానికీ ఏర్పాటులు చేయబడినాయి. నల్లటి కంబళీ కప్పుకొని ఉండేవాడు గనుక ఈ సన్యాసికి కాలాకంబళీవాలా అని పేరు వచ్చింది. ఈయన బ్రహ్మసాయుజ్యం పొందిన తరువాత, ఈ మహామహుని ఉత్తమకార్యం కొందరు పుణ్యవంతులగు సన్యాసులు కొనసాగించారు.

శ్రీనగరంనుంచి బయలుదేరి సుకృత, భట్టిసేర, కంకౌర, హార్కోట, గులాటి రాలులు మకాములు చేసుకుంటూ హృషీకేశంలో బయలుదేరిన నాల్గవ రోజు ఉదయానికి రుద్రప్రయాగ చేరాం. రుద్రప్రయాగలో మందాకిని అలకనందలో కలుస్తుంది.

[illegible] దేవప్రయాగ [illegible] భాగీరథినది [illegible] యమునోత్రి పోదలుచు [illegible]

[illegible] కేదారనాథ్ కు యాత్రచేస్తారు. [illegible] ఆ సాయంకాలమే ప్రయాణం [illegible] పనైంది. కాఫీ మధ్య [illegible] మకాంవేశాం. తెల్ల [illegible] ఆగకుండా గొచార్ [illegible] ప్రయత్నాలు జరుగు [illegible]. [illegible] అలకనందలో సంగ [illegible]

[illegible] లేప్పాలజట్టు ఒకటి [illegible] నీడలో మద్దెళం [illegible] ఒక అమ్మాయి అచ్చంగా [illegible] మోము, స్ఫుటరేఖా [illegible] వరూధినికూడా ఈలాంటి [illegible]

[illegible] ఉన్నాయి. తడు [illegible] ఏమి అందము! నేనా నాట్యం చూస్తూ [illegible] నాతో రాజపుత్ర జమీందారుడొకను [illegible]

[illegible] బహదూర్. [illegible] మనుష్యుడు. బంగారానికి [illegible] ఏధర్మరాజునో, [illegible] హిందూస్థాన్ [illegible]

'[illegible] అమ్మాయి [illegible] కోయిలకంఠం కాదా?'

'అవును రాజాబహదూర్! ఆ నాట్యం చూస్తోంటే ఊర్వశినృత్యం ఈలాగే ఉండేదేమోనని అనిపిస్తోంది.'

'ఊర్వశీ నృత్యం ఎందుకు జ్ఞాపకం వచ్చింది మీకు?'

'మనం ఊర్వశి పుట్టినస్థలం చూడబోతున్నాం గాదా అండి?'

'ఆదెక్కడండోయి?'

'నరనారాయణాశ్రమమైన బదరీక్షేత్రమే కదాండి. నరనారాయణులు తపస్సు చేసుకొంటుంటే, ఆ తపస్సు చెడగొట్టడానికి ఇంద్రుడు రంభాదులను పంపిస్తే చిరునవ్వుతో నారాయణుడు తొడ తరచగానే, ఊర్వశి ఉద్భ

వించిందట. [illegible] పోయారుట. [illegible]

[illegible]

ఆ బాలిక నాట్యం [illegible] చక్కగా నాట్యం చేస్తూ [illegible]

ఆమె అలా నాట్యం చేస్తూ, చేస్తూ, నాకు [illegible]. ఎప్పుడు నేర్చుకుంది సాత్వికంతో నాట్యాన్ని [illegible] కదా? ఏదైనా శాపం పొందివచ్చి, శాపం తీరగానే వెళ్ళిపోయే [illegible], అర్జునుణ్ణి ఆమె ప్రేమించింది. ప్రవరాఖ్యుడు ఆమెను ప్రేమించడు. అర్జునుడు ప్రేమించలేడు.

మా తెలుగు కథలలో ఉత్తములైన పురుషులన్నీ అప్సరసలను అత్యంతము ప్రేమించి, సర్వకాలం నిరాకరిస్తూ ఉంటారు.

అప్సరోభావం అనుభవించిన నా ఉద్దేశం ఏమిటంటే! అప్సరసలు ఉచ్చైశ్రవంతో లక్ష్మితో ఉద్భవించిన వాళ్ళు. పాలసముద్రం అంటే నిర్మల సౌందర్యం. ఆ సౌందర్యాన్ని మథిస్తే సౌందర్యపు ఉత్తమమైన వస్తువులు ఒక్కొక్కటే పైకొస్తూ ఉద్భవించాయి. శక్తి సౌందర్యం కామధేనువు, నాదసౌందర్యం పాంచజన్యం, కాంతిసౌందర్యం కౌస్తుభం, మహాపరిమళసౌందర్యం పారిజాతం, జీవశక్తి సౌందర్యం చింతామణి, వేగసౌందర్యం ఉచ్చైశ్రవము, వితరణ సౌందర్యం కల్పవృక్షము, నృత్యకళా సౌందర్యమూ, కామసౌందర్యమూ అప్సరసలు, పరమైశ్వర్యరూప సౌందర్యం లక్ష్మి. కాలాతీతత్వ సౌందర్యం అమృతం. ఈ భావాలు నాకు తర్వాత తర్వాత కలిగాయి. పరమ కామము, పరమ నృత్యమూ ఊర్వశిలో సౌందర్యోజ్జ్వల [illegible].

నాట్యం కాగానే ఆ అమ్మాయి నా దగ్గరకువచ్చి పైస యాచించింది. ఆ అమ్మాయిలోని ఒగుపులు చూచి నేను ఆమెను నా మనస్సులో వివస్త్రను చేసి ఆ అందాలు చూచాను. నా కళ్ళలో, ఆమె దిగంబరత్వాన్ని చూచింది కాబోలు ఆ అమ్మాయి సిగ్గుపడుతూ, చిరునవ్వు నవ్వుతూ వాళ్ళజట్టు కడకు పరుగెత్తింది. తక్కిన అమ్మాయిలు పక్కున నవ్వుతూ 'ఆ బాబును చూచి కన్నేసినావా?' యని వేళాకోళం చేశారు.

నాకా భాష తెలియనట్లు నటిస్తూ, కొన్ని నగలు, ఇన్ని సూదులు, దారం కట్టలు ఆ అమ్మాయికి బహుమతి ఇచ్చాను. తక్కినవారి కెవ్వరికీ కోపం రాకుండా, సూదులు, దారపు ఉండలు అందరికీ పంచి ఇచ్చాను. హిమాలయ పర్వత వాసినులకు సూదులు, దారపు ఉండలూ అంటే మహా ఆనందం. రొక్కైనా మానుతారుగాని సూదులు దారాలు వదలరు.

ఎవడో మహాదాత బయలుదేరాడన్న వార్త ఆ పర్వత ప్రదేశాలలో మారు మ్రోగింది కాబోలు, ప్రయాణం పొడుగునా భూటియాలు లేప్చాలు మొదలైన పర్వతవాసుల స్త్రీలు, బాలబాలికలు పైసా, నగలియ్యి, సూదియ్యి, దారమియ్యి

అని నన్నే ప్రశ్నించుకున్నాను. నాకు, వాళ్ళ నిజమైన సంఘర్షణ, కొన్నాళ్ళకీ యత్ను పాలికైనై తోచాయి.

నాలో కామవాంఛ, కాశిలో మణికర్ణికా ఘట్టంలోనే మాయమైంది. అనాఘ్రాత స్త్రీ మూర్తి సౌందర్య సందర్శనకాంక్ష పూర్తిగా నన్ను నిండి పోయింది. లోయలలో ప్రవహించే నదీ సౌందర్యానికీ, ఈ పర్వతవర్ధనుల సౌందర్యానికీ ఏదో విచిత్రసామ్యం కనిపించింది. స్త్రీ మూర్తివినా నాకా పర్వతంలో ఏదీ పులకరాలు కలుగజేయలేదు.

స్వామిజీ ఈమాన్ప మాన్తూనే ఉన్నారని నా అభిప్రాయం. ఏమీ చూడనట్లే కనబడ్డారు. ఆ విలక్షణ సౌందర్యంవినా నాకా క్షేత్రాలు అర్థ రహితమయ్యాయి.

మాదారి వెంబడిలో ఎక్కువమంది బదరీనాథంనుంచి తిరిగి వచ్చినవారే కనబడ్డారు. కొందరు గంగోత్రివెళ్ళ సంకల్పించుకొన్నవారు, కొందరు కేదార యాత్రోన్ముఖులు. కొంచెం పొద్దెక్కనప్పటికి నందప్రయాగ చేరాము. నంద ప్రయాగలో సాయంకాలంవరకూ ఉండి, ఆ పెద్దగ్రామం పూర్తిగా దర్శించాను. ఆ పర్వతవాసుల జీవితం కనుగొనడమే నా ఉద్దేశం. నంద ప్రయాగదగ్గిర నందానది అలకనందలో చేరుతుంది. సాయంకాలానికి కోహాడ్ చేరాము.

38

ఉదయమే చమోలీచేరి, అక్కడ బస చేసి చీకటి పడేవేళకు మఠ్ చట్టీ చేరాము. మఠ్ చట్టీ పరిసరాలన్నీ తోటలే. ఇక్కడనుంచి, హిమాలయా లని పిలువవచ్చును. అక్కడ ఆరాత్రి మకాంచేసి, తెల్లవారగట్లకు సియాసీన్ చేరాము. అచట హిమవత్పర్వతసౌందర్యం కొంచెం రుచిచూడ ప్రారంభించాను. అలకనంద రెండు ఎత్తైన పర్వతాలమధ్యనుండి అత్యంతాశ్చర్యకరంగా ప్రవ హిస్తూంది.

నేను ఈ స్వాములతో, ఈ రాజపుత్ర జమీందారుతో కలిసి హిమా లయాలలో ప్రయాణం చేస్తూఉండడం నాకే ఆశ్చర్యం కలుగజేసింది. ఎందుకు ఈలా ప్రయాణమైనాను? ఎల్లా తీసుకు రాగలిగారు ఈ స్వామీజీ? మా అమ్మ ఏది?

ఈలాంటి ఆలోచనలు ఎక్కువయ్యాయి. నేనీ హిమాలయ పర్వత శ్రేణిలో కరిగిపోతే? నాకేదైనా జబుచేస్తే? పీడ విరగడైపోతుంది కదా! ఈలా పరిణమించిం దేమిటి నాచరిత్ర? నా ఆస్తినంతా అమ్ముకున్నాను మా ఊళ్ళో శకుంతలపేరిట విద్యాలయం కట్టమన్నాను. తాడూబొంగరం లేనివా ణ్ణయ్యాను. నాకూ లోకానికీ సంబంధం శకుంతలే. నాకూ, జీవితానికీ నాశకుంతలదేవే పెనవేసిన బంగారుత్రాడు. ఆత్రాడు తెగిపోయింది. నేను త్రాడు తెగిన గాలిపటంలా ఆకాశాన ఎగురుతున్నాను. ఏగాలికొడితే ఆగాలికి ఎగిరాను. ఇప్పుడీ కొండల్లో ఏగాలికో కొట్టుకుపోడుతున్నాను.

హాల్ చట్టీ, గరూర్ గంగా, పాతాళగంగా, గులాబ్ కోటీ, కుంభారీ చట్టీ చేరాము. హరిద్వారందాటి 155 మైళ్ళు వచ్చాము. ఎదురుగుండా

మంచుకప్పిన పర్వత శిఖరాలు. ఆహా. ఎంత చక్కని దృశ్యం కన్నులపండువ చేస్తున్నది. నాకేమి బుద్ధిపుట్టిందో నా పెట్టెలో ఉన్న బొమ్మలువేసే స్కెచ్చి పుస్తకము, రబ్బరుముక్క, పెన్సిల్ తీశాను. అయిదారు బొమ్మలు వేశాను. చమరీమృగాలను తోలుకుపోతున్న పహాడ్యులు, అవన్నీ ఇరుకుదారి, క్రింద అలకనంద మహావేగంతో ప్రవహించడం. రాళ్ళు, మంచు హిమానీజలాలు, స్వచ్ఛ నీలాకాశం, ఎలాగు వేగవంతాలై నా వేళ్ళు ప్రసరించిపోయినవో కాని ఎంతో చక్కని బొమ్మలు ఉద్భవించాయి. మా రాజపుత్ర జమీందారుని, స్వాములు నందరినీ, కూలీలను, మా పొట్టి సత్త్రాలను అన్నీ బొమ్మలు వేయడం ప్రారంభించాను. లేప్చాలు, భూటియాలు, గర్హవాలీలు, ఆడవారు, వారి పనులు, నాట్యాలు అన్నీ వేయసాగాను.

మాజట్టంతా ముందువెళ్ళింది. నేను వెనకాలే వస్తానని, బొమ్మలు గీసుకుంటూ నెమ్మదిగా వెళ్ళాను. యాత్రికుల జట్టులన్నో జ్యోతిర్దర్శనం చేసుకొని వస్తూన్నవట. ఏమిటో ఆజ్యోతి?

బదరీనారాయణస్వామి గుడి పదివేల అడుగుల పైచిల్లర ఎత్తు ఉండడం చేత శీతాకాలంలో ఆప్రదేశం అంతా తెల్లటి వెన్నలాంటి మంచుతో కప్పబడి పోతుంది. అందువల్ల ఆ ప్రదేశంలో ఎవ్వరూ ఉండలేరు. దేవుళ్ళ ఉత్సవ విగ్రహాలు తీసుకుని, పూజారులు జోషీమఠంలో వచ్చి ఉంటారట. కొందరు నందప్రయాగ వెళ్ళి ఉంటారట. దీపావళి అమావాస్య వెళ్ళగానే స్వామి దేవాలయంలో ఒక అండిగలో ఆవునెయ్యి అయిదుశేర్లు పోసి, పత్తి ఉంచి, జ్యోతి వెలిగించి, తలుపులుమూసి, తాళంవేసి, సీళ్ళు వేస్తారుట. మళ్ళీ ఏప్రియల్ నెలలో శుభదినంనాడు ద్వారాలసీళ్లు తెరచి, తలుపులు తెరిస్తే, బదరీనారాయణజ్యోతి వెలుగుతూ ఉంటుందట. అనేకులు పెద్దలు పిన్నలూ ఆజ్యోతిని సందర్శించడానికే ఆరోజుకు వస్తారుట. 'బదరీ విశాలలాల్ కీజై' యని పరవశత్వంతో జ్యోతిని దర్శనం చేసుకుని నమస్కరిస్తారుట. ఈజ్యోతి ఆరునెలలు మంచుచేత కప్పబడి పూడిపోయిన గుళ్ళో ఎల్లా ఉంటుంది? శాస్త్ర దృష్ట్యా అది అసంగతము. మంచుచేత కప్పబడిన బొగ్గుపులుసుగాలిని వగులుతూ ప్రాణవాయువు అంతా అయిపోవడంచేత ఆరిపోవాలి. అదీకాక అయిదుశేర్ల నేయి దీపం రెండురోజులలో వెలిగి దీపం కైలాసం అంటుతుంది. అలాంటిది దీపం ఆరదు. నెయ్యి ఇంకా శేరు మిగులుతుందట!

ఇది దేవతల మహత్తు అంటారు! మంచుచే కప్పబడిన అతి శీతలప్రదేశంలో దీపంకర్చుచేసే ప్రాణవాయువూ, నెయ్యికూడా తక్కువేమో! ఈ విచిత్రం కూడా తప్పక శాస్త్రాన్ని కందుతుందనే నా ఉద్దేశం. హిమాలయ ప్రయాణం ఆరోగ్యదాయకమని, మన పూర్వులు బదరీకేదారాది యాత్రలు చేశారనీ నా ఉద్దేశం. ఈ మాత్రం ఆలోచించడం ప్రారంభమైంది నాలో. ఇంతలో మాజట్టు వెనకాలే జోషీమఠం చేరాను. ఎన్నో దేశాలవారు ఈ యాత్రకు వస్తున్నారు. బిడ్డలు, యువ్వనులు, పెద్దలు, ముసలివారు నిర్భయంగా భక్తితో ఈ కష్టమార్గాల వేలకొలదీ సంవత్సరాలనుండి ఈ యాత్రలు చేస్తున్నారు.

నారదమహర్షి ఉదారికి [illegible] ఇక్కడే వాసంచేశారు. ఈనాటికీ ఈనాటి వస్తూనే ఉన్నారు [illegible] సంస్థానోద్యోగులు, [illegible] ప్రభుత్వోద్యోగులు ఇక్కడ [illegible] పదార్థాలు సంపాదిస్తున్నారు, వంటలు చేసుకుంటున్నారు, [illegible] ఆనం దిస్తున్నారు, కష్టాలుపడుతున్నారు, [illegible] స్త్రీ పురుషులు కామించు కొంటున్నారు, బిడ్డలను కంటున్నారు.

ఓహో! ఈ హిమాలయ ప్రపంచానికీ [illegible] భారతీయ విశాల సమ ప్రదేశాలకూ ఎంత భేదం! హృదయాలు [illegible] ఉంటాయి అక్కడ. జీవితం కర్కశమై, [illegible]. ఈ హిమాలయాలలో, ఈ ఎత్తైన కొండలలో, ఈ రాళ్ళలో, మంచు క్షేత్రాలలో, అతి చల్లని నదులలో, [illegible] జీవనం ఎంత అద్భుతంగా ప్రవహిస్తున్నది. ఈ అతికర్కశ భూము లలో ఎంత నిదానమైన, కల్మషరహితమైన జీవితాలని అనుకున్నాను.

39

అడవులనిండా తెల్ల గులాబీపూలు, పర్వత గ్రామాలలో బంగారు గులాబీ పూవులైన యవ్వనవతులు. ఆ అడవులలో ఆ లోయలలో, ఒక ప్రక్క మహోన్నత పర్వతాలు, ఒకప్రక్క పాతాళ ప్రదేశంలో మహావేగంతో, సంతత గంభీరరాగ హృదయంతో ప్రవహించి పోతున్న అలకనందా.

జోషీమఠం చేరాము. జోషీమఠం పెద్దబస్తీ. ఊరంతా తిరిగి, చమరీ మృగపులితోళ్ళు, పెద్దపులితోలు ఒకటి కొన్నాను. తెల్ల చిరుతపులితోలు సంపాదించాలని కోర్కె కలిగింది. అక్కడ ఆ గాంధర్వ శిల్పులు రచించిన చిత్రాలు, దారుశిల్పాలు కొందామనుకుంటే, స్వామిజీ తిరుగు దారిలో కాని, మా అమ్మను తీసుకుని రెండవసారి ప్రయాణం చేసినప్పుడు గాని కొనవచ్చునన్నారు.

జోషీమఠంనుంచి విష్ణుప్రయాగ చేరాము, తర్వాత పాండుకేశ్వరము, లంబర్‌ఘట్టీ, హనుమాన్ చట్టిలలో మకాములు చేసుకుంటూ బదరీదర్శన ప్రదేశం చేరాము.

అందరికీ తన్మయత్వాలు కలిగి 'విశాల్ బదరీ లాల్‌జీకీజై' అని పర్వత శిఖరాలు మారుమ్రోగుతూ ఉండగా నాట్యం చేసినంత పని చేశారు. మా స్వామిజీకి ఒడలు తెలియలేదు. ఆయన ఒక రాతిబండమీద పద్మాసనం వేసుకొని, బదరివైపు తిరిగి సమాధిలోనికి పోయినారు. అందరూ నిశ్శబ్దం వహించారు.

నేను జాగ్రత్తగా ప్రక్కనున్న ఒక సానువు కొంతవరకు, నా ఇనప మొన కిఱ్ఱ సహాయంతో ఎక్కి, అక్కడనుంచి బదరీనాథ్ వైపు దృష్టిపరచి, ఆ దృశ్యం గమనిస్తూన్నాను.

ఈలా క్షేత్రాలని పేరుపెట్టి, భారతీయులు దేశాలు తిరిగే ఈ నాగరికత ఏమిటి? ఏమిటి బదరీనాథం? ఇక్కడ నరనారాయణులు తపస్సుచేశారా? నా శకుంతల బ్రతికిఉంటే, ఈ ప్రదేశాలు తిరిగి ఉందుమా? ఏమో! శకుంతలా!

నన్ను వదలి ఎందుకు వెళ్ళావు? ఈ నరనారాయణులు నిన్ను బ్రతికి ఉండేటట్లు చేయలేక పోయారా? సుందరారాధ్య ప్రాణలక్ష్మీ, ఎన్ని పూజలు చేశావు నా శకుంతలా! నా దివ్యకుసుమం, నా పద్మిని, నా జీవిత సింహాసనరాజ్ఞీ! ఏమయి పోయావు దేవీ! నాకు కన్నీరే మిగిల్చి..............!

ఇలా అనుకున్నానో లేదో, నాకు ఎదురుగా కొండప్రక్క తపస్సు చేసుకునే స్వామి శకుంతలగా మారిపోయారు. శకుంతలాదేవి చటుక్కున లేచింది, ఇటు అటూ చూడకుండా గంధర్వ ప్రయాణం సాగించింది. నాకా అతిశీతల ప్రదేశంలో కాళ్ళు కదలడం లేదు. ఆమె అతివేగంతో నడిచింది, ఆకాశంలోకి తేలిపోయింది. అలా తేలిపోయి ఆ బదరీనారాయణ విశాలలాల్ జీ మందిర శిఖరంలో కలిసి మాయమైపోయింది. నాకు కళ్ళ నీళ్ళు జల జల ప్రవహించి పోయినాయి.

బదరీనాథా! నువ్వేనా నా శకుంతలవు? నువ్వేనా! అది ఏలా సంభవించింది. తండ్రీ నువ్వున్నావా? నా శకుంతల ఉన్నదా? నేనున్నానా? నా స్వామిజీ, నా శకుంతలా, నా బదరీ అన్నీ ఒకటేనా? ఇది ఏమిటి? నాకీ విచిత్ర పర్వత ప్రదేశాలలో మతి తిరిగిపోతున్నదా?

క్రిందకు దిగివచ్చాను. స్వామిజీ లేచి బదరీనాథ్ వెళ్ళారని అక్కడి వారందరూ చెప్పారు. నాకు గుండెగతి తప్పిపోయింది. కన్నుల నీరు కారిపోయింది.

అందరమూ బయలుదేరాము. బదరికి ఒక్కొక్క అడుగు ముందర బడుతున్నది. బదరికి ఈవల ఆవల నరనారాయణ పర్వతాలున్నవి. దిగువ మహావేగంతో అలకనంద ప్రవహిస్తున్నది. 'విశాల బదరీలాల్జీకీ జై' అని కేకలు ఆ ఉదయకాలంలో ఏవో మహారాగాలతో వినిపించాయి. ఆ శ్రుతులలో ఏవో దివ్యసంగీతాలు, ఆసంగీతాలు స్వరాలై, ఆ స్వరాలలో కలిపి శకుంతల కంఠం తీయతీయని పాటపాడుతూ నాకు వినబడింది. నరనారాయణ పర్వతాలూ, బదరీ నారాయణ దేవాలయమూ కళ్ళారచూస్తూ నిలుచుండి పోయాను. సంగీతం వినబడుతూనే ఉన్నది. తక్కినవారు జయ జయ ధ్వానాలు సలుపుతూ నడిచిపోతున్నారు. నేను మాత్రం అదృశ్యయై ఉన్న ఆదేవి సంగీతం వింటూ నిలిచిపోయాను. ఆ సంగీతం అతిమధురమైనది. గాఢతమ వేదనా భరితమైనది. ఆ గాంధర్వమును, కిన్నెరలతో కలిసి పాడుతూ గంధర్వాంగనలతో నృత్యంచేస్తూ శకుంతలాదేవి అమృతప్రవాహాలు దెసల నింపుతున్నది కాబోలు? ఆ పాట ఇదియని చెప్పలేను. ఆ రాగమిట్టిది. అని గ్రహించలేక పోయాను. ఆ తాళ మేదియో హృదయమున వ్యక్తం కాలేదు.

ఎంత ఆనందరూపమైనది ఆపాట! ఆపాటలో మంచుగడ్డలు కరిగిపోయినవి. ఆ స్వరకల్పనంలో నదులు ఉద్భవించి ప్రవహించినవి. ఆ రాగారోహణలో హిమాలయ శిఖరాలు ఆకాశం లోకి చొచ్చుకుపోయాయి. ఆవరోహణలో పుష్పవన వాటికలు ఆ లోయల్లలో వికసించి సురభిళాలైనవి,

నేనే [illegible]. ఎన్ని కల్పాలనుంచో నాలో పేరుకొని ఉన్న [illegible] ఎక్కడి ఇంకనూ పేరుకుపోతున్నాయి, పెరిగి [illegible] హృదయంలోని చైతన్యం గడ్డ కట్టుకుపోయినవి. ఆనాటి [illegible] పైన పెక్కు సూర్యకిరణం పడి, ఆ మంచుగడ్డ శకలాలలో [illegible] ప్రకాశించింది. లోకం వర్ణమయమైంది.

నా [illegible] ఆ కిరణకాంతి ప్రసరింపువల్ల నెమ్మదిగా కరగడం ప్రారం[illegible] కరిగిపోయాను. నాకు మెలకువవచ్చి తొందర తొంద[illegible]. [illegible] కోలాహలం ఆ పర్వతాలలో ప్రతిధ్వనిస్తూన్నది.

నేను [illegible] బదరీనాథ ఉష్ణకుండంలో స్నానంచేసి వేయి ఏనుగుల బలంతో వచ్చి, ఉన్నిదుస్తులు ధరించి బదరీనాథస్వామి దర్శనానికి వెళ్ళాను. ఆ దేవాలయంలో జరిగే తంతంతా చూచి ఇంటికి తిరిగివచ్చి నిద్రపోయాను.

ఏమిటి నాకీ హిమాలయ ప్రయాణం. ఈ బదరీనాథ యాత్ర ఎంత విచిత్రంగా పరిణమించింది. ఈలాంటి మహావిచిత్ర స్థలాలల్లో మనుష్యుడు ఎన్ని దేవళ్ళనైనా కల్పించుకోగలడు! నాకు మాత్రం బదరీనాథుడు మనుష్యుడు చెక్కిన విగ్రహంలాగే కనిపించాడు.

కాని మనుష్యుడు ఎంతో కష్టపడితేనే గాని, తన మనస్సులో పుట్టిన ప్రపత్తి భావాన్ని నిర్మలమూ, నిశ్చయమూ చేసుకోలేడు.

ఎన్ని యుగాలనుంచి, ఈ బదరీనాథుడు ఈ మంచుకొండల ప్రదేశంలో వెలసి ఉన్నాడో! పాండవులీ శీతల ప్రదేశానికి వచ్చారట! క్రీస్తు పూర్వం కొన్ని వేల ఏళ్ళక్రింద ఆర్యులు ఉత్తర భూములలో బదరికాశ్రమాన్ని నిర్మించుకొన్నారు.

ప్రపంచానికి పదివేల అడుగుల పైచిల్లర ఎత్తున, ఎక్కడో అలకనందానదీ జన్మప్రదేశాలలో ఈ మహాక్షేత్రం, మణిపూసలా పొదగబడిఉంది.

40

మరునాడు స్వామీజీ బ్రహ్మకపాలంలో నాచేత మాతండ్రిగారికి శ్రాద్ధం పెట్టించారు. బ్రహ్మకపాలంలో శ్రాద్ధంపెడితే మళ్ళీ ఆపితరులకు శ్రాద్ధాలు పెట్టకూడదట. ఎందుకంటే బ్రహ్మకపాల శ్రాద్ధంవల్ల పితరులకు మోక్షం వస్తుందట. ఒకసారి మోక్షం వస్తే మళ్ళీ పితరులను ఎలా ఆహ్వానిస్తాము?

ఏది ఏమయితే నేమి ఒక గొడవ వదలిపోతుంది. అందుకనే నేను ఒప్పుకున్నా. స్వామీజీకూడా 'నీ కిష్టమైతేనే పెట్టు, ఇష్టంలేకపోతే మానెయ్యి!' అన్నారు. అందులో ఉండే లాభాలాభాలు చూసే నేను ఒప్పుకున్నాను. స్వామి దర్శనము, పూజలు అన్నీ ఏదో గౌరవంకోసం చేయించాను. నాకు దేవుళ్ళమీద గౌరవంకంటె ఆ ప్రదేశాలమీద ప్రేమ ఎక్కువైంది, నా కిరణాల ప్రసరించిఉన్న వెలుగునీడల్ని చూచిపోయాను.

ఎత్తైన, స్నిగ్ధహిమంతో నిండి, స్వచ్ఛమూర్తులతో ప్రాపంచిక సంబంధమేమీ లేకుండా ప్రకృతి [illegible] పక్షగర్భితమైన శీతనగేంద్ర శిఖరదేవులు నన్ను పూర్తిగా తమ హృదయానికి హత్తుకొన్నారు. వారితో నా ఆవేదనలు మూగభాషణతో చెప్పుకొన్నాను. ఏలాగైనా ఆ శిఖరమూర్తులను చేరాలనే కాంక్ష నా కెక్కువైంది. చలి లెక్కచేయలేదు. రాత్రిళ్ళు మంచు కురుస్తున్నా వంటి నిండా దుప్పటి కప్పుకొంటూ, కోటు తొడుగుకొని ఆ వెన్నెలలో బదరిలో ఒంటిగా తిరిగాను. స్వామిజీ నన్ను చూచి ఏమీ అనలేదు.

శీతల తీవ్రత వర్ణింపలేను. వెన్నవలె మంచు కురుస్తూ ఉన్నది. ఒంట్లో రక్తం ప్రవహించడానికి, ఇటూ అటూ పచారుచేస్తూ తెల్లవారుగట్ల మంచు కురవడం ఆగగానే అలకనంద పుట్టిన ప్రదేశానికి బయలుదేరాను ఒక్కణ్ణే! దారి మంచుపడి ఉంది. నా కాళ్ళను పెద్ద జోళ్ళున్నాయి. హిమాలయ ప్రయాణపు జోళ్ళు, వాడినూలువున్నవి తొడుగుకొని, సంచినిండా బిస్కట్లు, చిన్న స్టవ్వు, కాఫీసామానం, పాలడబ్బా వేసుకొని బయలుదేరాను. ఒక్కణ్ణి వెళ్ళాలనే దీక్షపట్టి వెళ్ళాను. స్వామిజీకి ఒక చీటి వ్రాసి బయలుదేరాను.

చీకటి లేదు. ఒక [illegible]మైన సంధ్య నిశ్శబ్దం లోకమెల్లా ఆవరించి ఉంది. దారి తప్పిపోతుందనే భయపడలేదు. ప్రాణానికి భయపడలేదు. ఆ చుట్టుపక్కల లోయలలో ఏదారైనా బదరీనాథ్ కే చేరుతుంది, ఏనదైనా అలకనందలో కలుస్తుంది. చేతిలో ములుకఱ్ఱ ఉన్నది. నడక సాగించాను. కొండ పక్కనే మనుష్యులు నడిచే దారి, దారికి దిగువ ఎక్కడనో అలకనంద సంగీతం పాడుకుంటూ ప్రవహిస్తున్నది. ఎదురుగా, వెనకగా, ప్రక్కగా ఆకాశాన్నంటే కొండలు. ఒకచోట కొంచెం దిగుతున్నా, మొత్తం ఎక్కటమే. పదకొండు వేల అడుగులనుండి పధ్నాలుగు వేల అడుగుల దూరం ఎక్కాలి. అక్కడ ఉన్నది అలకాపురం.

తెల్లవారగట్ల నాలుగింటికి బయలుదేరి తెల్లవారేసరికి బదరికి ఆరుమైళ్ళు ఎగువకు ఎక్కాను. అక్కడ ఆ అతిశీతలంలో దారిప్రక్క ఒక పెద్ద రాతిపై కెక్కి కూర్చుండినాను. ఆకాశంలో వెలుగు పూర్తిగా వచ్చింది. ఎఱ్ఱటి కిరణాలు మబ్బుల్ని వివిధాంతరాలైన బంగారురంగులతో, నారింజరంగులతో అంతటా కమ్మివేశాయి. పేరు తెలియని కొన్ని హిమాలయ శిఖరాలు గులాబి రంగులు తాలుస్తున్నవి.

అలకనంద లోయలోమాత్రం చీకట్లు పూర్తిగా పోలేదు. పర్వతసానువుల పరచిఉన్న తెల్లటి హిమం, ఉన్న కొంత వెలుగునూ ద్విగుణీకృతంచేసి, లోయలను వెలిగిస్తున్నది.

ఏమీ ఆలోచనలేని ఆనందంలో మునిగిపోయాను. ఏమి చూస్తున్నానో నాకు తెలియలేదు. ఎన్నో వింతవింతలైన పక్షులు, ఎన్నో విచిత్ర గాంధర్వ గీతాలు ఆలపించుకుంటూ ఎగిరిపోతున్నవి. వానిని గమనించకుండానే కూర్చుంటిని. ఎన్నో మనోహరమైన పుష్పాలు కని విని ఎరగనివి ఆ కొండచరియలలో

తలెత్తి లేచి నవ్వి; పక్షిగణాలు కిలకిలలాడుతున్నవి. ఇవేమీ నాకు గోచరం కానేలేదు.

వసుధారా జలపాతాలు చాలా అందంగా ఉంటాయట. అవి నా తిరుగుదారిలో సందర్శిస్తానని నిర్ణయించుకొని అలకనందా జననప్రదేశాన్ని ఎనిమిది గంటలకు చేరాను. ఏమి ఆ ప్రకాశసౌందర్యము! దేవత లిక్కడ వాసంచేశారంటే ఆశ్చర్యమేముంది? ఎచ్చట చూచినా మంచుకొండలే. ఒక మహా సముద్రకెరటంలా ఉంది అలకాపురీద్వారమైన హిమఖండ ప్రదేశం. ఆ హిమపు బయలుకు ఎక్కాలంటే ఇంకా రెండుమూడు వందల అడుగులు వట్టి మంచుగడ్డ ఎక్కాలి. ఆ గడ్డకట్టిన మంచుపర్వతంక్రిందనుంచి అలకనంద ప్రవహించి వస్తూవుంది.

మంచుగడ్డలు కరిగి ఆ నదీకన్య ఒడిలో పడుతున్నవి. ఆ నిర్మల నిశ్చల మహాశీతల ప్రదేశంలో గొంతెత్తి పాటపాడ బుద్ధిపుట్టింది నాకు.

ఓహో! అలకనందా! అమరవాహిని!
అమృతతరంగిణీ! విమలరోహిణి!
సుందరాంగీ వ్యోమగామినీ! ఆనందరూపిణీ!
ఓహో అలకనందా! అమరవాహినీ!
ఎచ్చటనె నీదివ్య జన్మము
ఎచ్చటనే నీబాలికా కేళి
ఎచ్చటే నీ ముగ్ధలాస్యము
ఎచ్చటే ఓ అలకనందా!
మనము లెరుగని హిమప్రదేశము
మనసు లెగయని గగన పథముల
జననమొందిన సుందరాంగీ!
మనుజ పథముల కేలవస్తివి
జలజలా ప్రవహించివస్తివి
గలగలా ప్రవహించివస్తివి
పంకిలమ్మగు నరుల బ్రతుకున
మహారాగము పాడుకుంటూ
పరమపూత విచిత్ర పర్వత
సానువుల శిఖరాలమధ్యా
స్వచ్ఛపన్నీరాల ఝరులతో

ఈ పాట ఆ యక్షప్రదేశాలలో మారుమ్రోగింది. ఆ పాటకు అలకనంద ఆనంద మందినదా? అలకనందాదేవి!

ఈ భావం మనస్సులో తట్టిన మరుక్షణంలో అలకనందా నా శకుంతలా ఒకటేనా? అన్న ఆలోచన ఉద్భవించినది.

శకుంతలాదేవి అలకనందా ఒక్కటే! ఆమె సురల నదీరూపమెత్తి ఇక్కడకు చేరిపోయింది అనుకున్నాను.

41

అక్కడనుండి అలకనంద ఆనుకునే ఆ ప్రదేశం పర్యటనం చేద్దామన్న మహా కాంక్ష పుట్టింది నాలో. ఆ తొమ్మిది గంటలకూ ఆకొండ ఎక్కడం ప్రారంభించాను. ఏలా ఎక్కానో, ఎన్నిసారులు కూలి పడబోయానో, జారానో, కూర్చున్నానో, దేకానో తెలియదు. పదిగంటలయ్యే లోపున ఆ అలకాపుర ప్రదేశం చేరాను. ఆ ప్రదేశం పద్దెనిమిదివేల అడుగుల ఎత్తు ఉంటుంది. చుట్టూ ఇరువదిమూడు, ఇరువదినాలుగువేల అడుగుల శిఖరాలెన్నో అనంతంగా కనబడినాయి.

గాలి అతివేగంగా విసురుతూంది. మంచుతో నిండి, తెల్లటి నెరిసిన జుట్టు శిఖలుగా ముడివేసిన యోగి తపస్సు చేసుకొంటున్నట్లున్న ఒక చిన్నకొండ ప్రక్క ఉన్నచిన్న గుహలోచేరి, బిస్కత్తులుతిని, థర్మాస్ఫ్లాస్కులోని కాఫీ తాగి, స్కెచ్ తీసి పులకరాలతో ఒక బొమ్మ వేశాను.

ఆ బొమ్మ మధ్య నాట్యమాడుతూ ధవళాలక అలకనందానది తోచినది. ఆ నదీసుందరి మోము మా శకుంతల మోమే!

అలకనందా చిత్రము నేను వేయాలని వేయలేదు సుమా! అలావచ్చింది. ఆ గడియలలో అలా ఎందుకు వేశానో నాకే తెలియదు. ఎంత అందంగా వచ్చింది, ఆ రూపం! నాతో ఐక్యముకాని నూత్న యవ్వనదినాల శకుంతలా రూపం. ఒళ్ళు బంగారము, జుట్టు బంగారము. ధరించినవస్త్రాలు హిమధవళాలు. హిమమే వస్త్రాలుగా నేసిన సౌందర్య మా రేఖలలో, వంపులలో దృశ్యమైనవి.

ఎటుచూచినా హిమం లోయలలో దేవదారువృక్షాలు, ఘనీభూత హిమావృత పర్వతసానువులలో అంతర్వాహినులై అనేక దివ్యనదీబాలలు. వారెప్పుడూ బాలలే నిర్ఝరీసుందరులు కొందరు. నిత్యయౌవనలు. త్రిదశ ప్రౌఢాంగనస్థితి పొందేవారు, గంగా యమునాదినదీమ తల్లులు.

హిమాలయంలో ప్రతిప్రదేశం ఎవరు తిరుగగలరు? ఆ రహస్యాలను ఎవరు తెలిసికోగలరు? మహాకవులీ మహాప్రదేశాలను వర్ణించి వర్ణించి, చాలలేకపోయినారు. మనుష్యదేశాలమధ్య మనుష్యులకందని మాయాప్రదేశమై విస్తరించిఉన్న ఈ విచిత్ర పథాలలో మనుజునకు పనిఏమి? మనుష్యుని దుఃఖాలు, ఆనందాలు ఆవేదనలు, కాంక్షలు, సంతృప్తులు హిమాలయేశ్వరునకు తెలియనవసరమేమి? అవి ఆతని పాదాలనైనా అంటునా?

ఆస్థలంలోని మహదానంద మత్తతలోనుంచి విదల్చుకొని, ఎట్లు దిగానో, లోయలోనికి ఎల్లా నడిచానో, ఏదిక్కున వచ్చానో, మెలకువ వచ్చేసరికి శతధార దగ్గిర ఉన్నాను. శత ధారా సౌందర్యం వర్ణనాతీతమే. అక్కడ నూరు ధారలు నూరు వివిధశ్రుతులతో నారదమహతీవీణానాదం చేస్తూ పడుతున్నవి.

అచ్చటి పూవులలో ఒక మహాపుష్పము నాకు దర్శనమిచ్చింది. ఆ పుష్ప సౌందర్యం నేనేమి వర్ణించగలను? తెల్లని రేకులు, కాశ్మీరకుసుమవర్ణ హృదయం రెండువందల పుటాలున్న కమలాలకన్న పెద్దది. ఎన్నో తుమ్మెదలా పుష్పంలో

వాలుతున్నవి. మాత్రికి పోతున్నాను, ఆ పుష్పముల సువాసన ఇతర పరిమళాలను మించిపోతున్నది. నా పరిమళాలను మరచిపోయాను అనుకున్నాను. పుష్పస్పర్శనము ఒక మధురానుభూతిని నాకు కలుగజేస్తున్నది.

ఆ పుష్పాన్ని నేను సంపాదించలేకపోయాను, అది నా హృదయంలో ఒక వెలుగును ప్రసరించింది.

42

అలకాపుర బాహ్యసౌందర్యచిహ్నం సత్పథసరోవరం. ఆ సరోవరం మైలున్నర విశాలం. అత్యంత స్వచ్ఛనీలజలపూర్ణము. అలకాపురంలో మధ్య నుండేది చంద్రకుండము, దాని కొంచెం పైభాగమున సూర్యకుండమున్నది. అంతే ఎత్తున సత్పథాది సరోవరకుండాలు. వేడినీటి ఊటలు గర్భమందుండుట చేతనే, నీరు ఆ అతిశీతలంలోకూడా ఘనం కాకుండా ఉన్నాయి.

అలకాపురికీ దానిపైన ఆ హిమశిఖరాల ప్రదేశాన్ని చక్రతీర్థమంటారు. ఆ చక్రతీర్థంలో మానవవాసన పూర్తిగా కరిగిపోతుంది. ఏదో అనుభూతశాంతి హృదయాల నావరిస్తుంది. నాకా చక్రతీర్థ నిత్యవాసత్వం ఏల లభించకూడదన్న గాఢవాంఛ జనించింది.

సత్పథ సరోవరతీరాన నిలుచుండి, ఆ మధ్యాహ్నాన ఎదుట హిమాలయాలను దర్శిస్తే అవన్నీ ఎక్కడికో, ఏ ఆకాశానికో చేరుకొనిపోయే స్ఫటిక సోపాన పంక్తిలా కనబడ్డాయి.

ఈ దృశ్యానికే స్వర్గారోహణ దృశ్యమని పేరు.

సూర్యకాంతిలో ఆ పర్వతాగ్రప్రదేశాలు వెండి, రత్నసోపానాలులా కనుపించాయి. ఇక్కడనుండే పాండవులు స్వర్గారోహణము కావించారుట.

ఆ సోపానాల నెక్కడము అసంభవం. ధ్రువాలకు వెళ్ళిపోగలనా? మానవాతీత పథ సందర్శనం మానవులలో ఉన్న మానవత్వాన్ని నాశనంచేసి, వారికి మానవాతీతసత్వాన్ని అర్పిస్తుంది.

ఆ మానవాతీతత్వం అనుభవించగలం, వర్ణించలేము. ఆ ఆనందానుభవమే అమరత్వమేమో.

తోడుదారెరిగిన మనుష్యుడులేక ఎవ్వరూ ప్రయాణం చేయలేరట. అయినా అంతకుముందే ఒక సన్యాసులజట్టు ఒకటి ఆదారిని ప్రయాణంచేసి ఉండడంచేత వారి ప్రయాణంజాడలు స్పష్టంగా కనబడినవి. అదీకాక ఆ సన్యాసులను ఆ దారినిగురించీ ఆ దృశ్యాలనుగూర్చీ పూర్తిగా తెలుసుకున్నాను. అందుకనే నా కా దారి సుగమమైంది.

తిరిగి చక్రతీర్థము వచ్చి, ఇంకను దిగి శతధారల సందర్శించుచున్నప్పటికి సాయంకాలమైనది. వడగళ్లు కురియుట ప్రారంభించినవి. అత్యంత శీతలవాయువు వీవదొడగినది.

నా కాఫీ అంతా అయిపోయినది. ఓవల్టిన్ అయిపోయినవి. ఒక బండరాతిక్రింద దూరి, చమరీమృగంలా నేను మోసే సామానులు దింపి, గాలి రాకుండ ఒక గొంగళీ అడ్డుపెట్టి, నా స్టవ్వు వెలిగించి, వెలగకాయలంతఉన్న

నాలుగు వడగళ్ళేరి, నీళ్ళు కాచి, కాఫీ తయారుచేసుకొని త్రాగాను. సిగరెట్లు వెలిగించి రెండుగంటలలాగే కూర్చున్నాను. చీకటి అలుముకుపోయింది.

ఉన్నిగొంగడీ కోటుక్రిందఉన్న తోలుకోటులోపల ఉన్నివస్త్రాలు నాకు చలిబాధను కలిగించలేదు. ఒక గంట గడిచి వడగండ్లవాన వెలిసింది. గాలి జోరుమాత్రం తగ్గలేదు. శేషగిరాల మధ్యంచేత దారి పూడుకుపోయిన మాత్రం ధైర్యం.

తీర్థయాత్రకు పోయేవారంతా రానూపోనూ యాత్రకు రోజులు ప్రయాణం చేస్తారు. నేనున్న తావుకు దిగువను పన్నెండుమైళ్ళ దూరంలో [illegible] ఉంది. ఈ కొంచెం దూరంలోనే సర్వమానవజగత్తు నాకు వేలకొలది మైళ్ళు దూరమైపోయినట్లే తోచింది.

ఒక చిన్న జంతువు దాగేటందుకుమాత్రం సరిపోయే ఆ స్థలంలో ఇన్ని ఎండుచితుకులు పోగుచేసి మంటచేశాను. దేవదారుపుల్లలు బాగా మండుతూ సువాసన ధూపాలను ఎగజిమ్ముతున్నవి. ఆ విచిత్ర నిశ్చలతలో, నాకు సంపూర్ణమైన మెలకువే. నిద్ర రానేలేదు. మత్తయినా కలగలేదు. ఎన్ని భావాలు నిండిఉన్నా అవన్నీ అనిశ్చలతలో అంతర్భాగాలయ్యాయి. అలాగే కూర్చున్నాను. నా చేతిగడియారంలో రెండు అయ్యేసరికి నిప్పు ఆరిపోయింది. ఆ చీకటిలో, ఆ వెలుగులో, ఆ చీకటివెలుగులో అలానే కూర్చుండిఉన్నాను. నడుం నొప్పిపెట్టలేదు. ఆలోచనలు ఆఖరయ్యాయి. బుద్ధి నిశితత్వం తాల్చింది. స్పష్టమైన ఆలోచనలు మొక్కలు మొలిచి వృక్షాలై పుష్పాలు పూచినవి.

ఏ విషయమైనా మనుష్యుల బుద్ధిమీదినే ఆధారం. బుద్ధి ననుసరించి సిద్ధాంతం. సిద్ధాంతా న్ననుసరించి మనుష్యుల ఆచరణ ఉంటుంది. అన్ని ఆచరణలకు ఆతని స్వీయసిద్ధాంతాలు ఆధారం కాకపోవచ్చును. అవి చిన్న పనులు. అప్పటి తాత్కాలిక పరిస్థితుల ననుసరించి ఉంటవి.

కాలానికి మనుష్యుడు దూరమవడమేకదా ఎయిన్‌స్టైన్ నాల్గవపథము.

ఆకాశంలోని కొన్ని నక్షత్రాలకు మూడువేల సంవత్సరాలనాటి భూమిలోని చరిత్ర కనబడుతూఉంటుంది. కొన్ని తారలకు నూరు సంవత్సరాలనాటి చరిత్ర. ఇంక కొన్నింటికి ఏడాదిక్రిందటి చరిత్ర దర్శనము అవుతూ ఉంటుంది.

ఒకే క్షణంలో ఈలాంటి కాలవ్యత్యాసాలు విశ్వంలో ఉంటే, సంఘటన సందర్శనము మనుష్య మనుష్యునికి ఎన్ని తేడాలుగా ఉండాలి. అందులో వివిధ హృదయాలకు దృష్టివైవిధ్యమూ, గ్రహణవైవిధ్యము అనంతరూపాలుగా ఉన్నవి. ఈ వైవిధ్యస్థమై, వైవిధ్యాతీతమైన ఒక సత్యమేదో ఉండాలికదా! అది భౌతికానుభవంలోనే ప్రత్యక్షమవుతున్నప్పుడు, బుద్ధికతీతమైన మహాసత్యమొకటి ఉండాలికదా ?

ఈ సత్యము ఇతరు లెవ్వరూ బోధింపలేరు. ఎవరికివారే గ్రహించుకోవాలి, ఆలోచించుకోవాలి. గురువు మార్గంమాత్రం చూపిస్తాడు.

జనసమ్మర్దంలో సంగీతం వినబడదు. జనులహోరులో ఆలోచన ఏకధార కాదు. కళాశాలా శాస్త్రపరిశోధనాలయము వీధిలో పెట్టగలమా? అలాగే

సత్యాలను గ్రహించడానికి ఈలాంటి మానవజీవితాతీత నిర్మల నిశ్చల ప్రదేశాలు అనుకూలములు.

ఆ సమయంలో ఏవి నాలో చర్చించుకున్నా, నా కవి నిముషంలో నష్టమైపోయినవి. ఇంతలో, నేను స్టవ్ వెలిగించి నీళ్ళు కాచుకొని, ముఖ ప్రక్షాళనం చేసి, కాఫీకాచుకొని తాగుతుండగా స్వామిజీ నలుగురు సన్యాసులతో నన్ను వెతుక్కుంటూ అక్కడకు వచ్చారు.

ఆయన నన్నుచూచి ఆశ్చర్యపడి 'నాయనా! ఒక్కడవు వచ్చావని ఆలోచించాను. కాని నాకు భయం కలుగలేదు. అందుకని ధైర్యంగానే ఉంటిని గాని వడగండ్లవాన కురియడంవల్ల దారి తప్పిపోతావేమోనని తెల్లవారగట్ల బయలుదేరి వచ్చాము' అన్నారు.

ద్వితీయ భాగము

కైలాసేశ్వరుడు

1

హేమసుందరీదేవీ, ఇక్కడనుంచి జరిగిన మా సమాచారం యావత్తూ స్వామిజీ వ్రాశారు. మళ్ళీ నేను వ్రాయనవసరం లేదు. ఆయనభాష గంగా నిర్ఝరిణే. అదంతా ప్రతి వ్రాసుకొని ఈ నా జీవితచరిత్రలో రెండవభాగంగా స్వీకరిస్తున్నా. ఈ భాగం కొద్దే. ఆ పిమ్మట, నేను నీదగ్గిరకు వచ్చేటంతవరకు జరిగినది. నాలుగు ముక్కలు నేనే వ్రాసి నా చరిత్ర పూర్తిచేశాను. ఈ చరిత్ర ఉద్దేశము చిట్టచివర నీకు నివేదించాను...శ్రీనాథమూర్తి.

స్వామిజీ కథనము

శ్రీనాథమూర్తి ఎంతో ఉత్తముడు. ఆతన్ని చూడగానే నా కదేమో అనిర్వ్యాజమైన వాత్సల్యం కలిగింది. కర్మ దుర్విపాకంవల్ల ఆతని భార్య పోయినది. ఆతడు పశువైపోయాడు. ఈబాలకుని ముందు జీవితం అఖండ నిర్ఝరిణి వేగంతో ప్రవహిస్తూ, దేశాల పుణ్యవంతం చేయవలసి ఉన్నది.

శ్రీనాథమూర్తి ఉత్తమ శిల్పి కాగలడు. ఈనా డాతనికి ఎవ్వరి బోధలు రుచించవు. ఆతడే ఆతనిదారి వెతుక్కోవాలి. హిమాలయాలలోనే ఈతనికి దారి దొరుకుతుందని తోచింది. నాకు వెంటనే ఆతన్ని మాజట్టుతో కైలాసం రమ్మన్నాను. ఆతనితో నేను వాదించదలచుకోలేదు. ఆతనికి అవసరం వచ్చినప్పుడే ఇది దారి అని చూపిస్తాను. అది నిశ్చయము.

నారాయణ! నారాయణ! దివ్యభావాలకు కూడా అతీతుడవైన పరమేశా, బదరీక్షేత్రాంతరమూర్తీ, కైలాసక్షేత్ర పాలకా, అనంతప్రభూ, మేమంతా కైలాసం వస్తున్నాము. కైలాస పర్వత సందర్శన మహాపుణ్యం నీకే అర్పిస్తున్నాము తండ్రీ. సెలవా?

నాకిది పదిహేనవసారి కైలాసయాత్ర. కైలాసేశ్వరచరణాలకూ, నాకూ ఏదో విచిత్ర పవిత్ర సంబంధం ఉండి ఉండాలి. బదరీనాథ క్షేత్రంలోని అన్ని పుణ్యస్థలాలు శ్రీనాథమూర్తికి చూపించినాను. నారదశిల, నృశింహశిల, వరాహశిల, గరుడశిల, కుబేరశిల అనే పంచశిలలు, వహ్నితీర్థం, ప్రహ్లాదతీర్థము, నారదతీర్థము, కూర్మతీర్థము, ఋషిగంగ అనే పంచతీర్థాలు, చరణపాదుక, శేష నేత్ర, వేదధార, మాతామూర్తి, వ్యాసగుహ, భీమశిల అను షట్ పవిత్రస్థలాలు అతనికి చూపించి, శుభముహూర్తంలో కైలాసపర్వతోన్ముఖులమయ్యాము.

కొండలెక్కుటలో అతి జాగ్రత్తగా దారి చూచుకోవలసిఉన్నది. అనేక నదులలోయలు దాటవలెను. వర్షాలు వడగండ్లుపడుట ఎక్కువైనది. మానా ఘాట్ ఈదారి కంతకూ ఎత్తైన ప్రదేశం. ఇక్కడ నిలుచుండి శ్రీనాథమూర్తి నన్నుచూచి 'స్వామిజీ మనం స్విడ్జర్లాండులోని బ్లాంకు శిఖరంకన్న ఎత్తైన ప్రదేశంలో ఉన్నామండీ' అన్నాడు.

ఆ ప్రదేశానికి ఏటువైపు చూచినా లోయలు క్రిందకు దిగిపోతున్నాయి. మేము నిలుచున్న ప్రదేశం అసలు హిమాలయశ్రేణికి వెన్నెముక. ఆ వెన్నెముక శ్రేణిలో ఎవరెష్టు, గురుమాంధాత, నందపర్వత, కాంచనగంగ, గౌరీశంకర, ధవళగిరి, గోడ్విను పర్వతశిఖరాలున్నాయి. అందులో ఎన్నో శిఖరాలు మాకు కనబడినాయి.

మానాఘాట్ నుంచి ప్రయాణాలు చేసుకుంటూ అడుగుమాత్రం వెడల్పు గల దారుల హిమపాత ప్రవాహాలపై ప్రయాణించాము. ఒకచోట ఆకాశమంటే పర్వతసానువు. ఈ ప్రక్క పాతాళమంటే లోయ; పర్వతాలు, నదులు, రాళ్లూ; రోజుకు ఆరు, ఎనిమిది మైళ్ళకన్న ఎక్కువ ప్రయాణం చేయలేము.

ధాప్పానగరం హిమాలయశ్రేణికి ఆవలివైపు పర్వతపాదాన ఉన్నది. ధాప్పానుండి, పధ్నాలుగువేల అడుగుల ఎత్తునుంచి పన్నెండువేల అడుగుల ఎత్తుకు జీలంనది లోయలోనికి దిగి, ఆ నదీతీరాన చిరచిలింగ్ గ్రామం చేరుకున్నాము. చిరచిలింగ్ గ్రామం నుండి మూడు రోజులు ప్రయాణం చేస్తూ జ్ఞానిమామండి నగరం చేరాము. ఈ నగరం పెద్ద వర్తకస్థానం. ఇక్కడే హిందూదేశ వస్తువులు, టిబెట్టువస్తువులు మారకం జరుగుతూ ఉంటవి. ఇక్కడ చక్కని పాశ్మీనా ఉన్నిగుడ్డలు, శాలువలు, కస్తూరి, శిలాజిత్తు, ఉన్ని మొదలైనవి టిబెత్తువారు అమ్ముతారు. ఆయుర్వేదౌషధాలకు పనికివచ్చే ఓషధులనేకం త్రివిష్టపులు ఈనగరంలో అమ్ముతారు. వెండి బంగారముల ఖడ్డీలుగా జేసి అమ్ముతారు.

భరతదేశాన్నుంచి నగలవస్తువులు, పగడాలు, ముత్యాలు, కుంకుమ పువ్వు, తేయాకుడబ్బాలు, అత్తరుడిబ్బులు, అగరువత్తులు, ధూపసామానులు, పచ్చకర్పూరం, హారతికర్పూరము, బియ్యమూ, దూదివస్త్రాలు, ఇత్తడి, రాగి మొదలైన లోహాలు, అద్దాలు, దువ్వెనలు, దీపాలు, కొవ్వొత్తులు, సూదులు, కత్తెరలు, ఉక్కుసామానులు, ఇనపసామానులు ఇంకా ఎన్నో త్రివిష్టపానికి ఎగుమతి అవుతాయి.

2

[illegible] మా సంచులన్నీ తనిఖీచేసి, కొద్ది పన్ను విధించారు టిబెట్టు [illegible]. అక్కడ[illegible]లో నన్నెరిగినవారు చాలామంది ఉన్నారు. అక్కడి [illegible], నాకూ చాలా స్నేహం. అవసరమైతే దారిలో [illegible] కలగకుండా ఉండడానికి కొంతమంది టిబెట్టు పోలీసువారిని రక్షకులుగా ఇస్తామని వారంటే 'మేము చాలామంది ఉన్నాము. మాకేమీ భయంలేదని నేనన్నాను.

ఖానిమామండీనుండి మాజట్టు బయలుదేరింది. మధ్య, గ్రామాలు ఉన్నా లేకపోయినా శ్రీనాథమూర్తిడేరా, రాజపుత్ర జమీందారునిడేరా వేస్తే మాకందరికీ చాలా సరిపోయేవి. గుఱ్ఱాలకూ, చమరీమృగాలకూ టార్పాలిన్‌లో డేరాలు తయారుచేసి వానినందులో కట్టేసేవారం. కూలీలకు టార్పాలిన్‌లతో చక్కని గుడారం నిర్మించేవారం.

ఆ ప్రకృతి సౌందర్యం వీక్షిస్తూ మూర్తి సర్వమూ మరచిపోయేవాడు. ఆతని ధ్యానమంతా ఏదో మహాభావసందర్శనాభిలాషియై ఉరకలు పెట్టుతూన్నది.

ఈ సమయంలో శ్రీనాథమూర్తి నాదగ్గరకు వచ్చాడు.

'స్వామిజీ! భగవంతుడంటే ఏమిటి?' అని చిన్నబిడ్డలా ప్రశ్నించాడు. ఈవిషయమైన చర్చ ఆతడు చేసుకోక, గ్రంథాలు చదవక ఆప్రశ్న వేయలేదు. అతనిలో ఈ పరమభావాన్నిగూర్చి శిశుత్వం వచ్చింది. అదేకదా సాధకుని ప్రథమస్థితి!

నేను: నాయనా భగవంతుడొక వ్యక్తికాదు. అఖండ మానవుడూ కాదు.

మూర్తి: విష్ణు, శివ, అమితాభ, జెహోవాది భావాలన్నీ మానవుని శక్తికి కొన్ని కోట్లకోట్ల రెట్లు శక్తిగల మూర్తిని భావించినవేకాదా అండి.

నేను: అలా మనుష్యులు భావిస్తున్నారు. ఒక్కొక్కప్పుడు తమకు సన్నిహితునిగా, పరమబంధువుగా కూడా భావిస్తారు.

మూర్తి: ఆలా భావించడంవల్ల మానవునికి స్వశక్తి నీరసించి, అస్వతంత్రత ప్రబలి తన పురోగామిత్వానికి తానే అడ్డుతగలడం కాదాండి?

నేను: మనుష్యుడెందుకు పురోగామి కావాలి?

మూర్తి: లేకపోతే నశించి పోతాడు.

నేను: బుజువుచేయి.

మూర్తి: ప్రకృతిలో వస్తువులు పెరగాలి. లేకపోతే నశిస్తాయి.

నేను: సముద్రం పెరుగుతోందా? కొండలు పెరుగుతున్నాయా? ప్రపంచంలో ఉన్నగాలి పెరుగుతోందా?

మూర్తి: అవి రూపాలు మారుతున్నాయి గదాండి.

నేను: మనుష్యుడు పెరుగునా! తక్కినశక్తులు మారునా, ప్రకృతిలో వస్తువులు పెరగాలి, లేకపోతే నశించాలంటావేమి?

మూర్తి: ప్రకృతి అంటే చేతన ప్రకృతి అని నా ఉద్దేశం?

నేను: ప్రాణంగలవన్నీ పెరుగుతున్నాయి కాదా? పదేళ్ళనాటి జనాభా నూటముప్పైకోట్లయితే, ఇప్పుడు ప్రపంచంలో నూటయాభైకోట్ల పైచిల్లర పెరగలేదా? అందులో ఏకొద్దిమందో తప్ప తక్కినవాళ్లు భగవద్భావాన్ని నమ్మినవాళ్ళేకదా? ప్రకృతిలో మనుష్యులు తప్ప తక్కిన ప్రాణికోట్లకు భగవంతుడున్నాడని, లేడని భావాలు లేవుకదా? ఒకవేళ ఉన్నా, ఉన్నదీ లేనిదీ మనకు తెలియదు. అనేకరకాల ప్రాణికోట్లు నశించాయి, వానిలోంచో, విడిగానో కొత్త ప్రాణికోట్లు ఉద్భవించాయి. వానికి పురోగామి కావాలనిగానీ, ఆగిపోదామనిగాని ఆలోచనలేదు. వాని పెరుగువిరుగులు ఆ పురోగామిత్వంమీద ఆధారపడి ఉండలేదు. కనక నువ్వు ప్రారంభించిన ప్రాతిపదిక నిరాధారం! ఇంక నీ వాదన మనుష్యుని పురోగామిత్వ, తిరోగామిత్వాల విషయమై సూత్రమేకదా?

మూర్తి: అవునండి. మనుష్యుడు వృద్ధిపొందడమే, ఆరోగ్యవంతుడవడమే, సర్వసంపదలు సమంగా అనుభవించడమే కోరుతాడు అంటే, మనుష్యుడార్థికప్రాణి. ఆర్థికంగా సమత్వం కోరుతాడు. అది రావాలంటే భగవంతుడు, కర్మ, మోక్షము, నిర్వాణము, మళ్ళీ జన్మ అనే భావాలు అతని పురోభివృద్ధికి అడ్డాలుకదా?

నేను: ఆర్థిక సమత్వం కోరేవాడికి భగవంతుడు వద్దని చెప్తాడా అంటే, ఒక మనుష్యునిలో ఉన్న భగవద్భావం 'నువ్వు ఆర్థికంగా సమంగా ఉండకు' అని బోధిస్తుందా?

మూర్తి: అంటే, మనుష్యుడు తనలో ఉన్న ఎచ్చుతగ్గులు ఆదికర్మనుంచీ వస్తున్నాయనిన్నీ, కర్మకూడా భగవత్స్వరూపమనిన్నీ, ఎచ్చుతగ్గులు ఉండడమే భగవంతుని ఇచ్ఛఅనీ నమ్మి, పెద్ద అలసత్వం సంపాదించుకొని, తన ప్రయత్నాలనుండి విరమించి, నిస్పృహ పొందుతున్నాడు కదా అండి?

నేను: ఇంతవరకు భగవద్భావమే లోకం అంతా నిండిఉన్నదికదా. ఏ చార్వాకులో, ఏ ఇంగర్‌సాల్‌వంటివాళ్ళో దేవుడు లేడని వాదించవచ్చు. అంతే. కాని భగవంతుడున్నాడని నమ్మేవారు కోట్లు ఉన్నారు. అయినా ఒక పరిణామంనుంచి ఇంకో పరిణామం వస్తూనేఉంది. రాజ్య విధానాలు, శాస్త్రవిధానాలు, జీవితవిధానాలు అనేకం మార్పులు పొందాయి. ఆ మార్పులన్నీ చాలా ఉత్కృష్టమైన మార్పులని మీరంతా వాదిస్తూనే ఉన్నారు. భగవద్భావం ఎల్లా తీసుకువచ్చిందా మార్పులు? మీతండ్రి భగవంతుని నమ్మితే, లేడని వాదించగలిగిన నీవెలా ఉద్భవించగలిగావు? నువ్వు పురోగమ స్వరూపానివా? తిరోగమ స్వరూపానివా? అలాగే లెనిన్ తండ్రో, తాతో భగవంతుని నమ్మినవాడేకద! ఆ వంశంలో భగవంతుని నమ్మని లెనిన్ ఏలా ఉద్భవించాడు?

మూర్తి: నన్ను ఆలోచించుకోనియ్యండి.

మూర్తి నాకు నమస్కరించి వెళ్ళిపోయాడు. ప్రజలు భగవంతుడున్నాడని ఒప్పుకుంటే ఏమి ఒలికింది, లేకపోతే ఏమినష్టమైంది? భగవంతుని పేరిట

జరిగే ప్రాణి హింస అనంతంకదా. మనుష్య హింసకే వెరవని భక్తులు దేనికి వెరుస్తారు? మనుష్యుణ్ణి పశువుచేసే భగవద్భావంకన్న, మనుష్యుణ్ణి మనుష్యుడుగా ఉంచే నాస్తికభావమే న్యాయంకాదా అనుకుంటూ కూర్చున్నాను.

మూర్తి ఒక్కడేపో ఆలోయలో కొండలలో నడిచి కొంత దూరం పోయాడు. మనుష్యుడు ముందుకు నడిచినా, వెనక్కు నడిచినా ఒక్కటే! వెనకాముందు లెక్కలున్నవి? తూర్పు ముందా, పడమట వెనకవుతుందా? తూర్పుపడమర భూమిలో సాపేక్షపట్టికదా. ఎవరు ఎట్లు నడిచినా, చుట్టు చుట్టి యథాస్థానానికే వస్తారు.

గోళాకారంగా ఉన్నదీభూమి. గోళాకారంగా ఉన్నదీ విశ్వం. గోళాకారంగా సర్వశక్తులూ స్పందిస్తాయి. గోళాకారంలో ఏదిమొదలు ఏది పురోగామి, ఏది ఆశయం?

3

మరల నా కైలాసేశ్వరుణ్ణి సందర్శిస్తున్నాను. భోజన ప్రియునకు చక్కని మిఠాయిలు, వస్త్రప్రియునకు పట్టువస్త్రాలు ఏ నరాలను స్పందింప జేస్తాయో కదా? మనుష్యుడు వాని దర్శనమాత్రాన ఉప్పొంగిపోతాడు.

నాబోటి జ్ఞానపిపాసులకు కైలాస సందర్శనము అత్యంత మాధుర్యాలను జీవితమంతా ఏల ప్రసరింప చేస్తుందో భౌతికవాదులకు ఏమి తెలుస్తుంది?

మూర్తి ఓకూలీని వెంటపెట్టుకొని ఆలోయలో ఎక్కడికో పోయాడు. అతనికి హిమాలయ సందర్శనము ఆనందం సమకూర్చింది. రంగుల కళ్ళజోళ్ళ తోనూ, కళ్ళకా రంగుల అద్దాలజోడు లేకుండాను, సర్వకాలము ఆ శిఖరాలను, పర్వత సానువులను పరిశీలిస్తూ తన చిత్రలేఖనాలు విన్యాసం చేసివేస్తున్నాడు.

మూర్తికి కైలాసపర్వతముకడ ఏదో విచిత్ర పరివర్తనము కలుగుతుందనే నా నమ్మకం. కైలాసపర్వతానికి అనతిదూరంలో ధాన్యకటక సంఘారామం ఉంది. దానిని గ్యాపాంగు సంఘారామం అంటారు త్రివిష్టప బౌద్ధులు. అచటి సంఘా రామాచార్యుడైన లామా తొంబదిఏళ్ళు దాటిన వాడు, అఖండ విజ్ఞాని. సత్వసంపన్నుడు. అగతానాగతవేది. అర్హతుడు. ఆయన మహాశిల్పి, చిత్రకారుడు. నా కెన్నియో విషయాలు పూర్వశిల్పాన్నిగురించి బోధించారు. ఆయనకడ మూర్తిని కొన్ని నెలలుంచ దలచుకొన్నాను. నేను కైలాస ప్రదక్షిణం చేసేటప్పుడు మూర్తిని నాతో తిప్పుతాను.

మేము అయిదురోజులు దుర్గమమైన జీలంనదీలోయలో ప్రయాణం చేశాము. రావణహ్రదం చేరాము. మూర్తి నా కడకు పరుగుపవచ్చి 'స్వామీ ఈ చెరువు నేనా మానససరోవరం అంటారు'? అని అడిగాడు.

'కాదుబాబూ ఇది రావణహ్రదం. ఈ ప్రదేశాలలో అనేకం మంచి నీళ్ళ చెరువులున్నాయి'.

'రావణహ్రదం! కైలాసాన్ని పెకలించి తన లంకకు తీసుకొనిపోవాలని ప్రయత్నించిన రావణాసురుని గాథతో సంబంధం ఉందా స్వామీ?'

'అప్రమయమూర్తి, నఖాలతో తవ్వి కొండ పెకలించాలని ప్రయత్నిస్తే ఆతడు భంగపాటు పొందాడట. కాని ఆ త్రవ్వడంవల్ల ఈ హ్రదం ఏర్పడిందట.'

'మనవాళ్ళకి ఏమి విచిత్రభావాలండీ. ప్రతి ప్రకృతివైచిత్ర్యానికీ ఒక చక్కని గాథ కల్పిస్తారు.'

'కల్పించడం అంటే నీ ఉద్దేశం?'

'లేనిది సృష్టించడమనే!'

'లేనిది ఎవరికి?'

'.........'

'అందరికీనా?'

'అవును.'

'ఉందని గుర్తించేవస్తువు ఉందని ఎల్లా తెలుస్తుంది?'

'చూపులు చూస్తే, మనస్సు గ్రహిస్తుంది.'

'చూపులు చూచినా, మనస్సు గ్రహించపోతే?'

'చూచినా ఒకటే, చూడకపోయినా ఒకటే!'

'అంటే చూపులు నిమిత్తమాత్రం మనస్సు అసలుశక్తి అనికదా నీవాదన. సరే. చూపులు లేకుండా మనస్సు గ్రహిస్తే?'

'మనస్సు గ్రహించడానికి ఏదైనా మార్గం ఉండితీరాలండి.'

'మనస్సు పై అధికారి అనుకో. పై అధికారికివచ్చే విన్నపాలు క్రింద ఉన్న అధికారసోపానం వెంట వస్తవనుకో! ఆ అధికారే క్రింది అధికారులతో సంబంధం లేకుండా తానే స్వయంగా విషయం దర్యాప్తుచేసుకొని, విషయాన్ని గూర్చి తీర్పు ఇవ్వగలడా?'

'ఇవ్వగలడండి: కాని ఈ పోలిక సరియైందికాదు. తెలుపురంగు ఒక వస్తువు ఆధారంలేకుండా ఉండలేదు. అల్లాగే మనస్సు ఇంద్రియాల ఉపాధి లేకుండా వ్యక్తంకాదు.'

'విశ్వంలో విద్యుచ్ఛక్తి ఉంది. అది ఉపాధిద్వారా వ్యక్తం అవుతుంది. కాని ఉపాధికూడా ఆ విద్యుత్ స్వరూపమే అనికదా శాస్త్రజ్ఞులంటారు. అంటే విశ్వంలో ఉన్న ప్రతి అణువూ ఎలక్ట్రాన్, ప్రోటాన్ మొదలైన సూక్ష్మాతి సూక్ష్మశక్తి కణాల కూడికనేగా మీఉద్దేశం? ఆ విద్యుత్ వ్యక్తం కావాలంటే తనతో చేయబడిన వస్తువుద్వారా వ్యక్తమవుతుంది. మనస్సునుంచే సర్వ ప్రకృతీ ఉద్భవించింది, సర్వ ప్రకృతిలోని వస్తువు మనస్సు. ఆమనస్సు ఒక ఉపాధిద్వారాగాని వ్యక్తం కాకపోవచ్చును. కాని మనస్సు ఉపాధి అవసరంలేకుండా ఉండి, ఇతర విషయాలను గ్రహిస్తుందికదా?'

'చిత్తం.'

'అలాంటి మనస్సు సృష్టించిన ఈ విచిత్రభావాలు వట్టికల్పన లెలా అవుతవి మూర్తీ? మనస్సు ఇంద్రియాలను ఉద్భవింపజేసినట్లే భావాలనూ ఉద్భవింపజేస్తుంది. భౌతికమైన ఈ పదార్థా లెలాంటిసత్యమో భౌతికేతరమైన భావాలూ అలాంటివే; కనక ఒక భౌతికవిషయం ఎంత ఆనందదాయక మౌతుందో, మానసిక

మైన ప్రశంసయూ ఉంది అందమైనాయుకి వే! శాస్త్రకారుడు టిబెట్టునుగూర్చి తెలుసుకోవాలని ఎంతో ప్రయత్నించారు. అనేకులు పరిశోధకులు కష్టపడి, మానససరోవరంలో దిగి, ఈ టిబెట్టు రహస్యాలను కొంత గ్రహించారు. అల్లాగే భారత క్షేత్ర మహిమకీ ఇన్నివేలసంవత్సరాల ఆకారం అంటే, ఈ జ్ఞానం మనుష్యులెందుకు సంశోధించలేకపోయారు? ఎవరెస్టు శిఖరము ఇరవైతొమ్మిదివేల పైచిల్లర అడుగుల ఎత్తుంటే ఏమి. అందుకు ఒకవేయి అడుగులు తక్కువుంటే ఏమి? ఆశిఖరం తన్నో నన్నో మహోన్నతమైనది పూజిస్తావా? ఈలాంటివిషయాలు తెలుసుకోవడం అనవసరం. అంతేకాని శాతవాహనులు ఆంధ్రులా, మహారాష్ట్రులా? వాదు ఏదైనా, లోకులు నమ్మినదే. ఇదంతా మానసికం. అలా మానసికంగా ఊహలు కల్పించడం అనవసరం. అందువల్ల వచ్చే నష్టమేమీ లేదు.

నా ఉపన్యాసం అవగానే మూర్తి నాకు నమస్కరించి ఆలోచనతో రావణహ్రదం పక్కన కూర్చుండి ధ్యానంచేయడం ప్రారంభించాడు.

4

రావణహ్రద సౌందర్యము, మానససరోవర సౌందర్యముతో సరిపోల్చలేము. రావణహ్రదంలో ఆధునిక సౌందర్యమూ, చిత్రిణీజాతి స్త్రీ మనోహరత్వము విలసితమూతుంది. మానససరోవర సౌందర్యం అలౌకికము. పద్మినీజాతి స్త్రీవలె ఆ సరస్సు ప్రత్యక్షమూతుంది. సరస్వతీదేవి వలె నాట్యం చేస్తుంది, రాజహంసివలె నడయాడుతుంది, యజ్ఞాగ్ని శిఖాకాంతితో విక సిస్తుంది. మానససరోవర సందర్శన మాత్రాన పూర్వకల్మ పటాపంచ లవుతుంది. బ్రహ్మానందము సన్నిహిత మవుతుంది.

డెబ్బదిరెండు మైళ్ళ వైశాల్యం గలిగి నిర్మల నీల నీరాలతో తెల్లటి ఆ మంచు ప్రదేశంలో సతీదేవి ధవళవక్షోజ నీలచూచుకంవలె బిడ్డలైన భక్తులకు దర్శన మిస్తుంది.

సకల విశ్వాత్మికమగు ఆధిమానసిక ప్రతిబింబ మీ మానససరోవరం.

విశ్వంలో భూగోళము, విచిత్ర భగవల్లీలారంగము. ఆభూగోళంలో భరతదేశం విశ్వమాత. ఆ మాతకు వక్షోజాలు హిమాలయాలు; హృదయం బదరీ నారాయణం, మనస్సు మానససరోవరం, శిరస్సు కైలాసం, సహస్రారం కైలాసశిఖరం. ఈ రాజరాజేశ్వరీ భావం, ఈ కామకామేశ్వరీ భావం, నాబోటి యోగ విద్యార్థులకే దృశ్యాదృశ్యం.

శ్రీనాథమూర్తి మానససరోవరాన్ని చూచి నిర్విణ్ణుడై, ఆ దివ్య సౌందర్యం ఆతన్ని ముంచెత్తగా, ఆనందం ఆతన్ని వణికించగా, అశ్రుబిందువులు గంగాధారలై ప్రవహింప నవ్వుతూ, వెక్కి వెక్కి ఏడ్చినాడు. కొంత సేపటికి సమ్హాళించుకొని, ఆతడు యోగివలె కౌపీనమాత్రధారియై, ఆ భయంకర శైత్యంలో నాతోపాటు మానససరోవరంలో స్నానం చేశాడు. ఒంటినిండా బూడిదపూసుకొని శుభ్రవస్త్రాలు ధరించి నెగడిదగ్గర కూర్చుండి ఉత్త

రాన ఆకాశంలో దివ్యదర్శనం ఇచ్చే కైలాసేశ్వర శిఖరానికి అభిముఖుడై, పద్మాసనాసీనుడై, కన్నులు మూసికొని ధ్యానంలో మునిగిపోయినాడు.

నే ననుకున్న ముహూర్తం వస్తూఉంది. ఆతర్వాత అతని అదృష్టం. ఆ ముహూర్తానికి అతన్ని సిద్ధంచేయాలి. అతనితో వాదించాలి. అతడు తనలో తాను చర్చించుకునే విధానమే మార్చాలి. ఇవి నా కర్తవ్యాలు.

అలా ఏదో ఒక విచిత్రమైన యోగంలో నిశ్చలుడైనాడు శ్రీనాథమూర్తి. ఆ విచిత్ర యోగంలో ఇరవై నిముషాలుండి, లేచి తిన్నగా నా దగ్గరకు వచ్చినాడు. 'స్వామీ ఈ శుభముహూర్తంలో నాకేదైనా చిన్న మంత్రం ఉపదేశించండి. నా జీవితంలోని కల్మషం కడిగి నన్ను పరమ జ్ఞానోన్ముఖునిగా చేయగలిగిన మంత్రం దయచేయండి!' అని ప్రార్థించాడు.

వచ్చిం దా పుణ్యముహూర్తం!

'సరేనయ్యా నీకు దక్షిణామూర్తిమంత్రం ఉపదేశిస్తాను. అది ఒక లక్ష నెమ్మదిగా పునశ్చరణచేసుకో. తర్వాత ఓపిక ఉంటే మంత్ర బీజాక్షర లక్షలు పునశ్చరణ చేసి శాంతిహోమమూ, సంతర్పణ చేయి' అన్నాను. అతని కా మంత్రం ఉపదేశించాను. ఆ సమయంలోనే నూటఎనిమిది సార్లు ఆ మంత్రాన్ని అతనిచేత నేను చెబుతూ పునశ్చరణ చేయించాను. మధ్యాహ్నం పన్నెండింటికి మా భోజనాలయ్యాయి.

శ్రీనాథమూర్తి దూరంగా గోచరమయ్యే కైలాసపర్వతాన్ని, మానస సరోవరాన్ని చిత్రంవేసుకుంటూ సాయంకాలం నాలుగింటివరకు గడిపాడు.

ఈలోగా సేవకులు మా గుడారాలు చుట్టివేసి గుర్రాలమీద ఎక్కించారు. మేము నాలుగున్నరకు బయలుదేరి రెండుమైళ్ళు నడిచి, ఆ సాయంకాలము మానస సరోవరానికి వామతీరానవున్న కొద్దిమంది టిబెట్టులామాలున్న ఒక చిన్న బౌద్ధ సంఘారామంలో మకాం చేశాము.

ఆరాత్రి శ్రీనాథమూర్తి జపం ముగించి నాదగ్గరకు వచ్చి, 'స్వామీ! ఈరోజుల్లో మాలోకం అంతా అనేక అనుమానాలతో నిండిఉంది. నిశ్చయాలు ఒకరికీ లేవు. ఒకవేళ ఏదైనా నిశ్చయం ఉంటే, అది పక్వం కాకుండా ఊదరకొట్టి పండించిన అరటిపండులాంటి నిశ్చయమే' అన్నాడు.

'ఏమిటవి బాబూ! నాకు శక్తి ఉన్నమట్టుకు నీ అనుమానాలు పోగొట్ట ప్రయత్నం చేస్తాను' అని జవాబిచ్చాను.

'మా యువకలోకంలో ప్రపంచానికి సరియైనస్థితి కమ్యూనిజం అని. అందుకు దారి ప్రజావిప్లవంవల్లనే అని. ఆదారిలో భగవంతుడులేడు, ఆదారిలో మతాలులేవు, ఆత్మఉందని నమ్మం. మతగ్రంథాలు, మానసిక వైపరీత్యాలు. వీటి అన్నిటిపైనా ఆధారపడిన కళ హీనము. 'కళకోసం కళ' అనటం క్షమింపరాని ద్రోహం. ప్రజాభ్యుదయ స్వరూపంకాని కళ, నీరసుని కూని రాగాలవంటిది.

'అహింసలో మగతనంలేదు. అది మానవలోకాన్ని నాశనం చేస్తుంది. సద్గుణాలు సమయానుకూల నటనాలుమాత్రం పుణ్యదయా ధర్మ సత్యశౌచాలు

వేనక్కులా గోశక్తులు. ఆధ్యాత్మిక సమత్వం, తర్వాత రాజకీయ సమత్వం ప్రపంచానికంతటికీ కర్తవ్యమైనధర్మం. జాతులు అనవసరపు అడ్డుగోడలు; దేశాలు భూగోళ భాగాలుమాత్రం. ఇవన్నీ మాబోటిగాళ్ళ వాదనలు. మీ అభిప్రాయం సెలవియ్యాలి'.

5

మానస సరోవరం తీరంలో నుంచుని మోహంగా ప్రత్యక్షమయ్యే కైలాస పర్వతాన్ని, మానస నిర్మల హృదయంలో ప్రత్యక్షంఅయ్యే ఆ దివ్య పర్వతిచ్ఛాయను చూస్తూ సర్వ ప్రపంచమూ మరచిపోవచ్చును.

మానససరోవరానికి, కైలాసానికి ఉన్న శ్రుతి, పద్మానికీ, సూర్యోదయానికీ ఉందునా? సుందర శ్రీవిలసిత వనితా వక్షోజాలకూ, ముత్యాల హారానికి ఉంటునా? విశాలదీర్ఘ వినీల పక్ష్మాంకిత లోచనాలకూ, వాలుచూపులకూ ఉంటునా? సౌందర్యానికీ, ఆనందానికీ, పారిజాతానికీ, పరిమళానికీ ఉందునా?

ప్రభూ! కైలాసమూర్తీ! నీవే ఈ పర్వతప్రభువువు! నీవే సర్వలోకాధినాయకుడవు, నీవే పరమసృష్టిస్వరూప నృత్య వినోదివి. నీ బంగారుజటలు సర్వ విశ్వ ప్రసరిత ప్రాణకాంతులు, నీ హస్తాలు సర్వసృష్ట్యాధార చైతన్యాలు, నీ త్రినేత్రాలు, సర్వశక్త్యాత్మికవస్తు, వస్తుసౌందర్య, సౌందర్యానందాలు.

ఓ పరమేశ్వరేశ్వర! నీవు యోగివి, యోగస్వరూపుడవు, యోగాతీతుడవు. నీవు మాతవు. మానమవు, మేయమవు. నీవు జ్ఞాతవు, జ్ఞానమవు, జ్ఞేయమవు.

ఓ స్వయంభూ, నీకు ఉనికిలేదు. నీకు చేతనములేదు, నీవుమాత్రమున్నావు.

ఓ సదాశివా! నీవు కర్తవు, కర్మవు, క్రియవు. నీవు మహాకావ్యానివి. నీవు రసమవు, స్థాయీ, సంచారీ, విభావానుభావసాత్త్విక భావాలు నీవే. నువ్వు చిత్రకారుడవు, కుంచెవు, వర్ణాలు, ఫలకానివి, చిత్రమవు. నువ్వు వచనమవు, అన్వయానివి. నీవేవ్యాకరణమవు.

ఓ గుణాతీతా! నువ్వు విరోధివి, స్నేహితుడవు, తండ్రివి, కుమారుడవు. నువ్వు దారివి. దారినడిచేవాడివి, గమ్యస్థానానివి!

నిన్ను సందర్శించిన పరమాద్భుతానందంలో, ఆటలలో చిన్నబిడ్డల ఆనందం, యువతీయువకుల ప్రేమానందము, కుటుంబికి సంపత్సముపార్జనానందము, జ్ఞానికి విభూత్యానందము అణువులుమాత్రము.

కైలాసేశ్వరుని సందర్శిస్తున్న శ్రీనాథమూర్తి మనలోకంలో లేడు. కొద్దిమంది మాత్రమే సందర్శించిన మహాదృశ్యమాతడు సందర్శించాడు. ప్రకృతిలోని ఒక సౌందర్య ఖనిని సందర్శించాడు. ఆతనిలో అహంభావము, గర్వం లేకెత్తాయి, ఆతనిలో కళాతృష్ణ గట్లుతెగి పరవళ్లెత్తుతున్నది. ఆతనిలో ఎక్కడో దాగిఉన్న నిశ్చలభక్తిలో స్పందనం కలిగింది. ఈ త్రివేణీ సంగమజమహానదికి ఆతడు నిజమైన భగీరథుడు కావాలి!

భోజనాలై విశ్రమిస్తున్నప్పుడు, నాదగ్గరకువచ్చి కూర్చున్న శ్రీనాథమూర్తివైపు తిరిగి, 'బాబూ నువ్వు నిన్నడిగిన ప్రశ్నలకు నాకు తోచిన సమా

ధానాలు కొన్ని చెపుతాను విను. ఆ సమాధానాలు నీ సందేహాలకు సరియైన సమాధానాలు కావు. నీ సందేహనివృత్తి నువ్వే చేసుకునేందుకు తోడ్పడుతాయి. అంతే! నీ సందేహాలు, నా మాటలూ సమన్వయం చేసి ఆలోచించుకో. నీకే నెమ్మదిగా జవాబులు దొరుకుతాయి.' అన్నాను.

'చిత్తం స్వామిజీ!'

'భగవంతుడు ఒక పెద్దమనుష్యుడు కాడు. అయితే అతడు ఉన్నాడో, లేడో మనక్కు అక్కరలేదు. ఆత్మ ఉన్నదని నువ్వు నమ్మవద్దు. ఆత్మానాత్మ విచారణ, ఆస్తినాస్తివిచారణ, మానవదైనందిన చర్యకు సంబంధం కలుగజేసుకో నవసరము లేదు. మతగ్రంథాలు చదవ నవసరం లేదు. ఇంక అహింసను గూర్చి, పుణ్య, దయా సత్యశౌచాలను గూర్చి, నేను స్పష్టంగా మాట్లాడుతాను. జాతు లను గూర్చి, దేశాన్ని గూర్చీ చివర నా అభిప్రాయం చెప్పగలను.'

'చిత్తం.'

'హింస అంటే ఏమిటి?'

'మనుష్యుని చంపడం. శారీరకంగా, మానసికంగా మనుష్యుని బాధ పెట్టడం.'

'కాబట్టి, మనుష్యుని చంపడం తప్పులేదు, చావగొట్టడం తప్పులేదు, మను ష్యుని మానసికంగా బాధపెట్టడం తప్పులేదు. అది మగతనం అని మీ వాదనా?'

'అంటే ఏదైనా మనుష్యలోకానికి మంచిది అని తోచిన స్థితిని తీసుకు రావడానికి అడ్డు అని తోచే మనుష్యులనందరినీ, చంపవచ్చు, కొట్టవచ్చు, మాన సికంగా బాధించవచ్చు.'

'ఇంకో మనుష్యుల జట్టుకు వారికి మంచిదన్న స్థితి, మీ జట్టుకు మీదు మంచి దన్న స్థితి. ఒకదానికొకటి అడ్డం వస్తే ఆ జట్టును మీరూ, మీ జట్టును వారూ చంపుతూ దారి నిష్కంటకం చేయవచ్చునన్న మాట? ఈ రెండు జట్టులూ సమాన బలం కలవి అయితే ఒకదాన్ని ఒకటి నాశనం చేసుకొని రెండూ మాయం కావాలి కదా! ఒకటి ఎక్కువ బలం కలది అయితే, రెండోదాన్ని నాశనం చేసి, తానుకొంత నాశనం అయి తర్వాత ముందుకు నడవాలి. తీరా, ఆ మంచిస్థితిని పొందిన తర్వాత నాశనం అయిన జట్టు తిరిగి ఉద్భవిస్తే, మళ్ళీ దాన్ని నాశనం చేస్తూ ఉండాలి. రెండో జట్టు బలం ఎక్కువైతే ఈ జట్టు నాశనం అయిపోవాలి! ఇదేనా మీ హింసాతత్వం?

'అవునండి.'

'ఈ రకమైన చరిత్ర ఈ మనుష్యలోకం సంపూర్ణంగా నాశనం అయిన దాకా ఉండాలని మీ వాదన!'

'అలా ఉండాలని కాదు, ఉంటే ఉండవచ్చును.'

'అసలు మనుష్యుడు, ఇంకో మనుష్యుని కోసం గాని, మనుష్యలోకం కోసం గాని ఎందుకీ హింసంతా జరపడం?'

'అది న్యాయం కాబట్టి!'

'న్యాయం, అన్నదానికి అర్థంఏమిటి? మనుష్యులకు మంచిది కాబట్టి న్యాయం. మనుష్యులకు ఇది మంచిదీ అని నిర్ణయించేవారు ఒక మనుష్యుడో మనుష్యులకంటేవారు లేక చాలామందో—ఇంటర్ నేషనల్—దీనికి వ్యతిరేకంగా హిట్లర్—ఒక మనుష్యుడు లేక నాజీపార్టీ—వ్యతిరేకంగా నిర్ణయించవచ్చు! అనుకుంటే మంచిదన్న న్యాయంకోసం నువ్వూ నేనూ ఎందుకు బాధపడాలి?'

'మనం అన్నదాంట్లో నేనూ ఉన్నానుకదాండి. కుటుంబం బాగు అన్న దాంట్లో కుటుంబంలోని ప్రతిమనుష్యుడు ఉన్నాడు. లోకకుటుంబంలో కూడా ఉంటాడు గదాండి.'

'ఇప్పుడు రెండు కుటుంబాలయ్యాయికదా? ఈ రెంటిలో ఏది సరియైన న్యాయం?'

'అందరికీ లాభించేది.'

'ఆవిషయం నిర్ణయించేదెవరు?'

'అందరూ!'

'నాజీలూ, ఫాసిష్టులు ఇంకా చాలామంది అందులో చేరారుకదా?'

'ఎక్కువమంది? ఒక్కడుచెప్పినా ఎక్కువమందికి నచ్చవచ్చును!'

'అంతేనేకాని సర్వవిశ్వాన్ని మథించి తెచ్చిన సత్యాలుకావన్న మాటేనా ఇవి?'

నేను ఆలోచించుకొని రేపు చెప్తానండి.

6

శ్రీనాథమూర్తి తిన్నగా డేరావదిలి మానససరోవర తీరానికిపోయి, అక్కడ మంచులేని ఒక రాతిబండమీద కూర్చుని ఉన్నాడు.

శ్రీనాథమూర్తిలో బాహ్యసౌందర్య పూజావాసనలు నిండిఉన్నాయి. ఆబాహ్య సౌందర్యం వెనకాల మనస్సౌందర్యము, ఆత్మసౌందర్యము కూడా ఉండాలి.

ఈ మూడు సౌందర్యాలూ మహోత్తమ స్థితిలో సంగమించడమే సంపూర్ణావతార భావము. ఆత్మసౌందర్యంలేని తక్కిన రెండు సౌందర్యాలూ, మనుష్యుని రాక్షసునిచేస్తవి. ఫ్రాంకెయిన్‌స్టైయినుచే సృష్టింపబడిన రాక్షసుని వంటివా డవుతాడు.

ఒక బాహ్యసౌందర్యం ఉన్న మనష్యుడు జంతుసమానుడు. జంతువులో విలసించేది భగవంతుని ప్రసాదమగు ప్రకృతిసిద్ధగుణం (ఇన్‌స్టింక్ట్) వల్ల వచ్చే మంచిచెడ్డలు మాత్రం. ఆజాతి స్త్రీ పురుషులలో అది ఎక్కువగా ఉండి మానవత్వ సహజమైన మనస్సు తక్కువగా ఉంటుంది. అలాంటివారిలో ఆలోచనా తక్కువ ఉంటుంది.

ఆ మధ్యాహ్నం మేము ప్రయాణం చేస్తున్నప్పుడు జమీందారుడుకూడా మాతోకలిసి నడుస్తున్నాడు. ప్రొద్దుటి ఆలోచనలు నన్నింకా వీడలేదు. నేను శ్రీనాథమూర్తిని చూచి 'శ్రీనాథమూర్తీ! నీ హృదయంలో జ్ఞానవ

సౌందర్యం పులకరాలు కలుగజేస్తుంది కదా! నీ హృదయంలో సౌందర్యాన్ని గురించి ఉన్న భావాలన్నీ నాకు విందామని కుతూహలంగా ఉంది. ఎందుకంటే, మనం ప్రొద్దున చర్చించుకున్న విషయాని కది సన్నిహితం' అన్నాను.

శ్రీనాథమూర్తి: స్వామిజీ! మానవుని సౌందర్యం ఎక్కువగా వికసించేది స్త్రీ మూర్తిలోనని నా ఉద్దేశము. ఈ సౌందర్యంలో మూడుభాగాలున్నాయి. మూర్తి సౌందర్యం, వర్ణం, ప్రాణవిలసనమూను.

జమీం: నలుపువర్ణం అందంకాదనా నీ ఉద్దేశం?

శ్రీనాథ: ఏరంగైనా అది అందంగా ఉండవచ్చును. అంటే అందంగా ఉండేందుకు రంగు మట్టితో కలిపినట్లు బురదలా ఉండకూడదు. రంగులో మాంద్యం ఉండకూడదు. రంగులో ప్రకాశం, నైర్మల్యం ఉండాలి. అదే వర్ణ సౌందర్యం. అలాగే మూర్తి సౌందర్యం అంగాంగ ప్రతి మేళనం ఉండాలి.

జమీం: అంటే?

శ్రీనాథ: అనురూపత, అని నాభావం. ఒక పొడుగు మనుష్యుడు తల, ముఖము, కళ్ళు, ముక్కు, చెవులు, నోరు, ఫాలము, చేతులు, హస్త తలాలు, వేళ్ళు, ఛాతీ, నడుం, కటి పిరుదులు, తొడలు, పిక్కలు, పాదాలు, ఆపొడుగుకు తగినట్లుగా ఉండాలి. పొడుగువానికి, ఛాతీ బాగా వెడల్పున్నవానికి పొన్నకాయలాంటి చిన్న తలకాయఉంటే, అనురూపరహితమన్నమాట.

నేను: ఈ అనురూప నిర్ణయం ఎట్లాగ?

శ్రీనాథ: అనేక యుగాలనుండి మనం మనుష్యరూపం ఎరిగి, ఉత్తమ పురుషుడికి ఇంత తల, ఇంతంత కళ్లు మొదలైనవి ఉండాలని నిర్ణయించాము.

నేను: అంటే మంగోలులకు ఒకరకం అనురూప నిర్ణయం, నీగ్రోలకు ఇంకోటి ఉండవచ్చు నన్నమాటేగా!

శ్రీనాథ: చిత్తం.

రాజ: బెలూచీలకు ఒకరకం, కాబూలీలకు ఇంకోరకం, పంజాబీలకు వేరే రకం, బ్రాహ్మణులకు వేరు, ముస్లింలకు వేరు ఆలా ఉండవచ్చునన్నమాట.

శ్రీనాథ: అవునండీ! ఈ తేడాలు మానసిక సౌందర్య, ఆత్మసౌందర్యాల నిర్ణయాలలోనూ ఉంటాయి.

నేను: ఇంక ప్రాణశక్తి సౌందర్యం ఏమిటి?

శ్రీనాథ: ఒక మనుష్యుడు మందకొడిగా ఉంటాడు, ఇంకొకడు హుషారుగా ఉంటాడు. చాకచక్యంగా ఉంటాడు. ఎక్కడ ఈమూడూ ఉత్తమంగా సంయోగం అవుతాయో, అక్కడ భౌతిక సౌందర్యంఉందని మేమంటాము.అంగాంగ సమప్రమాణత ఉన్నంత మాత్రం చాలదండి. ఆ అంగాంగాలుపుష్టిలో రేఖలలో సమప్రమాణంగా ఉండాలి. మొగవాడికి కండలు కట్టిన దేహం అందం. స్త్రీకి కర్కశత్వం పనికిరాదు. మెత్తదనమూ, రేఖాస్ఫుటత్వమూ ఉండాలి.

నేను: ఎందుచేత స్త్రీలో ఎక్కువ మనుష్య సౌందర్యం ఉందంటావు? జంతువులలో, పక్షులలో మగవే ఎక్కువ సుందరంగా ఉంటాయి కదా! కోడిపుంజు, నెమలిపుంజు, మగపులి, మగసింహము, ఆంబోతు ఎంత అందంగా ఉంటాయి!

శ్రీనాథ: చిత్తం! జంతుస్థితినిదాటి మనుష్యుడు పైకివచ్చాడు. జంతు, పక్షి కుటుంబాలలో పనిబాధ్యత ఆడదానికి. మగది ఆడదాని సంతోషంకోసం మాత్రం. అందుకని అందమూ, పాటా మగదానికే ఉండాలికదా! ఇక మనుష్యులలో పురుషుడు పని నిర్వహించేవాడు. స్త్రీ, పురుషప్రీతికోసం. అందుకని స్త్రీలోనే అందం అంతా చేరింది.

నేను: పురుషులకూ, స్త్రీలకూ సమాన హక్కులు, సమాన బాధ్యతలు వచ్చినప్పుడు, పురుషునికోసం స్త్రీ అంటావేమిటయ్యా!

శ్రీనాథ: స్త్రీ పురుషులు సమాన కర్మ పరతంత్రులైనవెనక నెమ్మదిగా సౌందర్యం ఇద్దరికీ సమమౌతుం దేమోనండి!

జమీం: అది ఎల్లాగయ్యా! పనివల్ల సౌందర్యం తక్కువ, పనిలేనివారికి సౌందర్యం ఎక్కువా అన్నావు కదా! స్త్రీ పురుషు లిద్దరూ సమానంగా పని చేసే టట్టయితే ఇద్దరిలోంచీ అందం నశించిపోతుందేమో! అంటే మానవజాతి లోంచే అందం పోతుందేమో?

7

మా నడకా మా సంభాషణా రెండూ సాగుతూనే ఉన్నాయి. మాదారి మానససరోవరతీరం ప్రక్కనే, పర్వత సానువులమీద ఎగుడుదిగుడు రాళ్ళ ప్రక్కగా, గుట్టలమీదుగా ఉన్నది. కొన్నిచోట్ల మంచు కరిగి నీరుగా ప్రవహించి చిన్న, పెద్దపతనాలుగా మానససరోవరం చేరుతున్నాయి. చిన్నచిన్న వాగులు, ఆ వాగులు దాటుతూ, మనుష్యుడు మాత్రం నడవగలిగిన ఆ దారిలో పూవులుపూచే చిన్నగుబురుల మధ్య ప్రయాణం చేస్తూఉన్నాము. సరోవరానికి ఉత్తరంగా కైలాసశిఖరం బంగారు రంగులతో ప్రజ్వరిల్లుతూ బంగారు కమలంలో పరమశివుడు పద్మాసనస్థుడై యోగసమాధిలో ఉన్నట్లు దర్శనమిస్తున్నది.

నే నా పవిత్ర సందర్శనానందంలో పులకరించిపోయి. 'చూడు మూర్తీ! ఆ సౌందర్యం, ఆకైలాసశిఖరం, 'కనకాంభోజగతం, నవేందుమకుటం, కైలాస ప్రభుం!' అన్నట్లుగా ఉన్నది. ఆ సౌందర్యాన్ని వర్ణించగలమా?' అన్నాను.

శ్రీనాథమూర్తి: ఆదృశ్యం అద్భుతంగానే ఉన్నదండి, పదినిముషాలలో ఒక చిన్నబొమ్మ వేసుకొని మిమ్మ కలుసుకుంటాను.

నేను: అల్లాగేమూర్తీ, మేమంతా ముందుకుసాగం. అదిగో అక్కడకూర్చుంటాము. మన మకాం ఒక అరమైలుమాత్రం ఉంది.

శ్రీనాథమూర్తి పది నిముషాలలో బొమ్మ పూర్తిచేసి ఆ ప్రకృతి సౌందర్యం, ఉప్పొంగిపోతూ, వీక్షిస్తున్న మమ్మల్ని కలుసుకున్నాడు.

నేను: మూర్తీ! మనుష్యుని ఆరాధన మూడు మోస్తర్లు. ప్రకృతిలో శక్తులను గమనించి, ఆశక్తులకు అతీతమైన ఒక ఆధారం ఉందని సిద్ధాంతానికి

వచ్చి, సుఖ దుఃఖాలకు అతీతమైన అస్థితిని చేరడానికి ప్రయత్నించడం ఒకరకమైన ఆరాధన. దీన్నే జ్ఞానమార్గం అంటారు.

జమీందారుడు : నాకు కష్టాలు కలిగించవద్దని మొక్కుకొంటే ఆకష్టాలు రాకపోవడం జరుగుతూ ఉంటుంది కదాండీ స్వామీ?

నేను : అవునండి, దాన్ని గురించి చెప్తాను. రెండవది, నువ్వు ప్రకృతి శక్తులను గమనిస్తావు. దాని అపారాద్భుతత్వము నీలోని మానసికశక్తులను స్పందించి నీకు ఆనందం కలుగజేస్తుంది. ఆ ఆనందంలో నువ్వు ఆ అద్భుతాన్ని ఆనందంగా వర్ణిస్తావు. అది మామూలుగా చెప్పితే నీకు మొదట కలిగిన ఆనందం కలుగదు. అందుకని నీలోని ఆనందాన్ని వ్యక్తీకరించగల విధానం, విపరీత రచనా విధానమే! అదే సంగీతం, అదే కవిత్వం, అదే చిత్రలేఖనం, నాట్యం, శిల్పమున్నూ.

శ్రీనాథ : స్వామీ! ఈకళలలో భగవంతుడు, మనుష్యుడూ ఎక్కువగా వస్తారేమండి?

నేను : వస్తున్నా! మూడవమోస్తరు. ఇలావచ్చింది. మనుష్యుడు ప్రకృతి శక్తులను చూచాడు. ఆ శక్తులను ఆరాధిస్తే తనకు మేలువస్తుంది అనుకున్నాడు. లేకపోతే ఆశక్తులే తన్ని నాశనంచేస్తాయి అనుకున్నాడు. వరుణ, ఇంద్ర, అగ్ని మొదలైన శక్తులను పూజించాడు. యాగాలుచేశాడు. ఇది భయజనితారాధన. ఈ ఆరాధన హీనస్థితిలో ఉన్న మనుష్యులలో ఎక్కువ.

శ్రీనాథ : తిరుపతి వెంకటేశ్వరుని మొక్కు. మంత్రాల పునశ్చరణ ఏమిటండి?

నేను : విను! అదే చెప్పబోతున్నది. ఈమూడు మోస్తర్లు, ఒకదానితో ఒకటి సమంగాగాని, ఒకటి ఎక్కువగాగాని సంగమం అవుతాయి. జ్ఞానమార్గం, సౌందర్యమార్గం లేక ప్రపత్తిమార్గం సమంగా కలిసి విశిష్టాద్వైతం, ముస్లింమతం, ఆదిశైవము మొదలైనవి వచ్చినవి. సౌందర్యమార్గం ఎక్కువై వామాచార శాక్తేయం, గౌరాంగమతం, సూఫీమతం వచ్చాయి. పూర్తిజ్ఞానమార్గం, హీనయాన బౌద్ధం, చార్వాకం, వైశేషికం, కాపిలమున్నూ, జ్ఞానం ఎక్కువై అద్వైతం వచ్చింది.

జమీ : భయాధారంవల్ల, అమ్మవారి జాతర్లు, మొక్కుబడులు వచ్చాయి. అంటారు.

నేను : జ్ఞానమార్గం, భయమార్గం, భక్తిమార్గం అన్నీ కలసి వేలకువేలు విధానాలు ఉద్భవించాయి.

శ్రీనాథ : ఇప్పుడు శాస్త్రజ్ఞానం వృద్ధిఅయినందువలన, మతంయొక్క భవిష్యత్తు పరిణామం ఏమవుతుంది స్వామిజీ?

నేను : శాస్త్రజ్ఞానం ఎక్కువౌతున్నది నిజమే. మూఢత్వం జారనీయని విజ్ఞాని మతాన్ని ఇంకా బాగా అర్థం చేసుకుంటాడు. మతం అనేది శాస్త్రజ్ఞానంలోని లోట్లు వెదికి 'కాబట్టి దేవుడున్నాడు' అనదు. అలా వాదించడం

జ్ఞానమార్గం నాశనం చేయలేకే అవుతుంది. ఉత్తమమతం ఎప్పుడూ శాస్త్రజ్ఞానాన్ని ఉపాధిగా పరిగణిస్తుంది. శాస్త్రజ్ఞాన పర్యవసానంవల్ల మతంలోని ఉత్తమ భావాలకు పరిపూర్ణ గట్టితనం వస్తుంది.

మహా సుస్వప్నా నిశ్శబ్దత ఆవరించింది. ఇంతలో మకాం ప్రదేశం వచ్చింది. చీకట్లు ఆవరిస్తున్నాయి. మేము మాకు ఏర్పాటులలో మునిగిపోయాము. సర్వ విశ్వాన్ని స్పందించే భావానుసముద్రంలోని అలలు ఉప్పొంగిపోతున్నవి. ఆతరంగాల అంచులలో కాలోక ప్రదేశాలపై విరుచుకుపడుతున్నాయి.

8

పాశ్చాత్యుల శాస్త్రజ్ఞానాన్ని సంప్రతీకరణంచేసి శ్రీనాథమూర్తి కారాత్రి నిరూపించారు. 'శాస్త్రజ్ఞానం అంటే ఏమిటి? ప్రకృతిని దర్శించి, ప్రకృతిశక్తి విధానాలను పరిశోధనద్వారా నిరూపించి, ఆ నిరూపణ, నిర్ధారణ చేసి, ఆ నిర్ధారణ సోపానాలతో నూతనమార్గాలు, నూతనసత్యాలను అన్వేషించడం శాస్త్రజ్ఞానం. ఇది పాశ్చాత్యవిధానం'.

శ్రీనాథమూర్తి: భారతీయుల విధానం ఎలాంటిదండి?

'భారతీయుల విధానం ప్రస్తుతం అలా ఉంచుదాము. భారతీయులు అతీంద్రియ దృష్టిద్వారా జ్ఞానం సంపాదించారు. అదృష్టి, అజ్ఞానం ఇంకో విచారణలో చెప్పుకుందాం. ప్రస్తుతము పాశ్చాత్యఖండస్థులైన ఉత్తమ శాస్త్రజ్ఞులు ఇంతవరకు నిర్ధారణ చేసిన శాస్త్రజ్ఞానం ఏమిటి? వారు పదార్థాన్ని గురించి, అర్థవాదం ఎట్లాచేశారు? వారి శక్తివాదము, జీవవాదము, పరిణామవాదము, మనశ్శాస్త్రము, ఎయిన్‌స్టెయిన్ గారి పరస్పర సంబంధవాదము, అన్నీ క్రోడీకరించుకొని, ప్రాచ్యసంస్కారానికి అవి సన్నిహితమా వ్యతిరేకమా అనేవి నిర్ధారణ చేసుకుందాము.'

శ్రీనాథమూర్తి: చిత్తము. మా యువకులలో సంపూర్ణ పాశ్చాత్య జ్ఞానమూ లేదు, ప్రాచ్యజ్ఞాన పరిచయం అంతకన్నా లేదు.

'పాశ్చాత్యశాస్త్రజ్ఞానం అర్థం చేసుకోవాలంటే, శాస్త్రపరిభాష పూర్తిగా రావాలి. అభాష వెనకాలఉన్న సంపూర్ణభావం ద్యోతకం కావాలి. ఇప్పటికీ అనేకులు పాశ్చాత్యశాస్త్ర పండితులకే ఎయిన్‌స్టెయినుగారి పరస్పర సంబంధవాదము పూర్తిగా అర్థం కాదట!'

శ్రీనాథమూర్తి: మా కళాశాలలో పాఠాలు చెప్పే ఎమ్. ఎస్‌సి. మొదటిశ్రేణి వారయిన గురువులకే కొన్ని పాశ్చాత్యశాస్త్రజ్ఞాన విషయాలు అగోచరాలండి.

'కాదామరి! ఇంక ఆ పాశ్చాత్య సిద్ధాంతాల పరిశోధన చేయగలశక్తి ఉండాలి, పరిశోధనకు తగిన ఉపకరణాలు ఉండాలి. ఇవి భౌతిక వాదానికి ఉండాలి అని నేనంటే, ప్రాచ్యజ్ఞానానికి తెలివితేటలు అక్కరలేదనిగాని

ఉపకరణాలు అక్కర లేదనిగాని నా ఉద్దేశంకాదు. ఏసిద్ధాంతం అర్థంచేసుకోవాలన్నా అతి శితమైన బుద్ధికావాలి. ఇంక పాశ్చాత్యుల పరిశోధనోపకరణాలు, భౌతికమైన వస్తువులు; ప్రాచ్యుల ఉపకరణాలు ఆధిమానసిక, ఆధ్యాత్మికములు. అవి కొద్దిమందికే లభ్యం. కొలది జ్ఞానవంతులకు పాశ్చాత్యశాస్త్రజ్ఞానమూ, భారతీయ శాస్త్రజ్ఞానమూ రెండూ ఛాయామాత్రంగా అర్థం అవుతాయి. నేనూ నాపూర్వాశ్రమంలో ఎమ్. ఏ. నే! నేను పదార్థ విజ్ఞాన శాస్త్రం పుచ్చుకొన్నాను. నేనూ నీకులాగే నీభోటి అనేక యువకులవల్లే నేను మన శాస్త్రాలను, మన ఆధ్యాత్మిక విచారాన్ని నిరసించినవాణ్ణే. నా గురువుగారి పరమకరుణవల్ల నిజం తెలుసుకొనడానికి అర్హత సంపాదించుకొన్నాను.'

శ్రీనాథమూర్తి మోములో ఆశ్చర్యరేఖలు ప్రసరించాయి. అవును నేను ఎమ్. ఏ., నని తెలియడం అతనికి ఆశ్చర్యం కాదా?

శ్రీనాథమూర్తి: చిత్రం.

'శాస్త్రజ్ఞానం కొంతవరకు వచ్చింది. అంటే ఇంతవరకు రూఢిఅయిన శాస్త్రజ్ఞానము, ఇంకనూ మిగిలిపోయినదీ రెండుభాగాలున్నాయి. మూడో భాగం కొంత అయి, కొంత కానివిషయం. అవి అర్థచ్ఛాయా రూపాలు (పీనంబ్రా) వంటివి. ఈభాగంలో మానసికశాస్త్రం సాంఘికశాస్త్రం జీవశాస్త్రం ఉంటాయి. నిర్ధారణగా వచ్చే శాస్త్రజ్ఞానం రసాయన, పదార్థ విజ్ఞానశాస్త్రాలు ఉంటాయి. ఒక కుక్క మరుసటి నిముషంలో ఏమి చేస్తుందో శాస్త్రదృష్ట్యా చెప్పలేము. కాని పది సంవత్సరాల తర్వాత చంద్రగ్రహణం ఎక్కడ, ఎప్పుడు ఏరీతిగా వస్తుందో చెప్పగలం. కుక్కవిషయంలో ఆలోచనా తీక్ష్ణమైన బుద్ధిఅనే శక్తి ఒకటి వస్తుంది. ఒకటి, శాస్త్రం ఉన్న సత్యాలను వివరిస్తుంది. రెండు, శాస్త్రం ఆ వివరణలు పూర్తిగా అర్థమయ్యే రూపంగా కొద్దిమాటలతో వ్యంజనగా ఎక్కువ అర్థం అయ్యేటట్టి పారిభాషిక పదాలు, వచనాలు, విచారణ సోపానాలు ఇస్తుంది. మూడు, శాస్త్రం ప్రతిపదార్థమూ శక్తి అని అత్యంత సమసూక్ష్మ రూపాలకు పృథక్కరణం, విభజనం చేస్తుంది. అంటే ఒక పదార్థ స్ఫటికాన్ని (నత్రజని అనుకుందాము) అణువులుగా (మోలెక్యూలు) మార్చి, ఆ అణువులను పరమాణువులుగానూ, (యాటములు) ఆ పరమాణువులను శక్తిరూపమైన విద్యుత్ కణాలైన ధనకణము (ప్రోటాను) ఋణకణము (ఎలక్ట్రాను)లుగా విభజిస్తుంది. అల్లాగే జీవశాస్త్రంలో రక్తం, ఎఱుపుకణాలు, తెలుపుకణాలు, జీవకణాలు (సెల్సు) ఆదిమ జీవపదార్థము (ప్రొటోప్లాజము) గా విభజిస్తుంది శాస్త్రం.

జమీందారు: స్వామిజీ నాకివి అన్నీ తిక్కగా ఉన్నాయి. ఓపట్టాన అర్థంకావటంలేదు. నాకు కావలసింది ఒక్కటే విషయం. పాశ్చాత్య శాస్త్రజ్ఞానం భగవంతుణ్ణి, అంటే ఆత్మశక్తిని, నిరూపిస్తుందా?

నేను: జమీందారుగారూ నావాదన ఏమిటంటే, పాశ్చాత్య శాస్త్ర ప్రకారం భగవద్భావం బాగా నిరూపణ అవుతుందనే! అందుకనే పాశ్చాత్య

శాస్త్రజ్ఞానం యావత్తూ నాలుగు ముక్కలలో చెప్పి, భగవద్భావానికి ఆశాస్త్రం ఎందుకు అవసరమో నిరూపిద్దామని ప్రారంభించాను.

జమీం: చిత్తం స్వామిజీ! మీరు కానీయండి. నాకు శక్తి ఉన్నంత మట్టుకు వింటాను, లేకపోతే చల్లగావెళ్ళి పడుకుంటాను.

'నాలుగు, శాస్త్రం సత్యాలను వివరించడంలో సంపూర్ణ, అంటే చరిత్ర రూపమైన, వివరణ చేస్తుంది. విశ్వం ఎప్పుడూ స్పందిస్తోంది, మారుతోంది. శాస్త్రి సత్యం చెప్పే టప్పుడు ఒక పదార్థమూ, ఇంకో పదార్థమూ; పదార్థమూ, శక్తీ పరస్పరంగా మార్పులు తీసుకువస్తాయి అన్నప్పుడు సూర్యకుటుంబ, నక్షత్ర చరిత్రలు కలుపుకొని చెబుతూఉండాలి. అయిదు, రసాయన భౌతిక శాస్త్రాలలో 'ఏలాగు' 'ఏది' అని మాత్రం ప్రశ్నలు వస్తాయి. జీవమానసిక శాస్త్రాలలో ఎందుకు అన్న ప్రశ్నకూడా ఉద్భవిస్తుంది. ఆరు, శాస్త్రం ఎందుకుఅన్న ప్రశ్నకు జవాబు ఇవ్వాలి. ఆ జవాబు పూర్ణం కాకపోవచ్చును. ఇది అయి ఉండవచ్చును అను ప్రత్యక్షవాదాధారము (ఎంపిరిసిజం) పూర్వవాదాను మానా (ఎప్రయోరీ) ధారము అయి ఉంటుంది. ఏడు, శాస్త్రిప్రశ్నలు, 'ఏమిటిది?' 'ఇది ఏలా జరుగును?' 'ఏవిధంగా సంభవించింది?' 'దీని చరిత్ర?' ఈ విధంగా ఉంటాయి.'

ఈ విషయం దగ్గరకు వచ్చేసరికి మూర్తీ నేనూ చిన్నపులి ఆటువిన్నాము. అతడు ఉలికిపడ్డాడు. జమీందారుడు గుఱ్ఱుపట్టి నిద్రపోతున్నాడు. అది గమనించి శ్రీనాథమూర్తి పకపక నవ్వాడు. ఆతన్ని పడుకోమని నేను యోగాభ్యాసం ప్రారంభించాను.

9

విద్యుచ్ఛక్తి, అయస్కాంతందగ్గిర ఎక్కువ చలనం పొందినట్లుగా, కైలాసేశ్వరుని సమీపించినకొలదీ మాలో విషయ విచారణ ఎక్కువైంది.

ఎక్కువ సన్నిహిత సంబంధాలున్న మూడు విభాగాలవుతుంది మానవ చైతన్యం. భౌతికప్రపంచం ఏమిటి అని తెలుసుకోడం; ప్రకృతిలో ఉన్న అద్భుత దృశ్యాలు, సంఘటనలవల్ల మానవునిలో హృదయం స్పందించి, సౌందర్యపిపాస రేకెత్తి ఆనందం కలగడం, భౌతికాతీతమైన భగవంతుని లీలలలో తన్మయత్వం పొందడం.

ఈ మూడు మానవ చైతన్యాలకూ వ్యతిరేక స్వరూపాలుకూడా, స్పందన భాగలే, శాస్త్రం ఖండసత్యం అని వాదించడం, శాస్త్రం లొంగకపోవడం; లలితకళలు మానవనీరసత్వం అన్న వాదన; భగవంతుడు లేడనువాదన.

మర్నాడు తెల్లవారగట్ల మా ప్రయాణం సాగింది. మేమందరము ఏదో అనిర్వచనీయమైన ఆనందంలో మునిగిపోయాము. కైలాసపర్వత ప్రకాశం మా జన్మలనంతా ఆహ్లాదిస్తున్నది. ఆ తేజస్సు మా జీవితంలో ప్రతి అణువునా ప్రసరిస్తున్నది. తత్కారణరూపమైన దివ్యమత్తత మమ్మల్ని ఆలిమిపోయింది. కైలాసపర్వతము ఒక మహాదేవాలయంలా ఉంటుంది. విమానం, ముఖమండపము, కళ్యాణమండపము, అన్నీ కలిపి ఒక పరమ నిర్మాణం.

సతతత ఘనీభూత హిమపూతాచ్ఛమైన ఈ దివ్య పర్వతము పార్వతీ పరమేశ్వరుల నిలయమా? ఇరవైమూడువేల పైచిల్లర అడుగులు ఎత్తున్నదని అంచనా వేయబడిన ఈ పర్వత శిఖరము మానవసంచారణాతీతము! ఆ దివ్య గోప్య ప్రదేశాలలో గణేశుడు, కుమారుడు నందీశ్వరభృంగీశ్వరులు, వీరభద్రుడు పరమ శైవానందంతో నాట్యం చేస్తూ ఉంటారా? పరమశివుడు, పవిత్రనృత్యతాండవేశ్వరుడు, దివ్యరుద్రవీణాతంత్రీ గానవినోది, యోగీశ్వరేశ్వరుడు పరమ దరిద్రుడు, నిత్య భిక్షాటనమూర్తి, స్మశానవాటీనివాసి, నిత్యశివసుందరుడు. ఎంత అందమైన భావము! ఎంత మహోత్తమోత్తమ భావము!

కైలాసేశ్వర పర్వతశిఖరదృశ్య సందర్శనాభిముఖుడైన శ్రీనాథమూర్తి వైశాఖాదిత్య మధ్యాహ్న చండకిరణ స్పృష్ట హిమఖండములా కరిగిపోయినాడు. అతనికన్నుల అశ్రుధారలు యమునాగంగానదులై ప్రవహించాయి. గాఢప్రేమవిధాననాథ సందర్శనమందు యోషవలె అతడు వెలిగిపోయినాడు. మానససరోవరం తీరంలో మంచునిండిన ఆ బండరాళ్ళలో, కైలాసశిఖరం ఎదుట మోకరిల్లి సాష్టాంగమైపోయినాడు. అతడు గజగజ వణికినాడు. పరుసవేది స్పృశించిన ఇనుమువలె అతడు తప్తజాంబూనదంలా ప్రజ్వరిల్లి పోయినాడు. అంతకుముందు మాడిపోయినట్లున్న అతనిరంగు హిమాలయ పర్వతాలలోకి చొచ్చి వస్తున్నప్పటినుంచీ, మళ్ళీ మునుపటి బంగారు ఛాయ తెచ్చుకుంది. ఈనాడు, అతడు ఆదిత్యోదయసంధ్యాక్షణంలో తేరిపార చూడలేకున్నాడు. ఒక నిత్య యౌవనం ఆతనిలో తేజరిల్లింది. అతని పూర్వవాసనలన్నీ ఒక్కసారిగా ఆకురాలుకాలంలో ఆకురాలినట్లు రాలిపోయినవి. అతని ఆత్మ ఒక మహా సూర్యగోళమై తేరిచూడ రానట్లయినది.

ఓ పరమేశ్వరా ఆతనిపై నీకు కరుణ జనించినదా! అతని జన్మ లోకకళ్యాణంలో ఉత్తమ నాయకత్వం వహించబోతున్నదా?

శ్రీనాథమూర్తి లేచి అలాగే నిలుచుండినాడు. అతడింతలో చైతన్యరహితుడైపోయినాడు. పదిహేను నిముషాలట్లు సమాధిలోకి వెళ్ళినవెనక నేను ప్రణవనాదోచ్చారణ చేశాను. అతడు కళ్లు తెరచి నాదగ్గిరకు పరుగెత్తి వచ్చి నా కాళ్ళకడ సాగిలపడి నాపాదాలు గ్రహించి,

'కైలాసేశ సమారంభాం
శంకరాచార్య మధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం
వందే గురుపరం పరాం'

అని చదువుతూ కన్నుల వెల్లువైనాడు.
చంద్రికానాథునిలా కనంబడినాడు.

'శ్రీనాథమూర్తీ, నీకీ కైలాసపర్వతసందర్శన పుణ్యకాలంలో శర్వరీభూషణ అనే పౌరుషనామం ఇస్తున్నాను. నువ్వు దర్శించిన మహాభావాన్ని చంద్రునిలా వెదజల్లు.

కరచరణకృతంవా, కాయజం కర్మజంవా
శ్రవణనయనజంవా మానసంవాపరాధం
విహితమవిహితంవా సర్వమేతత్ క్షమస్వ
జయజయ కరుణాబ్ధే శ్రీమహాదేవశంభో'

10

శర్వరీ భూషణుడైన శ్రీనాథమూర్తి ఆ సమాధిలో నిశ్చలత్వం దర్శించాను. ఆ నిశ్చలత్వం రూపొంది, తనువు చాలించిన ఆతని భార్య శకుంతలా మూర్తి అయిపోయిందట. ఆ శకుంతలా మూర్తి నవ్వుతూ ఒక పాలరాతి విగ్రహంలా మారిపోయిందట. ఆవిగ్రహం వేయి విగ్రహాలైనదట. ఆ విగ్రహాలన్నీ లోకంలోని దైన్యమూర్తులుగా, కర్షకులుగా, బీదలుగా, ప్రసిద్ధ కవులుగా, నాయకులుగా, నాయికలుగా మారిపోయినవట. అప్పుడొక దివ్యవాక్కు ఆతనికి వినబడినదట.

'ఓయీ! శ్రీనాథా, త్యాగమే మానవదివ్యత్వము, శాస్త్రమే జ్ఞానము, కళే భక్తి, వేదాంతమే మతము, ఈమూడూ నాలోనే సమన్వయము. ఒక దాని కొకటి సంబంధం లేనట్లు ఉన్నా అవి నాలో లయ మవుతున్నాయి. నేనే సర్వమతాలు, నేనే శాస్త్రాలు, నేనే సర్వకళలూ, వీని నిజమైన అర్థం కావాలంటే ప్రతి విషయాన్ని సమ్యక్ దృష్టితో సందర్శించాలి.'

ఈ ముక్కలు తన జీవితంలో మారుమ్రోగుతుండగా శర్వరీభూషణుడైన శ్రీనాథమూర్తి కళ్ళు తెరచాడట. త్యాగంచే ప్రియమైనవాడు త్యాగతి. అతడు త్యాగతి శర్వరీ భూషణుడౌ గాక !

సర్వకాలాల కైలాసపర్వత సందర్శనము, తదానందము. పర్వత ప్రదక్షిణం ప్రారంభించాము. మా జట్టులోని కొందరు గంట కోసారి కైలాసేశ్వరునికి సాగిలపడుతూ ప్రయాణం చేస్తున్నారు. త్యాగతి శర్వరీభూషణ శ్రీనాథమూర్తి చేతులు జోడిస్తూ ఆ ఇరుకు ఎగుడుదిగుడు హిమపూరిత వృక్షరహిత పథంలో నడుస్తున్నాడు. ప్రార్థనలు భజనలు, నమక చమక గానాలు ఆది శంకర ప్రణీత శివానంద లహరీ పవిత్ర శ్లోక పఠనాలతో కైలాసపర్వతం చుట్టూ మూడువారాలు ప్రయాణం చేశాము. కొన్నిచోట్ల రాత్రిళ్లు గుహలలో మకాం చేయవలసివచ్చింది. హిమాలయాలకన్న ఇక్కడ గాలి ఎక్కువ, చలి ఎక్కువ; అంతా మంచుమయం. మధ్యమధ్య అనేకజాతుల పూవులు లతలు మాత్రం తమ సుగంధాలను వెదజల్లుతూ వికసించి ఉన్నవి. తిరిగి తిరిగి ప్రదక్షిణ ప్రారంభ స్థలానికి వచ్చిచేరాము.

కైలాసపర్వత పాదమునందు నిశ్చలమై ప్రత్యక్షమయ్యే మానససరోవరంలో స్నానాలు సలిపి, అక్కడినుండి బయలుదేరి మూడురోజులలో ద్యూపాంగు బౌద్ధ సంఘారామం చేరాము. అచ్చటి లామాలు మాకు ఆతిథ్య మిచ్చారు!

మర్నాడు (?) సాయంకాలం శర్వరీభూషణ శ్రీనాథమూర్తిని కులపతి కడకు తీసికొనిపోయి ఆయనకు నమస్కారం చేయించాను.

11

ద్యూపాంగు సంఘారామం ఆంధ్రశాతవాహన సామ్రాజ్య రాజధానీ నగరమైన ధాన్యకటక సంఘారామం పేరున నెలకొల్పబడింది. ద్యూపాంగు అంటే టిబెట్టు భాషలో ధాన్యకటకం అని అర్థం. ద్యూపాంగు బహుశః ఆరవశతాబ్దంలో భారతీయులైన బౌద్ధసన్యాసులు టిబెట్టు వలసబోయి అక్కడ నెలకొల్పి ఉంటారు.

ఆంధ్రమహాయాన బౌద్ధసంప్రదాయం ఇక్కడనుండే టిబెట్టు అంతా ప్రసరించింది. ఆంధ్ర శిల్ప చిత్రలేఖన సంప్రదాయాలు ఇక్కడనుండే త్రివిష్టప ప్రదేశం అంతా శాఖ లల్లుకు పోయినవి. అనేక ఆంధ్రగ్రంథాలు తిబెత్తుభాషలో అనువదింపబడ్డాయి. అవన్నీ ద్యూపాంగు సంఘారామంలో ఉన్నాయి. మా అద్వైతానికి పనికివచ్చే గ్రంథాలెన్నో త్రివిష్టప భాషలో ఉన్నాయి అక్కడ.

శ్రీనాథమూర్తి శిల్పి, చిత్రకారుడు, కవి, చక్కని కంఠంతో తాను రచించుకొన్న పాటలు పాడగలడు. ముఖ్యంగా శిల్పి. పాశ్చాత్యవిధానంలో అందమైన బొమ్మలెన్నో మైనంతో, ప్లాస్టరు సుద్దతో విన్యాసం చేశాడు. అతనిలో ఆశక్తి ఉత్తమ రూపంతో గర్భితమై ఉంది.

పాశ్చాత్య విధానమూ, భారతీయ విధానమూ ఈ రెంటి విషయమై నాకూ శ్రీనాథమూర్తికీ చక్కని వాదోపవాదాలు జరిగాయి. అతడు పాశ్చాత్య విధాన మూర్తమైన శిల్ప, చిత్రలేఖన, వాస్తు శాస్త్రాలను గూర్చి అఖండంగా చదువుకొన్నాడు. ఆ చదువుకొన్న రోజులలో ఆ సంప్రదాయాల సంపూర్ణ భావం తెలియకపోయినా, ఈ నాడీ కైలాసపర్వత నిశ్చలపవిత్ర జ్యోత్స్నా స్నాతుడైన అతని మనస్సు అతి నిశితమై, వెనకటి చదువును ప్రతిభతో స్మృతికి తెచ్చుకొని, సూక్ష్మభావాలు కూడా సమన్వయం చేయించగలిగింది.

అందుకనే అతణ్ణి భారతీయ విధానానికి మార్చగలను అనే నమ్మకం నాకు బాగా కలిగింది. ఒక సంప్రదాయంలో పండితుడైన వ్యక్తి వేరొక సంప్రదాయం బాగా అర్థం చెసుకోగలడు. పాశ్చాత్య సంగీత విధానంలో పండితుడై స్వర, శ్రుతి, తాళలయాదులు అర్థంచేసుకొన్న కళాస్రష్ట భారతీయ సంప్రదాయ, స్వర, శ్రుతి, గమక, రాగ, తాళ, లయలనూ బాగా అర్థంచేసుకోగలడు.

మొదట పాశ్చాత్య శిల్ప చిత్రకళాశయాల రహస్యం ఏమిటో చెప్పమని శ్రీనాథమూర్తిని కోరాను.

శ్రీనాథమూర్తి ఉపక్రమించాడు. మేమంతా సంఘారామ మధ్య గృహంలో చేరాము. ఆశ్రమవాసులైన శిల్పచిత్రాచార్యులు, కొందరు పండిత లామాలు చేరారు. నాకూ బాగా తిబెత్తుభాష వచ్చి ఉండడంవల్ల, శ్రీనాథ మూర్తి సంభాషణ అంతా వారికి ఎప్పటి కప్పుడు భాషాంతరీకరణంచేసి చెప్పినాను.

'స్వామిజీ, మానవప్రకృతిలో జంతుప్రకృతి 'ఆహారనిద్రాభయమైథునాని' అన్నది ప్రథమం అనే తామన్నారు గదా. దానిపైన తనేమిటి, తనచుట్టూ ఉండే సమస్తమూ ఏమిటి అనే జిజ్ఞాసవస్తుంది మనుష్యునికి. అది మనస్సుకు సంబంధించింది. ఇదీ తామే అన్నారు. మనస్సు ఎలెక్ట్రాన్ ప్రోటానులనుండి వచ్చిందా, లేక భౌతిక పదార్థము మనస్సునుంచి ఉద్భవించిందా అనే విషయాన్ని గురించీ తామే చర్చించారు. ప్రాణశక్తి ఎలెక్ట్రాన్ ప్రోటానుల కలయికవల్ల ఏలా రాదో, ప్రాణశక్తి మనస్సుయొక్క భౌతికశక్తిపైన వచ్చిన రెండోరూపమైన శక్తి మాత్రమో అవన్నీ తామే సెలవిచ్చారు. మనస్సుయొక్క మూడో శక్తి, సౌందర్యదర్శనానందం. ఈప్రకృతిలో దృశ్యంగాని, మానవచరిత్రలో సంఘటనగాని సౌందర్యవంతమై ప్రత్యక్షమైతే, స్మృతికివస్తే మనుష్యుడు ఆనందం పొందుతాడు. ఈమూడోశక్తి సౌందర్యారాధనశక్తి అని తామే సెలవిచ్చారు. ఈ మూడుశక్తులనుగూర్చి పాశ్చాత్య పండితులందరూ తమ భావాలను పూర్తిగా చెప్పారు.'

'అవును శ్రీనాథమూర్తీ! ప్లేటో, అరిస్టాటిల్ దగ్గరనుంచి, అతి ఆధునిక రష్యా తత్వవేత్తలవరకు నిర్వచించిన వాదనలు, మన రసవాదం అన్నీ పూర్తిగా విచారించి చెప్పవలసిన ముక్కలే!'

'చిత్తం! ఆవేశపూరితమైన సౌందర్యపూజ శాస్త్రాతీతమని జేమ్సునర్లీ అంటాడండి. కాని సౌందర్యపూజ మానవభౌతిక సంబంధమని వాదించేవారూ లేకపోలేదు. ఈ రోజులలో ముఖ్యంగా రాజకీయ, ఆర్థిక, శాస్త్రపారిశ్రామిక వాతావరణాలు మనుష్యుని పూర్తిగా కమ్మివేసి ఉన్నప్పుడు, సౌందర్యానికీ ఆర్థికోపయోగ భావానికీ, రాజకీయ భావాలకూ శాస్త్రిభావాలకూ ఎక్కువ చుట్టరికం వచ్చింది. ఎంత అయినా సౌందర్య విచారణా, ఆనందమూ మనస్సుకే అని అందరూ ఒప్పుకుంటారు. లలితకళ లెందుకు అన్నవిషయం ఉద్భవిస్తుంది. అప్పుడే ఇది మానవ ప్రకృతి అని నిర్ధారణ చేశారు.

'ఈమానవ ప్రకృతికి ముఖ్యమైన గుణం, తానే ఆసౌందర్యాన్ని సృష్టించాలని ఇచ్ఛకలగడం, అది సృష్టించడం. ఆ తర్వాత తానుగాని, ఇతరులుగాని ఆలా సృష్టించిన సౌందర్యాన్ని దర్శించి ఆనందించడం. ఇంతవరకూ పాశ్చాత్య శాస్త్రిజ్ఞు లందరూ ఒప్పుకుంటారు స్వామీ!'

'అవును ఈనాటివారి ఉపయోగవాదం త్రివిష్ట శిల్పులైన ఈ సన్యాసులకు చిట్టచివరనువ్వు చెప్పితీరాలి. ఆ తర్వాత త్రివిష్టపండితుల అభిప్రాయాలేమిటో తెలుసుకుందాము.'

చిత్తం. పాశ్చాత్యసౌందర్యతత్వం తర్వాత మనవిచేసుకుంటాను. ఈ రోగా లలితకళలంటే పాశ్చాత్యులభావమూ సిద్ధాంతాలూ మనవిచేసుకుంటాను. కళ మనుష్యుని పని. ప్రకృతిలోని వస్తువును మనుష్యుని ఉపయోగంకోసంగాని, మనుష్యుని సంతోషం కోసంగాని, మనుష్యుని వెత్తికోసంకాని మార్చడం కలపడం కళ అని పాశ్చాత్యులు పేరుపెట్టారు. ఇక్కడ కూడా తత్వవేత్తలు ఇప్పటివరకు రెండుపక్షాలుగా వాదిస్తున్నారు. ప్రకృతిలోలేని పని ఏదయ్యా

అని కొందరు అంటారు. అవి వేదాంత విషయాలుగా రావచ్చును అంటారు కొందరు. కాని పనినిగూర్చి ఆలోచించి, విధానం నిర్ధారణచేసుకొనిగానీ, కొంత వరకూ నిర్ధారణ చేసికొనిగానీ మనుష్యుడు చేసేపని కళే.'

12

ఆ సభలో కూర్చున్నవారందరూ నిశ్శబ్దంతో శ్రీనాథమూర్తి మాటలు వింటున్నారు. శ్రీనాథమూర్తి అతిజాగ్రత్తగా ఆలోచించుకుంటూ తన అభిభాషణ నడుపుతున్నాడు. నేను శ్రీనాథమూర్తి వాక్యాలు, మనస్సు, వాదన అన్నీ పూర్తిగా గమనిస్తున్నాను.

శ్రీనాథమూర్తి లలితకళ అంటే ఏమిటో నిర్వచనం చేశాడు. 'అలా మనుష్యుడు చేసిన పనులలో అంటే కళలలో కొన్ని వట్టి ఆనందంకోసం మాత్రం చేసిన పనులు ఉంటాయి. అవి సౌందర్య స్వరూపాలైతే లలితకళ అంటారు. స్వామిజీ సెలవిచ్చినట్లు మనుష్యునిలో ఉన్న సౌందర్యతత్వం ఈ లలితకళలకు ఆధారం. ప్రకృతిలో ఉన్న రంగులూ, మూర్తులూ, ధ్వనులూ, ప్రకృతిలోని కదలికా ఆతని సౌందర్యోపాసనకు ఆధారాలయ్యాయి. అవే చిత్రలేఖన, శిల్ప, సంగీత కావ్య నాట్యాదులయ్యాయి. మనుష్యునిలో పశుత్వం ఎంతనిజమో ఈ సౌందర్యతత్వమూ అంతే నిజము. కొందరు కొన్నిపనులు చేయకలిగి, కొన్ని చేయలేనట్లు, మనుష్యులలో కొందరు కళాస్రష్టలు, కొందరు కళానందులు, కొందరు కళకు ప్రక్కనుంచి వెళ్ళిపోయేవారు మూడు రకాలుగా ఉన్నారు.

'కళ ఆనందసముపార్జన నిమిత్తం ఉద్భవించింది. ఆ రకపు ఆనందం లలితకళానందం. ఇది పూర్తిగా మనుష్యుని సౌందర్యారాధనగుణంపై ఆధారపడి ఉంది.'

నేనప్పుడు శ్రీనాథమూర్తిని చూచి, "మూర్తీ, పాశ్చాత్యకళలలో దుఃఖరూపమైనవి, అసహ్యరూపమైనవి, హాస్యరూపమైనవి, లలితకళారూపాలున్నాయే?" అని ప్రశ్నించాను.

"నిజమే స్వామీ! ఏలా అయితే మనుష్యుడు తనకు కావలసిన ఆహారాన్ని వాంఛించి, సంపాదించి, అది తింటోంటే ఎంతో సంతోషంపడతాడో, అలాగే సౌందర్యానందంకోసం సౌందర్యవస్తువులు సంపాదించీ, సృష్టించీ, చూచీ ఆనందపడతాడు. భోజనంలో ఆరు రుచులు ఉన్నాయి. తీపి, కారం, ఉప్పూ, పులుపు, చేదు, వగరున్నూ. తీపి అసలు రుచి. అలాగే లలితకళలలో సమ్యక్‌స్థితి అనే రుచి అసలు సౌందర్యం. చేదులాంటిది విచారం. కారంలాంటిది కోపం, ఉప్పులాంటిది హాస్యం. జుగుప్స వగరువంటిది, అని నా అభిప్రాయమండి"

నేను :- చాలా బాగా చెప్పావు. నీ పోలిక చాలా అందంగా ఉంది. తర్వాయి కానీ!

'సృష్టి ప్రథమంలో మనుష్యుడు తన చుట్టూ ఉన్న ప్రకృతిలోని రంగులు చూసి, తనకు దొరికిన రంగుమన్నులు, రంగుపూవులు మొదలైన ఉపకరణాలతో ప్రకృతిలోని రూపాలను, ప్రకృతిలోని రంగులను అనుకరిస్తూ తానున్న గుహల గోడలపై జంతువుల బొమ్మలు, జంతువులను మనుష్యులు వేటాడే బొమ్మలు వేశాడు. మట్టితో జంతువుల, మనుష్యుల బొమ్మలు చేశాడు. ప్రకృతిలోని ధ్వనులు అనుకరిస్తూ సంగీతం పాడాడు. గంతులు వేశాడు. భాష కల్పించుకున్నాడు. ఆ భాషతో తనలో కలిగిన ఆనందాన్ని వెలిబుచ్చాడు. అది ప్రాథమిక కావ్యమయింది.'

ఒక విద్యార్థిలాగా నెమ్మదిగా 'మనుష్యుడు దేవతలలో నుండి ఉద్భవింపలేదా?' అని ప్రశ్నించాను.

'ఈ నాటకుడు చెప్పే మాటలు పాశ్చాత్యుల భావాలు మాత్రం. అవి తామందరూ ఆ ప్రఖ్యాత నా మాటలు విని ఈతనికి తమ కళలు నేర్పేందుకు అనుమతించాలని నా ప్రార్థన!' అని నేను లామాకు మనవి చేశాను. ఆయన తలఊపాడు. 'శ్రీనాథమూర్తీ నువ్వు కానీ!' అన్నాడు.

'లలితకళ అంటే మనుష్యుడు సౌందర్యాన్ని సందర్శించినప్పుడు, ఆ సౌందర్యానందం, చిత్ర, శిల్ప, శబ్ద, స్పందనరూపాలుగా సృష్టించడమే. లలితకళా చిత్రశిల్పాలు దృశ్యకళలు, సంగీతకవిత్వాలు శ్రవ్యకళలు, నాట్యం దృశ్య శ్రవ్యకళ. లలిత కళలు ప్రకృతి సందర్శన స్మృతులవల్లా, మానవజీవిత సందర్శన స్మృతులవల్లా వచ్చినవి గనక, ఆ కళలు ప్రకృతికీ మానవునికీ సన్నిహితంగా ఉండాలి అంటారు. కాబట్టి పాశ్చాత్య కళాకారులలో చాలమంది భౌతిక సత్యవాదులు. ఈ కైలాసం సృష్టించాలంటే, కైలాసం ఎక్కువ అందంగా కనబడే కాలంలో అంటే ఈ ఋతువు, ఈ మాసం, ఈరోజు, ఈసమయంలో ఒకానొక వైపునుంచి చిత్రం వేస్తాడు. అందుకనే పాశ్చాత్యులకళ ఎప్పుడూ నూత్నమార్గాలు అన్వేషిస్తూనే ఉంటుంది. పాశ్చాత్యులకళ దినదినమూ, మార్గం అధిగమించిన కొలదీ, వృద్ధి అవుతూన్న కళ. ప్రకృతిని సరిగా అనుకరించాలన్న ప్రయాసతో వివిధ విధానాలు వచ్చాయి. అవే భౌతిక సత్యవాదము, (రియలిజం) మూలసత్యవాదము (ఇంప్రెషనిజము) అఖండ మూలసత్యవాదము (పోస్టుఇంప్రెషనిజము) అతివాస్తవికత (సర్‌రియలిజం) మొదలైనవి.

నేను - అప్పుడు శ్రీనాథమూర్తిని చూచి 'భౌతికసత్యాన్ని అనుకరించడమే మొదటినుంచీ పాశ్చాత్యచిత్రకారుల కృషి అంటివి. పారలౌకికసత్యాన్ని అనుసరించాలని పాశ్చాత్యదేశాల్లో ప్రయత్నం జరగలేదా?' అని ప్రశ్నించాను.

ఆతడు నన్నుచూచి 'స్వామీ అలాంటి ప్రయత్నాలూ చాలామాట్లు జరిగాయి. కాని అవి పారలౌకికం అని చెప్పలేము. అవన్నీ భౌతిక సత్యవాదానికి వ్యతిరేకంగా వచ్చినవే. మన దేశంలోని ఆధ్యాత్మికభావజనితమైన ఆదర్శవాదానికీ, పాశ్చాత్యుల ఆదర్శవాదానికీ (ఐడియలిజం) చాలా తేడా ఉందనుకుంటాను' అన్నాడు.

13

తర్వాత శ్రీనాథమూర్తి పాశ్చాత్యుల ఆశయవాదం అంటే ఏమిటో స్పష్టం చేశాడు. 'ఆశయవాదంలో పాశ్చాత్యులకు మూడు భేదాలున్నాయి: సాధారణ లౌకికం, వేదాంతపరం, లలితకళాపరమున్నూ. లౌకికపరమైన అర్థం ప్రతివిషయమూ సంపూర్ణత పొందడం. ప్రజారాజ్యం అంటే నిజమైన ప్రజారాజ్యంగా కావడం. ఇంక వేదాంతపరంగా ఉన్న భావం ఏమిటంటే భావమూ,వస్తువూ ఒకదానికొకటి అత్యంతాంతరంగికసంబంధంకలవి అన్న వాదన. మనుష్యవిజ్ఞానం లేక వస్తువు లేదు అన్న వాదన. ఈ వాదన మనుజ్ఞానమాత్రానికి సన్నిహిత సంబంధం కలిగి ఉంటుం దనుకుంటాను. ఈ వాదానికి వ్యతిరేకం వస్తువువేరు, మనుష్యజ్ఞానం వేరు అన్న వాదన.

'ఇంక లలితకళా విషయంలో ఆశయవాదం ప్రాపంచికంగానే ఉంటుంది. భౌతికసత్యం ఇల్లా ఉండాలని ఊహించి, ఆ సత్యానికి సన్నిహితమైన రూపప్రకృతిలో వెదికి, దానిని నిరూపించడం ఆశయవాదం. ఈ ఆశయవాదం ఇంకోరకమూ ఉంది. భగవంతునిశక్తి ప్రకృతిలో ఉందని, అది కళాస్వరూపం చేయడంలో వర్ణాల కలయిక, రేఖలసామ్యత, మూర్తుల విన్యాసమూ, కర్మశాంతతా, ఇవన్నీ ఆ భగవంతుని ఒక్కొక్కశక్తిని తెలియజేస్తాయనీ ఉత్తమకళ ఇవన్నీ జాగ్రత్తగా పాటించాలని చెబుతుందనీ రస్కిను మొదలగు వారు వాదిస్తారు.

శ్రీనాథమూర్తి భౌతికసత్యం కళకు జీవమన్న పాశ్చాత్య వాదనను గూర్చి వర్ణించాడు. వాస్తవికజగత్తు మానవభావ రహితమై ఈ స్థితిలో ఉంటుందని మనుష్యుడు విచారణచేసి కనుక్కోవాలట. అది కళాస్వరూపంగా సృష్టించాలట.

త్రివిష్టపపన్యాసు లీతని అభిభాషణ అంతా శ్రద్ధగా ఆలకించాను. ఆ విషయమై ఆతడు పూర్తిచేసేటప్పటికి రాత్రి పన్నెండు గంట లయినది. ఆ తర్వాత అందరమూ విశ్రమించడానికి లేచాము.

ఆ మర్నాడు శ్రీనాథమూర్తి నాదగ్గరకువచ్చి పాదాభివందనంచేసి, "గురుదేవ్' నిన్న నేను పాశ్చాత్యభావాలు తమ కందరికీ విన్నవించి వెళ్లినతర్వాత, నా కెంతసేపటికీ నిద్రపట్టలేదు. లేచి సహస్రముఖ బుద్ధదేవ చైత్యమందిరానికి పోయి, ఆ విగ్రహం ఎదుట పద్మాసనంవేసి కూర్చుండి, మినుకు మినుకుమనే ఆ దీపాల కాంతిలో, ఆ విగ్రహమహాభావం, సౌందర్యం అవలోకిస్తూ, ఏదో ఆనందంలో మునిగిపోయి ఉంటిని.

"ఇంతలో ఆ విగ్రహం మాయమై కైలాసపర్వతం దర్శనమైనది. అప్పుడే ఒక మహాభావం నాకు వినబడినట్లయింది. 'మూర్తీ! భారతీయ కళావిధానం ప్రాచ్యఖండవాసుల సౌందర్యదర్శనాధారం. కాలాతీతమై, వ్యక్తిగత మూర్త్యతీతమైన భావాన్ని నిరూపించింది భారతీయ కళ. నూతనాశయాలు భావాలు సంప్రదాయంలో విన్యాసం చేయి, ప్రకృతిని ఆధారంచేసుకో. దేహం, మనస్సు,

ఆత్మ ఒకదాన్ని ఒకటి విడవకూడదు. ఈ మూడూ ఒకే మహాభావంయొక్క త్రిమూర్తిత్వంసుమా! భావరాగతాళాలు సమ్యక్స్థితి పొందడం నిజమైన సంగీతం. అలాగే రంగు, రేఖ, మూర్తి, భావం సమ్యక్‌స్థితి పొందింది చిత్రలేఖనం, రేఖలూ, మూర్తీ, భావము సమ్యక్స్థితి శిల్పం' అని నాకు వినబడినట్లయిందండి. నా కేదో వివశత్వం కలిగి కన్నీళ్లు ఏకధారన జారిపోయాయి. గురుదేవా! నాకున్న అనుమానాలు పోయాయి. తమ ఆదేశంప్రకారం నడుస్తాను. సెలవు దయచేయండి'' అని నివేదించుకున్నాడు.

నేను : నాయనా! నీలో ప్రపంచం పూర్తిగా మాయంకాలేదు. నీబోటి వాళ్ళు భౌతికంలో, సత్యశివసుందరత్వాన్ని ప్రదర్శించి ఆధిభౌతిక, ఆధిమానసిక, ఆధ్యాత్మికాలకు సమన్వయం చేయడానికి ఉద్భవించారు. ఆ ధర్మాన్ని నువ్వు విస్మరించకూడదు. నీ శకుంతల నీకు వేరేరూపంలో ఈ జన్మలోనే దర్శనం ఇస్తుంది. ఆమె ఈమె అని నీకే హృదయగోచర మవుతుంది. ఆమెతో ఏడాదిపాటు ఏ కథ చెప్పకు. నీ జీవిత పరమావధికి తోడునీడ కావాలి. శక్తిలేని శక్తుడెట్లా? సరస్వతిలేని బ్రహ్మ ఉండునా! మానవ ధర్మయుద్ధం స్త్రీ పురుషులు కలిసి చేయాలి. పారలౌకికయుద్ధం మాబోటివారు నిర్వహిస్తారు. ఏడాదయినవెనక నీ చరిత్ర చెప్పుకో. ఏది ఎట్లా సంభవించినా, నీ ధర్మం నువ్వు మానకు. ప్రజాసేవ నీ ధర్మం. అది లలితకళలద్వారా నువ్వు చేయాలి. నువ్వు ఈ ఆశ్రమంలో కొన్ని నెలలపాటు ఉండు. నేను కైలాస పర్వతేశ్వరునకు నమస్కరించి హిమాలయాలకు వెళ్ళిపోతాను. సెప్టెంబరు నెలలో నువ్వు నేపాలు వెళ్లు. అక్కడకు వెళ్ళే అనువులన్నీ నేను చూస్తాను. అక్కడి శిల్పమూ, చిత్రలేఖనమూ పరీక్షించు. నవంబరు నెలలో నన్ను హరిద్వారంలో కలుసుకో. అప్పటికి మీ అమ్మగారు హరిద్వారం వస్తారు. నువ్వు ఏప్రిల్ నెలవరకు నాదగ్గర హరిద్వారంలో ఉండు. తర్వాత మీ అమ్మగారితో హిమాచలయాత్ర చేయి. ఆతర్వాత మీ గ్రామం వెళ్లు. అక్కడనుండి నీకు ఏది ధర్మమని తోస్తే అది చేయి.

ఈ ముక్కలు నేను చెప్పుతుండగనే శ్రీనాథమూర్తి కరిగిపోయినాడు. ఆతడు నా కాళ్ళకడ సాష్టాంగపడి కళ్ళనీళ్లు కారిపోవగా "తమ ఆజ్ఞ అక్షరాలా నిర్వహిస్తాను గురుదేవా!'' అన్నాడు.

14

స్త్రీగాని, పురుషుడుగాని ప్రపంచసాంస్కృతిక పురోగమనానికి, సంతతాభ్యుదయానికీ ఆధారశక్తిరూపం కావాలి. ఈనాడు భరతదేశంలో స్త్రీ అత్యంత హీనదశలో ఉంది. పురుషుడు ఎంత చదువుకున్నా నిజమైన ధర్మం దూరంగానే ఉంచుకొన్నాడు. ఎన్ని ఉద్యమాలు వచ్చినా భరతదేశయువకునిలో పశుత్వం ఎక్కువ అవుతోందిగాని తగ్గటంలేదు. ఇప్పటికి ఆడది ఒక్కతే ప్రయాణం చేయలేదు. మూగదేవుడులా గృహంలో బాధలుపడుతూ, త్యాగభారం కొండలుకాగా నడుము వంగిపోయి జీవితప్రయాణం సాగిస్తోంది. పురుషుడు ఆత్మదర్శనంకోసం ఎన్నో కడగండ్లు పడి, హీనస్థితినికూడా పొందుతూ,

కష్టాలపాలవుతూ, పశువుగాకూడా అవుతూ, చివరకు విజయమైనా పొందుతున్నాడు, లేదా విజయాభిముఖుడై నశించిపోతున్నాడు.

ఇంక భరతదేశంలో బీదలస్థితి తలుచుకొంటే, నాబోటి నిస్సంగులుకూడా లజ్జపడి, తల వంచుకోవలసివస్తోంది. లక్షాధికారులు, భూస్వాములు, పారిశ్రామికవేత్తలు ఇంకా ధనం, ఇంకా ధనం అని, బీదల ధన మాన ప్రాణాల్ని తమ ధనకాంక్షాయజ్ఞానికి ఇంధనాలు చేస్తున్నారు. ముప్పది అయిదుకోట్ల జనాభాలో ఇరవై అయిదుకోట్ల కటికబీదవాళ్ళు! అయిదుకోట్లు ముప్పాతిక బీదవాళ్ళు; మూడుకోట్లు సగంబీదలు; ఒక కోటిన్నర కొంచెం ధనవంతులు; అర కోటి ధనవంతులు; పావుకోటి మహాధనవంతులు; కొన్ని లక్షలు అతి ధనవంతులు; కొన్ని వేలమంది మాత్రమే కోటీశ్వరేశ్వరులు.

ప్రపంచం అంతా అల్లాగేవుంది. అయినా ఆసియా దేశాలలో ఈ దుర్గతి ఘోరాతిఘోర స్వరూపంలో ప్రత్యక్షమౌతుంది. ఎన్నికోట్ల జనానికో, పెద్దలకు, పిల్లలకు, స్త్రీలకు, పురుషులకు కట్టుగుడ్డా, తినతిండీ, పండ పక్కా లేదు. తండ్రీ కైలాసప్రభూ!

రష్యా భౌతికంగా ఈ భయంకర సమస్యను ఎదుర్కోవడానికి ప్రయత్నం చేస్తూంది. బౌద్ధధర్మము మానసికంగా తృప్తితీసుకొనిరావడానికి ప్రయత్నం చేసింది. ఆరోజులలో భరతదేశాన దారిద్ర్యం లేనేలేదు.

ఆ బౌద్ధమతం జపానుకు కర్కశత్వమూ చీనాకు నిద్రమత్తూ, సింహళానికి ఆశా నేర్పింది. వట్టి మతంవల్ల, ఆధ్యాత్మికచింతవల్ల భౌతికమైన ఈ దుర్భర స్థితి పోతుందా స్మశానదేవా? భౌతిక మానసిక పారమార్థిక సమన్వయత లేనినాడు ఏదేశమూ ఉత్తమస్థితికి ఏలావస్తుంది?

ఈ ఆలోచనతో త్యాగతి శర్వరీభూషణుడైన శ్రీనాథమూర్తినీ, నా శిష్యులైన కొందరి సన్యాసులను ద్యూపాంగు సంఘారామంలో ఉంచి, నేనూ, రాజపుత్ర జమీందారుడూ, ఆతని అనుచరులూ భరతదేశానికి బయలుదేరాము.

రాజపుత్ర జమీందారుడు, కపూర్ బహదూర్, శ్రీనాథమూర్తి దగ్గరకు పోయి, "శ్రీనాథమూర్తిగారూ! నమస్కారం. మీవంటివారి సహవాసం ఇప్పించినందులకు స్వామిజీకీ, ఈ కైలాసప్రభువునకూ నేను నా ఆత్మాభివందనాలు అర్పిస్తున్నానుసుమండీ. మన స్నేహం ఇంతటితో ఆగిపోకూడదు. మీరు మా జమీకి రావాలి. మా ఆతిథ్యం స్వీకరించాలి. మా ఇంటిలో ఎన్నో రాజపుత్ర చిత్రలేఖనాలూ, మొగలు చిత్రలేఖనాలూ ఉన్నాయి. అవన్నీ మీరు చూడాలి. అవికాకుండా కొన్ని స్ఫటికశిలాశిల్పాలూ, కొన్ని లోహశిల్పాలు అనేక కళాపూరిత వస్తువులూ ఉన్నాయి. అవన్నీ మీరు చూడాలి. పూర్వకాలపు సంగీత వాద్యవిశేషాలు ఉన్నాయి. నేను అర్పించబోయే కొన్ని వస్తువులు తాము స్వీకరించాలి" అని మనవిచేశాడు.

శ్రీనాథమూర్తి కళ్ళనీరు తిరుగుతుండగా జమీందారుగారికి నమస్కారం చేసి, "జమీందారుగారూ! నేను వాక్కర్మలద్వారా తమ కప్పుడప్పుడు కష్టం కలిగించి ఉండవచ్చు. మన ప్రయాణంలో తమ స్నేహం పూర్తిగా అర్థం

చేసుకోలేకపోతున్నాను. తమ స్నేహానికి నన్ను అర్హుణ్ణి చేసింది నా గురుదేవుడే. ఈ దేహమూ ప్రాణాలు తమ మధుర స్నేహాన్ని ఎప్పుడూ వాంఛిస్తూ ఉంటాయి. త్వరలోనే మీ భవనానికి మా అమ్మగారితో కూడా వస్తాను. స్వామిజీని, మిమ్మల్నీ, ఈ స్వాములను వదలి ఉండడం కష్టం! అయినా గురుదేవు ఆదేశం నేను ఉల్లంఘించలేనుకదా! తమ అందరిదగ్గిరా సెలవు" అన్నాడు.

జమీందారుడూ, శ్రీనాథమూర్తి కౌగలించుకొన్నారు. శ్రీనాథ మూర్తి నా పాదాలకు నమస్కారం చేశాడు. తక్కిన స్వాములందరికీ పాదాభివందనాలు అర్పించాడు. కూలీలందరకూ మంచి బహుమతులు ఇచ్చాడు. అందరమూ బరువైన హృదయాలతో విడిపోయాము.

శ్రీనాథమూర్తి ముందుయుగంవాడు. అతడు తప్పక అసలు నిజం కనుగొనడానికే పుట్టాడు. కైలాసేశ్వరుడు అతనికి చిరాయురారోగ్యాలు, ధర్మనిరతి సత్యదీక్షా పురోగమనశక్తీ ప్రసాదించుగాక !

ఓం తత్ సత్

సౌందర్య దీప్తి

1

[హేమసుందరీదేవీ! ఇక్కడనుంచి నేనే నాకథను సాగించి, పూర్తి చేస్తాను. శ్రీనాథమూర్తి]

సౌందర్యారాధన మానవుని వీరత్వమా? కళ మానవునకు అవసరమే లేదా? కళారూపం ఈలా ఉండాలని కళాస్రష్టలకు ఆజ్ఞలు ఇవ్వడం కళకు మంచిదా, నష్టమా? ఈరకం సాహిత్యం ఉండాలి, ఈరకం చిత్రలేఖనం ఉండాలి, శిల్పం ఈమార్గాల నడవాలి అని చెప్పడానికి అధికారం ఉందా?

నా గురుదేవుడు జమీందారుగారితో, అనుచరులతో బయలుదేరి భరత భూమికి ప్రయాణమై వెళ్ళిపోయారు. నాతో వారి శిష్యులు ముగ్గురుమాత్రం ఉన్నారు.

స్వామిజీ వెళ్ళుతోంటే తల్లినిబాసే బిడ్డవలె తల్లడిల్లిపోయాను. ఆ చలిలో, ఆ నిశ్శబ్ద నిర్మల వాతావరణంలో కైలాసపర్వతకాంతులు ప్రసరిస్తూ ఉండగా స్వామిజీ, వారి అనుచరులూ మమ్ము వీడ్కొని ప్రయాణం సాగించారు.

మా స్వామిజీ చూపులు కైలాసపవిత్ర సందేశాలు. నా కవి పది ఏనుగుల బలము ప్రసాదించాయి. స్వామిజీ నా కనులకు కనబడేటంతవరకూ ఆ చిన్న పర్వతశిఖరంమీద ఆలాగే నిలుచుండిపోయాను. నాదగ్గిరనున్న దూరదర్శకయంత్రంతో చూస్తూ నిలుచున్నాను. వారు లోయలో దిగినప్పుడు కనబడరు. మిట్టలు ఎక్కినప్పుడు కనబడినారు. ఆ యంత్రానికి కూడా కనబడనంతదూరం వెళ్ళారు. ఎండ తీక్ష్ణంగా సాగింది. నేనో పెద్ద నిట్టూర్పు వదలి ఆశ్రమంలోకి వెళ్ళిపోయాను. లోపల నా గదిలో కూర్చున్న క్షణంనుండీ నా కనేక రూపాలైన ఆలోచనలు ఉద్భవించి, మాయం కాసాగినాయి.

నాలోని కళావిషయకమైన ప్రశ్నలకు శిల్పాచార్యులైన ఆ త్రివిష్టప బుద్ధభిక్షాచార్యులే సంశయం తీర్చాలి. పెట్టిన శుభముహూర్తంనుంచీ శిల్ప చిత్రలేఖనాలు నేర్చుకోవడం ప్రారంభించాను. నేను జూను, జులై, ఆగష్టు నెలలు ద్ర్యాపాంగు సంఘారామంలో ఉన్నాను.

దారుఫలకంమీద సన్నని ఉల్లిపొరకుడ్డ అంటించి, అది చిత్రలేఖనానికి అనువుచేసి, దానిమీద చిత్రించడం ఒకవిధానం. గుడ్డమీదనే చిత్రించడం రెండవ విధానం. నేపాలునుండి వచ్చిన చేతితయారు కాగితాలమీద చిత్రించడం మూడవరకం. ఈ విధానాలన్నీ నేర్చుకున్నాను.

మా గురువుగారు శిల్పగ్రంథాలు రెండు నాకు విపులంగా వ్యాఖ్యానంతో చెప్పారు. మా గురువుగారికి హిందీ రాదు. స్వామిజీ శిష్యులైన ఒక స్వాముల వారు మా ఇరువురిమధ్యా ద్విభాషి అయ్యారు.

దారుశిల్పం, లోహశిల్పం టిబెత్తువాసులకు ఎక్కువ ఇష్టం. నేపాలు లోనూ అంతే. స్వదేశంలోనే శిలాశిల్పం నేర్చుకోవాలి అని సంకల్పంచేశాను.

మా గురువుగారు ఒకదినం నన్ను ముఖ్యాచార్యులైన కులపతికడకు తీసుకొనివెళ్ళారు. వారు నాకు లలితకళలనుగూర్చి ఉపదేశించారు.

“నాయనా! నువ్వాళోజున చెప్పినట్లుగా లలితకళలు ఆనందంకోసం కదా మనుష్యునిలో ఉద్భవించాయి! సరే ఆ ఆనందంకూడా మనుష్యునిలో ఊరకే ఉద్భవించలేదు. ఆతని పురోభివృద్ధికే ఆతనిలో ఉన్న సమస్త ఉత్తమ గుణాలూ తేజరిల్లుతున్నాయి. వట్టి ఆనందం అనేది పిచ్చివారికిమాత్రం ఉంటుందేమో! తన జీవితంలో భాగమైన ఉత్తమ విషయాలు కళాస్వరూపంతో దర్శనమిచ్చినప్పుడు మనుష్యునికి నిజమైన ఆనందం కలుగుతుంది.

“ఆకలివేసి, ఆ ఆకలి తీర్చుకొనుటకు భోజనంచేస్తే, ఆనందం కలుగుతుంది. ఆ ఆనందం తుచ్ఛమే అగుగాక. కాని, ఆకలితీరడం శారీరకాభివృద్ధికొరకేకదా! ఆనందమూ శారీరకాభివృద్ధీ, రెండూ కలిసిఉన్నాయి—ఆకలి తీరడంలో! అలాగే ఆనందప్రయోజనంలో పరమార్థంకూడా ఉండితీరుతుంది.

“కాబట్టి కళను ఉత్తమప్రయోజనస్వరూపంచేస్తే మానవ పురోభివృద్ధికి ఎంతో మహోత్తమకళ అవుతుంది.

“స్వామీ! కళాస్రష్ట సర్వస్వతంత్రుడుకదా, అలాంటప్పుడు ఆతన్ని ఈరకంగా కళ ఉండాలి అని ఎవరైనా నిర్బంధింపగలరా? అన్న ప్రశ్న నన్ను బాధిస్తోంది” అని ఆ లామాను ప్రశ్నించాను.

ఆ వృద్ధసన్యాసి చిరునవ్వు నవ్వాడు. ఆ మందిరం ఆ నవ్వులతో వెలిగిపోయింది.

2

“నాయనా! నిజంగా మనుష్యునికి సర్వస్వాతంత్ర్యం ఉందా? పుట్టిన దేశం, కుటుంబం, కాలం ఆతని స్వతంత్రాన్ని చాలావరకూ అరికట్టలేదా? భారతీయుడైతే బానిసగానే పుట్టుతున్నాడుగదా, అప్పు డాతడికి స్వతంత్రం ఉందా? మనుష్యుడు తన గుణగణాలకి తానే ఆనకట్ట కట్టుకోవాలికదా? తన

స్వాతంత్ర్యం ఇతరుల స్వాతంత్ర్యందగ్గిర ఆగాలికదా! మానవధర్మం, ప్రేమ, దయ, సత్యమూ, శీలమూ తన స్వాతంత్ర్యాన్ని అరికట్టుతాయికదా! మనుష్యుడు పిచ్చివాడైతే విషం పుచ్చుకుంటాడేమో? కత్తిపెట్టి నరుక్కుంటాడా మంచివాడు? కళ్లుపెట్టి కొట్టుకుంటాడా? అల్లాగే తన కుటుంబానికి, తనకు, తన దేశానికి సర్వధర్మాలకు వ్యతిరేకమయిన పనులు చేస్తాడా? అలాంటి కవిత్వం, చిత్రలేఖనం సృష్టించగలడా?"

"స్వామీ! కేవల సౌందర్యారాధనరూపమైన కవిత్వం ఎందుకు రాయకూడదు? సంపూర్ణ సౌందర్యారాధన మనుష్యునికి హాని కలిగిస్తుందా?"

'సౌందర్యారాధన లేనిదే కళలు పుట్టనే పుట్టవుకదా బాబూజీ! కళాత్మకు సౌందర్యారాధనే మూలశక్తి. ఆ ఆరాధన ప్రకృతిసౌందర్యారాధనగా, మానవ సౌందర్యారాధనగా, మానవసృష్టి సౌందర్యారాధనగా, మానవ చిత్త, గుణ, ఆత్మసౌందర్యారాధనగా, మానవచరిత్ర సౌందర్యారాధనగా ఉంటుందిగదా!"

"చిత్తం. నా ఉద్దేశంలో, మానవుడు తన్నే నాయకుణ్ణిగా చేసుకొని, తన ప్రేమనిధానాన్ని నాయికనుచేసే కావ్యం సృష్టించవచ్చునా?"

"తప్పకుండా! తన మనస్సులేనిది, లలితకళలే లేవుకదా! వస్తువు, దర్శనము చేయువాడు — ఈ ఇద్దరి సంబంధంలోనుంచికదా లలితకళలు వచ్చేది. ఆ కళలు రెండురకాలుగా సృష్టిస్తాడు. ఒకదానిలో వస్తువువెనక తాను దాక్కుంటాడు. ఇంకొకదానిలో, తానే ప్రత్యక్షమౌతాడు. వస్తుగుణ, మానవ భావప్రదర్శనాలు సంపూర్ణంగా శిల్పి హృదయప్రదర్శనాలేకదా!'

"శృంగార రసానికి స్థానం ఏమండీ?"

"శృంగారరసం కళలో ప్రథమస్థానం వహిస్తుంది. సౌందర్యారాధనే శృంగారరసం. ఉత్తమ శృంగారం భక్తి. భగవంతుని అర్చించే భావము మనుష్యునిలో స్త్రీభావము, భగవంతునిలో పురుషభావము ఆరోపించుకునిగదా భక్తియొక్క శిఖరితభావం సృష్టించుకొన్నాడు మనుష్యుడు!"

ద్యూపాంసు ఆంధ్రసంప్రదాయ పరంపరానుగతస్వరూపం తాల్చింది. ఆంధ్రుణ్ణయిన నేను అక్కడి విద్యార్థినయ్యాను. నా ఆంధ్రదేశంలో ఇప్పుడు శిల్ప చిత్రకళలు అధోగతిలో ఉన్నాయి. అవి పునరుద్ధరింప నా ధర్మము. దామెర్ల రామరాయని చిత్రలేఖనాలు అనేకం చూచాను. ఆ ఉత్తమ పురుషుడు ఆంధ్రసంప్రదాయం పునరుద్ధరింప ప్రయత్నంచేశాడు. ఆ ప్రయత్నంలో కొంతవరకూ జయంపొందినాడు. కాని సిద్ధి లభింపకుండా అవతారం చాలించాడు. అందుకనే ఆతని చిత్రాలలో పరిపూర్ణత వచ్చేస్థితి ద్యోతకం అవుతుంది. వర్ణాలు ప్రాథమికస్థితి చాటుతున్నాయి. రేఖలలో కర్కశత్వం వీడుతూ ఉంది. అంగవిక్షేపాలు లాలిత్యం తాల్చబోతున్నాయి. భావమేళము పూర్ణత వహించబోతున్నది. చిత్రాలకు వ్యక్తిత్వం వస్తూఉన్నది. ఎంత రసవత్తరమైనా చిత్రానికీ, చిత్రంలోని పాత్రలకూ వ్యక్తిత్వం ఉండాలి. రామావతారం,

కృష్ణావతారం ఎంత సంపూర్ణ వ్యక్తిత్వచిత్రాలు! కాళిదాసుని మేఘసందేశం వేరు, రఘువంశం వేరు. అలాగే మనుచరిత్ర వ్యక్తిత్వం వేరు, పారిజాతాపహరణ వ్యక్తిత్వం వేరు. ప్రవరాఖ్యుడూ, మాయాప్రవరాఖ్యుడూ, స్వరోచి ముగ్గురూ మూడు వ్యక్తులు. అలాంటి వ్యక్తిత్వం రామారాయని చిత్రాలలో తెరవెనకనుంచి అవతరిస్తున్నది. ఆతని కృష్ణలీలచిత్రము, సిద్ధార్థ యశోధర చిత్రము రెండు ఒకటే. కృష్ణుడుకీ సిద్ధార్థుడుకీ ఏమీ తేడాలేదు. యశోధరకూ ఆమె చెలికత్తెలకూ ఏమీ తేడా లేదు. ఆదోషం ఆతని చిత్రాలన్నిటిలోనూ మాయంకావడం ప్రారంభించిన మహోత్తమక్షణాలలో ఆంధ్రుల దురదృష్టంవల్ల ఆత డవతారం చాలించాడు.

రవివర్మలో ఇంకా ఎన్నో దోషాలున్నాయి. రామారాయుని చిత్రకళ అంతా కలిపితే ఒక వ్యక్తిత్వం ఉంది. ఒక మహాతపస్సు ఆతనికళ.

మూడునెలలూ ద్యూపాంగు సంఘారామంలో గడిపాను. అక్కడి గురువులు నాకు దారి చూపించారు. ఆదారిని నడిచి, మజిలీలు చేసుకుంటూ గమ్యస్థానం చేరవలసింది నేను.

గురువులందరికడా, కులపతికడా సెలవు తీసుకున్నాను. వారి ఆశీర్వచనాలు పొందాను. మా స్వామిజీ ఆదేశంప్రకారం ఆ ప్రదేశంలో, ఆ చలిలో, ఆ కొండలలో, లోయలలో ప్రయాణంచేస్తూ నేపాలు చేరుకున్నాను.

మా గురువుగారి కరుణవల్ల నేపాలు ప్రభుత్వంవారు వారి దేశంలోనికి నన్ను, నాతోఉన్న సన్యాసులనూ రానిచ్చారు. నేపాలులో పదిరోజులు ప్రయాణంచేసి కొట్మాండు నగరం ప్రవేశించాము.

కాట్మాండులో అనేక దేవాలయాలు ఉన్నాయి. ఆ దేవాలయాల వాస్తునిర్మాణం అనేకరీతులుగా ఉన్నది. బౌద్ధదేవాలయాలు, హిందూదేవాలయాలు ఉన్నాయి. నేపాలులో భారతీయ శిల్పవిధానం ఒక విచిత్ర పరిణామం పొందింది.

భరతదేశంలో అలజడి సంభవించినప్పుడల్లా కొన్ని కుటుంబాలు నేపాలు చేరుతూవచ్చాయి. వీరికీ, ఆ ప్రదేశంలోఉన్న పూర్వవాసులకూ సంబంధాలు కలిగి మిశ్రమజాతులు ఉద్భవించాయి. అలాగే మతాలు మిశ్రమం పొందాయి.

నేపాలులోని మధ్యలోయ ఒకప్పు డొక మహాసరస్సట. ఆ సరస్సును మంజుశ్రీ శాతవాహనుడనే ఆంధ్రమహారాజు కొండలు బ్రద్దలుకొట్టి దారిచేసి నదులుగామార్చి గంగానదికి ఉపనదులు చేశాడట.

ఒకనాడు ఇక్కడ ఆంధ్ర శాతవాహనులు రాజ్యంచేసినట్లు చిహ్నాలు చాలా ఉన్నాయి. గోదావరినది, కృష్ణానది ఈ దేశానికి ఈవలావల ఉన్నాయి. ధాన్యకటక నగరము, ప్రతిష్ఠాననగరము రెండు పట్నాలున్నాయి. ఇక్కడ శాలివాహనశకము చాలా గౌరవస్థితిలో ఉన్నది. నేపాలు శిల్పంలోకూడా పూర్వాంధ్ర సంప్రదాయం మిళితమై ఉండిన గురుతు లీనాటికీ కనబడుతాయి,

౩

1951 వ సంవత్సరం మార్చి నెలలో నేపాలునుంచి బయలుదేరి బెంగాలు చేరి, అక్కడినుంచి హరిద్వారం వచ్చాను. వచ్చీరాగానే మా గురువుగారి ఆశ్రమానికి వెళ్ళి వారి పాదాలకి సాష్టాంగ ప్రణామం చేశాను. నేను నేపాలునుంచి ఎప్పటికప్పుడు స్వామిజీకి ఉత్తరాలు వ్రాస్తూఉండేవాడిని. ఇండియాలోకి కాలుపెట్టగానే స్వామిజీకి నేను వస్తున్నానని తంతి ఇచ్చాను.

నన్ను ఆశీర్వదిస్తూ స్వామిజీ చిరునవ్వు నవ్వుతూ, నన్ను లేవనెత్తి, ఆసనం మీదే కూర్చోమని సైగచేశారు. నేను కూర్చోగానే స్వామిజీ నన్ను కుశల ప్రశ్నలడిగి, నేపాలుకెళ్ళిన తర్వాత విషయాలన్నీ తెలుసుకున్నారు. నేపాలు నుంచి స్వామిజీకి నేను వ్రాసిన ఉత్తరాలతో కలిపి, మా అమ్మగారికి ఉత్తరాలు రాయడం నా అలవాటు. వాటిని స్వామిజీ ఎప్పటికప్పుడు భట్టిప్రోలు పంపిస్తూ ఉండేవారు. నేను భారతభూమిలో కాలుపెట్టగానే, స్వామిజీ నేను వస్తున్నానని మా అమ్మగారికి తంతి ఇచ్చారు. నేను వచ్చిన మరునాడు మా అమ్మగారు హరిద్వారం వచ్చారు.

నేను స్నానముకు వెళ్ళి వస్తుండగా వెదుకుతూ మా అమ్మగారూ, మా సుబ్బులూ కలిసి రావడం చూసి అక్కడకు పరుగెత్తాను. ఇద్దరూ నన్ను ఒక్క నిమిషం తేరిపార చూశారు.

'ఒరే బావా! అంత మారిపోయావేమిట్రా ?'

'ఏంమారావురోయి! జబ్బుగా లేవుకదా, కొంపదీసి!'

'ఛా! ఛా! ఏంపాడుమాట. నీ చిన్నతనంలోని వెన్నముద్దలరూపం నిరుడు మాడి నల్లపడిపోయింది. చిక్కిపోయి, మొగాన్ని నల్లనిమచ్చలు, కళ్ళ కింద నలుపులు, ముడతలుపడి, జుట్టు అక్కడక్కడ తెల్లబడి, నలభైఏళ్ళా అన్నట్టుగా కనబడ్డావురా! ఇప్పుడు నీ ఇరవైఏళ్ళరూపూ కనబడుతోంది. జుట్టుబాగా నల్లబడింది, ఏదో గంభీరత ఉంది నీ రూపుల్లో. మోము వెలుగుతున్నట్లుందిరా!''

మా అమ్మ అప్పుడు నన్నుచూచి, 'నాన్నా! నీ ఆరోగ్యం ఇప్పుడు చాలా బాగుందిరా! నిన్ను ఆనవాలు కట్టలేకపోయానురా!'

నేను : అమ్మా! నా ఆరోగ్యానికేమిగాని, నువ్వు బొత్తిగా చిక్కిపోయావే!

అమ్మ : నీకోసం ఏదో బెంగ. మళ్ళీ స్వామీజీని తలుచుకొని ధైర్యంగా ఉండేదాన్ని. ఈవాళ నిన్ను చూడగానే వారు కలిగిన ధైర్యం వేయి ఏనుగుల బలం ఇచ్చిందిరా!

మా అమ్మా నేనూ స్వామీజీదగ్గిర నెలరోజులు ఉన్నాం. అనేకవిషయాలు వారితో చర్చించేవాణ్ణి. స్వామీజీ ప్రతివిషయమూ పండు ఒలిచి చేతికిచ్చినట్లు చెప్పేవారు.

స్వామీజీకి విపరీతమేధ. వారు ఆంగ్లదేశము, యూరోపు అమెరికా అన్నిదేశాలు తిరిగారు. శాస్త్రపరిశోధన ఈనాటికి ఎంతవరకూ వచ్చిందో

వారికి పూర్తిగా తెలుసును. మేము వారి ఆశ్రమంలో ఉన్న నెలరోజులూ అనేకమంది శిష్యులువచ్చి స్వామీజీ దర్శనం చేసి వారిమాటలు విని ఆనందించి వెళ్ళిపోతూ ఉండేవారు.

మా సుబ్బులు తిరిగి భట్టిప్రోలు వెళ్ళిపోయారు. మా అమ్మగారిని తీసుకొని శీతాకాలమని జగన్నాథం వచ్చాను. ఫిబ్రవరినెల వచ్చేవరకు జగన్నాథం, భువనేశ్వరం, కోణార్కం, సాక్షిగోపాలం. శ్రీకూర్మం, ముఖలింగం మొదలైన ప్రదేశాలన్నీ చూచాము.

నేను నేపాలునుండి హరిద్వారం రాగానే నాచిత్రలేఖనాలన్నీ మా గురువుగారు పరిశీలించారు. నేను కైలాసపర్వతం చేరేవరకూ వేసిన బొమ్మలు ఒకరకం అన్నారు. అక్కడనుంచి వేసిన బొమ్మల స్వరూపమే మారిపోయిందట. హిమాలయ పర్వతాలలో మొదటియాత్రాస్థలాల్లో ఉన్న ఎత్తే నా మొదటిభాగం బొమ్మలట. రెండవభాగం బొమ్మలు, హిమాలయం నడిగడ్డపై ఉన్న ఎత్తును తెలియజేస్తాయట.

1932 ఫిబ్రవరినెలలో కలకత్తాలో నా చిత్రాలన్నీ ఒక ప్రదర్శనం ఏర్పాటుచేశారు స్వామీజీ. వాటి ఖరీదులు ఆయనే పెట్టారు. స్వామీజీని, ద్యూపాంగు ఆశ్రమాన్ని, ఆశ్రమంలో శిల్పగురువుని రచించిన చిత్రాలు కొన్ని, కైలాస పర్వతేశ్వరుని చిత్రాలు కొన్ని, నేపాలునికొన్ని నేను అమ్మనన్నాను.

నా బొమ్మలన్నీ నూటయెబ్బదిఎనిమిది ఉన్నాయి. నేను తీసిన స్కెచ్చిలు మూడువందల ఏభై ఉన్నాయి. నేను అమ్మదలచుకోనివి తప్ప తక్కిన బొమ్మలలో అయిదుతప్ప తక్కినవన్నీ అమ్మగా నాకు పదివేల ఎనిమిది వందల అరవైమూడు రూపాయలు వచ్చినాయి.

మోడరన్ రివ్యూ, అమృతబజారు పత్రిక, స్టేట్సుమన్, వంగవాణి, మొదలయిన వంగభాషాపత్రికలు నా చిత్రలేఖనాన్ని చాలా ప్రశంసించాయి. నా చిత్రాలలో కొన్నిటి ప్రతిరూపాలుకూడా ఆ పత్రికలు ప్రకటించాయి. ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక ఈ పత్రికలను చూచి వార్తలు ప్రకటించాయి. వీనిలో నా పేరు టి. శర్వరీభూషణ్ అని పడింది. నా వాళ్ళెవ్వరికీ శ్రీనాథమూర్తే ఈ చిత్రకారుడు అని తెలియదు. మార్చినెలలో మా అమ్మా నేను తిరిగి హరిద్వారం చేరుకున్నాము.

అక్కడ పంచలోహాత్మకంగా కొన్ని విగ్రహాలు పోతపోశాను. వచ్చినివి తిరిగి కరిగించివేశాను. నేపాలులో విగ్రహాలు పోతపోయడం, అవి బాగు చెయ్యడం, మెరుగుపెట్టడం నేర్చుకున్నాను.

మార్చి నెలాఖరున మా అమ్మా నేనూ మా సుబ్బులూ హిమాలయయాత్ర ప్రారంభించాము. మా అమ్మకు బదరిలో జ్యోతిర్దర్శనము చేయించాలని నాకోర్కె.

మా అమ్మా నేనూ కలసి బదరీక్షేత్రం ముందర దర్శించాము. అక్కడినుండి కేదారేశ్వరం, కేదారం నుండి గంగోత్తరి, గోముఖం, అక్కడనుండి యమునోత్తరి సందర్శించాము. మాతో మా సుబ్బులు రావడం నాకెంతో

ఆనందమయింది. మా అప్పగారి ఆనందానికి పరిమితిలేదు. ఆమెకు నిజంగా వేయి ఏనుగుల బలం వచ్చినట్లే అయింది.

4

1931 నుంచి నాకు పదేళ్ళ సంవత్సరాలు ఎడతెగని కళారాధనే, అనుష్ఠానమైన సాంస్కృతిక స్థితిలో స్వాతంత్ర్యమైన ఆ సౌందర్యారాధనకే దేశాలు తిరిగాను.

నా దేశంలో జరిగిన స్వాతంత్ర్య యుద్ధాన్ని గూర్చి మా సుబ్బులు నాకంతా చెప్పాడు. గాంధీగారు దండికి పోయి 1930 మార్చి నుండి ప్రారంభమైన ఉప్పు సత్యాగ్రహ ఉద్యమం వర్ణించాడు. దేశం అంతా అనేకలక్షల దేశభక్తులు ఈ స్వాతంత్ర్య సమరాగ్నిలో ఆహుతైన విషయమూ తెలుసుకున్నాను.

నా శకుంతల నన్ను విడిచిపోయినా సౌఖ్యంలో మునిగిపోయి, పశువునై నా చుట్టూ జరిగే మహాక్రాంతి సమరంలోని దివ్యసందేశము గ్రహించలేకపోయాను.

'ఎవ్వరీ మహాత్ముడు?' అన్న ప్రశ్న అప్పుడు వేసుకున్నాను. నేను చదువుకునే రోజులలో మహాత్ముని గురించి నాకు తెలియకపోలేదు. అఖిల భారత జాతీయ మహాసభ ఉందని తెలుసును, ఖద్దరుసంగతి ఎరుగుదును. నేను తొమ్మిదేళ్ళ వాలుడుగా ఉన్నరోజులలో గుంటూరు జిల్లాలో జరిగిన ప్రథమ సత్యాగ్రహ చరిత్ర పురాణగాథగా విన్నాను.

ఉప్పు సత్యాగ్రహయుద్ధం అనేక రామాయణ భారతాదుల సంపుటి! భారతీయాంగనలు పదుల వేలు జైళ్ళకు పోయారు, దెబ్బలు తిన్నారు, అవమానాలు పడ్డారు, ప్రాణాలు అర్పించారు.

ఆ యుద్ధ చరిత్రలో ఆంధ్రదేశమూ ప్రశంసాపాత్రమైన పాలు పుచ్చుకుంది. నాదేశానికి స్వాతంత్ర్యం, నా దేశం తన తొల్లింటి ఔన్నత్యదశకు రావడం ఇవి నా సర్వజీవితమూ నిండిన ఆలోచనలు.

'సుబ్బులుబావా! నా శకుంతల నన్ను విడిపోయింది. ఆదేవిని నేను ఎప్పుడు కలుసుకోగలనో నాకు తెలియదు. ఆమెను కలుసుకోగలిగే పవిత్రత నేను సంపాదించుకోవాలి. పశువులా సంచరించిన నన్ను స్వామీజీ రక్షించాడు. ఇంక తరవాయి పని నాది. ఆ రోజుల్లో నన్ను కంటికి రెప్పలా కాపాడిన, నిన్ను మరిచిపోలేనురా! ఇంక మా కొల్లిపర విషయాలూ, భట్టిప్రోలు విషయాలు సావకాశంగా చెప్పు' అని ద్వితీయ హిమాచల ప్రయాణారంభంలోనే అడిగాను.

'మీ మామగారూ, అత్తగారూ కొల్లిపరలో ఉండలేక, మీరు వెళ్ళిపోయినట్లే వెంటనే మదరాసు వెళ్ళిపోయారురా బావా! మీ అత్తగారికి చాలా జబ్బు చేసింది. వైద్యానికి మంచిదే అని చెన్నపట్నం చేరారు. అక్కడ వాళ్ళ చిన్నమ్మాయికి చదువు చెప్పింపుకుంటూ ఉన్నారు. అక్కడే మైలాపురంలో ఒక చక్కని మేడ కొనుక్కున్నారట!'

'నేను చిన్నపట్నం వెళ్ళలేను. మా మామగారినీ అత్తగారినీ చూస్తే నేను ముక్కలయిపోతానేమో నే భయం నన్ను వదలలేదురా!'

'అది నీయిష్టం. ఇంతకూ పుస్తకం వేయించదలుచుకొన్నావ్రి?'

'హరిద్వారంలో బ్రహ్మచారిగా ఉండి కొంతకాలం గడుపుతాను. ఇక్కడ రెండేళ్ళపాటు సంస్కృతం చదువుకొంటాను. బొమ్మల విషయం చూసుకొంటాను. కాంతిమతకు ఒకరు సంస్కృత సాహిత్య మహాసముద్ర మథనం కొంత ఉండాలి. ఏమంటావు?'

'నీయిష్టంరా! కానీ మధ్య మధ్య భట్టిప్రోలు రావా ఏమిటి? ఒంటరూ అవి వెళ్ళి వదినలను, వారి పిల్లలను మీ బావగార్లను చూస్తూఉండు మరి.'

'అమ్మో! రానాయేమిటి! ఏడాదికి ఒకసారైనా వస్తాను. అక్కయ్యల నిద్దరినీ చూడను మరి! వాళ్ళను, మా మేనకోడళ్ళను, మా మేనల్లుళ్ళను చూచి నూరు సంవత్సరాలయినట్లు ఉందిరా!'

'అత్తయ్య కూడా ఇక్కడే ఉంటుందా?'

'ఆ! ఇక్కడ నేనున్నంతకాలమూ ఉంటుంది. నేను ఎక్కడికైనా మా అమ్మ రాలేని ప్రదేశాలకు యాత్రలకు వెడితేమాత్రం, మా అమ్మను భట్టిప్రోలు పంపుతాను.'

మా హిమాలయయాత్ర పూర్తికాగానే మా నుబ్బులు వెళ్ళిపోయాడు. నేనూ రెండు సంవత్సరాలు హరిద్వారంలో సంస్కృతం దీక్షతో చదువుకు న్నాను. పంచకావ్యాలూ లఘుకౌముది పూర్తిచేశాను.

ఆ రెండు సంవత్సరాలలో ఒకసారి, మా పెద్దక్కగారి ఊరు బందరూ, మాచిన్నబావ ఉద్యోగంచేసే నరసారావుపేటా వెళ్ళాము. మాపెద్దబావ గారు బందరులో వకీలు. నెలకు రెండు మూడు వందలు వృత్తిలో వస్తాయి. పొడుగ్గా వంగిపోయినట్లు ఉంటాడు. వారికి సాలుకు మూడునాలుగు వేల రూపాయలాదాయం వచ్చేవసతీ ఉంది.

మా పెద్దక్కగారిపేరు వెంకటసుబ్బమ్మ. ఆమె కొంచెం పొడుగ్గా బలంగా ఉంటుంది. అచ్చంగా మా నాన్నగారిపోలిక. తన కుటుంబం, తన భర్త, తన చుట్టాలు తప్ప ఇంకోవిషయం ఏమీ తనకక్కరలేదు. ఆవిడకు ఆ ముప్పది ఒకటో సంవత్సరానికే ఆరుగురు సంతానము. ప్రథమ సంతానం ఒక కొడుకు. వాడిప్పుడు స్కూలుఫైనలు పాసై ఇంటరు సీనియరు చదువుతున్నాడు. వాడు చక్కని గొంతుకతో సంగీతం పాడుతాడు. చక్కని బొమ్మలు వేస్తాడు. మేనమామపోలికే అని వాణ్ణందరూ అంటారు. వాడిపేరు విశ్వనాథం. వాడితర్వాత ఇద్దరాడపిల్లలు. పెద్దదానికి పెళ్లి అయినది. దాన్ని గుడివాడ ఇచ్చారు. దానిపేరు సరోజిని.

మా రెండో మేనకోడలు సరళకు శారదాశాసనం వస్తుందని తొమ్మి దవ ఏటనే మా బావ నేను కాశీలో ఉన్నరోజుల్లో పెళ్ళిచేశాడు. మా అమ్మ అప్పుడు బందరు పెళ్ళికి వెళ్ళివచ్చింది. తర్వాత కొడుకు రామకృష్ణుడు,

ఆ తర్వాత పుట్టిన పాపను, ఆ తర్వాతా కూతురే. దానిపేరు లక్ష్మి అని పెట్టారు. అది పెంచిపెద్ద.

తెల్లతెల్లంగా కనిపించే ముత్యాలలా ఉంటాయి.

వి ష్కం ద ము

1

హేమసుందరీదేవి త్యాగతి చరిత్ర ఇంతవరకూ చదివేసరికి తెల్లవారి పోయింది. ఒక్కొక్క భాగం, ఒక్కొక్క ప్రకరణం చదవడం ఏదో ఆలోచనలో మునిగిపోవడం ఈరకంగా సాగింది ఆ బాలిక చదువు.

లోకేశ్వరి ఆమె చదవడం చూచి, చూచి నిదురకూరింది. బాగా తెల్లవారగనే లోకేశ్వరికి మెలకువవచ్చి, చటుక్కున లేచి, క్రిందకు ఉరికి, "అమ్మో ఎంతపొద్దుపోయిందే హేమ్. నేను ఈవాళ చెప్ప వలసిన పాఠాలు తయారు చేసుకోలేదు. స్నానంచెయ్యాలి. తలదువ్వుకో వాలి. అయ్యరుగారికి, ఫలహారాదులకు ఏమీ అందివ్వలేదు. అమ్మ ఏమను కుంటుందో?" అంటూ గదితలుపు తీసి పరుగెత్తింది. హేమసుందరి లోకేశ్వరి అన్నముక్కలే వినిపించుకోలేదు. ఆమె హృదయంలో కోటి ఆలోచనలు నిండిపోయాయి.

ఒక మహాసభకు చేరిన మహాజనంలా ఆమె ఆలోచనలు మూగాయి. ఆ జనానికంతకూ ఉపన్యసించే ఉపన్యాసకునిలా ఒక్క విషయం మాత్రం అన్నింటికన్నా ముందుగా అడ్డం వస్తూన్నది.

త్యాగతి తనబావ. ఇంతవరకు తాను ఫలానా అని చెప్పకుండా తన దగ్గిర అలా మెలగడానికి కారణం ఏమిటి?

కారణం! కారణం! కారణం!

కారణం!

తాను అతన్ని ఏమని పలకరించగలదు? అతనితో ఎంతో మహత్తర మైన చరిత్ర కూడా వస్తూఉన్నది. ఆ సుశీలతో సంబంధం కలిగించుకోవడం తన అక్కగారి దివ్యస్మృతికి అపకృతి. ద్రోహం అర్పించాడా?

ప్రేమ ఉత్కృష్టం అయితే, ప్రేమ నిధానం దుర్మరణానికి పాలయితే, అంత అధోగతిలోపడాలా ఏ వ్యక్తైనా?

స్త్రీని అంత నీచంగా తన కాంక్షలు తీర్చే బజారు వస్తువుగా మాత్రం చూచాడు !

అయితే ఆవెనక అతను పడిన బాధ? తన ఆవేదననుంచి అతడు పారి యిన మోక్షరు?

స్వామీజీ ఆతనికి సందర్శనమీయకపోతే, ఆతనిగతి ఏమయి ఉండును! గంగానదిలో పడి ప్రాణం పోగొట్టుకొని ఉండును! ఆ దుఃఖంతో ఆతని తల్లీ ప్రాణం వదలేసి ఉండును!

ఏడాదికావచ్చింది. ఇతడు తన జీవిత చరిత్రలో ప్రవేశించి! ఈతడంటే తనకున్న భావాలేమిటి? తన స్నేహితులలో స్నేహితురాండ్రలో త్యాగతే గొప్పవాడు. ఆతడు చిత్రకారుడనీ, శిల్పిఅనీ తాను బాగా ఎరుగును. కాని ఆతడెవరో తన తలితండ్రులకు మాత్రం పూర్తిగా తెలిసి ఉండాలి. ఆమె తన స్నేహితులతో కూడ త్యాగరాజ నగరంలో ఉన్న ఆతని శిల్పశాలకు ఎన్నిసారులో వెళ్ళినమాట నిజమే!

రెండు మూడు సార్లు త్యాగతి తల్లి తన అక్క అత్తగారులా వచ్చి తన్ను దగ్గరగా తీసుకోవటం తానేదోరకంగా అర్థం చేసుకుంది. ఆరోజుల్లో తన అక్క అత్తగారు తమ్ము చూడడానికి కొల్లిపరనుంచి వచ్చిందని తాను అనుకున్నది. ఆమె త్యాగతి తల్లి అని ఎరుగదు. త్యాగతికి తల్లి ఉన్న సంగతే తనకు తెలియదు. లోకేశ్వరికి ఈ విషయం ఎప్పటినుంచి తెలుసును?

ఎక్కడైనా ప్రపంచంలో, ఈ 1941 వ సంవత్సరంలో, ఒకడు తానెవరో తన మరదలకు తెలపకుండా ఉండగలడా? ఇది కథ అనుకున్నాడా, సినీమా అనుకున్నాడా? ఇందుకు తానేమి చెయ్యాలి?

తన అమ్మ నీరసస్థుగాలు. ఎప్పుడూ జబ్బుతో మూలుగుతూ ఉండేది. తన అక్క శకుంతలాదేవి మాయమైపోవడంవల్లనే తన తల్లికి ఆలాంటి జబ్బుస్థితి సంభవించింది. అలాంటి జబ్బుమనిషి త్యాగతితో మాట్లాడుతూ బాగా తేరుకుంది.

తలితండ్రులు కూడా తనకాతని గూర్చి చెప్పకుండా ఎల్లా ఉండగలిగారు? తన ఒక్కదానికే ఈ విషయం తెలియకుండా ఉంచడంలో ఉద్దేశం ఏమిటి? లోకేశ్వరికికూడా తెలుసునా? అందరూ తన్ను మోసం చేయదలచుకొన్న దానిలో అర్థం ఏమిటి?

తాను పరీక్ష పేసయింది 1940 సంవత్సరం ఏప్రిల్ నెలలో. ఈరోజు ఫిబ్రవరి 1941 వ సంవత్సరం. త్యాగతి తనకు ప్రథమ పరిచయం అయినది 1939 డిశంబరు 26 వ తారీకు. ఆ తారీకు తానెప్పుడూ మరిచిపోలేదు.

అడయారులో అఖండోత్సవం జరుగుతున్నది. దేశదేశాలనుండి ప్రతినిధులు, ప్రేక్షకులు వేలకువేలు వచ్చారు.

ఆ రోజున రుక్మిణీ అరండేలుగారి నాట్య ప్రదర్శనం! సాయంకాలం ఆరునుండి ఎనిమిదిన్నరవరకూ జరుగుతుంది. ఆ ప్రదర్శనం చూడడానికి ముందే పది రూపాయల టిక్కెట్లు కొనుక్కుని హేమసుందరి జట్టువారూ ఆమె తల్లిదండ్రులూ వచ్చారు. లోకేశ్వరీ వచ్చింది. లోకేశ్వరి అని పేరు హేమ పెట్టింది. ఆమె ప్రతివిషయం తెలుసుకోవాలని పుస్తకాలు తింటుందట. అందుకు లోకేశ్వరి అని హేమ పేరుపెట్టింది. ఆ పేరే అందరూ ఎరుగుదురు. అసలుపేరు వెంకట రత్నమ్మ. కల్పమూర్తి అసలుపేరు శ్రీనివాసరావు. కల్పించనన్నా కల్పించలేనివాడనిన్నీ, ఏ ప్రథమ రాతిమనిషి యుగానికో చెందినవాడనిన్నీ చెప్పి "కల్పమూర్తి" అని పేరుపెట్టింది హేమ. నిశాపతి అసలుపేరు జగపతిరావు. నల్లగా ఉంటే మనుష్యుడు వట్టి 'నిశ' వంటివాడు

కాబట్టి అతడు నిశాపతి అని హేమసుందరి నామకరణం చేసింది. తీర్థమిత్రుడి పేరు జానకీరామమూర్తి. అతని చిన్నతనంలో అతని తలిదండ్రులు యాత్రలు చేసేటప్పుడు తమ పిల్లల్ని కూడా తీసుకువెళ్ళారని అతడు కోతలుకోస్తూ ఉంటే అతనికి తీర్థమిత్రా! అని బిరుదనామం ఇచ్చింది కొంటెపిల్ల హేమ.

అన్నీ సార్థకనామా లయ్యాయి! ఆరోజున సోఫీ, లోకేశ్వరి, ఈ ముగ్గురు పురుషస్నేహితులూ హేమ తలిదండ్రులతో ఆడయారుకు అయిదు గంటలకే వెంచేశారు. అక్కడ అడయారు కళాక్షేత్ర బాలబాలికలు రచించిన చిత్రలేఖనాలు ప్రదర్శించారు. ఆ ప్రదర్శనం చూద్దామని వీరంతా అక్కడికి వచ్చేసరికి వీరికి ఎదురుపడ్డాడొక పురుషమూర్తి.

అతను అయిదడుగుల తొమ్మిదంగుళాలున్నాడు. బలసంపద గలవాడు. పొడుగాటి ఖద్దరు పట్టులాల్చీ తొడుగుకొని, ఖద్దరుపంచె కట్టుకొని, ఖద్దరు గుజరాతీ టోపీ ధరించి, చక్కని చేతికర్రతో ప్రత్యక్షం అయ్యాడు. వీరిజట్టు చూడగానే, అతడు రెండంగలలో వీరివద్దకు వచ్చి, వినాయకరావుగారికీ, ఆయన భార్యకూ వంగి పాదాలకు నమస్కరించాడు.

"ఓహో త్యాగతిశర్వరీభూషణుడా! ఎప్పుడు వచ్చావోయి, మనదేశాన్నుంచి?" అని వినాయకరావుగారి కళ్ళనీళ్ళు తిరిగిపోతూ ఉండగా అతన్ని కౌగిలించుకొన్నాడు.

కంటినీరు జల జల ప్రవహించిపోతూఉండగా "నాయనా! ఎన్నాళ్ళకు చూచామోయ్ నిన్ను! గుంటూరునుంచే వచ్చావా? అక్కడ మా మరదిగారు కులాసాగా ఉన్నారా? నా తండ్రీ! ఇన్నాళ్ళకా నువ్వు మమ్మల్ని చూడడానికి రావడం?" అని ప్రశ్నలు కురిపించింది హేమతల్లి వెంకటరామరాజ్యలక్ష్మమ్మగారు.

హేమసుందరీ, ఆమె స్నేహితులూ ఆనూత్నపురుషుని తెల్లబోతూ చూచారు,

2

వినాయకరావుగారు: "కన్నతల్లి, ఈయన మనకు చాలా దగ్గర చుట్టం. చిన్నతనంలో మనదేశంవిడిచి ఉత్తరాదికి వెళ్ళిఉంటున్నారు. ఇప్పుడు మనదేశం లోనే ఉంటారు. చిత్రకారులు, శిల్పికన్ని".

త్యాగతి శర్వరీ భూషణుడు అలా నమస్కారంచేస్తూ నవ్వుతూ నిలుచుని ఉన్నాడు.

వినా: నీ చిన్నతనంలోనే మనయింటికి తరుచుగా వస్తూఉండేవారు.

హేమ: అవును! నేను ఆమధ్య రెండుమూడుసార్లు ఈయనపేరు ఆంధ్ర పత్రికలో చదివాను. శిల్పకళ మళ్ళీ ఆంధ్రదేశంలో విజృంభించాలి, అనే వ్యాసం రాశారు. అదీకాకుండా 'పాశ్చాత్యశిల్పం' అనే నాలుగయిదు వ్యాసాలు భారతిలో ప్రచురించారు.

త్యాగతి: అవునమ్మా! నేనే ఆ వ్యాసాలు ప్రచురించింది.

కల్పమూర్తి: శిల్పం అంటే మీరు దేనితో చేస్తారండీ?

త్యాగతి: లోహం, పాలరాయి, నల్లరాయి, ప్లాస్టరు అన్నింటిలోనూ చేస్తాను. ఈ ఊళ్ళో దారుశిల్పం నేర్చుకుందామని ఒకటి రెండు సంవత్సరాలు ఉండదలుచుకొన్నాను.

హేమ: అయ్యో త్యాగతిగారూ! నాకూ మిమ్మల్ని బాగా ఎరిగిఉన్న స్మృతి కలుగుతోంది. కానీ ఎప్పుడో, ఎలాగో జ్ఞాపకంలేకుండా ఉన్నాను.

త్యాగతి: నీకప్పుడు చాలా చిన్నతనం!

హేమ: మా స్నేహితులను మీకు ఎరుకపరచ అనుజ్ఞ ఇవ్వండి. మా నాన్నగారూ, అమ్మగారూ మీకు చిరపరిచితులేగదా! వీరు తీర్థమిత్రులు. అసలు పేరు జానకీరామమూర్తి, మా సంఘంలో తీర్థమిత్రులు. ఈ ఊళ్ళో వీరికి జీవన్‌లాల్, దయాలాల్ కంపెనీలో ముఖ్య లెఖ్ఖదారుపని. వీరు కల్పమూర్తిగారు, నిరుద్యోగులు, పిల్లజమీందారులు. అసలుపేరు శ్రీనివాసరావు, మా సంఘంలో కల్పమూర్తి. వీరు నిశాపతిరావుగారు. అద్భుత గాయకులు, ఉత్తరాది సంప్రదాయంలో అబ్దుల్ కరీంగారితర్వాత వీరే. అసలుపేరు జగపతిరావు, మా పేరు నిశాపతిరావు...

త్యాగతి: జగపతిరావుగారు వీరేనా? వీరిపేరు ఉత్తరాదిని చాలా ప్రచారంలో ఉంది. ఉత్తరాదివారు వీరిపాటంటే చెవికోసుకుంటారు.

హేమ: అయితే ఎంతమందికి చెవులు లేవండి?

అందరూ పకపకా నవ్వినారు. త్యాగతి ఒక్కొక్కరికే నమస్కారం చేస్తూ కరస్పర్శనం చేశాడు.

హేమ: ఈమె సోఫీ! అచ్చమైన ఆంగ్లయువతి. ఈమె తండ్రితాతలనుంచీ ఇక్కడే ఎస్టేటులు కొనుక్కొని భారతీయ జమీందారులయ్యారు. ఈమె ఇంగ్లండులో పుట్టింది. ఇక్కడ వైద్య పట్టభద్రురాలు కాదలచుకున్నది. సంపూర్ణనామం మిస్. సోఫియా విలియమ్స్. సర్ డబ్ల్యు. విలియమ్స్‌గారి ఏకైకపుత్రిక.

త్యాగ: నమస్కారం మిస్ సోఫీగారూ. క్షేమమా?

సోఫీ: మీరు క్షేమమా?

ఇద్దరూ కరస్పర్శ కావించుకొన్నారు.

హేమ: ఈమె మా లోకేశ్వరి. అసలుపేరు దూర్వాసుల వెంకటరత్నమ్మగారు బి. ఏ. ఇంటరులో మేం ఇద్దరం సహపాఠులం. మా సంఘంలో ఈమెపేరు లోకేశ్వరి.

త్యాగ: నమస్కారం అండీ లోకేశ్వరిగారూ!

లోకే: నమస్కారం శర్వరీభూషణ్ గారూ.

హేమ: మీరీ ప్రదర్శనం చూచారా?

త్యాగ: మూడుసార్లు.

హేమ: మంచిబొమ్మలున్నాయా?

త్యాగ: ఉన్నాయి! పాలకొలికిల బొమ్మలు వారి ఈడుకు తగినట్లే ఉంటాయి. అందులో కొందరు నిజంగా అత్యుత్తమ కళావేత్తలు కొగల సూచనలు చూపించారు. రండి లోపలికి వెడదాము.

హేమకు ఆ నూత్న పురుషుణ్ణి చూడడంతోటే ఏదో అనిర్వచనీయమైన ఆనందం కలిగింది.

కల్పమూర్తి ఈ కొత్తమనిషి చాలా పెద్దమనిషి, మంచి విజ్ఞాని అని అనుకున్నాడు. ఈయనకు ఇరవై అయిదు సంవత్సరాల ఈడు ఉండవచ్చును. ఈయన స్నేహపాత్రుడు అనుకున్నాడు.

ఎవడుబాబూ వీడు! నియోగులలో త్యాగతి ఇంటిపేరు ఎవరికి ఉందీ? వీడు వట్టి డాబులరాయుడులా ఉన్నాడు. వీణ్ణి కొంచెం దూరంగానే ఉంచాలి అని అనుకున్నాడు తీక్ష్ణమిత్రుడు.

వీడికి శాస్త్ర సంగీతం అంటే ఇష్టమేమో? అయినా మన సంగీతం వినాలి. వీడి బడాయి కనుక్కోవాలి మనం! సరే మనకెందుకు ఎవడు ఎవడైతే నేమిటి? అని నిశాపతి తలపోసుకున్నాడు.

సోఫీ త్యాగతిమోము ఒకసారి తీక్ష్ణంగా చూచింది. ఇతడు పాశ్చాత్య దేశాలు చూశాడా? మనజట్టుకు తగినవాడే. ఈయన శిల్పాలు చూసి, ఈతని తాహత్తు ఎంతో గ్రహించాలి అని అనుకుంది.

లోకేశ్వరిమాత్రం త్యాగతి కళ్ళల్లో తన స్నేహితురాలిని ఆతడు చూచిన పూజా కాంతులు చటుక్కున చూడగలిగింది. గంభీరమైన ఆతని కంఠం ఎంతో మధురమైనది అనుకుంది. ఈతనికి భార్యాబిడ్డలున్నారా? అని ప్రశ్నించుకొన్నది.

ముసలాయన వినాయకరావుగారు అమ్మయ్యా, శాస్త్రయితే అసలుపేరు చెప్పేద్దునేమో! "అశ్వత్థామోహతః, కుంజరః!" అనే అబద్ధం చెప్పడమా? కష్టమే! అనుకున్నాడు.

నాతండ్రి శ్రీనాథమూర్తి! ఎంతఠీవిగా ఉన్నాడు. నాకన్నతల్లి, నాబంగారుతల్లి, నాప్రాణం శకుంతల ఈతనితో పిల్లలతో నడుస్తువచ్చునుగదా! అని ఆలోచించింది, హేమతల్లి. ఆ ఆలోచన తట్టగానే, ఆమె కళ్ళనీరు గిఱ్ఱున తిరిగాయి. ఎవరికీ తెలియకుండా కొంగుతో కన్నీళ్ళు తుడుచుకొంది.

వారందరూ లోనికి పోయినారు. హేమకు ఎందుకో పట్టలేని ఆనందం కలిగింది. త్యాగతిని ఒక్క నిముషం వదలలేదు. చక్కగా, మధురంగా, గంభీరంగా మాట్లాడే ఆతని సంభాషణ వింటూ ప్రదర్శనచిత్రాలూ, వస్తువులూ చూచింది.

ఆమనిషిమూర్తి ఎత్తైన పర్వత శిఖర శీతలంగా, హాయిగా ఉన్నది. చక్కని చామంతి అత్తరు పరిమళము అతని మూర్తిలోనుంచి ప్రసరిస్తున్నది.

ఆతనిలో ఏదో మహాశాంతి ఆమెకు తోచింది.

ఆ తిరగడంలో ఆమెకు కొంచెం ఆతని చేయి తగిలినప్పుడు ఆమెకేదో వివశత్వం కలిగింది.

3

శ్రీమతి రుక్మిణీదేవిగారి నాట్యం తంజావూరులో విజృంభించిన ఆంధ్ర సంప్రదాయనాట్యం. అలరింపు, జతి, తానవర్ణము, కొన్ని పదములు ఆమె అభినయించినది.

ఆ నాట్యంలో ఉండే అందాలు శిల్పదృష్టితో త్యాగతి వర్ణించి హేమకు చెప్పాడు. "ఉత్తరాది నాట్యాలు అంతకన్న అంతకన్న శాస్త్రం తాల్చి సంగీతంలా ఎక్కువ మధురమైపోయాయి. మా శిల్పశాస్త్రానికి నాట్యం నేర్చుకోడం చాలాముఖ్యం. ఆరునెలలు నేను కథక సంప్రదాయం నేర్చుకున్నాను" అని త్యాగతి ఆమెతో అన్నాడు.

"కథక్ అనీ, కథకళి అనీ, భరతనాట్యం అనీ, కూచిపూడి అనీ, కాంచీపురం అనీ నాట్యానికి పేర్లుపెట్టారు. ఆ రకాలు చూచాను. అవి అలా ఎందుకుండాలో నాకు తెలియదు. చెప్పేవారూ లేరు. నేను వారినీ, వీరినీ అడిగి తెలిసికోనూలేదు."

"పేరులు ఎందుకువచ్చాయో, అవి ఎల్లా రూఢి అయ్యాయో, నేను కొంచెం తెలుసుకున్నానమ్మా! అన్ని విధానాలూ నేను బాగా అర్థం చేసుకున్నాను. ఈ పేరులన్నీ ఈమధ్యనే వచ్చాయి. అవి ప్రజలలో వాడుకలోనికి వచ్చి రూఢి అయిపోయాయి."

హేమా, ఈ నూత్న పురుషుడూ అంత స్నేహంగా మాట్లాడుకోవడం హేమ తలితండ్రులకూ, సోఫీకి తప్ప ఇంకెవ్వరికీ యిష్టంలేకపోయింది. కీర్తిమిత్రుడు మండిపోతున్నాడు, నిశాపతి పళ్ళు బిగించాడు, కల్పమూర్తికి [illegible] నీరసించింది.

హేమకు ఏ. ఐ. సి. ఎస్. భర్తకావాలి అని లోకేశ్వరికి పెద్ద కోర్కె. ఎవరీ త్యాగతి? ఎక్కడనుండి దాపురించాడు అని ఆమెకు భయం అంకురించింది.

హేమసుందరీ ద్వితీయుడై త్యాగతి రుక్మిణీదేవి నాట్యంలోని అందాలు చూస్తూ, హృదయం పరవళ్ళెత్తగా తక్కిన సకలలోకమూ మరచిపోయాడు.

మహదానందం అతని హృదయంలో ప్రతిధ్వనిస్తుండగా, ఆ ప్రతిధ్వనికి హేమ హృదయం శ్రుతిగా దడదడ కొట్టుకుంటున్నది. ఎన్నడూ ఎప్పుడూ కలగని యవ్వనానందం ఆమెను అలిమివేసింది. ఆ ఆనందానికి రుక్మిణీదేవిగారి పాదతాళగతుల రూపము కల్పించినట్లు బాలకు తోచింది.

రుక్మిణీదేవి భంగిమలలో ఆనందసముద్రవీచికల రేఖలు కనబడినవి. రుక్మిణీదేవి హస్తాభినయంలో సృష్టిలోని సౌందర్యానికి వ్యాఖ్యానాలు గోచరించాయి. రుక్మిణీదేవి కన్నులు తిప్పుటలో మానవజీవిత మహారహస్యాలు నర్తిస్తూ దృశ్యమైనవి.

హేమసుందరి ఇదివరకు రుక్మిణీదేవి నాట్యాలు ఎన్నిసార్లో చూచింది. ఒక ఉత్తమాంగన నృత్యకళను అత్యంత ప్రజ్ఞతో ఆరాధిస్తున్నది అన్న విషయం

తప్ప ఆమెకు ఇంకో ధ్యానం ఇదివరకెప్పుడూ కలగలేదు. ఇప్పుడేవో అర్థాలు, ఏవో మహత్తరశిల్పం ఆమె బ్రతుకంతా నిండిస్తున్నాయి.

హేమకు ఇదివరకు సంగీతం నేర్చుకోవాలని ఇచ్ఛ కలుగలేదు. తండ్రిగారు శకుంతలకు నేర్పించి ఉండడంవల్ల ఈమెకు సంగీతము నేర్పించలేదు. ఆమె ఏ సంగీత సభలకూ వెళ్ళలేదు. రేడియోలో సంగీతం వస్తే ఏదో వినేది. నిశాపతి సంగీతంకూడా ఆమెకంత ఆనందం కలిగించలేదు. ఉత్తరాదిపాటలలో గొప్పవాడైన తెలుగువాడు తనకు స్నేహితుడు అన్న బడాయిమాత్రమే ఆమెకు. తెరలువీడి ఎదుట ఒక పరమాద్భుత గాంధర్వలోకం ప్రత్యక్షమైనది.

నిశాపతి సంగీతమంతా ఆమె హృదయంలో మరల స్వనించినది. రుక్మిణీదేవి నాట్యానికి హంగుగా పాడే ఆ నాదస్వరమూ, వాయులీనమూ సర్వమధురాలూ లయమై, జిహ్వలతో గట్టుపొర్లి ప్రవహించినట్లామెకు తోచినవి.

తానెందుకిన్నాళ్లూ సంగీతం నేర్చుకోలేదో! తానే కళలూ నేర్చుకోలేదు. కవిత్వం నీరసమని తోసివేసింది. పత్రికలలో కథలూ, పద్యాలూ, పాటలూ, సాహిత్యవ్యాసాలూ, కళా ప్రవచనాలూ ఎప్పుడూ చదివేదికాదు. ఎంతసేపూ రాజకీయాలు, దేవుడులేడనే వ్యాసాలు, శాస్త్రసంబంధ వ్యాసాలూ చదివేది.

తెలుగుభాష చదువుకోమని లోకేశ్వరి పోరుపెట్టడంచేతా, ఎందుకు వచ్చావో తెలుగువాళ్ళన్నిటికీ మాటికి ఎక్కువైన మార్కులు రావడంచేతా, ఆమె తెలుగు ఆనర్సు తీసుకుంది. ఆ ఆనర్సు పరీక్షకు సంబంధమైన తెలుగు మాత్రం ఆమె నేర్చుకుంది. అందులో మొదటితరగతేమిటి, విశ్వవిద్యాలయానికి మొదటగానే తాను కృతార్థురాలు కావచ్చును. ఆమెకు తెలుగన్నా, సంస్కృతమన్నా అభిమానం ఉండి ఆవిషయం చదవడం ప్రారంభించలేదు. కేవలం పరీక్షకోసమే!

అలాంటిది నేడు, తెలుగు ఎంత మధురమైనది! తాను తెలుగులో ఎందుకు కవిత్వం చెప్పరాదు? సంస్కృతం దేవభాష. సంస్కృత సాహిత్యం సాహిత్యలోక పరమావధి, అనే ఆలోచనలు ఆమెను నిండిపోయాయి.

భగవంతుడున్నాడు. ఆతడు పరమదయాస్వరూపుడు. ఆనందరూపుడు. సౌందర్యనిధి అనే భావాలు ఆమెపై జడివానలా వర్షించాయి.

ఎవ్వరో ఇంకో వ్యక్తి తన్ను ఆలమి తనలో ఇంకిపోయి, తన సర్వస్వము నిండినట్లామెకు తోచింది. అప్రయత్నంగా ఆమె త్యాగతి భుజంమీద చేయి వేసింది. త్యాగతి గజగజ వడకిపోయినాడు. అతనికి కళ్ళలో నీరు తిరిగినది. కదలక స్థాణువులా నాట్యం చేస్తున్నట్లే నటించినాడు.

ఆ విచిత్ర దినము హేమ ఎన్నడూ మరచిపోలేదు.

త్యాగతిని ఎప్పుడూ రమ్మని కోరేది. ఆతనిచే పాఠాలుకూడా చెప్పించుకునేది.

ఈనాడు త్యాగతికథ ఇంతవరకూ చదవగానే ఆమెకు భయమూ, సంతోషమూ అన్నీ ఒక్కుమ్మడే కలిగాయి.

హేమ త్వరగా స్నానాదికాలు నిర్వర్తించి, భోజనాల ఇంటిలోనికి వెళ్ళి అందరు ఇష్టంగా, కడుపు నిండా ఆరగించి, కాఫీతాగి తన స్వంత పరిచారికకు తాను పలకరించడానికి ఎవ్వరికీ కనిపించకుండా, తన చదువు గదిలోకి వెళ్ళిపోయింది. అక్కడ రేడియో పెట్టుకొని కర్ణాటక సంగీతం వింటూ మనస్సులోని ఆలోచనలు పరిగెడుతూ ఉండగా, త్యాగరాజకృతి తీసింది. వెనకటి చేసేలా సంగీతం ప్రారంభించింది.

సౌందర్యదీప్తి

మా చిన్నక్క మా అమ్మపోలిక. కొంచెం నాజూకైన అమ్మాయి. నాకన్న మూడు నాలుగేళ్ళుమాత్రం పెద్దదిలా కనబడుతుంది.

వడవడ వాగుతుంది. పదిమందితో కలుపుగోలు తిరుగుతుంది. అందరికీ తల్లో నాలిక. అందరివ్యాపారాలూ తనకే కావాలి, తన వ్యాపారా లందరికీ కావాలి. రహస్యం దాచుకోలేదు.

భర్త తహసిల్దారుపని చేస్తున్నారు. ఇంకేమీ! ఆవిడదగ్గరకు ఏమీ లోటులేదు. మా చిన్నక్కపేరు అలివేలులక్ష్మి. ఆవిడకు ఇద్దరే బిడ్డలు. ఇద్దరూ కొడుకులే! కూతురుకోసం కనబడిన ప్రతి అమ్మవారికీ మొక్కుకుంటుంది. మా పెద్దక్కయ్య రెండో కూతురును మా చిన్నక్కయ్య తెచ్చుకొని పెంచింది. ఆమె పెండ్లికి పిటలమీద బందరులో తానూ తనభర్త కోటేశ్వరరావుగారూ కూర్చున్నారు.

ఆమె ఇద్దరి కొడుకులలో పెద్దవాడు స్కూలుఫైనలు చదువుతున్నాడు. రెండవవాడు తిష్ఠఫారం చదువుకుంటున్నాడు.

మా పెద్ద బావగారైన కలపటపు మధుసూదనరావుగారు నేనంటే ప్రాణం ఇచ్చేవారు. మా చిన్నబావ దావులూరి కోటేశ్వరరావుగారు మాత్రం నాకు సర్వకాలం నీతులు బోధించడం, చివాట్లు పెట్టడం సాగించారు.

'ఒరే బావా! లక్కరాజువారి వంశానికీ, శేషాచలపతిగారి పేరుకూ అప్రతిష్ట తెస్తావేమిట్రా?' అని భోజనం దగ్గిర నన్నడిగారాయన. మా చిన్నక్క సర్రుమని అందుకుంది.

'ఓహో! దావులూరివారి వంశానికి మీరు ప్రతిష్ఠ తెస్తున్నారుకాదూ! మావాడు లక్కరాజువారి వంశానికి తేకపోతే పరవాలేదులెండి' అని మూగించింది.

'బాగుంది. తమ్ముడంటే ఎంత ఆపేక్ష అమ్మాయిగారికి! తమ్ముడికి నీమీద ఇంతేనా ఆపేక్ష ఉంది? వెళ్ళి కాశీలో కూచుని, ఉత్తరాలులేక, అందరినీ ఏడిపించి కైలాసము గియలాసమూ తిరిగివచ్చాడు. బలేబలే'.

నేను నిమ్మదిగా ఆమాటలు మాన్పించి, 'బావా! నాగార్జునకొండ శిల్పాలు అంతకిన్న ప్రభుత్వంవారు బాగా ఉంచలేరా ఏమిటి? అవోడ్డు బాగు చేయించకూడదా?' అని ఎత్తాను.

బావ: అది పల్నాడు తాలూకాదిరా! పైగా ఆ శిల్పాలను కాపాడుంచే బాధ్యత అఖిల భారతీయ ప్రభుత్వంవారిదిగాని మాకేమీ సంబంధం లేదు.

నేను: బావా! నీ తాలూకాలో పూర్వకాలంనాటి విగ్రహాలు ఏవైనా అమ్మకానికి ఉంటే చూద్దూ! పాతనాణేలుకూడా వదలకు.

బావ: ఒరే శ్రీనాథం! నీకు మొన్న కలకత్తా ప్రదర్శనంలో పదివేలు వచ్చాయిటగా?

నేను: డబ్బు సంపాదించడం ఎంతసేపు బావా! దేశానికి, జాతికీ సేవచేయాలిగాని!

బావ: గొప్ప మానవసేవకుడవు బోరికావు! నిన్నూ, నీ కుటుంబాన్ని పోషించుకొని, ఇతరులను బాధించకుండాఉంటే, అదే దేశసేవా, మానవసేవాను.

చిన్నక్క: కాస్తమాటంటే ఏవో పెద్దర్థాలు చేసుకుని ఉడుకుబోతుతనం పడతా రెందుకండీ?

బావ. నాకా ఉడుకుబోతుతనం, నీకా? నీతమ్ముడు చిన్నారిచిట్టీ, బుల్లాలరూచీ అనుకున్నావా?

మాబావ పకపక నవ్వాడు. మా చిన్నక్కకు చాలా కోపంవచ్చింది.

చిన్నక్క: ఎందుకండీ ఆ నవ్వు? మా తమ్ముడు వచ్చినప్పటినుంచీ చూస్తున్నాను, వాణ్ణి ఒక్కరీతిగా దులిపిపోస్తున్నారు!

బావ: ఓసి నీవెఱ్ఱికాలా! వాణ్ణి నే నేమంటున్నానే! నాకు మా బావమరది గొప్ప చిత్రకారుడూ, శిల్పి అంటే గర్వం లేదనుకున్నావా? కాని నా అపేక్షకొద్దీ నాలుగుముక్కలు సలహాచెప్పాను. నీకెందుకూ అంతకోపం?

ఇంతట్లో మాఅమ్మ గుమ్మం చాటుకువచ్చి, అల్లుళ్ళ ఎదుటపడి మాట్లాడే అలవాటు లేదుకాబట్టి, చాటునుండే 'అమ్మడూ! అల్లుడుగారుమాత్రం ఏమన్నారు? ఒక్కడే బావమరది అవడంచేత, ఏదో సంసారం నిలబెట్టమనీ, దేశాలుపట్టి పోవద్దనీ చెప్పారు. అంతకన్న వారేమన్నారు?' అన్నది.

ఓహోహో శ్రుతిమించి రాగాన్ని పడుతోంది అని ఆలోచించుకుని 'బావా నీవు చెప్పిన మాటలూ బాగున్నాయి! అక్క అన్న మాటల్లోనూ తప్పులేదు. అమ్మా బాగానే చెప్పింది. నేను స్వామిజీని నమ్ముకున్నాను. వారు ఏలా నాకు సలహా ఇస్తే అల్లా చేస్తాను. మీరెవ్వరూ ఏమీ దిగుల్లు పెట్టుకోవద్దు' అన్నాను.

బందరు వెళ్ళినప్పుడూ ఇల్లాగే వచ్చింది సంభాషణ. మా పెద్దబావ నేను వెళ్ళినరాత్రే, నన్ను తన ఆఫీసుగదిలోకి పిలిచి 'ఒరే శ్రీనాథం! ఏమిటీ నీ ఉద్దేశం? పోయినవాళ్ళను బ్రతికించుకోలేము. శకుంతల అచ్చంగా దేవతే! నువ్వు మళ్ళీ ఒక ఇంటివాడవైతే, ఆదేవి ఎంతైనా ఆనందం పడుతుంది. నువ్వు మళ్ళీ హరిద్వారం అత్తగారితో కలిసి వెళతానంటున్నావు. ఆస్తి అంతా కంగాళీచేసి వదిలావు. మీ పెద్దక్కకు నువ్వు రాసినభూమి, ఏమీ పుచ్చుకోనుపొమ్మంది. నువ్వు ఏమనుకొన్నావో ఏమోకాని, నువ్వు అల్లా పత్రంరాసి రిజిష్టరీ పంపించిన మర్నాడునుంచీ నెలలు, నెలలు తలుచుకొని ఏడుస్తూఉండేది.

నువ్వూ అత్తగారూ వచ్చినదగ్గరనుంచి కొత్త ఆమాత్రంగా ఉంది. మా మరదలూ, తోడల్లుడూ విషయం నేను చెప్పలేకపోవాలి, ఈ దస్తావేజు మీ పెద్దక్కకు సంబంధించినంతవరకు ఒక్క సెంటుభూమి పుచ్చుకోరు. ఆమాట తెచ్చావా మళ్ళీ నువ్వూ, పిల్లలూ, హిస్టీరికల్ వ్రాతలౌతాయి' అని కొంచెం సన్నసన్నగా చివాట్లు పెట్టాను.

'పెద్దబావా! సరసాలాపకేళిలో మా చిన్నక్కా, చిన్నబావాకూడా నన్ను చివాట్లుపెట్టి పడేశారు. మనం సావకాశంగా కూర్చుని మాట్లాడుదాం బావా! నువ్వు వకీలువు, నీ సలహా నాకు పూర్తిగా కావాలి' అన్నాను.

బందరులో ఉన్నరోజులలో కృష్ణాపత్రికకు వెళుతూ, కృష్ణారావుగారితో మాట్లాడుతూ ఉండేవాడిని. ఆయన భారతీయ శిల్పాన్నిగురించి నాకు పండు ఒలిచినట్లు చెప్పారు.

రోజూ వారి పత్రికలో చర్చలు జరుగుతూఉండేవి. వారు గాంధీ తత్వాన్నిగూర్చి, శంకరవేదాంతము, అరవిందవేదాంతము సమన్వయంచేసి వెండి పళ్ళెంలో మల్లెపూవులు పేర్చినట్లు చెప్పారు. ఆయనా జైలుకు వెళ్ళివచ్చారు. బంగారంఛాయ, బలమైన స్థూలకాయం, విశాలమైన కాటుకకళ్లు, గరుడ నాసిక, గంభీరమైన ఫాలము, కోర తలపాగా, యువకుని ఉత్సాహమూ, మహాఋషికున్న జ్ఞానమూ, దేశభక్తి ఆంధ్రులలో మకుటాయమానమైన మనిషి.

సభలలో మాట్లాడరు. మాట్లాడితే గోముఖసంభవ దివ్యగంగాఝరీ వేగమే! విడిగా స్నేహితులందరూ కూడిన సాయంకాలంలో చిన్నబిడ్డవలె అల్లరీ చేయగలరు, యువకునిలా ఉత్సాహమూ ప్రకాశింపచేస్తారు, మానససరోవరనీలజలస్నిగ్ధత, కైలాస పవిత్ర పర్వత మహోన్నతి తమ మాటలలో చూపిస్తారు.

ఆయన కృష్ణాపత్రికలోని సంపాదకీయవ్యాసాలు ఆంధ్రదేశానికి భాష నేర్పాయి. నవ్యసాహిత్యపరులకు దారి చూపించాయి.

వారి సభలో, కైలాసము, త్రివిష్టపం, ఆయా దేశాల కళలు, ఆచారాలూ, సంస్కృతి అన్నీ మనవిచేశాను. ఇవన్నీ రెండు మూడు వ్యాసాలుగా వ్రాసి తమ పత్రిక కిమ్మని వారు నన్ను కోరారు. అది ఆజ్ఞగా శిరసావహించాను.

6

కృష్ణాపత్రిక ఆఫీసులోనే పట్టాభి సీతారామయ్యగారిని దర్శించాను. మేధా సంపన్నత్వంలో కుబేరవైభవానికే అప్పిచ్చే అఖిల భారతీయ ప్రఖ్యాత పురుషు డీయన. ఈయన జ్ఞాపకశక్తి ఒక పరమాద్భుత సంఘటన. చిన్నతనాన నుండి ఆయన తెలుసుకున్న రాజకీయవిషయాలు తేదీలూ పేరులతో సహా జ్ఞాపకం. ఏ విషయమైనా హృదయానికి హత్తుకునేటట్లు చెప్పగలరు.

కాని మన సంభాషణ ఆయనకు చప్పగా ఉంటుంది. అడిగే ప్రశ్నలూ చప్పగా ఉంటాయి. అందుచేత ఆయనే సంభాషణ ఎత్తుకునేటట్లు చేయాలి.

అంత మేధ ఉండడంచేత, ఆయనకి హృదయంలేదని అపవాదు వేస్తారు. మహాత్మునకి హృదయం లేదంటే ఎంతో ఆయనకు లేదన్నా అంతే. ఇంటి దగ్గర ఆడిన చిన్నపిల్లలతో ఆడుకొంటూంటే, చూచిన నాకు కళ్ళ నీళ్ళు చెమరించాయి.

సన్నగా శలాకులా ఆరోగ్యంగా అయిదడుగుల ఆరంగుళాలుంటారు. నెరసిన జుట్టు, మధ్య బట్టతల. నాయకుల మాటలు చేష్టలు ఆయన అభినయిస్తే, అసలు వారినే మూడుమూర్తులా ప్రత్యక్షం చేస్తారు. వైద్యులలో చక్రవర్తి అయినా, న్యాయశాస్త్ర విషయంవస్తే న్యాయవాదులకే పాఠాలు నేర్పుతారు.

ఆంధ్రదేశంలో నాయకులైన కోలవెన్ను రామకోటీశ్వరరావుగారిని, కొండా వెంకటప్పయ్యపంతులుగారిని, గొల్లపూడి సీతారామశాస్త్రిగారిని, బులుసు సాంబమూర్తిగారిని, ప్రకాశంగారిని, బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యం గారిని కలుసుకున్నాను. మాట్లాడాను.

ప్రసిద్ధకవులైన వెంకటశాస్త్రిగారిని, కృష్ణమూర్తిశాస్త్రిలుగారిని, చిలకమర్తివారినీ, వడ్డాదివారినీ, భాషావేత్తలయిన గిడుగు రామమూర్తిపంతులుగారిని, నవకవులలో ఉద్దండులైన రాయప్రోలు సుబ్బారావుగారినీ, శివశంకరశాస్త్రిగారినీ, దేవులపల్లి కృష్ణశాస్త్రిగారినీ, విశ్వనాథ సత్యనారాయణగారినీ, నండూరి సుబ్బారావుగారినీ, వేదుల సత్యనారాయణశాస్త్రిగారినీ, కథకచక్రవర్తి మునిమాణిక్యం నరసింహారావుగారినీ, మహాకవి చింతా దీక్షితులుగారినీ, హాస్యరససామ్రాట్టు మొక్కపాటి నరసింహశాస్త్రిగారినీ, నోరి నరసింహశాస్త్రిగారినీ కలుసుకొని హృదయమార మాట్లాడినాను.

కాటూరి వెంకటేశ్వరరావుగారు మహోత్తమ ప్రౌఢకవి. ఆయనకవ పింగళి లక్ష్మీకాంతంగారు మధురకవిమూర్తి. వీరిద్దరిజంటా జయవిజయుల వంటి జంటే.

దేవులపల్లివారిని కాకినాడలో కలుసుకున్నాను. కుఱ్ఱవాణ్ణయినా నన్ను ఎంతో గౌరవంచేసి ప్రేమతోనింపారు. ఆయన ప్రపంచంలో సర్వసౌందర్యాలూ పూజించే సౌందర్యకవి. ఆయన జీవితమే సౌందర్యం.

గుంటూరులో వేదుల సత్యనారాయణగారిని కలుసుకున్నాను. ఆయన కవిత్వం అమృతప్రవాహం. అప్పుడే మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారిని కలుసుకున్నాను. ఆయన కవిత్వం గంగాప్రవాహమే.

నేను కొల్లిపర వెళ్ళలేదుగాని రేపల్లెవెళ్ళి నోరి రామశాస్త్రిగారిని కలుసుకొని మాట్లాడాను. ఆయనకవిత్వం మిశ్రమపాకం. నన్ను తమ్మునిలా హృదయాని కద్దుకున్నారు.

ఏలూరువెళ్ళి నందూరి సుబ్బారావుగారిని కలుసుకున్నాను. వకీలువృత్తిలో సంపూర్ణంగా దిగిపోయి, సాహిత్యసేవ తగ్గిస్తున్నాడాయన. ఆయన ఎంకి పాటలు ఎవరో గంధర్వాంగన పాడినట్లే పాడి, నాకు వినిపించారు. అంత

పాటలు నాకు కవిత్వం కలిగించాయి. ఎంతో మహోన్నత భావాలు. నాయికానాయకుల బాసలు. ఎంకి ఏక దేవతే!

నాకింటిపక్కనే నండూరి సుబ్బారావుగారి వేలువిడిచిన అన్నగారు భావరాజు సుబ్బారావుగారిని కలుసుకున్నాను. ఆయన కొవ్వూరు సంస్కృతపాఠశాలా కులపతిత్వం వదలి సత్యాగ్రహంచేసి జైలుకు వెళ్ళివచ్చారు. ఆయన మహాపండితుడు. ఉత్తముకవి. నాకు కవిత్వాన్ని గురించి, శిల్పాన్ని గురించీ ఎన్నో మహత్తరవిషయాలు బోధించారు.

విశ్వనాథ సత్యనారాయణగారు మహాకవి కళాధురంధరుడు. ఆయన ప్రతిభ శాంతమహాసముద్రమువంటిది. ఆయనధార శివసముద్ర కావేరి జలపాతం వంటిది. ఆయన మహాకావ్యాలను సృష్టించగలరని నేనాశించాను.

గుంటూరులో తల్లావఝ్ఝలవారిని దర్శించాను. ఆంధ్రదేశంలో కవుల సంపదనీ ఒక సంస్థగా చేయాలని ఆయన ప్రయత్నం. ఆయన సకలభాషావేత్త, మహాపండితుడు, అఖండకవి. ఆయన్ని చూస్తేనే కవిత్వం ఉప్పొంగిస్తుంది. ఆయన శిల్పరూ నేర్పుకొన్నారు.

రామిరెడ్డిగారినీ, బసవరాజు అప్పారావుగారినీ కలుసుకున్నాను. బసవరాజువారు ఒక మహాసంస్థ. ఆయన అతి తీయగా పాడగలరు. ఆయన పాటలు సర్వవిధాలా క్షేత్రయ్యను జ్ఞాపకంచేస్తాయి.

రామిరెడ్డిగారి కవిత్వం తీయదనాల. అద్వితీయప్రతిభ. [illegible] అనంతవాణి! ఈయన్నుచూచి శ్రీకృష్ణదేవరాయల్ని తలుచుకున్నాను.

ఈ కష్టాలతర్వాత నాకు ఎక్కువ సన్నిహితం అయినవారు కురుగంటి సీతారామయ్యగారు. ఈయన తంజావూరులో పూడిపోయిన ఆంధ్ర కావ్య మహాసంస్కృతిని బయటకు తీస్తున్నారు. వీరి పాండిత్యము అప్రతిహతము. వీరితో ఉజ్జీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు. ఆయన స్నేహంలో చిన్నబాలుడు. వీరు ఎన్నో మహత్తరగ్రంధాలు తెలుగులోనికి అనువదించారు. వీరిద్దరూ రెండు హిమాలయ శృంగాలు.

ఆరోజుల్లోనే బందరు ఏదో కారణంవల్ల వచ్చిన వేటూరి ప్రభాకరశాస్త్రి గారిని దర్శించాను. ఆయన మహాకవే. ఉద్దండపండితుడే. అంతకన్న ఆయనలోని ఏదోశక్తి ఆయన్ను అపరనాగార్జునాచార్యునిలా కనిపింపచేసింది. నా కథంతా ఆయనకు నివేదించాలని ఏదో ఆవేదనకలిగి మనవిచేశాను. ఆయన 'నాయనా! నీ శకుంతలను నువ్వు ఇంకోరూపంలో కలుసుకుంటావు. ఏమీ సందేహంలేదు! మీ గురువుగారు చెప్పిన మాటలన్నీ నిజం' అన్నారు.

గుంటూరులో శారదానికేతనం అని బాలికా జాతీయ విద్యాలయం ఒకటి ఉంది. అది స్థాపనచేసినవారు పురాణ దంపతులైన లక్ష్మీనారాయణులవంటి లక్ష్మీనారాయణులు. ఉన్నవ లక్ష్మీబాయమ్మగారూ, వారి భర్త ఉన్నవ లక్ష్మీనారాయణగారున్నూ ఈ ఉత్తమ విద్యాలయం స్థాపించారు.

లక్ష్మీనారాయణగారు బారిష్టరు. గాంధీమహాత్ముని సత్యాగ్రహ సమరంలో వృత్తిమాని జైలుకువెళ్ళి, జైలులో మాలపల్లి అనే నవల వ్రాశారు.

ఆ నవల తెలుగు నవలాచరిత్రలో రెండవయుగానికి గోపురద్వారం. ఆయన ఎన్నో జానపదగేయాలు సేకరించేశారు. తీయని నుడికారంతో పాటలల్లుతారు.

ఆంధ్రదేశచరిత్రకున్న తెరలన్నీ తొలగించి తీయని భాషలో సమగ్రచరిత్ర ఇచ్చిన చరిత్ర చతురాననుడు చిలుకూరివారిని, సుందరమూర్తి ప్రతిభాశాలి, నవనీత హృదయుడు మల్లంపల్లివారిని; నిశితబుద్ధిశాలి, మానవదృష్టిగల నేలటూరి వెంకట రమణయ్యగారిని; కాలం తెరలు బలవంతంగా లాగిపారవేసే ధృతముష్టి, భావోర్వగి భావరాజు కృష్ణారావుగారిని కలుసుకున్నాను.

కొన్నిక వెనకాలలం కవిత్వమూ, సంగీతమూ, నాట్యమూ, చరిత్ర, భారతీయ సంస్కృతీ ఆవహించడంవల్ల ఈ మహామహుల కలిశికొన్నాను ఇంక చూడవలసింది ఆంధ్ర గాయకులను, చిత్రకారులను, శిల్పులనూ.

7

ఆంధ్ర సంగీత పాఠకులలో పేరెన్నికగన్నవాడు వాగ్గేయకారరత్న హరి నాగభూషణంగారు. ఆయన వాయులీనవాద్యము ఆనందవీచి. కంఠము మధ్యమశ్రుతిస్వరూపం. ఆయన సనాతనాచారి, గాంధీశిష్యుడు. సంగీతం విద్యగాని కళ కాదంటారు. అన్ని కళలూ జగత్కల్యాణానికి ఉపయోగిస్తే విద్యలవుతాయి. తుచ్ఛానందంకోసం అయితే, వట్టి హీనకళలౌతాయి. కళ అన్నంతలోమాత్రం హీనమనే అర్థంలేదు. 'కలయతి ఇతికళా' అనికదా!

సంగీతంలో అపరత్యాగరాజు. నాగభూషణంగారు భక్తుడే. కాని ఆవేశి. కొంచెం కోపం. ఆ కోపమే లేకపోతే మూర్తిమూర్తులా త్యాగబ్రహ్మ అని చెప్పతగిన గాయకుడు. ఆయనపాట వింటూ సర్వమూ మరచిపోయి పరవశత్వంతో కరిగిపోయినాను. ఏ దివ్యామృతమో నన్ను ముంచెత్తింది.

గాయకసార్వభౌమ పారుపల్లి రామకృష్ణయ్యగారు నిజంగా సార్వభౌముడే. ఆయనను వింటేనే కంఠంలో సంగీతదేవి ఆవిర్భవిస్తుంది. వీరితోపాటు వారణాశి బ్రహ్మయ్యగారు, బలరామయ్యగారు సంగీత కళానిధులు. వీరికి నారద తుంబురులు అని పేరు పెట్టుకొన్నాను. యువకుడైన శ్రీపాద సత్యనారాయణగారు గానావేశి. ఈయన స్వరావతారమే!

బందరులో కోటయ్యగారనే గానతపస్వి ఉండేవారు. ఆయన కుమారులిద్దరూ చాలా పేరు పొందారు. ఆరోజుల్లోనే తుమురాడ సంగమేశ్వరశాస్త్రి గారి సంగీతం విన్నాను. వీరు అపర సరస్వతీదేవి అవతారమే. ఆయన వీణతోనే ఉద్భవించారా? ఏమి ఆ పరమాద్భుతగానం? ఏ రాగమైనా, ఏతానవర్ణమైనా, వేదాలైనా సర్వమూ దివ్యరూపంతో ప్రత్యక్షమాయన అంగుళీతంత్రీ సంయోగంవల్ల.

విజయనగరంలో ద్వారం వెంకటస్వామి నాయుడుగారి ఫిడేలు విన్నాను. ఫిడేలు భారతీయవాద్యంకాదు. కాని ముత్తుస్వామి దీక్షితుల కాలంనుండి వాయులీనం భారతీయమైపోయింది. నా కాలేజిదినాలల్లో గోవిందస్వామిపిళ్ళ

గారి వాయులీనం విని ఆశ్చర్యం పొందాను. నేను వెంకటస్వామి నాయుడు గారి పాట విని గంధర్వలోకం ప్రత్యక్షం చేసుకొన్నాను.

సంగీతం ప్రథమంలో జీవితానికి ప్రత్యక్షం అయినప్పుడు మనలోని కల్మషాలన్నీ పైకి ఉబికివస్తాయి. అప్పుడు మనుష్యుడు పశువు. అతనిలోని ఆహార నిద్రాభయమైథునప్రకృతులు శతసహస్రాలంతో విజృంభిస్తాయి. ఆ స్థితిలోనే అనేకులు అధోగతిపాలై పోయారు.

ఈ సత్యం అన్ని కళలకూ వర్తిస్తుంది. నాటక ప్రపంచంలో కళలన్నీ ప్రాథమిక స్థితిలో ఉండడంచేత కళాపేక్షలందరూ పశువులలానే వర్తిస్తారు. అందుకనే సినిమాలలో కూడ నీతీ నియమాలు ఉండవు.

ఈ ప్రాథమిక స్థితి దాటిన కళావేత్త స్వచ్ఛధామములలో అడుగు లిడతాడు. అప్పుడాతడు ఉన్నత హిమాలయపథాలలోనే విహరిస్తాడు.

ఈ ఆలోచనలతో మా అమ్మగారితో బయలుదేరి హరిద్వారం కైలాసాశ్రమానికి వచ్చాను. మా అక్కగార్లిరువురూ నా ఆస్తి స్వీకరించమని స్పష్టంగా తేల్చివేశారు. ఈ సంగతులన్నీ స్వామీజీతో మనవిచేసి వారి సలహా అడిగాను.

'నాయనా! ధనం నీకు బరువుగా ఉంటే మీ అక్కగార్లిద్దరకూ బలవంతంగా ఇవ్వడం ఎందుకు? గర్భదారిద్ర్యంతో క్రుంగిపోతూఉన్న కోట్లకొలది భారతీయులు లేరా? వారికి ఉపయోగించే సంస్థ ఒకదాన్ని నిర్మించరాదా?'

'స్వామిజీ! మాబోటి యువకులలో కొన్ని భావాలున్నాయి. అవి కొన్ని తమకు మనవిచేసి ఉన్నాను. భరతదేశం సర్వవిధాలా ఉత్తమస్థితికి పోవాలంటే, బీదలకు నల్లమందుమత్తునిచ్చే ధర్మసంస్థలు మానివెయ్యాలి. వారందరినీ ముష్టి మాన్పించి, వారికి చదువులో, కృషిలో పెద్దకులాలవారితోబాటు సమంగా విద్యాసముపార్జనము, ఆర్థికస్థితి ఉండేటట్లు చెయ్యాలి అని. అన్నదాన సమాజాలు, వస్త్రదాన సమాజాలు, బీదల సహాయసంస్థలు, అన్నీ నల్లమందుదానాలు. బీదవారు జీవిత సమస్యలను ఎదుర్కొనే కర్మవీరులు కాకుండా అడ్డం వస్తూ ఉన్నవి. ప్రపంచంలోకల్లా మహోత్తమదేశం కావలసిన చీనా ఎలా నిజమైన నల్లమందువల్ల హీనదేశమైందో, అలా భరతదేశం ధర్మం అనే నల్లమందు ఎక్కువ్వై ఆరగిస్తోంది. అల్లాగే బీదవారూనూ. బీదవారు ధన సంపాదకమైన పెట్టుబడిసొమ్ముగా ఈధర్మాన్ని చేసుకున్నారు. అదే భారత భూమి అధోగతికి కారణం అని మా నమ్మకం.

'అబ్బాయీ! నీవాదన అంతా నా కర్థం అయింది. కాని తన కాయ కష్టలా పనిచేస్తూ కుటుంబపోషణ చేసుకుంటూ ఉన్న ఒక సంసారి నాశనం అయ్యాడు. అతనికి సహాయంచేసే సంస్థ ఒకటి ఉండాలికదా! సరియైన సమయానికి సహాయం లభిస్తే ఆతడు అందుకుపోతాడు. లేకపోతే నాశనమేకద! చాలా బీదవాళ్లు చదువుకునేందుకు సర్వవిధాలా సహాయంచేసే సంస్థకావాలి. అదీకాక అన్నదాన సమాజాలు, విద్యాదాన, వస్త్రదాన సమాజాలు, నల్లమందు ఇంజెక్షను ఇచ్చేవికావు. ఇచ్చేదాత సదుద్దేశంతో చేస్తున్నాడు. అదీకాక

అన్నదానం పుచ్చుకున్న పేదవాడు మానవాభ్యుదయయుద్ధం చేయడానికి బ్రతికి ఉంటాడు. సదుద్దేశపూర్వకమైన ప్రతిపనీ మానవకళ్యాణానికి సోపానం అవుతుంది. దాన్ని వాదించేది కమ్యూనిష్టువాదన. కమ్యూనిష్టులుకోరే సర్వప్రజా సమరాజ్యస్థితి రావాలంటే, ఆరాజ్యం తీసుకురాగలిగే వీరుళ్ళుండేగదా! ఒక విద్యాసంస్థ పేదవారికే చదువుచెప్తోంది అనుకో. ఆ పేదవారు కూడా, దేశహీనస్థితి పోవాలని కృషిసల్పే విద్యావేత్తలలో చేరుతారుకదా! అదీకాక వారి విద్యావేత్తృతలో తమ ఇదివరకు బీదస్థితి స్మృతి బలప్రదానశక్తిగా కలిసి పోయి వారిని మరింత ఉత్తమవీరులుగా చేయకలుగుతుందికదా!'

8

నా శిల్పదీక్షకు సర్వతోముఖమైన శక్తి తెచ్చుకోవాలికాబట్టి చీనా, జాపా మొదలైన మంగోలుజాతుల దేశాలు, పెర్షియా, టర్కీ మొదలయిన సిథియనుజాతి దేశాలు, కకేషియనుజాతి యూరోపుదేశాలు, అమెరికాదేశమూ చూచిరావాలని సంకల్పం చేసుకొని స్వామీజీ సలహా అడిగాను. స్వామిజీ అత్యంత సంతోషంతో అనుమతి ఇచ్చారు. అందుకు ప్రయత్నాలు ప్రారంభించాను. స్వామీజీ సహాయంవల్ల నేను బర్మా, జావా, బలిద్వీపము చూడడానికి ప్రభుత్వంవారు యాత్రాపత్రికలు (పాస్‌పోర్టు) ఇచ్చారు. డచ్చి ప్రభుత్వంవారు, ఫ్రెంచి ప్రభుత్వంవారు అనుమతిపత్రాలు (వీసాలు) ఇచ్చారు.

1934 సంవత్సరం మార్చి నెలలో నేను కలకత్తాలో ఓడయెక్కి రంగూనులో దిగాను. రంగూనులో ఒక అరవ హోటలులో మకాంపెట్టి నగరం అంతా తిరిగాను. అక్కడ లక్కపనిచేసే కార్ఖానాలు, దారుశిల్పాలుచేసే కార్ఖానాలు చూచాను. అక్కడ పనివాళ్ళకు కొంతధనం బహుమతిగా ఇచ్చి, ఆపని నేర్చుకున్నాను. తెల్లటి పాలరాతితో రంగూనులో చక్కటి బుద్ధవిగ్రహాలు చెక్కుతారు. ఇత్తడి, రాగి పాళ్ళు ఎక్కువఉన్న కంచుతో విగ్రహాలు పోతపోస్తారు.

ప్రాచ్యమైన ఆర్యశిల్పానికీ, మంగోలియను శిల్పానికీ చాలా తేడాలున్నాయి.

ప్రపంచంలో సృష్టి అయిన వస్తువులన్నీ మూడు ముఖ్యజాతులుగా ఉంటాయని నా వాదన. సత్వ, రజస్, తమోగుణావృతాలయిన వా మూడు జాతులు.

లోహంలో బంగారం, వెండి, ప్లాటినమ్ మొదలయినవి సత్వగుణ భూయిష్ఠాలు. రాగి, మాంగనీసు మొదలైనవి రజోగుణ సంభవాలు. ఇనుము, సత్తు, సీసం మొదలైనవి తమోగుణజాలు.

అలాగే జంతువులలో ఆవు, ఏనుగు, లేడి, గుఱ్ఱము సత్వగుణంలోంచి ఉద్భవిస్తే, సింహం, పులి, తోడేలు రజోగుణంలోనుంచీ, ఎనుము, గాడిద, ఎలుగు మొదలైనవి తమోగుణంలోనుంచీ ఉద్భవించాయి.

మనుష్యులలో తెల్లజాతివారు సత్వగుణంలోనుంచీ, రంగులజాతివారు రజోగుణంలోనుంచీ, నల్లజాతులు తమోగుణంలోనుంచీ ఉద్భవించారని నా ఉద్దేశం.

ఆయా జాతులలో సృష్టి మూడేసి అంతర్జాతులు వచ్చాయని, వీటిలోవీనికి కలయికలు కలిగాయని నా దృఢనమ్మకం. మంగోలియను జాతులవారు రహస్యాచార వర్తనులు. మతంలో వారికి గోప్యతాంత్రిక కర్మకలాపం బహుఇష్టము. వారి కళలలోనూ ఈ ఛాయలూ తచ్ఛాయాజనితమైన అలంకారశిల్పమూ ఉంటుంది.

వారి బుద్ధుడు అవతారమూర్తియైన శాక్యసింహుడుమాత్రంకాక, లక్షల చేతులు కలిగిన మహాబుద్ధుడు. నేపాలులో, త్రివిష్టపంలో, బర్మాలో, కాంబోడియాలో, జపాను, చీనాలలో ఈ విచిత్రశిల్పం ప్రత్యక్షమౌతుంది.

బర్మావారికి స్పష్టమై గాఢమైనరంగులు ఇష్టం. గులాబి, పసిమిరంగులు వారికి ఎక్కువ ఆనందం కలుగజేస్తాయి.

బెంగాలువారిలో ఆర్య, నీగ్రో, మంగోలియను రక్తాలు మిశ్రమం అయ్యాయి. అందుకనే బెంగాలువారి రంగులు, రేఖలు, ఆచారాలు శాక్తేయంగా, తాంత్రికంగా ఉంటాయి. బెంగాలువారికి శోకరసం ఎక్కువ ఆనందం ఇస్తుంది. ఈ ఛాయలన్నీ బర్మాలో ప్రత్యక్షం అవుతాయి. బర్మాలోని అలంకారశిల్పం అత్యంతమై, అసలు భావాన్ని ఒక్కొక్కప్పుడు దిగమింగుతూ ఉంటుంది.

దారుశిల్పమూ, వెండినగిషీపని బర్మావారికి బహు ఇష్టం.

రంగూను అంతకూ శిరోభూషణం ష్వేదగాన్ పగోడా. పగోడా అంటే గోపురం. భాషాసంప్రదాయంలో గోపురం, పగోరంఅయి, ర, డ అవును కాబట్టి పగోడా అయినది. స్తూపాలనే పగోడా అంటారు.

రంగూను పగోడా ఎత్తు 348 అడుగులు. బుద్ధధాతువులను తీసికొని వచ్చి, రంగూను, మాండలే, పెగూలలో స్తూపాలను నిర్మించారు పూర్వ భారతీయ శిల్పులు.

ఆంధ్రులే ఇక్కడకు వలసవచ్చారు. ప్రథమాంధ్రులను క్లింగులని అంటారు. కళింగులే క్లింగులయ్యారు. వారే ఈ బౌద్ధసంప్రదాయాలను ఈ సువర్ణదీవికి తీసుకొనివచ్చారు. ఆతర్వాత కాకతీయులకాలంలో, కాకతీయ రాజకుమారులు సైన్యాలతోవచ్చి పెగూ ప్రాంతం అంతా నెగ్గి, అమరపురం, అవపురం, పెగు నిర్మించారు. వీనిని ఇప్పటికీ తైలింగు అంటారు.

రంగూనులోని బౌద్ధస్తూపం 'ష్వెగాను పెగోడా' మహాద్భుతమైన శిల్పరూపం. స్తూపపాదంనుంచి శిఖరంవరకూ బంగారు రేకులతో మలామాచేశారు. ప్రార్థనచేసేందుకు స్తూపంచుట్టూ 1400 అడుగుల చుట్టుకొలతను అద్భుతమైన వసారా ఉన్నది. ఈ స్తూపంలోని దారుశిల్పం లోకానందదాయకమైనది.

రంగూను, పెగూ, ఆవా, అమరపురం, మాండలేలు దర్శించి, అనేక కళావస్తువులుకొని, హరిద్వారం-స్వామిజీ ఆశ్రమానికి-పంపి మార్చి నెలాఖరుకు

సింగపూరు వెళ్లాను. సింగపూరులోనూ భారతీయసంస్కృతి అన్నివిధాలా ప్రత్యక్షం అవుతుంది. మలయద్వీపమే, మలయా! ఇప్పుడీ ద్వీపవాసులు ఎక్కువ మంది మహమ్మదీయులు. చాలామంది చీనావారూ వలసవచ్చారు.

సింగపురంనుంచి జావాలో బటేవియాపట్నం చేరుకున్నాను. బటేవియా నుంచి రైలుమీదా స్టీమరుమీదా బయలుదేరి, బోరోబదూరు చేరుకున్నాను. యవద్వీపమునిండా భారతీయులు ముఖ్యంగా ఆంధ్రుల సంస్కృతి విలసిల్లి పోయింది. కథాసరిత్సాగరంలో ఆంధ్రవణిక్కులు యవద్వీపాదులు వర్తకానికి వలసకు వెళ్ళినట్లు వ్రాసిన ఆ చిహ్నాలు, ఆ రాజ్యాలు ఇప్పటికీ యవద్వీపం అంతా నిండి ఉన్నాయి.

బోరోబదూరు ఆంధ్రుల సాత్త్వయిన మహాయానపు బిడ్డ. ఇక్ష్వాకుల కాలంలోనో, బృహత్కాలాయనుల కాలంలోనో, యవద్వీపానికి వలసవచ్చిన ఆంధ్రులు, బోరోబదూరులో ఈ మహానిర్మాణం కావించి ఉంటారు.

బోరోబదూరు స్తూపం ఇటుకలతో మన్నుతో కట్టలేదు. ఒక కొండనే స్తూపాకారంగా నిర్మించారు. ఆ కొండలో ఒకప్రక్క తమ ఆంధ్రదేశాన్నుంచి తీసుకొనివచ్చి బుద్ధధాతువును ఆంధ్రులు స్థాపించి ఆ కొండనంతా పరమాద్భుత శిల్పాకారంగా నిర్మించినారు.

9

మంగోలియను జాతులు పసుపు పచ్చగానూ, ఎఱ్ఱగానూ ఉంటారు. బర్మావారు, చీనావారు, జపానువారు, లాప్‌లాండువారు, సైబీరియావారు, గ్రీన్‌లాండువారు పసుపుపచ్చగా ఉన్నారు. అమెరికా ఇండియనులు ఎఱ్ఱజాతివారు.

భూమిమీద భూభాగం ఏర్పడే టప్పుడే, ఉత్తరఖండంలోనే ఎక్కువగా ఏర్పడిందని నా ఉద్దేశం. శాస్త్రజ్ఞులు అట్లాగే చెప్పుతారు. ఆ ఉత్తర భూభాగము మూడు చక్రాకారపు చీలికలుగా ఏర్పడింది. ఉత్తరసముద్రము, భూమి; మధ్యోత్తరసముద్రము, భూమి; మధ్య దక్షిణసముద్రము, భూమి; దక్షిణసముద్రమూ ఈవిధంగా.

మధ్యభూమి మహోత్తమ పర్వత మయమైనది; ఉత్తర, దక్షిణ భూములు సమతలాలు, మధ్యమోన్నత పర్వతాలున్నూ.

మధ్య భూభాగంలో సత్వగుణులైన ఆర్యు లుద్భవించారు.

మహామేరు (ఇప్పటి పామేరు) దానికి శాఖలు, హిమాలయం, ఆల్టాయి, సులేమాను, హిందూకుష్‌లలో శుద్ధసాత్వికులు, వేద పవిత్ర మంత్ర దర్శకులు ఉద్భవించారు. కకాసస్ మధ్యస్థమైన తురుష్క పర్వతాలూ, ఆల్ప్సు పర్వతాలలో రాజసిక సాత్వికజాతి అయిన ఆర్యులు, ఉత్తరఆల్ప్సు అట్లాంటిక్ పర్వతాలలో (అవి ఇప్పుడు సముద్రగర్భంలో ఉన్నాయి) అమెరికా మధ్య పర్వతాలలో తామసిక సాత్వికులు ఉద్భవించారు.

అలాగే ఉత్తర భూఖండంలో సాత్విక రాజసికులు చీనాలోనూ, రాజసిక

రాజసులు పసిఫిక్ సముద్రంలో మునిగిన భూఖండంలోనూ, తామసిక రాజసులు కనడా, అట్లాంటిక్ యూరపు భాగాలలోనూ ఉద్భవించారు.

దక్షిణ భూఖండంలో, దక్కనులో, సింహళంలో, అరేబియా సముద్ర గర్భంలో ఇంకిన భూమిలో సాత్వికతామసులు, ఆఫ్రికా, దక్షిణ అట్లాంటిక్ అమెరికా భాగాలలో రాజసికతామసులు, దక్షిణ పసిఫిక్ భాగం, ఆస్ట్రేలియా, బోర్నియో, న్యూజిలెండు, దక్షిణ అమెరికా భాగాలలో తామసికతామసులు ఉద్భవించారని నాకు సంపూర్ణ నమ్మకము.

రాజసికార్యుల సంతతివారు ఇప్పటి యూరపు ఖండవాసులు. రాజసికార్య సాత్వికరాజసుల మిశ్రమసంతతివారు హిట్టైటులు, సెమెటిక్కులు, యూదులున్నూ. సాత్వికార్య, సాత్విక రాజసుల సంబంధీకులు సింధుతీరవాసులు, చాల్డియనులు, ప్రాచీన ఈజిప్టువారు. వీరే అసురులు. సాత్వికార్య, రాజసిక రాజసుల సంబంధులు ఈనాటి బర్మా, బెంగాల్, ఉత్కల, అస్సాంవారు. వీరే ప్రాచీన గాంధర్వులు. సింధుతీరవాసుల సంతతివారు దాక్షిణాత్యశైల్లాలులు, పూర్వాంధ్రాసురులు. తామసిక రాజసులు ఈనాటి అస్సాం నాగులు.

ఈ మిశ్రమాల వైచిత్ర్యం ఆయా దేశాల శిల్పాలలోనూ దృశ్యం అవుతుంది. బోరోబదూరులోని శిల్పంలో ఆంధ్రార్యసాత్వికత్వమూ, యవద్వీప మిశ్రమరాజసమూ సంపూర్ణంగా కనబడుతాయి. కొన్ని శిల్పాలు పూర్తిగా ఆంధ్రార్యులు శిల్పించినవే. ఆశిల్పాలకు, అమరావతీ నాగార్జునకొండ శిల్పాలకూ ఏమీ తేడాలేదు. బోరోబదూరు బుద్ధుడూ నాగార్జున బుద్ధుడున్నూ ఒకటే!

ఈస్థూపంపైకి వెడుతూంటే మెట్టుమెట్టు ఎక్కుతూంటే, ప్రథమశ్రేణులలో పక్షులు, జంతువులు లతలూ ఉంటాయి. తర్వాత శ్రేణులలో ప్రకృతిదృశ్యాలు, మానవ జీవిత దృశ్యాలు, ఇంకనూ పైశ్రేణులలో మత విషయకమైన విషయాలూ శిల్పించారు. ఆపైన శ్రీ ధ్యానబుద్ధదేవుడు ప్రత్యక్షం అవుతాడు.

ఈ శిల్పాలన్నీ వరసగా పెడితే మూడుమైళ్ళ పొడుగు ఉంటాయి.

మధ్యమధ్యఉండే బుద్ధదేవుల మూర్తివిధానం గమనిస్తే తూర్పునఉన్న బుద్ధులు అక్షోభ్యులు. వీరు ధ్యానబుద్ధులు. ఈ బుద్ధమూర్తి దక్షిణ హస్తము భూస్పర్శముద్రలో కుడిమోకాలుమీద ఆని ఉంటుంది. స్థూప దక్షిణపార్శ్వంలో ఉన్న ధ్యానబుద్ధులు వరదముద్రాలంకారులు. పశ్చిమ భాగాన అమితాభబుద్ధులు పద్మాసనస్థులు, చిన్ముద్రా పద్మముద్రాలంకారులు. ఉత్తరమువైపు అమోఘసిద్ధబుద్ధులు అభయముద్రాలంకారులు.

ఇక్కడే ప్రజ్ఞాపారమితాదేవీశిల్పం ఉండేది. ఈమెను శిల్పించిన మహాశిల్పి యవద్వీపసుందరికిని ఆర్యశిల్పికిని ఉద్భవించినవాడు. ఆమెలో ఆర్య సౌందర్యరేఖలు, గాంధర్వ సౌందర్యరేఖలూ యమునా గంగానదులు సంగమించి నట్లున్నాయి.

ప్రజ్ఞాపారమిత మన సరస్వతి. గ్రీకుల అథీనే, ప్రజ్ఞాపారమితలో సావిత్రీత్వమూ ఉన్నది. ప్రజ్ఞాపారమితశిల్పం జగత్ప్రఖ్యాత శిల్పాలలో ఒకటి. ఆమెను నేను ప్రేమించాను, పూజించాను.

ఈ దేశాలలో స్త్రీభావాన్ని గమనింపసాగాను. అందమైన స్త్రీ, మనోహరకళ, విలాసాల ప్రోవు. సీరంపురి నా శకుంతలలోని ఛాయలయ్యారు. ఏ సౌందర్యోజ్జ్వల స్త్రీ అయినా నాలో కాంక్షేచ్ఛ ఏమాత్రమూ ఉద్భవించ లేదు. ప్రకృతి సౌందర్యదర్శనా పులకితుడై, పరవశత్వం చెందే సౌందర్యోపాసిలా స్త్రీ సౌందర్యోపాసినిమాత్ర మయ్యాను.

జగత్తులో స్త్రీ ఎంత విచిత్రమైనభావం. వివిధ సౌందర్యాత్మికమైన పరమ కళాలత్వ మామెలో మూర్తిభవిస్తుంది.

ఏ సీమలో ఆమె నర్తిస్తుందో ఆ సీమలోని సౌందర్యాలన్నీ పూలలా పిటి తన్నలంకరించుకొంటుంది. ఏ కాలంలో తాను నాయిక అవుతుందో, ఆ కాలంలోని సౌందర్యాలు పరిమళాలు చేసి తాను సుభిక్ష అవుతుంది. సామ్రాజ్య భావపూర్ణ స్త్రీలో ఆవప్రతి అందాలు చూస్తాము. భారతీయ కాంగ్రెసులో వంగోలుక్షీను నవశోధేయువును దర్శిస్తాము, సోవియట్ రష్యాలో పొలందున్నే బాడపీ కిస్సా ఎవిందు చేస్తుంది.

కాటకంలో కడుపు వెన్నెముక కంటుకుపోయి, ఎముకల పోగై, చంటిబిడ్డకు పాలులేక, వేలాడే పాలతిత్తులు, వడలిపోయిన భీభత్సంలో కాటక సుందరి, ఆ తల్లే మనుష్యునిలోని సర్వకరుణలు స్పందించి ఆతణ్ణి కర్మవీరుణ్ణి చేస్తుంది.

బర్మాలో, సింగపూరులో, మంగోలియనుజాతి స్త్రీ సౌందర్యాన్ని నేను దర్శించాను. ఉత్తమ స్థితిలోని స్త్రీలు బర్మాలో చుట్టలు కాలుస్తారు. ఆమెదే నిజమైన బర్మా పరిపాలనం. ఆమే సర్వసంస్థలకు దానధర్మాలుచేసే వ్యక్తి. అలంకారంలో ఆమె ముందు. సంగీత మామె సొత్తు, నాట్య మామె హక్కు, చదువులో ఆమెది మొదటిపంక్తే!

భారతదేశంలో వెనక ఏలా సరస్వతి, శారద, గజలక్ష్మి, మందాకినీ, భూమాతా, పాప్యలక్ష్మి, విద్యుల్లతాంగి అయి స్త్రీ ఉన్నదో, జావాలోనూ ఆమె అలా ప్రజ్ఞాపారమిత అయింది. జావాకు వలసవచ్చిన భారతీయులచే ఆప్రజ్ఞా పారమితాదేవే సకల సంస్కృతీ విలసింపజేసింది.

ఆ భావాలతో బోరోబదూరు ప్రజ్ఞాలక్ష్మికి సాష్టాంగపడ్డాను. సాష్టాంగము నుండి లేచి నిలుచుండగానే డచ్చిభాషలో నన్నొక యవద్వీప పాశ్చాత్య సుందరి 'మీరు బౌద్ధులా?' అని సత్కరించింది.

నాకు డచ్చిభాషరాదు, యవద్వీప భాషా రాదు. నేను తెల్లపోయి ఇంగ్లీషులో 'నాకు మీభాషరాదు' అని జవాబు చెప్పాను.

ఆ బాలికతో ఉన్న ఒక్క పెద్ద డచ్చిదేశస్థుడు 'మీది హిందూదేశమా?' అని ఇంగ్లీషులో ప్రశ్నించాడు. ఆడచ్చి పెద్దమనుష్యుడు నన్నట్లు పలకరించగానే నాకు ఎంతో గర్వం కలిగింది.

'అవునండీ నేను భారతీయుణ్ణి. శిల్పవిద్యార్థిని. ఆంధ్రుణ్ణి. ఆంధ్రప్రదేశం, మదరాసుకు ఉత్తరంగా ఆరువందల మైళ్ళ పొడుగు మూడువందల మైళ్ళ వెడల్పున్న భూమి. అక్కడి శిల్పచరిత్ర కొంత ప్రపంచానికంతకూ దేశికత్వం వహించింది. అందులో ఒక చిన్న ఖండమే ఈ శిల్పము' అన్నాను.

'ఆనందం. నేనూ, నాకూతురూ ఈ బాలికా శిల్పులమే. మేము మీ భరతదేశం యావత్తూ తిరిగి వచ్చాము. ఈబాలిక విల్హెల్మినా. నా పేరు డిజాంగ్. ఈబాలిక తల్లి హెర్ ఫాన్ వాగేనార్ గారి కుమార్తె. వాగేనార్ ఈదేశంలో ఒకరాజు. ఆయన ఒక జావారాజు తనయను పెళ్ళిచేసుకొని, ఆ అమ్మాయి ఆరాజుకు ఒక్క సంతానమే అవడంచేత, తానే సింహాసనాధారుడయ్యాడు. ఇదీ మా చరిత్ర. పొద్దటినుంచీ ఇక్కడే ఉండి, ఈ బొమ్మల ప్రతిరూపాలు లిఖించుకుంటూంటే చూచి, మీకెవరో తెలుసునేమో, మీకు సహాయం చేయాలని మా అమ్మాయి నన్ను వేపుకుతింది. మీ చిత్రాలు మేము చూడవచ్చునా?'

'చిత్తం!'

నా చిత్తు చిత్రాల పుస్తకాలు వారి కిచ్చాను. ఆ బొమ్మలన్నీ కొన్ని వందలుంటాయి. తండ్రీ కూతుళ్ళిద్దరూ ఒక అరగంట చూశారు. తరువాత నా మొగంవైపు చూడగానే 'అయ్యా నా పేరు త్యాగతి సౌందర్యభూషణ్' అన్నాను.

'అయ్యా భూషణ్ గారూ! మీ బొమ్మలన్నీ ఇప్పుడు చూడలేము. ఇక్కడ బంగాళాలో మా నివాసం. మీరు ఇక్కడ ఉండదలచుకొన్న రోజులు మా ఆతిథ్యం స్వీకరించ ప్రార్థన. మీరు మాతో ఉన్నప్పుడు సావకాశంగా ఈ బొమ్మలన్నీ చూస్తామండీ' అని ఆయన నన్ను వేడుకొన్నారు.

నేను వారితో బంగాళాకు వెళ్ళాను. నా సామానూ బంగాళాలోనే ఉంది. అయితే నా స్వంతవంట మాని వారితో నాకై తయారుచేయించిన శాకాహారం మాత్రం తీసుకుంటూ వారికి అతిథి నయ్యాను.

విల్హెల్మినా బటేవియా కాలేజీలో చదువుతుంది. శిల్పంలో ఎక్కువ ఇష్టం ఉండటంచేత బటేవియా శిల్పవిద్యాలయంలో శిక్ష అలవరచుకుంది. ఆమె హాలండు, యూరపు, ఇంగ్లండు, ఇండియా, బర్మా, చీనా, జపాను, అంగకర్‌వాటు మొదలయిన ప్రదేశాలన్నీ తండ్రితో కలసి మూడేళ్ళు యాత్ర చేసింది.

విల్హెల్మినా లిఖించిన చిత్రాలన్నీ చూచినాను. డిజాంగ్ గారు నన్ను వారి శిల్పాలను చూచుటకు బటేవియాలో తమ నివాసానికి రమ్మని ఆహ్వానించారు. నేను ఇండో-చీనాకు వెళ్ళేటప్పుడు బటేవియా ఎల్లాగ వెళ్ళవలసి ఉన్నది గనుక, సరేనని వారి ఆహ్వానము అంగీకరించాను.

డచ్చి వరవర్ణినులకున్న ప్రకృతి సౌందర్యపూజ, జావా సుందరులకున్న పారలౌకిక విషయానందము ఆ బాలికలో చక్కగా మిళితం అయ్యాయి.

ఆమెలో రెండు అంశాలు కేంద్రీకృతమయిపోయింది, ఆమెకు దేవ గంధర్వ సౌందర్యము ప్రసాదించాయి.

ఆ బాలికకు ఇంగ్లీషు బాగా అర్థం అవుతుంది. కాని తాను నట్టుతూ మాట్లాడుతుంది.

భారతీయశిల్పంలోని రహస్యాలు వాళ్ళకు పూర్తిగా తెలియవు. వాన్ ఆయిక్, వాన్ డైక్, మొదలయిన చిత్రకారుల రక్తమూ, ఆంధ్రశిల్పుల రక్తమూ, యవద్వీపవాసుల రక్తమూ ఆమెలో సంయోగంపొంది, భారతీయ శిల్పం అంటే ప్రేమను కలిగించాయి. అది వట్టి అలంకారశిల్పంమాత్రం అనే భావాల్ని కలుగచేశాయి. ఈ రెండుభావాలు ఒక్కొక్కప్పుడు శ్రుతి అవుతాయి. ఒక్కొక్కసారి అపశ్రుతిగా తుపాను పుట్టిస్తాయి.

విల్హెల్మినాతోను, ఆమె తండ్రితోనూ నేను మూడురోజులు వాదించాను, శోధించాను. విల్హెల్మినా నా వాదన పూర్తిగా అర్థంచేసుకొని భారతీయశిల్పం నేర్చుకోడానికి సంకల్పించుకొంది.

నేను వారితో జావాలోని తక్కిన శిల్పక్షేత్రాలన్నీ తిరిగాను.

బోరోబుదూరునుంచి మేము ప్రాంబనాన్ వెళ్ళాము. ఈ గ్రామం సురకర్త నగరజిల్లాలో ఉన్నది. యోగ్యకర్త నగరానికి సమీపం. రెంటికీ రైలు మార్గం ఉంది. ప్రాంబనాన్ అంటే గురువులున్న గ్రామం అని అర్థమట. ఈ మహాగ్రామంలో 157 చిన్న గుళ్లు, మూడు కక్ష్యంతరాలలో ఉన్నాయి. లోని కక్ష్యంతరంలో ఆరు పెద్ద గుళ్ళు ఉన్నాయి. మధ్య దేవాలయం శివపార్వతులది. శివుడు జగద్గురువుగా, మహాకాలుడుగా విగ్రహాలున్నాయి. దుర్గ, గణేశ విగ్రహాలున్నాయి. బ్రహ్మవిగ్రహమూ, విష్ణువిగ్రహాలూ ఉన్నవి.

ఇక్కడ శిల్పం ప్రథమ ఆంధ్ర చళుక్యశిల్పాన్ని పోలిఉంది. ఈ విగ్రహాలలో ఎల్లోరా మహాబలిపుర విగ్రహాలలోని విజయవాడ గణేశ విగ్రహాలలోని మహోన్నతశక్తి, మహాప్రజ్ఞాత్మికరచన దృశ్యమాతున్నది.

అక్కడినుండి చండీజాగో, విష్ణువర్ధన చాళుక్యుడు నిర్మించిన గుడికి వెళ్ళినాము. చండి అంటే గుడి. ఇక్కడి శాసనాలు దేవనాగరలిపిలో ఉన్నాయి. ఇక్కడ మకరతోరణాలు లేవు. గాంధర్వశిల్పంతో మిళితమైన భారతీయ శిల్పం దృశ్యం అవుతుంది. చండిజాగో దగ్గరనే సింగోస్సారిచండి, కిదాల్ చండీ, జాబుంగ్ చండీలు ఉన్నాయి.

వీని అన్నిటికన్న ఉత్తమమైన దేవాలయం కేశరిచండి. ఇచ్చట శిల్పం అత్యంత లాలిత్యం చేకూర్చుకొని యవద్వీపవాసనలు రూపంతాల్చింది. ఈ దేవాలయాలన్నీ తూర్పుజావాలో ఉన్నాయి.

ఈలాంటి దేవాలయాలు యవద్వీపం అంతా నిండి ఇక్కడకు పూర్వభారతీయులు ఎంత విరివిగా వలస వచ్చేవారో తెలియజేస్తున్నవి.

అనేక శిల్పాలు హాలండు, జర్మనీ మొదలైన ప్రదేశాలకు తరలించుకుపోబడినాయి. పాశ్చాత్యులు ఎవరికి తోచినరీతి వారు చరిత్రలు రాస్తారు.

భారతీయులకి అఖండ భారతచరిత్ర అవసరంలేదా? అంధు లింతకన్నా అలసులు. ఈ దేశాలే రాయి. మన దేశంలో చరిత్రకారులు దేశాలు తిరుగు తారుగనుకనా! వారు, ఎవరో రాసిన గ్రంథాలు భావాలు చూచి స్వకల్పిత గాథలతో చరిత్ర నింపుతారు. ఈ దౌర్భాగ్యస్థితి ఎప్పటికి అంతమవుతుందో గదా!

10

ఈ యాత్రలన్నీ ముగించుకొని నా స్నేహితులైన డిజాంగ్, విల్హెల్మినా లతో బటేవియా చేరాను.

మా యాత్రల పొడుగునా విల్హెల్మినాకూ, నాకూ ఎంతో స్నేహం అయింది. ఒక జాతికి ఇంకో జాతికి స్నేహం కుదర్చగలవారు, ఇరుజాతుల్లోని వనితామణులే.

భారతీయ నారీమణులు విదేశీయులతో సంపర్కం కలుగజేసుకునే ఆచారం భరతదేశంలో లేకపోవడం ఆ రోజుల్లో నాకెంతో తీరనిలోటు అనిపించింది.

విల్హెల్మినా నేనంటే చూపిన గౌరవము, ఆదరణ వర్ణనాతీతము. అమెరికాలో వివేకానందరాజర్షిని గౌరవం చేసి అఖండస్వాగతం ఇచ్చింది అమెరికా నారీమణులు. వారికి చదువు ఉన్నది, స్వేచ్ఛ ఉన్నది.

భారతీయ స్త్రీ ఒక విదేశీయుని కలుసుకోలేదు, అతనితో మాట్లాడలేదు. సంస్కృతినిగూర్చి చర్చించలేదు. సరోజినీదేవి, విజయలక్ష్మి, దుర్గాబాయి, కమలాదేవిగార్లవంటి ఏ నలుగు రైదుగురో తక్క విదేశయాత్రికులతో మాట్లాడే వనితలేరీ?

మన ఇంటికి వారిని పిలవలేము. మన మతం మనకు అడ్డం. మన ఆడ వాళ్ళ హృదయంలో ఉత్తములైన పరదేశీయులతో వారివారి విజ్ఞానాలను గూర్చి మాట్లాడాలనీ, వారిని హృదయమారగా ఆదరించాలనీ ఉంటుంది. కాని వారికి సావకాశా లెవరు ఇస్తారు?

ఈనాడు మన బాలికలు చదువుకొంటున్నారు. ఈ విద్యావతులైన బాలికల జీవితం ఒక మహోద్యమం అనే విషయజ్ఞానం భారతీయులకు లేనే లేదు. వారికి స్త్రీ పురుష భేదభావమింకా వదలలేదు. ఆ భావంవల్లనే పురుషుణ్ణి ఆదరించడం మానేస్తారు. ప్రేమించినవానితో మాత్రం ఆ భావం ఉంచుకొని, తక్కినవారు తమతోటి మనుష్యు లనే భావం వారి జీవితాల నిండ లేదు. భారతీయ పురుషులలోనూ ఈ తుచ్ఛభావం నశించలేదు. ఒక స్త్రీ తనవేపు చూస్తే, ఒక స్త్రీ తన్ను పలకరిస్తే, ఒక స్త్రీ తనతో ఒంటిగా ఉంటే, ఈ హీన పశుత్వ భావాలు పురుషుల హృదయాలను గగ్గోలు పెడ తాయికదా!

నేనూ విల్హెల్మినా మాత్రం ఎన్నిసార్లో దేవాలయాల కడకు పోయి, బొమ్మలు వేసుకుంటూ ఉండేవాళ్ళం. అలాంటి సంఘటన వచ్చినప్పుడల్లా నా గుండె ఉలికులికి పడేది. నా ఒళ్ళు వేడెక్కేది. ఏవేవో చెడు ఆలోచ

వలె నన్ను నిందించేది. మీ నాన్నగారు తన కుమార్తెను ఒంటిగా నాతో పంపి, నాతో ఇంతకాలం ఒంటరిగా ఉండేటట్లు చేయడంలో, నేనాతని తనయను ప్రేమించవచ్చునన్న భావంతోనే పంపారా అనుకున్నాను.

ఎంత హీనమైంది నా హృదయం. 'ఈలాంటి ఆలోచనలు భారతీయ యువకులకే కలుగుతాయా, లోకంలోని పురుషులందరికీ కలుగుతాయా,' అని ప్రశ్నించుకొన్నాను. నాలో తుచ్ఛభావాలకు తావులేదనుకున్న నాకీ ఆరాటం ఎందుకు? ఈ పశుత్వం ఉద్భవించిం దేమిటికి?

విల్హెల్మినాలో ఏదో సమ్మోహన శక్తి ఉన్నది. ఆమె అందంలో మహత్తరమైన విశిష్టత ఉంది. ఆమె నాలోని సర్వ సౌందర్య పిపాసలు రేకెత్తించింది. ఆమె జావా భాషలో చిత్రమైన పాటలు పాడుతూంటే పది కోకిలల తీయటి గొంతుకలు కలిపి పాడినట్లు నాకు పులకరాలు కలిగాయి.

ఆకలిలాంటిదే స్త్రీ వాంఛ అని నేనెట్లా అనుకోను? నా శకుంతల వెళ్ళిపోయి నా కనేక విధాల అడ్డం ఏమన్నా ఉన్నదా? ఉత్తమ కార్యోన్ముఖునికి స్త్రీ వాంఛ అడుగడుక్కీ అడ్డంతగిలే కంటకారణ్యం. అందుకనే భార్య అనే ఉత్తమ సంస్థ ఉద్భవించింది కాబోలు!

నాకీ దుష్ట వివశత్వం మాన్పింది విల్హెల్మినా కన్యయే!

ఒకరోజున మేమిద్దరం చండి కేదిరిలో ముఖ్యదేవాలయంలో బొమ్మలు వేసుకుంటున్నాము. విల్హెల్మినా తండ్రి గుడిఅంతా చూచి, ఆప్రాంతాన ఉన్న ఇతర కట్టడాలను పరీక్ష చేయడానికి వెళ్ళినాడు.

విల్హె: భూషన్! మీదేశంలో చిత్రలేఖనంగాని, శిల్పంగాని అభ్యసించే స్త్రీలు ఉన్నారా? భరతదేశం మేము వెళ్ళినప్పుడు మా కెక్కడా శిల్పవిద్యార్థినులు కనబడ లేదు!

నేను: మీరు శాంతినికేతనం వెళ్ళారా?

విల్హె: రవీంద్రనాథ టాగోరుగారి ఆశ్రమమేనా?

నేను: అవును, అక్కడ చాలామంది విద్యార్థినులు చిత్రకళను, కొందరు శిల్ప కళను నేర్చుకుంటున్నారు.

విల్హె: నేనూ, మాతండ్రిగారు అక్కడ విద్యార్థినుల చూచాము. అందరిలో ఒక బెంగాలీ అమ్మాయితో నేను బాగా స్నేహం చేశాను. ఆబాలిక మీ దేశంలోని యువకులు చాలామందిమీదా, పెద్దవారిమీదా కొన్ని నేరారోపణలు చేసింది. బాలికలు చదువుకోడంవల్ల భారతీయ యువకునిలో పశుత్వం రేకెత్తించిందని ఆమె నాతో చాలా గాఢంగా చెప్పింది. చదువుకొనేందుకు బాలిక సిద్ధమైనదంటే, ఆమె దుష్టబుద్ధితోనే ప్రారంభిస్తుందని యువకుల అభిప్రాయమట. కళాశాలలకు యువతులు వెడుతోంటే అనేకులు యువకులు ఈలలు వేస్తారట. యువతులు వినేటట్లు భరింపరాని మాటలంటారట. ఇవి పెద్దలకు చెబితే 'ఆబాలికలో ఏదో లోటులేకుండా బాలురు ఇలా అల్లరి ఎందుకు చేస్తారు' అని పెద్ద లనుకుంటారట.

నేను: నీవు చెప్పినవాటిలో చాలా నిజమున్నది. ఈ విషయాలు పంజాబులో ఎక్కువ. కొత్తగా బాలికలు చదువు ప్రారంభించినందుచేత ఈలాంటి సంఘటనలు వచ్చాయి. ఇదివరకు ఇదివరకే ఎదురుపడ్డంతేని యువతీ యువకులు మాట్లాడుకోరు. అంత దూరంగా ఉన్న వారు చదువు ద్వారా సన్నిహితులు కాగానే వాళ్ళలో అణగిపోయి దాగియున్న యవ్వనరక్తం ఉప్పొంగి, అతనిలోని పశుత్వం బయటపడ తప్పదు. కాని మాకూ ఈ ఉద్యమం బాగా ఆచారమై, మా జీవితాల్లో భాగమైతే మావాళ్ళూ ఎంతో గౌరవం చూపించగలరు. అమెరికా విద్యార్థుల చరిత్ర వింటూంటే, మా హీనత్వమూ కొంచెంకొంచెం తెలుస్తుంది.

విహ్వల్మినా చిరునవ్వునవ్వి 'భూషన్, నువ్వు నా అందంగాంచి మురులు కొన్నావని ఎంచి ఈ ముక్కలనలేదు. నీ మర్యాద, నీ అలితమైన హృదయం, నీలోని విరక్తిభావం చూచి ఆశ్చర్యపడుతూ అన్నముక్కలివి. నువ్వు నేనంటే కొంత ప్రేమ చూపించి, కొస్తదగ్గరకు చేరితే, ఆ ఆనందం అనుభవిద్దామని రహస్యంగా వాంఛించాను. అంతకన్న నాకు వేరే దుష్టభావాలు కలుగలేదు. ఒక్కసారి కూడా నువ్వు నా అందం తేరిపారచూడలేదని నాకు కోపంకూడా వచ్చింది. నాలో యవద్వీప స్త్రీరక్తం ఉంది. మావాళ్లు తలచుకుంటే ఏమనిషి హృదయాన్నైనా చూరగొనే మంత్రాలెరుగుదురట. నాలోని డచ్చిరక్తము నన్ను వాటికి దూరంచేసింది. పట్టలేక ఈరకంగా అడిగాను' అన్నది.

నే నాశ్చర్యం పొంది కించపడిపోయాను.

11

నా మోమునందు నర్తించిన కించపాటూ, అవమానమూ విహ్వల్మినా చూచింది. నా పక్కకువచ్చి కూరుచుంది. నాచుట్టు చేయివైచి తన హృదయానికి అదుముకొని, కుడిచేత్తో నా గడ్డం పట్టి, నా మోమెత్తి, 'భూషన్ ఈ విషయంలో నువ్వొక్కడవే ద్రోహివికావు. నేనూ ఆ నేరంచేశాను. నాకు నిన్నుగురించి ప్రణయాత్మికమైన ఆలోచనలు కలిగినమాట నిజం. నీ మాటలలో కాని, నీ చర్యలలోగాని ఒక యువతి హృదయం చూరగొనేందుకు చేసిన ప్రయత్న స్పర్శ అయినా లేదు. ఆడవాళ్ళకీ కలలుంటాయి. వనిత తన కలలు గాఢంగా దాచుకొంటుంది. తేల్చదు. లోపల అగ్నిజ్వాలలతో మండిపోతున్నా, పైకి మంచుగడ్డలా కనబడగలదు. నేను బాలికను. మలయారక్తం నాలో ఉంది. నిన్ను వాంఛించాను. నీ జీవితంలో భాగస్వామిని అవుదామనుకొన్నాను. నా డచ్చితనము నన్ను హెచ్చరించేసింది. మన ఈ స్నేహంలో పవిత్రత మనం ఇద్దరం పాడుచేయవద్దు, పాడుచెయ్యలేముకూడా! నేను పెళ్ళి చేసుకోబోయే యువకు డొకడున్నాడు. ఈ జీవితంలో, నీ ఈ జావాయాత్రతో మనిద్దరిస్నేహం ఆఖరేమో? మళ్ళీ మన జీవితాలు తారసిల్లుతాయో లేదో! ఈ పవిత్ర క్షేత్రంలో ఒక్కసారి నువ్వు కాంక్షను ఘాతంచెద్దాము' అని నన్ను

గాఢంగా హృదయానికి అదుముకొని, తల వెనుకకువాల్చి అస్పష్ట ధ్వనితో 'నన్ను గాఢంగా ముద్దుపెట్టుకో' అంది.

నే నామెను నా హృదయానికి తనివితీరా అదుముకొని, గాఢమైన చుంబనా లామె పెదవులపై కురిపించాను.

ఇరువురము విడిపోయాము. అదే మాలోని కాంక్షల పుట్టుక, నాశనము్ను. అంతకన్న మేము వాంఛించలేదు. మనసుల కలయికమాత్రమే కోరిన మాకు దేహముల కలయిక అవసరమే లేకపోయింది. అక్కడనుంచి మా స్నేహము నానాటికి పవిత్రమైపోయింది. అలాంటి ఉత్తమ సంఘటనలే మనుష్యుని జీవితంలోని దివ్యక్షేత్రాలు.

బటేవియా వెళ్ళాము. అక్కడ డిజాంగ్ గారి ఇంటిలో నా మకాం. బటేవియా యాత్ర ప్రథమదర్శనంలో చూచినదానికన్న, ఈనాడు చక్కని రూపంతో ప్రత్యక్షం అయింది.

విల్హెల్మినా శిల్పాలలో చిత్రాలలో ఏదో ఒక మహానుభూతికై నిరీక్షిస్తున్న ఆవేదన ఉంది. జావా పల్లెటూరి దృశ్యాలు ఆమె అనేకం చిత్రించింది. బటేవియా రేవులో ఉన్న ఓడలు, నావలు, సరంగులు, నావికులు, కూలీలు, బజారులు, దుకాణాలు ఎన్నో చిత్రా లామె లిఖించింది. అన్నిటిలోనూ ఆ నిరీక్షణే దృశ్యమాతుంది.

'దేనికోసం నిరీక్షిస్తున్నావు మినా!' (అది ఆమె తలిదండ్రుల ముద్దుపేరు)

'నీ చిత్రాలన్నీ ఆ నిరీక్షణే తెలియజేస్తున్నాయి?' అని ఆ బాలికను ప్రశ్నించాను.

'భూషణ్! నే నేమి చెప్పగలను? ఏదో మా జావాకు వస్తుంది. అది ఉపద్రవమో, శుభమో! ఆ నిరీక్షణ నాలో నిండిఉంది. నాతోటి మా ప్రజలందరిలోనూ ఆ నిరీక్షణే చూస్తాను.'

'మీనా! నిజం. మన దేశాలన్నీ సంపూర్ణ స్వాతంత్ర్యంకోసం నిరీక్షిస్తున్నాయి. మీరుమాత్రం హాలండు సామ్రాజ్యం వాంఛిస్తున్నారా? ప్రపంచంలో సామ్రాజ్యకాంక్ష మారణమేఘంలా ఆవరించుకుని ఉంది. అది ఎప్పుడు పోతుందా అని ప్రతి మానవ హృదయమూ నిరీక్షిస్తోంది. ఆఖరికి సామ్రాజ్యవాదుల హృదయంలోనూ ఆ నిరీక్షణ అప్పుడప్పుడు కొంచెమయినా తలఎత్తక మానదు.'

'నిజం. భూషణ్! నీ భావం నా కర్థమయింది. నా హృదయం పూర్తిగా గ్రహించావు.'

ఆమె ఒక నిట్టూర్పు విడిచి నాచేయి స్పర్శించి విసవిస లోనికి వెళ్ళిపోయింది.

ఆమెను వివాహంకానున్న యువకుణ్ణి చూశాను. అతడును డచ్చితండ్రికీ, జావా సుందరికి ఉద్భవించిన మిశ్రమజాతివాడు. విల్హెల్మినా అంటే ప్రాణమే అతనికి. ఆమె నడచినచోట పూవులు చల్లుతా డతడు. ఆమెనుగూర్చి సగర్వంగా, పూజ్యభావంగా నాతో ఎంతో చెప్పాడు.

నే నాతనికి కళలంటే ఏమిటో బాగా నేర్పుకొమ్మని, ఆమె కౌశలం సమకూర్చడమే అతని కర్తవ్యమనీ బోధించాను. ఒక వారంరోజులు వారి ఆతిథ్యం స్వీకరించి ఓడ ఎక్కి సయామూ [illegible] యాత్రకు బయలుదేరాను.

12

నేను, బోరోబదూరు మొదలైన జావా శిల్పక్షేత్రాలను దర్శించగానే, డిజాంగ్ గారితోను, విల్హెల్మినాతోనూ బలిద్వీపం చూచాను. బలిద్వీపంలో జావాద్వీపంలోకన్నా ఎక్కువ భారతీయాంధ్ర చిహ్నాలున్నాయి. అక్కడి మనుష్యులలో వారి ఆచారాలలో, ఎక్కువ ఆంధ్రత్వం ఉంది. బలిద్వీపవాసులు పూర్తిగా హిందువులు. వారి శిల్పంలో గాంధారకళ కనిపిస్తుంది.

హిందూదేవతలనే వారు పూజిస్తారు. వారి నాట్యాలన్నీ కూచిపూడి సంప్రదాయానికి మాతృక అయిన ఆంధ్ర సంప్రదాయానికి ఉద్భవించినవే. ఈ ద్వీపాలలో భారత రామాయణ వీధి నాటకాలు ఎంతో ఉత్కృష్టస్థితిలో ఉన్నాయి. ఈ నాటకాలకి వాంగు ప్రదర్శనమని పేరు.

జావా రాజులు మహమ్మదీయులైనా వారి ఆచారాలు హిందూ ఆచారాలే. వారిని రాజాలంటారు. వారి కోటలలో ఈ రామాయణ భారత నాటకాలు అచ్చంగా మన కూచిపూడి విధానంలో ప్రదర్శింప బడుతాయి. అర్జునుడు, రాముడు వారికి ఉత్తమ నాయకులు.

జావాలో ఆంధ్రదేశపు తోలుబొమ్మలవంటి తోలుబొమ్మల కళకూడా ప్రదర్శిస్తారు. ఆంధ్రదేశంలో వలెనే జావాలోను రామాయణ భారతగాథలు ప్రదర్శిస్తారు. మన తోలుబొమ్మల ప్రదర్శనంలో వలెనే హనుమంతుడు రామాయణంలోనూ అర్జునుడు భారతకథలోనూ ప్రాముఖ్యత వహిస్తారు.

తోలుతో బొమ్మలుచేసి, రంగులువేసి, అలంకరించి, తెల్లని తెరపై కెక్కించి వెనక దీపాలుంచి, ఒక్కొక్కరే సంగీతాలు పాడుతూ, ఒక్కొక్క పాత్ర నాడిస్తూ ఈ ప్రదర్శనం జరుపుతారు. బొమ్మలలో కొంచెం మంగోలియనుతనం వచ్చింది. అయినా డిజాంగుగారితో, విల్హెల్మినాతో ఈ ప్రదర్శనాలకు వెళ్ళినప్పుడు వారికి భారతదేశానికి, యవద్వీపాలకు ఉండే సంబంధం అంతా, ఆ తోలుబొమ్మలాట, వాంగ్ నాట్య విధానమూ సవిమర్శనంగా వ్యాఖ్యానించి చెప్పాను. విల్హెల్మినా ఆశ్చర్యం పొందింది.

'భూషణ్! మీ దేశం నేను యాత్రలో తిరిగినప్పుడు ఈ అద్భుతాలు చూపించినవారు లేకపోయారు! ఎన్ని నిధులున్నాయో, మీ నాగరికతలో!' అన్నది.

'అవునమ్మా! భారతదేశాన్ని పూర్తిగా అర్థం చేసుకోవాలంటే, అసలు భారతదేశం చూడాలి. అది ఇంకా తొల్లింటి ఉత్తమరూపంలో కాకపోయినా, ఆ రూపాన్ని సర్వవిధాలా దృశ్యం చేయగలిగే రూపంలో పల్లెటూళ్ళలో ప్రత్యక్షం అవుతుంది!'

'అయితే మీ దేశం మళ్ళా రమ్మంటావా?'

'తప్పకుండా. ఈ పట్టు స్వయంగా నేను మీ కుటుంబానికి దర్శకుణ్ణాయి, నా దేశం చూపిస్తాను!'

'కృతజ్ఞులము. ఓహో! ఆ పవిత్రదినంకోసం ఎదురుచూస్తూ ఉంటాను.' డిజాంగ్ గారి అమ్మాయికి పెళ్ళికాగానే, దంపతులిద్దరు 'హనీమూన్' మీ దేశంలోనే గడుపుతారు.

తండ్రి మాటలకు విల్హెల్మినా సిగ్గుపడింది.

నేను బటేవియాలో ఓడ ఎక్కి చక్కని ఓడ ప్రయాణం చేస్తూ, సైగాను పట్టణంలో దిగాను. అచట మూడురోజులుండి జాంగ్ గారి ఉత్తరాలతో వారి స్నేహితులైన కొందరి ఫ్రెంచి అధికారులను కలుసుకొన్నారు. నాకు ఫ్రెంచి రాదు. కాని ఒక తెలుగు తెలిసిన మద్రాసీ సోదరుడు వీరి కచ్చేరీలో గుమాస్తాగా ఉన్నారు. ఆయన మా ఇద్దరిమధ్యా దుబాసీ అయ్యాడు.

సైగానులో చాలామంది తెలుగువారు, ఎక్కువమంది అరవవారూ ఉన్నారు. సైగానునుంచి బయలుదేరి 'టోన్లేసాప్' చేరుకున్నాను. టోన్లేసాప్ పెద్ద మంచినీళ్ళ చెరువు. దానిలో 'సయిమ్ రీప్' అనే నది పడుతుంది. సయిమ్‌రీప్ సరస్సు ఒడ్డున ఈవలావల అంగోర్ వాట్, అంగోర్ థామ్‌లనే శిల్పక్షేత్రాలున్నాయి.

ఆ ప్రదేశాలన్నీ చూచి, ఓడెక్కి ఇండియా చేరి హరిద్వారం వచ్చాను.

ఆరు నెలలు ఏకదీక్షతో పనిచేస్తే, నేను తలపెట్టిన పన్నెండు పంచలోహ ప్రతిమలు తయారుచేశాను. ఈ పనికి సహాయం కాశీనుంచి ఒక మంచి లోహకారుని రప్పించాను. విగ్రహాలు చాలా బాగున్నాయని స్వామీజీ ఎంతో ప్రశంసించారు. ఆ పన్నెండు విగ్రహాలున్నూ, బర్మా, జావా, బలి, కాంభోజ దేశాలలో నేను రచించి సంపూర్ణం చేసిన చిత్రాలు నలభై ఎనిమిదిన్నీ 1935 ఫిబ్రవరి నెలలో ఢిల్లీలో ప్రదర్శించాను.

ఆ ప్రదర్శనం కూడా చాలా జయప్రదంగా జరిగింది. బొమ్మలు ఎన్నో కర్చైపోయినవి. ఒక మహారాజు త్యాగతీ మందిరమని తన విశాల భవన మాలికలో ఒకటి ఏర్పాటుచేసి, నా చిత్రాలు ఒకేసారి ఇరవైకొన్నారు. విగ్రహాలలో ఎనిమిది కొన్నారు. ఈ అమ్మకంవల్ల, నాకు ఆరువేల ఎనిమిది వందల రూపాయలు వచ్చాయి.

స్వామీజీ నన్ను చూచి 'నాయనా! నీ శిల్పవిద్యాభ్యాసం పూర్తికావాలంటే నువ్వు చీనా, జపాను, అమెరికా, యూరపు, ఈజిప్టు, పరిషియాలు కూడా తిరిగిరావాలిసుమా' అన్నారు.

'స్వామీ! మన సంప్రదాయాలకు పూర్తిగా వ్యతిరేకమయిన పాశ్చాత్య దేశాలకు పోవడం నాకంత ఇష్టంలేదండి.'

'ఓయి వెర్రిశిల్పీ! పాశ్చాత్యులు మానుష్యులుకారా! ఏ మహత్తరశక్తి వల్ల భారతీయులు ఉద్భవించారో, ఆ మహత్తర శక్తివల్లనే సర్వమానవ ప్రపంచమూ ఉద్భవించింది. అందరికీ పశుధర్మము సమానం. మానవధర్మమైన

శాస్త్రజ్ఞాన పిపాస సమానం. నిశ్శబ్దమైన కళాతృష్ణ సమానం. ఇంక మార్గాలు దేశకాల పాత్రలనుబట్టి కనపడతాయి. కొన్ని నదులు ఉత్తర సముద్రాలలో, కొన్ని తూర్పు సముద్రాలలో, కొన్ని దక్షిణ సముద్రాలలో, కొన్ని పడమట సముద్రాలలో లయమౌతున్నవి. కొన్ని నదులు మహాసరస్సులలో లయమౌతున్నాయి. ఈనాడు సరస్వతీనది భూమిలోనే ఇంకిపోతున్నది. అలాగే ప్రజాజీవిత ప్రవాహాలున్నూ.'

'స్వామీ! చోరుల జీవితంకూడా ఉత్తమమేనా?'

'దొంగలు నాల్గురకాలు. ఒకడు తిండిలేక దొంగతనం చేస్తాడు. ఒకడు తిండిఉండి లాభంకోసం దొంగ అవుతాడు. మరొకడు దొంగతనం జబ్బువల్ల చేస్తాడు. ఇంకోడు మంచి చేస్తున్నాననుకొని దొంగతనం చేస్తాడు. ఇంకోస్త్రీని చంపడానికి వచ్చే మనుష్యుని చేతిలోని ఆయుధాన్ని, అతనికి తెలియకుండా దొంగతనం చేస్తాడనుకో! దానివల్ల ఒక ప్రాణం రక్షించినవాడవుతాడు కాదా? అది మంచిదా చెడ్డదా? కనక ఇవన్నీ మనం సమన్వయం చేసుకోవడంలో ఉంది. కారణంలేని సంఘటన ఏమీ ఉండదు. అయినా సమగ్ర దృష్టి కలిగిన ప్రతివాడూ జీవితంయొక్క సర్వధర్మాలు గమనించే చూపుతో చూడాలికదా!'

నేను మౌనం వహించి స్వామి మాటలలోని అంతరార్థం గ్రహించుకుంటూ కూచున్నాను.

మా అమ్మగారికి నేను పాశ్చాత్యదేశాలు వెళ్ళడం ఇష్టం లేకపోయింది. స్వామిజీ ఆమెను సమాధానపరచారు.

1935 1915 అక్టోబరు నెలలో బయలుదేరి నేను బొంబాయిమీదుగా ఓడమీద ప్రయాణమై బాస్రా చేరుకున్నాను. పెరిశియాదేశమూ, మెసపొటేమియా ముందు చూడడం ముఖ్యమనుకున్నాను. పెరిశియా నేటి ఇరాను, పూర్వకాలపు పారశీకము; భరతదేశంతో అత్యంత పురాతన కాలంనుండీ గాఢసంబంధాలు సంపాదించుకున్నది.

వేదకాలంనాటి అసురదేశము. పురాణకాలంనాటి గాంధారము అది. ఈ దేశానికీ ఆంధ్రదేశానికి ఏదో సంబంధం ఉంది. ఈ రోజున ఆంధ్రులు అయినసరమజ్జా అని అంటూంటారు. అది 'అహురమజడా' యొక్క మారురూపమేమో? ఇవన్నీ నా విపరీతాంధ్రత్వంలోని వెర్రికొమ్మలని స్వామిజీ నవ్వుతూ అనేవారు. నేను నా వాదన నిజమనేవాడిని. నిజమయి ఉండవచ్చునని స్వామిజీ అన్నారు.

బాస్రాలో దిగి, బాగ్దాదుపోయి, అక్కడ మకాం పెట్టుకొని, టైగ్రీస్, యూఫ్రెటిస్ నదీతీరాలలోనూ, దూరంగాఉన్న ప్రాచీన సుమేరుదేశ, చాల్డియన్ దేశ, అసురదేశ మహాశిల్పాలన్నీ చూచాను. ఎన్నో శిల్పాలు యూరపుఖండ రాజ్యప్రదర్శనశాలల్లో అమెరికా ప్రదర్శన శాలలో, టర్కీ ప్రదర్శనశాలలలోనూ ఉన్నాయి.

ఈ ప్రాగ్చారిత్రక యుగాలు క్రీస్తుపూర్వం 5000 బి. సి. నుంచో, ఇంకా అంతకన్న ప్రాచీనకాలంలో ప్రారంభం అవుతాయి. అనేకులు పాశ్చాత్యపండితులు, ఈ ప్రాచీన చరిత్ర సామగ్రి సమగ్రంగా పరిశీలించి, చరిత్రలు వ్రాశారు. గ్రామాల కదుట ఊరు, నిప్పూరు, కిరుపూరు, అసూరు అని పేర్లు ఉన్నవి.

వీరు భరతక్షేత్రంనుంచి వలస వచ్చారని పాశ్చాత్య పండితులు కొందరు వ్రాస్తారు. సుమేరు పర్వత ప్రాంతంనుంచి సింధుతీరంలో ఉన్నవారుగనుక వీరికి సుమేరులని పేరు వచ్చిందని నా ఉద్దేశం. వీరిదేవుడు సూర్యుడు. సుమేరియనుల సమితి, లేక సెమిటిక్ జాతివారు ఓడించి, వారదేశంలో రాజ్యాలేర్పర్చారు. ఆతర్వాత పర్షియానుంచీ, సింధునదినుంచీ వచ్చారు. ఆతర్వాత పెర్షియనుమీడులు ఆ దేశం ఆక్రమించారు. ఈ రాజ్య పరంపరల చిహ్నాలు మహాశిల్పాలై, మెసపొటేమియా పరిశోధనలలో ఉన్నాయి.

ఆతర్వాత అసురరాజ్యాలు వచ్చాయి. వారినే అస్సీరియను లంటారు. వీరు సుమేరియనుల తర్వాత వచ్చారు. అక్కడినుండి సెమిటిక్ హిట్టయిట్ రాజ్యాలు వచ్చాయి. మన దేశంలో సింధునదీతీరంలో మొహంజదారో బయల్పడిన సంస్కృతికీ ఈ సంస్కృతికీ చాలా చుట్టరికం ఉంది.

యూఫ్రటిస్ టైగ్రిస్ నదుల మధ్యదేశమే ఆదాము అవ్వల ఈడెను, దేశమట. ఇవన్నీ సెలక్షనులలో చూచుకొని, నేను పర్షియా దేశం వచ్చాము. మొదట టెహరాన్ వెళ్ళి అచ్చట విహ్నావే చూచాను.

దారిలోనే బాబిలోనియా అను పట్టణం చూచాను.

ఇరాన్ అంటే ఆర్యను అన్నమాట. ఇరాన్ దేశము అంటే ఆర్యదేశ మనే!

పెర్షియా చుట్టు ఎత్తైన కొండలున్నాయి. ఆ కొండలలో రాజులు తమ శవాలను పాతిపెట్టడానికి గుహలు నిర్మించుకొన్నారు. ఆ గుహాముఖా లంతా అద్భుత శిల్పసంస్కృతి నిండి ఉన్నది.

14

లోకసౌందర్యము మూర్తికట్టిన లోకశిల్పం దర్శించిన ప్రతి రసహృదయుడూ రాకాచంద్ర కిరణకాంతి స్నాతమైన చంద్రశిలలా కరిగిపోతాడు. గాఢ కామేచ్ఛతో సుందరియైన ప్రియురాలి శయన మందిరానికి పోయిన నాయకునిలా అర్ధ్రజీవియై పోతాడు.

బాగ్దాదుపట్టణం వెళ్ళినప్పుడు, ఆ వీధులన్నీ తిరుగుతూ అరబ్బీనైట్సు కథలకు పుట్టినిల్లయిన హారూన్ అల్‌రషిద్‌గారి భవనం ఊహించుకొన్నాను. ఆనాటి దివ్యసుందరుల గాథలు కళ్ళకు కట్టాయి. నిజంగా ఆదేశంలోని వనితలందరూ సుందరులే. సాయంకాలాల్లో వారి మేడలపైన కొందరు బాలికలను చూచాను. అరబ్బీ నైట్సులోని హూరీలు నాముందు నాట్యం చేసినట్లే అయినది.

నన్నూ ఏ ఉత్తమ కు[illegible] [illegible]మైనా ఈ పూట మా యింటికి భోజనానికి రండి అని పిలిచి చక్కగా [illegible]పైని కూర్చుండబెట్టి తీయటి పర్బతులను, [illegible] తింపిస్తూ, డల్సిమియరు వాద్యం [illegible] మీటుతూ దానిమ్మపండు గింజల ఎరుపు [illegible] [illegible] గొంతుకతో పాడుతూ నన్ను ఏ అప్సరోలోకానికో తీసుకొనిపోతారా అని ఊహించుకొన్నాను.

నా చిత్రలేఖనాలు [illegible] భవనంలో ఉన్న ఒక అరబ్బీ ఉద్యోగి చూచి చాలా ఆనందించాడు. ఆ అరబ్బీ ఉద్యోగి అమృతసర్ విశ్వ విద్యాలయంలో ఎం. ఏ. పరీక్షలో కృతార్థుడైనాడు. ఇంగ్లీషు ఆంగ్లేయుల వలెనే మాట్లాడగలడు. ఆయన పేరు ఖాలిద్-ఇ[illegible] [illegible].

ఆయన ఇంటికి నేను ఒకరోజున తేనీటివిందుకు అతిథి నయ్యాను. ఆయన సహోదరి టర్కీదేశ రాజధాని అంకారాలో బి. ఏ. చదువుకొంటున్నది. ఆమెకు టర్కీలో పరదా లేదు. కాని బాగ్దాదులో పరదా ఉన్నది. ఆమె తన ఇంటిలో చదువుతున్న వారికి డను, నూతాన్ని చాలపసలకడిచు పరదా పాటిం చరు. సకల అరబ్బీయ రాజ్యాలు కలిసి ఒక ఉత్తమ సంయుక్తరాజ్యం కావా లని ఆమె వాదన. అమెరికా సంయుక్త రాజ్యాలవంటి సంయుక్త రాజ్యసంస్థ ఉండాలని ఆమె వాదించింది. అనేక శాస్త్రవిషయాలలో ఆమెకున్న అసమాన జ్ఞానం నాకు ఆశ్చర్యం కలిగించింది. ఆమె చిత్రలేఖనముకూడ అంకారాలో నేర్చుకొనుచున్నది. తమ దేశములో బయల్పడిన అతి ప్రాచీన నాగరికతలను గూర్చి బాగా చదువుకొన్నది.

ఆమెయే సుమేరు, ఖాల్డియా, అస్సీరియా, ఎలామైటు, ఇరానియను సంస్కృతులగూర్చి నాతో చాలా కాలం చర్చించింది.

ఇరాఖ్‌లో దొరకిన పూర్వసంస్కృతిని పాశ్చాత్యులందరు తమ దేశాలకు తరలించుకొనిపోవుట కామె ఎంతయో ప్రచారము వెలిబుచ్చుతూ, తనకే శక్తి యుండిన, పాశ్చాత్యదేశాల మ్యూజియంలలో ఉండిన శిల్పవస్తుకోటిని తిరిగి తీసు కొనివచ్చి బాగ్దాదులో ఒక పెద్ద ప్రదర్శనశాల నిర్మించి అందులో ప్రదర్శింతు ననియు చెప్పినది. ఆమె పేరు అజరా-బిన్-తె-ఒమార్.

నేను మీతో పూర్తిగా ఏకీభవిస్తానన్నాను.

అజరా: మీదేశంలో మా ముస్లింస్త్రీలు ఏస్థితిలో ఉన్నారు?

నేను: మా దేశంలో ముస్లింస్త్రీలు చాలా వెనుకబడి ఉన్నారు. పరదా పోలేదు. కొంతమంది పెద్ద కుటుంబంవారూ, ఉద్యోగులూ పరదాలు తీసి వేశారు. భోజాలుమాత్రం చాలా ముందుకు వచ్చిఉన్నారు.

అజరా: మా అన్నగారు చాలాసార్లు బొంబాయి, కరాచీ, ఢిల్లీ మొదలయిన ప్రదేశాలు వెళ్ళి వచ్చారు. ఆయన తెలుసుకొన్నవన్నీ నాతో చెబుతూ ఉంటారు.

"నేను ప్రభుత్వ వ్యవహారాలవల్లనూ, సరదాగానూ మూడుసార్లు మీ దేశం

తిరిగా[illegible] [illegible] [illegible] ఒకసారి [illegible] తిరగాలనుకొంటోంది” అన్నా[illegible].

నేను: [illegible] వచ్చి మీ దేశం అంతా తిరగాలని నేనూ కోరు [illegible]. మీలో ఉత్తమ కవి ఇక్బాల్ గారూ, ఉత్తమ శిల్పి చాగ [illegible] ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. నాకు మీ అరబ్బీయ సం[illegible]. ఏదో పరమ మధురమైన మార్దవము కనబడుతుంది. నిజంగా [illegible]. ఒక సంస్కృతి, ఇంకో సంస్కృతికి వ్యతిరేకంగా ఉండ [illegible].

అజా: [illegible] మహా ముస్లిం కవులు మీ దేశ భాషలలో కవిత్వం ఏమన్నా [illegible].

నేను: [illegible]! [illegible]లో నజురుల్ ఇస్లాంగారూ గుజ[illegible] గారూ, తెలుగులో ఉమర్-ఆలీ-షాగారు కవిత్వాలు [illegible].

[illegible] ఆజరాకన్య అందమునకు మనస్సులో [illegible] నా [illegible] వచ్చేశాను.

15

[illegible] మహా మధుర కవి ఒమార్ ఖయ్యాం జీవించిన [illegible] ప్రత్యక్షం అవుతాయి అన్న ఏదో పులకరింపు, ఏదో మహానుభూతి, నాకు [illegible]త్వం కలిగించినవి.

[illegible]మంది ‘ఒమార్’ పేరు ఎరుగరు. ఆ మధుర కవిపేరు వారి [illegible]. ఆయన వేదాంతమూ వారి మతానికి దూరం. ఆయన [illegible]; [illegible]. అతని పేరు ‘ఒమారు’. పరషియాకు విరోధ అయిన ఖాలి[illegible] జ్ఞాపకం చేస్తుంది ఆ అమృతకవి పేరు.

నేను [illegible] వెళ్ళాను. నిజంగా ఈ నాడు ఆ నగరంలో వెనకటి సౌందర్య [illegible] లేదు. నేడది నిశాపురం. ఈనాడూ అక్కడ ఒమారు చెప్పినట్లు చక్కని కుండ సామాను చేస్తారు. ఒమారు వర్ణించిన అందమైన బజారులు ఈ రోజున ఏవి? అతను చదివిన మద్రసా ఏది? అతడు వర్ణించిన మైదానం ఎక్కడ?

ఒమారు గోరీ చూచాను. అక్కడ ప్రసిద్ధుడైన ఫరీద్-ఉద్-దీన్ గోరీని చూచాను. ఆయన గోరీ పక్కనే ఇమామ్ ‘జడాహ-మహరుఖ్’’ మసీదూ చూశాను. చక్కని నీల గుంబాజ్‌తో ఆ మసీదు సుందరమైన శిల్ప రూపం. ఆ మసీదు ఆవరణలో తోటలో ఒమార్ గోరీ ఉన్నది. అతడు తన [illegible] చెప్పకొన్నట్లు అతని గోరీ పూవుల వర్షం కురిసే చోటనే ఉన్నది. నాకు కన్నీరు తిరిగింది.

నిషాపూర్ అత్యంత పురాతన నగరం. క్రీస్తుశకం మూడవ శతాబ్దంలో

నస్సేనియన్ రాజు ఒకడు [illegible], [illegible] నిషా పూరు అయింది.

క్రీస్తుశకం 1038 [illegible] రాజ ధాని చేసుకొని రాజ్యం స్థాపించారు. [illegible] 'మాలిక్ షా' కాలంలో నిషాపూర్‌లో ముగ్గురు సహాధ్యాయులు మిత్రులు ఉండే వారు. వారే మహాకవి ఒమర్ ఖయ్యాం, మహామంత్రి నైజామ్-ఉల్-ముల్క్, హాసన్ బిన్ జబ్బా (స్వర్గం చూపిస్తానని కోటకొండలకు తీసుకెళ్ళి హంతకులుగా [illegible] పాతల స్వర్గం చూపి వారి అస్తిత్వాన్ని చంపేవాడు) నాయకుడు '[illegible]' యున్నా. ఈ ముగ్గురిలో ఎవరు జీవితంలో ముందుగా అభివృద్ధిలోకి వస్తారో, అతడు తక్కినవారికి సహాయం చేయాలని వారు ముగ్గురూ [illegible] శపథాలు తీసు కున్నారట. ఆ శపథాలు వారు నిలుపుకున్నారు.

ఒమార్ చనిపోయిన కొన్ని సంవత్సరాలకు ఈ పట్టణాన్ని [illegible] పూర్తిగా దోచి నాశనం చేశారు. ఆ తర్వాత పునరుద్ధరించబడి [illegible] వృద్ధి పొందింది నగరం. అయినా భూకంపాలు, [illegible] ఈ తోటల నగరాన్ని రూపుమార్చి నేటి [illegible] నగరాన్ని [illegible] అర్పిస్తున్నవి.

ఈనాటి ఇరుకు సందులు, దుమ్ము బజారులలో [illegible], ఆనాటి ఒమారు నగరానికి స్మృతిచిహ్నమాత్రం.

ఒమారు '[illegible]' (Rubayat) గ్రంథం చక్కని [illegible] ఉన్నది నా దగ్గర ఉంది. అందులో ఒమారు గోరీ తోటలోని గులాబీ పూవుల రేకులు కొన్ని ఉంచాను. ఒక చక్కని శిల్ప రూపమున్న మృణ్మయ కలశము, [illegible] ప్రార్థన రత్నకంబళి ఒకటి, ఇంకను కొన్ని వస్తువులు, ఆ ప్రదేశంలో [illegible] పూర్వ నాణేలు కొన్ని సంపాదించి, వెంటనే పరిషియాను మునీ [illegible] పవిత్రమైన 'మషాద్' పురం చేరుకున్నాను.

ఏది ఒమారు తిరిగి సారాయి [illegible]? ఏ తోటలో తిరిగినాడు? వెలుగు కిరణాలు పడిన సుల్తానుగారి భవన [illegible] ఏది? ఎక్కడ ఒమారు? అని ఆలోచించుకొంటూ నాలుగు గంటల ప్రయాణపు బస్సులో 'మషాద్' చేరుకున్నాను. దారిలో హసనాబాద్ చూచి అబ్బాస్ షా [illegible] చూచాను.

ఇరాన్‌లో షియా ముస్లింలకు మషాద్ అత్యంత ముఖ్యమైన పవిత్ర ప్రదేశం. ఇక్కడ వారి ఎనిమిదవ ఇమామ్ రిజాగారి దర్గా ఉన్నది. దీనిని వీరు మక్కాతో సమంగా చూస్తారు. 'నజాఆఫ్' నగరంలోని దర్గా, కర్బలాలోని హుస్సైన్ దర్గాకూడా వీరికి పవిత్ర ప్రదేశాలు. రిజాఇమాం మొహమ్మదు వారి తర్వాత ఎనిమిదవ ఇమాం. ఈయనను హారూన్-అల్-రషీద్ ఖాలిఫ్ గారి కూతుర్ని ఇచ్చి వివాహంచేసి గౌరవించారు. ఆలీ-రషీద్ కుమారుడు మామాన్ గారు రిజాగారికి విషం యిచ్చి చంపించివేశారు. ఖాలిఫ్ హారూన్ గారి గోరీ, రిజాగారి గోరీ దగ్గరే ఉంది.

16

నేను మాషాద్ పట్టణాన్నుంచి ఇరాన్ జాతీయ మహాకవి పుట్టి నివసించిన ప్రదేశం చూడాలని 'టూస్' నగరం చేరుకున్నాను.

టూస్ నగరం 'అవెస్తా' పార్శీ మతగ్రంథమంత పురాతనం. ఆ పవిత్ర గ్రంథంలో ఉన్న 'తుష' మహానాయకుడు. అతడు తురాన్ దేశ విజేత. అయనే ఈ నగరం నిర్మించాడట. అలెగ్జాండరు ఈ నగరం దర్శించాడు. మంగోలులీ నగరాన్ని పూర్తిగా ధ్వంసం చేశారు.

కాని నేడు ఎంత శిథిలమై ఉన్నా, ఫిర్దౌసీ మహాకవి ఈ నగరంలో జన్మించి, జీవించిన కారణాన ఈనాటికీ ఈ ప్రదేశం లోకానికంతకూ పవిత్రం అయింది.

'ఒమార్ ఖయ్యాం' మహాకవి అని పాశ్చాత్య ప్రజలకు తెలియకపోవచ్చును గాని ఫిర్దౌసీని ఎరుగని పారశీకుడొక్కడైనా లేడు. నన్నయ్య, తిక్కన్న, పోతరాజులను ఏలా సర్వాంధ్రులూ పూజిస్తారో అలాగే ఫిరదౌసీని ఇరానీయులు పూజిస్తారు.

ఫిర్దౌసీ క్రీ. శ. 935 సంవత్సరంలో టూస్ నగరంలో జన్మించాడు. 1025 లో అక్కడే చనిపోయాడు. బ్రతికి ఉన్న 90 సంవత్సరాలలో అనేక సుఖాలు, కష్టాలు, జీవిత విజయాలూ, దుర్గతులూ అనుభవించాడు. గౌరవమూ అగౌరవమూ పొందాడు. ఈ మహాకవి ప్రపంచోత్తమ గ్రంథాలలో ఒకటయిన 'షానామా' అనే ఉత్కృష్ట కావ్యాన్ని రచించాడు.

ఫిర్దౌసీ అంటే 'స్వర్గధామం' అని అర్థం. ఈతడు అత్యంత పురాతనమైన ఇరానియన్ వంశాలవాడు. అరబ్ సంస్కృతిని టూస్ నగరమూ, ఇరానూ భరించలేక పోయింది. దేశం అంతా తిరుగుబాటు చేసింది. ఆ తిరుగుబాటు యొక్క దీప్తకంఠమే ఫిరదౌసీ. ప్రాచీన వీరుల ధీరోదాత్తత, 'మాదేశం గొప్పదిపోలేదన్న' దేశభక్తి అకుంఠితమై, మహాగంభీరమై, అతని వాణిలో ప్రవహించింది.

ఈ ధీరగాథాలాపనంలో ఈతని పూర్వీకుడు 'దకీకి' కవి. కాని టుర్కోమాన్ హంతకుడొక డాతని ప్రాణం దొంగబాటుకు గురిచేశాడు. ఆ 'దకీకి' కవి స్వప్నంలోవచ్చి తాను ప్రారంభించినపని ఫిరదౌసీని సంపూర్ణం చేయమని కోరినట్లు ఫిరదౌసీ చెప్పుకున్నాడు.

జరాతృష్టునిగూర్చి వేల పద్యాలలో పాడిన దకీకి కవిత్వం తన 'షానామా'లో ఫిరదౌసి చేర్చుకున్నాడు. ఈ గ్రంథం ప్రారంభించేసరికి ఫిరదౌసీకి 40 ఏళ్ళున్నాయి. ఒక్క కొడుకూ పోయాడు. ఆ విచారగానమూ, ఈ ఉత్కృష్ట కావ్యంలో శోకరాగాలు పాడుతుంది. ఒక్క కూతురు అతని జీవితాంతంవరకూ పరిచర్య చేస్తూ బ్రతికి ఉంది.

ఈ మహాకావ్యం తలపెట్టి ఫిరదౌసీ గజనీ మొహమ్మదు రాజసభకుపోయి, అక్కడ సభోవత్నుడై అరవైవేల ద్విపదలుగా షానామా రచించాడు. ఆ

గ్రంథాన్ని గజనీ మొహమ్మదు చాలా మెచ్చుకొని, [illegible] ఇస్తానని అన్నాడు. కాని గజనీ సుల్తాను [illegible] అరవైవేల బంగారు దీనారాలు [illegible]. దానితో ఈ దెబ్బతినిపించిన మనసుతో కవి [illegible] తాను దేశంవదలి పారిపోయాడు.

మొదట [illegible] గజనీ మొహమ్మదు [illegible] లో ఏకశిలగా తీసుకున్నప్పుడు [illegible] ఆగ్రహంతో [illegible]. నేను కోపంతో ఆహారం అంతా [illegible]. కైనా గజనీని [illegible] ఒకటి [illegible]. [illegible] నీడలేక తిరిగి చివరకు [illegible] సుల్తాను [illegible] అతను చేరాడు. 'యూసుఫ్ జులైఖా' అనే కావ్యం రచించి ఆ సుల్తానుకు అంకితం చేశాడు.

తన ప్రాణం తన గ్రామంలోనే [illegible] తన పుట్టిన నగరం చేరి అక్కడ దుఃఖంతో ప్రాణాలు విడిచాడు.

అక్కడ గజనీ మొహమ్మదు [illegible] పారిపోయినప్పటినుంచి కించపడి తన మంత్రిన్నీ, [illegible] ప్రాణస్నేహితుడూ అయిన 'అల్ [illegible]' సలహా పాటించి తనకడనుండి పారిపోయిన [illegible] వేల బంగారు దీనారాలూ ఒంటెలపై ఎక్కించి [illegible]. [illegible] శవాన్ని తీసుకుపోతున్నారు.

[illegible] ఆతని తోటలోనే సమాధి చేశారు. [illegible] అవడంవల్ల సాధారణ ముస్లిం సమాధి స్థలంలో కొంపను మతకర్తలు అడ్డం పెట్టారు.

ఎక్కడ ఉన్నది [illegible] నగరం అంతా [illegible] శిథిలాలకన్న పాడైన స్థితిలో ఉన్నది. అక్కడ కొంపను ఇది అని [illegible] దగ్గర ఒకస్థలం చూపించారు. ఆ ప్రదేశమేనని [illegible].

ఓ మహాకవీ! నీకవిత్వమే ఆకాశాన్ని అంటే [illegible]. నీకు నీదేశస్థులే ఒక భవనం కట్టలేకపోయారాలే [illegible] ఉత్తమ కావ్యం మసక మసక [illegible] వెలుగుతూ ఉన్నది.

ఆ సాయంకాలం ఆ శిథిలాలలో [illegible] హృదయాంజలి అర్పించాను.

17

1935 డిశంబరు నెలాఖరుకు ఈజిప్టు చేరాను. [illegible], తీబ్సు, కొనారక, మెంఫిస్ పట్టణాలలో ఉన్న ప్రాచీన ఈజిప్టుదేశ సంస్కృతి దర్శించి, 1936 జనవరిలో గ్రీసుదేశం చేరాను. అథెన్సు, [illegible], ఒలింపసు, కొరిన్తు, డెల్ఫీ మొదలయిన ప్రదేశాలు చూచి, ఇస్తాంబులు పట్టణం చూచాను. అక్కడనుంచి [illegible], [illegible] పట్టణాలు మాసి, [illegible] చేసుకున్నాను. ఇటలీలో రోము, [illegible], [illegible], నేపిల్సు [illegible] యిన శిల్పక్షేత్రాలు దర్శించి, ఉత్తరాఫ్రికా మొరాకో 1936 మార్చిలో చేరాను. ఫెజ్, ట్యూనిస్, సహారాలో చాలా కొద్ది భాగం చూచుకొని, అక్కడనుండి

స్విట్జర్లాండ్, [illegible] [illegible], [illegible] మొదలయిన ప్రదేశాలన్నీ చూశాను.

[illegible] పారిస్ నగరం [illegible]. పారిస్‌లో లౌవర్ ప్రదర్శనశాల [illegible], మాన్సెట్, [illegible] దేవాలయం మొదలైనవి [illegible].

[illegible] దర్శనం చేశాను. రష్యాదేశంలో, శిల్పక్షేత్రాలను చూడటానికి, [illegible] శిల్పం దర్శించడానికి పూర్తిగా ఒకనెల ఇరవై రోజులు [illegible].

[illegible] జూలై పదవతారీఖునరకు నాక్వె స్వీడనులు చూచి, [illegible] చేశాను. ఇంగ్లండు, స్కాట్లండు, వేల్సు, అయిర్లండులు దర్శించి [illegible] అయింది. సెప్టెంబరు మూడవ తారీఖున బెల్జియంలో [illegible] ఆక్టోబరు పదిహేనవ తారీఖు [illegible] మహా [illegible]. అక్కడ అక్టోబరు ఇరవై తారీఖు [illegible] నా చిత్రలేఖ ప్రదర్శనసమయంలో ఉన్నాను. ప్రదర్శన [illegible] పత్రికలు [illegible] మెచ్చుకుంటూ వ్రాశాయి.

1937 [illegible] నెలలో మళ్ళీ నాదేశం చేరుకున్నాను. దేశాలు తిరగడం [illegible] పోతుంది. 1937–38 సంవత్సరాలు రెండూ [illegible] భారతదేశ క్షేత్రాలన్నీ దర్శించాను.

ఇన్ని దేశాలు తిరిగి నన్ను నేను కర్మపీడితుణ్ణి చేసుకోనేందుకే కాదు? ఏదో నాలో అసంతృప్తి బయలుదేరింది. ఒక్కొక్క మహాశిల్పమే దర్శించి నా శిల్పశాస్త్రాన్ని [illegible] ప్రశ్నలు పుట్టాయి.

నాలో [illegible] ఎంత? ఏమి నేను రచించాలి? ఏ మహాభావం మూర్తించగలను? యూరప్‌లో ఈ ఆవేదనే అనేక వెర్రితలలు వేసింది. డాడాయిజము, [illegible], క్యూబిజము, సింబాలిజము, క్రిమిటిజము ఇలా అని, వారేమీ [illegible] మెటిఫిజికలదయం కాని, స్థాయి చిక్కని ఆరాటంలో అన్ని వైపులకూ శిల్పులూ చిత్రకారులూ పరుగు లిడుతున్నారు.

దేశకాల పాత్రలనుపట్టి, మార్పులు రావచ్చును. శిల్పం అంతా ఒకే నది కావాలి. అది కొండల్లో ఒక విధంగా ప్రవహిస్తుంది, బయళ్ళలో ఇంకో విధంగా దూకం చేస్తుంది. వేసంకాలంలో నీలజలాలతో కృశాంగి అవుతుంది. వానాకాలంలో మహావేగమై గట్టులు పొర్లి ప్రహిస్తుంది. అంతేకాని సంవత్సరానికో కొత్తనది వాన చూపికొల్వలా బయలుదేరగు!

అసంతృప్తి, ఆవేదనా కలలలో శాంతిని ప్రసాదించవు.

నాదేశం తిరగటములోనే నాజీవియొక్క స్థాయీభావం ప్రత్యక్షం అయింది. అది దూరదూరాననే! ఆ స్థాయిని నాకు సన్నిహితంచేసుకోవడం ఎలాగు? యూరపునుంచి వచ్చినప్పటినుండీ ఈ అసంతృప్తి నన్ను వాత్తుకు పోయింది. ఒక చిత్రము పూర్తిగా రచింపలేను, ఒక శిల్పమూ పూర్తిగా విన్యాసం చేయలేను.

...తలుగా కొన్ని, రంగులు కలుగు ...లుగా కొన్ని. రూపం తేలని మూర్తులు, భావం తేలని కలయికలు. స్వప్నంలా తొలగి ...చెనాదింప్ప ప్రైపోయినవి.

నేను స్వామిజీదగ్గరకుపోయి, 'స్వామీజీ! నాలో ఉన్న క... నాశనం అవు తున్నదా?' అని అడిగాను.

'ఓయి శిల్పి! నీలో సగం లోపలగా ఉంది. నువ్వు పాశ్చాత్యదేశాలు దర్శించావు. విశ్వమైత్రి, సుశీలలతో చేసిన స్నేహానుభూతి రహస్యం కొంచెం నాతో చెప్పావు. నీలో లోపయిన ఆ సగమేమిటో ... ప్రకాశించు తేకే పోయావా? నీ యూరపు యాత్రలలో, ఏవో వారి ... నెం ...నిక్కన్నాను భావించాను అని నాతో చెప్పావు ... కనుల ... నా ... శిల్పం దగ్గర కన్నుల నీరు తిరిగినది అన్నావు. వారంతా ... ఏవో మహత్తరమైన బాధ అనుభవించావు... నువ్వు ... ఇంకా దాటలేదోయి. నువ్వు నీ అర్ధభాగాన్ని వెదకి ... ప్రత్యక్షం చేసుకో! ఆ తపస్సుతో, ఆ దర్శనంతో నీకు సిద్ధి సంభవిస్తుంది' అని స్వామిజీ నాకు ఉపదేశించారు.

ఆయన మాటలు నాకేమీ అర్థంకాలేదు.

18

నా శకుంతల నన్ను విడిచి పది సంవత్సరాలైంది. ఆమె ... ప్రతి ఉత్తమ శిల్పంలోనూ నాకు ప్రత్యక్షమయ్యేది. పాశ్చాత్య ... లలో ఆమె విలాసాలు చూచాను. 1938 ... జపాను దేశాలు దర్శించినప్పుడు, జపాను శిల్పవిన్యాసంలో హృదయంగా, చీనా శిల్పా లలో ఆమె యోగమూ ప్రత్యక్షమయ్యాయి. భారతీయ శిల్పంలో నా శకుంతలా దేవి దివ్యత్వమే నా బ్రతుకును పవిత్రంచేస్తూ ఎదురు ...

చీనా జపానుదేశాలు తిరిగితిరిగి మళ్ళీ వస్తూంటే నాకు అంగకోరవాటు శిల్పమూ బరోబుదూరు శిల్పమూ తిరిగి దర్శించాలని కోర్కె కలిగింది. అంగ కరువాటు ప్రయాణం అంతా నా మనోవీధిలో ప్రత్యక్షం అయింది.

అంగకర్ వాట్‌లో, అంగకర్ థామ్‌లో పదిహేను రోజులు మకాము వేసి ఆ శిల్పమూ, ఆ గుడుల అందమూ అన్నీ గమనించాను. ఈ శిథిలాలయా లున్న ప్రదేశమంతా, ఒకనాడు మహాపట్టణం. కాంబోడియా లేక కాంభోజ దేశానికి ఇది రాజధానిగా ఉండేది.

తమ సంస్కృతిని పరదేశాలలో ప్రజ్వలింపచేసే, అనాగరకమై, రాక్ష సమై ఉన్న ఆ దేశాలను నాగరికతలో నింపిన పూర్వ భారతీయులు మహోత్త ములు కదా!

ఎక్కడి మలయా ద్వీపము! ఎక్కడి భారతదేశం! ఆస్ట్రేలియా, అమె రికాలను నెగ్గి, అక్కడ రాజ్యాలు నెలకొల్పడానికి పాశ్చాత్యులు ఎంతో కష్ట పడ్డారు. కాని భారతీయులు ప్రజలను తమవారిగా చేసికొని, వారితో సంబంధ బాంధవ్యాలను నెరపుతూ నూత్న రాజ్యాలు నెలకొల్పారు.

[illegible], [illegible], బోర్నియో, సుమత్రాలన్నీ మలయద్వీపాలుగా పరిగణించబడేవి. ఇండో-చైనాకు కూడా మలయద్వీపమనే పూర్వనామం. ఈ దేశంలో [illegible] ఉన్నప్పటికీ, ఆర్యేతరమైన మంగోలియను జాతి అన్నాములు, [illegible] దక్షిణ చీనావారను ఈ దేశం అంతా [illegible]. భారతదేశ తూర్పుతీరస్థమైన కళింగ, చాళుక్యాంధ్రులు, [illegible] కాల, అనంతరకాల ఆంధ్రులును ఇండో-చీనా [illegible] ఓడ వర్తకానికి వెడుతూ ఈ దేశంలో కొన్ని ప్రదేశాలు [illegible] చేసుకున్నారు.

[illegible] ఈ దేశవాసులకు [illegible] అని పేరు పెట్టి రాజ్యస్థాపనం చేశారు. [illegible] ఉండవచ్చును. ఈ రాజ్యవంశీకులు [illegible], వారితో వచ్చిన క్షత్రియుల పెళ్లి చేయించారు. [illegible] రాజులలో శ్రుతవర్మ యశోవర్మలు ప్రఖ్యాతులు.

[illegible] పూర్వీకులు తలవడంచేత దీనికి కంబుజ లేక కాం[illegible] అని పేరు పెట్టారు. ఈ కుటుంబాలు రెండై, రెండు రాజ్యాలు స్థాపించాయి. ఆ కాలమ్లో ద్వితీయ రాజ్యంపేరు చంప.

[illegible]. ఈ ఆంధ్ర వంశీకులే ఇప్పటికీ [illegible] ఈ రాజ్యాన్ని రాజ్యంచేస్తున్నారు. వీరి ఆచారాలు [illegible] ఆచారాలే. [illegible] పట్నం ఇప్పటి రాజధాని. ఆనాడు [illegible] (కవచధరులు) వారిస్థానం అంగకరవాసమనీ, అంగకర గ్రామమని ఆ రెండుగా మహాపట్టణం విభజించారు.

బ్రాహ్మణులలో ప్రసిద్ధి గాంచిన వాడు కౌండిన్యుడను బ్రాహ్మణుడట. అతడే ఈ రాజ్యాను క్రీస్తు వెనుక ఆయిదవ శతాబ్దిలో స్థాపించాడు. తర్వాత దివాకరుడను బ్రాహ్మణుడు నవమ శతాబ్దిలో ఈ రాజ్యం రెండుగా చీలి నప్పుడు మళ్ళీ కలపటానికి కారకు డయ్యాడు

ఇప్పుడు అంగకరగ్రామంలో జయవర్మ క్రీ. శ. 900 లో కట్టించిన గుళ్లు చాలా కనబడుతాయి ఈ పడులచుట్టూ ప్రాకారం నాలుగుమైళ్ళ పొడుగు ఉంటుంది. గోడ ఎత్తు ముప్పది అడుగులు ఉంటుంది. ఇక్కడే మహారాజ మందిర చిహ్నాలు కూడా కనబడుతాయి. ఈ ప్రాకారానికి చుట్టూ అయిదు గోపురాలున్నాయి.

ఈ గుళ్ళల్లో కాంభోజ దేశస్థాపకుడైన కంబుజ బ్రాహ్మణుని యందు భక్తిని తెలపడానికి నిర్మించిన బయోం లేక బ్రహ్మగుడి. అదే ముఖ్యమైనది. బ్రహ్మ నాలుగు తలలు చెక్కిన ఏభైశిఖరాల్ గుడి ఆవరణంతా నిండి ఉన్నాయి. లోపల బ్రహ్మ విగ్రహం ఉండేది. తర్వాత బుద్ధవిగ్రహం పెట్టినారు.

ఈ గుళ్ళల్లో అలంకార శిల్పం అత్యంత శ్రుతి స్వరూపమై, శక్తివంతమై ప్రత్యక్షం అవుతుంది. రామాయణ గాథలు, నాట్యస్త్రీలు ఈగుళ్ళల్లో, మండపాలలో నిండి ఉన్నాయి.

ఆం [illegible] వా[illegible] [illegible] వాస్తుకంపద ఉత్తమంగా ఉంది. ఈ శిల్ప [illegible] [illegible] అపరిణమిచ్చిన లోతయిన ఆ[illegible] ఉ[illegible] ఇక్కడ [illegible] [illegible] [illegible] ప్రవేశించింది.

కాం[illegible] [illegible] [illegible] పోయింది. కాంభోజ దేశాన్నుంచి సరాసరి [illegible] [illegible] [illegible] సంస్కృతపు [illegible]! ఈ శిల్ప [illegible] [illegible] [illegible] [illegible] అద్భుత సాక్ష్యా[illegible] [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] ఎక్కు[illegible] [illegible] చేస్తున్నారు. [illegible] [illegible] [illegible], కాం[illegible] [illegible] యాత్రలు ఎప్పటికీ [illegible].

మా అమ్మగారిని [illegible] [illegible] [illegible] హరిద్వారం చేరి, ఒక్కొక్క [illegible] [illegible] [illegible]. [illegible]. [illegible], [illegible], జావా, బలి, కాం[illegible] [illegible] శిల్పాలు [illegible] [illegible] [illegible] ఎన్నైన [illegible].

[illegible] [illegible] [illegible] [illegible] — [illegible] అంతర్భాగంలా అను కున్నారు. కాలం [illegible] [illegible] [illegible]. [illegible] మే [illegible] తీసుకుంటూ ఉం[illegible]. [illegible] [illegible] కష్టాలను; అతను [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] సుందర మూర్తి అ[illegible].

[illegible] భగవంతుడని నా [illegible] కాదు, దేవత అవుతాడని కాదు. మహోత్తమ మనుష్యుడు [illegible]! [illegible] అంతా ఉత్తమస్థితిలో ఉండాలనీ, సర్వసమత [illegible] కావాలని [illegible] [illegible] [illegible] మనుష్యుడని నా ఉద్దేశం.

కాని ఆ కోర్కెలన్నీ [illegible] నేను తంతి ఇవ్వడంవల్ల నన్ను సింగ పూరులో [illegible] విశ్వామిత్ర, [illegible]. విశ్వామిత్ర భర్తను చూచి నాను. [illegible] నాకు [illegible] [illegible], నీ స్నేహంవల్ల నా శిల్పానికి [illegible], ఏదో [illegible], ఏదో మహత్తర సౌందర్యం వచ్చిం దనే దచ్చి [illegible] ప్రశంసిస్తున్నా. [illegible] ఎప్పుడూ మరచిపో లేను. [illegible] [illegible] నా శిల్ప [illegible] [illegible] వికసిపోతున్నదట!' అని కంట ఆనందభాష్పాలు [illegible] పలికింది. ఆమె [illegible] నాకు చూపించింది. నన్ను [illegible] వచ్చి [illegible] ఇంట్లో ఉండమన్నది. ఆమె భర్తకూడా [illegible] ప్రార్థించాడు.

కాని నా దేశంమీద [illegible] ప్రవర్తిస్తున్న నాకు మా అమ్మ, నా దేశమూ, నా గురువు ఎదుట [illegible] ఉండడంవల్ల వారి కోర్కె పాలింప లేకపోయాను. వారందరు [illegible] పూర్వకంగా నాకు వీడుకోలిచ్చారు. మా ఓడ [illegible].

ఆ రాత్రి ఓడ [illegible] [illegible] [illegible] ఆశ్వయుజ శరత్కాలపు వెన్నెల [illegible], [illegible] [illegible] కాంతిలో తేల్చి ఆడిస్తుండగా నా చరిత్ర అంతా తలుచుకుంటూ నిలుచున్నాను.

ఎంతకాలం నా శకుంతలను వదలి నేను ఈలా శిల్పమనీ, చిత్రమనీ కోలాహలంగా ఉండను? ఈ జీవితం వృధా అనిపిస్తుంది. రష్యాలో, ఆ కార్మిక కర్షక మహా రాజ్యంలో కూడా ప్రేమలేని బ్రతుకు ఎవరు బ్రతుకుతున్నారు? కమ్యూనిస్టులెంత పవిత్రత వారు ఆపాదించుకుంటున్నారో, ప్రేమకూ అంత పవిత్రతే ఉండి ఉంటుంది.

సన్యాసులు ఏ మంత్ర బలంచేత స్త్రీ స్నేహం లేకుండా ఉండగలరో? పాశ్చాత్యమైన స్త్రీ సంపర్కం వేరు, పవిత్రధర్మమైన ప్రేమ వేరు. ఏనాడు నా శకుంతల నా జన్మకు స్థాయీభావం అయిందో, ఆనాడే నా బ్రతుకూ సార్థకమయింది. నేడా స్థాయిలేని ఈ జీవితం నా కెందుకు?

ఆమెను మరచిపోయేందుకు ఎంతదూరం పరుగెత్తగలను? ఈ లోకం వీడి ఇంకో నక్షత్ర కుటుంబంలోని గ్రహానికి పారిపోతే నా శకుంతలను విడిపోయిన నా దుఃఖం నన్ను వదులుతుందా? శిల్పమూ, చిత్రలేఖనమూ మత్తుమందులే అవుతున్నాయి. స్వామీజీ సన్నిధిని నాకు కొంత ఉపశమనం కలిగేమాట నిజమయినా, ఆ తర్వాత ఒంటిగా ఉన్నప్పుడు నా దేవి నాకు మరింత స్పష్టంగా ప్రత్యక్షం అవుతుంది.

కొలంబో చేరి సింహళం అంతా తిరిగాను. అనూరాధపురంలో, సిగిరియాలో, కాండీలో నా కేమి ఉపశమనం కలుగుతుంది? ఈ శిల్పయాత్ర నా ఆవేదన మరింత ఎక్కువచేసింది. మనుష్యుని సర్వజీవిత రసజ్ఞత్వంలోంచి ఉద్భవించిన మహాసౌందర్యం నా శకుంతల సౌందర్యానికి ఏలా సరిపోతుంది అనుకున్నాను?

ఎందుకీ అంతులేని యాత్ర?

ఎంతకాలం నేను తిరిగేదీ
ఓ దివ్యమూర్తీ
అంతమే నా యాత్ర మాన్పేనా?

శిల్పమంతా నిండిఉన్నది
చిత్రలేఖన నిండిఉన్నది
నీవులేని బ్రతుకు ఆవల
భావి ఎందుకు? కళలతపనేలా?

ఓ దివ్యమూర్తీ
నన్ను విడిచీ నేను పరుగేలా?

19

ఎక్కడికి వెళ్ళినా ఎక్కడ తిరిగినా, నా గురుదేవుడైన కైలాసానంద మహర్షి దగ్గిరకు నేను చేరవలసిందే. నాకు ఇరవై తొమ్మిదవ ఏడు వచ్చింది. ఎన్నో బొమ్మలు వేస్తున్నాను, ఎన్నో శిల్పాలు రచిస్తున్నాను. మరి మనశ్శాంతి లేదు. నా శకుంతల నా పక్కన ఉండి నేనీ అఖండ శిల్పయాత్ర చేస్తూ,

ప్రపంచ శిల్పచరిత్రలో ఒక్క అణువుగానైనా నా శిల్పాన్ని అర్పించగలిగితే నాకు ఆవేదన లేకుండా ఉండేది.

అందుకనే కాబోలు అన్ని రసాలలోకి ఉత్తమం శృంగారరసం అన్నారు. లోక కల్యాణంగా, విశ్వశ్రేయంగా కావ్యం, శిల్పం రచించేవారు స్త్రీపురుష ద్వంద్వంగా ఉంటే చేయాలి. స్త్రీపురుషులిద్దరూ కలిస్తే సంపూర్ణ మానవత్వం వస్తుంది. రాధాకృష్ణ, లక్ష్మీనారాయణ, అర్ధనారీశ్వర, వాణీ బ్రహ్మాది భావాలు నాకా రోజుల్లో [illegible] వస్తూండేవి. నా శకుంతల నాతో లేనప్పుడు నాకీ కష్టాంతా ఎందుకు?

ఈ పెద్ద ప్రశ్నతోనే నా గురుదేవుల్ని చేరుకున్నాను. మా అమ్మ అక్కడ నాకోసం ఎదురుచూస్తూంది. నా ప్రయాణం ఒక్కొక్కటి అయినప్పుడల్లా మా అమ్మ ప్రాణాలు స్వామిజీ పాదాలదగ్గిర ఉంచుకొని ఉంటుంది. ఆవిడ నాకోసం ఎంత బాధపడుతున్నదో. ఈ బాధలూ ధైర్యాలూ వెలుగు నీడల్లా ప్రతి మనుష్యుని జీవితంలోనూ ఉంటాయి. మనుష్యుడు ఈ వెలుగు నీడల్ని తానైనా కల్పించుకుంటాడు, లేదా భగవంతుడైనా కల్పిస్తాడు.

కైలాసాశ్రమంలో నేనూ మా అమ్మ ఒక నెలరోజులున్నాము. స్వామిజీ దగ్గిర ఉండి నా శిల్పరచనా, చిత్రరచనా సాగిస్తున్నా, నాలోని ఆవేదన ఏమీ తగ్గదు. రాత్రిళ్లు నిద్రపట్టదు. నా హృదయంలో శాంతి లేదు.

నా శకుంతల నన్ను వీడిన రోజుల్లో నేను పడిన నరకయాతనకు, ఈనాటి యీ బాధకు చాలా భేదం ఉన్నది. ఆ నాటిది ఒక కత్తిదెబ్బవంటిది. బుఱ్ఱ చితుకగొట్టే గదాఘాతంవంటిది. ఒక రైలు ప్రమాదంవంటిది. ఆరు నెలలు తిండిలేని ఆకలిబాధవంటిది. చలిలో బట్టలులేని జీవవాని మహాదుఃఖంవంటిది. ఈనాటి బాధో?

హరిద్వారంలో నాలుగునెలలుండి రూరిక్కు గారి శిష్యత్వం చేద్దామని మా అమ్మా నేను పంజాబు రాష్ట్రంలో హిమాలయాలలో ఉన్న కూలూ చేరుకున్నాము. ఒక బంగాళా అద్దెకు తీసుకుని అక్కడ మకాంచేసి రూరిక్కు గారి మహాశిల్ప ఛత్రచ్ఛాయలలో శిల్పమూ చిత్రలేఖనము నిజంగా నేర్చుకున్నాను.

రూరిక్ గారికి నా జీవితచరిత్ర యావత్తు మనవిచేశాను. వారు తమ అగ్నియోగాన్ని నా కుపదేశించి, తాము వ్రాసిన గ్రంథం ఇచ్చారు. 'వత్సా! నీ చరిత్ర విచిత్రమైనదే! ఏ మహాశిల్పం సాధించుటకు నువ్వు జన్మించావో అది సాగిస్తావు' అని ఆశీర్వదించారు.

రూరిక్కు గారి చిత్రలేఖనంలో ప్రాచ్య ప్రతీచీ సంప్రదాయం సంశ్లేష జనితమైన ఒక మహాసంప్రదాయం ప్రత్యక్షమవుతుంది. ఎన్ని గంటలో రోజూ వారి బొమ్మలు చూస్తుండేవాడిని. ఎంతో ఆనందం కలిగేది.

తిరిగి 1939 జూలై నెలలో హరిద్వారం కైలాసాశ్రమంచేరి స్వామిజీ దగ్గిర దీపావళివరకు మా అమ్మా నేనూ ఉన్నాము. దీపావళి వెళ్ళిన రెండు రోజులకు మా అమ్మ నాదగ్గిరకు వచ్చింది.

'నాన్నా ఇప్పటికన్నా నీ యాత్రలు పూర్తి అయ్యాయా!'

'ఏమి చెప్పగలనే, నా జీవితమంతా ఇలా తిరగడమే అవుతుందేమో! నా జన్మ నాకు వృథా అనిపిస్తోంది.'

'అదేమిటిరా? నీవు వచ్చినట్టే ప్రతిష్ఠ ఇంటిలోనికి ఉందా? ఇంతకన్న ఏమి కావాలిరా?'

'ఎందుకమ్మా పేరు?'

ఇంతలో స్వామిజీ మా వద్దకు వచ్చారు. ఆయన మోము ఉదయ కాలాపు కిరణస్నాతమైన కైలాసంలా మెరిసిపోతున్నది. ఆయన చిరునవ్వుతో లేచి, ప్రణమిల్లిన మాతృదేవిని ఆశీర్వదించి, కూర్చుండమన్నారు. మేము ఇద్దరం కూర్చున్నాము.

స్వామి: మూర్తి! నీ బ్రహ్మచర్యవ్రతం పూర్తి అయ్యే రోజులు వచ్చాయి.

మా అమ్మ ఆనందంతో విరిసిన వదనంతో స్వామీజీవైపు చూచింది.

నేనుమాత్రం వారిమాటలకు అర్థం గ్రహించాను. నాకు నా శకుంతల కాక ఇంకెవరు కావాలి? సుశీలాదేవితో నాకు సంభవించిన ఆ తుచ్ఛ దేహసంబంధం చాలు. నా దేహంతోనే ఏ అందమైన బాలికతో సంబంధం పెట్టుకున్నా, గట్టితనంలేని నా మనస్సు కపటమైన వేదనపడి నన్ను నాశనం చేస్తుంది. లేదూ, ఒకవేళ ఆ సంబంధం వివాహ స్వరూపంగా వచ్చినా, ఆ వివాహం నామమాత్ర వివాహమే అవుతుంది.

స్వామీజీ: మూర్తి! నామాటలకు అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేయకు. నువ్వు తిన్నగా మీ అగ్రహారంలో నివేశం వెళ్ళు. అక్కడ శకుంతలాదేవి పేరున నెలకొల్ప దలచుకొన్న పాఠశాల విషయం అంతా చక్కని ఏర్పాట్లు చెయ్యాలి కదా! అనంతరం మీ కొల్లిపర వెళ్ళు. నీ భార్య ధాతువుమీద నువ్వు నిర్మించిన సమాధి దర్శించు. అక్కడ నీవు ఏవిధంగా తోస్తే ఆవిధంగా చేయి.'

'చిత్తం స్వామీజీ!' మేమిద్దరం కోర్పర చేసుకున్నాము.

20

మా మామగారి మేడ పాడుపడినట్టుగా ఉంది. ఆ వెన్నెట్లో ఏదో పురాతన కట్టడాన్ని చూస్తున్నాను అనుకున్నాను. మేడలోని కొన్ని గదులలో తమ సామానంతా దాచుకుని, తక్కిన భాగమంతా, ఎవరికో ఊరికే కాపురం ఉండమని, మా మామగారు ఇచ్చారట! అక్కడనుండి, నా దేవి స్మృతికై కట్టిన తులసికోట చేరాను.

ఈ ప్రదేశాలన్నీ నేనూ శకుంతలా సంచరించినవే! ఇవన్నీ నాకు పవిత్ర ప్రదేశాలు. శకుంతలా పాదస్పర్శాంకితమైన ఈ పుణ్యదేశం నాకు పూజార్హం. ఇక్కడే ఆమె పేరున ఉత్తమ స్త్రీ విద్యాలయం నెలకొల్పాలి. ఆమెకై ఒక దేవాలయం నిర్మించాలి. ఆ దేవాలయంలో నేను నా జీవయాత్ర ముగిస్తే

కకూ భక్తితో పూజిస్తూ ఉండగలనుకదా అని ఏదో ఒక విచిత్రమైన ఆనందంతో నిశ్చలత పొందగలిగాను.

నేను ఇన్నాళ్లలో చేయవలసింది అదే? ఘనశృంఖలాబద్ధయై తీరని వ్యథతో కుంగి ఎన్నాళ్లనుంచో బందీగా ఉన్న నా శక్తి విముక్తి తెచ్చేటందుకు అఖండ సత్యాన్వేషణ చేస్తున్న మహాత్మా సంఘానికి అనుచరుణ్ణయి శకుంతలా సంచారం చేస్తూ నా జీవయాత్ర కొనసాగించవలసి ఉన్నది. నా ముందున్న మహాత్మా మూర్తి అని భావించాను, ఆయన ప్రతి రూపాన్ని నా మనసులో పూజించేవ.

నా దేవతకు శక్తి నాకు లేకపోయిందే! నా కోసం నా దేహం ఎంత శ్రమ పడలేకపోయానే ఇంతకాలం. ఎంత స్వార్థపరుణ్ణయి పోయాను.

'మీరు కళలు సాధకులు, దేవభక్తి మార్గం. మీ కళలతో మీ దేశాన్ని అర్చించవచ్చు. కళలతో మానవులకూ, దేశానికీ, భగవంతునికీ కూడా పూజ చెయ్యవచ్చు కదండీ' అని శకుంతల ఒకనాడు నాతో అన్న ముక్కలు విద్యుల్లతారూపంలో నా హృదయంలో ప్రత్యక్షం అయ్యాయి. అంత చిన్న వయసులో ఎంత ధర్మయుక్తమైన ఆలోచనలు నా దేవికి!

ఎంతసేపూ ఆ నాళ్లలో, ఆమె దేహాన్నే ఆరాధించాను. ఆమె దేహ సౌందర్యమే నా మతికి ముగ్ధకల్పించేది. ఆమె నాకోసం ఎన్ని సిగ్గుచేటు పనులన్నా చేసేది. కాని ఎప్పటికప్పుడు అమృతపు నవ్వులు నవ్వుతూ 'ఇవేమి చిత్రాలండీ! ఇదంతా తప్పు కాదుటండీ?' అనేది. ఆమె సంయోగసుఖం వల్లని యోగిని అని కాదుగాని ఆమె ఆనందం, ఏదో ఉత్తమ స్థితినందిన భావాత్మ కానందం. నేను తుచ్ఛ పశుత్వానందం పొందేవాడిని. నా ఆనందంలోని మత్తు ఆమెను నవ్వ తెప్పించేది. ఆమె దేహం అణువు అణువునా గాఢచుంబన వర్షంతో తడిపివేస్తూంటే ఆ బంగారు దేహం ముడుచుకొనిపోయినట్లయ్యేది. ఆ దేహంలో ప్రతి అణువూ సిగ్గుపడేది. ఆమె ముద్దులు అమృతస్పర్శలు. నేనెంత ప్రయత్నించినా ఆమె ముద్దులవల్ల నేననుభవించిన ఆనందం నా ముద్దులవల్ల పొందలేకపోయేవాడిని. ఆమె కౌగిలింతలో అతిగంభీరమైన పరిమళపు ముంపు ఉండేది. నా సంశ్లేషములలో వట్టి గాఢతమాత్రం ఉండేది.

కాలం గడిచిన కొలదీ నాలోని పశుత్వం మనుష్యత్వంగా పరిణమిస్తుందని ఆమె అనుకునేది కాబోలు. లలితహృదయులైన సుందర స్త్రీలు తమ దైవమైన భర్తలు తమవల్ల ఏలాంటి ఆనందం పొందినా తమ కది మహాభాగ్యమనే అనుకుంటారు. నేనెప్పుడైనా నా పశుత్వంవిడిచి మనుష్యుడనై ఆమెతో చరించినపుడు ఆమె నిజమైన ఆనందంతో పరవశత్వం పొందేది!

అలాంటి దేవి నాలాంటి నిర్భాగ్యునకు ఎందుకు దక్కుతుంది? ఆమె వెళ్ళిపోయినతర్వాత నా మనస్సు హరించింది కాబోలు. శిల్పకళద్వారా మోక్షం కావాలని కైలాస పర్వతపాద పవిత్ర ప్రదేశంలో నేను అనుభవించిన మహాయోగం నా శకుంతల సహాయంలేకుండా ఎలా కొనసాగించగలను?

మా మామగారూ, అత్తగారూ కొల్లిపర నావలెనే మళ్ళీ చూడలేక మద్రాసులోనే కాపురం పెట్టారట. అక్కడ ఒక మేడ కొనుక్కొని మా మరదలికి చదువు చెప్పిస్తున్నారట. నా శకుంతలవలెనే హేమసుందరి చాలా తెలివైన బాలిక అనీ, చక్కగా పరీక్షలన్నీ విజయం పొందుతూ, బి. ఏ. ఆనర్సు తెలుగూ, సంస్కృతమూ పరీక్ష ఇవ్వబోతున్నదనీ. పదునాలుగో ఏటే స్కూలుఫైనలు పరీక్షకు వెళ్ళి గణ్యమైన విజయం పొందిందనీ, ఇంటరుకూడా మొదటి శ్రేణిలో మొదటి కొద్దిమందిలో నెగ్గిందనీ నాకు కొల్లిపరలో తెలిసింది.

ఇదివరదాకా, మా మామగారినీ అత్తగారినీ చూడలేక పిరికిపందనై, దక్షిణాదియాత్ర చేసినప్పుడుకూడా మదరాసు తప్పించుకొని తిరిగాను. ఈనాడు వారి మేడకు పోతుంటే మా మామగారినీ, అత్తగారినీ చూచి, వారి పాదాలమీద పడి నా కంటినీటితో అభిషేకంచేసి, పొంగిపొరలి రాబోయే నా దుఃఖానికి విడుపల ఇద్దామని ఏదో తీవ్రకాంక్ష పుట్టింది.

కొల్లిపరలో డిశంబరు నెలలో రెండువారాలవరకూ ఉన్నాను. శకుంతలా విద్యాలయం స్థాపించే విధానం అంతా ప్రణాళికలు తయారుచేస్తూ, శారదానికేతనం వెళ్ళి లక్ష్మీనారాయణ దంపతులతో సంప్రదిస్తూ పనిలో మునిగి పోయాను. మా మేనమామ కుటుంబంవారు, మా అక్కయ్యల కుటుంబాల వారూ వెళ్ళిపోయారు. నేనూ, మా అమ్మ మా ఇంటిలో మకాం. ఆ రోజుల్లో నా శకుంతలాదేవి విగ్రహం పంచలోహాలతో పోతపోశాను. శుద్ధ భారతీయ విన్యాసంతో, లలితాదేవి స్వరూపంతో దివ్యమూర్తిలా శకుంతల రూపం తాల్చింది. ఆమె మోములో ఆనాడామెను నేను పూజించిన పవిత్ర ముహూర్తం నాటి గంభీరహాసము ప్రత్యక్షంఅయింది. నా శిల్పజీవితంలో ఆ విగ్రహం పూర్తి అయిననాడు నేను పొందిన సంతోషం ఇంకెప్పుడూ పొందలేదు.

మర్నాడు ఆ విగ్రహం చూస్తూంటే నా మామగారినీ, అత్తగారినీ చూడాలనీ భరింపరాని ఆవేదన కలిగింది. వెంటనే మా అమ్మదగ్గరకు వెళ్ళాను. ఆవిడ ఇదివరకు వారిని రెండుమూడు సార్లు చెన్నపట్నం వెళ్ళి చూచి వచ్చింది.

'అమ్మా! నేను చెన్నపట్నం వెళ్ళి మామగారినీ, అత్తగారినీ చూడాలని నాకు బుద్ధి పుట్టింది.'

'తప్పకుండా వెళ్ళు నాన్నా! ఇన్నాళ్లు నువ్వు వారిని చూడకపోవడం ఏమీ బాగాలేదు. ఇప్పుడైనా నీ కా బుద్ధి పుట్టినందుకు చాలా సంతోషంగా ఉంది. బాబూ! వెళ్లు. నువ్వు దేశాలు తిరిగినప్పుడు నేను రెండుమూడుపార్లు చెన్నపట్నం వెళ్ళివచ్చాను.'

ఆ మర్నాడే బయలుదేరి చెన్నపట్నం వెళ్ళాను. పట్టణంలో మేలు దిగగానే ఏవేవో ఆలోచనలు నన్ను సుడిగాలిలా చుట్టివేశాయి. వెళ్ళి తిన్నగా 'వుడ్‌లాండ్సు' హోటలులో మకాంపెట్టాను.

ఆరోజు సాయంకాలం ఒక టాక్సీకి ఫోనుచేసి రప్పించుకొని, గుండె వూగిపోతుండగా, మా మామగారి ఇంటికి బయలుదేరాను. ఆ దంపతుల

నిద్దనీ ఏలా చూడగలనని ఒక భయం, అక్కడ నా శకుంతల కనబడుతుందేమో అన్న ఏదో మతిలేని ఆశ నన్ను కారు ఎక్కుతుండగా వణికించివేశాయి. నా హృదయందగ్గర ఎప్పుడూ బంగారుగొలుసున వేలాడే శకుంతల బొమ్మ పైకి తీసి కళ్ళకద్దుకొని, కారులో కూర్చుని, పొమ్మని కారు అతనికి చెప్పేను.

21

తిన్నగా మా కారు వెళ్లి వెళ్లి ఆన్నాయపేట నాలుగువీధుల మొగనుంచి, పిఠాపురం జేన్మోరు భవనానికి ఇవతల కొత్తగా కట్టిన ఒక చక్కని మేడ దగ్గర ఆగింది. అప్పుడే ఆ మేడముందర ఉన్న పోర్చిలో నిలిచిఉన్న కారు ఎక్కడానికి లోపలినుండి నా శకుంతల ఒక అమ్మాయితో కలిసి వస్తూన్నది.

శకుంతల! శకుంతల! నాతల తిరిగి నాకళ్లు మబ్బులుకమ్మి ఒక్క నిమేషం మైమరపు కలిగింది.

శకుంతల బ్రతికిఉందా! నిజమా? నిజమా! ఆ అమ్మాయిలిద్దరు నా కారువైపు చూచి, తమ కారెక్కినారు. ఆ కారు వెంటనే సాగి పోర్చి ముందరున్న ఎడమ మార్గంలోనుంచి పోయి చుట్టూఉన్న తోటదాటి గుమ్మం దాటి వెళ్లిపోయింది.

నాకు భరింపరాని దుఃఖంవచ్చి, కంటనీరు జలజలా ప్రవహించిపోయింది. నేను గుండె దిటవుపరచుకొని, నన్నూ లోకమునూ వీడి వెళ్లిపోయిన శకుంతలా దేవి మళ్ళీ ఎలా వస్తుందని, ఆబాలిక నా మరదలయి ఉంటుందని నిశ్చయం చేసుకున్నాను. కారు ముందుకు జరిగి, వెళ్లిపోయిన కారు స్థలంలోకి వచ్చి ఆగింది.

మొగం జేబురుమాలుతో బాగా తుడుచుకొని, కండువా సర్దుకొని, మా కారు డ్రైవరు తలుపుతీయగా, కారులోంచిదిగి, మెట్లెక్కి హాలులోనికి అడుగిడి, అక్కడ ఉన్న సోఫాలో కూర్చున్నాను. ఇంతటిలోకే ఒక బోయీ, హాలులోకి వచ్చి, 'స్వామీ! ఎవరికోసం దయచేసినారయ్యా?' అని నన్ను ప్రశ్నించాడు.

'వినాయకరావుగారున్నారా?'

'చిత్తమయ్యా!'

'స్నేహితులొకరు గుంటూరు జిల్లానుంచి వచ్చారని చెప్పు'

'చిత్తం' అని అతడు లోపలికిపోయి చెప్పినాడు కాబోలు, వెంటనే ఆయనఒకకఱ్ఱ చేతఆనుకుంటూ నడిచివచ్చారు. ఆయన ఎంతో చిక్కారు, కళ్లు లోతుకుపోయాయి. ఆ విఘ్నేశ్వరత్వమేలేదు. బుగ్గలు వేలాడుతున్నాయి. మొగంలో దుఃఖరేఖలు స్థిరత్వం తాల్చాయి.

నేను లేచినుంచొని వారి పాదాలకు నమస్కరించాను ఆయన నావైపు తేరిపారచూస్తూ 'కూచోండి బాబూ! మీ పేరేమి? మిమ్మల్ని ఎక్కడనో చూచినట్లే ఉంది. పెద్దవాణ్ణయ్యాను. జ్ఞాపకశక్తి తగ్గిపోయినదండి.''

'నన్ను ఎక్కడచూచినట్లున్నారు?'

'మీ మామయ్యగారు నాకు బాగా తెలిసినట్టే ఉంది. ఉండండి నాయనా, నాకు గుర్తు .....నువ్వు శ్రీనాథ్...హేమ భర్తవి కావూ......?' ఆయన గొంతు వణికి పోయింది.

నేను లేచి తిన్నగా వెళ్ళి ఆయన పాదాలదగ్గర కూర్చుండి పోయాను.

'అవును మామగారూ...నేను...శ్రీనాథమూర్తినే!' మామగారి కళ్ళ నీళ్ళు జలజల ప్రవహించాయి. ఆయన నన్నుదిమికొని మాట డగ్గుత్తికపడ 'నాయనా ...ఎన్నాళ్ళకు ..వచ్చావోయి?...అయ్యో! .' అని మాటరాక ఊరుకున్నారు.

నా కళ్ళవెంట ప్రవాహాలు కట్టిన దుఃఖాన్ని నిగ్రహించి, ఎక్కడలేని ధైర్యంతో 'మామగారూ! దేశాలు తిరిగితిరిగి ఈ నాటికి మిమ్మల్ని కలుసుకోగలిగాను' అన్నాను.

ఆయన తన తీవ్రతో నన్ను అప్పుకొని 'అయ్యో! లేండీ! నీకూ హేమకూ కలిగిన లోటు ఎన్ని జన్మాలకు పూర్తి అవుతుంది? నేనూ, మీ అత్తగారూ హేమను చూస్తూ ప్రాణాలు నిలుపుకున్నాము. హేమ ఇప్పుడే లోకంతో సినిమాకు వెళ్ళింది!'

'కాంపుమీద వెళ్ళింది హేమా అండీ?'

'అవును!'

'అత్తగారు ఏమి చేస్తున్నారు?'

'ఏదో పనిలో మునిగి ఉంటుంది. శకుంతలను తలుచుకొని కుళ్లిపోను రోజూందా ఆవిడకు బాబూ. ఏదో వ్యావృత్తి పెట్టుకొని, దుఃఖం దిగమింగుతూ ఇద్దరం కాలక్షేపం చేస్తున్నాము.'

'లోకం ఎవరండీ?'

'లోకమా, హేమ తో చదువుకున్న ఆడపిల్ల. మాయింట్లో అమ్మాయిలా అయింది. వదలలేక ఇక్కడే ఉండమన్నాం. ఆ అమ్మాయి వెన్నవంటి మనస్సుతో మీ అత్తగార్ని కనిపెడుతూంది. హేమకు అక్కగారు మాయమైన లోటు తీరుస్తోంది.'

'అలాగా అండి! అత్తగారికి నేనని ఒక్కసారి చెప్పితే, ఏమి కంగారు పడతారో?'

'అవును నాయనా! నువ్వు బొత్తిగా మారిపోయావు. ఆ నున్నటితనం అంతా పోయింది. మీ అమ్మగారు నీ విషయం అంతా చెప్పింది. ఎంతకాలం నువ్వు అల్లా ఉంటావు? పోయిన నా తల్లి మళ్ళీరాదుకదా? మీ అత్తగారు నేనూ, మీ అమ్మగారికి మా కోర్కె ఒకటి చెప్పుకున్నాము. మీ అత్తగారికి, మా తల్లి పోయిన దుఃఖంతోపాటు నువ్వు ఏమయిపోయావో అని దుఃఖమే. నువ్వు దేశాలు తిరగడం, సంజప్పసంగతీ అంతా మీ మామయ్య నాకు ఎప్పటి కప్పుడు ఉత్తరాలు రాస్తూనేఉన్నాడు. ఈపాటికి నువ్వు ఓ ఇంటివాడవై, నా కన్నతల్లి ఆత్మకు శాంతి ఇవ్వవోయి తండ్రీ?'

'మరి అత్తగారికి మీరు వెళ్ళి నెమ్మదిగా నా రాక సంగతి చెప్పుతారా?'

'దగ్గరఉండి వంటలక్కతో వంట చేయిస్తూ ఉంటుంది' అంటూ, ఆయన లేచి కర్ర పుచ్చుకొని లోపలికి వెడుతూ 'నువ్వుకూడా రా!' అన్నారు.

నా బుజంమీద చేయివేసుకొని ఆయన నెమ్మదిగా నడుస్తూ, లోపలిహాలు దాటి హాలువెనక, వసారాలోకి తీసుకువెళ్ళారు. ఇంకో చిన్న హాలులోంచి మేడవెనక ఉన్న వంట ఇంటివైపు చూస్తూ 'ఏంచేస్తున్నావ్?' అని కేక వేశారు.

'వస్తున్నా!' అని మా అత్తగారు జవాబిస్తూ ఈవలికి మేడనుంచి వంట ఇంటిని కలిపే చుట్టు వసారాలోకి వచ్చారు. నేను కొంచెం వెనక్కుతగ్గి నీడలో నుంచున్నాను.

'మన ఇంటికి చుట్టాలు వచ్చారే.'

'ఎవరండీ వారు?' అని ఆమె నావైపు తేరిపార చూచారు.

మా అత్తగారెంత చిక్కిపోయారు! కాంతివంతమైన ఆ కళ్లు కగ్గిపోయాయి. ఫాలంమీద రేకలు! జుట్టు కొంత నెరిసిపోయింది!

'ఇతన్ని ఆనవాలు పట్టగలవా? ముందుకురా బాబూ!'

'ఎక్కడో చూచినట్లు ఉంది!'

'నేనూ ఆనమాలు కట్టలేకపోయానే! దేశాలు తిరిగి తిరిగి, వచ్చాను.'

'ఏమిటీ! మూర్తా? మూర్తీ!...' అని గభుక్కున కూలబడిపోయారు. నేను పరుగెత్తుకువెళ్ళి చటుక్కున ఆవిడ్ని పట్టుకు నా తొడమీద ఆవిడతలపెట్టి పడుకోబెట్టుకున్నాను. వంటింటిపక్క సామానుకొట్టులో ఏవో సర్దుతున్న ఒక అరవ వంటబ్రాహ్మణుడు పరుగెత్తుకొనివచ్చి, మేడలోపలికి పరుగెత్తి, వాసనమందుసీసా ఆమె ముక్కుదగ్గిర పెట్టాడు.

మా అత్తగారికి మెలుకువ వచ్చింది.

22

మా అత్తగారు నెమ్మదిగా లేచారు. 'నాయనా! శ్రీనాధమూర్తీ! నాతండ్రీ ఎన్నాళ్ళకు మమ్మల్ని చూడడానికి వచ్చావోయి?' అని గద్గద స్వరంతో అన్నారు. నాకూ కన్నీళ్ళు తిరిగాయి. నా చేతి సహాయంతో ఆమె లేచింది. నా ఆసరాతో తూలుతూ ఇవతలి హాలులోకి నడిచింది. అక్కడ ఉన్న తివాసీమీద మేమంతా కూర్చున్నాము.

'దేశాలు తిరిగి, తిరిగి వచ్చానండి అత్తయ్యా!' అన్నాను.

అత్తగారు: ఎన్నాళ్ళకు 'అత్తయ్యా' అనే ముక్క విన్నాను. నాయనా! మమ్మల్ని అలా వదిలి వెళ్ళావు, మీ అమ్మగారిని వదిలి ఉందువా?

మామగారు: ఏదో ఇప్పటికైనా వచ్చాడు. అతని దుఃఖం అతనిదీ. ఇంతకు మన బంగారుతల్లి వెళ్ళిపోయింది.

నేను తలవాల్చుకొని మాటాడలేక ఊరుకొన్నాను.

అత్త: మూర్తీ, నా కెన్నాళ్ళనుంచో ఉన్న కోర్కెను నువ్వు పాలిస్తావని ఉవ్విళ్ళూరిపోయాను. లాభంలేదేమోనని భయపడుతూ కుళ్ళిపోతున్నాను. మీ మామగారికీ అదే కోర్కె.

మామ: అప్పుడు మూర్తీ! మా హేమ పెద్దదయింది. బి. ఏ. ఆనర్సు పరీక్షకు వెళుతుంది. దానికి నువ్వే మూడుముళ్ళూ వెయ్యాలి. ఈ మా కోర్కె ఊరికే వచ్చిందికాదు మూర్తీ! ఈ విషయం మీ అమ్మగారికి ఇదివరకే చెప్పాను. అక్కగారు మీ స్వామీజీతో ఈ విషయం అంతా చర్చించిందట. అందుకు వారు సంతోషంతో అనుమతి ఇచ్చారుట. ఈ కోర్కె మావల్ల నువ్వు వినాలని కాబోలు స్వామిజీ ఈ విషయాన్నిగూర్చి నీతో మాట్లాడను అన్నారుట.

నేనేమీ పాలుపోక కూర్చున్నాను.

మామ: హేమ పెద్దదయింది. పెద్దపిల్లలకు సంబంధాలే దొరకటంలేదు. సంబంధాలు దొరుకుతాయి, దొరకవు అన్న ప్రశ్న లేనేలేదు. ఆరోజుల్లో ఈ ఊరు పారిపోయి వచ్చి హేమ చదువులో పైకివెళ్ళడం ప్రారంభించిన దగ్గరనుంచీ నీకు దాన్నిచ్చే కోర్కె మా ఇద్దరికీ కలిగింది.

అత్త: మొగపిల్లలులేని మాకు నువ్వే కన్న కొడుకన్న ఎక్కువగా అయ్యావు. ఒకేసారి ఇద్దర్ని పోగొట్టుకోమంటావా మూర్తీ?

మామ: నాయనా నువ్వు రావడంతోటే మొదట వరింపలేని దుఃఖంకలిగింది. కాని ఆ వెంటనే మా శకుంతల బ్రతికివచ్చినట్లై అయింది. అప్పుడే మీ అత్తగారు ఎంత ధైర్యంతో మాట్లాడుతున్నారో చూడు!

అత్త: నాయనా! నాకు భగవంతుడు ప్రత్యక్షం అయి ఏంకావాలి వరం అంటే ఈకోర్కె ఒక్కటే నాకు వరం అవుతుంది. నా కింకేమీ వద్దు.

మామ: హేమ పెరుగుతున్నకొద్దీ అచ్చంగా శకుంతల పోలికలన్నీ దానిలో మూడుమూర్తులా ప్రత్యక్షం అయ్యాయి. కాని, అది అవతారమూర్తి. ఇది అల్లరిపిల్ల!

అత్త: హేమకు మేమంటే వెర్రి ఆపేక్ష కాని చెప్పినమాట వినదు. గట్టిగా చెప్పలేంకదా నాయనా! ఈచదువు చెప్పించాము. ఏం చదువులో.

మామ: అన్నీ ఏవో విచిత్ర పద్ధతులే! పిళ్ళయి వాళ్ళని అందరినీ పోగుచేస్తుంది. సినిమాలంటుంది, టెన్నిసు ఆట అంటుంది, షికారులంటుంది, టీపార్టీ అంటుంది. అదీ ఈనాటివాళ్ళ చదువుల ఫలితం తండ్రీ! నువ్వే మా హృదయంలో హేమకు భర్తవు. మా ఇద్దరికోర్కె తీర్చుబాబూ!

అప్పటికి ఆ ప్రియదంపతులు గుక్కతిప్పుకున్నారు. నాకు అనుకోని ఆలోచింపని అతిక్లిష్టమైన సమస్య ఒకటి తెచ్చిపెట్టారా దంపతులు. స్వామీజీ వరకు ఈ విషయం వెళ్ళిందా? అదేనా ఆయన ముక్కలకు అర్థం! అచ్చంగా శకుంతలపోలిక! ఓహో! నా శకుంతలే తిరిగి వచ్చిందా? నా దేవతామూర్తి తిరిగి ప్రత్యక్షం అయిందా? అని ఆవేదన పడిపోయానుగదా

హేమను చూడగానే. ఇంత విచిత్రమైన పోలిక వచ్చిందేమిటి? కవలపిల్ల లలో నన్నా పోలికలు కొంచెం తేడా ఉండవచ్చును. మెరుపులా నాకు హేమ కనబడిన పదిక్షణాల్లో నా గుండె చలనం ఆగిపోయింది! కైలాసేశ్వరుడు ఈ పోలిక హేమకు ఎందుకిచ్చాడు? ఇంత విచిత్రమైన పోలిక ఏలా సంభవమైంది. అదే నడక! ఆ మాపుతే! మళ్ళీ నా దేవి ప్రత్యక్షం అయిందీ అనుకున్నా! నేను నమ్మలేను. నా ఊపిరే ఆగిపోయింది. భ్రమ అనుకున్నా! లోకమే తిరిగిపోయింది... అయినా నే అత్తగారూ, మామగారూ, ఋషిదంపతుల వంటివారు ఈ మాయేమిటి?

నా గుండెలో నా కుడిచేయి నా శకుంతలబొమ్మపైవేసి, ఒక్క నిమేషం కళ్ళుమూసుకున్నా! 'మాట్యూండి నేనే హేమను. హేమే నేను! మీకోసం హేమలో ఎదురుచూస్తూ ఉన్నాను. ప్రాణమూర్తీ! అమ్మకూ, నాన్నకూ మాట ఇవ్వండీ' అని నా హృదయంలో మాటలు మారుమ్రోగినట్లయినది.

'అత్తయ్యా! ఈ విషయం నేనెప్పుడూ అనుకోలేదు. నాకసలు మళ్ళీ పెళ్ళి చేసుకోవాలన్న భావం ఎప్పుడూ కలగలేదు. కాని మీ ఆజ్ఞ పాలించడంకన్న నాకు ఉత్తమమైన కార్యం ఇంకోటిలేదు.

అత్త: నాతండ్రీ! నాకు ప్రాణం లేచివస్తోంది. నాతల్లి తిరిగి బ్రతికివచ్చినట్లే అవుతున్నది. మళ్ళీ నువ్వు మమ్మల్ని విడిచి ఎక్కడకూ వెళ్ళకు తండ్రీ. మీ అమ్మగారిని ఎలా క్షేత్రాలు తిప్పావో అల్లాగే మమ్మల్ని తిప్పుగాని, మా ఇద్దరిని నువ్వే వదలనని మాటయివ్వు మూర్తీ!

మామ: నాయనా! మీ అత్తగారి మాటలన్నీ వేదవాక్యాలు. నీకోసం ఈ తొమ్మిదేళ్ళూ, ఎక్కువ కృశించిపోయింది!

నేను: మామయ్యగారూ! నేను ఇక మీ యిద్దర్నీ వదిలి వెళ్ళనండి. ఈ ఊరే వచ్చి నా అమ్మ, నాన్నా కాపురం ఉంటాం. ఒకటిమాత్రం, నాకు తోస్తోంది. నేను ఫలానా అని హేమకు తెలియనీయకండి. అలాంటి ఆలోచన ఎందుకో నాకు ఘట్టిగా తట్టింది. ఎవరో చుట్టం అని చెప్పండి. ఏ ఆడయారులోనో ఏ సందర్భంలోనో నాకూ ఆమెకూ పరిచయం కలుగజేయండి. ఇప్పుడు వద్దు.

మామ: అదీ బాగానే ఉంది. పెళ్ళంటే దాని ఆలోచనలు విపరీతంగా ఉన్నాయి.

అత్త: పెళ్ళే చేసుకోనంటుంది. అదేమాట చిన్నతనాన్నుంచీ! పెళ్ళి అంటే ఏడ్చేది. అతికోపంతో గుడ్డలు చింపుకునేది. నేనూ మీ మామగారూ భయపడి దానిదగ్గర పెళ్ళిమాటే తలపెట్టడం మానివేశాము.

నేను: అందుకనే... ఆమె...నన్ను...పెళ్ళిచేసుకునేటట్లు నేను చేసుకోవాలి కదా!......చదువుకున్నపిల్ల! వాళ్ళకు విచిత్రమైన ఆలోచనలు ఉంటాయి.

మా మామగారూ, అత్తగారూ కొంచెంసేపు మౌనం వహించారు. మా అత్తగారు కన్నీరు కారుస్తూనే ఉండి, కన్నీళ్ళు తుడుచుకుంటూ,

'నాయనా! ఎప్పుడు వచ్చావూ? ఇప్పుడు బందేముందీ? ఎక్కణ్ణుంచీ?' అని ప్రశ్న వేసింది.

'నేను ప్రొద్దున్న మెయిలులో వచ్చానండీ...తిన్నగా మీ ఇంటికి రాలేక పోయాను. అదీ మంచిదే అయింది. 'ఫ్రెండ్ లాండ్స్'లో దిగాను. కొల్లిపర నుంచే వచ్చాను. అక్కడకువచ్చి రెండు నెలలు కావచ్చింది. అక్కడ పాఠశాల పెట్టించాలని ప్రయత్నం చేస్తున్నా!' అని జవాబిచ్చాను. మా మామగారు 'నాయనా తిన్నగా ఇక్కడకు వచ్చేసెయి!' అన్నారు.

నేను: అలావద్దండి. మనం ఇప్పు డనుకొన్న పని ఆలోచించి చేయాలి. నేను నాల్గురోజులుండి, మంచి ఇల్లు మాట్లాడుకొని, ఇంటికి వెళ్ళి అమ్మను తీసుకొని వస్తాను. రేపు అడయారు ఉత్సవాలుకదా! అక్కడకు మీరంతా రండి. అక్కడ హేమను కలుసుకుంటాను.

అత్త: నాయనా! నువ్వు ఫలానా అని హేమకు తెలియజేయకపోవడం మంచిదా? సరే ఆలోచిద్దాం—రేపు పదకొండు గంటలకు మా ఇంటికి రా! అప్పటికే అమ్మాయి, లోకేశ్వరీ వెళ్ళిపోతారు.'

హేమా! ఇదీ నాకథ. ఎంతో ఆలోచించి ఈలా చేశాను. నేను మీ బావనని ఒక ఏడాదిపాటు చెప్పకుండా ఉండడం బ్రహ్మయజ్ఞం అంతపని అయింది. మీ పాపారావు బాబయ్య రావడం భగవంతుని ఆజ్ఞలాంటిదయింది. ఆయన ఇంక ఈ నాటకం చాలించమన్నాడు. లోకేశ్వరి ఒక నెలక్రిందటే నేను ఫలానా అని అనుమానపడింది. నన్నడిగింది. నిజం ఒప్పుకొని, కారణం చెప్పాను. ఆమె సంతోషంతో మా కుట్రలో చేరింది.

నాపని కుట్రవంటిదే! నువ్వులేని సమయాలలో నేనూ, అత్తగారూ, మామగారూ ఈ విషయాలే మాట్లాడుకొనేవాళ్ళం—నాకు తిబెత్తులో వచ్చిన బిరుదు 'త్యాగతి శర్వరీభూషణ్' అనే పేరుతో అడయారులో నిన్ను దర్శించాను.

నీ త్యాగతి ఈలాంటివాడు హేమా!

తృతీయ భాగం

హేమసుందరి

1

చిత్రమైన త్యాగం కథ అంతా చదువుతుంది, హేమసుందరి. కాబట్టి శ్రీనాథమూర్తి బావకూ తప్ప వివాహం చేసికోనని సంకల్పించుకొన్న స్వయంవర నాయకులలో ఒకడు! అప్పుడే అనుకుంది. తాను త్యాగతిని ఆ హిమాలయం కొండలమీదనుంచి దింపాలని సంకల్పించింది. ఇదివరకే దిగిఉన్నాడు. 'కల్పమూర్తి వగైరాదుల్లో' ఇతడూ ఒకడయ్యాడు.

ఆమె మొగం జేవురించింది. ఆడదంటే కబురుచేస్తే వచ్చేదని మగవాళ్ళ ఉద్దేశం. ఆడదే ఎందుకు మగవాళ్ళను ఎన్నుకోకూడదూ?

ఆమె లేచింది, కట్టుకుంది, మాట్లాడకుండా స్నానానికి వెళ్ళిపోయింది. స్నానంచేసి హేమ సత్యభామలా అలంకరించుకుంది. బావ అని తెలిసికోవడం ఆనందమూ అయింది. త్యాగతి అంటే తాను ఊహించుకొనే ఏవో విచిత్ర పథాలన్నీ కరిగిపోయాయి.

కాని తన బావ చరిత్ర ఎంత ఉత్కృష్టమైంది. తన అక్కకోసం ఎంత బాధపడినాడు. తనలో శకుంతలాదేవిని చూచాడా? అదీ నిజమే! తాను నూరుపోలికలా తన అక్కే! పదిముఖ్యమైనవాటిలో మాత్రం సంపూర్ణమైన తేడా! తన అక్క బ్రతికి ఉంటే?

బ్రతికిఉంటే నలుగురుపిల్లల తల్లిఔను. ముసలిదానిలా తయారవును. తాను చూట్టంలేదూ, లోకంలో అందమైనవాళ్లు అనుకున్నవాళ్ళని! తనతో చదువుకున్న అంబుజమ్మ అప్పుడే ఇద్దరి పిల్లలతల్లి. పట్టి ముసలినక్కలా ప్రత్యక్షమైంది. కాలేజిపిల్లగా ఉన్నన్నాళ్లు ఎంత టక్కుల టమారిలా గ్రేటా గార్బోలా, మార్లీనడీట్రిచ్చిలా, షీలాషీర్నెసులా ఉండేది? ఇప్పుడు ఐదువందల సంవత్సరాలనాటి ఆడముత్తయిదువులా ఉంది.

అదే ఆడదాని బ్రతుకు. మగవాడు టింగురంగా అని ముసలితనం వచ్చేవరకూ పెళ్ళికొడుకులానే ఉంటాడు. మగవాడే ఎందుకు బిడ్డలను కనగూడదూ? పోనీ ఆడది బిడ్డనుకంటే, పాలివ్వడంవంతు మగవాడిపాలిట ఎందుకు పడలేదో? అయినా తన అక్క దేవతాస్వరూపిణి. ఆమె యౌవనంలో ఏలా ఉన్నదో, బిడ్డలు కన్నతర్వాతా అలాగే ఉండిఉండును. కాని, తన బావ ఇంత మహోత్తమశిల్పి అయిఉండునా? అప్పుడు ఇరువురు కలిసి ఈ దేశాలన్నీ తిరిగి ఉందురేమో?

ప్రపంచంలో ప్రణయమో, ప్రళయమో ఇంత గడబిడ ఎందుకు? రాజ్యాలు, అభ్యుదయం, కళలు, భగవంతుడు అన్నీ వెనకబడుతాయి. ఈ ప్రేమ అనే

ప్రేమప్రభావంవల్ల ఎడ్వర్డ్ చక్రవర్తి రాజ్యం వదులుకున్నాడు. ఓ అమ్మాయినో, ఓ ఆడదాన్నో చేసుకోవడానికి.

యుద్ధం చేసే నాయకుడు తనకు నచ్చిన ఆడది కనబడితే ఆరోజు యుద్ధం ఆపేస్తున్నాడే. నెపోలియను అంత వీరాధి వీరుడు మేరి వాలెవ్స్కావల్ల రష్యాయుద్ధంలో తప్పులుతిన్నాడు, చివరికి నాశనమూ అయ్యాడు.

ఎందుకు స్త్రీల బ్రతుకు ఇలా అయింది? తనబావ శ్రీనాథమూర్తి జీవితం అంతా శకుంతలా భావం నిండి ఉండటం? శిల్పం సృష్టించే మొనగాడు తానేనా? అందుకో శకుంతల కావాలా? దానివెనక సుశీలా, విశ్వామిత్రునా, ఇంకా ఓ వేయి మంది ఆడవాళ్ళు? మహానుభావుడు! తాను శిల్పకళ ఉద్ధరించకపోతే ప్రపంచం తలక్రిందవుతుందా? ఈ సంగనాచి మాటలు ఆడది అనలేదా? సత్యరాజా అపూర్వ జైత్రయాత్రలో ఆడమళయాళం అద్భుతంగా ఉంది. వస్తే గిస్తే ప్రపంచం అంతా ఆపరిస్థితులు కావాలి. అప్పుడు శ్రీనాథమూర్తులూ, గీనాథ మూర్తులూ భగ్నపురుషులవుతారు, లేదా. విశంతువులై ముక్కులు తెగకోయించుకుంటారు.

రష్యాదే తనకు బాగా నచ్చిందని హేమ అనుకుంది. ఆడది ఎందుకు ఈ ములుకులవి ... కావలసివచ్చింది? పక్షుల్లో జంతువుల్లో కులికేది మగపక్షి, మగజంతువూ! పనిచేసే కూలిపిల్ల నలుగురు మగవాళ్ళను పడగొట్టగల బలం కలది కూడా, మగవాడు కనబడేటప్పటికి వాలుచూపులు చూస్తుంది. చిరునవ్వుల పూల పెదవులపై తేలాడవేస్తుంది. పయిట జారవిడుస్తుంది. రష్యాలో మాత్రం ఆడది యుద్ధానికి తయారైనా, పక్కనున్న సైనికుడి పెదవులమీద ఇంత అధరామృతం కురిపిస్తూనే విరోధి గుండెల్లో అగ్నివర్షం కురిపిస్తుంది.

ఆన్ వికస్సులో సింక్లెయిరు లూయీ వ్రాసినట్లు, దేశాల సర్వ ఉద్యమాలూ నడిపే స్త్రీలు కూడా పక్కలోకి పశువు కావాలనే అంటారు. కాంగ్రెసు ఉద్యమంలో, ఇంకా అన్ని ఉద్యమాలల్లో ఉత్తమ నాయికలెందరో అలాంటి కక్కుర్తుల పాలవటం లేదు? కాలేజీ బాలికల చరిత్ర ఒక పిడకలే! ఆడపిల్లలున్నారని మగవాళ్ళంతా భోగంవాళ్ళలా వేషాలు వేసుకుని అందరూ క్లార్క్ గేబుల్, ఫ్రెడ్ ఆస్టెయిరు, ఫ్రెడ్ మాక్ ముర్రే, డాన్ ఆమెచీలు అనుకుంటూ వస్తారు. అందుకు ప్రతిగా ప్రతిబాలిక హెడ్డీలా మెర్, డయానా డర్బిన్, కాథరైన్ హెప్‌బరన్ అనే అనుకుంటారు.

ఛీ! ఛీ! 'వుమెన్' అనే చిత్రం ఆడవాళ్ళ స్వేచ్ఛా నిరర్థకత్వం చాటడానికి తీశాడు మగాడు. గుడిపాటి వెంకటచలం చప్పురాతల స్వేచ్ఛ, ఆడది అందరి మొగవెధవల పక్కలో పడుకునే స్వేచ్ఛ! దేశంలో ఉన్న ప్రతి ఆడదీ ఆ నాగమ్మగారి పక్క పండాలనా ఆయన ఉద్దేశం?

ఇంతకు తమమాత్రం ప్రపంచానికి అందాల అందాలబరిణ, చిన్నారి చిలక, పొన్నారి పోక అనిపించుకుందామని ప్రయత్నం చేయటంలేదా? అలా తనతోటి విద్యార్థినులలో ఎవరు చేయటంలేదు? నిజంగా ఆలోచిస్తే, సంసారా

అల్లో ఉన్న ఆడవాళ్ళే నయమేమో! నలుగురి బిడ్డలతల్లులు కాగానే, అందాల ఊర్వశిలా కనబడాలన్న వాంఛ చంపేసుకుంటారు. బడాయికి మాత్రం చీరలూ నగలూ కావాలంటారు. తన తల్లిసంగతి చూస్తే అచ్చంగా చెదరాని పెద్దమ్మలా ఉంటుంది. తన అక్క అత్తగారు జుట్టంతా తీయించుకొని సన్యాసినిలా లేదా?

ఈ ఆలోచనలతో హేమ తల తిరిగిపోయింది. సరే ఇంతకూ త్యాగతి?...కాదు...మూర్తి...బావ విషయంలో తన ధర్మం ఏమిటి?

2

శ్రీనాథమూర్తి తన చరిత్ర లోకేశ్వరి చేతులో పెట్టి, హేమకిమ్మని చెప్పిన తర్వాత, మూడురోజులవరకూ హేమగారింటికి రాలేదు. రోజూ వచ్చే మూర్తి మూడురోజులు ఎందుకు రాలేదా అని, వినాయకరావుగారు కారుమీద త్యాగరాజ నగరంలో సైదాపేట దరిదాపుగా ఉన్న శ్రీనాథమూర్తి ఇంటికి వెళ్ళేరు.

శ్రీనాథమూర్తి ఒక చిన్న మేడ కొనుక్కున్నాడు. ఆ మేడ పక్క వేరే కాళీస్థలమూ కొనుక్కున్నాడు. ఆ స్థలంలో శిల్పగృహమొకటి కట్టించుకొన్నాడు. ఇదివరకే మూర్తి ఇంటికి పది పదిహేనుసార్లు వినాయకరావుగారూ వెంకటరామమ్మగారూ వచ్చారు. మూర్తి కట్టించే శిల్పగృహము అప్పుడప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండేవారు వినాయకరావుగారు.

ఆయన కారువచ్చి గుమ్మందగ్గిర నిలవగానే త్యాగతి శబ్దాభిభూషణుడైన శ్రీనాథమూర్తి లోపలినుండి వెంటనే బయటకువచ్చి మామగారిని ఆహ్వానించి లోపలికి తీసుకునివెళ్ళి, తన అతిథిమందిరంలో కూర్చుండబెట్టాడు.

ఆ అతిథిమందిరం ఎంతో అందంగా ఉంది. అందులో ఒక సోఫాగాని, కుర్చీగాని లేదు. అడుగుఎత్తు కోళ్ళున్న పెద్దబల్లలూ, ఆ బల్లలపై చక్కని బందరు జాతీయకళాశాల రత్నకంబళ్ళూ; తివాచీల రంగులకూ, లతలకూ శ్రుతి కలిపే అందమైన రంగులూ, లతలూ ఉన్న పట్టుదిండ్లూ ఉన్నాయి. లలితంగా నీలవర్ణం పూయబడిఉన్నవి గోడలు. నాలుగు గోడలకూ నాలుగు పెద్దవి కైలాస శిఖర చిత్రలేఖనాలు ఉన్నవి. బల్లలకు ఎదురుగా అక్కడక్కడ లతలు చెక్కిన మూడుకోళ్ళ పీఠములు, వానిపైన ఆంధ్ర, హిందూ మొదలయిన దినపత్రికలు, భారతి, మోడరన్ రివ్యూ మొదలయిన మాసపత్రికలు, కృష్ణా, సండే టైమ్సు మొదలయిన వారపత్రికలు చక్కగా అమరింపబడిఉన్నవి. నాలుగు మూలల నల్లచేవకఱ్ఱల అలంకారశిల్ప విన్యాసయుక్త పీఠికలపై మూర్తి రచించిన మూడడుగుల ఎత్తు రాతి విగ్రహాలు, తాండవకృష్ణుడు, నటేశ్వరుడు, నృత్యసరస్వతి, రంభానాట్యము విగ్రహాలున్నాయి

'నాయనా ఈ మూడురోజులూ ఎందుకు మాయింటికి రాలేదోయి' అని వినాయకరావుగారు శ్రీనాథమూర్తిని ప్రశ్నించారు.

'నా చరిత్ర అంతా ఒక పుస్తకంగా రాశానండి. అది హేమకు చదవ మని అందచేశాను.'

'అమ్మమ్మో! ఇప్పటికైనా రహస్యం బయటపెట్టావయ్యా! ఏడాది ఈ నాటకం నడిపావు. నీ దోషాన్ని మేమూ పాలు పంచుకున్నాము. ఇంకే ముంది? మా హేమకు ఏమని జవాబు చెప్తాను? నన్ను చూసి ఏకేస్తుందయ్యా నాయనా!'

'నేను ఏంచెయ్యాలో నిర్ణయించుకొనే, ఆ పుస్తకం ఆమెకు పంపించా. మామయ్యగారూ! హేమ నాకోసంగాని, ఏదైనా వంకతోగాని మా యింటికి వచ్చేటంతవరకూ, మీ యింటికి రాను.

'ఏమిటీ బ్రహ్మనియమం?'

'నేను హేమ హృదయంలోని అభిప్రాయాలతో మహాయుద్ధం చేస్తూనే ఉన్నాను. ఇంతవరకూ హేమదే విజయం! అందుకని ఈ ఎత్తు ఎత్తాను. దీని పర్యవసానం ఏమవుతుందో?'

'ఇందులోమాత్రం మా హేమే నెగ్గుతుందా ఉంటుందా?'

'అదే నేనూ అనుకుంటున్నానండి.'

'అయితే ఈలాంటి పని ఎందుకు చేశావు బాబూ?'

'ఇవన్నీ చివర విజయానికి మెట్లేనండి!'

'ఏమో మూర్తీ! మీ అందరి హృదయాలూ నాబోటివాళ్ళకు అగమ్య గోచరం!'

'మీరు మీ కాలంలో మీ తాతగారి ఎత్తులకన్న కొత్తఎత్తులు వేయలేదా?'

'ఎత్తులంటే జ్ఞాపకం వచ్చింది. ఈనాటి చదరంగం ఆట వేరు, మా రోజుల్లో ఆట వేరు.'

'మీ ఆటకన్న ఇంకోరకంగా మీ తాతగారి ఆట ఉండేదేమోనండి'

'సరే మూర్తీ! నీవు యుద్ధయాత్రకై ప్రవేశించిన దేశం నీకే తెలియాలి. కాని హేమ హృదయానికి బాధమాత్రం కలిగించకు తండ్రీ!'

'మామయ్యగారూ! నేను ఆమె హృదయంలో చింతాకు కదలికంత బాధైనా కలిగించను. కాని ఆమే తనంత తాను బాధ కల్పించుకొంటోంది. అది ఒకరోజున ఆమెకు చాలా కష్టం కలిగించే పరిస్థితి లవరకూ తెస్తుంది.'

'ఏమిటది మూర్తీ! నీవేమీ ఆ విషయంలో చేయలేవా? ఆమె కొంచెం బాధపడినా నాపని పాలిక్కయిపోతుందిబాబూ!'

'మీరేమీ గడబిడ పడకండి. నేను నా శాయశక్తులా హేమపై ఈగ వాలనివ్వను.'

'అంతా నీదేభారం మూర్తీ! అన్నీ నీమీదే పెట్టుకుని ఉన్నాను. అమ్మ ఏంచేస్తోంది?'

3

నాలుగురోజులు త్యాగతికోసం చూచింది హేమ. అతను రాకపోవడం తన కవమానమనుకొని మూడోరోజున అందరిమీదా చిర్రు, బుస్సుమని విసుగు మాటలాడింది. త్యాగతి వట్టి పిరికివాడని అనుకొంది. ధైర్యస్థుడే అయితే మొదటే తాను ఫలానా అని చెప్పి, తన ప్రేమను సంపాదించ ప్రయత్నించవచ్చుకదా! దానివల్ల ఏమి నష్టంవస్తుందో అని ఆలోచించి. తా నీరకంగా అజ్ఞాతవాసం చేశాడు? ఎంత వెదకినా, తనకుమాత్రం త్యాగతి చేసిన పనిలో అర్థం కనబడలేదు.

ఒకవేళ త్యాగతి, ఎవరో పరాయివాడు అని అనుకొన్న అతనితో స్నేహం చేయడంవల్ల, అతనిమీద తనకు ప్రేమ కలుగుతుందని ఆలోచించి ఉంటాడు. అయితే తన ప్రేమకోసం ఇంత అసందర్భానికి దిగటంకూడా త్యాగతిలో ఉంది కాబోలు. అందుకనే సోఫీ, తీర్థమిత్రుడు, నిశాపతి, ఇంకా తన సహాధ్యాయులైన కుఱ్ఱవాళ్ళు కొందరు, త్యాగతి అంటే డాక్టరు హైడ్, జెకిల్ లాంటివాడు అని అనేవారు.

కాని త్యాగతి, తన శ్రీనాథమూర్తి బావ అంత హీనుడెప్పుడూ కాడు. గాంధీమహాత్ముడు తన జీవిత చరిత్రలో అన్ని విషయాలు నగ్నంగా చెప్పాడు. అలాగే మూర్తిబావా చెప్పాడు. అతని ఆలోచనలూ, అతని జ్ఞానమూ, అతని కళాశక్తీ, అతని హృదయమూ, ఆత్మా నిర్మలమైనవి. లోకప్రఖ్యాతి సంపాదింప పుట్టిన మహాపురుషులలో అతను ఒకడు. అలాంటి ఒక ఉత్తమ పురుషుని పరోక్షంలో న్యాయవిచారణచేసి, శిక్షవెయ్యడానికి ఎవరికి అధికారం ఉంది?

ఒకవేళ తన్ను ప్రేమించాడనుకున్నా, తనలో తన అక్కగార్ని చూచాడు. తన పోలిక అచ్చంగా తన అక్కపోలికే అవడంచేత తన్నతడు వాంఛించాడు. లేకపోతే తనకై తన్ను ప్రేమించకే ఉండునా? అదిమాత్రం నిజమైన ప్రేమ అని ఎలా చెప్పగలం? తన్ను తననుగానే ప్రేమించని ప్రేమను తానుమాత్రం ఎలా అందుకోగలదు? ఎంతమంది తన్ను భార్యగా, స్త్రీగా వాంఛించటంలేదు? అలాంటి సందర్భంలో తన బావలాంటి ఉత్తముడు తన్ను కోరి, ఆకోర్కె ఫలవంతం చేసుకొనడానికి, ఏ ఆలోచనపైనో ఈ ఏడాదిపాటూ ఈలా, తనకూ, తన స్నేహితులకుమాత్రం మరుగుపడి ఉన్నాడన్నమాత్రంలో అతడంత దోషమేమి చేసినట్లు? అయినా ప్రేమవిషయాల చర్చ ఇప్పుడు తన కవసరమేమి? తనలో ప్రేమభావమే లేదుగదా! ఏదో భయపడి, తనకడకు ఈ నాలుగురోజులూ రావటంలేదు. ఎంతవీరుడైనా స్త్రీలకడ కుక్కపిల్ల అయిపోతాడు మగాడు. తానే వెళ్ళి తన బావను లాక్కురావాలి.

ఈ నిశ్చయానికి ఎప్పుడు వచ్చిందో ఆవెంటనే ఆ సాయంకాలం తన్ను అప్సరసలా కైసేసుకుంది హేమ. తన చిన్న కారులో ఎక్కి తానే స్వయంగా త్యాగరాజనగరం తన బావగారింటికి బయలుదేరింది.

బండి శ్రీనాథమూర్తి ఇంటిదగ్గర ఆపింది. లోపలకు దబదబా వెళ్ళింది. 'అత్తయ్యగారూ!' అని కేకవేసింది.

'ఎవరు? హేమా?' అని త్యాగతి తల్లి వంటింటిలోనుంచి బయటకు వచ్చింది. ఆమె హృదయం భయంకర ఝంఝానిలతాడిత సముద్రంలా అయి పోయింది. ఇదివరకు అత్తయ్యగారూ అన్నమాట వేరు. ఈనాటి పిలుపు వేరు.

'ఏమండీ అత్తయ్యగారూ మీరు త్యాగతికికూడా తల్లులు కాదూ?' అని హేమ పకపక నవ్వింది.

'అవునమ్మా, అవును. మూర్తిబావా, త్యాగతీ ఇద్దరూ నా కొడుకు లే నే తల్లి!' అని లోని భయం దాచుకొని, ఆమె చిరునవ్వుతో జవాబిచ్చింది.

'ఇన్నాళ్ళు, మీరుకూడా ఈ రహస్యం నాదగ్గిర ఎందుకు దాచారు?'

'మావాడుదాచే రహస్యం, నేను దాచనక్కరలేదా బంగారుబొమ్మగారూ?'

'మీరూ దొంగలేనా?'

'నేను దొంగ నవబట్టేగా నా కొడుకూ దొంగవాడయ్యాడు.'

'అది నేను నమ్మను. కొడుకు దొంగతనాలు నేర్చుకొంటే, ఆతన్ని రక్షింపడానికి తల్లికూడా ఆపని నేర్చుకోక తప్పింది కాదనుకుంటాను.'

ఇంతలో హేమకు వెనక మధుర గంభీరములగు త్యాగతి వాక్కులు 'రేపు మా మరదలుగారు కొంచెం తక్కువ శిక్ష విధించవలసిందని ఈ ముఖ్య దోషి ప్రార్థిస్తున్నాడు' అని వినబడినవి.

హేమ చటుక్కున వెనకకు తిరిగింది. శ్రీనాథమూర్తి చేతులు జోడించి తల వంచి హాసవదనుడై, కొంచెము దేహము ముందుకు వంచి నిలుచుండి ఉండెను. కాని ఆతని చిరునవ్వులో సీతను అరణ్యాలకు పంపిన శ్రీరాముని దివ్యశోకము నర్తిస్తున్నది.

హేమ పెదవులలో నవ్వు నృత్యముచేస్తున్నది. కన్నులలో పారిజాత పుష్పాన్ని నారదుడు రుక్మిణి కిచ్చిన దృశ్యం చూస్తున్న సత్యభామ కోపము తాండవము చేస్తున్నది.

ఆతని హృదయంలో అనుమాన భయమూ, ఆమె హృదయంలో అభి మాన క్రోధమూ వానావల్లప్పలాడుతున్నవి. పిరికివురుని తాపసి వృద్ధకాశికి వలె త్యాగతితల్లి చూస్తున్నది. కొంతవడికి త్యాగతి—

'హేమా, నా తరఫునా, మా అమ్మ తరఫునా మమ్ము క్షమించాలని ప్రార్థిస్తున్నాను. ఈ దోషమంతా నాది. కాబట్టి ముఖ్యక్షంతవ్యుడను నేనే!' అని కొంచెం విచారం రంగరించిన గంభీర వాక్యాలతో ఆమెను ప్రార్థించాడు.

'బావా! ఎంత బాగుంది నిన్నిలా పిలవడం! అమ్మయ్యా, అనేశాను. అనడానికి నాకు చెమటలు పట్టాయి. అంత ప్రసిద్ధికెక్కిన త్యాగతీ శర్వరీ భూషణ్‌గారు నాకు బావ అవడం అనే విషయం నన్ను వణికించింది. మా అక్క లేకపోవడం ఇప్పుడు నా కర్థమయింది బావా!' అని ఆమె కన్నులనీరు తిరగపలికింది. త్యాగతి కన్నులనుంచి వర్షాలు కురియసాగాయి. త్యాగతి

తల్లి శోకంతో వణికిపోయి కూలబడిపోయింది. శకుంతలకొరకు దుఃఖము గాలి వాన అయింది.

ఎన్ని సంవత్సరాలనుండో అణిగిన ఈ ముగ్గురి శోకమూ ఈనాడు పాతాళం వీడి వచ్చిన పాతాళగంగవలె పైకి పొంగిపోయింది. ఏవేవో భావాలన్నీ ఒక్కసారిగా పూర్వ పవిత్ర స్మృతివల్ల చంద్రకాంతివల్ల చంద్రకాంతశిల కరిగినట్లు కరిగి శోకమూర్తులయినారు.

ఈ బాలిక తన జీవితంలో, శకుంతల జీవితంలో ఒకనాడు భాగం పంచుకొన్నది. ఆ చిట్టిశిశువు ఈనాపాన ఆ జీవితంలో ఇప్పుడు పాలుపంచుకో లేకపోతున్నది, అని త్యాగతి కరిగిపోయినాడు.

ఇన్నాళ్ళు దేశాలు తిరిగి, తన జీవితంలో భాగం పంచుకోక, ఈనాడు ఈ విచిత్రంగా తన బ్రతుకుదారుల ఈ బావ నడయాడడానికి తన అక్క లేక పోవడంకదా కారణమని హేమ వణికిపోయింది.

హేమా శ్రీనాథులట్లు ఒకరికడ ఒకరు నిలుచుండినప్పుడు మొదటిసారి చూచిన శ్రీనాథుని తల్లికి కోడలు, కొడుకు అలాగే నిలుచుండి వేళాకోళాలు చేసుకున్న వెనకటిరోజు ఒక్కసారిగా స్పష్టమై, కూలిపోయిందామె. అందులో హేమ అచ్చంగా శకుంతల పోలికే.

4

శ్రీనాథమూర్తి కన్నీరు తుడుచుకొని, 'హేమా! ఈరోజు మా ఇంట్లో భోజనం చెయ్యాలి. నీవు మా అమ్మవంట ఎప్పుడు మాళ్ళేదు. ఇంటికిపోయి చెప్పిరమ్మని మా బోయివాని కబురంపుతా; నీతో ఎన్నో విషయాలు మాట్లాడాలి. తర్వాత నిన్ను మీ ఇంటిదగ్గిర దిగబెడతానులే! మీ ఇంటిదగ్గిర ఈ విషయాలన్నీ మాట్లాడడానికి తీరదు. అందరి స్నేహితులను చిన్నబుచ్చలేము' అని సవినయంగా చెప్పాడు.

'బావా! అత్తయ్యగారు ఎన్నాళ్ళనుంచి ఉన్నారు ఈ ఊళ్ళో?'

'నేను నీకు అడయారులో కనబడిన రెండు నెలలకు ఈ నగరంఅంతా గాలించి, చిన్నదైనా ఈ అందమైన మేడ కొనుక్కున్నాను. కొని దానిలోకి కావలసిన వస్తువులు చేయించుకొంటూ నెలరోజులున్నాను. ఆ తర్వాతే మా అమ్మను తీసుకునివచ్చాను.'

'కాబట్టి మీ అమ్మగారు ఈ పదినెలలనుంచీ చెన్నపట్నంలో ఉంటున్నారన్నమాట.'

'అవును!'

'ఎంతవాడవు బావా నీవు! అత్తయ్యగారు మా యింటికివచ్చి మాఇంటిలో రెండు మూడు రోజులు ఉండడము ఈ ఇంటిదగ్గిరనుంచే నన్నమాట?'

'అవును!'

'మా ఇంటిదగ్గిర అత్తగారున్నప్పుడు నీవు వచ్చి వారిని పలకరించకుండా ఉండేవాడవు. వారు నిన్ను పలకరించకుండా ఉండేవారు. మా అమ్మా,

మా నాన్నా కూడా యేమాత్రమూ రహస్యం తెలనిచ్చేవారు కాదు. చీమకాలంత అనుమానమన్నా మా కెవ్వరికీ రాకుండా చూశారు మీరంతా. ఎంత రాతి గుండెలయ్యా మీ అందరివీని?'

'రాతిగుండెలో, నేతిగుండెలోగాని, మాకు బ్రహ్మవిద్యే అయింది హేమా! ఈ రహస్యం దాచడానికి!'

'అసలు నీ ధైర్యం చెప్పాలి. నేనూ మనవాళ్ళూ ఈ ఇల్లు మీ ఇల్లనుకో లేదు. నీ కళామందిరమే నీ ఇల్లనీ, నువ్వు ఘోటక బ్రహ్మచారివనీ, నీకు నీ ఆ నేవాళ్ళున్నా వారికీ నీకు సంబంధం సన్నదారంవంటిదేననీ, మేము అభిప్రాయ పడే వాదించుకొనేవాళ్ళం!'

త్యాగతి పకపక నవ్వుతూ 'ఈవాళ్ళే ఈ ఇల్లు మాది అని ఎల్లా తెలిసింది నీకు?' అని అడిగాడు.

'మా నాన్నగారు నాకు రహస్యం అంతా చెప్పారు. అందమైన ఆ ఇల్లు ఎవరిదయ్యా అని ఒకసారి నీ కళామందిరంలో నిన్ను అడిగాను. జ్ఞాపకం ఉందా? అప్పుడేమన్నావు నువ్వు?'

'ఏమన్నాను, 'మా స్నేహితులదే, ఆ ఇల్లు ఎప్పుడో కొని నా కళా మందిరానికి కలుపుకుంటాను' అన్నాను.'

'ఓయి బావా, ఏమిటి ఈ సినిమా కథ అంతా!'

'అదే నీతో చెప్పాలి, రా! నా చదువుల గదికి. అమ్మా! హేమకు అన్నీ వేపుడు కూరలు కావాలి. గోంగూరపచ్చడి మా ఇష్టం. కందిపొడి శేరులు శేరులు గుటకాయస్వాహా చేస్తుంది. వంకాయ పచ్చిపులుసు ఉల్లిపాయలతో జుర్రుతుంది. ఇక నీ ఇష్టం అమ్మా!'

'నాయనా! మీ ఇద్దరూ మాట్లాడుకుంటూ ఉండండి. వంటకాగానే పిలుస్తాను.' అని త్యాగతి తల్లి లోనికి వెళ్ళింది. బోయివాడు త్యాగతి సైకిలు ఎక్కి మైలాపురం కబురుచెప్పడానికి వెళ్ళాడు. త్యాగతీ, హేమా, ఆ చిన్న మేడలో పైనవున్న త్యాగతి చదువులగదికి పోయారు.

మేడమీద గదులన్నిటిలో ఆ గదే కొంచెం పెద్దది. గదిచుట్టూ గోద్రెజ్ బీరువాలు కిటికీలు, ద్వారాలు తప్పించి తక్కిన గోడలను కమ్మివేస్తూ అయిదడుగుల ఎత్తున అద్దాల తలుపులున్న ఆ బీరువాలు అలంకరించి ఉన్నాయి. నేలంతా బందరు జాతీయ కళాశాల రత్నకంబళ్లు అక్కడక్కడ పరుపులు, పెద్ద అజంతా దిండ్లు. పైకప్పు నీలంరంగూ, అజంతా అలంకార శిల్ప చిత్రలేఖనమూ.

ఆ బీరువాలపైన అయిదారు సుఖపద్మాసన మూర్తులైన సరస్వతీ, లక్ష్మీ, బాలాత్రిపురసుందరీ, శ్వేతతారా, ప్రజ్ఞాపారమితా మొదలగు దేవీవిగ్రహాలు తిబెత్తువి, నేపాలువి, బర్మావి, బలి, జావా, కాంబోడియా, చీనా, జపానువీ అలంకరించి ఉన్నాయి.

[illegible] ఎనిమిది కిటికీలకు, నాలుగు ద్వారాలకు జపాను, చీనా, జావా తెరలున్నాయి. ఆగదికి చుట్టూ మూడువైపులా వరండాలున్నాయి. ఆ వరండాలలో చక్కని సోఫాలు, సోఫాకుర్చీలు మూడువైపులా ఉన్నాయి. ప్రతి

సోఫాప్రక్క సోఫాకుర్చీపక్క నా చిన్న అజంతా పీఠాలు పుస్తకాలుంచుకో డానికి ఉన్నాయి.

ఆపదునాలుగు బీరువాలలో సంస్కృత, ఇంగ్లీషు, రష్యా, జపాను, జర్మనీ, డచ్చి, ఫ్రెంచి, బంగాళీ, హిందీ, చీనా, ఉర్దూ భాషలలో వేదాంత కావ్య, చరిత్ర విజ్ఞాన గ్రంథాలున్నాయి. త్యాగతి ఆభాషలన్నీ ఈ తొమ్మి దేండ్లనుండీ నేర్చుకుంటున్నాడు.

'ఇదీ నా గ్రంథాలయం. నా కళా గ్రంథాలయం ఇదివరకు ఎన్ని సారులో నీవు చూచినదే కాదా! పైన సోఫాలో కూర్చుందామా, లేక లోపల ఈ పరుపులమీద అధివసిద్దామా?' అని త్యాగతి ప్రశ్నించాడు.

'పైన ఆ సోఫాలమీదే కూర్చుందాము. ఇక్కడ ఆపుస్తకాలలోని వాళ్ళూ, ఆ విగ్రహాలూ మన సంభాషణ వినడానికి వచ్చి కూర్చున్న పరాయి వాళ్ళలా నాకు కనబడుతారు బావా! అది అలా ఉంచు. ఇంత అందమైన మేడ, ఈ అపురూపమైన వస్తువులు, ఇంత చక్కని పుస్తకాలయం, ఈ మనో హరమైన అలంకారాలూ ఇన్నాళ్ళనుంచీ మాకు చూపించకుండా ఏలా ఉన్నా వయ్యా?' ఆమె ప్రశ్న కొంచెం బాధతో మిళితమయ్యే ఉంది.

5

ఇద్దరూ పై వరండాలో ఆ సాయంకాలాల్పారుణకాంతులలో చేరి ఒక సోఫాకుర్చీపైనా అధివసించారు. త్యాగతి ఒకసిగరెట్టు వెలిగించాడు.

'హేమా! నేనేమీ రహస్యం దాచకుండా నా జీవితచరిత్రా, నా హృదయమూ, అన్నీ నా గ్రంథంలో వ్రాశాను. ఈ ఏడాదినుండీ నీ యీ ఆనందమయ జీవితచరిత్ర గమనిస్తున్నాను. నువ్వు నీ మనస్సును నా విష యంలో అనాచ్ఛాదితంగా ఉంచుకో, అంతే నేను కోరేది.'

'అంటే నీ భావం ఏమిటిబావా?'

'ఏమీలేదు. నేను నీ కన్న పన్నెండేడుల పెద్దవాడిని. ముసలివాడిని. నువ్వు చిన్న పిల్లవు. నీ ఆశయాలు వేరు, నా ఆశయాలు వేరు. నేను అన్ని తలదెబ్బలూ తిని, బొప్పెలు కట్టిన శిరస్సుకు తలటోపీ అలంకరించుకొంటున్నాను. నువ్వు ఇప్పుడే విరిసిన హిమాలయ పుష్పంలా ఉన్నావు. అందుచేత నువ్వు తలిదండ్రుల కోర్కె పరిపాలించాలని ఆలోచించి గాని, బావ దుఃఖానికి ఉప శమనం కలుగ చేద్దామని అనుకొని కాని, దేవీస్వరూపిణియైన అక్క ఆత్మకు నివేదన ఇద్దామని గాని ఆలోచనలతో తొందరపడవద్దు, అని ఆత్మపూర్వకంగా నిన్ను కోరుకుంటున్నాను.'

'మీరంతా కలసి, ఈ కుట్ర పన్నడం ఎందుకూ? ఆ తర్వాత ఆ కుట్రంటే లెక్క చేయకు అని నాకు ధైర్యము చెప్పడం ఎందుకు? ఈ విచిత్రం ఎక్కడైనా ఉందయ్యా?'

'మానవ జీవితాలు ఒకదానికొకటి సంబంధంలేకుండా ఉంటాయా

హేమా? ఆ సంబంధాలవల్ల ఇతరులకు బాధ కలిగించుకోకుండా జాగ్రత్త పడాలిగాని!'

'ఏవో వేదాంత రహస్యాలు మాట్లాడక స్పష్టంగా మాట్లాడుదూ?'

'నేను నీ బావనయ్యాను. నా జీవితంలోని ఉత్తమ భాగాన్ని పోగొట్టుకొన్నాను. ఆ భాగం మీ అక్క అందంవల్ల నీకూ నాకు సంబంధం ఏర్పడింది. ఆ సంబంధంవల్ల నీ జీవితానికీ నా జీవితానికీ సంపర్కాలు, పరస్పర అభిమానాలూ, సహాయాలూ కొనసాగిస్తాయి.'

'తెలుగులో మాట్లాడవయ్యా అంటే, అరవంలో మాట్లాడుతావేమిటి బావా!......ఎంత సులభంగా వస్తోంది 'బావా' అని నా నోటివెంట! నా చిన్నతనానికీ, ఈ ఈనాటికీ మధ్యవున్న సంవత్సరాలన్నీ ఒక్కసారిగా మాయమైపోయాయి!'

'హేమా! నా కథ అంతా నీ స్నేహితులకు చెప్పు. కాని మీ అమ్మగారి నాన్నగారి పేర్లూ నా భావనూ ఎవరికీ తెలియనీయకు. నా జీవితచరిత్ర గ్రంథం ఎవ్వరికీ యివ్వకు నీలాలోకేశ్వరిని మాత్రం చదువుకోనీ!'

'అప్పుడే ఆజ్ఞలు ప్రారంభించావా?'

'అదేమిటి' త్యాగతిగుండె ఒక్కగతి తప్పింది.

'ఏమీ లేదు. మీ మగవాళ్ళల్లో ఆడది నా వస్తువన్న భావం ఎంత ఉదార హృదయం కలవాళ్ళకీ పోదని నా ఉద్దేశం లే!'

'అయ్యోరామా! ఇంతేనా నన్నిన్నాళ్లూ అర్థం చేసుకున్నది?'

'ఆ! బాగా అర్థం చేసుకున్నా! ఏడాది మౌనవ్రతాన్ని నీ కుట్రను దాచుకోడానికి ఆయుధంగా ఉపయోగించుకొని, ఈ నాడు ఆ దొంగతనం బయలుపడితే, దానికి పవిత్రభావాలు కల్పించేందుకు లాయరులా వడవడవాగే ఉపన్యాస వాక్ఝురీవేగం నా కర్థమయిందిలే బావా?'

అని హేమ మూతి ముడుచుకొని చటుక్కున లేచి, ఆ డాబా వరండా గోడ నానుకొని ఇంటిచుట్టూ పూవులతో నిండివున్న చేమంతుల జాతుల్ని గమనిస్తూ నిలుచుంది. ఆమెలో నిర్వచింపలేని మహావేదన ఆవిర్భవించింది. అనేక విధాలుగా తన కుటుంబానికి బంధువైన కుటుంబంవాడై, అంతకు మించి తన తండ్రి ప్రాణస్నేహితుని కొడుకై, తన అక్కకు ఆత్మలు కలిసిపోయిన భర్తై, తన్ను ఏదో విచిత్రంగా అర్థం చేసుకొని, ఏడాదిపాటు ఈ విచిత్ర నాటకం ఆడినాడే? ఆమెకు కోపము పొంగిపొర్లి వచ్చింది.

త్యాగతి ఆలోచించుకున్నాడు. తాను చేసిందంతా తప్పనుకున్నాడు. శకుంతలలేని తన జీవితం చుక్కానిలేని పడవనుకున్నాడు.

శకుంతలా లేదు! హేమసుందరి తన్ను ఎప్పుడూ సరిగా అర్థం చేసుకోలేదు. కానీ! ఏది ఏమయితే తనకేమి?

త్యాగతి మౌనియై, తలవాల్చుకొని ఆ కుర్చీలో కూర్చున్నాడు. ఆతనికి ఒకదానివెంట ఒకటి ఆలోచనలు తరుముకొని వచ్చాయి. స్పష్టరూపంలేని ఆ

ఆలోచనలు మాయమయ్యాయి. శకుంతల చిరునవ్వుతో ఎక్కడో మేఘాలలో నిలుచుండి కనబడింది. శకుంతలా ఎందుకు నన్నిన్ని విధాల ఆరాటం పెడతావు? అని అనుకుని ఆ దేవినే గమనిస్తూ చేతి వాల్చుకొని కన్ను మూసికొనే అలా కూర్చున్నాడు త్యాగతి.

ఇంతలో ఆమె విగ్రహం మాయమైపోయింది. ఒక్క పెద్ద నిట్టూర్పు వదలి తలెత్తి హేమసుందరి నిలుచుండిన ప్రదేశం చూచాడు. ఆమె అక్కడలేదు.

ఆమె ఎక్కడికి వెళ్ళింది? నాలుగు వరండాలు నాలుగుమూలలు చూచాడు. గ్రంథాలయంలోనికి వెళ్ళారు శ్రీనాథమూర్తి. హేమ అక్కడ ఒక పరుపుల పరుపుమీద వాలిపోయి, దిండులో మొగము దాచి వెక్కి వెక్కి ఏడుస్తున్నది.

శ్రీనాథమూర్తి తెల్లబోయి, 'హేమా! ఏమిటమ్మా! నేను రాక్షసుణ్ణి! నన్ను క్షమించు. నీ జీవితంలోంచి నేను శాశ్వతంగా వెళ్ళిపోతాను. నువ్వు నన్ను మళ్ళీ చూడగలిగేస్థితి వచ్చినప్పుడే వస్తాను' అన్నాడు.

6

హేమ కళ్ళనీళ్ళు తుడుచుకొని లేచి. క్రిందకు దిగి వెళ్ళిపోతూ ఉంటే, శ్రీనాథమూర్తి 'హేమా! నీవు మొగం కడుక్కోవాలంటే, ఈ మేడమీద ఒక స్నానాలగది ఉంది కదా' అక్కడకు దారి చూపినాడు. హేమ వెళ్ళి మొగం కడుక్కొని లోపలికి వచ్చి, శ్రీనాథమూర్తి పడకగదికి ముందు చిన్న గదిలో ఉన్న అద్దంముందర పెట్టెపై కిసాన్ని తన చేతిసంచి తెరచి అందులో ఉన్న చిన్న బంగారుపెట్టెలోని పౌడరు మొగమునకు చిన్న కుచ్చుతో అద్దుకుంది. ముందు జుట్టు సర్దుకుంది.

ఇంతవరకు శ్రీనాథమూర్తి వరండాలో నిలుచుండి ఆకాశాన కమ్మిన నక్షత్రాలను చూపు లేని చూపుతో చూస్తూ, ఆలోచన లేని భావాలు కమ్ముకు రాగా, వానిని క్రుంగిపోయిన మనస్సుతో గమనిస్తూ ఉన్నాడు.

హేమ అంతా సర్దుకొని త్యాగతితో మాట్లాడకుండా క్రిందకు దిగి వెళ్ళింది. అక్కడనుండి, ఆ చిన్న మేడ ముందున్న తన చిన్న ఓపెల్ కారు దగ్గరకు పోయి, దానికి ప్రాణోద్దీపన చేయబోయే సమయంలో, శ్రీనాథమూర్తి తల్లి రంగనాయకమ్మగారు వంటగదిలోంచి పరుగెత్తుకొని కారు దగ్గరకు వచ్చి, 'హేమా వెళ్ళిపోతున్నావా?' అన్నారు.

రంగనాయకమ్మగారి గొంతులోని బాధ హేమను సముద్రపు కెరటంలా కొట్టింది. ఎంతో సిగ్గుపడి ఆ బాలిక, 'లేదండి అత్తయ్యా! కారులో పెట్రోలు కావలసినంత ఉందోలేదో చూస్తున్నాను' అని ఒక చిన్న అబద్ధం చెప్పి, వెనక్కు తిరిగి వచ్చి తొడుక్కున్న కాలిజోళ్ళు మళ్ళీ విప్పి, వంటింటి లోకి వెళ్ళిపోయింది. ఎందువల్లనో కోపం వచ్చిందనిన్నీ ఆమె ఆ కోపంతో వెళ్ళిపోబోయి, తన మాటల కాగి, ఏదో వంక చెప్పిందన్న నిజము రంగనాయకమ్మగారూ గ్రహించక పోలేదు.

తన బావతో కలిసి భోజనము చేయుటా, చేయకపోవుటా? అని హేమ వంటింటిలో రంగనాయకమ్మగారు వేసిన పీటపై కూర్చుండి ఆలోచింపసాగినది. కూరుచున్న పీట అంతేయు అలంకార శిల్పయుతము. అలాంటి పీట లక్కడ నాలుగున్నవి. ఆ నాలుగూ ఉత్తమ శిల్పి ఎవరో రచించి ఉన్నాడు. కోళ్లు మూడంగుళముల ఎత్తే అయినా, అవి వివిధ భంగిమలలో ఉన్న ఏనుగులతో నిండి ఉన్నవి. పై బల్లమీద అంతా వెండి లతల నగిషీపని కట్టులో పొది గించబడి ఉంది.

ఆపని హేమసుందరి దీక్షతో గమనించడం చూచి, 'అమ్మాయీ! ఆ పీటలన్నీ నీబావే స్వయంగా చేశాడు' అన్నది.

ఆమాటలకు హేమ ఆశ్చర్యం పొందినది. ఏమిటీ విచిత్రపు మనిషి. ఇంత అందమైన పని భోజనపు పీటలపైకూడా చేసినాడు!

ఈ ఆలోచన ఆమెకు త్యాగతిపైన కోపాన్ని తగ్గించింది.

ఇంత చదువుకొని, తన బావ జీవితాన్ని తాను అపార్థం చేసుకొనేటంత హీనురాలయింది. తాను వివాహసంస్థ పనికిరాదని వాదిస్తూన్న అతి నాగరికు రాలై, ఏమో ఎందుకో తన బావపైన ఆగ్రహించడమా? తాను తన బావను పెళ్ళిచేసుకుంటే చేసుకుంటుంది, లేకపోతే లేదు. అంతమాత్రానికి, ఏదో చదువురాని మొద్దులా, హృదయపథాల మంచు గప్పినదానిలా, చిన్నబిడ్డలా ఆ వెక్కివెక్కి ఏడవడం ఏమిటి? తన త్యాగతి, తన శ్రీనాథమూర్తి బావ మహో త్తమ పురుషుడు, అలాంటివానితో ఏవో కాస్త ఆవర్శలో నెగ్గిన కొంచెం ఎఱ్ఱిగా బుఱ్ఱిగా ఉన్న తాను, దేశసేవ, సారస్వతసేవ, సంఘసేవ, కళాసేవ చేయలేని తాను, పిచ్చిమనిషిలా ఏడవడమా? ధైర్యంలేక, పిరికి అమ్మాయిలా పారిపోవడానికి సిద్ధం అయిందే!

ఇదా తనబడాయి? కల్పమూర్తిదగ్గిర, తీర్థమిత్రునితో, నిశాపతిఎదట బాబులుకొట్టడంమాత్రం తనకు తెలుసునా?

తనకుమాత్రం భాగ్యవంతురాలనని ఉన్న గర్వానికి లెక్క ఉందా? తన అందానికి, తన భాగ్యానికి చేరినవాళ్లెక్కడ! అకుంఠిత దీక్షతో సంఘానికి తన సర్వస్వము అర్పించే తనబావ ఎక్కడ!

ఆడతనం ఎన్ని రంగులు వేసినా పోదు! ఆడవాళ్లూ, వారి నరాల జబ్బులూ ఒకటే! బడాయి లెక్కువ! ఛీ! ఛీ! తనకే బుద్ధి ఉంటే, వెళ్ళి తన బావ కాళ్ళమీద పడాలి. అతను తన్ను పెళ్ళిచేసుకుంటేనే తనజన్మ సార్థకం అవుతుంది. ప్రేమా? తానెవరిని ప్రేమిస్తున్నదీ తనకే తెలియదు. ప్రేమలేకపోతే భార్యగా బావకు సేవచేయడంకన్న తనకు మహోత్తమభాగ్యం ఏమున్నది?

బావ ఏమిచేయుమంటే తానదేచేస్తుందిగాక!

హేమ లేచి 'అత్తయ్యా! నేను వెళ్ళి బావను తీసుకొనివస్తా!' అన్నది.

రంగనాయకమ్మగారు చిరునవ్వునవ్వుతూ 'వెళ్ళు తల్లీ వెళ్లు!' అంది.

రంగనాయకమ్మత్త ఎంత ఉత్తమురాలు. ఆ తల్లి పుణ్యమే ఈబావ!

'ఎత్తైన [illegible] సుబ్బారావుగారి [illegible] కన్పిస్తూ [illegible] ఉన్నది. ఈ [illegible] ప్రేమను తాను పాలిస్తూ ఉండవలసిన ఉత్తమ [illegible] గబగబ మెట్లెక్కి వెళ్ళి, 'బావా! బావా!' అని [illegible] అతని గ్రంథాలయ మందిరంలోకి [illegible] పడకగదిలో లేడు. అత్తగారి పడకగదిలో లేడు, [illegible] వరండాలలో లేడు.

ఆమెకు [illegible] 'బావ మేడ మీద తోటలో ఉన్నాడు' [illegible] చెప్పింది.

[illegible] 'ఓసి ముత్యాలూ!' అని కొట్టిపర నుంచి [illegible] వచ్చిన [illegible]

'ఎక్కడున్నారండీ?' అంటూ ముత్యాలు వచ్చింది.

'అయ్యగారెక్కడ?'

'ఆరు బొమ్మలమేడ కెళ్ళారండీ' అని ముత్యాలు జవాబు చెప్పింది.

'నేను వెళ్ళి తీసుకువస్తాను ఉత్తరాన్ని!' అని హేమ ఈ మేడ తోటలో నుంచి, ఆ మేడ తోటలోనికి [illegible] చేమంతుల అందాలలో స్నాత అగుతూ, గబగబ చందాల [illegible] వెళ్ళింది.

రెండు తోటలకు [illegible] తలుపు తెరచుకొని, ఆ [illegible] దీపాలతో వెలిగే ఆ శిల్పభవనంలోనికి [illegible] యింది. [illegible] ఆమెకు ఆ శిల్ప భవనం అత్యంత పరిచితమే.

'బావా! ఎక్కడున్నావు?' అని ఆమె వణికే హృదయంతో లోనికి వెళ్ళింది.

త్యాగతి చిత్రమందిరంలో పద్మాసనం మీద కూర్చుంటే, రెండు చిత్రాలు పక్కపక్కనే ఎదుట పెట్టుకొని కన్నార్ప [illegible] ఏదో ధ్యానముద్రలో ఉన్నాడు. అతని కన్నులు నీరు [illegible] నిశ్చలకాసారాలలో సుడు లలమిన ట్లున్నాయి.

7

హేమ వచ్చినట్లు త్యాగతి గ్రహించనే లేనట్లు ఏదో దీక్షతో పద్మాసనం వేసుకొని ఉన్నాడు. హేమ మెల్లగా వెళ్ళి, అతని ప్రక్కను కూర్చుండి ఆ రెండు చిత్రాలు చూచింది.

ఆ రెండు చిత్రాలూ హేమవి! ఒకటి పటకే హేమే కాని, హేమ కాదా ఏమిటి? అన్నట్లూ ఉంది. ఆమె అతని కన్నులలోని నీరు గమనించి హృదయంలో వణకిపోయింది. పైకి [illegible] ధైర్యం తెచ్చుకొని 'బావా! ఈ రెండు బొమ్మలూ ఎప్పుడు వేశావు?'

హేమకు తెలియకుండా కంటినీరు తుడుచుకొని, కొంచెం డగ్గుత్తికతో 'హేమా! ఒకటి మీ అక్కది. ఆమె నన్ను వదలి వెళ్ళిపోయే ముందు [illegible]

రెండోసారి నువ్వు ఒకరోజు ప్రేక్షకులలో కూర్చుండి, చక్కని మాటలు చెప్పుకున్న నాటకస్వర్గం!'

'అది నాటక శాస్త్రాన్ని కేవలం విరుద్ధం'

'నిజమే హేమా!'

'ఇదే! ఇప్పుడే చిత్రాలు అల్లా ఉంచి, నిజమైన రంగస్థల నాటకంలో, అభినయ ఆనందంలో నాయకుడు పెట్టిన మొగం చూసేసరికి, — భోజనానికి! అత్తయ్య గారు కేకలు వేస్తూ ఉన్నారు.'

'వస్తున్నా హేమా!' అని త్యాగతి లేచాడు. ఆ చిత్రాలు రెండూ చిత్రాల పెట్టెలో జాగ్రత్తగా పెట్టి, తాళం వేసి, ఆ పెట్టె తీసుకునిపోయి లోపల పెట్టి తాళం వేశాడు. తలుపులు వేస్తూ ఎలక్ట్రిక్ దీపాలు ఆర్పేశాడు. చేతిలో ఎలక్ట్రిక్ టార్చి దీపం పట్టుకొని హాల్లోకి వచ్చి పక్కవాకిలి తలుపు వేసి, హేమసుందరికి దారి చూపిస్తూ, ఈవలి ఇంటికి తీసుకొని వచ్చాడు.

వారిద్దరూ చేతులు, కాళ్ళు, మొగమూ కడుక్కొని, తువాళ్ళతో తుడుచుకొని వచ్చారు. త్యాగతి హేమను గదిలోకి వెళ్ళి అక్కడ తానుంచిన చీరా, రవికా భోజనానికి బట్టలు మార్చుకోమని కోరినాడు.

హేమ: అవి మా ఇంటిదగ్గరనుండి తెప్పించావా బావా?

త్యాగ: లేదు! అవి ఎక్కడివో నీవా తర్వాత నెమ్మది గ్రహిస్తావు.

హేమసుందరి చప్పున త్యాగతివైపు చూసింది, 'బావా! పేరుతో పిలవక 'త్యాగీ' అని పిలుస్తావే! నీ కథకూ, ఆ పిలవడానికీ, ఏమీ పొత్తు కలవదు. అల్లా పిలవాలనుకున్నావా, ఆ పిలవడంలో ఉన్న అసలు భావం మరచి పోతుంటావు. నువ్వు నాకు నీకథ రాసిఇచ్చిన ఉద్దేశం పూర్తిగా మరచిపోతూ ఇంకోరకంగా పిలు' అన్నది.

త్యాగతి తెల్లబోయి హేమసుందరివైపు ఒక్క క్షణం తేరిపార చూచి, కన్నులు మూసికొని 'క్షమించు హేమా! ఈ నాల్గయిదురోజులనుండీ, నన్ను నేనే మరచిపోతున్నా! దీనికంతకూ నేనే పెద్ద అపరాధిని!' అనుకుంటూ నెమ్మదిగా నడచి తనకై ఉంచుకొన్న క్రిందనున్న ఒక చిన్న గదిలోకి వెళ్ళి పోయాడు.

హేమ తన మాటలకు తానే ఆశ్చర్యం పొందింది. నేనిల్లా అయ్యానేమిటి అనుకుంటూ త్యాగతి చూపించిన గదిలోకి వెళ్ళింది.

ఆ గది ఒక శయన గృహంలా ఉంది. అందులో నిలువెత్తున తానే ఒక పాలరాతి విగ్రహమై నిలుచున్నట్లు పడకమంచానికి దగ్గిరగా, మధ్యగా ఒక పాలరాతి పీఠంమీద ఒక విగ్రహం నిలుచుని ఉంది. దక్షిణవైపు అందాలు మూర్తైన పందిరిమంచం ఉంది. ఉత్తరంవైపు బల్లలున్నాయి. వానిపైన చక్కని కలంకారీ దుప్పట్లు పరచి ఉన్నాయి. ఆ బల్లపై బంగారూ, వెండీ సామాను, అత్తరుదానూ, గంధపు గిన్నె, తాంబూల కరండమూ, పన్నీటి

బుడ్డీ, కుంకుమ భరిణే, దండ్ల దువ్వెనా, పూవ్వుల సజ్జగా ఉన్నాయి. తూర్పు గోడకూ పశ్చిమగోడకూ సరిగా వాటికి ఈవలావల నిలువుటద్దా లున్నాయి. గోడలపై దమయంతి, చిన్నసాని వరించిన రాధాకృష్ణ, సీతా రామ, సుభద్రార్జున, శకుంతలా దుష్యంత, పార్వతీపరమేశ్వర, ఉషానిరుద్ధ, రతీ మన్మథ చిత్రాలున్నవి.

ప్రతి దంపతుల చిత్రాలలోను స్త్రీముఖమపైన అమృత రూపమున ఒకటే చిత్రితమై ఉంది.

ఇవన్నీ పరిశీలించి చూస్తూ, ఆ గదిలోనుండి తూర్పుగా ఇంకొక గది లోపలికి ఉన్న ద్వారం తెర ఎత్తించి, ఆ గదిలోనికి వెళ్ళింది హేమ. ఆగది దంపతుల శయన మందిరము. ఇది విశాలమైన ఉన్నతమైన గది. ఆగది తూర్పు గోడకు రెండు కిటికీ లున్నాయి. ఆ కిటికీలకు ప్రక్కనే రెండు అలంకారపు బల్లలముందు చక్కని కుర్చీపీటలున్నాయి. ఆ బల్లలకు పెద్దపెద్ద అద్దా లున్నాయి.

ఒక బల్ల స్త్రీల అలంకారపు బల్ల. రెండవది పురుషులది. ఒకటి తన అక్కదై ఉంటుంది. రెండవది తన బావదై ఉంటుంది.

అందులో తూర్పు గోడపైన నిలువెత్తు బంగారపుఫ్రేములో తన అక్కా, బావా వధూవరులుగా తీయించుకొన్న ఫోటో పెద్దదిగా చేయించిన బొమ్మ ఉన్నది.

ఉత్తరపు గోడమీద ఆ దంపతుల గర్భాదాన మహోత్సవసమయాన జంట చిత్రము, నాలుగు అడుగుల ఎత్తున పెద్దది చేయబడి ఉన్నది. దక్షిణపు గోడ మీద అంత పెద్దదే తన బావ అక్కను పూజచేయుచున్న నిలువు పటమున్నది.

తన అక్కగారి చిన్నగాజుల అద్దములో ఉన్న బట్టల బీరువా ఉత్తరపు గోడవైపున ఉంది. దక్షిణపు గోడవైపున తన బావగారి చిన్న గాజు అద్ద ములో ఉన్న బట్టల బీరువా ఉన్నది. ఆగ్నేయమూలను బావగారికి కాలేజీలు మానినబట్టలు వేయుటకు గవాక్షములున్న కట్టెపెట్టె ఉన్నది. ఈశాన్యమున అక్కగారి పెట్టె ఉంది. అక్కగారి పెట్టెలన్నీ అక్కగారి బీరువాప్రక్క ఉంచబడినవి. బావగారి తోలుపెట్టెలూ ట్రంకులూ ఆయన బీరువాప్రక్క ఉన్నాయి.

ఈ గదిలోనుండి ఉత్తరంగా ఒక గుమ్మం ఉన్నది. అది ఒక చిన్న స్నానాలగదిలోనికి దారి. అందుండి పడమటివైపుకు దేహబాధా నివారణపు గదిలోనిక దారి ఉన్నది.

అలంకారపు గదిలో అక్కగారి బీరువాకు తూర్పుగా బట్టలు వ్రేలాడ దీయు నాలుగు కఱ్ఱల పొనుగాటి స్టాండున్నది. అలాగే బావగారి బీరువాకు తూర్పుగా ఒక స్టాండు ఉన్నది. తన అక్కగారి స్టాండుపైన ఒక చక్కని వంగపండు ఛాయ బెంగుళూరు చీర, వంగపండు ఛాయ బెంగుళూరు రవికా ఉన్నవి. స్నానాల గదిలో వేడినీళ్ళూ, గంధపుసబ్బూ (వెండిపెట్టెలో) ఉన్నది. స్నానాల పాడీ పెద్ద తువాళ్ళూ ఉన్నవి. వేడి నీళ్ళలో సువాస

సకల ఆరోగ్యసూత్రాలూ చేసికొని ... ఉంది. ఈ గదులలో అన్నీ ఆకుపచ్చ తెరలు ఉన్నాయి. ... ధవళదీపాలే ఉన్నవి.

హేమసుందరి చటుక్కున ... తలచి, తలుపు వేసుకొని కంఠస్నాన మాచరించింది.

స్నాన మాచరించి, ఆకుపచ్చ చీర కట్టుకొని, రవిక ధరించి, బీరువా నిలువుటద్దములోనూ, పక్క అద్దాలలోనూ చూచుకొని, దోసెడు కన్నీరు కార్చినది.

'అక్కా ఈ ఆనందం సవతి ఎలా కని ఉన్నావే? నీవూ నీభర్తా ఎంత ప్రాణమే!' అని కుళ్ళిపోయినది. వెంటనే స్నానాలగదికి పోయి మొగం కడుక్కొని తుడుచుకొని, ... గది యివతలకు వచ్చినది.

శ్రీనాథమూర్తి తలుపుతీసుకు ఉన్న ... ప్రవేశించి వచ్చిన హేమను చూచి 'అమ్మో!' అని గబగబ ముందు హాలులోకి పోయి సోఫాపై కూలబడ్డాడు. హేమ తెల్లబోయి వంటింటిలోనికి పోయింది. హేమను చూచి రంగనాయకమ్మగారు నిలువునా కూలబడి పోయినారు.

౩

కూలబడిపోయిన రంగనాయకమ్మగారి దగ్గరకు హేమ పరుగెత్తుకుని పోయి, ఆమె 'అత్తయ్యా! ఏమిటీ, ఏమిటీ?' అంటూ మోముపై నీరు చల్లినది. వెంటనే రంగనాయకమ్మగారికి మెలకువ వచ్చినది. ఆమె లేచి కూరుచుండి, 'హేమా చటుక్కున ఎందుకో నాకేం తెలిసింది. ఏమీ భయంలేదు. మీ ఇద్దరికీ వడ్డిస్తాను. మీ బావను పిలు తల్లీ!' అని అన్నది.

హేమకుసుమ 'అత్తయ్యా! నేను మా అక్కచీర కట్టుకొని వస్తే అచ్చంగా శకుంతల అనుకొని, మీరూ, బావా కంగారుపడిపోయినారు. నన్ను పదిపుటాలు వేసినా మా అక్కను కాలేను. నేను వెళ్ళి బావను తీసుకువస్తాను, ఉండండి' అని ముందు హాలులోనికి వెళ్ళింది.

కంటనీరు కారిపోతూ ఉండగా త్యాగతి సోఫాలో కూలబడి ఉన్నాడు.

'ఏమయ్యా త్యాగతీ! నీ కేమన్నా మతిపోయిందా? రా! ఆడవాళ్ళ కన్న అధ్వాన్నమైనావేమి?' అని హేమ త్యాగతి భుజంమీద చెయ్యివేసి అడిగినది. త్యాగతి లేచి, కంటనీరు తుడుచుకొని, డగ్గుత్తికతో 'హేమా! ఈలాంటి హృదయవేదనలు వస్తూనే ఉంటాయి. ఏమైనా ఒక విషాద సంఘటన జరిగినప్పుడు, ఈలాంటి బాధలు రాకుండా ఉంటాయా?' అని మళ్ళీ క్రిందనున్న స్నానాలగదికి పోయి మొగము కడుక్కొని, తువాలుతో తుడుచుకొని వంటింటిలోకి పోయి, పీటపై కూర్చున్నాడు.

హేమ వచ్చి, తన పీటపై కూర్చుంది. రంగనాయకమ్మగారు వడ్డన చేసింది. రెండు వేపుడు కూరలూ, కొబ్బరికాయ పెరుగు పచ్చడీ, గోంగూర

పచ్చడీ, ఉల్లిపాయ [illegible] వడియాలూ, [illegible], పిండిమిరి యమూ, చారూ, [illegible]

హేమ: అత్తగారూ! [illegible] ?

రంగ: నువ్వు [illegible] ఆరేళ్ళ పిల్లవై [illegible]. ఇన్నాళ్ళైన [illegible] !

త్యాగతి: మా [illegible] పిండివంటలు చేయడమూ, [illegible] !

హేమ: అత్తయ్యగారికి [illegible] మా ఇంటిలో ఈపాటి రుచి ఏదీ! ఏదో మా [illegible] చేసేనా, ఇంత ఉప్పూకమ్మదనం[illegible], మా [illegible]. మా నాలుకలు బండబారిపోయాయి.

రంగ: వదినగారూ పక్కింటి [illegible] ఉండగానే!

హేమ: అ[illegible] అత్తయ్యా? ఇంక నేను కాలేజీకి [illegible], లోకానికి వెరే చేసేవాడు. [illegible] ఆ ఉప్పు చప్పని కూరలే. నే [illegible] ఉంటాను.

వారిద్దరి భోజనాలు [illegible] హాలులోకి పోయి తివాసీమీద కూర్చుండినారు. [illegible] తెచ్చి, వారి దగ్గిర ఉంచింది. [illegible] ఆకులూ, వక్కపొడుమూ, సువాసన ద్రవ్యాలూ ఇచ్చి [illegible].

హేమ: బావా! [illegible] సినిమాకు పోదాం వస్తావా?

త్యాగ: సినిమా! ఏది [illegible]?

హేమ: ఏదో సినిమా! [illegible] పోదాం!

త్యాగ: సరే! [illegible] తీసుకొని వెళదాం. సినిమా చూస్తున్న [illegible] ఐతే నువ్వు మా ఇంటిలోనే పడుకోవాల్సి వస్తుందేమో!

హేమ: అలాగే పడుకుంటాను.

త్యాగ: సినిమానుంచి వచ్చేటప్పుడు మామయ్యగారితో చెప్పి వద్దాం!

హేమ: అలాగే! లోకాన్ని కూడా [illegible]

ఇద్దరూ పోయి వెనక కూర్చుండి ఉండగా కారు ఎక్కారు. హేమ తనపక్క త్యాగతి కూర్చుని ఉండగా, కారు వేగంగా నడుపుకొంటూ వెస్ట్ ఎండ్ సినిమాకు కారు పోనిచ్చింది.

ఆరోజు సినిమా 'పిగ్మేలియన్' అనే చిత్రము. ఒక గ్రీసు శిల్పి ఒక అద్భుత సుందరమూర్తి అయిన జవ్వనిని శిల్పించి, ఆ శిల్ప సుందరి అందానికి తానే ముగ్ధుడై ప్రేమించాడు. అతని ప్రేమ దేవతలను కలచివేసే మహా[illegible]

తపస్సయింది. ఆఖరుకు దేవతలు ప్రత్యక్షమై విగ్రహాన్ని వనితను చేశారు. అతని కోర్కె నెరవేరింది. ఈ కథను ఈ కాలానికి సమన్వయంచేసి బెర్నార్డుషా మహాకవి ఒక నాటకం రాశాడు.

ఆ కథలో ఒక ఇంగ్లీషు భాషావేత్త అయిన మహా పండితుడు భాషలోని యాసలూ, గ్రామ్యాలూ ఎందుకు వచ్చాయి? ఎల్లా వస్తాయి? అనే సమస్యను పరిశోధిస్తూ కూలివాళ్ళల్లోనూ, నికృష్టజీవులలోనూ తిరుగుతూఉంటాడు. అప్పుడొక బాలిక మాట్లాడే కర్ణకఠోర గ్రామ్య భాషను గమనిస్తూ ఉండగా ఒక పెద్దమనిషితో పందెము వచ్చింది. ఆ పరిసరాలనుబట్టి భాష ఉన్నతి పొందడము, హీనస్థితికి పోవడము జరుగుతుందని భాషావేత్త వాదన.

కావలిస్తే వాదిస్తూ పందెం వేసుకొని ఆ బాలికచే స్వచ్ఛమైన భాష మాట్లాడించగలనని భాషావేత్త ఆ బాలికను తన ఇంటికి తీసుకొనిపోయాడు. అతి ప్రయత్నంచేసి అతడు ఆ బాలికకు ఉత్తమ సంస్కృతీ, ఉత్తమ భాషా నేర్పుతాడు. బాలిక సంపూర్ణంగా మారిపోయి, ఏదో పెద్ద కుటుంబములో జన్మించిన స్త్రీవలె మెలగుతుంది. [illegible] ఆ బాలిక హృదయం మేల్కొంది. ఆమె తన గురువునే ప్రేమిస్తుంది. ఈ నవీన పిగ్మలియను తాను సృష్టించిన ఆ బాలికను తానే ప్రేమిస్తాడు. ఈ గాథను అత్యంత రసవత్తరంగా అమెరికావాళ్ళు చిత్రంతీశారు. మానవ జీవిత సమస్య త్యాగతి గుండెను కదల్చివేసింది. హేమా ఆలోచనలో పడింది.

తిరిగి వస్తూఉంటే హేమ 'బావా! నేను ఆలోచించిన కొలదీ మగవాని అహంభావానికి అంతులేదు! అని అనుకోవలసివస్తుంది' అని ప్రశ్నార్థకమైనమాట అన్నది. 'నీ ఉద్దేశం ఏమిటమ్మా?' అని కదా అతని మాట. తాను చెప్పగలనని బావ ప్రశ్నించాడు.

'నువ్వు — అనుకోవడానికి కాదుగాని ఎప్పుడూ ఎదురుగా కనబడుతూ ఉంటాయి.'

'కళ్ళెదుట గోడమీద బల్లివాటపు కొలువులు! షాగారి రాతల్లో మగవాడే, స్త్రీని తయ్యారు చేశాడు, అని చెప్పడానికి కాదు. ఒక స్త్రీ సాధుడైన ఒక కూలివానిని చూచి, దాన్ని ఎంతో నాగరికురాలిగా మార్చి, దాన్నే తాను ప్రేమించి బాధపడింది అని చూపించాడు కదా!'

'అవును, అలాగూ రాయవచ్చును. ఏదైనా అసలు సత్యాన్నే ప్రదర్శిస్తాయి కావా?'

'నేను అసలు సత్యాన్నిమాట తేనేలేదు. మగవాళ్ళకు అంతరాంతరంలోనూ, వాచ్యంగాకూడి ఉన్న 'మే మెగొప్ప' అనే అహంభావం వాళ్ళ రాతల్లో, చేతల్లో, మాటల్లో, పాటల్లో వ్యక్తం అవుతూ ఉంటుందని నా వాదన.'

'నిజమే! ఏ కారణంచేతనో పురుషుడు ప్రతి విషయంలోనూ ముందుగా పని ప్రారంభించాడు. అతనికి స్త్రీ ప్రేమ అన్నిటికన్న ముఖ్యం. అందుచేత తన హృదయంలో దలచుకొన్న ప్రతి సన్నివేశంలో తన్ను నాయకుణ్ణి చేసుకుంటాడు. తాను భావించుకొన్న స్త్రీని నాయికను చేస్తాడు. ఈవిధంగా వే

స్త్రీయే కావ్యాల అన్నిటం [illegible], ప్రతి కవయిత్రీ తన నాయికను చేసుకొని, తన హృదయంలో దాగిన ఆశలను ప్రకటిస్తూ నాయికను సృష్టి చేస్తుంది. 'సోఫో' కవయిత్రిని చూడు, [illegible], మీరాబాయిని చూడరాదూ!'

'అందుకు స్త్రీ [illegible] చేసే [illegible]! [illegible] పెరల్ బక్కు 'గుడ్ ఎర్త్' నవల [illegible]. ఆమె నాయికలు ఇద్దరయ్యారు. [illegible] రాయవచ్చును. సింక్లెయిరు లూయీ రాసినా రాయవచ్చును.'

కారును ముందుకు నడిపిస్తూ [illegible] ప్రశ్నించింది హేమ.

9

ఫిబ్రవరిలో రాత్రిళ్లు చలి పూర్తిగా తగ్గదని, శ్రీనాథశాస్త్రి కారు ఎక్కేటప్పుడే ఒక చిన్న శాలువ తీసుకువచ్చాడు. సముద్రతీరంలో వారు కారులోంచి దిగగానే, హేమ మెడచుట్టూ ఆ శాలువ కప్పాడు మూర్తి.

హేమ పకపక నవ్వి అప్పుడే ఉదయించు చంద్రుడ్ని చూస్తూ 'నువ్వూ, నేనూ, చంద్రుడూ, సముద్రమూ, [illegible], చలీ, ఈ వెన్నెల రాత్రీ! ఏదో సినిమాలో దృశ్యంలా ఉంది' అన్నది.

విషాదగర్భితమైన చిరునవ్వు నవ్వుతూ [illegible], సముద్రతరంగాలలో స్నానం పూర్తి కావించి పైకి తేలిపోయే చంద్రుడ్ని చూశాడు.

'ఏమోయి బావా! ఆ చంద్రుడూ, నువ్వూ ఒకేవిధంగా ఉన్నట్టే కనబడతారేమిటి నాకు!' అని హేమ ఇంకా నవ్వుతూ ముందుకు నడిచింది.

'ఎన్ని నక్షత్రకాంతలున్నా, ఆతడు ఎప్పుడూ ఒంటిగా ఉంటాడనా?'

'మాట్లాడితే నీకు పురుషులు స్త్రీలై పోతున్నారేమిటి బావా! నీకు తారలే కావలసివస్తే, ఈ ఊరునిండా సినిమాతారలే!'

'నేను ఎప్పుడూ ఒంటివాడినే హేమా!'

'జంటదొరకని మహాప్రళయపుటింటిలో ఒంటిగా ఉయ్యాలలూగే వాడవా?'

'బసవరాజు అప్పారావుగారి ఆ పాట ఎంతో అందంగా ఉందికాదా హేమా?'

'నాకు పిగ్మలియాన్ కథ ఎదుటగా ఆడుతూనే ఉంది బావా! బసవ రాజువారి పాటమీదకు పోవటంలేదు.'

'మగవాళ్ళ అన్యాయం తలుచుకుంటూ, మండిపడిపోతున్నావు కాబోలు?'

'ఆ! నేనే పిగ్మలియాను అవుదామని ఉంది. ఏ బోయీనో చేతపుచ్చుకొని వాడికి సంపూర్ణ సంస్కారమిచ్చి, కులం సంప్రదాయం, పుట్టుక గొప్పదనం అన్నీ హుళక్కి అని చూపించదలచుకొన్నాను.'

వాళ్ళిద్దరూ సముద్రపు అలలకు కొంచెం దూరంలో, ఇసుకఒడ్డున కూర్చున్నారు. త్యాగతి పక్కగా చేరింది హేమ.

'ఈ మూడేళ్ళల్లో ఎంతో మారిపోయావు బావా! ఎన్నో అన్ని దేశాలూ తిరిగావు. మొత్తంమీద నీకు లభించిన అనుభవజ్ఞానం ఏమిటి?'

వాళ్ళిద్దరూ ఆ కొండరాళ్ళ మధ్యగా కూర్చున్నారు. శాలువ తన చుట్టూ కప్పుకొని హేమ ఒదిగి త్యాగిని ఆనుకుని కూర్చుంది.

ఏమిటి విచిత్రమైన బాలిక! ఈమెకు జీవితం అంటే అవగింజంతైనా అర్థమైందా? ఒకసారి అచ్చంగా పసిపిల్లలా కనిపిస్తుంది. ఇంకోసారి అత్తగారిలా అలుముకుపోతుంది. తాను ఈ బాలికను వివాహం చేసుకొని ఆనందం అనుభవించగలడా? ఈ బాలికలోని చంచలత్వాన్ని నాశనం చేయగల శక్తి తనకు ఉందా? ఆమెలో భక్తీ, ప్రేమా, జీవిత పరిష్కారమార్గాన్ని ఎదుర్కొనగలిగే ధీరత్వమూ ఉద్భవింపచేయగల మగవాడు వేరే ఉన్నాడా? ఎందుకు వచ్చిందో ఆమె కోసం ఇంకా ఇంత సంఘర్షణ. తానివి అన్నీ వదిలి తిన్నగా స్వామిజీ దగ్గరకు చేరుకొని, నిజమైన శాంతి నిచ్చే తురీయావస్థను పుచ్చుకొని, జీవిత సత్యాన్ని అన్వేషించే ప్రయత్నంలో దీక్ష పూనకూడదా?

'బావా! నీ పూర్వకాలపు మౌనం జబ్బు మళ్ళీ ప్రవేశించిందా? నేనూ నా చరిత్ర చెప్పానులే! ఇక నువ్వు చెప్పు.'

'అదికాదు హేమా! నేను మదరాసు వచ్చాను. ఏడాదిపాటు మళ్ళీ జీవించాను. ఇక్కడ దారుశిల్పమూ, దంతశిల్పమూ విన్యసించడం నేర్చుకున్నాను. ఒక్కమాటలో, ఒక్క కనురెప్ప వాల్పులో నీ జీవితానికి అడ్డం వచ్చేపని ఏమీ చేయలేను. నీ స్నేహితురాండ్రతో, స్నేహితులతో నువ్వు స్వేచ్ఛానందంతో ఒక్క మధురమైన ఆటగానే, నీ జీవితం వెళ్ళబుచ్చుతూ ఉంటే, ఆ ఆనందం పుడిసిళ్ళ జుర్రుకొన్నాను. నీకు ఏమాత్రం తెలియకుండా, నీకోసమూ, నీ స్నేహితులకోసమూ, నీ ఈడు యువకునిలా స్నేహం చేసి, నాలో ఉబికివచ్చిన అనుమానాలూ, జీవిత వైముఖ్యమూ నాశనం చేసుకొని, నా కర్తవ్యం నిర్మలరూపంతో ప్రత్యక్షం చేసుకొన్నాను. ఇంక నేను నా కర్మయోగంలో పూర్తిగా ప్రవేశించాలి. నాకు నువ్వు అనుజ్ఞ ఇస్తే మా స్వామిజీ ఆశ్రమం చేరుకుంటాను.'

హేమ తెల్లబోయింది. తలతిప్పి త్యాగతి ముఖంవైపు ఒక్క నిముషం తీక్ష్ణంగా చూచింది. 'సరే బావా! నిన్ను మదరాసు వచ్చి, నేను ఉండమనలేదు; తొమ్మిదేళ్ళు మా కెవ్వరికీ కనబడకుండా దేశాలు తిరగమని నే ననలేదు. నీ ఇష్టమైతే నీ గురువుగారి ఆశ్రమానికే కాదు, ఉత్తరధ్రువం వెళ్లు. మధ్య నా కెందుకు? నేనా నీకు ఆజ్ఞలు ఇచ్చేదాన్ని? ఈ తొమ్మిదేళ్ళూ నా అనతి మీదే ఉన్నావా?' అన్నది.

ఆ మాటలలోని కోపమూ గ్రహించాడు. ఆమె ఆ కోపపు మాటలలో కూడా తొణికిసలాడే తేనెలూ హృదయమార గోలుతూ త్యాగతి,

'హేమా నే నేది మాట్లాడినా తప్పు అర్థం చేసుకుంటావేమి కర్మం?' అన్నాడు.

‘ఇక్కడ ఓ అబ్బాయి ఇల్లు కొనుక్కున్నాడట. శిల్పాశ్రమం కట్టించాడట! ఇవన్నీ వదలి, గురువు దగ్గిరకు వెళ్ళి ఉన్న కుర్రవాడు నిబ్బలాడలేక పరుగెత్తుకువెళ్ళి తల్లి కొంగులో దాక్కున్నట్లు వాళ్ళ గురువుగారి జుబ్బా గుడ్డల వెనక దాక్కుంటాడట!’

త్యాగతి ఆమె మాటలకు పకపక నవ్వాడు. ‘నీ కోపమూ అందంగా ఉంటుంది’ అన్నాడు.

‘నువ్వు నన్ను నాగడకిక్కరలేదు. ఒక అమ్మాయిని తన వలలో వేసుకొని, ‘పెళ్ళి’ అనే పేరుతో తన దాసినగా చేసుకుందామని సంకల్పంతో ఆ తాయిలంగారే మదరాసులో ఏడాది మకాం పెట్టి, ఆ అమ్మాయి ఏమీ తెల్పకుండా ఉంటే, వాళ్ళ గురువుగారి దగ్గరకు పరుగెత్తుతాడట. నిశాపతి వంది పర్వతాలకు నడిచితే, త్యాగతి హిమాలయాలకు పారిపోతాడట. కల్పమూర్తి వింధ్య పర్వతాలకు దౌడుతీస్తే, ఇంక ఇక్కడ స్వచ్ఛంద ప్రణయవాదిని అని బడాయిలు కొట్టుకునే చక్కని పెళ్ళాలున్న తీర్థమిత్రుడూ నేనూ మిగలాలా? నే నేమన్నా ఝాన్సీలక్ష్మినా, లోకంతో ఒంటిగా దెబ్బలాడటానికి?’

‘హేమూ! నేను వట్టి వాజమ్మనే! నీ కాకోళంగా అంటే అంత కోప్పడతావేం!’ అన్నాడు త్యాగతి. ఈ బాలిక ఎంత నవీన యుగ హృదయం. మోమోటమి లేకుండా కట్టె విరిచినట్లు చెప్పేసింది. నిర్భయం! ఇంత హంగామా చేసి, అతి గోప్యంగా అతి జాగ్రత్తగా తను సంచరిస్తే, రెండు మాటలలో తేల్చిపార వేసింది. ఇంక తానుమాత్రం తన పూర్వ విధానానికి ఏ రీతిగానూ, అణువుకూడా తప్పకుండా సంచరించాలి. ఇక తన కర్తవ్యం తన కళే! వీలయినంత జాగ్రత్తగా హేమును ఆమె ఎవరినో తానిష్టపడిన యువకుణ్ణి వివాహం చేసుకునేవరకూ, కనిపెట్టి ఉండడమే తన యోగం అనుకున్నాడు.

‘వెడదామా హేమూ?’

‘నేనంటే అప్పుడే విసుగు వస్తోందా బావా? అవును, నేను శిల్పిని కాను, నీతో కళలనుగూర్చి చర్చించను. పోనీ అంత సంగీతమూ నేర్చుకొని ఒక్క పాటైనా పాడను. పాటలనుగూర్చి సాహిత్యాన్నిగూర్చి నిన్ను ప్రశ్నలువేయను. వేదాంతమునుగూర్చి చర్చించలేను. ‘ఇన్ని దేశాలు తిరిగారు బావగారూ ఆయా దేశాల విచిత్రాలు చెప్పండి’ అని అడగను. ఎంతసేపూ సీతాకోక చిలుకలా ఇక్కడా అక్కడా వాలడమూ, టెన్నిసూ, సినిమాలూ, బాతాకానీ, బ్రిడ్జి ఆటా, స్నేహితులూ, స్నేహితురాండ్రూ, బీచిషికారూ, దొంగతనంగా అప్పుడప్పుడు సిగరెట్లూ, తుక్కునావల్సూ, ఇంతేగా నా జీవితం. ఈ సోడాబుడ్డితో నీకు విసుగుకాదా మరి?’

‘హేమూ!’

‘మళ్ళీ ఇంకో ఉపన్యాసం ఇవ్వడానికి సిద్ధం అవుతున్నావూ?’

త్యాగతి పకపక నవ్వాడు. హేమ తన బావగారి రెండు చెంపలు తన అత్యంత మృదులమై, పరమ సౌందర్య రేఖలతో చెన్నారే చిన్న హస్తాలతో అదిమి పట్టుకొని, అతని కళ్ళల్లోకి తేరిపారచూచి, ‘బావా! నీవంటి

ఉత్తమ పురుషునికి నేను తగిన మరదలను కాను సుమా?' అని అంటూనే చెంపలు కొరికి 'వెళ్దాంలే' అంటూ లేచి కారు దగ్గరకు గబ గబ నడవడం ప్రారంభించింది.

10

మరునాడు ఉదయం తీర్థమిత్రుడు హేమసుందరి ఇంటికి వచ్చాడు. హేమ ఇంకా ఇంటికి రాలేదు, లోకేశ్వరీ లేదు.

పనిమనిషి 'వాళ్ళిద్దరినీ రాత్రి త్యాగతిగారు తన ఇంటికి తీసుకుపోయారండీ, అమ్మాయిగారు ఆరింటిలోనే బోయిన ముండీ! అక్కడే ఆరు పడకంట' అని తీర్థమిత్రునితో చెప్పింది.

అతడు తెల్లపోయాడు. ఆతని ముక్కుపుటాలు విప్పారినవి. త్యాగతి తన హేమకేసి కళ్ళు వేశాడన్నమాటే! వృద్ధ జంబుకము! దొంగ! హీనుడు! నికృష్టుడు! ఎవరు వీడు? హేమసుందరిని తనకు కాకుండా చేయగలవాడు? తన శక్తి ఎరగడు గాబోలు. ఈ దద్దమ్మ, ఈ శిల్పిగాడా ఈ ముసలి గాడిదా తనకు అడ్డం వచ్చేది? అతడు చిరునవ్వు నవ్వుకున్నాడు.

ఒక్కొక్క కొత్త మన్మథ విజయం, ఒక కొత్త రుచి సమకూరుస్తుంది. తాను ఛేదించిన స్త్రీ హృదయ మాలకు అఖండ దాక్షిణాత్య సినీ ఆకాశ ధళం ధళన్మణిః కనకలతా, ఒక్కొక్క బొమ్మకు లక్షరూపాయలు తక్కువ కాకుండా పుచ్చుకునే తారారాణి కూడా కొలికి పూసలైనారు.

ఎందుచేతనో హేమే తన రసికత్వానికి దాసురాలు కాకుండా తప్పించుకొంటోంది. రతీనాథుని అస్త్రాలు తనదగ్గర ఎన్ని ఉన్నాయో, అన్నీ ఉపయోగించినా, పక్కనుంచి జారిపోతోంది. ఈ అమ్మాయి ఒక విచిత్ర స్త్రీజాతికి చెంది ఉండాలి! పాత మంత్రాలు ఇచట పారవు.

లోకేశ్వరి విషయంలో కొంచెం ప్రయత్నించిన మాట నిజం. కాని ఆ తెలివితక్కువ దద్దమ్మ తనంటే ఓ పురుగులా చూస్తుంది. తన శక్తులలో దిట్టమైన కొన్ని ఉపయోగిస్తే లోకేశ్వరి ఈనాటికి......కాని అసలు వస్తువు కోసం చూస్తూ ఈ వడ్డీల గొడవ తన కెందుకు? నాయికను కలిగించలేక దూతికను పట్టుకున్నట్టవుతుంది.

తాను హేమతో స్నేహం ప్రారంభించిన ఈ రెండేళ్ళనుంచీ, జర్మనీ యుద్ధం చేయవలసి వస్తోంది. ఒకపక్క ఆ పందిగాడు కల్పమూర్తి, ఓపక్క లోకేశ్వరి, నిశాపతీ ఒకడూ. నిశాపతి తనసంగతి, తన యుద్ధ కార్యక్రమం గ్రహించిన అసాధ్యుడు. అందుకనే తా నతిజాగ్రత్తగా ఉండవలసి వచ్చింది.

తీర్థమిత్రుడైన జానకి రామమూర్తి ఆ ఉదయం హేమసుందరి చిత్రానికి ఎదురుగుండా సోఫాలో కూర్చున్నాడు. హేమసుందరి ఎవరికైనా మతి పోగొట్టగల బాలిక. ఈ అందం వినాయకరావుగారి కూతురు కెల్లావచ్చిందో అనుకున్నాడు.

౯

'త్యాగతి'ట. ఏమిటీ చచ్చుపేరు. 'శశ్యేభూషణ్' చచ్చుగకం సొంగాపీ పేరు. ఏడాదినుంచీ వీడి బోగట్టా ఏమీ తెలియనేకాదు. చిన్నతనంలోనే ఇంగ్లండ రనీ బాగా ఎరుగునట. దేశాలన్నీ తిరిగాడట. యూరపుకూడా వెళ్ళాడని అప్పుడప్పుడు తేలింది. ఇక హేమ ఈ పట్టణంలో ప్రవేశించినప్పటినుంచీ హేమ చాలా మారిపోయింది. నిన్న త్యాగతిగారి ఇంటికి వెళ్ళి, వీళ్ళిద్దరూ పడుకోవడ మేమిటి? వాడు వట్టి బ్రహ్మచారికదా? ఏదో ఉంది. అసలు ఈ రెండు మూడు రోజులూ హేమ ఈ లోకంలో లేదు. తాను వచ్చిన సంగతీ, వెళ్ళిన సంగతీ లెక్క చేయుంటే! కల్పమూర్తి ఈ రెండు మూడు రోజులూ వాజమ్మలా తెల్లబోయి తిరుగుతున్నాడు.

హేమను పలకరిస్తే ఎక్కడో మనస్సు పెట్టుకొని కష్టపడి పలికినట్లు మాట్లాడింది. నిన్న సాయంకాలం ఒకర్తే తన ఓపెల్ కారుమీద ఎక్కడికో వెళ్ళిందంటే సోఫీ ఇంటికేమో అనుకున్నాడు తాను.

ఇంతలో కల్పమూర్తి కారు అగుస్తూ, గుమ్మంముందు పోర్టికోలో ఆగినట్లు చప్పుడైంది. కల్పమూర్తి లోనికి వచ్చాడు.

'తీర్థం, నువ్వా?'

'మూర్తీ! నిన్న సాయంకాలం ఎక్కడికి వెళ్ళిందో హేమ తెలుసా?'

'ఎక్కడికో ఒకర్తే వెళ్ళిందంటే, కాలేజీలు వనుకొని, రాత్రి ఎనిమిదింటి వరకూ చూచి చక్కాబోయాను.'

'త్యాగతిగా రింటికి వెళ్ళింది. అక్కడే భోజనమట!'

'త్యాగతి హోటలు నుంచేగా కారియరు తెప్పించుకొంటాడు. ఆ భోజనానికి హేమ వెళ్ళవలసిన అగత్యం ఏమివచ్చింది చెప్మా? నాతో లోకేశ్వరి హేమ ఎక్కడికి వెళ్ళిందో తనకు తెలియదని చెప్పిందే!'

'లోకేశ్వరి నీతో చెప్పిందా? అయితే వాళ్ళిద్దరినీ తీసుకు వెళ్ళలేదన్న మాట త్యాగతి?'

'త్యాగతి తీసుకు వెళ్ళట మేమిటయ్యా?'

'వాళ్ళ పనిమనిషి లోకేశ్వరిగారినీ, హేముగారినీ త్యాగతి వచ్చి రాత్రి తనింటికి తీసుకువెళ్ళాడని చెప్పిందేమిటి?'

'నాతో లోకేశ్వరి నిన్న రాత్రి ఎనిమిదిన్నర గంటలకు హేమ తన చిన్న కారుమీద ఒకర్తే ఎక్కడికో వెళ్ళిందని చెప్పింది.'

'ఈ గొడవంతా ఎందుకూ? ఇద్దరం లోపలికి పోయి కనుక్కుందాం రా!'

ఈ మాటలంటూ ఉండగానే, హేమకారు చప్పుడైనది. వాళ్ళిద్దరూ హాలులోంచి గుమ్మం దగ్గరకు రెండంగుళములు ముందుకు వెళ్ళారు. లోకేశ్వరి వెనక సీటులో ఉంది. ముందు కారు నడిపే హేము ప్రక్క, త్యాగతి కూర్చుని ఉన్నాడు.

తలుపులు తీసుకొని హేమా, త్యాగతీ ఒక్కసారిగా దిగారు. లోకేశ్వరి తర్వాత దిగింది.

హేమ ఆ సరికే 'హల్లో! తీర్థ! హల్లో కల్ప? మీ ఇద్దరి మొగాలూ వెల్లవేసినట్లున్నాయేమిటి? అని మాత్రం, మా కోసం విరహతాపం పడుతున్నట్లుందే మీ పని' అన్నది. పెద్ద కొడుకు డ్రైవరు వచ్చి హేమ కారును గారేజీలోనికి నడుపుకుపోయాడు.

లోకేశ్వరి మాట్లాడకుండా తన గదిలోనికి వెళ్ళిపోయింది. హేమ త్యాగతిని చూచి 'బావా! నిన్న రాత్రి నాకు మీ ఇంటిదగ్గర భోజనమైతే, ఈ పగలు నీకు మా ఇంటిదగ్గర భోజనం! మా సుందరమ్మగారి వంట నువ్వు ఈరోజు రుచి చూడాలి. మీ అమ్మగారికి సైకిలుమీద వెళ్ళి... ఉండు మా కారును పంపించి అత్తయ్యగారినే ఇక్కడకు రప్పించుతాను' అన్నది.

'మా అమ్మ మాకు మామూలుగా కట్టె టాక్సీమీద వస్తోందిలే! నేను, మా అమ్మా ఈ రోజు ఇక్కడ ఉండటానికి అప్పుడే నిశ్చయించుకొన్నాములే!' అని చిరునవ్వు నవ్వాడు త్యాగతి.

తీర్థమిత్రునికీ, కల్పమూర్తికీ వీరిద్దరిమాటలూ ఏమీ అర్థం కాలేదు. 'బావా' ఏమిటి అని ఇద్దరూ అనుకున్నారు.

'త్యాగతిని మీకు మళ్ళీ ఎరుకపర్చాలి! ఈయన మా బావ! ఇన్నాళ్ళ నుంచీ ఏదో దేశాలు తిరుగుతున్నా డనుకున్న మా బావ! శ్రీనాథమూర్తి' అన్నది హేమ.

కల్పమూర్తి: మీ బావ అంటే? శకుంతల భర్త శ్రీనాథమూర్తిగారా?

త్యాగతి: అవునండి కల్పమూర్తిగారూ! అని నిమ్మదిగా కల్పమూర్తి చేయి అందుకున్నాడు. అతని మోములో విషాద రేఖలు ప్రసన్నత తాల్చినవి. ఆతడు తలవాల్చి 'నేను మా మామగారినీ అత్తగారినీ చూడడానికి వచ్చాను. ఏలా వచ్చానో, ఆలా వెళ్ళిపోదామనుకుంటున్నాను' అని తెలిపినాడు.

తీర్థమిత్రుడు: మీరు ఈ ఏడాదీ మా కెవరికీ తెలియకుండా ప్రచ్ఛన్నంగా ఉన్నారా?

త్యాగతి: అవునండీ!

తీర్థ: ఆ ఉండడంలో మీ ఉద్దేశం?

త్యాగతి: అది నా రహస్యంలెండి.

తీర్థ: మీ రహస్యమా? ఏమిటా రహస్యం? ఏదో నాటకమో నవలో అన్నట్లు ఉన్నది. పదిరోజులు రహస్యం, నెలరోజులు! ఒక్క ఏడాదా?

త్యాగతి: ఎవరి రహస్యాలు వారికి ఉంటాయి కదాండి. ఒక్క ఏడాదికాదు, జన్మంతా రహస్యంగా ఉండాలని ప్రయత్నం చేసిన వారు లేరా?

కల్ప: మా జిల్లాలో ఒకాయన సంసారం వదిలి వెళ్ళి, పదేళ్ళు దక్షిణాదిని ప్రచ్ఛన్న వేషంగా ఉండి, చివరకు ఇంటికి వచ్చాడు. ఎంతమందో ఆయన కోసం వెదికి, ఏమీ కనిపెట్టలేకపోయారు.

తీర్థ: అలాంటి విచిత్రాలు ఉంటాయి, కాబోలు!

హేమ: 'నేను స్నానంచేసి వస్తాను. మీ రందరూ మాట్లాడుతూ ఉండండి. త్యాగి! నువ్వేమీ పెద్ద ఆశ్చర్యంలో పడి మా బావను హడల గొట్టకు. ఏలాగో పోలేదు కదా. ఇప్పుడు ఏ దేశమో పోయాడా అంటే, కొంపలు మునుగుతాయి' అని ఆమె పరుగెత్తింది.

11

త్యాగతి రామకృష్ణరావుగారి అల్లుడనీ, చనిపోయిన పెద్దమ్మాయి శకుంతలమ్మగారి భర్త అనీ, నెమ్మదిగా ఆయింటిలోని నౌకర్లందరకూ, పని కత్తెలకూ, వంటవాళ్ళకూ తెలిసింది. వంటలక్కకు ఏడాదినాడు త్యాగతిగారిని చూచి, వెంకట్రావు రాజ్యలక్ష్మమ్మగారు మూర్ఛపోయిన దృశ్యానికి అర్థం తెలిసింది. ఆనోటా ఆనోటా త్యాగతిగారికే చిన్నమ్మాయి హేమసుందరిగారిని ఇస్తారని గుసగుసలుగా తెలిసింది.

అసలే నౌకర్లందరకు త్యాగతిగారంటే ఎంతో ప్రాణం. అతనిలోని తేజస్సు, అతనిలోని నమ్రత, ఠీవి, ఉదారహృదయం, ఆయన శక్తులు, నౌకర్లందరకూ, గౌరవప్రేమ కలిగించాయి. నేడు వారందరికీ త్యాగతి అత్యుత్తమ పురుషుడే అనిపించినది.

లోకేశ్వరి స్నానంచేసి, బట్టలు ధరించి, తిన్నగా తన గదిలో పూజా పీఠం దగ్గరకు వెళ్ళింది. అక్కడ శకుంతల ఫొటో, పార్వతీ, లక్ష్మీ, అన్న పూర్ణాదేవుల విగ్రహాలూ ఉన్నాయి.

'శకుంతలక్కా! హేమ బావగారిని తెలుసుకుంది. నువ్వే నన్ను రక్షించావు. నీ చెల్లెల్ని కూడా రక్షించవూ? నువ్వే పార్వతివి, అన్నపూర్ణవు, లక్ష్మీదేవివి, సరస్వతీదేవివి! హేమను గురించే నాకు భయం. శకుంతలాదేవీ! నీ ఇష్టంవల్లనే కదా, శ్రీనాథమూర్తి బావగారు హేమ దగ్గరకు వచ్చానని తన గ్రంథంలో వ్రాసుకున్నారు!' అని కళ్ళనీళ్ళు తిరుగుతుండగా ఫాలాన్ని ఆపీఠంమీద ఆనించి ప్రార్థించింది.

హేమసుందరి తాను త్యాగతిని వదలివెళ్ళి స్నానంచేస్తూ తన అందాన్ని చూసుకుంది. తెలుపు గులాబీల ఆ బంగారు వళ్ళు. ఒగువులు తిరిగిన తన వక్షోజాలు, గులాబీరంగుల మోచేకోలు, వంకలు ఎంచలేని అంగరేఖలు ఇది తన ప్రథమ సంపద! అందంలో నసీముకాని, మెహతాబ్ గాని, బీనాకాని, రేణుకాదేవిగాని, లీలాచిట్నిస్‌గాని, వనమాల, బేగంపారా, నర్గీస్, కాంచన మాలలుగాని ఎవ్వరూ తనకడ మైలు దూరంలోనైనా ఉండడానికి అర్హత ఉందోలేదో! పద్మినీ, సుబ్బలక్ష్మి, కోమలా, దేవికారాణి, కన్నన్‌బాలా, వసుంధర, జయమ్మగారున్న ఆకర్షణశక్తికన్న తనకు నూరురెట్లు ఎక్కువ ఉన్న దన్న మాటా నిజం. తాను ఆనర్సులో మొగవాళ్ళందరినీ మించి, విశ్వవిద్యా లయానికి మొదటిగా జయమొంది, పతకాలూ గౌరవమూ సంపాదించింది.

మూడు నెలలైంది తన్ను వివాహంకాగోరి, ఒక అరవయ్యారు ఐ. సి. యస్. రాయబారము పంపించాడు. కాని తన తల్లిదండ్రులకూ తనకూ ఏమీ యిష్ట

లేకపోయింది. సర్వవిధాలా పురుషునికి భోగ్యవస్తువుగా మాత్రం తన్ను తాను తయారు చేసుకుంది. ధనం ఉంది, చదువు ఉంది. అందం ఉంది, సంగీతం బాగా వచ్చు. ఏవో పాటలు రాస్తుంది. వ్యాసాలు రాసింది, రేడియోలో మాట్లాడింది. పాటలు పాడింది, ఒకటి రెండు రేడియో నాటకాలలో పాల్గొంది. అంతమాత్రాన తాను జీవిత కర్తవ్యం ఏమి నిర్వర్తిస్తున్నది?

పురుషుడు జీవిత ధర్మం నిర్వర్తిస్తున్నాడు! నిర్వర్తించి? ఆలా జీవితంలో కర్మయోగి కావడమే మనుష్యుని ధర్మం. ఆడది? ఆడది మొగవాడికి చేదోడు. వాదోడు; అతని పురుషత్వానికి నాయిక. అతని కుటుంబం బిడ్డలను వృద్ధిచేయడం! అంతేగా వంటవండి పెట్టడం, అతనికి పక్క వేసి, అతని బిడ్డలకు పాలిచ్చి, బువ్వ పెట్టి, వాళ్ళకు నీళ్ళుపోసి, బట్టలు కట్టి, పాఠశాలకు పంపి, వాళ్ళకు ఆపత్తు వస్తే, ఆడుపులియై రాత్రిళ్ళు నీళ్లుపోసుకొని, తలదువ్వుకొని, బొట్టు పెట్టుకొని, పువ్వులు పెట్టుకొని, పడకగదికి తయ్యారై, అతని కామదాహానికి పెదవుల అమృత మిచ్చి దేహమే భోజనంగా అర్పించి; అలసట పడి నిద్రపోయి, మధ్య పాలబిడ్డ ఏడిస్తే పాలు కుడిపి, తెల్లవారగట్ల లేచి, పాచిపని చేసి, చేయించి, కాఫీ ఉపహారాదులు పురుషునికి అర్పించి, వంటకు తయారై, భోజనం ఆ మగవాడికి పెట్టి, అతడు వంటకాలు బాగున్నాయంటే సంతోషించి, లేదంటే పౌరుషంతో ఏడ్చి, అతడు వెళ్ళాక, వంటిల్లు కడిగి, సర్ది, ఏవో రెండు మెతుకులు నోట్లో వేసుకొని, కొంచెం మేనువాల్చి, లేచి, రాత్రిభోజనానికి బియ్యం బాగుచేసుకొని, పప్పులు అవి బాగుచేసి, ఇతర పనులు చేసుకొని, పక్కయింటి అమ్మలక్కలతో నాలుగు కబుర్లు చెప్పి, వాళ్ళవీ వీళ్ళవీ ఆడిపోసుకొని,—తెలివితక్కువదైతే, ఇంటిపక్క ఉండే ఓ వెధవయ్య కళ్ళకబళింపులకు గుటకలుమ్రింగి, హడలి బేజారై, పెరిగి, జుట్టు అక్కడక్కడ నెరసి, అత్తగారై, కూతురు కాంక్షలతో తన కాంక్షలు మిశ్రమంచేసి, ఆపేక్షలతో అల్లుళ్ళను ముంచి, కోడళ్ళను కత్తులు నూరి, అమ్మమ్మయై, బామ్మయై పళ్ళూడి మనుమరాళ్లనూ మనుమలనూ ఆడించి, విధవయై, బుఱ్ఱ గొరిగించుకొని, వంగిపోయి, వెఱ్ఱి ఆచారపరురాలై. ఆపేక్షలు మరచి, అందరికి గుండెలో నిద్రై, చావురాక, కష్టాలు రుచిచూచి, ఏడ్చి, చివరకు కళ్లల్లో నీళ్లులేక క్రుంగి, మునిమనుమల మనుమరాండ్ర బాధలకు లోనై, ఇని మనుష్యుల నెత్తి, ఇతరులు తన చావుకోరి, తన చావుకై తాను దేవుళ్ళ ప్రార్థించి, పండై, ముగ్గి, ముగ్గి, రాలిపోయి, గంపెడు సంసారపు తల్లి తల్లిగా పొగడ్తలనందే, ఆడదాని జీవితమేనా తానూ అనుభవించేది!

తన స్నానాల గదిలోనే తానొక నిలువుటద్దం అమరించుకొన్నది. ఆమె అనుకుంది: ఆడదానికి తన అందం తాను చూచుకొని ఆనందించే వెఱ్ఱి ఉంది. తన అందం ఆడవాళ్లు చూచి ఆనందించాలి. మగవాడు చూచి ఆనందించాలి. అనాచ్ఛాదితమైన తన దేహం సంపూర్ణంగా చూచి స్త్రీలు ఆనందించాలని కోరుతుంది. లేక అసూయతో ఉడికిపోవాలని కోరుతుంది. ఆచ్ఛాదితానాచ్ఛాది

తంగానో సంపూర్ణనగ్నంగానో తన దేహం ఆ పురుషుడు చూడడంలేదని తాను మామూలుగా ఉన్నట్టు నాటకమాడుతూ, దర్శనం ఇస్తుంది. చటుక్కున ఎవరో చూస్తున్నారేమో అన్నట్లు నటించి, కంగారు పడినట్లుగాగాని, ఏమీ ఎరగనట్లు గాని సంపూర్ణాచ్ఛాదనం చేసుకుంటుంది. పరదాలో ఉండి తొంగి చూస్తుంది. తన వారు లేనప్పుడు పరదా తీసివేస్తుంది. లోకాన్ని ఆశ్చర్యంతో తిలకించే బిడ్డలా నటిస్తుంది. పెద్ద కళ్లతో ఏమీ ఎరుగని లేడిలా చూస్తుంది, కళ్లు అరమూతలు మూస్తుంది. నిర్భయంగా ఉన్నట్లు అభినయించి. మగవారితో మాట్లాడుతుంది. మగవాడు తగిలినట్లు ఉలిక్కి పడుతుంది. తగిలినా, ఏమీ ఎరగనట్లు ఆవులా తనదారిని పోతుంది. స్త్రీ పొగడ్త వాంఛిస్తుంది, మాటలు లేని మెచ్చుకోనుట కుబ్బిపోతుంది. ధూపం కోరుతుంది. చిరుకోరికలతో గవ్వలాడుతుంది, పెద్ద కోర్కెలను రంగూను మోలుమేను పెట్టెలలో పెట్టి, అడుగున దాచుకుంటుంది. మనస్సు పుస్తకుక్కి లోతులలోమాత్రం దాచుకుంటుంది. అవి గాలికై ఎప్పుడైనా పైకి తొంగిచూస్తే అవి ఎవరివా అని తానే ఆశ్చర్యం వ్యంజనము చేస్తుంది. అబద్ధములూ ఆడుతుంది. అవి నిజాలంటుంది. నిజాలని భ్రమింపజేస్తుంది. తానే నమ్ముతుంది. కావని అనుమానపడుతుంది. మెరుములా జ్వలిస్తుంది. గాలిలా ప్రసరిస్తుంది. చినుకులా అణగిపోతుంది, చంద్రుడై శాంతి, సూర్యుడై కాంతి, తారయై భ్రాంతి మగవాని జీవిత పథాలలో కమ్మివేస్తుంది.

త్యాగతి ఒకనాడనినట్లు స్త్రీ మాయ, మాత; స్త్రీ బాలిక, ప్రౌఢ, అవ్వ; స్త్రీ చీకటి, స్త్రీ ఆకాశం, స్త్రీ అమృతమూ మరణమూ.

ఏమిది తన ఆలోచనలకు అంతులేదని హేమ అనుకొన్నది. 'స్నానం చేసేటప్పుడు సతులకు, నిద్రపోయే పురుషులకు ఆలోచన లెక్కువ'యని త్యాగతి అన్నాడు. ఆతడే 'స్త్రీ మొదట తన్ను ప్రేమించుకొంటుంది, ఆ తర్వాత పురుషుణ్ణి ప్రేమిస్తుం'దన్నాడు. స్త్రీ తన కాంతులను చంపుకోగలిగినట్టు పురుషుడు చంపుకోలేడట. స్త్రీ ధరించడంలో భూమి అన్న పెద్దల వాక్యంలో తప్పులేదని త్యాగతి ఒకనాడు వాదించి తన్ను ఒప్పించాడు.

స్నానం పూర్తిచేసి, అలంకారపు గదిలోనికి పోయి, ఏదో చీర చుట్టుకొని తల దువ్వుకొంది. ఇంతకూ తన్ను తాను ప్రేమిస్తోందా? ఇంకెవరినన్నా ప్రేమిస్తోందా? ఆమె చిన్న పట్టులాగు మొదట తొడిగి, తెల్లటి పట్టుపరికిణీ తొడిగి, పైన ఉల్లిపొరలాంటి, పాముకుబుసంలాంటి తెల్లని మజ్లిన్ చీర, చక్కని లతలూ, అంచులూగలదానిని ధరించింది. తెల్ల పట్టుబాడీ తొడిగింది. ఆపైన తెల్లని బాడిస్ తొడిగింది. అప్పుడే వస్తున్న తెల్లని జాజిపూలు జడపైన ధరించింది. ముత్యాల జూకాలు పెట్టుకుంది, మెళ్లో రవ్వల అడ్డిగ, ముత్యాల తారహారం ధరించింది. చేతులకు ముత్యాల గాజులు, ముత్యపు టుంగరము పెట్టుకుంది. అలంకారపు గదిలోని నిలువుటద్దాలలో చూచుకొంది. తలుపు తీసుకొని, 'లోకం' అని కేకలు వేస్తూ బయటకు వచ్చింది.

12

'ఎందుకే హేమా!' అని ప్రతిధ్వనిస్తూ లోకేశం వెనగనే పీడి వచ్చింది; హేమాన్ని చూచి, లోకేశ్వరి ఆనందంలో ఉప్పొంగిపోయింది. ఈ అలంకరించుకోవడం త్యాగతికోసమని లోకేశ్వరికి తెలుసును. వీళ్లిద్దరూ కలిసి, త్యాగతీ వాళ్లు కూచున్న హాలులోకి వెళ్ళారు.

వీళ్ళిద్దరూ వెళ్ళేసరికే త్యాగతి కల్పమూర్తితో నెమ్మదిగా 'ఎనిమిది సంవత్సరాలు దేశాలన్నీ తిరిగి, మా ఊరు చేరుకునేసరికి మా మామగారిని, అత్తగారినీ, హేమను చూడాలని అపజాలని కోర్కె పుట్టింది. వెంటనే ఈ ఊరు వచ్చి వీరిని కలుసుకొన్నాను. హేమను పెళ్లిచేసుకోవలసిం దని వారిద్దరూ కోరారు. గురువు ఆజ్ఞ అదే! మా చుట్టాలందరూ కోరింది అదే! కాని హేమ హృదయం తెలుసుకోకుండా ఎలాగు? బావగారిని వివాహం చేసుకోవడము ధర్మంగా ఎంచి, హేమ ఒప్పుకోవచ్చును. లేదా! హేమకు ఉన్న అత్యంత నవీనాభిప్రాయాలతో నిరాకరించవచ్చును. అందుకని ఈ నాటకం నడిపాను. ఈ విషయం మీ హృదయంలోమాత్రం ఉంచుకోండి' అని చెప్పినాడు. కల్పమూర్తికి ఒక రకమైన సంతోషము, ఓర్వలేనితనమూ రెండు వెలుగునీడలులా ప్రసరించాయి.

లోకేశ్వరీ, హేమసుందరులు హాలులోనికి రాగానే త్యాగతీ, కల్పమూర్తీ ఇద్దరూ లేచారు. తీర్థమిత్రుడు అక్కడ లేడు.

హేమ: శ్రీనాథమూర్తి బావా! మనం కాలక్షేపంకోసం ఏ పేకాటో ఆడుకోవాలనీ, తుక్కు నవలలు చదువుకోవాలనీ, బాతాఖానీ వేసుకోవాలనీ, కునుకుపాట్లు పడాలనీ, మొదలయిన కార్యక్రమం అంతా కట్టివేయదలచుకొన్నాను. ఈ క్షణంనుంచి హేమకుసుమసుందరి ఏమవుతుందో చెప్పుకో! నా పేరు ఇక్కడనుంచి హేమకాదు 'భీమ' కాదలచుకున్నది. నేనూ ఓ అయిదేళ్ళ ప్రణాళిక వేశాను. మా బావదగ్గిర చిత్రలేఖనం, శిల్పం నేర్చుకోడం, రుక్మిణీ అరండేలుగారి కళాక్షేత్రంలో నాట్యం నేర్చుకోడం, ఆంధ్రమహిళా సభలోకి రోజూ వెళ్ళడం, బాలికలకు చదువు చెప్పడం, జీతం గీతం జాంతానై, దుర్గాబాయమ్మగారికి సర్వవిధాలా సహాయంచేయడం, మా బావదగ్గిర ప్రపంచ జ్ఞానం నేర్చుకోడం ఇదీ నా పంచవర్ష ప్రణాళిక!

త్యాగతి 'సెహబాస్' అని చప్పట్లు కొట్టాడు. అందరూ పకపక నవ్వారు.

త్యాగతి: హేమా, ఈ నిశ్చయం మళ్ళీ మార్చుకోనని ప్రతిజ్ఞ చేస్తావా?

హేమ: మా అక్క స్మృతిసాక్షిగా ఇదే నా ప్రమాణం బావా!

కల్పమూర్తి: బావా అనడమే అలవాటయినట్లు మాట్లాడుతోంది, హేమం!

హేమ: ఏయి అబ్బాయీ! నన్ను 'హేమం గీమం' అని పిలవొద్దు, భీమసుందరి అను.

లోకేశ్వరి: మళ్ళీ ఆ సుందరి పాత్రం ఎందుకే? 'భీమశక్తి' అని పేరుంచుకోరాదూ?

త్యాగ: నేను ఆ పేరును బలపరుస్తున్నాను!

కల్ప: నేనూను!

అందరూ చప్పట్లుకొట్టి పకపక నవ్వారు. ఇంతట్లో తోటలోనికి వెళ్ళిన తీర్థమిత్రుడు అక్కడికి వచ్చాడు.

తీర్థమిత్రుడు: ఏమిటి హేమం ఈ గడబిడ అంతానూ? త్యాగతిగారు మీ బావగారట. ఏమండీ త్యాగతిగారూ! నా అభినందనాలు స్వీకరించండి.

త్యాగతి: స్వీకరించాను, కాని ఎందుకండీ ఆ అభినందనాలు?

తీర్థ: మా హేమకు మీరు బావగారుగా?

కల్ప: అది అంతగొప్ప ఉద్యోగమా ఏమిటి?

హేమ: అందుకు మా బావకి జీతం ఎంత ఇస్తానని నీ ఊహ తీర్థ!

లోకేశ్వరి: 'ఓ మరదలా!' అని పిలిచే హక్కు! అంతకన్న పెద్దజీతం ఏం కావాలే?

హేమ: చాలా బాగుంది. అయితే రోజుకు ఒకసారికన్న ఎక్కువగా నన్ను మరదలా! అని పిలవకు బావా!

లోకే: అది సగం జీతమే! నీ చేత 'బావా'! అని పిలిపించుకోడం తక్కిన సగమూ జీతం.

హేమ: అయితే నేను మా బావను, రోజుకు ఒకసారికన్న ఎక్కువసార్లు 'బావా!' అని పిలవకూడదన్న మాట. లేకపోతే ఇండియా వైస్రాయి కన్న మా 'బావకు' జీతం ఎక్కువౌతుందన్న మాట.

త్యాగ: ఈ ఉద్యోగంలో ఉన్న విధులు?

తీర్థ: మీ మరదలుతో కూడా తిరుగుతూ, చాకిరీలు చేసిపెడ్తూ ఉండడం...

హేమ: దద్దమ్మ పనులకు నువ్వు మొదలురకపు వాడవు. కల్పమూర్తి వీటిల్లో నిపుణురాలే. మా బావ వట్టి ఉత్తరాదివాడు. ఇంకా వీటిల్లో కొత్త! ఇక నాకు కావలసింది మా బావగారి గురుత్వం. ఏం, బావా! నాకు శిల్పం, చిత్రలేఖనం, బహుభాషా కోవిదత్వం నేర్పుతావా?

తీర్థ: అంతకన్న ఆయనకు ఏం కావాలి? ఉత్తమ గౌరవోద్యోగం!

కల్ప: మన్ని పది పుటాలు వేసినా అవి రావు మనకు.

లోకే: తీర్థమిత్రుడుగారు, తలదువ్వుకోడం, పౌడరు అద్దుకునే విధానాలు జుట్లకు రంగులువేసే విధానాలు అన్నీ బాగా నేర్పగలరు.

తీర్థమిత్రుడు లోపల మండిపోతున్నాడు. వీళ్ళంతా ఏకమయ్యారు. త్యాగతి చంటికుఱ్ఱవాడా?

ఈ ఆలోచన గ్రహించాడా అన్నట్లు త్యాగతి చిరునవ్వుతో, కల్పమూర్తి లోకేశ్వరి, హేమ వైపూ చూచి, 'మీరందరూ ఇవాళ తీర్థమిత్రుని

గారి [illegible] సున్నితమైన హృదయం కల
వాడు. [illegible] 'ప్లీజ్' అన్నాడు.

హేమ: [illegible]!

త్యాగ: [illegible] ఇష్టమైనదో సారి.

హేమ: [illegible] చెబుతున్నావు కాబట్టి నిన్ను కొంచెం
[illegible] దలచుకొన్నాం.

త్యాగ: నువ్వు రోజావా? [illegible] చేసుకొన్నావా?

హేమ: [illegible] రోజావారి బహుమతి!

త్యాగ: [illegible] చేయకు, ఆటల్లో జాజిపూవులు ఇస్తో ఉండు.

తీర్థ: ఆ [illegible] త్యాగతిగారు నిట్టూర్పులు [illegible] ఆనందం [illegible] తారు.

త్యాగ: పూలవాసన [illegible].
[illegible] మండిపోయానే!

తీర్థ: మండిపోవడం ఎందుకన్న మయ్యా?

త్యాగ: [illegible] ఎక్కువై!

లోకే: మేమంతా అరటి ఆకులు, పచ్చకర్పూరం, మంచుగడ్డా వేసిన మంచి గంధం, వట్టివేళ్ళ తడికలు జాగ్రత్తచేయాలా?

త్యాగ: అవి నా విరహాన్ని [illegible]లవుతాయి.

కల్పః రాత్రి: ఏమిటో, మీరు మాట్లాడే భాష నాకు ఏమీ అర్థంకావటంలేదు.

త్యాగ: నేం మాట్లాడేది తెలుగుభాష. అందులో శిష్టవ్యావహారికంకూడా!

తీర్థ: శిష్టమో క్లిష్టమో ఈలాంటి వ్యావహారిక భాషలన్నీ వచ్చి స్వచ్ఛమైన తెలుగుభాషను రొంపిలో ఊరతొక్కుతున్నాయి.

త్యాగ: ఆ రొంపి కస్తూరి, పన్నీరు కలవడంవల్ల కలిగిన రొంపి. అవును, శ్రీ మిత్రుడుగారు పేపర్లకు ఎప్పుడైనా వ్యాసాలు రాస్తే, శుద్ధ వ్యాకరణ యుక్తంగా రాసి రొంపలు, బురదలు తగలకుండా పొడిగా వుండే సహారా ఎడారి ఇసుకలో జాగ్రత్తచేస్తున్నారు.

తీర్థ: రొంపికన్న ఇసుక నయంకాదా అండి!

త్యాగ: ఇసుక, బూడిద, బుగ్గి, చాలా మంచివి. బురదలో రొంపిలో కమలాలు, కలవలూ పుడుతూఉంటాయి.

తీర్థ: నత్తలూ, పురుగులూ, దోమలు-కూడా పుడతాయి.

త్యాగ: సృజనాశక్తి అంటూ ఉన్నవాటిలో ఏవైనా పుట్టవచ్చును. మృత్యురూపమైన ఇసకలో, బుగ్గిలో పుట్టేకేది? నిత్యమరణమే.

తీర్థ: [illegible] లాంటి నీచప్రాణులు పుట్టడంకన్న, పుట్టకుండా ఉండడం ఉత్తమం కాదా?

త్యాగ : అందుచే మానవజాతి కంతకూ ఒక్కసారిగా మోక్షమే [illegible] ఇస్తారా ?

తీర్థ : పుట్టకుండా ఉండడం నేను [illegible], చావకుండా కోరాలి ?

త్యాగ : అవును. చావును వేసే కోరిక [illegible] పుట్టుకను మానిపిస్తే చాలు.

హేమ : మా తీర్థమిత్రుడికి కోపం వస్తోంది నాన్నా ! అయినా భోజనానికి [illegible] పోవాలి.

13

భోజనాలైన వెనక హేమా, శ్రీనాథమూర్తి, వినాయకరావుగారూ, లోకేశ్వరీ లోపలి హాలులో కూర్చుండి, [illegible] చేసుకుంటున్నారు.

హేమ బావగారిని చూచి, 'బావా నాకు నువ్వు మహాబలిపురం చూచి శిల్పమూ, చిత్రలేఖనమూ ప్రారంభించు. నేను ఆ [illegible] వస్తుంటే అక్కడకు వస్తాను. ఇక్కడకు నీవు రాకపోతే, ఇక్కడే [illegible].

వినాయకరావుగారు : అమ్మాయీ, [illegible] ఉత్తమం కాదటే ! అక్కడ [illegible] తయారుచేసిన విగ్రహాలూ ఉంటాయి. [illegible] కొన్ని అందమైన విగ్రహాలూ, చిత్రాలూ [illegible].

హేమ : నాన్నా ! నేనుకూడా [illegible] వద్దూ ?

వినా : అట్లాగే తల్లి ! [illegible]

లోకేశ్వరి : వివిధదేశాల వాద్యాలు [illegible] కొనుక్కోవాలి.

శ్రీనాథ : శిల్పరూపంలో ఉన్న వస్తువులు, [illegible], [illegible] పుస్తకాలు, అన్నీ చేర్చుకోవాలి. ఆ [illegible] చూడడం ప్రారంభిస్తే మనకు నిజమైన కళాస్వరూపం కల వస్తువులు [illegible].

లోకే : త్యాగతిగారూ ! నేనూ మిమ్మల్ని '[illegible]' అనడం ప్రారంభించవచ్చునా ?

శ్రీనాథ : అదేమిటమ్మా లోకం ! 'బావగారు' అని అతిగౌరవం చేయాలా ? చాల్లే ! అల్లా అయితే నేను పలకనే పలకను 'బావా' అంటే చాలు.

హేమ : లోకానికి మా బాగా జవాబు చెప్పావు బావా !

లోకే : కోతికి కొబ్బరికాయ దొరికినట్లు ఎల్లాగైతే నీకు ఓ బావ దొరికాడు. అస్తమానం బావా గీవా అంటూ కూర్చుంటానికి.

హేమ : ఆ కొబ్బరికాయలో సగం ముక్కను నువ్వూ పుచ్చుకో ! వాట్ని మరిడీకాయ, నే నొక్కదాన్నీ నమలలేను బాబూ !

వినా : ఇద్దరూ తినేస్తే ఏమి బాగుంటుందమ్మా. నలుగురికీ దేవుడి ప్రసాదం పంచాలిగాని.

హేమ : బావ ఏ దేవుడికి నైవేద్యం ఇచ్చిన కొబ్బరికాయనమ్మా ?

వినా: కైలాసేశ్వరుడికి!

శ్రీనాథ్: ఓహో నేను పారిపోవాలి బాబా! ఈ బాలికలందరూ నన్ను పంచుకు తింటారు కాబోలు.

వినాయకరావుగారు పకపక నవ్వారు. అందరూ నవ్వారు. ఈ రెండు మూడు రోజులనుంచీ తండ్రిగా రెంతో సంతోషంతో ఉండడం హేమ చూచింది. అసలు ఏడాదిక్రిందట త్యాగతి వచ్చినప్పటినుంచీ తలిదండ్రులలో మార్పు రావడం కనిపెట్టింది. కొంచెం చిరునవ్వు నవ్వడం, కొత్త ప్రపంచం అంటే ఏమిటో చూడటము, ఒకటీ, రెండు తెలుగు సినిమాలకు రావడం ఇవన్నీ కాలాన్నిబట్టి వచ్చిన మార్పు అనుకుంది. తన తలిదండ్రు లిద్దరూ తన బావను ఎంత ప్రేమించేవారో! తన అక్కనూ అక్కలో సగం జీవితమైన బావనూ అమ్మా, నాన్నా అద్భుతంగా ప్రేమించి ఉంటారు. లేకపోతే, ఈ చక్కని మార్పు వచ్చి ఉండదు అని హేమ ఆలోచనలో పడింది.

వినాయకరావుగారు భోజనం చేయగానే కాసేపు పడుకుంటారు. ఆయన లేచి, తన గదిలోకి వెళ్ళారు. త్యాగతికి మేడమీద ఒక గదిలో పక్క వేసినారు. దానికి చుట్టాలగది అని హేమ పేరుపెట్టింది. ఆ గదిలో విశ్రమించడానికి త్యాగతి వెళ్ళి అక్కడి మెత్తటిపరుపు, తెల్లని దుప్పటి పరచి ఉన్న మంచంమీద మేను వాల్చాడు.

రాత్రి హేమా, తానూ, లోకేశ్వరీ తెల్లవారగట్ల నాలుగింటివరకూ మాటలాడుకుంటూనే ఉన్నారు. తన దేశాటనంలోని వింతల్నీ, విచిత్రాల్నీ గురించి వారిద్దరూ ప్రశ్నలువేయడం, తాను చెప్పడం అలా ఎంతో ఆనందంగా వెళ్ళిపోయింది. ఏదో జరుగుతుందని ఆలోచించి, ఏడాదిపాటు పాండవాజ్ఞాతవాసం చేస్తే, ఉత్తర అభిమన్యుకుమారుణ్ణి ఉద్వాహం అవుతుందా? లేక నీ దారిని నువ్వు పోవయ్యా అని పంపివేస్తుందా?

ఏమో అంతా భవిష్యద్గర్భంలో ఉంది. మనుష్యుడు ఉత్తర క్షణంలో ఇది చేస్తాడని మనం చెప్పగలమా? అతని మనస్సు మన తత్వ శాస్త్రానికికూడా అతీతము. తన మనస్సు తా నెఱుగలేనివాడు ఇతరులనుగురించి ఏమి చెప్పగలడు? కొంచె మెచ్చుతగ్గుగా చెప్పగలమేమో మనస్సుపోకడలు! 'ఆపని జరిగితే జరగవచ్చును, లేకపోతే లేకపోవచ్చును' అనగలం.

హేమ తిన్నగా తన గదికి వెళ్ళింది. మంచంమీద వాలింది. 'ఫాను' మీట నొక్కింది, పడుకొని కళ్ళుమూసుకొంది. తాను అలా అనేక విధాలుగా సంచరిస్తోందేమి? తనది వట్టి చంచల హృదయమా? ఒకమాటు బావమీద కోపం. ఒకమాటు ఏదో వర్ణించరాని అపేక్ష. ఒకమాటు తాను చేసేపని సరియైనది అని అనుకోవడము, ఇంకోసారి అంతా అసంతృప్తే! ఒకసారి ఇంట్లో ఉండ బుద్ధిఉండదు. ఇంతట్లోకే ఇంట్లోనే ఏవో తీయని కలలుకంటూ నిదుర పోవ కోర్కె!

స్త్రీలు బిడ్డలుకనే యంత్రాలా? ఆడది వంటచేసిపెట్టే ఇక్మికుక్కరా? పనిచేసే దాసీదా? పురుషుని కామతృప్తి తీర్చే భోగినా?

ఎవరో కొందరు స్త్రీలు భారతదేశంలోకూడా దారిచూపించాలి. సరోజినీదేవి బిడ్డలను కని, కని, విసుగెత్తి, ఆ పనిమాని దేశసేవకు దిగింది. కమలా చటోపాధ్యాయిని ఒక కొడుకును కంది. భర్తతో ఏమి సౌఖ్యము అనుభవించింది? పెళ్లి రద్దుచేసుకొని, ఆవిడ దేశసేవకు దిగింది. విజయలక్ష్మి పండిట్ బిడ్డలను కన్నది, ఆమె ఆ పని మానుకొని దేశసేవకు దిగింది. దుర్గాబాయమ్మ మొదటినుంచీ బిడ్డల గొడవ పెట్టుకోలేదు.

తల్లిగా ఉంటే దేశసేవ చేయలేము భార్యగా ఉంటే ఎంత తెలివైన స్త్రీ అయినా, భర్తకు బానిస కావాలి. అంటే తన ఉద్దేశం, స్త్రీ పదహారణాలు భార్య కావాలని! ఎనిమిదణాలు దేశసేవకాని, సంఘసేవకాని, కళాసేవగాని చేస్తూ తక్కిన ఎనిమిదణాలు భార్యగా ఉండవచ్చునా? రెండూ కుదరవు!

పోనీ స్త్రీ పురుషు లిద్దరూ ఒకేరకం పనిచేస్తూ, లోక కళ్యాణంకోసం పాటుపడరాదా అంటే హుళక్కి! తాను పెరల్ బక్, మడాంక్యూరీ, ఫ్రేన్సిస్ రైటు మొదలగువాళ్ళ కథలు వినలేదా?

పోనీ రష్యాలో ఆడవాళ్ళస్థితి చాలా బాగుందికాదా? భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలలో ఉండి తమ సోవియట్ రాజ్యానికి సేవచేయటంలేదా అంటే! అసలు పెళ్లి ఎందుకు! ఆడదానికి ప్రథమకర్తవ్యం ఉద్యోగవృత్తి? వృత్తిసమస్య పరిష్కారం అయితే ఆవెనక వివాహం సంగతి చూడవచ్చును! పెద్దరకం స్త్రీకి వివాహం ప్రతిబంధకమే! ఉత్తమ పురుషుల కది ప్రతిబంధకము కానప్పుడు ఉత్తమ స్త్రీల కది ప్రతిబంధక మాతుందా? ఉత్తమ పురుషులకూ ప్రతిబంధకం కాలేదా? డాన్టి, షెక్సుపియరు, గథీ ముగ్గురు మేరు పర్వతాలలాంటి పాశ్చాత్య సాహిత్య వేత్తల వివాహ జీవితం ఏమయినది? అలాగే నెపోలియన్, జూలియస్ సీజరు, అలెగ్జాండర్ మొదలైనవారి వివాహజీవితం ఏమంత చక్కనైనది?

ప్రస్తుతం తనకు వివాహం గొడవ అక్కరలేదు. బావగారి దగ్గర అన్ని కళలూ నేర్చుకోవాలి. సంఘసేవకోసం మహిళాసభలో చేరాలి! ఆతర్వాత చూచుకోవచ్చును. అయినా ఒకసారి తీర్థమిత్రునితో కలిసి నిదానంగా ఆలోచించాలి.

ఈలాంటి ఆలోచనలు ఒకదాని వెనక ఒకటి తరుముకురాగా నెమ్మది నెమ్మదిగా హేమసుందరి నిదురకూరింది.

14

హేమ మంచి ముహూర్తం తండ్రిగారిచేత పెట్టించుకొని, త్యాగతికి శిష్యరికం ప్రారంభించింది. విఘ్నేశ్వర పూజాదికాలు అయినవెనక,

'గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః
గురుదేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః'

అప్పుడు అనుకొంచే చెప్పించి, శ్రీనాథమూర్తి తన మరదలికి శిల్పచిత్రలేఖన విద్య [illegible] నాడు.

[illegible] ఆంధ్ర మహిళా కళాశాలలో [illegible], [illegible] ఉపాధ్యాయినిగా చేరింది హేమ. హేమా [illegible] కలిసి వారం రోజులలో సహాయ కార్యదర్శినిగా ఎన్నుకొన్నారు. హేమ ప్రసిద్ధ చిత్రకారిణి, ఉత్తమ గాయకురాలు, ఫిడేలుపై మధుర గాంధర్వము ప్రవహింపచేయు శ్రీమతి కమలాదేవి గారితో స్నేహం ప్రారంభించింది.

కమల: కళారాధన కన్న ఉత్తమ జీవితం ఏముంటుంది హేమసుందరీ దేవీ!

హేమ: [illegible] మాడిపోతూ ఉంటే, కళ అని కూర్చుంటే ఏమి ప్రయోజనం? లోకం [illegible] మాడిపోతూ ఉంటే, 'నీరో' చక్రవర్తి వైరవీణపై ప్రళయాగ్ని [illegible] వాయించడం ప్రారంభించాడట.

కమ: [illegible] ఎప్పుడూ ఉంటారు! లోకం జీవించి ఉన్నది కాబట్టి, [illegible] ఉంటుంది. ఆ మార్పులో ఆవేదన [illegible] అందుకు [illegible] కావాలికాని, కళా జీవితం [illegible] లోకంలో [illegible] ఉద్భవించకుండా ఉండును కాదంటారా?

హేమ: [illegible] కాదమ్మా అక్కా! మనుష్యులందరూ ఉత్తమ జీవితాన్ని ఆశిస్తారు. కళా జీవితమె ఉత్తమ మయితే, అందరూ ఆ కళా జీవితాన్ని ఆశిస్తారు కదా! అప్పుడు మానవ జీవితం ఏమైపోవాలి?

కమ: అందరూ కళా జీవితాన్ని ఆశించేమాట నిజం, కాని అది అందరికీ లభ్యం కాదు. పూర్వజన్మ సుకృతం వల్ల ఆ కళాశక్తి కొంత మందికే లభిస్తుంది. నేనెన్ని తంటాలైనా పడుతున్నాను. నాకా కళాశక్తి దూర దూరాన్నే ఉంటూ ఉంది.

హేమ: మీ స్తుతి అలా ఉంచండి. మీరు గానంలో, చిత్రలేఖనంలోను నిపుణులు. కాని పూర్వ జన్మ సుకృతం ఏమిటి? పూర్వ జన్మం ఉందనీ, అక్కడి సుకృత దుష్కృతాలు ఈ జన్మకే వస్తూవుంటాయనీ ఎలా నమ్మడం? ఈ నమ్మకానికి శాస్త్రాధారం ఏది?

కమ: ఈ లోకంలో మనం నమ్మే అనేక విషయాలకు శాస్త్రాధారం ఏది? అయినా వానిని సత్యాలుగా మనం నమ్ముతున్నాము, ఆచరిస్తున్నాము.

హేమ: ఏవవి?

కమ: ఇప్పుడు మీకూ నాకూ స్నేహం కలిసింది. ఆ స్నేహానికి శాస్త్రాధారం ఉందా?

హేమ: నేను మీ సంఘంలో చేరానుకనుక మీకూ నాకూ స్నేహం అయింది.

కమ: చేరితే ఏమి? నాబోటి సభ్యురాండ్రు యాభైమంది ఉన్నారు. వారందరితో కూడా ఎందుకు స్నేహం కాలేదు?

హేమ: మీరు కళామూర్తులు కాబట్టి, మీకూ నాకూ స్నేహం కుదిరింది.

కమ: నాతోబాటు కళా సేవ చేసేవారు ఏడెనిమిదుగురు ఈ సంఘంలో సభ్యురాండ్రుగా ఉండేవారు. వారితో మీకు బాగా సంపర్కం కలుగుతున్నదాయెను. అయినా వాళ్ళందరిలోనూ మీకు స్నేహం కలిసిందా?

హేమ: మీ వ్యక్తిత్వమూ, నా వ్యక్తిత్వానికి సంబంధం కలదికాబట్టి మీకూ నాకూ స్నేహం కలిగింది.

కమ: ఆ వ్యక్తిత్వం పూర్వజన్మ సంస్కారఫలితమే.

హేమ: కుటుంబ, దేశకాల ప్రభావంవల్ల కాదా?

కమ: అది ఉండదనా! అలాంటి సంసారంలో మా చెల్లెలూ జన్మించింది. ఆమె గుణం ఎందుకు వేరు కావాలి? అక్క ఇద్దరు కవలలు పుట్టారే, గంటలో ఏ ఐదు నిముషాలో తేడాగా. తక్కినవన్నీ ఒక్కటే ఉంటాయి. అయినా గుణగణాలలో వ్యక్తిత్వాలలో తేడాలు ఉంటున్నాయా లేదా?

హేమ: మీరు చెప్పేవిషయాలు శాస్త్రంవల్ల నిర్ధారణ కావాలి కదా!

కమ: అవి శాస్త్రంవల్ల నిర్ధారణ చేయ్యడం అయినా శాస్త్రాలు ఇప్పుడిప్పుడే ఈ సిద్ధాంతాలకు వచ్చి ఉండెడి.

హేమ: ఒక్క విషయం అల్లాంటిది చెప్పండి.

కమ: వేదంలో ఎన్నో సత్యాలున్నాయి. అవన్నీ ఈ రోజుకూ నిజమే కద! జ్యేష్ఠ పెద్ద నక్షత్రం అన్నారు. నక్షత్రమండలాలకు చాలా కాలానికి కన్న వెలుతున్నాయన్నారు. అవన్నీ నిజమని ఈరోజు శాస్త్రకారులు ఒప్పుకున్నారా లేదా?

హేమ: ఏమండీ అక్కగారూ, మీరూ అచ్చంగా మా బావగారిలాగే వాదిస్తున్నారే:

కమ: ఎవరు మీ బావ?

హేమ: త్యాగతి శర్వరీభూషన్ గారు.

కమ: అల్లాగా! ఆయన ప్రపంచ ప్రఖ్యాతిగన్న శిల్పి! మొన్న మద్రాసు కళాసంఘంవారు ఏర్పాటుచేసిన శిల్ప చిత్రకళా ప్రదర్శనంలో మూడు ప్రథమ బహుమానాలు పొందారు. మూడుకన్న ఎవ్వరూ ఎక్కువ పొందకూడదన్నారు. కాని, అన్ని ప్రథమ బహుమానాలూ ఆయన కొట్టేయవలసిందే!

ఆంధ్రమహిళా సభాభివృద్ధికోసం పనిచేయాలని ఆవేశంతో హేమ పట్నం అంతా తన కారుమీద తిరగడం, సభ్యురాండ్రను చేర్పించడం పెట్టుకుంది. నాలుగు వందలమంది వివిధ విద్యాలయాలలో కళాశాలలలో చదువుచున్న బాలికలను చేర్పించింది.

వసంతోత్సవాలు, తలపెట్టి దుర్గాబాయమ్మగారితో కలిసి వసంతనాట్యం, వసంత నాటిక, వసంతపు ఆటలు, పోటీపందేలు, వసంత చిత్ర శిల్పకళాప్రదర్శనం, అన్నీ ఏర్పాటుచేసింది. ఆంధ్రులకు వసంతోత్సవం సంవత్సరాదినాడే బాగుంటుందని చెప్పింది. తాను నాట్యం నేర్చుకోవడం ప్రారంభించింది. నాట్యం నేర్చుకొనడానికి అసలు ఆంధ్రసంప్రదాయానికి ఒడ్డ అని తంజావూరి

విధానం, శిథిలమైన ఆంధ్ర సంప్రదాయము, కూచిపూడి విధానమనీ అదీ నేర్చుకొన సాగించింది. రాక్షసి పట్టుదల! తాను 'వనదేవి' యట. లోకేశ్వరి వసంతుడట. సోఫీ పారిజాతమట. మహిళాసభ బాలికలు కొందరు పూల బాలికలట. ఇలా వసంతనాటిక వ్రాయసాగింది.

హేమ గీతానృత్యనాటకం తానే తయారుచేసుకుంది. త్యాగతిచేత దిద్దించుకుంది. తన సొమ్ము వేయి రూపాయిలు ఖర్చుకోసం అంచనా వేసుకుంది. హేమా, కార్యదర్శినీ, దుర్గాబాయమ్మగారూ, కమలాదేవిగారూ, ఇతరులూ కలిసి ఇంకో పదిహేనువందలు వసూలుచేశారు. ఆంధ్ర కవయిత్రుల గోష్ఠి అని పెట్టింది.

ఆంధ్రదేశ ప్రసిద్ధ కవయిత్రులు, చావలి బంగారమ్మగారు, తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారు, బసవరాజు సౌదామినిగారు, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మగారు, పులవర్తి కమలాదేవిగారు, కాంచనపల్లి కనకమ్మగారు, మధునాపంతుల రుక్మిణమ్మగారు, ఇందుమతీదేవిగారు, పులుగుర్త లక్ష్మీనరసమాంబగారు మొదలైనవారిని, ఇప్పుడు నవ్య నవ్య మార్గాల కవిత్వం చెప్పే బాలికలను పోగుచేసి, కావ్య గోష్ఠికి ఏర్పాటుచేసింది.

రోజుకు ఇరవైనాలుగు గంటలయితే, హేమ ముప్పైఆరు గంటలు పని చేయడం మొదలుపెట్టింది. అలంకరించుకోవడం మానింది. బీచి షికార్లు పోయాయి. సినిమాలు మాయమయ్యాయి. ఒక్కొక్కప్పుడు ఇంటిదగ్గర భోజనమే మానింది. బలవంతంచేసి నాళ్ళమ్మగారిని తీసుకుపోయేది. సోఫీని లాక్కుపోయేది. లోకేశ్వరిని ఎత్తుకుపోయేది.

త్యాగతిని 'బావా, నాకీ పదిరోజులూ సెలవియ్య' మని అడిగింది. మూడు శిల్పాలు పూర్తికానివీ, ఒక బొమ్మ పూర్తి అయినదీ తాను రచించినవి ప్రదర్శనంలో పెట్టదలచుకొంది. తాను చిత్రించిన మూడు దృశ్య చిత్రాలు, భారతీయ విధానాన రచించిన చిత్రమూ ప్రదర్శనంలో ఉంచుటకు నిశ్చయించింది.

రేపు సంవత్సరాది అనగా ఆ రాత్రల్లా ప్రదర్శనం ఏర్పాటయిన మహిళా సభా బాలికాపాఠశాల మందిరములోనూ, మహిళాసభ ఆవరణలో పందిళ్ళలో తాత్కాలిక రంగస్థలంలోనూ దానవిలా తిరుగుతూ, పనిచేస్తూనే ఉంది. అన్నీ పూర్తిచేసుకొని, తెల్లవారుతోందనగా ఇంటికి వచ్చి, తాను రెండు గంటలు నిద్రపోతాననీ, సరిగ్గా ఆరున్నరకు లేపుమనీ తల్లితో చెప్పి, పక్కమీద వాలి కళ్ళుమూసుకొని చిన్నబిడ్డలా నిద్రపోయింది.

15

తూర్పు సముద్రతరంగాలపై అరుణరాగాల నర్తుతూ, లోకంలో దారుణ యుద్ధరక్తరాగం ఇంకా ఎరుపుచేస్తూ, నేను మామిడి పూవుల వాసనలతో మోదుగ పూవుల దీప్తవర్ణంతో వృష సంవత్సరాది ఉదయించింది.

ఆరున్నరకు తల్లిని లేపుమన్నదిగాని ఐదింటికే లేచింది హేమ. అర గంటలో తలంటి నీళ్ళుపోసుకొన్నది. [illegible] పాఠశాల [illegible] తెల్లవారుతూనే [illegible], తానూ అక్కడే తలంటు పోసుకొంది. ఏడు గంటలకు [illegible] హేమ [illegible] చేసుకుంది. పెద్ద [illegible] తాను కొత్త [illegible], [illegible] వేపపువ్వు, [illegible]. మామిడి ముక్కలతో [illegible] చేయించిన [illegible] పచ్చడిని [illegible], తానూ తన తల్లి బయలుదేరారు. [illegible] వద్దకే [illegible].

[illegible] బాక్సులలోనూ, [illegible] కొలువులోనూ, [illegible], ఇంకను ఆంధ్ర[illegible] [illegible] విద్యార్థినులు, ఉపాధ్యాయినులు, [illegible] [illegible]గారూ, వారి తల్లిగారూ, [illegible] అందరూ [illegible] గంటలకు ప్రదర్శన మందిరముకడకు పోయినారు. అందరికీ పచ్చడి పంచినారు.

అక్కడకు ఎందరో ఆంధ్రవనితామణులూ, ఇతర సోదరీమణులూ, ఇతర స్త్రీలూ వచ్చినారు. ప్రదర్శనము తలుపులు [illegible]. ఆ తలుపులకు [illegible] వారిచే తయారుచేయించిన వెండితాళము వేయబడెను.

మామిడి తోరణాలు, పూలమాలలు ఆ ప్రదేశమంతా అలంకరించారు. అగరువత్తులనుండి పరిమళధూపాలు సర్వదిశలకు ప్రసరిస్తున్నవి.

[illegible] గారు శ్రీ [illegible] మహారాణీగారిచే ప్రదర్శనం ప్రారంభించవలసినదని, మహిళాలోకానికి వారి నెరుకపరుస్తూ [illegible]. లలితకళలన్నీ సుందరీమణుల సొత్తే అనిన్నీ, సంగీతం విషయంలో ఆంధ్ర వనితలు దక్షిణాదివారికీ ఉత్తరాదివారికీ చాలా వెనుకబడకున్నా, శిల్ప చిత్ర లేఖనాలలో భారతదేశంలో ఆంధ్ర స్త్రీలు బెంగాలీవారితో సమంగా ఉన్నారనీ, అందుకు నిదర్శనము శ్రీమతులు రత్నాల కృష్ణాబాయిగారు కమలాదేవి గారూ, దిగుమర్తి బుచ్చికృష్ణమ్మగారూ, దామెర్ల సత్యవాణిగారూ, సీతా కుమారిగారూ, జంగం లక్ష్మిబాయమ్మగారూ, హేమసుందరీదేవిగారూ మొదలైన సోదరీమణులు ఉన్నారనియూ ఈ ప్రదర్శనం ఇంత విజయవంతంగా జరగడానికి కమలాదేవి, హేమసుందరీదేవిగార్ల ఉత్తమ కృషేననీ, మహారాణి గారు ఉపోద్ఘాతముగా చెప్పినారు. 'సోదరీమణులారా! చిత్రలేఖనము, కవిత్వము, శిల్పము, సంగీతము, నాట్యము, ప్రకృత్యనుకరణంగా ఉండవలెనా, లేక ఆశయ భావపూరితమై, పూర్వ సంప్రదాయాత్మకంగా ఉండవలెనా అనే ప్రశ్న ఒకటీ, రచనావస్తువు కళాకారులకు ఉత్తమమని తోచిన విషయం ఏదైనా ఉండవచ్చునా? లేక దేశానికి ఆర్థికంగా, రాజకీయంగా ఉపయోగించే విధానంగా ఉండవలెనా, అనే రెండవప్రశ్న, ఇవి కళాప్రపంచంలో కళాస్రష్టలను కలత పెట్టుతున్నవి. నా ఉద్దేశంలో, ఆ సమస్యలన్నీ రాజకీయ, సాంఘిక మతవిషయిక వేదాంతులకు వదలి, ప్రస్తుతము ఆంధ్ర వనితామణులు చిత్రలేఖ

నాని దర్శ లలితకళల్లోనూ నిష్ణాతులు కొందరే ప్రధాన ఆశయంగా ఎంచుకోవలసినది కోరుతున్నారు.

ఈనాడు ప్రదర్శించిన ఆంధ్ర సోదరీమణులు ఒనరించిన శిల్ప చిత్రాదికాలూ, కళాకృతులూ ఆంధ్ర స్త్రీలే కాని, వారికి ఎనలేని ప్రోత్సాహం ఇవ్వవలసి ఉంది. మీ అందరు మన సోదరీమణుల కళావైభవం చూడాలని ఉవ్విళ్ళూరుతున్నారు. మీ ఉత్సాహానికి నేను అడ్డం రావలచుకోలేదు. ఈలాంటి ప్రదర్శనాలు ప్రతి సంవత్సరము చెన్నపట్నంలోనూ, ఇతర పట్టణాలలోనూ విరివిగా జరుగుతూ ఉండాలని ఆశిస్తూ, ఈ ప్రదర్శనం తెరుస్తున్నాను' అని మహారాణీగారు ముగించారు.

సభ్యురాండ్రందరూ హర్ష కరతాళ ధ్వనులు మిన్ను ముట్టించారు.

శ్రీ రాణీసాహెబాగారు తమ కందిచ్చిన రజత కిరండముులోని, వెండి తాళంచెవితో ఆ వెండితాళం తెరచి తలుపులు తోసినారు. తలుపులు వెనక్కు పోగానే గుమ్మంలో అనుగిడిన రాణీగారి తలపై పూలవర్షము కురిసింది. లోకేశ్వరి సోదరీమణు లందరిపైనా పూలజల్లులు కురిపించింది. గుమ్మాని కివలావల నలుపురు బాలికలు నిలుచుండి యుండిరి. లోపలికి పోయే ప్రతి సదస్యురాలికి ఒకరు గంధమూ, ఒకరు అత్తరూ, ఒకరు పుష్పదామమూ, ఒకరు బొట్టునూ అర్పిస్తున్నారు.

ఆ విశాలమందిర సౌందర్యం చూచి, ప్రేమకురాం డ్రందరూ ఆశ్చర్యం పడిపోయారు. హేమసుందరి తన నాయగారైన త్యాగతిగారి ఇంట్లోనూ, అతని శిల్పాశ్రమం లోనూ ఉన్న సర్వదేశాల ప్రాచీన అర్వాచీన శిల్పాలూ, సర్వదేశాల పురాతన చిత్రలేఖనాలూ, అధునాతన చిత్రాలూ, అజంతా చిత్రాల ప్రతిరూపాలూ, రాజపుత్ర చిత్రాలూ, పల్లెలు, పెమ్మాలు, జేగంటలు, రత్నకంబళ్లు, కరండాలు, కలశాలు, దంత పేటికలు, గంధపు పేటికలు, దంతశిల్పాలు, మంచిగంధపు శిల్పాలు, తామలపాకు తొనులు, అడకత్తెరలు, ఆట సామానులు, చదరంగపు బల్లలు, తెరలు, దుప్పట్లు, తలగడలు మొదలగు అలంకారపు సామానూ, శిల్పపు పనితనం గల బల్లలూ, ఆ మందిరానికి సౌందర్యరేఖలు తీర్చేటట్లు అలంకరించినది.

ఇక ఆంధ్రకళా విదుషీమణులు రచించిన చిత్రాలు, శిల్పాలు అత్యంత మనోహరంగా అమరింపబడి ఉన్నాయి. మొదటి బహుమానాలు, ద్వితీయ బహుమానాలు, విశేష బహుమానాలు పొందిన శిల్పవస్తువులు, చిత్రాలు, చిత్రాలక్రింద వ్రాసి ఉంచబడినవి.

కళావస్తువుల గురించి చిన్న పొత్తము అందముగ అచ్చొత్తింపబడినది. అందులో బహుమతు లందిన శిల్పాదికాల ప్రతిరూపాలుకూడా ఉన్నాయి.

ఎంత తొందరగా చూద్దామన్నా ఎవ్వరికీ కాలవ్యవధి చాలలేదు. పదింటికి ఉగాది ప్రార్థన ఉన్నది. ప్రారంభసభ ఉన్నది. అందుకై తీరికగా చూడవచ్చునని ప్రేక్షకురాండ్రు సభాస్థలం చేరుకున్నారు.

పదిమంది యువతులు వీణ, వేణు, [illegible], ఫిడేలు, సారంగి, ఇస్రాజ్, చితార, [illegible], [illegible], తబలా వాద్యాలు వాయిస్తూ ఉండగా, నలుగురు బాలికలు,

[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

అంటూ ఉగాదిపాట పాడిరి.

శ్రీమతి సుబ్బాబాయమ్మగారు వందన చేసి, వేదికపైకి వచ్చి, ఆ ఉత్సవానికి అధ్యక్షత వహింప దయతో అంగీకరించిన ప్రసిద్ధ [illegible] ప్రముఖురాలు [illegible] వాసం చేస్తూ ఒక జాతీయ దినపత్రికకు సంయుక్త సంపాదకురాలైన శ్రీమతి పద్మినీకుమారి [illegible], డి. [illegible] అధ్యక్షస్థానం అలంకరించమని కోరినారు.

16

అధ్యక్షురాలు పీఠ మలంకరించుటకు వేదికపైకి వచ్చుటతోనే, హేమ కుసుమసుందరి పుష్పహారం వారి మెడ నలంకరించింది. కరతాళ ధ్వనులు చెలరేగాయి.

సుబ్బాబాయమ్మగారు అధ్యక్షురాలిని గూర్చి, మహిళామండలికి వారు చేసిన సేవను గూర్చి ప్రశంసా వాక్యాలు చెప్పి, కంఠమెత్తి గంభీరంగా మహిళోద్యమం భారత దేశంలో మొదట ప్రారంభించింది అనిబిసెంటుగారనిన్నీ, ఆ ఉద్యమం నానాటికి వృద్ధిగాంచి, ఇప్పుడు సర్వ భారతీయ మహిళా మహాసభ ఏర్పడి, అందులో రాష్ట్రరాష్ట్రాలకి, మండల మండలాలకి శాఖలు వెలసి, మహత్తరమైన సంస్థగా పరిణమించిందనిన్నీ, దేశం అంతటా ఈనాడు మహిళా సంఘాలు, స్త్రీలకు [illegible] కళాశాలలు, ఒక విశ్వవిద్యాలయము, [illegible] సంఘాలు, వనితలకు ఉదయించాయనిన్నీ, ఈ సకల ఉద్యమాల ఫలితంగా, భారతదేశంలో జాతీయ స్వాతంత్ర్యానికి పవిత్ర ప్రయత్నాలలో స్త్రీలు పురుషులతోబాటు, ఒకొక్కచోట [illegible] అధికంగా దేశసేవ చేస్తున్నారనీ, పతిత స్త్రీల ఆశ్రమాలు [illegible], యామినీ పూర్ణతిలకమ్మగారూ మొదలగువారు స్థాపించి, [illegible] ఉద్ధరిస్తున్నారనీ, ఈ సర్వకృషి ఫలితంగా నేడు భారతదేశంలో, స్త్రీలకు వోటూ, శాసనసభా సభ్యత్వమూ, మంత్రిత్వమూ, [illegible], ఉద్యోగాలూ, న్యాయవాదిని, వైద్యురాలు ఉపాధ్యాయిని మొదలైన వృత్తులెన్నెన్నో లభిస్తున్నవనీ, ఈ కృషి ఫలితంగానే శారదాశాసనము వచ్చిందనీ, అందువల్ల దేశంలో ఎంతో [illegible] కలిగిందనీ, స్త్రీలకు ఆస్తి, బహుభార్యాత్వ నిషేధమూ, విడాకుల శాసనమూ రాగలవనీ, తామందరూ ఇంతవరకు చేసిన ప్రయత్నం పట్టి నాంది మాత్రమే ననీ, ఇంకనూ కొన్నివేలరెట్లు ఉత్సాహంతో స్త్రీలందరూ నడుం కట్టుకొని

ప్రయత్నం చేయాలనీ, అప్పుడుగాని స్త్రీల ఆశయాలు నెరవేరవనీ, చెప్పుతూ ఈ నాల్గు సంవత్సరం మనల నింకో మెట్టు పైకి తీసుకు వెళ్లగాక అన్న కోర్కెకు హేమసుందరీదేవి వంటి తెలివైన బాలికలు, ఈ సంఘంలో చేరడమే దృష్టాంతమనీ, ఈ ఉత్సవానికి ఆమె కారకురాలనీ, ఈ శుభోత్సవ వేళ వారి కందరికీ, మహారాణీ సాహెబాగారికీ, ప్రసిద్ధురాలైన అధ్యక్షురాలికీ స్వాగతమనీ చెప్పి కూర్చున్నారు.

హర్షధ్వానులు సముద్రతరంగ ఘోషలై మిన్నుముట్ట అధ్యక్షురాలు లేచి తమ ఉపన్యాసం ప్రారంభించారు.

'దుర్గాబాయమ్మగారూ! మహారాణీగారూ! సోదరీమణులారా! ఒక్కొక్క మహాయుద్ధమూ ఒక్కొక్క మహోద్యమమూ, ఒక్కొక్క అఖండమైన సాంఘిక వ్యవస్థా, అన్నీ ఒకదానితో ఒకటి గాఢ సంబంధంతో ఉదయిస్తాయి. ఇప్పుడు ప్రపంచములో ప్రళయయుద్ధం చెలరేగుతున్నది. మన దేశానికి తూర్పుఖండంలో కూడా మహాభయంకర ప్రళయం రాబోతున్నది. అమెరికా అధ్యక్షులు అది రాకుండా జపానువారి తలతిక్క మాన్పాలనీ, సంప్రతింపులవల్ల శాంతి సుస్థిరం చేద్దామని, ప్రయత్నం చేస్తున్నారు. కాని నా ఉద్దేశంలో వారి ప్రయత్నం నిష్ఫల మవుతుందనే! మనదేశంకూడా యుద్ధ దావానలంలో మండిపోవచ్చును. ఈలాంటి ప్రళయం వస్తే ఈ రోజుల్లో స్త్రీలను ఎదుర్కొనే సమస్యలు రెండున్నాయి!

'ఒకటి: స్త్రీ యథాప్రకారంగా ఆదర్శగృహిణియై, అందుకు తగిన చదువు నేర్చుకుని, చక్కని భార్యయై, భర్తకు 'కార్యేషుదాసీ, కరణేషు మంత్రీ, శయనేషు రంభా, క్షమయా ధరిత్రీ' అయి అతనికి బిడ్డల్ని కని, పెంచుతూ, వంటచేసి పెడుతూ, ఉండడమా; లేక తనదారి తాను చూచుకొని, తన కామతృప్తికీ ఉత్తమ కార్యమైన జాతి అభివృద్ధికీ, తనకు నచ్చిన పురుషునితో తాత్కాలిక సంబంధమో, స్థిరసంబంధమో ఏర్పాటు చేసికొని, జాగ్రత్తగా, ఆరోగ్యశాస్త్రోచితంగా బిడ్డలను కంటూ, వారిని ఉత్తమ విధానాన పెంచుతూ తానుకూడ ఈ జగల్లీలా మహా నాటకంలో పురుషునితో సమంగానో, ఇంకా అంతకన్న ఉత్తమంగానో కార్యయోగినియై లోకచరిత్రను కొనసాగించడమా? ఇది ఒక సమస్య.

'ఇక రెండవ సమస్య: ఇది పూర్తిగా మనదేశానికి సంబంధించింది! మన దేశంలో అన్ని మతాలూ ఉన్నాయి, అన్ని వర్ణాలు ఉన్నాయి. ముఖ్యమైన హిందూమతంలో, కొన్నివేల అంతశ్శాఖ లున్నాయి. బ్రాహ్మణు లంటే, వంగబ్రాహ్మణులు, బీహారు బ్రాహ్మణులు, ఆంధ్ర, మిధిల, మహారాష్ట్ర, తమిళ, మళయాళ, కన్నడ, గుజరాతు, సింధు, పంజాబు, గౌడ, కాశీ, కాశ్మీర, రాజపుత్ర, లక్నో, అస్సాం, సరస్వతీ బ్రాహ్మణులని ఉన్నారు. వీరందరికీ ఏమీ సంబంధాలు లేవు. ఇంకా ఒక్కొక్క రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణులలో అంతరాంతరశాఖ లున్నాయి. ఒక్క ఆంధ్రులలో చూడండి. ఆరువేలవారు, ప్రాజ్ఞ్నాడులు, కరణకమ్మలు, నందవరీకులు, గోలుకొండవ్యాపారులు,

ఋగ్వేదులు, సామవేదులు, యాజ్ఞవల్క్యులు, ఆరాధ్యులు అనే నియోగి శాఖలూ, ఏవిధమైన సంబంధాలు లేకుండా ఉన్నాయి. వెలనాట్లు తెలగాణ్యులు, కాసరనాట్లు, వేగినాట్లు, ములికినాట్లు అనే వైదికశాఖలున్నాయి. వీరిలో వీరికీ ఈ అంతశ్శాఖలకూ ఇతర శాఖలతో సంబంధాలు లేవు. శ్రీవైష్ణవులు, గండికోటలు, మంగళంపాములు, గంగవరంవారు, పెంబ్బారువారు, మండయం, తుమ్మకొండ, వడఘలై తెంగలైలు, నియోగి వైష్ణవులు, అష్టగోత్రులు, ఆంధ్రవైష్ణవులు శాఖలుగా ఉన్నారు. ఆరామ, పెదూరు, తుమ్మకొండ ద్రావిళ్లు అనే భేదాలుగల ద్రావిళ్లు ఉన్నారు. మాధ్వులున్నారు. ఇది ఆంధ్రదేశం మాట. ఈలాగే ప్రతి రాష్ట్రంలోని బ్రాహ్మణులలో అంతశ్శాఖలున్నాయి.

'శాఖాభేదాలు ఇలాగే క్షత్రియులలో, వైశ్యులలోను ఉన్నవి. రాష్ట్రాల సంబంధాలు లేవు. ఇంక శూద్రులలో సచ్ఛూద్రులనీ, సాధారణ శూద్రులనీ రెండు భేదాలు: ఆ సచ్ఛూద్రులలో కొన్ని వందలు భేదాలు, సాధారణ శూద్రులలో కొన్నివందలు భేదాలున్నాయి. ఆంధ్రదేశంలో సచ్ఛూద్రులలో రెడ్డి, వెలమ, కమ్మ, కాపు, మున్నూరుకాపు, తెలగ, ఆదివెలమ, ముదిరాజు అనేవా రున్నారు. రెడ్లలో మోటాడ, పాకనాటి, పంటరెడ్లు, భూమంచి రెడ్లు వగైరా ఎందరో ఉన్నారు. కమ్మవారిలో పెద్దకమ్మవారు, చిన్నకమ్మవారు ఉన్నారు.

'ఈలా కోటిభేదాలతో ఉన్న మనదేశం ఆ భేదాలన్నీ అల్లాగే ఉంచుకొని, నాశనమైపోవడమా, లేక మతము వ్యక్తిగతము, జాతిగతము కాదు; వివాహ, సాంఘిక, రాజకీయ, ఆర్థికాది వ్యవహారాలలో మతాన్ని బలంకోసం ఉపయోగిస్తూ ప్రతిబంధకం కాకుండా చేసుకోవడమా? ఇది రెండవ సమస్య.

మహిళామణులారా! ఈ సమస్యలు లోకకల్యాణప్రదంగా స్త్రీలే పరిష్కరింపగలరు. స్త్రీలే శాసనసభలకు ప్రతినిధురాండ్రు కావాలి. అప్పుడు యుద్ధాలు తలెత్తవు, మతకలహాలు పోతాయి, వర్గకలహాలు నాశనం అవుతాయి. ఈ నూత్న సంవత్సరము స్త్రీ ఉద్యమాలను, విజయగోపురద్వారంకడకు తీసుకొని పోవుగాక. నన్ను మీరీ మహోత్సవానికి అధ్యక్షురాలినిగా చేసినందులకు మీకు కృతజ్ఞురాలను, నమస్కారములు. మీ కందరకు నా నూత్న వత్సరాభివాదాలు!' అని ముగించారు. సభ్యురాండ్రు హర్షధ్వానములతో ఆశలు నింపారు.

ఇంతలో హేమ లేచి 'స్త్రీ' అని తాను వ్రాసినపాట చదివింది. నూత్న వత్సరంమీద పాటకూడా ఆమె రాసిందే.

'స్త్రీ'

'నిదురలేవే సోదరీ!
కుదురుకనవే సోదరీ!

ఉషయు మంచి శుభోదయ సందేశ
అని వినంబడె తూర్యనాదము
ఆలకిస్తావా?
నిదుర లేవే.....

'సర్వ విద్యలు నీవి కావే
సర్వకర్మలు నీవి కావే
సర్వజేయు సుపర్వ వీథిన
శాశ్వదీక్షా కాంతిపుంజము
నిదుర లేవే.....

పురుష హృదయము శక్తి నిలుపుము
పురుష ధర్మము బోధ చేయుము
పాలతి దారికి పురుషు డేలా
నిలువగలడో అడ్డమై తానూ
నిదుర లేవే.....'

అని దీప్తమధురకంఠంతో హేమ పాడింది.

17

సంవత్సరాది సాయంకాల కార్యక్రమంలో, మొదట ఒక పండితురాలు పంచాంగశ్రవణం చేసి అందరూ అక్షతలు ప్రసాదించారు. తరువాత కవయిత్రుల గోష్ఠి జరిగింది. అందరికీ వెండి కుంకుమ భరిణెలూ, రవికెలగుడ్డలూ, ధారివాల్ శాలువలూ బహుమతు లిచ్చారు.

అప్పుడొక యువతి లేచి హాస్యరసప్రధానంగా సంవత్సర ఫలితాలు, 'ఈ వత్సరము, సన్న చీరెలు మాయమౌతాయి. ముతకచీరలు నూటికి నూట యాభై పాళ్ళు ఖరీదులు పెరుగుతాయి. ఈ సంవత్సరానికి రాజు లేడు, మంత్రి లేడు. సేనాధిపతి, అర్ఘాధిపతి, గోపాలుడు ఎవ్వరూ పురుషులు లేరు. అందరూ యుద్ధానికి పోవడముచేత, వారి వారి భార్యలే ఆయా పదవులను అలంకరించారు. రాజు గురువు కాడు గనుక అతని భార్య తారాదేవి రాణీ అయింది. అందుచేత సినీమాతారలకు ఎక్కువ డబ్బువర్షం కురుస్తుంది. స్త్రీలకు మేష్టరుపనులు ఎక్కువౌతాయి. మంత్రి పత్ని శుక్రుని భార్య తపస్సు చేసుకొంటూ ఉండడం వల్ల, దేవయానే ఆపని చేస్తూ, బ్రాహ్మణుల కెవ్వరికీ మంత్రాంగాలు ఉండకూడదని శాసించింది! బ్రాహ్మణుల బాలికలు అందరూ నూతుల్లో, గోతుల్లో నదుల్లో, కాలవల్లో పడి అపర యయాతులకు రాణులవుతారు. సేనాధిపత్ని, శనిగారి భార్య నిద్రలో ఉండడంవల్ల, ఆడవాళ్ళు ఒకరొకరు తిట్టుకోరు. తెల్ల రంగంటే ఎక్కువ ఇష్టపడతారు' అని చెప్తూతూ సభ్యురాండ్రను నవ్వులలో ముంచెత్తింది!

బహుమతులు వచ్చినవారి కందరికీ ఖరీదుగల వెండివస్తువులను అధ్యక్షు రాలిచే సభవారు ఇప్పించారు. ఆపైన పలువురు సభ్యురాండ్రు విడాకుల చట్టం, బహుభార్యాత్వ నిరసనా, కట్నాల నిరసనా, స్త్రీలకూ బాలికలకూ వేరే కళాశాలలు ఉండకూడదనీ, కుమార్తెలకు సమాన ఆస్తి సంక్రమణ ఉండాలనీ, భర్త ఆస్తి భార్యకు సంక్రాంతమైన హక్కులతో రావాలని మొదలైన విషయాలను గురించి ఉపన్యసించారు.

ఆవెనుక అందరూ రంగస్థలంనుంచి దిగి, ప్రేక్షకస్థలంలో అధివసించారు. నాట్యనాటకాది కార్యక్రమం ప్రారంభం అయింది. రెండు తెరలూ ఈవలావల నుంచి వచ్చి రంగస్థలాన్ని కప్పివేసినవి. ఆ తెరలు గాఢ నీలమైనవి. ఆ తెరలకు పూల అంచులూ, మధ్య కమలాలూ మెలమెలలాడుతూ ఉన్నవి.

అయిదు నిముషాలు నిశ్శబ్దం ఆవరించింది. ఏమిజరుగుతుందో అన్న నిరీక్షణలో ప్రేక్షకురాండ్రూ, వేరె ప్రత్యేక స్థలములో ఆసనములు చూపబడిన పురుష ప్రేక్షకులూ మౌనం వహించారు. అక్కడక్కడ ఆవాహింపబడిన దివ్య చామరముల స్వనం మాత్రం ప్రోలా వినబడుతూంది.

అప్పుడా నిశ్శబ్దంలో ఒక్క జేగంట 'ఘంగ్' మని మ్రోగింది. దానిని అనుసరిస్తూ శంఖారావం, వివిధ వాద్యాల ధ్వనులు ఒక్కరాగం అలపించాయి.

రెండు తెరలూ ఈవలావలకు మాయమైనాయి. ప్రేక్షకుల స్థలంలో దీపాలు ఆరిపోయాయి.

రంగస్థలంలో అస్పష్ట దీపకాంతులూ, బూడిద రంగులతో వెనక తెరలూ, పక్క తెరలూ ఉన్నాయి. ఒక మొండిచెట్టు మాత్రం రంగస్థలం మధ్యనే ఉన్నది.

అప్పుడప్రశ్రుతి అనిపించే ఒక విషాద వాద్య మేళనము అస్పష్టంగా ప్రారంభమైనది. పోనుపోను కొంచెం స్పష్టమైనది. అంతలో వణికిపోతూ ఒక వృద్ధుడు తెల్లటి గడ్డంతో, నల్లటివస్తులతో ప్రవేశించి, కఱ్ఱపుచ్చుకొని వంగిపోయి తిరుగుతూ,

వెళ్ళిపోయే ముసలి ఏడును
కుళ్ళిపోయిన పాత కొంపను
మళ్ళి ఎప్పుడో నాకు మీకూ
కళ్ళతో చూపుల్!

విక్రమాన్నై వేగలేచితి
అక్రమాలా కోటిచేసి ప
రాక్రమంతో వాజనైతీ
రష్య బోయ్చానా!

పాతమాటల చివరిపల్కును
తాత గీతం తుది స్వరాన్ని
పాడుకోనుమా, వణకిపోకుమా
కాలము నపోదున్'
అని పాడుతూ

అంతకన్న అంతకన్న అస్పష్టమగు కాంతులలో తిరిగి కూలిపోయినాడు.

అందరూ చూస్తూ ఉండగా దీపాలన్నీ ఒక్కసారిగా ఆరిపోయినాయి.

రంగస్థలంలో గులాబిరంగులు ప్రసరించాయి. మోడుచెట్టున చిగుర్లు ప్రసరించాయి. లేత జేగురు ఆకులు గాలిలో ఆడుతున్నాయి.

అప్పుడొక బాల ప్రవేశించింది. ఆమె వేషం కోకిలవేషం!

'నేనె కోయిలనమ్మ!
నేనె ఆశను కొమ్మ!
కొమ్మ కొమ్మల తిరిగి
'క్కో' యందు 'క్కో! క్కో! క్కో!'
పిలుతు నూతనోత్సాహ
కలిత మధుమాసములను,
తలతు నా దేవుని వ
సంతమూర్తిని ప్రేమ.
నేనె వైతాళికుడ
నేనె ప్రస్తావనను
తన్వి! నాంది సూత్ర
ధారుణ్ణి నేనే!'

అని పాడి 'క్కోక్కో' అంటూ నిష్క్రమించింది. కాంతులు స్పష్టమయ్యాయి. ఆకులూ కొమ్మలూ చెట్టుకు తోచినవి. జంత్రమేళము పూర్ణస్వనయుక్తమైనది.

అప్పుడు వివిధ వర్ణ, వస్త్ర, పుష్పాలంకార యుక్తలై ఎందరో బాలికలు పాడుతూ ప్రవేశించారు. వారు పూవుల కన్యలు.

మల్లిక: స్త్రీలకు మాత్రం హక్కులు లేవా
సిగ్గులు లేవా పురుషులకూ?
మాధవి: వనితకు మాత్రం ఆస్తి వలదటే
ప్రాణం మానం పడతికి లేదా?
శేఫాలి: మహిళకు శక్తులు లేవనకే?
మహిషమర్దనీ మహిళేగా!
మాలతి: కళలు లలితవే! చదువులు చెలివే!
కర్మలలోనూ కామినె ప్రథమం!

అంత దీపాలు రంగపండుఛాయదాల్చి రంగస్థలంలో దీపాలైనవి.

18

వంగపండు చాయతో నిండిన ఆ రంగస్థలంలోనికి వనదేవి వేషాన నాట్యంచేస్తూ హేమ ప్రవేశించింది. ఆమె చీర వంగపండుచాయ, రవిక ఆకు పచ్చ. ఆమె అలంకారాలన్నీ పూవులుమాలలూ; ఆకులూ! పూల బాలిక లందరూ ఒక ప్రక్క వ్యూహంగా నిలిచి ఉండిరి.

వనదేవి: వనదేవి నే నేను
విను డమ్మ కుసుమములు
వనిత హక్కులు కోరు
దినము వచ్చె నేడు.
మగవాని ఆజ్ఞలో
మసిలితిమి ఇన్నాళ్ళు
మన ధర్మముల మరచి
మాయ ముంచెను నరుడు
వన......
ఆర్య నారీ ధర్మ
మడుగంట చేశాడు
వేదకాలంమాట
చేదయ్యె ఆతనికి
వన......
వెనక చూపులు మాని
వెళ్ళాలి ముందుకే
బెదురు చూపులు మాని
కదలండి ముందుకే!
వన......

ఆమె అభినయం వైదుష్యంలో కొంచెం లోటయినా, చాలా మనో హరంగాఉంది. నాట్యము నృత్తము ప్రేక్షకులను రంజింపచేశాయి. ఆమె కంఠంలో ఎన్ని ఆకాశాల లోతులో, ఎన్ని ఉదయాల కాంతులో, ఎన్ని పూర్ణిమల మాధుర్యాలో ఉన్నాయి.

ఇంతట్లో సోఫీ పారిజాత కుసుమ వేషంలో వచ్చింది. ఆమె వేషం, ఇతరుల వేషాలు ఈలా ఉండాలని త్యాగతే నిర్ణయించి, చిత్రం లిఖించి ఇచ్చాడు. సోఫీ మదరాసులో ఉన్న ముఖ్య ఆంగ్లకుటుంబ బాలికలతో బాటు ఒపెరా (గీతా నాటికలలో) నాయిక వేషం వేస్తూఉండేది.

ఆ వేషాలలో గులాబీకన్య వేషం ఒక నాటికలో వేసినది. ఆ వేషానికి కొన్ని మార్పులుచేసి శ్రీనాథమూర్తి పారిజాత కుసుమ వేషం వేశాడు సోఫీకి!

ఆమె పాడవలసిన పాట శ్రీనాథమూర్తి పదిరోజులు కష్టపడి సాధ్యమైనంత వరకు తెలుగు నుడికారం పోకుండా ఆమెకు నేర్పాడు.

పారిజాతపుష్పం నాట్యంచేస్తూ,

“సఖీ! వనదేవి!
వచ్చితినమ్మా పారిభద్రమును, సఖీ వనదేవీ!
స్వర్గమునుండీ తెచ్చితి నేనొక
సందేశం భువి వనితలకూ!
ధర్మం మరచిన స్వేచ్ఛ కోరుతే
తలపబోకుడీ భువికాంతల్ !
ధర్మం పోతే, నీతులు పోతే,
తరుణుల మనసులు గతులు తప్పితే,
శ్రుతిలోపించిన జగజ్జీవనం
గతిమాలినదై వెతలకు పాకో

పూవులన్నీ : ఏమిటి నీతీ
ఏమిటి జాతీ
జాతి నీతులే
సతులకు విషముల్
నీతిపేరునా పురుషుల విషమూ
జాతిపేరునా మతముల విషమూ

వనదేవి : మా నీతులు మేం నిర్మిస్తామూ
మా ధర్మం మేం నిలుపుకొందుమూ
పురుషుడు పలికే ధర్మమె విషమూ
పురుషుడు వ్రాసిన నీతే విషమూ!

[ప్రవేశం లోకేశ్వరి వసంతుని వేషంతో]

వసంతుడు : ఓ చెలీ! వనకన్యా!
ఓ దివ్యసుందరీ!
నీ కొరకు వెదుకుతూ
నీకొరకు విరహినై
నిలువెల్ల పులకిస్తు
కలలు కంటూ వస్తి
ఓ చెలీ! వనకన్యా!

మాలతి : ఈ వేస మిది యేటి
ఎవరోయి నువ్వూ?

పొగ రెక్క విరహమని
పొగులుచున్నావా ?

మాధవి: ఎవరోయి పురుషుడా
ఎవరోయి నవ్యా !
మా రాణి మా చెత్తి
మతి చెడి అట్లా ?

మల్లిక: ప్రేమ మాటల వదరు
ప్రియుడ వెవరోయీ ?
కన్నుగానని మత్తు
గంతులా ఇచటా ?

శేఫాలి: మా చెలిని వెదుకుతూ
మసలబోకోయి
తెలిసె నీ పోకిళ్లు
తొలగిపోదోయీ

వనకన్య: నిలు నిలు మోయీ !
కలుషిత హృదయా !
వలపుమాటలిక
పలుకకుమోయీ !

అన్నివాడులా
అగ్ని కమ్మినది
ప్రళయ కాలమే
ప్రణయావసరమ ?
నిలునిలు మోయీ
కలుషిత హృదయా

పూర్వ ధర్మములు !
బుగ్గయినాయీ
కొత్త భావములు
ఎత్తె మొలకలూ
నిలునిలు మోయీ !
కలుషిత హృదయా !

19

వసంత: నేనె పూర్వమును
నేనె నవ్యమును

పూర్వము లేకే
నవ్య మెచ్చటే?
మూడుకాలములు
ముడిగొన్న క్షణం
నిత్యనూతనం
సత్యం నేనే
వయసువార్ధకం
ఆశనిరాశా
నామాంతరములు
నాకె శుభాంగీ
నేనె వసంతం
నేనె అనంతం
నేను లేనిదే, నేను రానిదే
నిత్యమృత్యువ్వై నీవు నిలుతువే!
పురుషుడు లేనీ పొలతి ఎందుకే
నారికి నరుడు నరునకు నారీ!

వనదేవి: రావోయి ఆమనీ, రావోయి నాప్రియుడ
నను చేరి జగతికే నవ్యసృష్టియరా!

కోకిల: కో! కో! కోకోకో కోకోకో కోకోకో! కోకోకో!
ఆకు రాలినవెంట అమరు ఎఱ్ఱని చిగురు
అణగిపోయిన వత్సరమువెంట వృషవచ్చె కో! కో! కో!

పూవులు: మానాధులు భృంగాలూ
మాకై పాడుతువచ్చారూ

వనదేవి } పోయినది చీకటీ
వసంతుడు } పోయినవి గొలుసుల్లు
ధర్మ స్వాతంత్ర్యమ్ము దశ దిశలు వెలిగించె.

వాద్యమేళం తారాశ్రుతికి వెళ్ళి ఆగిపోయినది. సృష్టి స్వరూపమైన వీణాతానం మాత్రం వేగవంతమై వినిపిస్తుండగా, పూలజల్లులను పుష్పబాలలు వనదేవీ వసంతులమీద జల్లుతుండగా తెరలు రంగస్థలాన్ని కప్పాయి.

తెరముందుకు మంగళహారతులతో బాలికలు వచ్చి సభ్యులాంద్రపై అక్షతలు చల్లారు.

హేమకుసుమ సుందరీదేవిని ఆంధ్రమహిళాలోకం అంతా ప్రశంసించింది. సంవత్సరాది ఉత్సవాలకు కల్పమూర్తీ, తీర్థమిత్రుడూ, వినాయకరావుగారూ,

శ్రీనాథమూర్తి మొదలయినవారు చాలామంది పురుషులు వచ్చినారు. 'స్త్రీలోకం ఎక్కడికి వెళ్ళుతోంద'ని కొందరు పురుషులనుకొన్నారు. 'బాగా మనందరినీ చెప్పుచ్చుకు కొట్టినా'రని కొందరు సనాతనులు అనుకొన్నారు.

స్త్రీలలోనూ ఆశ్చర్యము పొందిన వారు, సంతోషించిన వారు, 'ఏమో' అనుకున్నవారు, పెదవి విరిచినవారూ ఉన్నారు. కాని ఏదియైనా నాటకాది ప్రదర్శనాలన్నీ చాలా అందంగా జరిగాయని మాత్రం అందరూ ఆనందించారు.

మొత్తంమీద హేమ నాటిక అందరినీ ఆలోచనలో పడవేసింది. నాటకాన్ని గురించీ, ప్రదర్శనాన్ని గురించీ పత్రికలన్నీ ప్రశంసించాయి. ఉగాది ఉత్సవం వెళ్ళిన రెండురోజులకు పేపర్లన్నీ తీసుకుని, ఉదయం పదిగంటలకు లోకేశ్వరితో కలిసి హేమ త్యాగతి ఇంటికి వచ్చింది. శ్రీనాథమూర్తి తన శిల్ప భవనంలో ఉన్నాడని రంగనాయకమ్మగారు చెప్పగానే, ఇప్పుడే వస్తామని బయలుదేరి ఇద్దరూ మూర్తిబావతో మాట్లాడడానికి శిల్పభవనానికే వెళ్ళారు.

శిల్పభవనం అజంతా చిత్రలేఖనంలో కనబడే భవన విధానంగా, అమరావతీ నాగార్జునకొండ శిల్పాలలో దృశ్యమయ్యే భవనవిధానంగా నిర్మింపబడి ఉంది.

20

ప్రాంగణంలో మధ్య నాలుగు స్తంభాలు అచ్చంగా అజంతా స్తంభాలు. ప్రాంగణ ముఖరూపం అజంతా చైత్యప్రాంగణ ముఖంలా ఉన్నది. వితానము అర్ధచంద్రాకృతి. మధ్య చైత్యభాగానికి ఈవల ఆవల విహారప్రాంగణాలు. చైత్య మందిరంలోనికి పోవుటతోడనే ఎదుట చక్కని స్ఫటిక శిలానిర్మిత బుద్ధ విగ్రహము త్యాగతి పోతపోసిన పంచలోహాత్మక పద్మంపై ప్రత్యక్షం అవుతుంది. ఆ పద్మము పాలరాతి పద్మపీఠంమీద ఉన్నది. ఆ పీఠానికి ఈవల ఆవల పద్మలతాకారములు, దీపవృక్షాలైన బొమ్మలు ఉన్నవి. వానిప్రక్క ధూపకరండాలున్నవి. విగ్రహానికి ముందు పీఠాలపై పుష్పకరండాలు, రజత జలకలశాలూ ఉన్నవి. వానికి ముందు చిరుతపులితోళ్ళు పరచి ఉన్నాయి.

చీనాదేశపు విగ్రహాలూ, కలశాలూ పీఠికలపై ఈవల ఆవల గోడల పొడుగునా అక్కడక్కడ అమరింపబడి ఉన్నాయి. వానికి ముందు పూజా కలశాలూ పూవుల పళ్ళేరాలూ ఉన్నాయి.

ఆ మందిరంలో వితానమూ అర్ధచంద్రాకృతిగానే ఉన్నది. వితానం మీద లతలూ, కుడ్యాలూ అన్నిటిమీదా బుద్ధజీవితగాథలు మనోహరంగా చిత్రితమై ఉన్నాయి. పైన వితానంపై నాలుగు కాంతాయనాలు నీలవర్ణపు గ్లాసు, ఫలకాలతో పొదిగింపబడి ఉన్నాయి. విగ్రహానికి ముందున్న మందిర భాగమంతా ఆక్రమించే పెద్ద బంగరు ఆంధ్రజాతీయ కళాశాల రత్నకంబళి పరచిఉన్నది.

ఈ చైత్యమందిరం పొడుగు ముప్పదిఆరడుగులు. వెడల్పు పద్ధెనిమిది అడుగులు! పైన అర్ధచంద్రాకృతిగా ఉండే వితానమంతా కాంక్రీటుతో తయారుచేసినారే.

చైత్యమందిరానికి సింహద్వారం కాకుండా మూడువైపులా గోడలకు మధ్యగా మూడు ద్వారా లున్నాయి. ఆ ద్వారాలకు మూడు టిబెట్టు తెర లున్నాయి. ఒక దానిపై అమితాభ బుద్ధమూర్తి చిత్రించి ఉంది. అమితాభుడూ, అమితాభుని సేవింపవచ్చిన బుద్ధులూ, అర్హతులు, బోధిసత్త్వులు, పద్మాలలో ఆ దివ్య పథంలో కాంతి మేఘాలమధ్య గోచరమౌతున్నారు. ఈ తెర ఎడమచేతివైపు గుమ్మానికి ఉంది. కుడిచేతివైపు అంటే, బుద్ధవిగ్రహానికి ఎడమవైపు గోడకున్న గుమ్మానికి ఉన్న తెరపై సిద్ధార్థచిత్ర మున్నది. బుద్ధదేవుని వెనక అలంకారరూపమైన బోధివృక్షము ఉన్నది. క్రింద కామదేవుడు, అతని కామార్తులు రాక్షసులు. పిశాచాదులు ఉన్నారు. పైన దేవు లున్నారు. పద్మాలు పద్మలతలు మేఘాలు అలంకారస్వరూపంగా ఉన్నాయి.

విగ్రహం వెనక ఉన్న గుమ్మం తెర శ్వేతతారాదేవి విగ్రహముతో ఉన్నది. ఆ చిత్రం వర్ణనాతీత మనోహరంగా ఉన్నది. పద్మాలూ, లతలూ, దేవిని కొలిచే పరివారదేవీస్వరూపాలూ ఆ తెరపై చిత్రింపబడి ఉన్నాయి.

ఈ చైత్యమందిరంలో కుడివైపు గుమ్మంలోనుంచి వెడితే, కళాగ్రంథాలయంలోనికి వెడతాము. ఎన్నో భూర్జపత్ర గ్రంథాలూ, జపాను చీనా గ్రంథాలూ పాశ్చాత్య భాషలలో గ్రంథాలూ, తాళపత్ర గ్రంథాలూ, దేవనాగరి లిపిలో, తెలుగు లిపిలో గ్రంథాలూ శిల్ప చిత్రలేఖన, నాట్య సంగీతాలనుగూర్చి ఉన్నాయి.

ఈ గదికి ప్రక్క, చైత్య మందిరాన్ని అంటిన్నీ ఇంకో గది ఇంతే వైశాల్యం ఉంది. ఆ గదిలో గ్రంథాలు చదువుకునే అమరింపు లున్నాయి.

ఆవలివైపు ఇలాగే రెండు గదు లున్నాయి. ఒకటి త్యాగతి శిల్పమందిరము, రెండోది చిత్రమందిరము. ఇటు చదువుకొనే గది వెనక, అందులో సగం వైశాల్యం ఉన్న గదిలో త్యాగతి శిల్పచిత్ర సామగ్రి ఉంచుకొనే గది. అవతలివైపు అంతే కొలత ఉన్న గది విద్యార్థులు నేర్చుకొనేందు కున్నది.

ఈ చిన్న మేడ ఏభైనాలుగడుగుల సమచతురశ్రమం! వెనకప్రక్క ఈ ఏభైనాలుగడుగుల పొడుగునా వసారా ఉంది. ముందు భాగంలో విహార రూపంలో ఉన్న మందిరాలు రెండూ ఈవలావల, మధ్యచైత్యానికి, వసారా లేకుండా ముందుకు చొచ్చుకువచ్చిన వితానా లున్నాయి. తలుపులు వాతాయనాలు అన్నీ అజంతా విధానంలో ఉన్నాయి. శిల్ప చిత్రమందిరా లన్నింటిలోనూ, గ్రంథపఠన మందిరంలోనూ ప్రాచీన రాజపుత్ర మొగలు చిత్రలేఖనాలు, ఈనాటి వివిధదేశ చిత్రలేఖనాలూ ఉన్నవి.

ఈ శిల్పభవనం వెనక చక్కని భవనం ఒకటి ఉన్నది. అది ఏభైనాలుగు అడుగుల పొడవు, ముప్పది ఆరడుగుల వెడల్పూ ఉంటుంది. రెండు పొడుగాటి హాలులుగా అది భాగింపబడి ఉంది. ఒకటి శిల్పచిత్ర ప్రదర్శనశాల, రెండవది

శిల్పకర్మాగారము. ఈ కర్మాగారము రెండు భాగాలుగా విభజింపబడి ఉంది. ఇవతల శిలాశిల్ప కర్మాగారం, అవతల లోహశిల్ప కర్మాగారం.

ఈ రెండు భవనాలూ నిర్మించడానికి శ్రీనాథమూర్తికి ముప్ఫైఎనిమిదివేల రూపాయ లైనవట. తాను నివసించే మేడ ఎనిమిదివేలకు కొన్నాడు. శిల్ప భవనాల స్థలం నాలుగువేల రూపాయ లైనదట. తల్లి కూడబెట్టిన రూపాయలూ, తన ఆస్తిగా ఉంచుకొన్న భూమి అమ్మగా వచ్చిన రూపాయలూ, తాను రచించిన శిల్ప చిత్రలేఖనాలు అమ్మగా వచ్చిన రూపాయలూ, త్యాగతి అన్నీ కర్చు పెట్టినాడు. ఇప్పుడు శ్రీనాథమూర్తి వైభవంగానే కర్చు తల్లిగారికీ అక్కగార్లకూ తానిచ్చిన ఆస్తుల ఆదాయమునుంచీనూ శ్రీనాథమూర్తి బొమ్మలవల్ల వచ్చిన ఆదాయమువల్లనూ!

హేమసుందరీ, లోకేశ్వరీ కొంతదిగి శ్రీనాథమూర్తి శిల్పమందిరంలో పని చేసుకుంటూఉండగా వెళ్ళినారు. లోకేశ్వరి కొంచెంసే పుండి వెళ్ళిపోయింది.

త్యాగతి: హేమ్! ఏమైనా బొమ్మపై పనిచేస్తావా?

హేము: చేస్తాను బావా! కాని ఉగాదినాటి మా గీతనాట్యం ఎల్లాఉందో విమర్శనాపూర్వకంగా నీ అభిప్రాయం చెప్పావు కావేమి?

త్యాగతి: ఈ రెండుమూడు రోజులనుంచీ చెబుతున్నానుగా హేమూ!

హేము: ఆ చెప్పావులెద్దూ! 'బాగుంది! అద్భుతంగా ఉంది! చాలా చక్కగా ఉంది' అనేగా నువ్వు చెప్పింది. ఇలాంటి అభిప్రాయాలు ప్రతి వెంకమ్మా వెంకయ్యా ఇవ్వనే ఇచ్చారు. దీనికన్న మా తోటదు నయం, ఆఖరికి మా కల్పమూర్తి నయం.

త్యాగతి మౌనంతో 'విప్లవస్త్రీ' అనే బొమ్మ రచిస్తున్నాడు. తలెత్తకుండా బొమ్మను విన్యసిస్తూనే 'వాళ్ళిద్దరూ ఏమన్నారేమిటి?'

హేమ: వాళ్ళ అభిప్రాయాలు నీకెందుకు? నీ అభిప్రాయం చెబుతూ!

త్యాగతి: ఒకమ్మాయిగారు తాను నిర్వహించిన మహాకళాకార్యాన్ని అందరూ మెచ్చుకోవాలని ఆవేదన పడి పోతోందట.

హేమ: అందరూ మెచ్చుకొంటే ఎవరికాక్కవాలి, మెచ్చుకోకపోతే ఎవరి కాక్కవాలి?

త్యాగతి: ఇంక ఏంకావాలి?

హేమ: పోదూ అంతా బడాయే! నీ అభిప్రాయం అడుగుతున్నానుగదా అని గర్వం నీకు మరీనీ!

21

త్యాగతి తలెత్తి తీక్ష్ణంగా హేమవైపు చూశాడు. 'హేమూ! నువ్వు నాట్యం నిన్న మొన్నే ప్రారంభించినా, ఎంతో నేర్చుకొన్నదానిలా నాట్యం చేశావు. నాట్యంలో, అభినయంలో ఏమైనా లోట్లు అప్పుడప్పుడూ వచ్చినా, అవి నా కళ్ళలాంటి సూక్ష్మదర్శినీయంత్రం కళ్ళవాళ్ళకి తెలుస్తాయేమో! నీ చక్కదనమూ, నీ సంగీత జ్ఞానమూ, నాటకానికి ఎంతో అందం తీసుకువచ్చాయి!

లోకేశ్వరి వసంతసేనలా, సాక్షి పారిజాతంలా బాగా అభినయించావు. రంగ స్థలమూ, అలంకారాలూ, దీపాల విధానమూ అన్నీ బాగున్నాయి' అని చెప్పారు.

హేమ: నా వా అసలు నాటకం అందం చెప్పవయ్యా అంటే, అన్నీ బాగానే ఉన్నాయి అంటావేగాని...

త్యాగతి: హేమా! పాటలు బాగున్నాయి. చిన్న నాటకమైనా పొందికగా నడిచింది. ఈనాటి నాటకాలా? అవి నాటకాలు కావు. నాటక ప్రదర్శనం అంటే ఎవ్వరికీ శ్రద్ధ లేదు. రంగస్థల సౌందర్యం అవసరంలేదు. దీపాల గొడవ అక్కరలేదు. అలంకారాలు, ఉచిత వేషాలు ఏమీ మన వాళ్ళకెక్కవు. ఇంతకూ మనవాళ్ళ దారిద్ర్యం ముఖ్యకారణం అనుకో.

హేమ: నువ్వు చెప్పిందంతా బాగానే ఉంది బావా! కాని నేను రాసిన నాటక రచనను గూర్చి చెప్పవేం? కవిత్వం ఎల్లా ఉంది. పాటలెల్లా ఉన్నాయి? భావాలెల్లా ఉన్నాయి?

త్యాగతి: పాటలు బాగున్నాయి. చిన్నదైనా గీతానాటిక బాగా నడిచింది: ప్రాచీన భావాలు పోవాలనీ, పోతున్నాయనీ, మాతృభావాలు రావాలనీ, వస్తున్నాయనీ, స్త్రీల బానిసత్వం పోవాలనీ, స్త్రీపురుషుల కలయిక స్వాతం త్ర్యేచ్ఛమీద ఆధారపడిఉండాలని నువ్వు అందంగా, అంటే రసవంతంగా, రచించావు. అది మంచికావ్యాలల్లో ఒకటి. కాని నీ భావాలలో చాలా భావాలు నాకు సరిపోవు!

హేమ: ఏమిటా భావాల కొరత? ఆడది బానిసగా ఉండాలనేనా నీ భావం?

త్యాగతి: ఏమిటమ్మా బానిస, బానిసంటావు ఏమిటా బానిసత్వం?

హేమ: బానిస కాక మా జీవితం ఏమిటి? తల్లిదండ్రుల ఒద్దికలో పెరుగు తుంటాము.

త్యాగతి: కాక స్వేచ్ఛగా పెరగాలనా?

హేమ: మాట కడ్డము రాకు. ఇంతట్లో పెళ్ళంటారు. వారు ఏర్పాటుచేసిన ఓ కుఱ్ఱవెధవనో, ముసలివెధవనో పెళ్ళిచేసుకోవాలి. చెప్పిస్తున్న ఏదో చచ్చుచదువు అంతటితో సమాప్తి. ఇక మొగుడు కుంక అధికారం ఆనాటి నుంచీ! వాడు గుమాస్తా అయితే ఈవిడ గుమాస్తా! వాడు ఉపాధ్యాయు డైతే, ఈవిడ ఉపాధ్యాయిని! వాడు ఎక్కడికన్నా తీసుకువెళ్తే వెళ్ళడం, లేకపోతే పేడలా పడిఉండడం. వాడు చస్తే ఈవిడ వెధవముండ! బోడి గుండూ! ఎవరికీ ఎదురు పోకూడదు! పొద్దున్నే ఎవరి మొగమూ చూడ కూడదు! తెల్లబట్టలు! నగలులేని మోడు! వంటముండ, దాసీముండ, బోడిముండ.

త్యాగతి: అంత కోప మేమిటి?

హేమ : ఆడది వీధిముఖం చూడకూడదు. వీధిలోకి వస్తే ఆడది విచ్చలవిడిగా తిరిగేదీ ! సినిమాకు వెళ్ళే ఆడపయితే బరిమీద పడిందంటారు. ఒక్కత్తె రైళ్ళలో ప్రయాణంచేయకూడదు ! ఒకవేళ వెళ్ళినా, ఆడవాళ్ళ పెట్టెల్లో ప్రయాణం చేయాలి. అన్ని సౌకర్యాలూ మగవాళ్ళకా? మొదటి తరగతులూ, సభలకు వెళ్ళడం, వాహ్యాళులకు వెళ్ళడం, ఆటల పోటీ పందేలలో పాల్గొనడమూ! మొగవాడే రాక్షసుడై ఉంటే ఆడకట్టా?

త్యాగతి : ఏమిచెయ్యమంటావ్ ?

హేమ: నేనేమి చెయ్యాలో మీరు చెప్పరు! మీరు ఆడవాళ్ళ గొడవలే అక్కర్లేదు. వెర్రాళ్ళయితేనే కావాలేం!

త్యాగతి: మేము ఎంత జాగ్రత్తగా ఆలోచించి చెప్పినా పురుషులుగానే ఆలోచించి చెప్తాము కాదా!

హేమ: ఓహో! ఏం గర్వమూ? ఏమి అహంభావమూ? అయితే, మీరు హరిజనులు కారు, హరిజనోద్యమం మీద మీ అభిప్రాయం ఎందుకిస్తారు? ఎందుకయ్యా ఈ డాబులు మాట్లాడుతావు?

త్యాగతి: హేమా! నీకు కోపం వస్తే చెప్పలేను. శూద్రవాళ్ళ చదువుకోనే రోజుల్లో, వాళ్ళకు వాళ్ళ ఇష్టంవచ్చిన స్వేచ్ఛ ఉందనా? వివాహ విషయంలో వాడిమాట సాగుతుందనా! వాడి ఉద్యోగం విషయమైకూడా వాడికి స్వేచ్ఛ ఉందనా?

హేమ: లేదయ్యా! అట్లాగే ఒప్పుకుందాము. కాని వాడికి మొదటీనుండీ ఉండే స్వేచ్ఛ ఆడవాళ్ళకి ఇవ్వవద్దంటావా?

త్యాగతి: హేమా! నీ వాదాలన్నీ చక్కగానే ఉన్నాయి. ప్రాపంచికంగా ఆలోచిస్తే, నా స్వాతంత్ర్యం నువ్వు తీసుకోవాలంటే నేను నీకన్న బలహీనుణ్ణవాలి కదా! ప్రకృతి విషయం ఆలోచిద్దాం, ప్రస్తుతం ఆడవాళ్లు బలహీనలు. అన్నిదేశాల్లో ఉండే పురుషులు ధర్మమో, న్యాయమో, మంచో, చెడ్డో ఆలోచించి స్త్రీలకు వారు కోరినవన్నీ ఇవ్వాలి. స్త్రీలు పురుషులు ఇష్టపడకపోతే ఒక్క స్వేచ్ఛ తీసుకోలేరు. స్త్రీలకు దేహబలం తక్కువ, ఆవేశబలం ఎక్కువ. ఏ విషయంలోనైనా స్త్రీలు పురుషులకు లోకువ. వంట చేయడంలోనూ గొప్ప వంటవారు పురుషులే! సంగీతంలో ఆడవారి గొంతుకలు బాగుండవచ్చు కాని, పాండిత్యం, గంభీరతా మొగవాళ్ళదే. శాస్త్రజ్ఞానంలో ఎవ్వరో ఒక్క మదాం క్యూరీ తప్ప పుట్టింది. కవిత్వంలో మొల్లలూ, సాఫోలూ, పెరల్ బక్కులు, తిక్కన్న, తియాక్రిటిస్ ఆస్టన్ సింక్లెయర్ల ముందు దివ్విటీ ముందు దీపాలు. రాజ్యాలు పాలించిన చక్రవర్తినులలో ఒక్క రుద్రాంబ తప్పితే, తక్కినవాళ్ళ చరిత్ర జుగుప్సాకరము: అలాంటప్పుడు స్త్రీలు కోరే స్వేచ్ఛ ఎందులో? ఇష్టం వచ్చిన పురుషునితో అవినీతిగా సంచరించడంలోనా? డబ్బు తగులబెట్టి, మూడు కాయలూ, ఆరు పళ్ళుగా జీవితం పాడుచేసుకోవాలనా? ఏమిటి ఆడవాళ్ళకు కావలసింది?

హేమ: అల్లా మాట్లాడాకే. గోముఖవ్యాఘ్రం బయలు పడింది. రంగు పూసుకుంటేమాత్రం చిరుతపులి చుక్కలు పోతాయా? వ్రతం చేసే పెద్ద పులి మాంసభక్షణ మానుతుందా? ఏమి చూచావు నువ్వు రష్యాలో? దేశాలన్నీ తిరిగి ఏమిటి నువ్వు కనిపెట్టింది?

త్యాగతి: రష్యాలో నేనుచూచింది? స్త్రీలకు సమాన ఓటు ఉంది. స్త్రీలకు ఉద్యోగా లన్నిటిలో సమానాధికారం ఉంది. బిడ్డలను పెంచే దాదిభవనాలున్నాయి ప్రభుత్వోద్యోగాలలో, ఆడవాళ్ళెంతమందో ఉన్నారు. అన్నివృత్తులలోనూ ఉన్నారు. వివాహం స్త్రీ రద్దుచేసుకోవచ్చు. పురుషుడు రద్దుచేసుకోవచ్చు. వివాహం రద్దువిషయంలో ఎవరితప్పైతే, వారి మీద పిల్లల పెంపకం బాధ్యత ఎక్కువ పడుతుంది.

హేమ: ఆ రకంగా ప్రతిదేశంలోనూ ఉంటే ఏం తప్పు వచ్చింది!

త్యాగతి: ఈ విషయంలో రెండు దృశ్యాలనుగూర్చి నీకు వర్ణించి చెబుతాను. తర్వాత నీ అభిప్రాయం చెప్పు.

22

హేమ బావగారికి దగ్గిరగా జరిగి, అతను విన్యసిస్తున్న బొమ్మను పరిశీలనగా చూస్తూ 'ఎప్పుడూ ఆడవాళ్ళ బొమ్మలే నువ్వు వేసేది?' అన్నది. 'తమ కామవాంఛ తెలుపుకోడానికీ, తమ స్త్రీ వాంఛ తీర్చుకోడానికీ, వ్యంగ్యంగా స్త్రీలమీద కవిత్వం, స్త్రీలను ద్రోహులుగా రచించడం, స్త్రీలను చిత్రించడం, స్త్రీలను గూర్చి కథలు రాయడం, సినీమాతారల బొమ్మలు గదినిండా ఉంచుకోవడం, స్త్రీలకు, చిలకలకొలికి, లలిత, సుందరి, నతనాభి, ఆకాశమధ్య చకోరస్తని, చపలాక్షి, కురంగాక్షి, రంభోరు, ఘనజఘన, కుందరదన, హంసయాన, బింబాధరి, పల్లవపాణి, ఈ రకం పేర్లుపెట్టి దేహం అంతా కబళింపు చూపులతో చూస్తూ, గ్రంథా లన్నిటినీ నింపడం! ఈరకం జావకడి పనులు చేస్తున్నారు. కవులూ, శిల్పులూ వగైరా వారంతానూ' అని హేళనగా నవ్వింది.

త్యాగతి: హేమూ, నీభావాలేమిటో స్పష్టంగా చెప్పు!

హేమ: నాభావాలా? నావి రష్యాభావాలు! నాకు ఈ పూంజీదారుల సంస్కృతీ, విజ్ఞానమూ ఇంతటితో అంతరించి, ఇక్కడనుంచైనా నిజమైన సర్వ ప్రజారాజ్యం రావాలి! సర్వ ప్రజాసంస్కృతీ కావాలి అని గాఢ వాంఛ బయలుదేరింది.

త్యాగతి: కోటీశ్వరలు తమ ఇళ్ళనిండా కళావస్తువులు పరచుకోడం, తమ కోసం కవిత్వం రాయించుకోడం, తమ దానధర్మాలు మెప్పించుకోడం, శాసనాలు చెక్కించుకోడం, డబ్బిచ్చి కృతులు పుచ్చుకోడం, సుబ్బిశెట్టులు షష్టిపూర్తి ఉత్సవాలు చేసుకోడం, రఘురామచౌదరి కూతురి పెళ్ళికి లక్షరూపాయిలు ఖర్చుచేసి ఏభైవేలు కట్నమూ, ఏభై యకరాలు పెళ్ళికూతురికీ, పసుపుకట్నం, లాంఛనాలకు వెండి, బంగారు వస్తువులకు

ముప్పై వే లియ్యడం! పెళ్ళి ఉత్సవాలకు శాంతాఆప్టే, విశ్వనాథభాగవతార్, సైగల్ కచ్చేరీలు, బాలసరస్వతి డాన్సు పెట్టించడం, అందుకు తన తోటివాళ్ళను, పెద్ద ఉద్యోగస్థులను పిలవడం, భోజనాదికాలకు నలభైవేలు ఖర్చుచేయడం, ప్రతిపూటా ఆరు పిండివంటలూ, ఎనిమిది కూరలూ, పది పచ్చళ్ళూ, సాంబారూ, మజ్జిగ పులుసూ, మైసూరు రసమూ చేయించడం, చాతుమాంసాల వియ్యమూ, రాజనాలూ, శ్రేష్ఠభోగాలుమాత్రమే ఉపయోగించడం, వచ్చిన అతిథులు తినలేక అజీర్తులతో ఆవేదనపడడం, వీళ్ళందరికీ ప్రత్యేకం ఒక ఎం. బి. బి. ఎస్‌నూ, ఒక వైద్యశాలనూ పెళ్ళిశాలలో ఏర్పాటు చేయడం, ఊరంతా కొంపి ఆవడం దేశదేశాల లక్షాధికార్లు, రాజకీయ నాయకులు, సంఘ నాయకులు, మహాకవులూ పిలవబడడం, కవి పండిత సన్మానం జరగడం, ఒక్కొక్కరికి మాటపదార్లు వజ్రాలు ఇవ్వడం, మైసూరు బేండూ, వెంకటరంగమాణిక్యంపిల్ల సన్నాయిమేళమూ రావడం, మొదలైన ఈ పూంజీదారుల అసత్య, హింసాత్మక దౌర్జన్యపూరిత, గంధరగోళాలు పనికిరావంటావు నువ్వు, అంతేనా ?

హేము : ఎంత లెక్చరిచ్చావోయ్ బావా! ఎంత విచిత్రంగా చిత్రించావోయ్ బావా ?

త్యాగతి : ఓ మరదలా ! ఇంక నీ అభిప్రాయం సాగనీ, నేను నీ భావాలన్నీ సరిగ్గా వ్యాఖ్యానం చేశానా ?

హేము : నీ వ్యాఖ్యానం అంతా నాకు నచ్చలేదులే !

త్యాగతి : నీ అభిప్రాయం సాగనీ !

హేము : జాతీయవాదులమని బయలుదేరి ఈ బిర్లాలు, ఈ అంబాలాల్ సరాభాయిలు, ఈ బజాజులు ఓ గుడికట్టీ, ఓ పాఠశాల తెరిచీ, హరిజన నిధికి రెండు లక్షలు ఇచ్చీ, వీరిని అంతే బీదలరక్తం పీల్చే వ్యాపారులను మనం నాశనం చేయాలి.

త్యాగతి : నిజం హేమా! పాశ్చాత్య సామ్యవాదదృష్టి ప్రకారం నువ్వన్న మాటలు నిజం ?

హేము : ప్రాచ్యభావనప్రకారం నిజం కాదా ?

త్యాగతి : కాదు

హేము : ఏమిటో ప్రాచ్యభావం ? అప్రాచ్యభావం ?

త్యాగతి : మహాత్మా గాంధీగారి అభిప్రాయాలూ రామకృష్ణ పరమహంసగారి అభిప్రాయాలు తెలుసుకోలేదా ?

హేము : తొంభై ఏళ్ళ గుడ్డిముసలమ్మ భావాలు నూటముప్పై ఏళ్ళ తొక్కుగారి భావాలు నా కక్కర్లేదు.

త్యాగతి : కారల్‌మార్క్సు ఇప్పటిదాకా బ్రతికి ఉంటే పదహారేళ్ళ బాలా కుమారుడా ? లెనిన్ ఇప్పటిదాకా బ్రతికి ఉంటే పన్నెండేళ్ళ పాలూరే బాలకుడా ?

హేము : వాళ్ళవి నిత్యసత్యాలు !

త్యాగతి: జీవితనం తేమంజా చేయడమా? వారి నిత్యసత్య భావం?

హేము: కాదు! అందరికీ పనీ, అందరికీ తిండీ, అందరికీ బట్టా, అందరికీ ఇళ్ళూ! ఒకరికి హెచ్చూ ఒకరికి తగ్గూ ఉండకూడదు! ప్రపంచంలో ధనం ప్రపంచంలో మనుష్య లందరిదీ!

త్యాగతి: జంతువులది కాదా? జంతువుల్ని తినాలి! జంతువుల్ని సరదాకు నాశనం చేయాలి! మనుష్యుడు మానసికంగా ఎక్కువ బలవంతుడు; అందుకని జంతువులు క్రిమికీటకాదులు వారి చెప్పుచేతల్లో ఉండాలి! మనుష్యులలో ఎక్కువ బలవంతుల జట్టు తయ్యారైతే, తక్కినవాళ్ళు వాళ్ళ చెప్పుచేతలలో ఉండాలి? అక్కడ ధర్మం వేరె! అది తాత్కాలిక ధర్మమా! అది సరియైన సామ్యవాదమా! అవసరమైతే, ఎవరు సామ్యవాదానికి భయంకర శత్రువులో వాడితో సంధి చేసుకోవాలి, ఆ పూంజీ ఫాసిస్టువాడు తనలాంటి ఇతర సామ్యవాద విరోధుల నందరినీ నాశనం చేసి, తన అప్రతిహమాన అవిచ్ఛిన్న పూంజీతత్వం క్రింద తక్కిన సామ్రాజ్య పూంజీదారులను బానిసలను చెయ్యాలి! అది సామ్యవాద రాజనీతా! ప్రకృతి శాస్త్రసత్యానికీ మానవ మనస్తత్వ సత్యం అతీతమా! అధ్యాత్మం ఈ ధర్మాన్ని నడపలేదా? ఒక సత్యమూ ఇంకో సత్యమూ సామ్యవాద సత్యకోటిలో దెబ్బలాడుకోవచ్చా! అవి తాత్కాలిక సామ్యవాద ధర్మాలా?

హేము: ఇదంతా సామ్యవాద నిరసనా?

త్యాగతి: సామ్యవాద మేమిటి? దేన్ని నిరసించలేను? సామ్రాజ్య తత్వం ధనేశ తత్వంమీద ఆధారపడి ఉండి, ధనేశ రాజ్యంలో కొన్ని రాజ్యాలు బానిస రాజ్యాలను స్థాపించినవి. ధనేశుల ధనం తిని, వారి భోగంలో పాలు పంచుకొని, వారి తృప్తికి సామ్రాజ్యవాని అగు కవి గాయకాదులూ, వేదాంతులూ, వేదాంతమూ కళాదిసంస్కృతీ ఉద్భవింపచేస్తారు. 'నిషీ' అనే వేదాంతి బంగారపు జుట్టు నీలికళ్ళు తెల్లటి 'బ్లాండుజాతిదే! మానసిక ఆధ్యాత్మిక భౌతిక శక్తులన్నీ వారివేనని వాదించాడు. అల్లాగా హెర్బర్టు స్పెన్సరు డార్వినూ శక్తిగల ప్రాణే బ్రతుకుతుందనే ప్రామాణ్య వచనం ఉద్భవింపచేశారు. కిప్లింగ్ కవి 'పడమట పడమటే, తూరుపు తూరుపే! ఈ రెండూ ఎప్పుడూ కలవవు' అని కవిత్వం వ్రాశాడు. ఈ ధనేశ వేదాంతము తెల్లజాతి సామ్రాజ్యవేదాంత మయింది. మన భారత దేశంలో ధనేశ వేదాంత మంతలేకపోయినా కొద్దిగా ఉంది!

హేము: అమ్మయ్యా కొంతైనా ఒప్పుకొన్నాడు

త్యాగతి: ఉండు తొందరపడకు! ఆ ధనేశ వేదాంతము 'పూర్వకర్మ సముపార్జితం విత్తం భోగం' అన్న పెట్టవేదాంతాన్ని పుట్టించింది. యజ్ఞయాగాది కర్మలలో రాజసూయం, అశ్వమేధం ప్రోత్సహింపజేసింది. అన్నం కోసం దేవతలను ప్రార్థించాలనీ, ఆ దేవతలకోసం యజ్ఞమనిన్నీ' అన్న భావంమాత్రం ధనేశభావం కాదుసుమా!

హేము: బాగుంది బావా! కాసి! కాసి! మా బావ నా ఉద్రేకంవాడే! అని నేను తీర్థమిత్రునితో అన్నాను. కాదని వాదించాడు. ఆతనివెఱ్ఱి అత నిది! నువ్వు పూంజీభావం కలవాడవట. నీ వేదాంతం పూంజీవేదాంతం అట! ఆతను—

త్యాగతి: రాయిస్టు! ఆ కథంతా నాకు తెలుసునులే! రాయిస్టుల సంస్కృతీ, వాదనా, వేదాంతవాదనా నాకు పూర్తిగా తెలుసు!

హేము: అదిగో! నీకూ కల్పమూర్తికీ తీర్థమిత్రుడంటే, అంత ఉడుకుపోతు తనమేమి? అంత కోపమేమి?

త్యాగతి: నాకు ఆ రెండూ లేవు! ఆతని భావాలన్నీ సంపూర్ణంగా నిరసిస్తా అంతే! విను! ఏ రష్యాలోనో ఒక ఇంగ్లీషువాణ్ణిగాని ఒక అమెరికావాణ్ణి గాని అన్యాయంచేస్తే, ప్రాణద్రోహంగాని, రాజద్రోహంగాని చేస్తే వాళ్ళని గురించి ఇంగ్లండూ అమెరికాలలో ధనేశులూ, వేదాంతులూ ధనేశుల కవులూ నానా అల్లరిచేసి వారి రాయబారుల ద్వారా 'జాగ్రత్త' అనే విషయం ఆరష్యా వ్వారా రాజ్యాలకు తెలియజేస్తారు! ఆవతల తామే ఓడయ్యర్ దోమలను నలిపినట్లు వేలకొలది బిడ్డలనూ స్త్రీలనూ పురుషుల్నీ వృద్ధుల్నీ కాల్చికాల్చి, చంపిచంపి, జలియన్‌వాలాబాగ్‌లో గుండ్లు అయిపోవడంవల్ల ఊరుకుంటే, మాట్లాడరు. జావాలో బర్మాలో ఆఫ్రికాలో అమెరికాలో, నీగ్రో మొద లయిన ప్రజల్ని గొంగళి పురుగులకన్న నీచంగా చూస్తారు. ఇది ధనేశ సామ్రాజ్యతత్వ వేదాంతము.

హేము: చాలోయి బావా! నిన్ను ఆవేశంగా ఆడపిల్లనైతే ఒక ముద్దు పెట్టుకొని ఉందును.

త్యాగతి: నీపుణ్యమా అని అలాటి పొరపాటు పనులుమాత్రం చేయక.

23

మరదలు హేము ఆమాట అనగానే త్యాగతి ఏవో ప్రతివచనం అన్నా, ఆతని జీవితం మూల మూలలా కదిలిపోయింది. తన గురుదేవుడు తన కీ అగ్ని పరీక్ష యెందుకు పెట్టినాడు? తాను గృహస్థాశ్రమమునే స్వీకరించవలసి ఉంటే, తన గురుదేవుడే ఇంతికన్న ఒక పల్లెటూరి కుటుంబపు అమ్మాయిని తనకు నియ మిస్తే, తాను పెళ్ళాడి ఉండేవాడే! హేము ఒక పెద్ద సంధ! ఈమె తన వలనగానీ, హేమవలన తానుగానీ ఆనందం పొందగలగడం సంభవమా? ఎలాగు ఆ క్లిష్టసమస్య విడిపోయేది? కాని తాను హేమను ప్రేమిస్తున్నాడే. హేమూ శకుంతలా ఒకటే మహాభావంయొక్క స్త్రీ అవతారాలన్న విషయం తనకు మెరుములా తోచినప్పుడు తాను పొంగి, పులకించి, సర్వభువనవ్యాప్తి నందినట్లు, దివ్యత్వ మందినట్లు, ఆనందపరిపూర్తి దర్శించినట్లు తనకు అనుభూతి కలిగిందే!

హేము: బావా! ఓ బావా! కానియ్యవయ్యా, నీ ఉపన్యాసం! మనవాళ్ళ వేదాంతానికీ, మన భారతీయ జీవితానికీ ఏమీ సంబంధం లేదు. వేదకాల

వేదాంతం పూజారివృత్తం వాళ్ళయిన బ్రాహ్మణులది. అందుకనే వేదాలలో ధర్మశాస్త్రాలలో కూడా బ్రహ్మ ముఖంలోంచి, తాము పెద్దన్నయ్యలై పుట్టారనీ చెప్పారు.

త్యాగతి: ఆ తర్వాతనో చెప్పి!

హేము: పెద్దగా అన్నావు! నువ్వూ నేనూ కలిసి ఓ నాటకం ఆడాలి. సరే విను! అక్కడినుంచి ఆ బ్రాహ్మణరాజ్యం ఉపనిషత్తు మెట్టవేదాంతానికి దిగితే, శ్రీకృష్ణుడు వచ్చి, రాజుల వేదాంతం భగవద్గీతలలో చెప్పాడు. అది బలంచేసారు తర్వాత వచ్చిన బుద్ధుడు. ఆ తర్వాత గాంధీవచ్చి కోమటి వేదాంతం ఇచ్చాడు. ఇప్పుడు సర్వసమానత్వమైన శూద్రరాజ్యం వచ్చింది.

త్యాగతి: దాని కెవరు వేదాంతకర్తవు?

హేము: ఎం. ఎన్. రాయి!

త్యాగతి: అతడా! అతడు పూర్వాశ్రమంలో బ్రాహ్మణుడు! అతని నిజమైన పేరు నరేంద్ర భట్టాచార్యుడు. బెంగాలు పంచకులీనోపాధ్యాయులలో భట్టోపాధ్యాయుల వంశంవాడు. ఈ ఆశ్రమంలో పేరుమారి శూద్రపేరైన మణీంద్రనాథరాయి అయింది.

హేము: నీ వెటకారాలు మానెయ్యి! అతడు స్వచ్ఛమైన శూద్రుడని తీర్థ మిత్రు డన్నాడు. తీర్థ్ చాలా చదువుకొన్నాడు. మేము రాయి మానస పుత్రీపుత్రకులం కాము. మేముమాత్రం వాట్టి గాంధీ బానిసలు.

త్యాగతి: అయితే మీ వేదాంతం ఏమిటి? మీ దేవతోయులు?

హేము: మా పార్టీ, మా స్వంత పార్టీ! ముందుముందు మా పక్షానికి ఎక్కువ బలం వస్తుంది. మా పక్షంపేరు 'స్వచ్ఛస్వేచ్ఛాపక్షం.' మాది స్వచ్ఛ స్వేచ్ఛావాదం! మాకు జాతులు లేవు, మతాలు లేవు, దేవుళ్లు లేరు! నీతి అనేది మానవుని ఇష్టంమీద ఆధారపడి ఉంది. సంఘానికి వ్యక్తిధర్మం నిర్ణయించే అధికారం లేదు. సాంఘిక ధర్మంమాత్రం నిర్ణయించే అధికారం ఉంది.

త్యాగతి: అదే అనుకున్నాను. నీ వేదన అంతా అర్థమయింది నా కిప్పుడు. నీ నాటకమూ అర్థమయింది. నీకూ స్వేచ్ఛాప్రణయవాదం నచ్చింది; వాద నకు ప్రియనాయకుడు ఒక్క తీర్థమిత్రుడే అనుకున్నా!

హేము: కాదు బావా! నువ్వు ముసలమ్మలా వాదించక! నిజమైన భావం— విను మరీ, ఆ బొమ్మమాని! మా నిజమైన భావం ఏమిటంటే, ఈ ప్రగతి స్థితిలో వివాహం అడ్డువస్తుందని.

త్యాగతి: ఇంకా!

హేము: ఇంకా లేదు గింకాలేదు! అన్ని పనులు మహోత్తమంగా చేయగల వారు సంఘం మీద, ఆస్తి మీద, రాజ్యం మీద, ప్రపంచం మీద, అనేగా ఆలోచన! నేను నావిషయం బాగా నిశ్చయించుకోలేదు. నాకు వివాహం ఆడాలని లేదు. అమ్మా నాన్నా బాధపడతారని ఊరుకున్నా! నాకు వివాహమూ కామవాంఛా భరించలేనివి కాలేదు, అయితే, ఏమిచేయాలని

ఓ పెద్ద సమస్య ఉంది. రెండు పూర్వ నాయకులు కామవాంఛ కలిగింది. అది చంపుకున్నారు.

హేమ త్యాగతి భుజంమీద చేయి వేసింది 'బావా!' అంది. త్యాగతి 'హేమా! ఆ మాటలు చెబుతూ నా భుజంమీద చేయి వేయకు!' అని అంటూ చిరునవ్వు నవ్వాడు.

త్యాగతి ఆముక్క అన్నాడు. ఆ నిద్రలోని భావాలు వినా విపరీత్వం పొందినాయి. ఇంతలో ఏదో ఉన్మాదం పెక్కుమాటలా ఆరెళ్లోని తపసు, కాంక్ష, ప్రేమ, పూజ కలిసి మహా శక్తి లాగా ఆకారం అంటాయి. ఆ ముక్క హేమ ఆనందంలో అర్థం చేసుకొని కాని ఆ మాటను నవ్వు ఆలోచింప ని సేనా హేమ?

హేమ: బావా! ఏమిటీ ఆలోచన?

త్యాగతి: హేమా, మనకు తెలిసో, తెలియకుండానో, మాట లంటాము మాటలు మాటలతో పోవు. జీవితంలోంచి వచ్చిన మాటలు జీవితంతో గాఢసంబంధం కలిగి ఉంటాయి. నువ్వు అనుకున్నావు 'నువ్వు అడిగినట్టైతే నిన్ను ముద్దుపెట్టుకు ఉందును' అన్నావు. ఆ మాటలు నువ్వు ఎంత ఆనా లోచితంగానో అన్నావు. అలాంటి మాటలు ఆనందంలో నీ వెనక ఉన్న ఇరవైఏళ్ళ జీవితమూ ఉంది. నీ తల్లిదండ్రులు నిన్ను అల్లారుముద్దుగా పెంచారు. వాళ్ళు ఒక వ్యక్తిని ఉంచడంచేత నీ ఇష్టమే నీ ఇంట్లో రాజ్యం అయింది. నీ మాట శాసనం అయింది. నీ భావాలు అనేక ప్రళయాలకు, గాలివానలకు లోనవుతున్నాయి. కాని ఈ గాలివాన ల్లోంచి నిదానం. ఉత్తమమార్గ పరిశోధనా రావాలని నువ్వు ప్రయత్నిస్తే నాకు సంతోషమే! నువ్వు 'బోల్షివిజము' అని ఏ మాటంటావు, 'గాంధీ మహాత్ముని దారి' అని ఓ మాటంటావు నీలో ఈ రెండూ లేవు. మహాత్ముని దారంటే, బోల్షివిజానికీ, ఆధ్యాత్మిక తత్వం సంగరిస్తే వచ్చిన మహో త్కృష్టభావం' కాని అది నీలో ఎక్కడ ఉంది? నీలో వట్టి నాశనతత్వం ప్రస్తుతం విజృంభించి ఉంది. మీబోటివాళ్లే కొందరు ఎక్కువ ధనవంతులై ఫ్రాంసులో ఇది ప్రారంభించారు. ఈ తత్వం అమెరికా కోటీశ్వరులది. 'మేం గొప్పవాళ్ళం. మేం దేవతలం' అనే భావమే వరసా వాళ్ళలేని స్త్రీపురుషుల కలయికలుగా మారింది. 'అదే మీ మతానికి పరమావధి. కాబట్టి, 'మనుష్యులలో కొందరు మాత్రం గొప్పవారు, తక్కినవారు నీచులు' అన్న తత్వం ఈ మతం అంతా నిండి నిబిడీకృతం అయి ఉంది. మీ మతం హిందూదేశం అంతా అల్లుకుని చదువుకున్న వాళ్ళల్లో పాకింది. తెలుగువాళ్ళల్లో కొందరు నరరూప లున్నారు. అందులో మీ తీర్థమిత్రు డొకడు. అతనంత భయంకర రాక్షసుడు ఇంకోడు లేడు—'

హేమ కళ్లెఱ్ఱచేసి, మొగం కందిపోగా, వణుకుతూ శక్తిలా లేచింది. 'ఛీ నోర్ముయ్! నీకు ఈ వాగుడంతా వాగమని ఎవరధికారం ఇచ్చారు? నీ జీవితం అంత ఛండాలపు జీవితం కాదు, మా తీర్థమిత్రునిది! నీ కన్న ఎన్నో

ఏళ్ళ చిన్నదాన్నయినా ఇన్ని కబుర్లు చెప్పమని నువ్వు చేసిన పోంగకుర్రు నాకు అర్థం కాలేదనుకున్నావా! ఇంక నీ మొగం చూడకూడదు!' అని త్వరత్వరగా పోయి కారులో కూర్చుంది. 'పోనీయండి తీర్థమిత్రుని ఇంటికి!' అన్నది, డ్రైవరు తిన్నగా కారును తీర్థమిత్రుని ఇంటికి పోనిచ్చాడు.

24

తీర్థమిత్రుని ఇల్లు ట్రిప్లికేనులో ఉంది. ఆతడు నల్లతంబి వీధిలో ఉన్న ఒక మేడ పైభాగం తాతా అద్దెకు పుచ్చుకుని ఉన్నాడు. బి. యే. పట్టము పుచ్చుకుని తర్వాత జి. డి. యే పరీక్షలోకూడా నెగ్గి, చెన్నపట్నంలో ఈ కంపెనీ, ఆకంపెనీలలో పనిచేసి, ఇప్పటికి మూడేళ్ళనుంచి జీవన్‌లాల్ దయారాం కంపెనీలో ముఖ్య అక్కౌంటెంటుగా చేరాడు. అతనికి రెండు వందల ఏభైరూపాయలజీతం ఇస్తున్నారు.

భార్యపేరు కనకమ్మ ఈతడామె పేరు బాగా లేదని 'కనకలత' అని పేరుపెట్టి 'లతా' అని పిలుస్తాడు. వారిరువురకు ముగ్గురు పిల్లలు కలిగినారు. ఇరువురు కొమరితలు, ఒక కుమారుడు. తీర్థమిత్రుడు పొట్టివాడు. అయిదడుగుల నాలుగంగుళా లుంటాడు.

కనకలత పోతపోసిన బంగారు విగ్రహం. ఒత్తైన ఉంగరాలు తిరిగిన జుట్టు. పిరుదులవరకూ వేళ్ళాడే జడ! చారెడేసి కళ్లు. కనుముక్కుతీరు అవయవాలు క్రమంగా అందంగా ఉంటుంది. బంగారు శిలాకలాంటి కాయశరీరం మనిషి. అందులో ఏ హేమసుందరికో, ఏ కాంచనమాలకో అలాంటివారి అంత అరు తగ్గుగాని, చక్కని చుక్క అయిన వనిత. తీయటి గొంతుక, చిన్న తనంలో సంగీతం చెప్పించారు. ఆమె ఆకృతులే ఆపాటలే ఎప్పుడూ పాడు కుంటూ ఉంటుంది. ఇరవైనాలుగేళ్ళ ప్రౌఢాంగన అయినా ఎప్పుడూ పద్దెనిమిదేళ్ళ పడుచుప్రాయపు బాలికలా కనబడుతుంది.

ఎక్కువగా మాట్లాడదు. కాని ట్రిప్లికేనులోని ఎన్నో తెలుగు గృహలక్ష్ములతో తల్లో నాలికలా మెలుగుతూ ఉంటుంది.

కనకలత అనేక రకాలైన చేతికుట్లు కుడుతుంది. అనేక రకాలైన నూలు అల్లికలు ఉలుదారం అల్లికలు అల్లుతుంది. ఆ చుట్టుపక్కల వారైన అరవ బాలికలూ తెలుగు బాలికలూ ఆవిడ దగ్గరకు కుట్టుపని నేర్చుకోడానికి వస్తూ ఉంటారు. వీరి దగ్గిరా, వారిదగ్గిరా అనేక విధాలైన పిండివంటలు నేర్చుకుంది. ఇవన్నీ తెలియనివారికి నేర్పుతూ ఉంటుంది. చేతికుట్టుపని యంత్రం సంపాదించి, తన రవికలు, బాడీలు, తన బిడ్డల చొక్కాలు, కోట్లు, లాగులు, తన భర్త షర్టులు, బనీనులు అన్నీ అందంగా కుడుతుంది.

ముగ్గురు బిడ్డలూ బంగారు బొమ్మలు, పాలతో కడిగిన ముత్యాలులా ఉంటారు. మొదటి కాన్పు ఆడపిల్ల. రెండు మూడు కాన్పులు మగపిల్లలు. ఆ పిల్లల అందానికి ఎంతమందో వాళ్ళను ఎత్తుకొని వదలరు. పెద్దమ్మాయికి

(౪౬)

తొమ్మిదేళ్ళు. పెద్ద కుఱ్ఱవాడికి ఆరేళ్లు, రెండవవాడికి మూడో ఏడు. ఈ మధ్యనే కనకలతకు నెల తప్పింది.

తీర్థమిత్రుడు పెండ్లయినప్పుడు భార్య కాపురానికి వచ్చిన మొదటి రోజుల్లో ఆమె అందానికి తన ప్రాణమే అర్పించినట్లయిపోయినాడు. ఆనాటి నగసమ్మోహ భర్త రూపెత్తి వచ్చిన మన్మథుడే! ఆరోజుల్లో భార్యాభర్తలిద్దరూ కలిసి నుంచుంటే చుట్టాలందరికీ ఎంతో ఆనందంగా ఉండేది.

తన భార్య పొంకాల శరీరాన్ని ఆమె గాఢ నిద్రలో ఉండగా నెమ్మదిగా దిగంబరిని చేసి చూసే అతి పశుత్వగాఢకాంక్షతో ఆమెను తినేసేవాడు. భర్త యొక్క అతి ప్రదర్శనాన్ని చూచి కనకలత సిగ్గుపడేది. లోపల ఆనందం ఆమె ... పడితా, అతని అతిపురుషత్వ విదిత్వ కర్మాగుల కామె అలా తన్నప్పగించుకోని ఊరుకోనేది.

తీర్థమిత్రుని అతిపురుషత్వ దాహానికి పుత్తడిబొమ్మయిన భార్య చాలలేదు. భార్యతో పొందు రెండు మూడు సంవత్సరాలు అతన్ని ఇతర ప్రపంచాన్ని కన్నెత్తి చూడనీయలేదు. అప్పటికే భార్య తన పూర్తి సొత్తయింది. అతని పురుషత్వం ఎప్పుడామెను కోరితే ఆకాలం ఉదయమయ్యేది, మధ్యాహ్నం అయ్యేది, సాయంకాలం అయ్యేది. ఏకాలమైనా ఆమే మాట్లాడక ఏదో పని మీద వెళ్ళినట్లు వారి పడకగదిలోనికి పోవలసిందే! ఒక్కొక్కసారి అతని అతిపురుషత్వం ఆమెను దినానికి ఎనిమిది తొమ్మిదిసార్లు వాంఛించేది, ఆమె కిక్కురుమనక కామపు సామానులా తన్నప్పగించుకునేది.

అతని కామ దావాగ్నికి భార్య పాతదయిపోయినది. ఆమెకు ప్రథమ సంతానము కలిగినది కూడా! ఇంక పనిమనుషులు వైద్యాలయంలో దాదులు, యూరేషియన్ భామలు, మింటుస్ట్రీటులోని అప్సరసలు, సముద్రపు ఒడ్డు మత్స్యగంధులు, ఒకరననేమిటి ఎందరో వృద్ధలై చిన్న పాదరింద్లయి కంకటమహోజులై, చిట్టి అడవుత్తై మహారణ్యాలై ఆహుతి ఐనారు.

ఆ సమయంలో ఒక స్నేహితునివల్ల ఈతనికి అప్పుడు ఇంటరు పరీక్షకు చదివే హేమసుందరికి పరిచయం కలిగింది.

ఆ పరిచయం జరిగిన క్షణంలో జానకిరామమూర్తి తీర్థమిత్రుని ఎదుర్రొమ్ముపై 'స్త్రీ' అనే దివ్యకామామృత కలశం ఎదురుగా ప్రత్యక్షం అయి మెత్తని చిగురు జొంపముల ముష్టితో ధామ్మని గుద్దినట్లయినది.

ఈ కలశం వాంఛించిన అసుర నాయకులలో మహానాయకుడయ్యాడతడు. అప్పటి పదహారేళ్ళ బాలకుమార్తె అయిన హేమ అప్పుడే పాల సముద్రపు అమృతపు జిడ్డులలోనుంచి ఉద్భవించిన లక్ష్మీబాలలా ఉంది. ఈ బాలకు తానే విష్ణువో లేక రావణాసురుడో కావాలనుకున్నాడు జానకిరామమూర్తి.

శ్రీ

ఈ బాలకే తన రసికత్వ మహారసాల ముఖ్య శాఖాగ్ర సుందరమైన జహాంగీరు పండు కావాలనుకున్నాడు.

తన దనికి కళాపాండిత్యాన్ని, ఈ రాణి సౌందర్యము సవాలుచేస్తున్న దని అతడు భావించాడు. అంత అందగత్తెఅని తాను గర్వంపడే తనభార్య ఈ లేతపసుపు మొగ్గ ఎదుట ఛాంపేనుద్రాక్షామృతముముందు, తాటికల్లయిపోయిన దని భావించుకున్నాడు.

అంత పెద్దకళ్ళు, అంత చక్కని మోములో గులాబీలో నాసనలా ఒదిగిపోయాయి అనుకున్నాడు. ఆమె ఆ అందం, ఒకలక్ష గులాబీలు విరిసినతోటలోని ఉదయకాలంలా ఉంది అని అత డనుకున్నాడు.

ఆమె ఆ లేత యవ్వనం మొదట పండిన నాజూకుపసందు మామిడిపళ్ళ ముక్కలు కోసి బంగారు పళ్ళేన పెట్టినట్లుంది. అని అతడు ఉప్పొంగిపోయాడు.

ఆ క్షణంనుంచి తీర్థమిత్రుడు అనేక కామదేవాలయాలు మరిచిపోయాడు అవి గ్రామదేవతలు ఇది మధుర మీనాక్షీ దేవాలయం తాను సుందరేశ్వరుణ్ణి అని కావ్యం అల్లుకున్నాడు.

25

కల్పమూర్తి ఆరువేల నియోగి వంశరత్నాకర ముక్తాఫలము. అసలు పేరు చెన్నూరి శ్రీనివాసరావు. అతనిది కృష్ణాజిల్లా గుడివాడతాలూకాలోని పామర్రు. మంచి వసతిగల ఆస్తి. సాలుకు ఖరీదుల తక్కువరోజులలో నాలుగువేల రాబడి వచ్చేది. ఈ యుద్ధంరోజులలో పదివేల రూపాయల రాబడి వస్తూంది. తండ్రి చిన్నతనంలో పోయాడు. ఒక్కడే కొడుకు. తల్లి సుబ్బమ్మగారు, కొడుకును చూచుకోవడంలో దుఃఖంమరచి గుడివాడలో చదువు చెప్పించింది.

కల్పమూర్తికి చిన్నతనాన్నుంచీ ఆటలు మహాయిష్టం, ఊలుబంతి ఆటలో మధ్యగా నాయకుడై అతడు నడిపే జట్టుకు ఓటమేలేదు. ఫుట్‌బాలు ఆటలో సెంటర్ ఫార్వర్డుగా తన హైస్కూలు తరఫున ఆడుతుఉంటే, ఏ ఉన్నత పాఠశాల జట్టూ పది మైళ్ళదూరానకైనా రావడానికి వీలులేదు.

ఒక్కసారిగా అయిదారుగురు ప్రయివేటు మాష్టర్లు చదువుచెప్పేవారు. వారందరూ కలిసి ఇతని విద్యానౌకను స్కూలు ఫైనలురేవుకు నెట్టారు. అక్కడ నుంచి ఓడ కదలలేదు. ఎల్లాగయితే రెండేళ్ళకు ఏమి మాయచేశారో చుట్టాలు పక్కాలు కల్పమూర్తికి ప్రపంచజ్ఞాన విద్యనేర్పి మామూలు విద్య అపు చేయించారు.

మదరాసు క్రికెట్టు జట్టులోనో, టెన్నిస్‌లోను ఆడి పేరు సంపాదించాలని, కల్పమూర్తి మద్రాసు కాపురం పెట్టినాడు. క్రికెట్టులో మదరాసు జట్టులో బౌలింగులో బంతి కొట్టడంలో అసమాన ప్రతిభ చూపిస్తూ నాయుడు, మంకాడ్, మర్చంట్ ఇలాహీ అయిపోయాడు. ఇప్పుడు యాభైకి తక్కువ కాని పరుగులు చేస్తాడు. ఆట పూర్తయ్యేసరికి నాల్గయిదు వికెట్లు తీంటాడు.

టెన్నీసులో ముఖ్యయోధుడు, అఖిలభారతీయ టెన్నీస్ పందేలలో [illegible] మైన వాడుగా పేరు సంపాదించాడు. ఇలాంటి ఒక పందెం జరిగేటప్పుడు

కాలేజీ బాలికలకు పోటీవచ్చి డబుల్స్‌లో సోఫీ హేమా విజయం కావించి నారు. సోఫీ సింగిల్స్‌లో నెగ్గింది. హేమను ఓడించిందంటే జబ్బపుష్టి దమ్ము ఉన్న సోఫీకొక్కదానికే చెల్లు. ఆ సమయం కల్పమూర్తికీ హేమాకు స్నేహం కలిగింది. హేమ అప్పుడు బి. ఏ. ఆనర్సు మొదటితరగతి చదువు కుంటున్నది.

హేమను ఆట డ్రెస్సులో చూచిన కల్పమూర్తి గుండె పదిహేను నిమిషా లాగిపోయింది. అతడే ఏ కావ్యనాయకుడో అయివుంటే, ఆ కోర్టులో విరుచుకు ప్రణయమూర్ఛలో పడిపోయేవాడే!

ఆమె సాక్షాత్తు ఒలింపిక్ టెన్నిస్ ఆటలోని బంగారు గిన్నె బహు మానమై అతనికి తోచింది. బ్రాడుమాన్‌గారిని ఓడించగల క్రికెట్టు ఆట మూర్తి కట్టివచ్చినట్లాతనికి హేమ ప్రత్యక్షం అయింది. ఆమె పదిహేడు రూపా యల ఖరీదుగల టెన్నిస్ బ్యాటు అని ఉప్పొంగిపోయాడు.

ఆమె ఈతని అద్భుత మూర్తిని చూసి ఆటకు తగిన పురుషుడే అనుకొంది.

హేమ నియోగి బాలిక. శాఖకాని అమ్మాయి. తన గోత్రానికి తగిన గోత్రం అని తెలుసుకోగానే అతడు హిమాలయ పర్వతంలా ఆకాశం అంటాడు. వెంటనే ఆమె బి. ఏ. ఆనర్సు చదువుకొంటోంది అనగా పసిసీకుర్కు లోతుల్లో పడి ఊరుకున్నాడు.

అయితే ఏమి? చదువూ, ఆటలనేర్పూ రెండూ ప్రయోగక్షేత్రం కాగల వని అతడు ధైర్యం తెచ్చుకుని హేమతో స్నేహం వృద్ధిచేసుకున్నాడు. అతడు మైలాపురం దగ్గర గోపాలపురంలో మంచిమేడ కొనుక్కున్నాడు. హేమ చేతనే ఆ మేడంతా అలంకరింపించాడు. ఆ బాలిక కొనుమన్న దల్లా కొన్నాడు. ఆమె ఇది మంచిదంటే స్టుడిబెకర్ కారుకొన్నాడు. అతడే స్వయంగా నడుపుకొనేవాడు.

అతడు జిగ్రున చీది ఎరుగడు. ఇంతకన్న హేమకు తగినభర్త ఎవరు? అని ఆనేకులు పెద్దలతో సంప్రతించి సంబంధ నిశ్చయానికి వినాయకరావు గారితో ముచ్చటింపించినాడు. వినాయకరావుగారు మా అభ్యంతరం ఏమీ లేదయ్యా మా అమ్మాయి ఇష్టమే! అన్నారు?

ఇంక హేమను అడిగే దెట్లా? అతనికి ఎవరన్నా భయంలేదు. అందరూ స్నేహితులే! తండ్రిగారు పత్రాలరూపంగా, బ్యాంకులలో డిపాజిట్టుల రూపం గా నిల్వవేసి వెళ్ళిన ధనబలం అంతా అతని వెనకాల ఉంది విగ్రహం అపోలో విగ్రహం ఏ గడ్డుపని ఎవరికి అవసరం వచ్చినా అది అతిసమర్థతతో నిర్వహించ గలడు. ఇంతకన్న ఆ ఆటల సుందరిభర్తకు కావలసిన గుణగణాలు ఏమిటి గనకా?

శ్రీనివాసరావుకు కల్పమూర్తి అని పేరు పెట్టింది హేమ! హేమా అంతకీ పేరుపెట్టింది. అంటే అవి రూఢియైపోయాయన్నమాటే! శ్రీనివాస రావు తెలివితేటలలో నిర్వికల్పమూర్తి అట! కాని కల్పించినపని సాధించ

డంలో అగమాన [illegible] సంకల్పమూర్తి అట. అందుకని 'కల్పమూర్తి' అయినాడట.

జానకిరామమూర్తి వారి తీర్థయాత్రాపథికుడట. అందుకని అతడు తీర్థమిత్రుడట.

ఇంతలో నిశాపతి స్నేహం సంభవించింది హేమకు.

జగపతిరావు స్వచ్ఛమైన శుక్లయజుర్వేది బ్రాహ్మణుడు. ఇంటిపేరు శొప్పర్తివారు. సన్నంగా పొడుగ్గా వుంటాడు. అతని నలుపు అమావాస్య చీకటి! పాతాళలోకం! మైనపు గోరువంక, కోకిల! ఆ కోకిలలా అతనిపాట తీయతనాల రాశి! మైనపు గోరువంక గొంతులా అతని కంఠము సర్వశ్రుతులూ ప్రోగుచేసుకొంది! పాతాళలోకంలోని నాగకన్యల పాటలా అతని రాగాలలో సర్వసమ్మోహాలూ కూర్చుకుండి. అమావాస్య నిశిలోని సముద్రం హోరులా అతని గాంధర్వాన ఎవ్వరు ఊహింపలేని లోతులున్నాయి.

హేమ బి. యే. ఆనర్సు ప్రథమపరీక్షయిన వేసంకాలంలో గోఖలేహాలులో జరిగిన జగపతిరాయ సంగీతసభకు హాజరయింది. అతని పాటలోని మాధుర్యం ఆమెను ఆనందమూర్ఛలో ముంచింది. ఇంకేముంది హేమే కోరి అతనిస్నేహం వాంఛించింది.

హేమను నిశాపతి చూచాడు అతని కంఠంలోని సంగీతం ఎడారిలో ఇంకినట్లయింది. ఆమె సౌందర్యపరమస్వచ్ఛత దర్శించాడు. అతని గొంతులో వేయివేల మాధుర్యాలు వరదల పొంగుల్లో వలె పరవళ్లెత్తుకు ప్రవహించి వచ్చాయి.

జగపతిరావు సంగీతచరిత్ర సుందరీ విజయపరంపరే! అతని గాంధర్వ మాధుర్యమత్తతలో ఎందరో వివిధదేశాల సుందరు లాతని హృదయంపై వాలి పోయారు. అతనికి అంతగా విషయమాసక్తి లేదు. సుందరులు తనచుట్టూ తేనెటీగలలా ముసురడమే అతడు కోరాడు. వారిపూజ అతడు కోరాడు. ఒకరిద్దరు గాంధర్వబాలలు, వేశ్యావృత్తిపశువు లాతన్ని తమ భోగవాంఛలు తీర్చేటట్లు చేయగలిగారు. అంతే! కాని ఆ ఆడ సాలీళ్ల గూడులలోంచి జగపతిరాయుడు ఎల్లాగో తప్పించుకు పారిపోయి వచ్చాడు.

అల్లాంటి జగపతి హేమను చూడగానే ఈ బాలిక పదివేల సితారు తీగలలోని పంచమస్వరపుంజ మనుకొన్నాడు. ఈ బాలిక సరస్వతీ హస్తలీలా శుకమనుకొన్నాడు. జగపతి ఆ నాటినుంచీ మదరాసే తన ముఖ్యమకాం చేసుకున్నాడు.

హేమ పకపక నవ్వుతూ నిశాపతిరావుగారూ అని అతన్ని పిలిచింది. అదే అతని పేరయి కూర్చుంది.

26

హేమ తన్నకారును తిన్నగా తీర్థమిత్రుని ఇంటికి తీసుకుపొమ్మని డ్రైవరుకు చెప్పి వెనకసీటులో కూలబడిపోయి కూర్చున్నది. కారు తీర్థమిత్రుని ఇంటిదగ్గరకు

వెళ్ళేసరికి కల్పమూర్తి కారు అక్కడున్నది. హేమ ఆ కారును చూడలేదు. డ్రైవర్ని తీర్థమూర్తిగారున్నారేమో చూడమన్నది. ఆ రోజు ఆదివారం కాబట్టి తీర్థమిత్రుడు ఇంటిదగ్గరే ఉంటాడని ఆమెకు తెలుసును.

డ్రైవరు వెళ్ళగానే, అతనివెంట తీర్థమిత్రుడు ఉరుక్కుంటూ కారుదగ్గరకు వచ్చినాడు. అతనివెంటనే కల్పమూర్తి ఇవతలికి పరుగెత్తుకొని వచ్చినాడు.

తీర్థ: హేమా! ఏమిటి అల్లా ఉన్నావు?

కల్ప: హేమా ఒంట్లో జబ్బుగా ఉందా?

తీర్థమిత్రుడు హేమవైపు తీక్షణంగా చూశాడు. వేటాడే పులికి, ఎదుట ఉన్న హరిణి హృదయం పూర్తిగా అవగతం అవుతుంది. అతనికి హేమ హృదయం అంతా ఒక్క నిముషంలో అర్థమైంది. తన స్నేహంలో దాగిఉన్న మహాద్భుత శక్తులన్నీ ఉపయోగించి కూడా హేమను లొంగదీయలేక పోయాడు ఈవరకు. ప్రపంచాద్భుత సుందరి అయిన ఈ బాలికను నిదానంగా, సర్వశక్తులు ఉపయోగించి ఓడించాలి. ఈ బాలిక మనస్తత్వం అనేక వర్ణాల కలయిక, అనేక పరిమళాల కూడిక, అనేక రేఖల సంధిక!

ఈ నిధిని పొందడానికి ఎంతకాలం తపస్సుచేస్తే ఏమి? వివిధ సిద్ధులను సమార్జించటానికి తమ తలలను బలి యిచ్చిన మహాయోగులు లేరా?

అప్పటికీ ఆయిదారు సారులు తాను కొంత కొంత ముందుకుసాగాడు. ఆ పురోగమనం అంతటితో ఆగిపోవడమే కాకుండా మళ్లీ ఎంతటికన్న వెనక్కు వెళ్ళవలసివచ్చింది. ఒకసారి ఆమెను కౌగలించుకున్నంత పనిచేశాడు. ఒకసారి ఆమెను చిన్నబిడ్డలా ఎత్తి ఒక చిన్న కాల్వ దాటాడు. ఒకసారి ఆమెను తోటలో పెదవులమీదనే చుంబించబోయాడు. అప్పుడామెకు విపరీతమైన కోపం వచ్చింది.

ఆ మర్నాడు తానామె నొంటిగా కలుసుకున్నప్పుడు ఆమె బిగుసుకు పోయి మొగము చిట్లించుకొని తీర్థ! నువ్వు, నన్ను కామోద్రేకంతో ముట్టుకోడం ఏమీ ఇష్టం లేదు. అది పెద్దపాపం అని నేను యిలా చెప్పడంకాదు. నా మనస్సు అలాంటి పనులవల్ల బాధపడుతోంది. ఇకముందు నీకూ నాకూ స్నేహం ఉండాలంటే ఏవిధంగానూ నన్ను ముట్టుకొనడానికి ప్రయత్నించకు. నిన్న నీవర్తనం నాకు చాలా మనోవైకల్యం కలిగించింది. నేను నా నోరు డెట్టాల్ నీటితో కడుక్కోవలసివచ్చింది. నీవే ఇంకా ఈలాంటి చెకిలితనం కనబరిస్తే. నువ్వు మాయింటికి రావద్దు. నీ మొహం నాకు కనుబరచవద్దు నాకు యిష్టమైతే నేనే నిన్ను వెదక్కొంటూ వస్తాను. అని అన్న మాటలు తీర్థమిత్రుని బ్రతుకునకు మహత్తరమైన అవమానం అయినాయి. అప్పటినుంచీ తీర్థమిత్రుడు హేమను ముట్టుకోలేదు.

ఇప్పుడు హేమను చూడగానే తీర్థమిత్రునికి ఇదే తనకు ప్రసాదించబడిన దివ్యసమయము అని తోచింది. ఈ ఆలోచన అంతా అతని మనస్సులో రెండు చిటికెలకాలం పట్టింది. అతడు ఫీలిపట్టు తాబితా కట్టుకొని,' ఒక చక్కని

టర్కీ తువాళ్ళ కప్పెసాలు వేసుకొని తన దబ్బపండు ఛాయకు మరింత కాంతి వచ్చేటట్టుగా హేమ దగ్గరకు పరుగెత్తుకొని వచ్చాడు.

హేమ: సాయంకాలం నీతో మాట్లాడవలసిన అంశాలు చాలా ఉన్నాయి. నువ్వొక్క నిముషమాత్రం మాట్లాడాలి. నేను నీ కోసం నా చిన్నకారు మీద వస్తాను. మనం తిన్నగా చెంగల్పట్టు పోయేదారిలో కొంతవరకు పోయి ఎక్కడో ఆగి విషయాలన్నీ మాట్లాడుకోవాలి. నువ్వు సైదాపేట రైలుగేటు దగ్గర నిల్చుని ఉండు. అని హేమ అతనికిమాత్రం వినబడేటట్లు చెప్పి 'కల్పమూర్తీ! మాయింటికి వెడదాము. నీ భోజనం అయిందా' అని అడిగింది.

కల్పమూర్తి: ఇంకా చేయలేదు హేమా!

హేమ: రా నాతో! మా యింట్లో భోజనం చేద్దుగాని.

తమ తమ కారులమీద వారిద్దరూ హేమ ఇంటికి చేరారు.

హేమ గదులన్నీ మేడమీద ఉన్నాయి. ఒకగది హేమ చదువుకొనేది. ఒకటి హేమ స్నేహితులు కూర్చునేది. ఒకటి హేమ గ్రంథాలయం. ఒకటి హేమ అలంకరణలగది. ఒకటి హేమ పడకగది. ఆ గదులన్నీ హేమ ఎంతో అందంగా అలంకరించుకొంది. దక్షిణవైపున ఆమె పడకగది అలంకరణగది ఉన్నాయి. తూర్పున అతిథి మందిరము గ్రంథాలయమూ ఉంది. మధ్య హాలు లేడీయోగది, ఆమె స్నానాల గదికి అలంకరణగదిలోనుంచి దారి ఉంది. పడక గదిలోనుండి అలంకరణ గదిలోనికి దారి ఉంది.

హేమ తల్లిదండ్రుల గదులు, లోకేశ్వరిగది, పూజామందిరము, అతిథి మందిరము, సేవకులగది, గ్రంథాలయం గది అన్నీ క్రిందనే ఉన్నాయి. హేమ మేడచుట్టూ సర్వ పుష్పాలచెట్లు, కొబ్బరి, దానిమ్మ, మామిడి, సపోటా, దబ్బ, నిమ్మ, జామచెట్లూ ద్రాక్షపందిళ్ళూ ఉన్నాయి. తోటంతా రెండెకరాల వైశాల్యం గులాబి జాతులు, చేమంతులు, మల్లి, జాజిజాతులు మాధవీ మాలతీలతాకుంజాలు కనకాంబర, కుసుమాంబర నీలాంబర జాతులు ఆ తోటంతా విలసిల్లుతున్నాయి. కొబ్బరిచెట్లు ఎప్పుడూగెలలతోనిండి ఉంటాయి. ఆంధ్రమామిళ్ళలో జహాంగీరు, నాజూకుపసంద్, ఇమాంపసంద్, పంచదార కలశ, చిన్నరసం, చెరుకురసం మొదలయిన జాతులున్నాయి.

27

హేమ, కల్పమూర్తి భోజనంచేశారు. లోకేశ్వరి అప్పటికప్పుడే భోజనం చేసి తన గదిలో చదువుకుంటున్నది. వీళ్ళిద్దరూ భోజనంచేసి, హాలులోకి వచ్చే సరికి ఇంతట్లో తంతివార్తాహరుడొకడు "లోకేశ్వరిదేవి, శ్రీ వినాయకరావు గారింట్లో" అన్న తంతివార్తను కొనివచ్చాడు.

హేమ "లోకం నీకేదో తంతి వచ్చిందే" అని కేకవేసింది. లోకేశ్వరి గబగబ పరుగెత్తుకొనివచ్చి, వణుకుతూ, ఆ తంతి కవరు తీసికొని, లోపలికి పరుగెత్తుకొని వెళ్ళి, కవరువిప్పి వణుకుతూనే చదువుకుంది.

లోకేశ్వరి కంగారు, వణుకూ చూచి, హేమ భయపడి, లోకేశ్వరి గది లోకి వెళ్ళింది. ఆమె కుర్చీలో కూలబడి కొంచెం నవ్వుతూ, కొంచెం ఏడుస్తూ, ఉన్నది. హేమను చూడగానే లేచి వచ్చి ఆ బాలిక హేమను కౌగిలించుకొని, "హేమ్" అని మాటరాక ఊరుకుంది.

"ఏమిటే లోకం, ఏమిటి కంగారు? ఆ టెలిగ్రాం నేను చూడవచ్చునా?" అని అడిగింది.

"ఆc! తప్పక" అంటూ సిగ్గుపడుతూ కంటినీరు తుడుచుకుంటూ, చిరునవ్వుతో మోము ప్రసన్నమైపోగా ఆ తంతివార్త హేమకు ఇచ్చింది.

"డెల్లీ-11 ఏప్రిల్-ఉదయం-7-40

లోకేశ్వరి, వినాయకరావుగారి ఇంట్లో, 24 వెస్మోర్ గ్రాండ్స్-లోకం నువ్వు దేవకన్యవు-ఆరు నెలలనుండి-నా-మనస్సు-నీ-మీది-లగ్నం-నీకు-ఉత్తరం-రాయడానికి-సిగ్గు-పడ్డాను-నీ-పేరు-నాకు-సంతత-దేవీ-నామ-స్మరణ-నీ-ఉత్తరం-దివ్య-ఆనంద-వరం-త్వరలో-ముహూర్తం-మామగారిని-సంప్రతించి - ఏర్పాటు - చేయి. హేమను-మామగారిని అత్తగారిని-త్యాగతి-కల్పవర్తిని-అడిగాను-పెద్ద ఉత్తరం వెంటనే-మామగారికి - ఉత్తరం-నీ-పాదాలకడ-మోకరించి-నీ-ప్రియ-అతి-ప్రియుడు నిశాపతి" అని రెండు తంతివార్తలు కాగితాలలో ఉంది.

హేమ లోకేశ్వరివైపు తీక్షణంగా చూచింది. కొంచెం అపహాసం ఆ పెదవుల ఎడమభాగంపై ప్రసరించింది.

హేమ: ఇదా కథ? ఎన్నాళ్ళనుంచి ఈ నాటకం నడుస్తూంది? నాతో చెప్పడం అవమానం అనుకొన్నావు కాబోలు! అమ్మా! నీకు నా మనఃపూర్వకాభివందనాలు!

హేమ మాటల్లో నిండిఉన్న వేదన అంతా లోకేశ్వరి గ్రహించింది. ఆమె గభుక్కున లేచి, హేమ దగ్గరకువచ్చి, ఆమె రెండు చేతులూతీసి, తన రెండుచేతుల్లో పట్టుకొని, "హేమా నీతో చెప్పలేదని కోపమా? హేమా! నేను మొదటినుంచీ నిశాపతిని ప్రేమించాను. అతను నా మొగమైనా తిన్నగా చూసేవాడు కాదు! అలా ఆ రహస్యం నా హృదయంలో దాచుకొని ఉంటిని. అతడు నిన్ను ప్రేమించేవాడు. నువ్వు అతన్ని ప్రేమిస్తున్నావో లేదో, నాకు తెలియలేదు. అలాగే భగవంతుని ప్రార్థిస్తూ నా హృదయంలోని భావాన్ని అక్కడే చంపేసుకోవాలని ప్రయత్నంచేస్తూ సాధ్యంకాక లోపల కుములుతూ, భగవంతుడు మీ ఇద్దరినీ కలుపుగాక అని కోరుతూ ఉండేదాన్ని. కాని నాకు అతని చరిత్ర నెల్లూరునుంచి మాచుట్టం ఒకాయన ఉత్తరం రాశాడు. అంత గొప్ప సంగీత పాటకుడైన అతడు ప్రవరాఖ్యునిలా ఉంటాడని అనుకోలేదు సుమా; కాని మా చుట్టం రాసిన చరిత్రవంటి చరిత్ర నిజమై ఉంటుందా అనీ ఆకాశంలోనుంచి కురిసే వర్షబిందువువంటి నిర్మల చరిత్రగల నా హేమ అతని గుణం మంచిదికాకపోతే ఏలా స్నేహము చేయగలదని అనుకున్నాను. రహస్యంగా కంటినీరు కడవలు కార్చాను? హేమా! ఆ రోజులన్నీ నాకు యమయాతనే! అతడు నిన్ను ప్రేమిస్తున్నాడు, నేను అతన్ని ప్రేమిస్తుంటిని. నా

ప్రాణం పోయినా, వేయిమంది లోకేశ్వరులను బలి యిచ్చినా నా హేమకు సూది మొనంత కష్టం రాకూడదు! ఇదీ నా ఆవేదన. ఇంతట్లో ఏమి వచ్చిందో నిశాపతి వెళ్లి పోయాడు. సోఫీ అడిగిన ప్రశ్నకు నువ్వు సమాధానం చెప్పావు. దానితో నా గుండెల్లోంచి ఒక హిమాలయ పర్వతము తీసివేసినట్లయింది.

హేమ: ఓహో! ఒక కథలానే ఉంది నీ చరిత్ర! నువ్వు నన్ను పొగడ అక్కర్లేదు. నీ ప్రేమచరిత్ర నాకు చెప్పనూ అక్కర్లేదు. నా గుణం వానబిందువూ కాదు. మంచుబిందువూ కాదు. ఘన రోడ్డుపక్క బురదగుంటలో నీటిబిందువు. నా గుణంతో సరిపోలిస్తే అది రెండుసార్లు బట్టీ పట్టిన బిందువు లాంటిది. నిశాపతిని పెళ్లి చేసుకో, మరి ఇంకోర్ని చేసుకో నా కవసరంలేదు.

హేమ అతికోపంతో విస విస మేడమీదికి వెళ్ళిపోయినది.

ఏమి టీ విచిత్రమని లోకేశ్వరి అనుకుంది. ఎందుకు హేమకు కోపం? తా నేమి చేసింది? హేమ తన హృదయాంతరాలల్లో నిశాపతిని ఏమన్నా ప్రేమిస్తున్నదా? అయితే తాను వెంటనే హేమ నిశాపతుల జీవితంలోంచి మాయమై పోవలసినదే! ఈ తరుణంలో భగవంతుడే తనకు శక్తి ఇవ్వవలసిఉంది!

లోకేశ్వరి హేమవెంట మేడమీదకు వెళ్ళాలా లేక వెళ్ళకుండా ఉండాలా? అని తటపటాయించింది.

లోకేశ్వరి చామనఛాయ కలది. అయినా ముఖం స్పష్టమైన రేఖలతో మనోహరంగా ఉంటుంది. దేహరేఖలూ స్పష్టమై పూర్ణత తాల్చి ఉంటాయి. లోకేశ్వరి స్త్రీలలో స్త్రీ! ఆమె వ్యక్తిత్వం దర్శించిన ఏ పురుషుడైనా, ఉత్తమ ప్రేమభావాలల్లా ఉంచి, ఆ బాలిక దేహాన్ని వాంఛిస్తాడు.

లోకేశ్వరి ఆలోచించుకొని, ఆలోచించుకొని, నెమ్మదిగా మేడమీదకు వెళ్ళింది. హేమ తన మంచంమీద బోర్లగిల పడుకునిఉంది. లోకం వెళ్ళి, "హేమ! నీ మనస్సులోనిదంతా నాతో చెప్పు! ఇన్నినాళ్ళ స్నేహమూ వట్టిదేనా?" అని ఆమెచుట్టూ చేతులువేసి ఆమెపైవాలి తన గుండెకు అదుముకొంది.

హేమ: ఏమో లోకం, నాకు స్నేహితులు లేరు, చుట్టాలు లేరు, మొండిలా నే నొక్కదాన్నే ఉన్నాను.

లోకం: అదేమిటి హేమ! నేను తీర్థమిత్రుని విషయం చెప్పలేదుగాని, కల్పమూర్తి, త్యాగతి, సోఫీ, నేనూ నువ్వంటే మా ప్రాణం అర్పించడానికి సిద్ధంగా ఉన్నామే?

హేమ చటుక్కున లేచి కూర్చుంది. 'ఏమిటి తీర్థమిత్రునకువచ్చిన లోటు?' అని తీవ్రంగా అడిగింది.

లోకేశ్వరికి కష్టంతోచి కొంచెం చురుకుగానే 'అతడు ఇప్పటికి రెండేళ్ల క్రింద ఒకసారి నన్నుగభుక్కున కౌగలించుకొని 'ప్రాణేశ్వరీ నువ్వు అపర రతీదేవివి నీతోనే నా జీవితం' అన్నాడు. అప్పుడు అతన్ని తీవ్రంగా అదలించి నా మొగం చూడకన్నాను. అవమానంచేత చచ్చిపోయాను. ఈ మధ్య ఆరునెలల క్రితం ఒకసారి లోకం శృంగారాధిదేవీ! నా కోర్కె తీర్చకపోతే,

నీ పాదాలకడ [illegible] ఇంచాము. నాకు పట్ట
రాని కోపం [illegible] చెప్పింది.

'నంచి [illegible] ఆశలో పోవు. అందుకని
అలా [illegible] వీలులేదు.
[illegible] హేము మళ్ళీ
[illegible]

[illegible] ఏమిటి ఈ
విచిత్ర [illegible] వ్యతిరే
[illegible] మానసికలో
పడింది [illegible] ఆమె [illegible] గది
లోనికి పోయింది.

తాను [illegible] లోనే నిశా
పతికి ఉత్తరం వ్రాసింది. [illegible] వ్యంగ్యంగా
తెలియజేస్తూ ఎంతో [illegible]

[illegible]

[illegible] లక్నో
ప్రియమైన లోకేశ్వర్!   1-10-1945

మిమ్మల్ని [illegible] నేను ఎందుకంత
విచిత్రంగా మారిపోయానో [illegible] నాకు
సంగీతంలో ఎంతశక్తి ఉందో [illegible] గొప్ప
సంగీతపాఠకులకు అనేక [illegible] కాని, నేను
ఏ కుటుంబంలో స్త్రీని నా [illegible] చేయలేదు [illegible]
సర్వవిశ్వం సాక్షిగా నీతో [illegible] ఎవరో [illegible] పెద్దరకం
పుణ్యాంగనలు నాతో [illegible] - [illegible]!

అలాంటిది హేమకుసుమసుందరిదేవిని [illegible] యుగాలనాటి
స్నేహితురాలనిపించింది. ఆమెతోటి స్నే[illegible]ం, నన్ను [illegible] మార్చింది.
ఆమెను ప్రేమించాను [illegible] ప్రవిక్ర[illegible]
పొంగిపోయాను అనుకున్నాను. [illegible] పోయింది.
ఆ బాలిక ఎప్పుడు నన్ను [illegible] మారిపో
యాను. ఆ నందిపర్వతాల [illegible] నా జీవి
తాన్ని ఏ కొండమీద [illegible]
మనీ, ఆ వార్తవిని హేమ [illegible] స్తున్నాను,
కోపంతో మండిపోయాను, ఏడ్చాను!

ఆనాడు నన్ను రక్షించింది నువ్వూ, త్యాగతీని. అంటే, నువ్వు ఓరాత్రి నా సంగీత కచ్చేరి పూర్తయిన తర్వాత మనం అందరమూ హేమగారి ఇంటికి వస్తూన్నప్పుడు నాతో "నిశాపతీ! నీ గొంతుక, నీ దివ్యసంగీతము భగవంతునికి ఒక మహానివేదన. జన్మలో ఈ రెండూ చాలు! ఇంక ఏవి లేకపోయినా జన్మ ఎత్తినందుకు సార్థకత పొందినట్లే!" అన్నావు. ఆ ముక్కలు కోటి మెరుపుల కాంతితో నా జన్మను వెలిగిస్తున్నాయి.

నేను సంగీతశాస్త్రాలకు పారిపోయి వచ్చేటప్పుడు త్యాగతి నన్ను రైలు ఎక్కిస్తూ "నిశాపతీ! ప్రపంచంలో భౌతిక వాంఛలు తీరినా ఒకటే, తీరకపోయినా ఒకటే. భౌతికవాంఛతో మనోవాంఛ కలిసిపోయినప్పుడు ఆ గాఢవాంఛ తీరలేదన్న బాధ ఎక్కువ అవుతుంది. అదీ తీరకపోయినంతమాత్రాన మనం పశుప్రాయులమై—అంటే భౌతికవాంఛ కోరిన పశువు అది తీరలేదని బెంగపెట్టుకొని చచ్చిపోదు. చూడూ ఆ వాంఛను మర్చిపోవాలి. మనం మరవలేనిది భౌతిక, మానసిక, ఆధ్యాత్మికములు సంగమించిన వాంఛనే!" అన్నాడు. ఆ మాటలు నాకు మొదట అర్థంఅయ్యాయి కావు. తర్వాత ఆ మాటలే నాకు పదేపదే జ్ఞాపకంవచ్చాయి. జ్ఞానవంతుణ్ణయి, దేశాలు తిరిగాను. అంతకన్న అంతకన్న హేమ నాకు సహోదరి అన్న భావం ఎక్కువైంది.

లోకేశ్వరీదేవీ! ఈ మూర్ఖుణ్ణి మరచిపోకు. నీకు నా సంగీతముపై ఉన్న గాఢాభిమానాన్ని ఈ దీనునిమీదకూడా కాస్త ప్రసరించు.

త్యాగతిని, కల్పమూర్తిని, హేమను, అత్తగార్ని, మామగారిని అందరిని అడిగినాను.

ఇట్లు, నీ ప్రియమిత్రుడు,
నిశాపతి

ఆ ఉత్తరాన్ని లోకేశ్వరి కళ్ళకద్దుకొని, ముద్దుపెట్టుకొని హృదయంకడ దాచుకొంది. ఈ ఉత్తరం వచ్చిన రెండు నెలలకు నిశాపతికడనుండి రెండో ఉత్తరం బొంబాయినుండి వచ్చింది. ఆ ఉత్తరంలో "లోకేశ్వరీదేవీ! నీతో ఎన్నో చెప్పాలి! నీ జీవితం ఉత్తమం—అది ముందు ఏలా మారుతుందో? ఏలా మారినా నీవు మారవు. హేమకుసుమదేవి, చాలా గొప్ప వ్యక్తి అవుతుంది" అన్నమాటలు లోకేశ్వరి హృదయాన్ని గాలివానవాటి సముద్ర కెరటాలలో ఎగిరించి పడవేశాయి. ఆమె కేదో సంతోషము, ఏదో భయమూ రెండూ కలిగాయి.

1941 మార్చినెలలో నిశాపతి ఢిల్లీనుంచి మూడవ ఉత్తరము లోకేశ్వరికి వ్రాసినాడు. అందులో "లోకేశ్వరీ! నాకీ నెలలన్నీ నీవే సర్వకాలమూ జ్ఞాపకం వస్తున్నావు. నీ ఉత్తరాలు, ఒక మైసూరు చందురా పెట్టెలో పెట్టుకున్నా! మనం అందరం కలసి హేమసుందరిగారి తోటలో తీయించుకొన్న ఫొటోలోంచి, నీ బొమ్మను వేరే తీయించి బంగారు ఫ్రేములో పెట్టుకున్నా! అందుకు నన్ను నువ్వు కోపపడకు!" అన్న ముక్కలు లోకేశ్వరిని ఏలోకాలకో

తేల్చుకోనిపోయాయి. ఆ ఉత్తరాలు మూటా తీసుకొని లోకేశ్వరి త్యాగతి కడకు పోయింది. అతనితో తన హృదయం నిశాపతిపై లగ్నమై ఉన్న విషయమూ, ఒకనాడు తనకేమీ ఆశలేకపోవుట తన కాశకలిగిన విషయమూ అతనితో చెప్పుకొన్నది.

త్యాగతి: లోకేశ్వరీ! నువ్వు నిశాపతికి ఉత్తరం రాయి. నీ హృదయము నీవు విప్పి రాయి. నేనూ రాస్తాను. అతను నువ్వంటే దేవతగా భావిస్తున్నాడు. కాని అతన్ని అర్థంచేసుకోలేకేమో అని భయపడుతున్నాడు. మీ ఇద్దరి దాంపత్యమూ నాకు పరమ ఇష్టము.

ఈ చరిత్ర అంతా లోకేశ్వరి హృదయంలో సినిమా చిత్రంలా ప్రసరించి పోయినది.

ఇంక హేమకు కోపమెందుకు కలగాలి. ఈ విషయము త్యాగతితో చెప్పిన మరునాడే వినాయకరావుగారికి వెంకటరామరాజ్యలక్ష్మమ్మగారికీ తాను మనవిచేసింది. వారెంతో సంతోషించి లోకేశ్వరి వివాహము తమ ఇంటనే మహా వైభవంగా తాము జరిపించాలనుకొంటున్న కోర్కె నేటికి ఈడేరే సమయం వచ్చినందుకు తమ ఆనందానికి మితిలేదన్నారు.

ఆ విషయమూ లోకేశ్వరి నిశాపతికి రాసింది.

"మీరు రాసిన మూడుత్తరాలూ, నాకు భగవద్గీత, రామాయణం, భారతం వంటివి! మీ ఉత్తరాలలో మీరు, నా జీవితంలో నేను పెన్నిధానం అనుకునే మార్పు రాగలదనే సూచన చేసినారు. నా మనస్సు, ప్రాణం, జీవితం, మీకు ఇదివరకే లగ్నమై ఉన్నవి. ఈ మాటలు త్యాగతిగారు నేను వ్రాయా అని చెప్పడంచేత, సిగ్గువిడిచి రాస్తున్నా. మీరు నాకు దేవతలు. మీ బొమ్మను నేనూ విడిగా తీయించుకొని పూజిస్తున్నా!..." అలాఅలా ఏమేమిటో తాను రాసింది. ఆ ఉత్తరం రాస్తుంటే తనకు చెమటలు పోసినాయి.

పెట్టెలో దాచుకొన్న నిశాపతి బొమ్మను తీసి కళ్ళకద్దుకొని మళ్ళీ పెట్టెలో పెట్టుకొన్నది లోకేశ్వరి. కల్పమూర్తి ఇంటికి వెళ్ళిపోయినాడు.

త్యాగతి మాటలు లోకేశ్వరికి కోటి శక్తులు ప్రసాదించినవి.

ఎన్ని ఉత్తరాలో చింపి, చివరకు ఆ ఉత్తరం రాసింది. ఆదివరకే త్యాగతి ఉత్తరం నిశాపతికి అందింది. లోకేశ్వరి ఉత్తరం అందగానే అతడు తంతి నిచ్చాడు.

29

మద్రాసునుండి బొంబాయి మెయిలు అతివేగంతో వెళ్ళిపోతున్నది.

ఆ వేసంకాలంలో నక్షత్రాలూ, ఇంజను పొగగొట్టంనుండి వచ్చిన నిప్పు కణాలూ కలిసిపోతున్నాయి! ఆ బండే నిప్పుకణాలను ఆకాశంవరకూ ఎగ జిమ్ముతోంది. ఆ కణాలు నక్షత్రాలై ఆకాశంలో నిలిచిపోతున్నాయికాబోలు!

పట్టాలపైన వెడుతున్నా బండి ఎల్లావెళ్ళుతోందో, వెనక్కే వెడుతోందో, ముందుకో అనుకుంటారు యాత్రికులు. బండినిండా అతి ఒత్తిడిగా

జనం [illegible] హృదయాలు
[illegible] సాహసవంతులైన
సైనికులు [illegible] తో ఉన్నారు.
[illegible] యుద్ధం
అంతా [illegible]

[illegible] ఎక్కడెక్కడ
[illegible] కోసం దెబ్బలాడు
తుంటున్నారు.

[illegible] మహావేగంతో వెడు
తూంది. [illegible] దాని శక్తి అపారం. మెల్లు
మెల్లు [illegible] అఖండ కాంతివంత
మైన ఒకచే [illegible] కాదు!

[illegible] ఒక మొదటితరగతి పెట్టె.
ఇద్దరు [illegible] నుంచి ఆపక్కకు ఒకచే
మెత్తటి [illegible] ఉంది. అలాంటి పెట్టెలలో భార్యా
భర్తలు ప్రయాణిస్తారు.

ఆ పెట్టెలో [illegible] హేమ! ఆచివర కూర్చుని తీర్థమిత్రుడు!

హేమ [illegible] తో, [illegible], సుడిగుండాలలో గట్లు తెగిన
వరదలతో నిండిపోయిన [illegible]! హేము, హృదయంలో పెద్ద వడగాలో,
వడగళ్ళ వానో. [illegible] గడగడలాడిస్తూ గడ్డకట్టించే చలో!

రైలు కదిలింది—[illegible]—రైలు కదిలింది! అదివరదాకా
ఉన్న [illegible] మారది.

ఏదో [illegible] తో వచ్చి రైలు
ఎక్కింది. రైలు [illegible] చప్పుడు
చేసుకుంటూ వచ్చి—ఎక్కింది...[illegible] వచ్చి ఎక్కింది...ఎవరో
పెద్ద ఉద్యోగస్తురాలులా ఎక్కింది.

తీర్థమిత్రుడు...[illegible]...ప్రయత్నిం
చాడు. స్త్రీ [illegible] ఊహిస్తున్నాడు...
పెద్ద ప్రభుత్వోద్యోగస్తురాలు [illegible]...

'తీర్థ అన్ని ఇంగ్లీషు...[illegible]...ఆన్ని వార...మాస...పత్రి
కలు పట్టుకురా!' అని హేమ [illegible] నోట్లు
ఆతని చేతులలో పెట్టింది

'ఇదిగో' అన్నాడు. [illegible]

అందరూ ఆమెను చూచేవారే! [illegible] అనుకున్నారు.
వచ్చే సైనికుడూ—వెళ్ళే సైనికుడు. ఆ [illegible]!

విద్యుత్ [illegible] ఏదో [illegible]
లాన...చెమటలు...చెమటలు! ఆమె చిన్న జేబురుమాళ్ళు...ఎనిమిది తడిసిపో

యాయి! [illegible] [illegible] ...[illegible] వచ్చినా...డాబులఆడ పిల్ల...[illegible]...[illegible] [illegible] [illegible] ఏప్రిల్ ఆఖరివారం లోనే...త్యాగతి...[illegible]...[illegible]!... ఏక స్తూ ఉంటాడు... అమ్మ!...అమ్మ [illegible]......[illegible] ...గంటకో నిముషం చొప్పున...[illegible]...[illegible] [illegible] కదులుతుందని... వచ్చినా...పదినిమిషాలు [illegible] [illegible] [illegible]?

అమ్మయ్య...[illegible] ...[illegible]...[illegible]...ఈజిడ్డు... ఒహో తీర్థ [illegible]!

[illegible] [illegible] ఆమె [illegible] కపిలా ఓమూల కూలి పోయింది!

తీర్థమిత్రుడు [illegible] [illegible] ఆనందంతో ఉప్పొంగి... ఆ రైలు తన కేర్పరచిన స్వర్గ [illegible]...

ఓహో ఇప్పటికి...ఈ [illegible]... [illegible]...ఈనాటికి... ఫలించ బోతోంది! ఈ [illegible] [illegible] ప్రేయసి— తానూ—ఆయిదు [illegible]—[illegible]—[illegible]—బొంబాయి— టాజ్ మహల్ చాలా అద్భుతంగా—[illegible] - [illegible] ఈ బాలిక— కరిగిపోతే ఇక ఎప్పుడూ [illegible]—[illegible]—ఈ [illegible] పుల బాలిక— కోటి సినిమాతారల [illegible]—[illegible] తేనే.

ఈనే! తానే! ఇక [illegible] [illegible]—[illegible] — ఊహించు కొన్న—ఆమె [illegible]. [illegible] రేకలులా, ఆ పందిరి మంచం [illegible] నగ్నంగా—[illegible]—[illegible]—పవళించి ఉంటే తాను—నగ్నంగా—!

[illegible] వేగంగా [illegible]. [illegible]వేగంగా అతి మహావేగంగా —వాయు వేగ—[illegible] వేగ—[illegible] వేగ—[illegible] వేగంగా— [illegible]—తీర్థ మిత్రుని [illegible]—[illegible] — [illegible] — వేగంగా—అతి వేగంగా [illegible].

ఇంత సేపూ [illegible] హేమ [illegible] తీర్థమిత్రుడు ఆమె ను కబళిస్తున్నాడు [illegible]—[illegible]—తన [illegible]—

హేమకు దగ్గరగా చేరాడు. హేమ దగ్గరగా [illegible]. అతని కళ్ళు యెరుపెక్కాయి! అతని [illegible] వేగవంతం అయ్యాయి!

హేమ తీర్థమిత్రుని [illegible] [illegible] "తీర్థ! నా ఆలోచనలకేమీ భగ్నం కలిగించకు బొంబాయి [illegible] నా [illegible] అయినదాకా నన్ను ముట్టుకోవద్దు. [illegible] [illegible] కలిగించకు" అన్నది.

౨౦

హేమ కోపంతో [illegible] [illegible] త్యాగతి నిట్టూర్పు వదలినాడు.

ఆతనికి మిన్నంటిన వికారము వచ్చినది. తాను చేసిన పనులన్నీ తెలివి తక్కువవే. మదరాసులో మరదలను తనభార్యగా చేసుకొనడానికి ఈ ఇల్లు కట్టించుకోడం, ఆ ఇల్లు కొనడం. ఇక్కడే తాను శాశ్వతంగా ఉందామని ఎంచుకొన్నాడు. కాబోలు! మనుష్యుల మూర్ఖత్వ ప్రవాహం అర్థంలేకుండా ప్రవహిస్తూ ఉంటుంది. తాను కైలాసానంద భారతీ స్వామీజీ గురుపాదులను ఆశ్రయించి, ఈ బాధలన్నింటినీ తప్పించుకోవలసినదే! ఎందుకీ ఆరాటము? ఎందుకీ వ్యర్థప్రయత్నం? ఎందుకీ కతలు? ఎందుకు స్వామీ ఈ అయ్యం పటాటోపం?

నెమ్మదిగా లేచాడు. ఆతని కళ్ళల్లో నీరు తిరిగింది. తలుపు తీసుకొని బౌద్ధచైత్యంలో ప్రవేశించాడు. బౌద్ధమూర్తి ఎదుట సమాలింగిత భూతలుడయ్యాడు. లేచి కూర్చున్నాడు. పద్మాసనం వేసుకొని మనస్సు కుదట పరుచుకోడానికి ప్రయత్నం చేశాడు. ఆతని మనస్సు తన ఇష్టంవచ్చినట్లే పోయింది. తన్ను గోముఖ వ్యాఘ్రంగా పోల్చింది. అందులో అంతా సత్యం. తన ఈడుకు ఆ పసిబిడ్డను వివాహం చేసుకోటానికి ప్రయత్నం చేయడం ఏమిటి? పురుషులంత హీనజంతువులు ఈ సృష్టిలోలేవు! హేమ చెప్పిన మాటలన్నీ నిజం. తన శకుంతల పోలికతో ఉన్న ఈ బాలిక దేహం వాంఛించి తానెన్నిటికైనా సిద్ధపడ్డాడు. హేమ దేహాన్ని వాంఛించాడు. హేమ తెలివి తేటలను వాంఛించాడు. హేమ వ్యక్తిత్వాన్ని వాంఛించాడు.

ఎందుకు తనకీ అర్జున విషాదయోగం? చాలు తన శృంగార నాయకత్వం? అంతా చాలు! చాలు భగవంతుడా చాలు!

ఆతడక్కడనుండి లేచి, తల్లిదగ్గరకు వెళ్ళి "అమ్మా మనం వెంటనే హరిద్వారం పోవాలి! నా మనస్సులో నేను భరింపరాని బాధ తయారయింది. గురుదేవులను చూడకపోతే నాకు ప్రాణాలు నిలువవు. ఎల్లుండి ఉదయం ఇద్దరం కలిసి స్వామీజీదగ్గరకు ప్రయాణం!" అన్నాడు.

రంగనాయకమ్మగారు తెల్లబోయి కొడుకును చూచి "నాన్నా! స్వామీజీ శిష్యరికం స్వామిజీ వారిచ్చిన ఆదేశాలను పరిపాలించటంలో లేదు కాబోలు. ఇంత మనస్సును లోబర్చుకోలేని వాడవయ్యావేమిటిరా నాన్నా?" అన్నది.

శ్రీనాథమూర్తి సిగ్గుతో మోము వంచుకొన్నాడు. "ఏదో మనస్సులో ఆవేదనతో అన్నాను. నాకు అన్నం పెడ్తావా?"

రంగ: మడికట్టుకు రారా! హేమ వచ్చినట్లుంది. నాతో చెప్పకుండా నే వెళ్ళిపోయిందేమిటిరా?

శ్రీనాథ: హేమ వచ్చింది. నాతో మాట్లాడుతూ కూర్చుంది. ఏదో కాస్త వాదనవచ్చి కోపంతో వెళ్ళిపోయింది.

రంగ: దానితో నీక స్తమానం వాదనెందుకురా నాన్నా!

శ్రీనాథ: అమ్మా హేమ ఈనాటిపిల్ల, ఎం. ఏ. కూడా! ఏ విషయమూ వాదించి ఒప్పించాలి. వాళ్ళ మనోగతులు వేరు. అందుకని ప్రతివిషయం

ఆలోచించి హేమను నేను మంచి అనుకున్న దారిలో పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాను. ప్రయత్నం నెగ్గదేమో అన్న నిరాశ నాకు లేక పోలేదు!

రంగ: ఏమోరా నాన్నా! నాకు మీ పద్ధతులు ఏమీ నచ్చవు. ఏమిటో అంటారు. ఏమో చేస్తారు. ఏమి అనబోతారో, ఏమి చేయబోతారో, మాకు ఏమి ఆలోచించినా మనస్సుకు తట్టనే తట్టదు.

శ్రీనాథ: అమ్మా! నేను ఏమీ చెప్పలేను. కైలాసేశ్వరుని ధ్యానించుకుంటూ కూర్చుంటాను. ఆతర్వాత ఆయన ఇచ్ఛ!

అని శ్రీనాథమూర్తి భోజనం చేశాడు.

మూడురోజులు ఎడతెగని ప్రార్థన చేసుకుంటూ ఉండేవాడు. బుద్ధమూర్తి వెనక ఉన్న గదిలోనికిపోయి తలుపు వేసుకొని గంటలు ఉండేవాడు.

హేమ తనపై కోపగించి అతివేగంతో వెళ్ళినరోజు ఆదివారం. ఆ ఆదివారం తర్వాత బుధవారం రోజున, చటుక్కున కల్పమూర్తి కారువేసుకొని ఎనిమిది గంటలకు త్యాగతి ఇంటికి వచ్చాడు. "త్యాగతిగారూ! ఒకసారి ఈలా వస్తారా! అత్యంత రహస్య విషయం మాట్లాడాలి" అన్నాడు.

త్యాగతి "ఏమిటదిః" అని అడుగుతూ కల్పమూర్తితో వరండాలోకి వచ్చాడు.

కల్ప: హేమను, తీర్థమిత్రుడు ఎక్కడికో తీసుకుపోయాడు.

త్యాగతి గుండె ఆగిపోయింది. 'ఆఁ!' అన్నాడు. ఆతని మెదడులో మహా రౌద్రాగ్ని జ్వాల లొక్కసారి గుప్పుమన్నాయి.

ఆ అత్యంత విషాదసంఘటన సమయంలోనూ భయంకర యుద్ధం ముందు ఏమీ చలించని సేనా నాయకుడిలా ఆతడు ఒక్క సెకండులో గంభీర శాంతి వహించాడు. "ఈ సంగతి ఎవరికీ తెలియలేదుగదా!"

కల్ప: ఎవ్వరికీ!

త్యాగ: మీకెవరు చెప్పారుః

కల్ప: తీర్థమిత్రునీ హేమను తీసుకువెళ్ళినటాక్సీ మనిషీ, వినాయకరావుగారి డ్రైవరూ కలసి మా యింటికి వచ్చారు.

త్యాగతి: వాళ్ళెక్కడకు వెళ్లినట్లుః

కల్ప: బొంబాయి మెయిలు ఎక్కారట!

త్యాగతి: ఎలా తెలిసిందిః

కల్ప: టాక్సీవాడికి ఏదో అనుమానంవేసి సెంట్రల్ స్టేషనులో వాళ్ళిద్దరూ సామాను పట్టించుకుని లోనికి వెడుతూంటే వాళ్ళిద్దరూ చూడకుండా లోపలికి వెళ్ళి బొంబాయి మెయిలులో ఎక్కుతూండగా చూశాడట! ఆవెంటనే వాడు మన హేమగారి డ్రైవరుగారింటికి వెళ్ళి తన అనుమానం చెప్పాడట. వాళ్ళిద్దరూ హేమగారింటికి వెళ్ళి అక్కడ లోకాన్ని కనుక్కుంటే, లోకం వెళ్ళి హేమ గదిలో చూస్తే హేమ గదిలో బల్లమీద, లోకం పేరుతో ఓ కవరుందిట. ఆ కవరులో తాను తీర్థమిత్రుని గాంధర్వం చేసుకో

బోతున్నా [illegible] చెప్పవలసిం
వని [illegible] టాక్సీమీద మా
ఇంటికి [illegible] వచ్చాం!
త్యా: [illegible]
కల్ప: నా [illegible]

శ్రీనాథమూర్తి ఒకసారి [illegible] కైలాసేశ్వరుని ధ్యానించాడు. ఒకసారి శకుంతలను ధ్యానించాడు! [illegible] మూర్తి [illegible] లో గుంటకల్లు వరకూ వెళ్ళివచ్చే [illegible] పెట్రోల్ సిద్ధంచేయి. [illegible]! ఇంటిదగ్గిరకుపోయి మా అత్తగారితో [illegible] అంతా తిరుపతి కొండమీద వెళ్ళి వద్దామని బయలుదేరామని [illegible]. [illegible] నీదగ్గిర డబ్బు ఉంటే [illegible] రెండువందలున్నాయి అవి పట్టుకువస్తున్నాను" [illegible] వస్తాను.

31

ఆరాత్రి బొంబాయి మెయిలు బయలుదేరడం [illegible] -45 గంటలకు! అందుకై హేమ పగలు పదిగంటలనుండి [illegible] ఉంది. తన పేరున బాంక్‌లో ఉన్న [illegible] రెండూ [illegible], మూడు వేలకూ ఉన్నాయి. [illegible] ఇంటిదగ్గిర తన స్వంత ఇనపపెట్టెలో పదమూడువేల [illegible] రూపాయ లున్నాయి.

ఆ పదమూడు వందలలో నాలుగువందల రూపాయలు తీర్థమిత్రునికిచ్చి బొంబాయికి రెండు [illegible] కొని రిజర్వుచేయించమంది.

తీర్థమిత్రునికి ఇచ్చిన నాలుగువందలు [illegible] తక్కిన తొమ్మిదివందలూ ఇంకా అయిదు వందలతో తోలుపెట్టెలు [illegible] హోల్డ్‌ఆల్ దిండ్లు దుప్పట్లు తువాళ్ళు చీరలు జంపర్లు [illegible], బాడీలు, జేబురుమాళ్ళు వగైరా సామానెంతో [illegible]. అవన్నీ తీర్థమిత్రుని [illegible] చేయమంది.

జంపరువగైరా మంగళవారమే అర్జెంటుగా [illegible] ఏర్పాటుచేసింది. ఇంటిదగ్గిరనుంచి ఒక వస్తువూ తీసుకుని [illegible] లేదు. అనుమానాస్పద మౌతుందని ఆమె [illegible]. అప్పటికీ కొన్ని [illegible], జంపర్లు, అలంకారపు పెట్టెలు చిన్నవి అన్నీ [illegible] తీర్థమిత్రునికి [illegible] వేసింది.

... ...

ఆదివారం సాయంకాలం తాను తీర్థమిత్రునితో చెప్పినట్లుగా హేమ బయలుదేరి అతణ్ణి సైదాపేట రైలుగేటు దగ్గిర కలుసుకొని చెంగల్పట్టుదారి పట్టించింది తన కారును.

తీర్థమిత్రుడు హేమ [illegible], ఈ లోకంలో లేదు ఏదో మహామన్మథలోకంలో [illegible] ఎగర [illegible] యన పతాక ఆకాశంలో కామదేవ లోకానికి సమీపంవరకూ విజృంభించి

పోయింది. అతనిపై మన్మథుడు మామూలు పూలబాణాలు వేయలేదు. ఇప్ప పువ్వులు, గసగసాల పువ్వులు, నాభిపువ్వులు, కసింతపువ్వులు, పుంఖాను పుంఖాలుగా డబ్బాటు వర్షంగా కురిపించాడు. అతనికి మదనజ్వరం 112 డిగ్రీలవరకు వెళ్ళింది.

ఇదివరకు తాను మన్మథ మహాసామ్రాజ్య నిర్మాణం చేయడంలో పొందిన విజయాలు ఏగ్రీసు టర్కీ యుద్ధమోవంటివి. ఈరోజు పొందబోయే విజయం 1914 యుద్ధంవంటిది. ఈ హేమకుసుమసుందరీ దేహమే తాను నిర్వహింప బోయే కామ రాజసూయయాగానికి యజ్ఞవేదిక. తనలోని కందర్ప రసజ్ఞత ఇంధనాలు. అందుకు మంత్రాలు తానూ హేమా మాట్లాడబోయే ప్రణయ వాక్యాలు. తనకు వచ్చే పురోడాశము హేమ మెత్తటి గులాబీ మొగ్గల పెద వుల్లోని సుధారసము. ఈ రాజసూయానికి బలి త్యాగతి శిశుపాలుడు. ఉడికి పోయే దుర్యోధనుడు కల్పమూర్తి.

సాయంకాలం కలియుగ మన్మథునిలా వేషం కైసేసుకొని, ఒళ్ళు చెక్కు చెదరకుండా ఉండాలని ట్రిప్లికేనునుండి టాక్సీవేసుకుని తీర్థ సైదాపేటచేరాడు. సాయంకాలం ఆరుగంటలకు హేమ తనకారుతో చక్కావచ్చి తలుపు తెరచి తీర్థమిత్రుని ఎక్కమని, మళ్ళీ కారు నడుపుకుని చెంగల్పట్టు దారిపట్టింది. అతి వేగంగా నడుపుకుంటూ పదిహేను మైళ్ళువెళ్ళి కారు ఆపుచేసి దిగింది. తీర్థ మిత్రుడూ దిగాడు. 'తీర్థ! నేనూ, నువ్వూ కలిసి బొంబాయి ప్రయాణం! నేను నీతో రావడం నా ఆవేదన చల్లార్చుకొనడానికే! అయినా నాకు యిష్టం వస్తే, నీకు నేను పెళ్ళితంతులేని భార్యను అవుతాను. అది బొంబాయిలో. అక్కడయినా నా ఇష్టంవస్తేనే! ఆ విషయంలో నేనేమీ నిశ్చయానికిరాలేను. నేను నన్ను నువ్వు ముట్టుకోవచ్చు నన్నదాకా ముట్టడానికి వల్లకాదు. ఇవి నా షరతులు. ఇష్టం అయితే సరే అను, లేకపోతే, తిరిగి వెళ్ళిపోదాం' అన్నది.

తీర్థ: నాకు పరమఇష్టం! ఓహో నా తపస్సు ఎన్నాళ్ళకు ఫలించింది. ఈలోగా ఒక్కసారి...

హేమ: ఛట్! వెధవ మొగతనం నువ్వూనూ! నేనన్నమాటలు అతినిశ్చయంతో అన్నవి!

తీర్థ: సరే, సరే! కాని ఓస్వప్నరాణీ! ఓ మహోజ్వల...

హేమ: ఫూల్, నోరుముయ్యి, నాకు ఈ ఉప్పచప్పని, దొంగమాటలు అక్కరలేదు. వెనక్కుపోదాం.

అంటూ హేమ కారు ఎక్కింది. తీర్థమిత్రునికి వేయి మధుర కలశాలు అతని తలపై దేవతలు గుమ్మరించినట్లయింది. ఏలా ఎక్కి కారుమీద కూర్చు న్నాడో హేమకు దగ్గరగా జరిగి ఆమెను అంటుతూ కూర్చున్నాడు.

'తీర్థ దూరంగా జరుగు! నా మాటలు వేళాకోళం కాదు!' అని పళ్ళు బిగించి హేమ అన్నది.

కథ అడ్డంగా తిరుగుతుందేమోనని తీర్థమిత్రుడు దూరంగా జరిగి కూర్చున్నాడు.

హేమ మైసూర్ పేట దగ్గిర ఉడయారు నది వంతెనమీద కారు ఆపుచేసి తీర్థమిత్రుని దిగమని 'త్వరగా! నేను నీచేతికి టిక్కెట్లు వగైరాలకు డబ్బు ఇస్తాను. మనం బుధవారం ప్రయాణం. ఈలోగా సోమ మంగళవారాలు బీచిదగ్గిర కలుసుకోవడం. అక్కడ నా సామాను నీకు అందిస్తాను' అని చెప్పింది.

ఆమె ఏర్పాట్లు ప్రకారం అన్నీ జరిగాయి కాని రైలు కదలడంతోటే, ఆమె చుట్టూ ఉన్న సర్వప్రపంచం ఒక్కసారి కుంగినట్టయింది.

రైలు చక్రాలు తిరిగిన కొలదీ, వానితోపాటు ఆమె ఆలోచనల భ్రమణమూ ఎక్కువైంది. రైలు చక్రాలు పట్టాలమీద నడుస్తాయి. ఆమె ఆలోచన చక్రాలు శూన్యంలో నడుస్తున్నాయి.

రైలుక్రింద చప్పుడుకూ, ఆమె హృదయం చప్పుడుకూ ఎక్కడా శ్రుతి అందడంలేదు.

తీర్థమిత్రుని మొగంవైపు చూడలేకపోయింది.

రైలు ఎక్కడకు పోతోంది? ఈ రైలూ ఇంకో రైలుని ఢీకొని ముక్కలై పోతుందా? అందులో తానూ ఖండఖండాలుగా పడి ఉంటుందా?

32

రైలు అతివేగంగా పరుగుపెడుతున్నది. చిన్న పేటలు వెనక్కు మెరుపులా మాయమౌతున్నాయి. చిన్న స్టేషనులు కనబడటం ఇంతట్లో మాయమవటం! కొత్తకాలం అవడంవల్ల ఇంకా చీకట్లు రానేలేదు.

స్త్రీలకు భయంలేదా? ధైర్యంలేదా! ఇలా ఒక పురుషునితో పారిపోవడమా? చెన్నపట్నంలోనే ఉండి, తాను తనకిష్టమువచ్చిన పురుషునితో నిర్భయముగా ఎందుకు జీవించలేక ఈలా రహస్యంగా దొంగలా ఈ తీర్థమిత్రునితో పారిపోవడం? అని హేమకు తిరిగితిరిగి ఆ ఆలోచనే వచ్చింది.

తాను తలిదండ్రులకు భయపడింది, త్యాగతికి భయపడింది. స్నేహితులకు భయపడింది. త్యాగతా? తనతల్లిని కూడా తీసుకు దుఃఖాన్నుండి పారిపోయాడు. ఒక్కడూ తిరిగాడు. నీరసించిన మనస్సుతో సుశీల అనే ఆ అమ్మాయితో ఒకసారి...! అన్నీ పురుషునిలా చేశాడు. అదీ పురుషత్వం! ఏదో ఆశయం పెట్టుకున్నాడు. దానికై ఆస్తులమ్మాడు. దేశాలు తిరిగాడు. మనస్సులో వచ్చిన భావాలన్నీ తనకు వ్రాసి చూపించాడు.

తానో! పిరికిపందలా ఈలా పారిపోయి వస్తోంది! తల్లిదండ్రుల సంగతి ఆలోచించిందా? వాళ్ళు తనమీద సర్వభారమూ ఉంచి, తనకు సర్వస్వతంత్రాలూ ఇచ్చి తనకై బ్రతుకుతూ ఉంటే వాళ్ళ విషయం ఆలోచించకుండా...!

ఎందుకు ఇల్లా తాను తీర్థమిత్రునితో పారిపోయి వస్తూన్నట్లు! తనసర్వస్వం వదలి, ఆతన్ని అనుసరించేటంత ప్రణయం తీర్థమిత్రుడంటే ఉన్నదా?

ఓ హేమా! నువ్వు వెఱ్ఱిదానవు, నువ్వు చచ్చుదానవు! నువ్వు జజ్జమ్మవు. మగవాళ్ళకోసం ప్రాకులాడే జావకడి ఆడదానవు! మగవాడి చూపులు నిన్ను

ఆనందంతో చూస్తే నువ్వు ఉప్పొంగిపోతావు! మగవాడి కోటు చివర నీ చీరను స్పృశిస్తే నువ్వు స్వర్గలోకం అందుకున్నా ననుకుంటావు! హేమకు తలతిరిగింది!

తాను చదివిన చదువు దద్దమ్మ చదువు! ఎవరైనా చదవగలరు. ఎవరైనా పరీక్షలలో నెగ్గగలరు! ఒక్క గొప్పచిత్రమైనా వేయలేకపోయింది. ఒక సంగీత సభ పండితుల ఎదుట చేయలేకపోయింది. ఒక్క గ్రంథమైనా రాయలేకపోయింది. తనకంటె లోకేశ్వరినయం. పరీక్షలలో జయముంది, పాఠశాలోపాధ్యాయిని అయి వంగోలులో ఉన్న తన బీదకుటుంబానికి డబ్బుపంపి పోషిస్తోంది. రేపు నిశాపతిని, జగత్ ప్రఖ్యాతికన్న జగపతిరావును పెళ్ళిచేసుకో గలుగుతోంది! ఇంక భాగ్యవంతుల బాలిక అయిన తాను తండ్రి తనకై పెంచిన డబ్బు చచ్చుపుచ్చు కర్చులుచేస్తూ, రక్తంపీల్చే దోమ జీవితం జీవిస్తోంది.

ఓహో ఏమి గొప్ప ఆడది? స్త్రీజీవితం తానట ఉత్తమం చేయడానికి... సంకల్పించుకొన్నదట!

తనకోసం చెన్నపట్నం మకాం పెట్టుకొని, ఒక్క మాటవల్లనైనా, ఒక్క చూపువల్లనైనా, ఒక్క చేతవల్లనైనా మనస్సుకు ఈషన్మాత్రం నొప్పి కలిగించకుండా, తన్ను దివ్యప్రేమ కాంతితో నింపిన తన బావ అంటే వెర్రికోపం పడి, చెవులమీద కోపంతో ముక్కు కోసుకొన్నట్లు తానీ తీర్థమిత్రునితో, ఒక అతి బలహీనురాలైన ఒక స్త్రీ లేచి పారిపోయినట్లు లేచి వెడుతోంది.

తన తలిదండ్రులు ఈ సంగతి గ్రహించగానే చచ్చిపోయేమాట నిశ్చయం! అనుమానం లేదు. ఎంత చక్కని కూతురు తాను? ఎంత గొప్ప కూతురు! తాను ఆ వరరుద్రమదేవి అనుకొంది! తాను అపరమృత్యుదేవి!

తాను తీర్థమిత్రుని నిజంగా ప్రేమిస్తోందా? తీర్థమిత్రుణ్ణి ఏమీ అనకూడదని తన బావతో దెబ్బలాడి వచ్చి, ఇతనితో తాను లేచిపోతోంది.

మహాప్రళయం లోకాన్ని ఆవరిస్తుంటే, తాను చేయవలసిన కర్తవ్యం ఆలోచించుకోలేదు. పైగా ఒక నీరసపు ఏకాంకికి రాని పురుషులను తిట్టించింది. ఛీ! హేమా! నువ్వు పరువులేనిదానవు! ప్రతిష్ఠలేనిదానవు! నీవన్నీ వట్టి డాంబికాలు! నీ ఆవేశాలు, నీ కోపాలు, నీ గడబిడలు, నీ సంవత్సరాది ఉత్సవాలు ఒక పిచ్చిదాని చేష్టలు.

పెద్దకూతురు పోతే, నిన్ను దేవకన్యలా పెంచిన తలిదండ్రుల విషయం ఇంతైనా ఆలోచించని అతి అమానుష, స్వలాభపూరిత హృదయాంకల రెండవ కూతురవు! నీ అందం నువ్వు చూసుకున్నావు! నీ డాబులు నువ్వు కులుకు కున్నావు! నువ్వు నిన్ను చాటుకున్నావు! నువ్వు రాక్షసివి! పిశాచివి!

తన తండ్రి పువ్వులా పెంచాడు. తల్లి లోభి తన ధనాన్ని కాపాడుకొనేటట్లు తన్ను కాపాడింది. వారికి తానేమి ప్రతి ఇచ్చింది?

కల్పమూర్తి తుక్కకన్న, గుజ్జుంకన్న ఎక్కువగా తన్ను అనుసరించాడు. తన కనుసన్నల ఆజ్ఞను ఒక పూర్వకాలపు సుల్తానుఆజ్ఞలను బానిసలు నిర్వర్తించినట్లు నిర్వర్తించాడు.

త్యాగతి మహోన్నత పురుషుడు! తన అక్క పేర లలితకళాశాల నిర్మిస్తా డట! ఆతడు పర్వతము, మహానది, సముద్రము, నిర్మలాకాశం!

ఇంతమంచి ఉత్తములను ఏడిపించి తాను సజ్జన ఈ తీర్థమిత్రునితో పారి పోయి వస్తోంది!

తీర్థమిత్రుడంటే తన కేమీ ప్రేమలేదు! లేదని నిశ్చయం! ఎందుకని ఇతనితో... ఈలా.. లేచిపోవడం?

కల్పమూర్తీ! నీతో లేచిపోతానంటే, అతడు ప్రాణం వదిలేస్తాడు! త్యాగతితో అంటే ఒక చిరునవ్వు నవ్వి చంటిబిడ్డను మారాము తీర్చినట్లు తీరుస్తాడు.

ఈతడు పంకలాంటి బిడ్డల సంగతి ఆలోచించక, బంగారు బొమ్మలాంటి భార్య విషయం తలపెట్టక తనతో కామవాంఛ తీర్చుకోడానికి, 'రా!' అంటే సిద్ధమై వచ్చాడు! తానో?

తాను దేశసేవ చేస్తుందట! మానవసేవ చేస్తుందట! తాను బోల్షివిక్కట! స్టాలిన్, లెనిన్, మార్క్సుల మానసిక శిష్యురాలట! పరిశుద్ధమైన అగ్నిలాంటి బోల్షివిజానికి ఈ కళంకం ఎందుకు ఆపాదించడం?

తన త్యాగతి తన త్యాగతా? ఛీ! అలా అనుకోడానికి తనబోటి దద్దమ్మ తగునా?

ఛీ! ఛీ! తన ఈ చచ్చు ఆలోచన లేమిటి? ఏం తప్పుచేశానని! తన ఇష్టం—తన రాజ్యం—ఎవరయ్యా ఈ విశాలప్రపంచంలో తాను చేసిన పనిని తప్పు అని అనగలవారు?

ఈ సంఘమట! పాడు సంఘం! ప్రతివ్యక్తి స్వాతంత్ర్యానికీ అడ్డం. తానొక పెద్ద డిక్టేటరా? మనుష్యుల జీవితాలు, కుటుంబాల జీవితాలు తన రాక్షసిచేతుల్లో నలిపివేసే భయంకర ఢాకిని ఈ సంఘం!

ఎన్నివిధాల ఈ సంఘాన్ని నాశనం చేయాలో అన్నివిధాలా చేయాలనే కాదా తానీ రకంగా చేస్తున్నది. అందులో ఈ సంఘం స్త్రీపురుష సంబంధం విషయాల్లో మరీ మహామరణ పిశాచా! ఆ విషయంలో ధైర్యమున్న వీరనారులు ఏది సంఘం వద్దంటుందో అది అల్లాచేసి సంఘాన్ని నాశనంచేయాలి! సంఘంలో అరాజకత్వం తీసుకురావాలి! ఆ సంఘ రాక్షసత్వానికి ఎవరు తోడుపడతారో వారు ఎవరైనా సరే నాశనం కావాలి! తన తండ్రి నాశనం కావాలి! తన తల్లి నాశనం కావాలి! ఆమె బిడ్డలు నాశనం కావాలి! కల్పమూర్తి, లోకేశ్వరి, సోఫీ అంతా నాశనం కావాలి, తీర్థమిత్రుడు నాశనం కావాలి! తానొక్కత్తే ఈ అఖండ స్మశానంలో ఈ మండేకొష్టాలు, ఈ కుళ్లే శవాలమధ్య నుంచొని, కొత్తసంఘం సృష్టిస్తుంది!

ఆహా అందుకు పురుషు డేడీ? ఎవరు? తామా లోకంతోపాటు—చావనీ—చావనీ—కొత్త సంఘం—

రైలు వేగంగా వెడుతూ చెవులు గింగురంటూ కూతకూసింది. హేమకు మెలకువ వచ్చింది. ఒక్కసారిగా లేచింది! నూటఇరవై రూపాయలు విలువ

గల తన చేతిసంచి తీసింది, —ఏదో వెడనవ్వు, వికారపు మెరుగులు ఆమె మొగం ప్రసరించి, ఆమె మోమును భయంకర రేఖలతో నింపాయి. ఆ సంచి లోంచి వందరూపాయలవి నాలుగు నోట్లు తీసింది. అవి, చేతితో పట్టుకుంది. రైలుపెట్టె తలుపుతీసి గుమ్మందగ్గర నిలుచుంది.

రైలు తిరువళ్లూరు స్టేషనులోకి వచ్చి నిలిచింది. హేమ తలుపు తీసి నప్పుడు తీర్థమిత్రుడు హేమువైపు చూచి, 'జాగ్రత్త హేమూ!' అన్నాడు. హేమ అలా నుంచోడం చూశాడు. నోట్లు మాడలేదు.

ఇంతలో గార్డు ఈలలు స్టేషను గంటలు మ్రోగాయి. రైలు కదలడం ప్రారంభించబోయే ముందు, హేమ గుమ్మంలో నుంచే తీర్థమిత్రుని వైపు తిరిగి 'క్షమించవోయ్ నన్ను! నేను పిరికిదాన్ని. ఇవిగో ఈ నాలుగు వందలూ!' అంటూ ఆ నోట్లు సీటుమీదికి విసిరివేసి, క్రిందికిదిగి తలుపువేసి, తనసంచి చేతిలో విడిగా పట్టుకొని ఉన్న రైలుపెట్టె తాళంచెవితో రైలుకదిలి వెడుతుండగా తాళంవేస్తూ 'నువ్వు దిగకు! నేను వెడుతున్నా! నాకు ధైర్యం చాలదు! పైగా నీమీద నా కేమీ ప్రేమలేదు!' అంటూ రైలు వేగంకాగా ప్లాటుఫారంమీద నిలుచుండిపోయింది.

33

రైలువేగం ఎక్కువైంది. తీర్థమిత్రుడు తెల్లబోయాడు. వెంటనే హేమ దిగిన గుమ్మందగ్గిరకు వచ్చి, తలుపు లాగితే రాలేదు. కిటికీలోనుంచి తొంగి చూశాడు. హేమ ప్లాటుఫారం మీదనుంచి స్టేషనులోనికి వెడుతూంది.

రాక్షసి! పిశాచి అల్లా తన్ను అవమానపరిచి పారిపోయింది! ఈ మూడు రోజుల పని ముక్కలే! ఈలాంటి దొంగస్త్రీలను పాడుస్త్రీలను బలవంతంగా పాడుచేసి నాశనం చేస్తేగాని, లోకం బాగుపడదు. తన మగతనానికి తీరని అవమానం వేసింది. పోతేపోనీ ఏవో నాలుగువందల సంపాదన అయింది! ఈ పెట్టెలూ మొదలయిన హేమా సామానూ తనదే! రాక్షసి!

... ...

హేమ రైలు కదలగానే, వెనక్కు పోయింది. తిరువళ్లూరునుంచి ఎనిమిదింటి లోకబండి, ఎనిమిదిన్నరకు ఒక బండి చెన్నపట్నం పోతాయి. ఇప్పుడైంది గం. 7-40 లు ఆమె గడియారం చూచి, వెంటనే టిక్కెట్లు అమ్మే స్థలానికిపోయి మదరాసుకు సెకండుక్లాసు ఇమ్మని, కొనుక్కొని, తిన్నగా అవతలి ప్లాటుఫారము మీదకు వంతెన మీదనుంచి దాటి అక్కడ సిద్ధంగాఉన్న బండిలో స్త్రీల రెండవతరగతిపెట్టె ఎక్కి కూర్చుంది.

ఆ పెట్టెలో ఇద్దరు యూరోపియను బాలికలెవరో ఉన్నారు. వారిద్దరూ హేమువైపు తేరిపార చూచారు. ఒకామె హేమను చూచి 'మీరేనా, స్త్రీల టెన్నిస్ పందెంలో సోఫీగారితో కలిసి మొదటిగా వచ్చింది' అని అడిగింది.

'అవును' అని హేమ నెమ్మదిగా అన్నది. ఆ ముక్కలు మండిపోయే హేమ హృదయాన్ని చల్లార్చినాయి. ఆమెకు కంటినీరు తిరుగబోయింది.

కాని అతికష్టంతో ఆ అశ్రువులు కళ్ళవెంటే ఆపుచేసికొని, ఒక చిరునవ్వు నవ్వింది.

బొంబాయి మెయిలులోంచి దిగడంతోటే, హేమకు కోటిబరువు తలపైనుండి దొర్లి పాతాళంలో పడినట్లయింది. ఆమెకు కలిగిన స్వేచ్ఛాభావం స్వచ్ఛమైంది. ఆమె ఎన్ని యుగాలనుంచో తన్ను కట్టిన గొలుసును తానే నిశిత మహాపరశువుతో ఖండించినట్లయింది. ఏ బానిసత్వాన్నుండి తన్ను తాను విముక్తి చేసుకుంది? తననుండి తన్నే విముక్తి చేసుకున్నానని ఆమె ఆనందంతో ఉప్పొంగింది.

తానే స్పష్టం తెల్పని, అర్థంకాని కుదురుకనని భావశృంఖలాలను వేసుకొని తన చేతులకు, కాళ్ళకు, హృదయానికి, మనస్సుకు, జ్ఞానానికీ లంకెలు పోగుచేసుకొంది. తనచుట్టూ తానే గోడలు కట్టుకుంది.

తన బావ త్యాగతి ప్రోత్సాహంవల్ల, ఎన్నో వేదాంతగ్రంథాలు చదివింది. అవి తన మెదడులో అరగలేదు. భౌతికంగా స్వేచ్ఛ ఎవ్వరికీ లేదు. తాను తండ్రికి కుమార్తె కాకుండా ఎలా ఉండగలదు. ఆయన వెనక భట్టిప్రోలువారి తరాలెన్నో ఉన్నాయి. తనకూ తన తల్లికీ ఉన్న సంబంధమూ అంతే. తాను భారతీయ నారి కాక ఎట్లు? తన బంగారుదేహం పాశ్చాత్యాచ్ఛాదన శరీరం ఎల్లా అవుతుంది? ఈలా ఎవరికైనా కుటుంబ, సంఘ, జాతి, దేశాల లంకెలుండనే ఉంటాయి. గాలి, నీరు, భోజనం లంకెలు! దేశకాల పాత్రలు లంకెలు! 'ఇంక భౌతికమైన స్వేచ్ఛ అంటే ఈ లంకెలతో శ్రుతిసామ్యస్థితి కలిగి ఉండడమే' అన్న త్యాగతి మాటలు అఖండ సత్యవాక్యాలు.

ఎవరైతే ఆ సామరస్యం కావాలనే పాడుచేసుకుంటారో వారు తమకు తామై నిజమైన శృంఖలాలు తగిలించుకొంటారు. మనం చైతన్య రహితంగా పడిఉండడం అర్థంలేని స్వేచ్ఛ. చైతన్యం రాగానే ఆ స్వేచ్ఛకు మనమే భంగం కలిగించుకొని శ్రుతిని సమకూర్చుకుంటే మాట్లాడుతాము, నడుస్తాము. ఆ శ్రుతి పోతే తల్లక్రిందుగా పడతాము. అడవి పెరగడం అయిను నిమిషాలు. అడవి భూమిని వ్యవసాయభూమిగా చేయడం, ఆ భూమిని వ్యవసాయభూమిగానే ఉంచడం ప్రకృతికి అసత్యస్వేచ్ఛ తీసివేసి, నిజమైన స్వేచ్ఛ ఇవ్వడం, స్వేచ్ఛ అంటే మెదడును ఇష్టంవచ్చినట్లు పోనివ్వడం కాదుగదా. అయితే అది పిచ్చి అవుతుంది. కట్టుబాటులు నియమాలు నిజమైన స్వేచ్ఛ!

స్త్రీకూడా దేశానికి ప్రపంచానికి అభ్యుదయ కృషి అర్పించాలి. అది నియమాలతో జరగాలి. రైలుపట్టా తప్పితే రైలుకు స్వేచ్ఛలేదు. ఆవిరి ఇంజనులో లేక ప్రపంచం అంతా ప్రవర్తిస్తే దానికి స్వేచ్ఛా? మనుష్యునికీ అంతే!

తన నిరర్థక జీవితానికి ఈ శుభముహూర్తాన్నుంచీ స్వస్తి! తన శ్రీనాథమూర్తి బావతో కలిసి...తన శ్రీనాథమూర్తి బావా! ఉత్తమపురుషుడు తనబావ అంటేనే ఇన్నాళ్ళనుంచీ తాను పూజించింది. అతన్నే తాను ప్రేమించింది. అతడే తన కుడిచేయి. అతడే తన జీవితానికి తరణి.

అలాంటి బావను తాను ఎన్నిరకాలుగా బాధించింది. అతనితో చేయించ రాని పనులు చేయించింది. అతని మనస్సు నొప్పించింది. తనవంటి తుచ్ఛురాలిని అతడు స్వీకరిస్తాడా? అతని ప్రతిఅణువూ తాను ప్రేమించింది. అతని ప్రతిమాటా తాను ప్రేమించింది. ఆ ప్రేమకాంతిలో తాను నిల్చోలేకపోయింది.

'ఇప్పుడు టెన్నిస్ ఆడుతున్నారా? ఈ ఏడు టెన్నిస్ పందేలలో ఆడ్తారా? నిరుడు మీరూ ఒక పొడుగు పెద్దమనిషి, స్త్రీ పురుష జట్లు పోటీ పందేలలో మొదటి బహుమానం పొందారు కాదూ!' అని ఆ యూరేషియను బాలికలలో ఒకామె అడిగింది.

రైలు విల్లివాకం వచ్చింది. 'అవునండి ఈ సంవత్సరం పందేలలోనూ పాల్గొనాలనే ఉంది' అని హేమ అన్నది. ఏమిటీ మధ్యమధ్య స్వప్నభంగం అని హేమ అనుకొంది. కాని వారూ తన బావను గూర్చిన స్వప్నంలో భాగమే అయ్యారు.

శ్రీనాథమూర్తి బావ ఎంత చక్కని టెన్నిస్ ఆడ్తాడు. అతన్ని ఈ ఏడు ప్రోత్సాహించేసి, టెన్నిస్ తాను ఆడించగలుగునా? ఛీ ఛీ ఎలాంటి పిచ్చి ఆలోచనలు? అతన్ని నానా దుర్భాషలాడి అతని ప్రేమను కాలితో తన్ని, ఒక హీనపశువులా, స్త్రీ ప్రేమను ఏ మాత్రమూ గౌరవంతో చూడని, ఒక నరనామక పశువుతో లేచిపోయి, అతనికి తన దేహం యావత్తూ అర్పించడానికి సిద్ధమైన తన్ను తనబావ దగ్గిరకు రానిస్తాడా? రానివ్వకేం! ఒకనాడు సుశీల నాతడు చేరదీయలేదా?

ఆ చేరనియ్యడం, ప్రభుత్వంవారి రత్నవంటిది. ఆ బాధనుంచేగా అతడు దేశాలన్నీ తిరిగి కైలాసం పారిపోయాడు!

ఇప్పుడాతడు సంపూర్ణ పురుషుడు-ఆతనికి కావలసింది సంపూర్ణ స్త్రీ. తాను పదోవంతు స్త్రీయైనా కాదు.

ఇంతట్లో రైలు పెరంబూరు వచ్చింది!

రైలు చెన్నపట్నం చేరుతోంది. తాను పారిపోయిన సంగతి తన నీరసపు కాంక్షలు తలిదండ్రులకు తెలియలేదుకదా! తలిదండ్రులకు ఆవార్తపిడుగులా పోకి నాశనం చేయలేదుగదా!

లోకేశ్వరి ఏమనుకుంటుంది? కల్పమూర్తి ఉత్తముడు, అతడేమనుకుంటాడు? ఒకరిని గురించి ఒకరు ఏమనుకుంటారు? ఏమనుకుంటే ఏమి? 'ఏమనుకుంటారో!' అనే నీరసభావం భయం లోకాన్ని పూర్వకాలం నుంచీ తగలేసింది? మహాత్మా గాంధీజీకి లోకం ఏమనుకుంటుంది అనే ప్రశ్నలేదు. మనస్సు నిర్మలంగా ఉంచి, మన నడవడిని మనమే నిర్ణయించుకోవాలి. ఏమనుకుంటుంది లోకం? అన్న గుడ్డి భయం పనికిరాదని ఎన్నిసారులో అన్నాడు!

తానూ తన జీవితంలో తన్ను పరిశోధించుకుంటున్నది.

34

ఈ టెన్నిస్ తారా ఏవో ఆలోచనలో ఉన్నదనీ, అందుకోసం జవాబులు సరీగా చెప్పటం లేదనీ ఆ యూరేషియను బాలిక అనుకున్నారు. ఎందుకు త్రివెల్లూరు దాకా వచ్చింది ఈమె?

తన జన్మఅంతా ఒక పెద్ద ప్రహసనం అయిందని హేమ అనుకుంది. ఇంత వేళాకోళమై వెక్కిరింతలై ఇంతడబ్బు నీటిలా ఖర్చుచేస్తే కాని నిజం తెలియలేదు హేమకు. కొంతకాలం ఆలోచనలు ఏమీ లేకుండా పడిఉంది.

మదరాసు స్టేషను వచ్చింది. హేమ లేచి, ఆ యూరేషియను బాలికలను క్షమాపణ అడుగుచు తా నత్యంత ముఖ్యమైన కార్యం విషయంలో మనస్సు లగ్నంచేసుకొని ఉండడంవల్ల తాను వారితో మాట్లాడలేక పోతినని చెప్పుకొని, వీధిలోకి వచ్చి తిన్నగా ఒక టాక్సీని పిలిచి, అందులో అధివసించింది.

అప్పటికి రాత్రి 9-30 గంటలయింది. తిన్నగా ఇంటికివెళ్ళి, ఇంటిలో అడుగుపెట్టింది. హాలులో వినాయకరావుగారూ, వారి డాక్టరుగారూ? పలువురు సేవకులు ఉన్నారు. పోర్చిలో కారు ఎవరిదా అంటూ లోపలికివచ్చింది హేమ!

తండ్రి హేమను చూచి! ఒక్క ఉరుకునలేచి 'నాన్నా నాన్నా! ఎక్కడికి వెళ్ళావు?' అంటూ మొగం తిరిగి కుర్చీమీద కూలబడ్డాడు. డాక్టరుగారు రెండడుగులలో వారి దగ్గరకు వెళ్ళి 'ఏమిటండీ ఈగడబిడ వినాయకరావుగారు? మీరు కూడానా?' ఆయన వెంటనే తన మందులపెట్టె కడకు ఉరికారు.

హేమ భయభ్రాంతయై గజగజ వణుకుతూ తండ్రి దగ్గరకు పరుగెత్తింది. డాక్టరుగారు వినాయకరావుగారి ముక్కుదగ్గిర హేమను ఒక సీసా వాసన చూపించమని చెప్పి నాలుగు చుక్కలు 'నక్స్‌వామికా' ఇరవై చుక్కలు 'స్పిరిట్స్ అమ్మోనియం అరొమేటికా' వేసి నీళ్ళుకలిపి, కళ్ళుతెరచిన పినాయక రావుగారిచేత తాగించారు.

హేమ కళ్ళనీరు కారిబోతుండగా 'నాన్నాగారూ ఏమిటీ కంగారు?' అని తండ్రి పక్కను కూర్చుండి అడిగింది. వినాయకరావుగారికే కళ్ళనీళ్ళు తిరిగాయి. ఆయన దీనంగా కుమార్తెవంక చూస్తూ '.మీ అమ్మ చావుబ్రతుకులలో ఉంది నాన్నా!' అన్నారు.

'అమ్మా' హేమకు పట్టరాని దుఃఖం వచ్చింది. ఆమె అనుకున్నట్లే అయింది. ఈ మహావిషాదానికి కంతకూ తానే నాయకురాలు అని ఆమె అమ్మకూ అర్థమైపోయింది కాబోలు. ఏలాఉంది తల్లికి? ఆమె అతిదీనవదనంతో డాక్టరుగారి వైపుకు చూచింది.

డాక్టరుగారు హేమను చూచి, 'ఏం పరవాలేదమ్మా! మీ అమ్మగారిని బ్రతికించే భారం నాది!' అన్నారు. 'నేను లోపలికి పిలువనంపగానే మీ అమ్మగారి దగ్గరకు రా; ఈలోగా మీ నాన్నగారితో మాట్లాడుతూ ఉండు!' అని డాక్టరుగారు లోపలికి వెళ్ళాడు. హేమ తండ్రివంక తిరిగి 'నాన్నగారూ ఏమిటీ గడబిడ అంతాను. అమ్మకు జబ్బేమిటి?' అని అతిదీనంగా అడిగింది.

వినాయకరావుగారు కొమరితవంక తీక్ష్ణంగా చూచి, 'నాన్నా! నువ్వు ఎక్కడనుంచి వస్తున్నావు'? అని ప్రశ్నించారు.

'నాన్నగారూ నన్నిప్పుడేమీ ప్రశ్నించకండి! ఒక్కటే! మీరు నన్ను గురించి అనుమానపడవలసిన కారణం ఏమీలేదు. సర్వదేవతల సాక్షిగా నేను శకుంతల చెల్లెలిని, వెంకట్రామ రాజ్యలక్ష్మమ్మగారి కూతురను. నా దేహము, నా ఆత్మ సీతాదేవి అవతారంలా నిర్మలాలు!' అంటూ దొనదొన కంటినీరు వెల్లువుగా వస్తూవుంటే తుడుచుకొంది. వినాయకరావుగారు మరి మాటాడలేరు. కుమార్తెను దగ్గరగా తీసుకొని గుండెకదుకున్నారు! ఆయన ఒక పెద్ద నిట్టూర్పు విడిచి, నిరభ్యంతరంగా కారిపోయే కంటి నీరును తుడుచుకోవడం మానివేశారు.

డాక్టరు లోపలికి వెళ్ళగానే ఒక నర్సు రాజ్యలక్ష్మమ్మగారికి పరిచర్య చేస్తూ ఉన్నది. డాక్టరుగారు వెళ్ళి మంచందగ్గిర కుర్చీమీద కూర్చున్నారు. రాజ్యలక్ష్మమ్మగారి చేయితీసుకొని, నాడి పరీక్ష చేస్తూ 'రాజ్యలక్ష్మమ్మగారూ! ఇప్పుడూ మీ వంట్లో ఇందాకటికన్న నయమేనా?' అని అడిగారు.

రాజ్య : (నీరసంగా సన్నని గొంతుకతో) నయమేనండీ! ఏంగుకండి నయం డాక్టరుగారూ?

డాక్ట : ఈపాటికి వాళ్ళు వస్తూ ఉండవచ్చును!

రాజ్య : 'ఎవరండి' అంటూ నీరసంగా ఆమె డాక్టరుగారి వైపు మొగం తిప్పింది.

డాక్ట : మనవాళ్ళే!

రాజ్య : మాట్లాడకుండ డాక్టరుగారి వైపు చూస్తుంది.

డాక్ట : మీ నాడి చాలా బాగుంది. అచ్చా! వీరందరూ ఎప్పుడూ తిరగడమే! ఇంకా వచ్చారు కాదేమో?

రాజ్య : ఎవరండి?

డాక్ట : మనవాళ్ళేనండి హేమువాళ్ళూనూ!

రాజ్య : హేమా? హేము...?

డాక్ట : హేము నాతో చెప్పింది! నలుగురం కలిసి ఇక్కడే ఒకదగ్గిర ఊరు మాని పదిలోపుగా వస్తామని ఇంకా వచ్చింది కాదే?

రాజ్య : (మాటలేకుండ తెల్లబోయి చూస్తున్నది.)

డాక్టరు నాడి పరీక్షచేస్తూ, కొంచెం నాడి ఒడుదుడుకు పడడం కనిపెట్టి 'ఆ హేము ఇంకా వచ్చింది కాదు. పోనీ లోకేశ్వరి ఎక్కడకు వెళ్ళిందో? హేము సరిగా పదిలోపుగా వస్తానని నాతో చెప్పింది! త్యాగతిగారూ, ఆమె ఒక కారులో కూర్చుని ఉన్నారు. నర్సూ! నువ్వువెళ్ళి అమ్మాయి వచ్చిందేమో చూడు!'

రాజ్య : అమ్మాయి రాదండి! మీతో పదింటిలోపుగా వస్తానందా?

డాక్టరు : రాజ్యలక్ష్మమ్మగారి మాటలు విననట్లు నటించి, త్యాగతిగారూ ఆమాటే అన్నారు. ఎప్పుడూ నాకు వాళ్ళిద్దరి కారు కనబడింది? చెప్మా అరున్నర కాదు ఆరూ ఇరవై ఇంటికి! అవును ఆరూ ఇరవై ఇంటికే!

నర్సు నెమ్మదిగా లోపలికి వచ్చింది. డాక్టరుగారూ రాజ్యలక్ష్మమ్మగారూ నర్సుకేసి చూశారు.

'త్యాగతిగారూ, మీ అత్తగారిని చూడవచ్చునా అని అడుగుతున్నారు'.

డాక్టరు: త్యాగతిగారూ చూడవచ్చును. హేముగారూ చూడవచ్చును?

నర్సు: తండ్రీ కూతుళ్ళిద్దరూ కంగారుపడుతూ కూరుమని ఉంటే, రాజ్యలక్ష్మమ్మగారికి చాలా కులాసాగా ఉందని చెప్పానండి డాక్టర్!

రాజ్య: (కొంచెం స్పష్టపడిన కంఠంతో) తండ్రీ కూతుళ్ళిద్దరూ?

డాక్టరు: ఏ తండ్రి మన ఇంట్లో ఉన్న తండ్రే! వినాయకరావుగారూ... అయితే నర్సూ, హేముగారూ వచ్చారేమిటి?

నర్సు: వారంతా వచ్చి పదినిముషాలయిందనుకుంటాను.

డాక్టరు: అంతా అంటే?

నర్సు: త్యాగతిగారు, కల్పమూర్తిగారు, లోకేశ్వరిగారు, హేముగారూ!

రాజ్య: మా హేము వచ్చిందా! (ఆమెగుండె చాలా వేగముగా మోగుతున్నది.)

డాక్టరు: నర్సూ! వాళ్ళంతా ఎక్కడికి వెళ్ళినట్లు?

రాజ్య: ఎప్పుడూ, ఏవో చోటుకు షికారు వెడుతూనే ఉంటారండి (ఆమె నాడి చాలా నిదానత పొందింది.)

డాక్టరు: నర్సూ! నువ్వు ఇక్కడ కూర్చో, వాళ్ల నలుగుర్నీ లోపలికి తీసుకువస్తాను.

డాక్టరు హాలులోకి వచ్చాడు. డాక్టరుగారు హాలులోకి వచ్చేసరికి, హేము తండ్రిదగ్గిర కూర్చుని ఉంది. లోకేశ్వరి వినాయకరావుగారి అవతల పక్కగా నిల్చుని ఉంది. త్యాగతి బల్లదగ్గిర నిలుచుండి, ఆ హాలులో ఉన్న నూనె రంగుల చిత్రాలు చూస్తూ ఉన్నాడు. కల్పమూర్తి ఒక కుర్చీలో కూర్చుండి సిగరెట్టు కాల్చుకుంటూ పైకి చూస్తున్నాడు.

డాక్టరుగారు త్యాగతిని చూచి, 'ఏమండీ త్యాగతిగారూ! మీ అత్తగారు మిమ్మల్ని రమ్మంటున్నారు. మీ నలుగురు ఈ ప్రపంచం అంతా చక్కర్ కొట్టి వస్తున్నారని రాజ్యలక్ష్మమ్మగారితో చెప్పాను సుమండీ! ఆ ముక్కలే జాగ్రత్తగా చెప్పండి వారితో!' అంటూ, 'రండి అందరూ. త్యాగతిగారూ, హేముగారూ, హేముగారి కారులో కూర్చుని కాదూ నాకు కనబడింది. అప్పుడు సాయంకాలం ఆరున్నర అయివుంటుంది. సాక్ష్యం బాగా చెప్పకపోతే జడ్జీగారి తీర్పు వ్యతిరేకం అవుతుంది. లోకేశ్వరిగారు మీరు కారు వెనకసీటులోనా?' అన్నారు.

అందరికీ అర్థమైంది. అందరూ లోనికి వెళ్ళారు. రాజ్యలక్ష్మమ్మగారి దగ్గిరకు హేము వెళ్ళి, 'అమ్మా! ఏమిటే ఈ గడబిడ? బావా, నేనూ, వాళ్ళూ షికారు వెళ్ళి వచ్చాము' అన్నది. రాజ్యలక్ష్మమ్మగారి గుండెనుంచి కోటిబరువులు తీసివేసినట్లయింది. త్యాగతి అత్తగారి చేయి తీసుకుని నాడిచూసి, అత్తయ్యగారూ! మా అమ్మకోసం కారు వెళ్ళింది! ఈ పాటికి వస్తూఉంటుంది.

నాడి చాలా బాగా ఉందే! ఇంకా నయం నేనూ హేమా ప్రీస్గా మా ఇంటి దగ్గిర భోజనం చేసి, సినీమాకు వెడదా మనుకున్నాము. హేంకే ఏదో సెంగగా ఉందని చెప్పి సినీమా ప్రోగ్రాం మానిపించింది.

35

హేమ తల్లిపక్కలో అలాగే ఆమె చేయిపట్టుకుని కూర్చుంది. కొంపరిత చేయిపట్టుకొని రాజ్యలక్ష్మమ్మగారు నిదురపోయారు. నెమ్మదిగా దగ్గరగా జరిగి, హేమ కదలకుండా అలాగే కూర్చుంది.

ఏదో మహత్తరమైన శాంతి ఆమె జీవితం అంతా ప్రసరించి నట్లయింది. ఆమె చిన్నబిడ్డ అయినట్లు తోచింది. అల్లా తనతల్లి దేవతలా నిగారపోతోంటే, చూస్తూన్న హేమ హృదయంలో వేసవికాలంలో సముద్రపుగాలి తిరిగిన వెనక దేశంఅంతా సుఖం ప్రసరించుతున్నట్లు ఆనందం అలుముకున్నది.

తాను ఏలా తీర్థమిత్రునితో అలా వెళ్ళిపోడానికి సంకల్పించుకొన్నట్లు? ఎందుకు అలా త్రివెల్లూరు స్టేషనులో దిగి పారిపోయి వచ్చినట్లు?

త్యాగతి, కల్పమూర్తి, లోకేశ్వరి అవతలికి వెళ్ళిపోయారు. వారు ముప్పురు హాలులోకి రావడంతోటే గ్రంథాలయం గదిలో ఉన్న టెలిఫోను మోగింది. త్యాగతి, ఆ గదిలోకి వెళ్ళి టెలిఫోను చెవిదగ్గర పెట్టుకొన్నాడు.

త్యాగతి: హల్లో! నేను త్యాగతి శర్వరీభూషణుణ్ణి! ఇది వినాయక రావుగారి ఇల్లు! ఆ! నేను తీర్థమిత్రుడుగారిని బాగా ఎరుగుదును. ఊఁ! ఏమిటీ? తీర్థమిత్రుడుగారి భార్య, చీర అంటించుకొంటే మీరు వెళ్ళి గొంగళీ కప్పి ఆర్పినారా? వెంటనే ఆస్పత్రిలో చేర్చాలి, ఇదిగో కారు తీసుకువస్తున్నా, ఎవరో లేడీ డాక్టరుగారు వచ్చారా? మంచిది! ప్రాణాపాయం లేదుగద? ఇదిగో వస్తున్నా, అక్కడే చెప్పాదురుగాని, ఇంతట్లో ఆస్పత్రికి యాంబ్యులెన్సుకు ఫోను చేయండి! ఆఁ!'

త్యాగతి ఫోను పెట్టివేసి, హాలులోకి రెండంగలు వేసి, కల్పమూర్తిని, లోకేశ్వరిని, తనతో రమ్మని, మామగారితో కారు తీసుకువెళ్లుతానని చెప్పి, ముగ్గురూ కలిసి ట్రిప్లికేను వెళ్ళారు. వీరు అక్కడికి వెళ్లేసరికి యాంబ్యులెన్సు కారూ వచ్చివుంది.

ముగ్గురు మూడంగలలో మేడెక్కారు. ఒక లేడీడాక్టరుగా రున్నారు. నౌకరు, నర్సులు కనకలత గదిలో ఉన్నారు. లోకేశ్వరి లోనికి పోయింది.

కనకలత ఎడమచేయీ, వీపూ కాలింది. ఆమె నిస్పృహలో అతినీరసంగా ఉంది. లోకేశ్వరి లేడీడాక్టరుగారి మొగం చూచి, 'అమ్మా! మా హేమ కూడా వస్తానంది. వాళ్ళమ్మ కేదో జబ్బుచేయడంవల్ల రావడానికి వీలులేక పోయింది!' అన్నది.

కనకలత కళ్ళు తెరచి లోకేశ్వరిని తీక్ష్ణంగా చూసింది. లోకేశ్వరి కనకలత దగ్గరగా వెళ్ళింది. 'హేమ ఎక్కడికీ వెళ్ళలేదా' అని కనకలత ప్రశ్నించింది.

'కనకం! మేమంతా కలిసి మహాబలిపురం వెళ్ళి వచ్చాం. మీ ఆయన తన కంపెనీ పనిమీద బొంబాయి వెడుతూంటే మేమంతా సాగనంపే వెళ్ళాం!

'హేమను పిలవమంటావా?' అని లోకేశ్వరి అంది. కనకలత మోమువిడింది. 'వద్దులే!' అని నీరసంగా అంది.

వెంటనే ఆమెను జనరల్ ఆస్పత్రికి యాంబ్యులెన్సుమీద తీసుకుపోయారు. లోకేశ్వరీ, త్యాగతీ, కల్పమూర్తి కూడా జనరల్ ఆస్పత్రికిపోయి పొయ్యిలో నిప్పంటుకొని, ఈ ఆపత్తు జరిగిందని, వారు అక్కడచెప్పి, ఆమెను వైద్యాలయంలో ప్రవేశపెట్టించారు. కట్లుకట్టగానే లోకేశ్వరి కనకలతతో కనకం నీభర్తను నువ్వు అనవసరంగా అనుమానించావు. అని నాఉద్దేశం. నువ్వు ధైర్యంతో ఉండు. నిను ఏమీ అనుమానానికి తావులేదు. భగవంతుని సాక్షిగా చెబుతున్నాను. నువ్వుబ్రతకాలి సుమా! పండులాంటి నీబిడ్డల్ని మరిచిపోకు. నీభర్త పూర్తిగా మారిపోయే రోజులు వచ్చాయి! నేనూ వివాహం చేసుకుంటున్నాను తెలుసునా' అన్నది'...

'ఎవరిని?' అని కనకలత అడిగింది.

'నిశాపతిగారిని!' అంటూ లోకం చిరునవ్వుతో ఉప్పొంగింది. కనకలతా నవ్వింది. 'రేపువచ్చి నీ దగ్గిరే ఉంటా!' నని చెప్పి లోకేశ్వరీ, త్యాగతీ, కల్పమూర్తీ వెళ్ళిపోయారు.

త్యాగతి తన ఇంటికి వెళ్ళాడు. ఆతనికి రాత్రంతా నిదురలేదు. ఏ స్టేషనులో హేమ దిగివచ్చిందో? త్రివెల్లూరు దగ్గిర అయి ఉంటుంది. సెంట్రల్ స్టేషనులో అయితే ఆవరకేవచ్చి ఉండవలసింది!

అటు తీర్థమిత్రునిభార్య దేహం కాల్చుకుంది. ఉత్తమ యిల్లాలు. పండువంటి భార్యను ఆరాక్షసుడు గంగలో కలిపివేయడుకదా? ఇదా ప్రపంచ ధర్మంకై జీవితనటన?

హేమ తిరిగి రావడానికి ఏమిజరిగిందో? హేమకూ తీర్థమిత్రునికీ ఎంత వరకూ వెళ్ళింది? హేమ తీర్థమిత్రునికి తన దేహం అర్పించుకుందా? ఆమెగతి ఏమిటి? ఎక్కడికి పోతోంది ఈ సంఘం? వారిద్దరూ మర్యాదలు అతిక్రమిస్తే వారిద్దరికీ వివాహం ఒక్కటే గత్యంతరం అవుతుంది. అప్పుడు కనకలత ఏమవుతుంది!

ఈ నాటకంలో తానే ప్రతినాయకుడు అయ్యాడు. తానువచ్చి హేమను వివాహం చేసుకోనడానికి ప్రయత్నించకుండా ఉంటే! ఆప్రయత్నించడమూ ఏదోపిచ్చిరకంగానే! తన్నుతాను నాటకంలోలా తెలుపుకోకుండా ప్రయత్నం చేసినట్లు. దీనితో ముక్కుపచ్చలారని హేమకు ఒక విప్లవస్థితి వచ్చిపడింది. తానసలు మదరాసే రాకుండా ఉంటే, ఏది ఎట్లా జరిగి ఉండునో?

ఎదురుగుండా తాను ఉంటే హేమ మనస్సును ఇంకా పాడుచేసినవాడవుతాడు. ఏదో వంకపెట్టుకొని, తాని ఊరునుంచి మకాం ఎత్తేయాలి. చాలు! తానింతవరకు ఇతర జీవితాలను దగ్ధంచేసింది చాలు!! ఇక్కడి నుంచైనా తానితరుల జీవితాలతో సంబంధం కలుగజేసుకోకుండా మిగిలిన జీవితం గడిపి వన్నాళ్ళు గడపవలసిందే!

ఇందులో ఎవ్వరికీ ఆవేశాలు ఉండకూడదు. హేమ ఎంతబాధపడిందో, ఏదో ఆడుతూ, పాడుతూ, అల్లరిచేస్తూ బాలికౌత్వం ఇంకా వీడ్డని బాలకు ఏవేవో వెఱ్ఱిసమస్యలన్నీ పెట్టి అనవసరపు కలతలు తీసికొని వచ్చాడ్తను.

...ఈ రోజు కనకలత జీవించకపోతే, ఆచార్యులు తానే కారణం అవుతాడు. కావలిస్తే లోకేశ్వరి పెళ్ళికి ఒకసారి వచ్చి చూచిపోవచ్చును!!

ఆ మర్నాడు త్యాగతి తల్లి హేమగారి ఇంటిదగ్గిరనుంచి వచ్చి రాగానే ఆమెను చూచి 'అమ్మా మనం కొల్లిపర వెళ్ళాలి. నేను పెట్టదలచుకొన్న శకుంతలా లలితకళాశాల అలా ఉండిపోయింది. ఇంక వెళ్ళి పని ప్రారంభిస్తాను!'

రంగ : నాన్నా! ఈ ఇల్లూ అవీ?

త్యాగ : ఇవి ఇలాగే ఉంటాయి! నేను మధ్యమధ్యవస్తూ ఉంటాను. ఆ కళాశాల బాగా పని ప్రారంభించగానే ఇక్కడికి వచ్చేస్తాను. ఇక్కడ పురుషులకు లలితకళాశాల ఏర్పాటుచేస్తాను. నువ్వు అత్తగారికి బాగా కులాసా కాగానే కొల్లిపర వచ్చేయి లేదా ఇక్కడే ఉండటం మంచిది.

రంగనాయకమ్మగారు ఏమీ మాట్లాడలేకపోయింది. సరేనని తలఊపింది. తల్లిభావం త్యాగతి గ్రహించాడు. అయినా తన ధర్మం తాను నెరవేర్చాలి గదా!

ఆ సాయంకాలం పెట్టే బేడా అన్నీ సర్దుకొని, తల్లిని హేమగారింటి దగ్గిర దిగవిడిచి సెంట్రల్ స్టేషనుకుపోయి కలకత్తా మెయిలు ఎక్కాడు.

36

కనకలత ఒళ్లు కాల్చుకున్న మర్నాడు ఉదయానికే తీర్థమిత్రుడు చెన్నపట్నం వచ్చాడు. హేమసుందరి త్రివెల్లూరు స్టేషనుదగ్గిర దిగిపోతుందని అతను కలలోనైనా అనుకోలేదు. అతడు మండిపోయాడు. అతికోపంతో అతడు ఏడ్చాడు. రైలులో నుంచి ఉరకుదామనుకున్నాడు. అలా ఉరకడం చూసేవారెవరూ లేక మానివేశాడు.

మాట్లాడకుండా ఆ మెత్తటి సీటుమీద పడుకొన్నాడు. దొర్లాడు! చేతికి దొరికిన పండు దొర్లుకు పడిపోయింది. తన మగతనానికి ఎంత తీరని అవమానం! తన చరిత్రలో ఈలాంటిది ఎప్పుడూ జరగలేదే. షడ్రసోపేతమైన భోజనం పెట్టి, ఆ విస్తరి మళ్ళా లాగివేసిన ట్లయింది!

హేమ పట్టి దద్దమ్మ; ధైర్యంలేని పిరికి చచ్చుమ్మ. ఇలాంటి వాళ్లను కాళ్ళూ చేతులు కట్టేసి, చీరలు, జంపర్లు, బాడీలు ఒలిచి, బలవంతంగా... నాశనం చేయాలి. కానీ, తాను ఇంతటితో వదులుతాడా ఆ కులుకులరాక్షసిని? దీనిలోని సౌందర్యరసం యావత్తూ పీల్చి, ఆ త్యాగతికి పిప్పి మాత్రం వదలాలి!

ఏమో! హేమవంటి చదువుకున్న బాలిక తనకు లొంగుతుందా పైగా ఉద్యోగానికే మొప్పం రావచ్చును. ఏ త్యాగతికో కోపం వచ్చిందంటే, ప్రాణం పోయి ఊరుకుంటుంది. ఇప్పటికే వాళ్ళు మండిపోతూ ఉంటారు!

రైలు ఆర్కోణం వచ్చింది.

ఎన్నో ఆనందాలు ఊహించుకొన్నాడు తాను. అసలు హేమ ఈ బొంబాయి ప్రయాణం ఏర్పాటుచేస్తే తానెందుకు ఒప్పుకోవాలి? ఈ లాంటి బాలికలతో కెరిచాటున... సంచరించాలిగాని, ఈవిధంగా ఒకిమీద పడతే, ఎన్నో ముప్పులు వస్తూ ఉంటాయి. హేమ దిగి వెళ్ళిపోవడమే మంచిదయింది. తన మేనేజరుకు ఈలాంటి విషయం తెలిసిందా తన పని తువరం. తానూ చల్లగా తిరిగి మదరాసుకు పోతే, అటునుంచి నరుక్కు రావచ్చును.

అన్నీ సర్దుకొని తీర్థమిత్రుడు రేణిగుంటలో దిగాడు. బొంబాయినుంచి వచ్చే మెయిలు తెల్లవారగట్లకు వచ్చింది. అందులో ఎక్కి తెల్లవారగనే మదరాసు వచ్చాడు. మదరాసు సెంట్రల్‌లో టాక్సీకారు చేసుకొని అతడు ఇంటికి చేరాడు.

ఇంటిలో అడుగు పెట్టగానే, క్రిందనున్న ఇంటియజమాని ఇల్లు వదలిపెట్టి వెళ్ళిపోవలసిందని నెల నోటీసు చేతిలో పెట్టాడు! ఆలోచనకు తావులేక తీర్థమిత్రుడు మేడపైకి వెళ్ళగానే పిల్లలందరూ ఘొల్లుమన్నారు. తీర్థమిత్రుని అయిదు ప్రాణాలు పైకెగిరిపోయాయి! క్రిందటి రాత్రిరాత్రే లోకేశ్వరి, కల్పమూర్తి, త్యాగతీ పిల్లలకోసం, ఆ వూళ్ళోనే ఉన్న తీర్థమిత్రుడుగారి దూరపు చుట్టాలలో ఒకాయననూ, అతని భార్యను, బిడ్డలను, అతని అక్కగారినీ తీసుకువచ్చి తీర్థమిత్రుడుగారి ఇంట్లో దిగబెట్టారు.

ఆ చుట్టపాయన వరండాలో కూర్చుని ఆరోజు పేపరు చదువుకొంటున్నాడు. తీర్థమిత్రుడు పైకి రాగానే 'ఓరి పశువా! ఎంతపని చేశావురా?' అన్నాడు. పిల్లలు ఘొల్లుమంటూనే 'నాన్నా'. తీర్థమిత్రుని చుట్టపాయన అక్కగారు వంటింటిలోనుంచి వచ్చి 'నాయనా! వచ్చావు. ఇంతకన్న పెళ్ళాన్ని బిడ్డల్ని ఒక్కసారే విషమిచ్చి చంపేయలేక పోయావూ!' అని కళ్ళనీళ్ళు పెట్టుకున్నది. తీర్థమిత్రుడు కాళ్ళు చచ్చుపడి అక్కడ ఒక కుర్చీమీద చతికిలబడ్డాడు.

చుట్టపాయన: నాయనా! నీ భార్య నిన్నుగూర్చి చీర అంటించుకుంది. జనరల్ ఆస్పత్రిలో చావు బ్రతుకులమీద ఉంది.

చుట్టపాయన అక్క: నయమే! పిల్లల్ని తన్నూ కలుపుకొని అంటించుకొంది కాదు! ఎందుకు నీబోటి వాళ్ళు పుట్టి?

తీర్థమిత్రుడు మాటలురాక తెల్లబోయి చూస్తున్నాడు. చుట్టపాయన చూపులు మండిపోతున్నాయి. చుట్టపాయన అక్క కళ్ళనీళ్ళు తుడుచుకొంటున్నది. తీర్థమిత్రుని ఆడపిల్ల లిద్దరూ తండ్రిదగ్గరకు వచ్చి, అతని ఒళ్ళోవాలి... 'అమ్మ చచ్చిపోయింది నాన్నా! అమ్మ ఏది నాన్నా? అమ్మ కావాలి నాన్నా! అమ్మను తీసుకురా నాన్నా!' అని గుండెలు అవిసేటట్లు ఏడవడం ప్రారంభించారు.

చుట్టపాయన: నీ భార్య నీ మీద ఏదో అవమానంపడి, చీర అంటించుకుంది. కాని వెంటనే గొంగళీకప్పి, ఇంటఆయన ఆర్పివేయడంచేత బుజం క్రింది భాగమూ, ఎడమ రెక్క కాలాయిట, వెంటనే మూర్ఛపోయిందట. ఆయన

వెంటనే పరుగెత్తి, వినాయకరావుగారి ఇంటికి ఫోనుచేస్తే, వారి స్నేహితులో కారు మీద వచ్చారట! ఇంటాయనే జనరల్ ఆస్పత్రివాళ్ళకూ లేడీడాక్టరుకూ ఫోను చేస్తే వాళ్ళు అంబ్యులెన్సు కారు తీసుకువచ్చారట. మీ ఆవిణ్ణి వాళ్లంతా ఆస్పత్రికి తీసుకుపోయి, ప్రవేశ పెట్టారట. ఒక కారుమీద శ్రీనివాసరావు గారూ, వారూ మాకోసం వచ్చి నన్నుల్ని తీసుకువచ్చి ఇక్కడ దిగబెట్టి వెళ్ళారు. ఇప్పుడు నేను ఆస్పత్రికి వెళ్లి ఎల్లాఉందో కనుక్కు వస్తాను. నువ్వు పిల్లల దగ్గర ఉండు! సాయంకాలం నీ కిష్టమైతే డాక్టర్లు ఒప్పుకుంటే వెళ్లి చూచి వద్దువుగాని!

తీర్థమిత్రుడు కళ్ళనీళ్ళు కారుస్తూగా వెక్కి వెక్కి ఏడ్వ ప్రారంభించాడు. తనచేతులారా భార్యను చంపుకున్నాడు. తాను హంతకుడు. ఉరిశిక్షకు పాత్రుడు.

తీర్థమిత్రుని చుట్టం ఎందుకీ పొంగ ఏడ్పులు ఈ బుడిబుడి దుఃఖాలు అని అసహ్యించుకుంటూ వైద్యాలయానికి వెళ్ళాడు. దారిలో అతనికి తీర్థమిత్రుని గురించి ఆలోచనలే ఈలాటి నీరసపు కండులకు మాట్లాడితే ఏడుపులు! వాళ్ళ విచారాలు, వాళ్ళ ప్రేమలు నీటిలో రాతలు. మెత్తటి బురదహృదయాలు వీళ్ళవి. పెళ్ళాం చస్తే పెద్దపెట్టున లోకం దద్దరిల్లేటట్లు ఏడుస్తారు! ఆమర్నాడో, ఆ మరుసటినాడో, ఇంకోపిల్లను పెళ్ళిచేసుకుంటారు. జానకిరామమూర్తి (తీర్థమిత్రుడు) వంటివాళ్ళు తెల్లబొద్దింకలు! ఆ ఆలోచనవల్ల అతనివళ్ళు జలదరించింది.

చివరలో ఆస్పత్రిలో నరసమ్మ (కనకలత) చావుబ్రతుకులమీద ఉందనీ నిస్పృహ ఎక్కువవడంవల్ల వచ్చిన హృదయాఘాతం (షాక్) తగ్గటంలేదనీ గ్లూకోజు మొదలైనవి ఎన్నిఇచ్చినా, రోగి కోలుకోవటం లేదనీ తెలిసింది. అలాంటి బంగారు బొమ్మ ఈలాంటి వెధవకు ఎందుకు దక్కుతుందని అనుకుంటూ ఆచుట్టం మైలాపూరు వెళ్ళి సమాచారం యావత్తూ లోకేశ్వరితో మాత్రం చెప్పి ట్రిప్లికేను వెళ్ళిపోయాడు.

తన చుట్టం తన భార్యవిషయం ఏమీ దాచకుండా తనతో చెప్పగానే జానకిరామమూర్తికి ఆవేదన ఎక్కువైంది.

ఏమిటి చెయ్యాలి? కోటిమంది దేవుళ్ళకు మొక్కుకున్నాడు. ఏదేవుడూ మనస్సుకు తోచడు. వెంకటేశ్వరుడా! పార్థసారథీ! కపాలేశ్వరా! ఎవ్వరూ పలకరు? క్రిందపడి దొర్లాడు. ఆతన్ని చూసి బిడ్డలు గొల్లుమన్నారు. ఇంటి వారు ఏమయింది అని మేడమీదకు పరుగెత్తుకు వచ్చారు. నరసమ్మగారికి ఏమీ భయంలేదనీ జరిగిన ఉపద్రవానికి జానకిరామమూర్తి బెంగపెట్టుకొని ఏడుస్తున్నాడనీ ఆచుట్టం చెప్పాడు. ఆ చుట్టమే ఏలాగో సముదాయించాడు జానకిరామమూర్తిని.

వెంటనే పార్థసారధి కోవెలకు పెద్దబిడ్డలనిద్దరిని తీసికొని పరుగెత్తివెళ్ళి జానకిరామమూర్తి పదివేలు నారికేళాలు కొట్టి సహస్రనామార్చనచేసి, తన భార్య బ్రతికితే మహాభోగం చేయిస్తానని మొక్కుకున్నాడు. కాని తన

మొక్కును భగవంతుడు మెచ్చుకుంటాడా అన్న భయంతో పెద్దచేత మొక్కించాడు.

తొమ్మిదేళ్ళ ఆ పెద్దమ్మాయి 'పార్థసారథీ మా అమ్మను బ్రతికించు. నేను నీకు నా ఉంగరం ఇస్తాను తండ్రీ!' అని మొక్కింది.

37

త్యాగతి తిన్నగా కొల్లిపర వెళ్ళి తన ఇంటిలో మకాం పెట్టాడు. అక్క-గార్లకు మేనమామకు రావలసిందని కోరుతూ ఉత్తరాలు రాశాడు.

ఒకగది శకుంతల పేర ఏర్పరచుకున్నాడు. తాను శకుంతల విద్యాలయానికి వేసిన ధనం బాగా పెరిగింది. విద్యాలయానికని తాను నిర్దేశించి ఉంచిన తోట కృష్ణకాలవ పక్కనే ఉన్నది. అక్కడ నూయితవ్వితే గంగాజలం వంటినీరు పడుతుంది. పనివాళ్ళను పిలిపించాడు.

శ్రీనాథమూర్తి వచ్చాడని అతని చిన్ననాటి స్నేహితులు చాలమంది చూడడానికి వచ్చారు. సూరపరెడ్డి ఇప్పుడు తెనాలిలో వకీలుగా ఉన్నాడు. వెంకట్రామయ్యచౌదరి, ఎం. బి. బి. ఎస్. పరీక్షలో విజయంపొంది తెనాలిలోనే వైద్యవృత్తి చేస్తున్నాడు. వాళ్ళతో ఒక రోజల్లా ఆనందంతో గడిపాడు. అతని చిన్ననాటి కథలన్నీ జ్ఞాపకం వచ్చాయి.' ఒరే మూర్తీ! గాదా తెనాలి! మా ఆవిణ్ని చూడలేదు నువ్వు. నా పిల్లల్ని చూడలేదు. నువ్వు రాసే కథలు, పాటలు, శిల్పకళనుగూర్చిన వ్యాసాలు పత్రికలలో చూస్తూ, నీ బొమ్మల ప్రతిరూపాలు చూస్తూ మనచిన్ననాటి ఆటలు తలుచుకొంటూ, మా ఆవిడకు చెపుతూ ఉంటాను. మా ఆవిడ బియ్యేప్యాసయిన ఆవిడే!' అని వెంకట్రామ చౌదరి అన్నాడు.

సూరపురెడ్డీ బలవంతం చేశాడు. వాళ్ళతోపాటు తెనాలిపోయి త్యాగతి మూడు రోజులున్నాడు. రెండురోజులు చౌదరిగారి ఇంట్లో మకాం. ఒకరోజు రెడ్డిగారి ఇంట్లో మకాం. వెంకట్రామ చౌదరీ, ఆయనభార్య సరళాదేవీ, సూరపురెడ్డి, త్యాగతీ ఒకరోజున చౌదరిగారి ఇంట్లో సాయంకాలం టీకిచేరారు. ఫలాహారాదులైన త్యాగతీ, చౌదరీ సిగరెట్లు వెలిగించారు. రెడ్డి చేబ్రోలు ఆకు చిన్న తోలుసంచిలో పెట్టుకున్నది తీసి చుట్టచుట్టుకొని వెలిగించాడు.

సూర : ఒరేమూర్తీ! ఎన్నిదేశాలు తిరగావురా? ప్రస్తుతం ఏమి చేయ దలచుకొన్నావు?

త్యాగతి : శకుంతలా లలిత కళాశాల పెట్టించదలచుకొన్నాను.

సరళా : ఏమండీ మూర్తిగారూ, మీ ఆవిడ పేరున లలిత కళాశాల పెట్టించడం ఎంతో సంతోషంగా ఉందండి నాకు. మీ ఆవిణ్ణి నేను చూడలేదు. కాని మీరు వేసిన బొమ్మా, తయారు చేసిన శిల్పం, ఆమె ఫోటో అన్నీ చూస్తే ఆవిడ అత్యద్భుత సుందరీమణి అని నాకు తోచింది.

వెంక : నీకు తోచడం ఏమిటి. శకుంతల మా చిన్నతనంలో మాతో ఆడుకొనేది. ఆ అమ్మాయి అందాలముద్ద. సుగుణాల ప్రోవు!

సరళ: అందుకనే శ్రీనాథమూర్తిగారు ఇంతవరకు ఆమెనే ధ్యానిస్తూ, ఆమె స్మృతికోసం జీవిస్తున్నారు. అయితే లలితకళాశాల అంటే ఏం పెట్టాలని మీ ఉద్దేశం?

త్యాగతి: లలిత కళలు ఒకదాని కొకటి అతిసన్నిహిత సంబంధం కల పంచనదీ పరివేష్టితమైన పంజాబు వంటిది కళ.

సూర: అది కాదురా! ఆ కళాశాలలో ఎవరు చేరుతారురా! శారదా నికేతనానికే, విశ్వవిద్యాలయ పరీక్షలు లేకపోతే ఎంతమంది చేరేవారని నీ ఉద్దేశం?

త్యాగతి: ఒరే రెడ్డీ! నీవి ముసలమ్మల భావాలు. సంవత్సరానికి ఒకరైనా ఆ కళాశాలలో శిక్షణ పొందితే చాలు, ఆ కళాశాల పెట్టిన ఉద్దేశం నెరవేరుతుందనే నా ఆశయం!

వెంకట్రా: ఇంతకు ఎలా ఏర్పాటు చేస్తావు? ఎవరు ఆ కళాశాల అధ్యక్షత వహించేది? ఎవరు అ దుకు ఆచార్యులు?

త్యాగతి: మీ ఆవిడవంటి, ఏ ఉత్తమురాలో అందుకు అధ్యక్షత వహించకూడదా?

సరళ: సేవ తప్పకుండా మీ కళాశాలలో పనిచేస్తాసుమండీ!

త్యాగతి: కృతజ్ఞుణ్ని మీకు! అయిదు కళలు సాహిత్యం, చిత్రలేఖనం, శిల్పం, సంగీతం, నాట్యం అన్నీ ఉంటాయి. ఆ కళాశాలలో సాధ్యమైనంత వరకు స్త్రీలే ఆచార్యపీఠాలు అధివసిస్తారు, సరళాదేవిగారూ....

సరళ: నన్ను గారూ గీరూ అనకండి మీరు.

త్యాగతి: నన్ను మీరూ గీరూ అనకమ్మా! నాకూ, చౌదరికి, రెడ్డికీ ఉన్న స్నేహం అలాంటిది.

వెంకట్రా: ఇన్నాళ్ళనుంచీ ఒక ముక్క రాశావూ! నీగతి ఏమయిందో మాకు రాయడంగాని మాగతి ఏమయిందో నువ్వు తెలిసికోడంగాని ఏమీ లేకుండా నీ ఇష్టం వచ్చినట్లు తిరిగావు. మీ బాపనాళ్ళెప్పుడూ అంతేలెద్దూ!

త్యాగతి: తెచ్చావూ! బ్రాహ్మణ అబ్రాహ్మణ సమస్య? ఈ ప్రపంచంలో నున్న అన్ని కష్టాలకూ బ్రాహ్మణులే కారణం అని అనేకమంది మిత్రులు అనుకుంటారు. అది లోక దౌర్భాగ్యం. బ్రాహ్మణుల సంఖ్య తక్కువ. వాళ్ళని అణచి వెయ్యాలంటే తక్కిన వారికి అయిదు నిమిషాలు పట్టదు. బ్రాహ్మణులు ధనవంతులూ కారు. ఆస్తిపరులూ కారు. బలంలేని ఒకశాఖ విషయంలో అదిగోరా! అదిగోరా! బ్రాహ్మణుడు అని అడలిపోవడం ఎందుకు?

వెంకట్రా: ఒరే మూర్తీ! బ్రాహ్మణుడు సహపంక్తిని భోజనం పెట్టడు.

త్యాగతి: మదరాసు గవర్నరు పెడ్తాడూ!

వెంకట్రా: మనం గొప్పవాళ్ళం అయితే, మన్ని భోజనానికి పిలువడానికి పిలుంది గాదురా?

త్యాగతి: నిజమే! అంత గొప్పవాడవైతే! బ్రాహ్మణుడు సంఘ సంస్కర్త అయితే నిన్ను సహపంక్తికి భోజనానికి పిలవవచ్చుగాదా అంట!

[illegible]: [illegible] బ్రాహ్మణశాఖ బ్రాహ్మణేతరులను దగ్గిరకు రానివ్వదు [illegible]

[illegible] [illegible]రా! మన్ని తెల్లజాతి దగ్గిరకు రానిస్తూందిరా? మన [illegible] [illegible] మానుకోవాలి. ఈ శాఖాభేదాలు మనదేశానికి తీరని [illegible]! [illegible]. [illegible]గాల గోపాలకృష్ణయ్యగారు అనినట్లు [illegible] బ్రాహ్మణులైతేనే జాతి అత్యంతపురోభివృద్ధి [illegible] [illegible] ఏ ఉన్నతమైన బోల్షివిజమో కావాలి! మహా[illegible] [illegible] [illegible] ఉద్దేశం?

[illegible]: [illegible]! [illegible]లను అల్లాగే ఉండమని వారు బీదలతరఫున [illegible] [illegible]?

[illegible]: [illegible] ఉద్దేశంలో ధనికులను పూంజీతత్వం వదలమనే! అది [illegible] [illegible] [illegible]కుండా నైతిక విప్లవం ద్వారా తీసుకురమ్మనే ఆయన బోధ!

[illegible]: [illegible]తాలకు చింతకాయలు రాల్తాయా?

[illegible]: కాని దెబ్బలకు పెద్దపులులే బెదురుతాయి. చెట్టెక్కి కోస్తే చింతకాయలు [illegible]. అంతేకాని తుపాకులు పుచ్చుకొని కుండేళ్లను చంపి, చింతకాయ[illegible] [illegible] [illegible] యాతిస్తూ సరికితే, ఎల్లాగురా!

[illegible]: [illegible] సమస్యలన్నీ అవే పోతాయి! దేశం మాయలోంది! [illegible] [illegible] [illegible] చేసేగాని, ముస్లింసోదరులు హిందువులతో [illegible]! [illegible] బ్రాహ్మణులను తిడ్తేనేగాని సాంఘిక సమస్యలు [illegible]! [illegible] [illegible] భావదాస్యం, బ్రాహ్మణభావం వదలలేము. [illegible] [illegible]! [illegible]దాస్యం వదలలేము; అందుకని ఆదంటేకోపం! [illegible] [illegible], [illegible], [illegible], వెలమవారు వివాహాది సాంఘిక [illegible] బ్రాహ్మణులు ఏంజేస్తారు. ఉద్యోగాల కోసం ఈ ఏడ్పం[illegible]! [illegible] కమ్మవారు వగైరా, చాకలి వగైరాలతో పెళ్ళిళ్లు పంక్తి [illegible] చేస్తారా! పనిచేసేవారు లేరు, వాగే వాజమ్మలు ఎక్కువ! రెడ్డి [illegible] కమ్మవారూ, వెలమలూ, కాపులూ మండిపోయారు. ఇంక చా[illegible], [illegible], [illegible], గొల్లవారు, గాజులబత్తులు, జక్కులవారు, కుమ్మరివారు, [illegible], దొమ్మర్లు, కరణిబత్తులు, పద్మశాలీలు, ఏనాదులు, మాలలు, మాదిగలు. [illegible] ఈ వగైరాలంతా ఏకమైతే ఎంత బాగుంటుంది!

38

హేమసుందరికి తన బావ [illegible] వెళ్ళినా డని ఆతను వెళ్ళిన సాయంకాలం [illegible] ఇంటికి వచ్చిన రంగనాయకమ్మగారు తన తల్లితో చెబుతోంటే విన్నది.

[illegible] [illegible]లక్ష్మమ్మగారు చాలావరకు ఆరోగ్యం పొందారు. అయి[illegible] [illegible] పూర్తి విశ్రాంతిగా పండుకొని ఉండాలని డాక్టరు ఆజ్ఞ.

తానూ మిత్రుడూ [illegible] తెక్కి [illegible], టాక్సీ [illegible] హేమగారి పెద్ద కారుడ్రైవరుతో చెప్పాడనీ, ఆతడు తన సైకిలు [illegible] ఇంటికి వచ్చి లోకేశ్వరిని హేమగారేరి అని అడిగి, ఆమె ఎక్కడుం[illegible] చెప్పిందంటే, టాక్సీడ్రైవరు చెప్పిన కథ లోకేశ్వరితో చెప్పాడనీ, ఆ విషయం [illegible] చేయడానికి కంగారుపడుతూ లోకేశ్వరి హేమ గదిలోకి [illegible] లోకేశ్వరికి రాసిన ఉత్తరం చూసి, లోకేశ్వరి వెక్కి వెక్కి ఏడ్చిందనీ; ఏడుస్తూ లోకేశ్వరి తన గదిలోకి వెళ్ళి శకుంతల ఫోటో దగ్గిర కూలబడి [illegible] తాను కారు వేసుకుని కల్పమూర్తి దగ్గరకు పోయిందనీ; లోకేశ్వరి తన గదిలో ప్రార్థిస్తున్నప్పుడు డ్రైవరు ఈ విషయం హేమ పరచారిక వీరికి [illegible]; [illegible] తర్వాత వాడు కారుమీద వెంటనే లోకేశ్వరిని తీసుకపోలేదని [illegible] బావురుమంటూ రాజ్యలక్ష్మమ్మగారి దగ్గరకు వెళ్ళి [illegible] చెప్పిందనీ, దానితో తన తల్లి కెవ్వున కేకవేసి, పడిపోయిందనీ; వినాయకరావుగారు గబగబ వచ్చి, వీరి చెప్పినమాటలు విని, ఆయన భార్య అవస్థ [illegible] మొండిధైర్యం తెచ్చుకొని, ఈ విషయం వీరిని ఎవరితో చెప్పవద్దని [illegible] దాని బుఱ్ఱ చిరుకకొడ్తానని, వెళ్ళి డాక్టరుకు ఫోను చేశారనీ; [illegible] వచ్చేలోగా ఏవో నీళ్ళు జల్లుతూ కళ్ళనీళ్ళు కారుస్తూ కూర్చున్నారనీ; డాక్టరుగారు వచ్చి వైద్యం ప్రారంభించారనీ; వినాయకరావుగారు [illegible], మొండిధైర్యం తెచ్చుకొని, హాలులోకి వెళ్ళి కుర్చీమీద [illegible]; ఈలోగా డాక్టరుగారు తా ఎరుగున్న మంచి నర్సును [illegible] పంపించి రప్పించారనీ; ఆ తర్వాత తాను త్యాగతీ వగైరా వచ్చామనీ; జరిగినదంతా లోకేశ్వరి ఆరాత్రే హేమతో చెప్పింది.

లోకేశ్వరీ కల్పమూర్తి కలిసి త్యాగతిదగ్గరకు పరుగెత్తారుట. త్యాగతి గుంటకల్లులోనో కడపలోనో హేమను కలిసి వెనక్కు తీసుకు వద్దామని సంకల్పించి కల్పమూర్తి కారును బాగా పెట్రోలు వేసి సిద్ధం చేయుమని తాను రెండువందల రూపాయిలు పట్టుకవచ్చి, కారులో తాను కల్పమూర్తితో వస్తూ డ్రైవరుతో ఇదంతా తన ఏర్పాటేననీ; ముందు సోఫీ, తీక్ష్ణమిత్రుడూ, హేమను పంపి వెళ్ళడం తాము తర్వాత కారుమీద వెళ్ళడం ఏర్పాటు చేశాననీ చెప్పాడుట. డ్రైవరు నమ్మినట్లే కనబడ్డాడుట. అయినా తన్ను ఇంటిదగ్గర జాగ్రత్తగా కనిపెట్టమంటూ దిగబెట్టడానికిన్ని సోఫీని తీసుకు వెళ్ళడానికిన్ని నిశ్చయించాడుట త్యాగతి. తామంతా కల్పమూర్తి ఇంటికి వచ్చారుట. అక్కడ కల్పమూర్తి తన కారుతీసి వేయిరూపాయిలు జేబులోవేసుకొని బయలుదేరాడుట. లోకాన్ని కారునూ ఇంటిదగ్గర దిగబెట్టడానికి తమఇంటికి వచ్చారుట. రాగానే హేమను చూచి ఆశ్చర్యంపొందారుట. లోకేశ్వరికి కలిగిన ఆనందం వర్ణనాతీతముట. పెద్ద బరువు తీసినట్లయి వెక్కి వెక్కి ఏడుపు వచ్చిందట లోకేశ్వరికి. లోకేశ్వరి వెంటనే తనగదిలోకి పరువిడి ఫొటో ఎదుట సాగిలపడి మొక్కుకొని ఆనందంతో కన్నీళ్ళు వెల్లువలయిందిట.

ఈ కథంతా హేమ తెల్లవారగట్ల నాలుగింటికి తన గదిలో కూర్చుని ఉండగా తిరువళిక్కేణి నుంచి వచ్చిన లోకేశ్వరి చెప్పి హేమను ఒగియార కౌగిలించుకొంది. హేమా కన్నీరు మున్నీరై లోకేశ్వరి కౌగిలిలో కుంగి పోయింది.

మూడున్నర గంటలవరకూ హేమ తల్లి గదిలోనే ఉంది. ఆవిడ ఒళ్ళు తెలియకుండా నిదుర పోవటం చూచి నర్సు వెళ్ళిపొమ్మని సన్న చేసింది. హేమ పిల్లి అడుగులు వేస్తూ తండ్రిగారుకూడా వారిగదిలో గుర్రుపెట్టి నిదురపోవడం చూచి, తన గదిలోకి వెళ్ళింది. ఆ బాలిక గదిలోకి వచ్చిన వెంటనే లోకేశ్వరీ ఆ గదిలోకి వచ్చింది.

లోకేశ్వరి వచ్చి రావడంతోటే హేమను కౌగిలించుకుంది. లోకేశ్వరి కళ్ళనీరు కారుతుండగా జరిగినదంతా చెప్పింది. హేమ మంచంమీద వాలి పోయి 'లోకం! నా జన్మ వృధా అనుకుంటూ! ఒక్కటి మాత్రం దాచకుండా నీతో చెబుతా, నేను తెలియకుండా మా బావనే ప్రేమిస్తున్నాను. కాని ఆ ప్రేమవల్ల నాకు దానిసత్వం వస్తుందని నా హృదయాంతరాలభావం కలిగిందేమో లేదా, అతని అఖండ ప్రేమ నేను తట్టుకోలేకపోయానో నేను ఏమీ ప్రేమించని తీర్థ మిత్రునితో పారిపోయాను. అదీ రహస్యం! నేను నా దేహం ఏ తుచ్ఛ వాంఛతోనూ అపవిత్రం చేసుకోలేదు లోకం!' అని కుళ్ళిపోయింది.

'ఓసీ వెర్రితల్లీ! నువ్వు ఎప్పుడూ ఏ రకంగానూ అపవిత్రం చేసుకోగల వని ఎవ్వరూ అనుకోలేదు. నువ్వు శకుంతల చెల్లెలివి. శకుంతలకు మూడు మూర్తులా అపరావతారానివి. శకుంతల నాకు దేవి! నా కథ చెప్తావిను. చుట్టాలింటిలో ఉండి నెల్లూరులో చదువుకున్నాను. ఆ తర్వాత నాకు ప్రెసి డెన్సీ కాలేజి విద్యార్థినీ వేతనం వచ్చింది. ఆ కళాశాలలో చదివితే ఎక్కువ లాభం! ఎవరింటిలో ఉండను? ఈ అదను పోగొట్టుకుంటే ఏలాగు? అని ఏడ్చాను. మదరాసు వచ్చి ప్రెసిడెన్సీ కళాశాలలో చేరాను. క్వీన్ మేరీ కళాశాల హాస్టలులో చేరాను. కొందరు రెడ్డి ప్రభువు లిచ్చిన చందాలతో కొంతకాలం గడిపాను. ఎందుకో మొదటినుంచీ నేనంటే గాఢప్రేమ చూపావు. మీ ఇంటికి తీసుకువచ్చేదానవు! నన్ను నువ్వు మీ కారుమీద తీసుక వచ్చిన మొదటిరోజునే శకుంతల బొమ్మ చూశాను! మీ ఇద్దరి పోలికా అత్యం తాశ్చర్యం కలుగజేసింది నాకు. నీదేనా ఆ ఫోటో అని అడిగాను జ్ఞాపకం ఉందికాదూ! మీ అక్క శకుంతలదన్నావు. నాకా ఫోటోలో కనబడిన వ్యక్తి ఒక దేవతే అనిపించింది హేమా! అప్పుడే ఎందుకో ఆమెకు నా మన స్సులో మొక్కుకున్నాను. నువ్వు నన్ను తీసుకువచ్చిన నాల్గయిదు సారులు ఆ చిత్రం నాకు దేవతా చిత్రంలా కనబడి మనస్సులో నమస్కరించుకొనేదానిని. తలిదండ్రులు అతి బీదవాళ్ళు. సగం తిండి తినీ సగం తినక కాలం గడుపు తున్నారు. హేమా! చదువులో మునిగి జీవించి ఉంటినిగాని మా బీదతనం నా గుండె పగిల్చి నాకు చిన్ననాడే చావు తెచ్చి ఉండును. ఒకనాడు శకుం తల బొమ్మ నాతో పెదవులు కదిపి 'చెల్లీ' అని పిలిచినట్లయింది. నాకు కన్నీళ్లు

బొటబొట కారాయి. అవి తుడుచుకొంటూంటే మీ నాన్నగారు వచ్చి అమ్మాయీ వెంకటరత్నం నువ్వు మాయింటిలో ఉండిపో. మా హేమతో పాటే నువ్వు. తల్లీ నా మాట విను. మీ పిన్నీ నేనూ ఈ విషయం ఎన్ని సార్లో అనుకున్నాం. మాకు ఒక్క హేమేకదా! మా దేవత శకుంతల వెళ్ళి పోయిందికదా! మేం ఇద్దరం పెద్దవాళ్ళమవుతున్నాము. మా హేము ఒంటరి అయిపోయిందికదా! నువ్వు మా అమ్మాయివికావూ!' అన్నారు. పిన్ని దగ్గరకు బాబాయిగారు తీసుకువెడితే, ఆమె కళ్ళనీళ్ళతో నన్ను బ్రతిమాలింది. హేమూ! అప్పుడు నవ్వ్వాననన్ను ఎంత బ్రతిమాలినానో, నువ్వు మరిచిపోయి ఉంటావు. అంత ఉత్తమ కుటుంబం మీది. ఆ నాటినుంచీ మీ అందరి ప్రేమసముద్రాలలో నేను మునిగిపోయాను!' అని లోకేశ్వరి ఊరుకుంది.

హేము: లోకం! నువ్వు నా చిన్నక్కవే, నాకు మాఅక్క పోయిన లోటు ఏమీ లేకుండా నీ ప్రేమతో పెంచావు. డబ్బు ప్రేమను కొనగలదా లోకం? అదృష్టం ఉన్నవారికే అదిప్రాప్తం!'

హేము అతి దుఃఖముతో కరిగిపోయింది. లోకేశ్వరి హేమును అతి గాఢంగా తన హృదయానికి అదుముకుంది.

ఆ సాయంకాలం శ్రీనాధమూర్తి కొల్లిపర వెళ్ళిపోయినాడని రంగ నాయకమ్మత్తగారు ఇంటికివచ్చి చెప్పారు. హేము చల్లగా తోటలోకి జారి ఆ పూలచెట్లమధ్య కూర్చొని కుంగిపోయింది. ఇంతలో లోకేశ్వరి నిశాపతి దగ్గరనుంచి వచ్చిన టెలిగ్రాం అక్కడకు పట్టుకువచ్చింది. సోఫీ తనకారు దిగి 'హేమూ' అంటూ తోటలోకి పరుగెత్తుకువచ్చింది.

39

సోఫీ హేము దగ్గరకు పరుగెత్తింది. ఈ మధ్య సోఫీ హేము గారింటికి ఎక్కువగా రాలేదు. దానికి కారణం తా నీ వేసవికాలంలో తండ్రిగారితో కలిసి ఇంగ్లండు వెడదామని, ఆ సందర్భంలో ఏర్పాట్లు చేయడానికి తానూ తన తండ్రీ ప్రభుత్వాజ్ఞలు మొదలయినవానికోసం ఉత్తరాలు వ్రాయడం, దరఖాస్తులు పెట్టడం వగైరాలలో ఉన్నామనీ, అవి వచ్చాయనీ, ఇంతట్లో లోకేశ్వరికి పెళ్ళి అనే సంగతి తెలిసిందనీ, పైగా తాను ఆఫ్రికామీదుగా వెళ్ళవలసి వస్తుందని తెలిసిందని, అలావెళ్ళడంకూడా ప్రమాదకరం అని ప్రభుత్వంవారు తెలిపారని ఆ కారణాలచేతను ప్రయాణం ఆపేశామనీ, వేసవికాలంలో ఊటీలో గడుపుతామనీ హేముతోచెప్పి హేమును గట్టిగా కౌగలించుకొని, 'హేమ్, ఏమిటే అల్లా దిగులుపడి ఉన్నావు?' అని ప్రశ్నించింది.

హేము: సోఫీ నీ కన్ని సంగతులు లోకం చెప్తుందిలే!

లోకేశ్వరి మొదటినుంచి చివరదాకా జరిగిన విషయాలన్నీ చెప్పింది సోఫీకి!

సోఫీ: నేను తీర్థమిత్రుడు ఎప్పుడూ మంచివాడనుకోలేదు. కాని మన మనస్సు నిర్మలంగా ఉంటే వేయి తీర్థమిత్రుళ్ళు మన్నేం చేస్తారే?

లోకం: తీర్థమిత్రుడంటే హేమకు చెక్కిలేదు. తానేదో తప్పు చేశానని కుళ్ళిపోతోంది.

సోఫీ: ఒసే హేమా! నీ ఇల్లు బంగారంకానూ. నువ్వు కుళ్ళడం ఎందుకు నువ్వేమన్నా స్త్రీపురుష సంబంధం విషయంలో తొందర పడ్డావు కన కనా? మీ హిందువుల్లో ఈ రోజున పెళ్ళికాకుండా ఎదిగున్న పిల్ల లుండటం తటస్థించింది. మా ఇంగ్లీషువాళ్ళల్లో అనాదినుంచీ మా గొడవలు ఇవేగా! మా ఆంగ్లబాలికలు ఎన్ని తప్పులో చేసి దిద్దుకుంటూ ఉంటారు. ఒకప్పుడు దిద్దుకోలేక కుళ్ళిపోతారు! ప్రతి జాతికీ ప్రతిదేశానికీ ఈ సమస్యలు అనేక రకాలుగా వస్తూనే ఉంటాయి. అందుకు నీకీ బెంగెందుకే హేమా?

లోకం: మనుష్యుని జీవితం ఆనందమయంగా ఎప్పుడైనా ఒక పది నిముషాలు పాటో పది రోజులపాటో ఉంటే ఉండవచ్చునేమో? ఆ తర్వాత విచారంలో, ఆవేదనలలో పడిపోతాము. వెలుగునీడలే మన జీవితం కెరటాలూ లోతులూ?

హేము: ఏదో వెలిగ్రాం వచ్చిందేమిటి నీకు?

లోకం: నిశాపతిగారు రేపు సాయంకాలం గ్రాండ్ట్రంక్ ఎక్స్ప్రెస్‌కు వస్తారట.

హేము: అప్పుడే నిశాపతిగా రయ్యాడూ నీకు? (చిరునవ్వు నవ్వింది)

లోకం: (నవ్వుతూ, సిగ్గుపడతూ) నిశాపతీ అని పిలవనా?

సోఫీ: మావాళ్ళలో మొదట మిస్టర్, తర్వాత ఇంటిపేరు మాత్రం, తర్వాత అసలుపేరు. పెళ్ళయితే ఒరే! ఒసే!

హేము: అదీ, ఒక అందమే!

లోకం: సోఫీ! రేపు హేము త్యాగతిని బావా అనే పిలుస్తో ఉంటుంది గాబోలు!

సోఫీ: ఒరే బావా! అని అంటూఉంటే బాగా ఉంటుంది.

ఇంతట్లో హేము స్నేహితురాలూ, ఇంకా కళాశాలలో చదువుకుంటున్న సీతాకుమారి 'తోడిదొంగ లందరూ చేరారూ?' అంటూ వచ్చింది.

సోఫీ: సీతా! కొత్తగా కనపడ్డం మా నేరానేమిటే?

సీత: పరీక్షల గొడవల్లో పడ్డానా? అవి అయ్యాయి. ఆ తర్వాత, ఒక విషయం కొంచెం మార్కులు తక్కువగా వస్తాయన్న భయంవేసి నాన్నతో చెప్పాను. అందుకు తగిన ఏర్పాటులు చేశారులే మా నాన్నగారు!

లోకం: బి. ఏ. పరీక్షలిచ్చి కూడా మార్కుల గొడవేటే!

సోఫీ: వీళ్ళంతా మార్కిస్టులే లోకం!

అందరూ పకపక నవ్వారు, హేము చిరునవ్వు నవ్వింది!

సీత: ఒసే హేమా! కల్పమూర్తిగారి రాయబారం విషయం విన్నావా?

లోకం: ఏదో నేను విన్నానే, తమ అందాల రాణిని ఆతడు గ్రహించా అని తమ తండ్రిగారికి రాయబారం పంపారనీ తమ తండ్రి అయిన అడ్వకేటు

గారు, బి. ఏ. పరీక్షకు వెళ్ళిన సీతాకుమారి నేమిటీ, స్కూలు ఫైనలు నెగ్గలేని కల్పమూర్తి వివాహం వాంఛించడ మేమిటి అని ఆశ్చర్యం పొందారుటగా?

సోఫీ: కల్పమూర్తి సుగుణాలు, బాగు అత్యంత సుందరాకారుడు. నేను హిందూబాలికనైతే అతన్ని ఎగరేసుకుపోయి ఉందును.

లోకే: ఒసే సీతా! కల్పమూర్తి కేమిటే? మొన్న హేమ కల్పమూర్తిని అమెరికాకుపోయి ఏ వ్యవసాయంలోనో ఏ వ్యాయామంలోనో ఒక డిగ్రీ వేసుకు రావోయి అంది. కల్పమూర్తి ఉబలాటపడ్డాడు. వాళ్ళమ్మ ఒప్పుకుంటేనా? అదీ కాక బరోడా మహారాజు అతని టెన్నిస్ క్రికెట్టు ఆటలు చూసి, తన సంస్థానంలో స్టేటు అసిస్టెంటు కమిషనర్ ఉద్యోగం ఇస్తామని రమ్మన్నారు. అది ఎరగవు కాబోలు. ఆ తర్వాత మొన్న వారి ఆంతరంగిక కార్యదర్శి కల్పమూర్తికి ఉత్తరం రాశాడు. నేను ఒప్పుకో నాయనా అంటే, త్యాగతి దగ్గరకు సలహాకుపోయాడు. త్యాగతి జాతీయవాదీ, గాంధేయుడు! ఆతడు నీ కెందుకయ్యా ఉద్యోగం? అన్నాడుట మొగం ఇంత చేసుకొని వచ్చాడు.

సోఫీ: త్యాగతి ఎప్పుడూ అంతేలెద్దు. కల్పమూర్తికి ఇష్టంలేని సలహా ఎందుకు?

సీతా: ఎప్పుడూ చదువేనా ఏమిటి, మనిషియొక్క ఉచ్చ నీచాలు నిర్ణయించేది?

సోఫీ: ఓహో! సీతకు కల్పమూర్తి...

సీతా: ఛట్! ఊరుకో సోఫీ!

లోకే: నీ ఉద్దేశం మా దగ్గిర దాచడ మెందుకే? అయినా ఇప్పుడు మించిపోయిందేమిటి? అయన బరోడా ఉద్యోగం ఒప్పుకోవచ్చును.

సీతా: నిన్న త్యాగతిగారు మా నాన్నగారితో మాట్లాడారుట. బరోడా ఉద్యోగం ఒప్పుకోవాలనే అందరూ నిశ్చయించారుట!

సోఫీ: చాలా బాగుంది. ఇవాళ అన్నీ శుభవార్తలే.

లోకే: కల్పమూర్తి ప్రియురాలా! సంకల్పమూర్తి ఇల్లాలా!

టెన్నిస్ బాటు చేతబట్టి ఠీవిగా పోయేటి, కల్పమూర్తి ప్రియురాలా, సం-కల్పమూర్తి ఇల్లాలా!

తోటంతా గంతు వేసి దొడ్డంతా దొర్లి వేసి
మాటలతో భర్తగార్ని మరిపించే మురిపించే
కల్పమూర్తి ప్రియురాలా! సంకల్పమూర్తి ఇల్లాలా!

అందరూ చప్పట్లు కొట్టారు! సీతాకుమారి వచ్చి 'ఒన్సుమోర్' అన్నది.

సోఫీ: మొగుడుమీదపాట...మళ్ళీ వినాలనికాబోలు 'ఒన్సుమోర్' అంటోంది.

హేమ చిరునవ్వునవ్వుతూ 'లోకం! నిశాపతి ఎక్కడమకాం?' అని అడిగింది 'ఉడ్‌లాండ్స్‌లో ఉంటాను అని కూడా ఈ టెలిగ్రాంలోనే ఉందే' అని సోఫీ టెలిగ్రాం కాగితం చూస్తూ అన్నది.

సోఫీ: ఇంతకూ తీర్థమిత్రుడి పెళ్ళానికి ఎల్లా ఉంచే లోకం?

లోకం: సాయంకాలం అతడు నేను జనరల్ ఆస్పత్రిలో ఉండగానే వచ్చాడు. భార్యనుచూచి జరిగినదంతా చెప్పాడు. హేము మహోత్తమబాలిక అని కళ్ళనీళ్ళు కారిపోతుండగా భార్యతో గోలపెట్టాడు. ఆ అమ్మాయి తేరుకుంది. కాల్పులు త్వరలోనే మాన్తాయనీ, ఆవిడకు షాక్ తగ్గి సాధారణ స్థితిలోకి వచ్చిందనీ వారం రోజులలో ఆమె ఇంటికి వెళ్ళవచ్చుననీ డాక్టరుగారు చెప్పాడు. అమ్మయ్యా అని వచ్చేశాను.

సీతా: ఒసే లోకం, నాకు ప్రేమ అంటే ఏమిటో తెలియదు; నేను పురుషుణ్ణి మాత్రం వాంఛించా, అతడు ఇల్లా ఉండాలి, అల్లా ఉండాలి అని కలలుకంటూ ఉండేదాన్ని. ఆకలలే నాకు ఆనందం ఇచ్చేవి. పురుషుణ్ణి వాంఛిస్తానుగాని హేమూ! ఫలానా పురుషుడని లేదు నాకు. నాకు నచ్చిన భర్త వస్తే, అతన్ని ఆనందంలో ముంచగలను, నేను కావలసినంత ఆనందం పొందగలను.

సోఫీ: భేష్! నాకు నువ్వు బాగా నచ్చావే!

హేము: ప్రేమ అనే భావం కొంతమందికి ఇష్టం! దానికోసం ప్రాకులాడుతారు, ప్రాణం ధారపోస్తారు. ప్రేమ అనేది విషం! ఎందుకంటే తక్కువ మోతాదులో విషమే మందు. ఎక్కువైతే ప్రాణం తీస్తుంది విషము. అలాగే ప్రేమ ఎక్కువైతే ప్రాణికి విషమే!

సీతా: ఇవాళ హేము వేదాంతం మాట్లాడుతోందేమిటి?

సోఫీ: అమ్మాయిగారి హంగామా చూసి, నాయకుడు హడిలి బేజారై పారిపోయాడు.

హేము: సోఫీ!

సోఫీ: ఏమీ? నిజం చెబితే నిష్ఠురమటే! నీలో ఏ మాత్రమన్నా గౌరవం ఉంటే, నీలో త్యాగతి అంటే నిజమైన ప్రేమ ఉంటే, వెళ్ళి అతని కాళ్ళమీద పడు!

లోకే: ఛీ! నీమాటలూ నువ్వూనూ! హేము తెలివితక్కువది కావచ్చును గాని, హీనురాలుమాత్రం కాదు!

సోఫీ: ఇందులో హీనత్వంమాట ఎక్కడ వచ్చిందే! నేనే హేమునైతే నా ప్రేమే నాకు సర్వస్వమూ! నా జీవితం అంతా ఆ ప్రేమలోనే ఆనందమయం చేసుకుంటాను! ఆ ఆనందం నాకు బలంకాగా లోకంలో నేను ఆడవలసిన పాత్రధారణ చేసి, లోకోద్ధరణ మహాసౌధనిర్మాణంకోసం నా పరికరాలు సిద్ధంచేసికొంటాను.

సీతా: నాకు మీరు మాట్లాడేదేమీ అర్థం కావటంలేదు.

లోకే: ఒసే సీతా! నీవు గృహిణివి, భార్యవు, ఇల్లాలివి! నీభర్త రాక్షసుడు కాకపోతే నీజీవితం హైరోడ్డులా వెళ్ళిపోతుంది. కాని అందరి స్త్రీలూ అల్లా ఉంటారుటే!

సీతా: అర్థం చెప్పవే అంటే కాంబ్రిడ్జి డిక్షనరీ అంతా చదువుతావేమిటే!

లోకే: నీమాట ముందు చూద్దూ! కల్పమూర్తివిషయం నువ్వేమంటావు!

సోఫీ: ఆట సిగ్గుపడుతోంది! ఊరికే దాన్ని వేపుకుతింటావేం? నువ్వు నిశారాణివిగనక, వెన్నెల కుమారివి అవుతున్నావుగా, కొండెక్కి కూర్చుంటావు నీకేం! సీతా చెప్పవే?

సీతా: అద్దవే! ఇందాకటినుంచీ మహావాగుతోంది! ఓ నిశారాణీ నీకు జోహారు లమ్మా!

'వచ్చాడే మాబావా
ఢిల్లీనుంచీ, కల్లోనుంచీ
నల్లనిరూపం నాలుగు కాళ్ళతో
వచ్చాడే మాబావా!'

లోకేశ్వరి సీతాకుమారిని కొట్టబోతే సీత పకపక నవ్వుతూ తోటలోకి పరుగెత్తింది.

40

భోజనం చేసిన తర్వాత హేమకుసుమ తోటలోనికి పోయి అక్కడ సేవకుడు వేసిన పడకకుర్చీపై పడుకొన్నది. సోఫీ సీతాకుమారి వెళ్ళిపోయారు. పది రోజులకన్న ఎక్కువ కాలం మనస్సు ఏపని మీదా లగ్నం కాదు. స్థానం తప్పిన తార అనంతపథంలో ఏగతుల సంచరిస్తుందో ఎవరికెరుక? చంద్రుడు ఈ చతుర్దశినాడు పంచదశకళానిధియై అమృతమూర్తై వెన్నెలకరుల్ని హేమ హృదయంలోనికి ప్రవహింపచేస్తున్నా, ఆమె వేదనాగ్ని ఆ వెన్నెల ప్రవాహాలనే ఆహుతికొంటున్నది.

చంద్రుడు అమృతమూర్తి; ప్రేమనిధి! కళాపూర్ణుడు! కళావేత్తలకు ఆమూర్తిలో నుంచే మహాప్రజ్ఞ ప్రవహించి వస్తుంది. ఆ బింబంలోంచి అనిర్వచనీయమైన కాంతి మహావేగంతో వెడలివచ్చి ప్రేమికుల బ్రతుకంతా నింపుతుంది. చంద్రుడు సౌందర్యమూర్తి. అతని ప్రియురాలు చంద్రిక సౌందర్యమూర్తి. సౌందర్యారాధనకు ఫలము ప్రేమ. ప్రేమకుసిద్ధి ప్రియసంగమము. ఆసంగమంలో శిఖరితస్థితి ప్రతివారి జీవితంలో ఒక్కసారే వస్తుంది. అప్పుడు ఆ దంపతులు బ్రహ్మానంద స్థితి ఒక్క నిమేషమాత్రం పొందగలరు. ఆక్షణం అనంతమై శాశ్వతమౌతుంది.

కాని, ఆసంగమానికి పునాది, స్త్రీ పురుషు లిరువురూ దైహిక మానసిక ఆత్మసౌందర్యాలలో ఉన్నతులు కావాలి. ఆమూడూ ఒక్కొక్కరిలో దివ్యశ్రుతి స్వరూపమైన రాగమౌతుంది. ఒకరిప్రేమ రెండవవారికి మూర్ఛన అవుతుంది; రాగతాళయుక్త కీర్తనలో అంతర్గతమైన రెండు వేగాలూ అప్పుడు సంగమించి చంద్రబింబమధ్యస్థామృతబిందు సిద్ధిని పొందుతాయి.

ప్రేమయొక్క పరమస్వచ్ఛభావం లలితకళ. ఆ లలితకళాయోగానికి సిద్ధి ప్రియసంగమం. అందుకనే లక్ష్మీనారాయణ స్థితి హృదయంలో, శివపార్వతీస్థితి దేహంలో వాణీధాతృస్థితి వాక్కులో, చంద్రచంద్రికాస్థితి సర్వంలో మూర్తీభవించి ప్రేమ తపస్వీతపస్వినులకు ప్రత్యక్షం అవుతాయి.

ప్రాణమూర్తి సూర్యుడు. సూర్యుని శక్తి అతనిబిడ్డ! ఆ బాల కాంతిరహితుడై ప్రాణమైన చంద్రుని ప్రతిభలో అతని ప్రియురాలై అయిస్తుంది. అప్పుడు వారి రువురి సంగమానందంలోంచి అతను సుధామూర్తిగా, ఆమె చంద్రికగా ప్రత్యక్షం అవుతారు... ఈ నిత్య శృంగార కౌశ్యము ప్రతినెలా విశ్వానందంకోసం ప్రదర్శింపబడుతోంది. ఈ నాయికా నాయకుల స్థాయీభావంలోంచి, లోకానంద మూర్తులు శశికళలు ఉద్భవించి మానవులలోని ప్రేమికులను కలతపెట్టి ప్రేమతపో దీక్ష వారికి ప్రసాదిస్తారు. ఆదీక్షలో జన్యువుల శృంగార నాటకాలుప్రారంభం.

ఈ శృంగారాలకు ఉపాంగాలు మానవుల ఇతర ప్రయత్నాలు! ఒకజీవి బ్రతుకుకు ఆసించడం ఆజీవి ముఖ్యదీక్ష. కాని అది స్వలాభస్వరూపమే అవుతుంది. ఆ బ్రతుకుకోసం...ఆహారం, నిద్ర రక్షణలు. అవే ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక సమస్య లయ్యాయి. ఇవి ప్రతిజీవికీ వ్యక్తిగతమైనవి. ఇన్ని ప్రయత్నాలు చేసి, ఇన్ని కష్టాలకూ పాలవుతూ, ఓడిపోతూ, నెగ్గుతూ ప్రయాణం చేసిన జీవికి చివరకు చావు తప్పదు. కాబట్టి ఆర్థికాది సమస్యలు రెండవ రకమే అయ్యాయి ముఖ్యసమస్య జీవికి శాశ్వతత్వం అనుగ్రహించే మిథునత్వం. సంగమంవల్ల జాతి జీవిస్తుంది జాత్యభివృద్ధి అమృతత్వం అవుతుంది. అందుకని స్త్రీలకు పురుషవాంఛ పురుషులకు స్త్రీవాంఛ, అనే మిథునభావం...అత్యంత ప్రాముఖ్యమైన సమస్యఅయింది. అదే శృంగారం! అందుకై సౌందర్యారాధన! లలితకళారూపం.

సౌందర్యస్ఫూర్తి భావం వాణీ బ్రహ్మలు, స్త్రీ పురుష ప్రేమభావం లక్ష్మీ నారాయణులు, [illegible] భావం అర్ధనారీశ్వరులు. అంతతో కుమారజననం. అది జాతివృద్ధి మార్గం! ఇంతవరకూ శివుడు మృత్యువు మహాకాళుడున్నా, పార్వతి మహాకాళి, ఇప్పుడే శివుడూ మృత్యుంజయుడూ గౌరీ మహాకాళి, అమృతమూర్తియైన లలిత!

ఇంతవరకు ఘనంగా పొంగిపోతూ హేమ ఆలోచనలు ఉప్పొంగాయి. ఆ బాలిక అప్పుడు ఆ ఆలోచనభారం భరించలేక ఒక్క గంతున కుర్చీనుండి లేచి, తోటంతా గబగబ తిరిగింది. తనకు చంద్రస్పర్శ ఎక్కువై, మతి పోయిందేమో. ఈ పిచ్చి ఆలోచనలు వచ్చాయేమిటి? ఈ ఆలోచన లిట్లా రావడం శాస్త్రిబావ కళావేదాంత బోధ! ఈలాంటి వెఱ్ఱివేదాంతాలు నూరి పోసేవాడెమిటి తనకు?

అతను తనకు చంద్రుడా? తానాతని చంద్రికా? అయితే అక్క ఎవరు? అక్కా అతనూ ఎంతప్రేమించుకునేవారో అతడు వ్రాసి తనకిచ్చిన ఆతనిస్వీయ చరిత్రలో స్పష్టంచేశాడు. తన అక్కను అణువణువు అతడు ప్రేమించాడు. పూజించాడు. ఓహో! ఆ ప్రకరణము చదువుతోంటే తాను ఏలోకాలకో తేలిపోయింది.

'నిజమైన ప్రేమ ఒకసారే వస్తుందనుకుంటాను. పురుషుని జీవితంలో, స్త్రీ జీవితంలోనూ! అలా కాకపోతే ఏదో జన్మలోన్నా వస్తుంది. అలా వచ్చినవెనక మరొక పురుషుడు స్త్రీకిగాని, మరొక స్త్రీ పురుషునికిగాని ప్రేమ నిధానాలు కాజాలరు. ప్రపంచంలో ఒక్కటే యమునాగంగాసంగమం. అది శాశ్వతంకూడా!

ఇప్పటికి నేను నా బావను ప్రేమిస్తున్నాను అనే విషయం నిశ్చయం అయింది. నా బావ నన్ను ప్రేమించలేకపోతే నా ప్రాణాలు మరుసటి ముహూర్తంలో పోవడం నిశ్చయం. నా బాల్య క్రీడాకాలం దాటింది.

'నే నిపుడు సంపూర్ణ స్త్రీని, ప్రేమ పుంజాన్ని, నా ప్రేమచే జగమెల్ల పులకింతు' అని కాకలీస్వనాలతో పాడుకుంటూ తోటంతా మతిలేనిదానిలా హేమసుందరి తిరిగింది.

తన బావ తన స్వామిగాకుండా ఏలా మనగలదు? తన బావ తనలో తన అక్కను చూచాడు. మా అక్క 'మా టీచ్యూండి, నేనే హేమను, హేమే నేను!' అని అన్నట్లు తన బావను తట్టినట్లు రాస్తాడు కూడా! ఏదో పరమ రహస్యం ఈ ప్రేమలో ఉన్నది. తాను చేసిన తెలివితక్కువ పనివల్ల బావకు కోపం వచ్చి వెళ్ళిపోలేదా? తన శీలం శంకించాడా? ఈ రహస్యమూ తాను తేల్చుకుంటుంది. అయితే బావ ప్రేమను సాధించడం? ఆ ప్రేమబలంలో తానూ తన బావా ఈ లోకకల్యాణం కోసం తమ సర్వస్వమూ అర్పించి దేశసేవ మానవ సేవ చేస్తారు గాక. తానూ మహాత్మా గాంధీగారి కడకు పోయి, దేశసేవా రహస్యం తెలుసుకుంటుంది. తాను సమస్తదేశాలూ పోయి నిజమైన ప్రజా పాలన, నిజమైన ఆర్థిక సమత్వ రహస్యాలు నేర్చుకుంటుంది! ఈ రెండు పవిత్ర ధర్మాలు ఎక్కడ ప్రయోగ అవుతాయో ప్రయాణించి పరిశోధించి ఆ ప్రదేశం తెలుసుకుంటుంది. స్త్రీల హక్కులూ స్త్రీధర్మాలూ, బాధ్యతలూ సంపూర్ణంగా దేశానికి తగినట్లు నిర్ణయించుకొని తన స్నేహితురాండ్రతో కలిసి తానా పనినే తపస్సు చేసుకుంటుంది.

ఈలోగా తన బావ దగ్గరకు తానే వెడుతుంది. పూర్వకాలపు నాయికలా తాను నాయకుడి కోసం ఎదురుచూస్తూ, కుళ్ళిపోతూ విరహతాపం పడుతూ ఉండదలచుకోలేదు. హేమకు ఏదో ఆనందం కలిగింది. ఆ తోటలో ఉన్న పూలచెట్లపై వంగి ఆ పరిమళాలన్నీ ఆఘ్రాణించింది, తలెత్తి.

ప్రేమదేవుడ వీవు చంద్రా
కామదేవుని మేనమామవు?
చంద్రికకు ఆత్మేశ్వరుడవు
నేను చంద్రిక నీవు చంద్రుడు

అని పాడుకుని ఆ వెన్నెలను పెదవులతో చుంబించి లోనికి పరుగెత్తింది.

తండ్రిగారి దగ్గరకు పోయి, ఆయన మోమును తన రెండు హస్తాలతో పుణికి చెంపలు పట్టి మోము తనవైపు తిప్పుకొని 'నాన్నగారూ..' అని పిలిచింది.

'ఏమిటి తల్లీ?' అని ఆయన ప్రశ్నించారు.

'నాన్నగారూ! నేను బావను తప్ప ఎవ్వరినీ పెళ్ళిచేసుకో దలచుకోలేదు. బావ నన్ను చేసుకోకపోతే...'

'ఆ! ఆ! అంతటితో ఆపు. సరే బావనే చేసుకోతన్లే! నేను వద్దంటానా?' అన్నా రాయన. ఆయన హృదయం ఆనందంతో పొంగిపోయింది. పైకి ఏమీ తేల్చని ముఖంపెట్టి 'అత డేమంటాడో?' అన్నారు.

'ఏమంటాడూ—'

"ఆదేమిటో 'డూడీ!' అని అంటావు అతన్ని!"

'పెళ్ళయినదాకా నా యిష్టం? నేను ఎల్లుండి ఉదయమే అత్తగారిని తీసుకుని కొల్లిపర వెడ్తాను. ఉదయం పూర్ణిమయినా నా నక్షత్రం పునర్వసువు స్వాతి పరమ మైత్ర తార! బావే ఒకనాడు నాతో జ్యోతిష్యాన్ని గూర్చి మాట్లాడుతూ ప్రేమయాత్రికులకు పూర్ణిమ ఉత్తమోత్తమ దిన మన్నాడు!'

భ ర త వా క్యం

1

మంగళ గీతం

నేనూ మా రంగనాయకమ్మ అత్తగారూ గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో ఆడవాళ్ళ రెండవ తరగతి ఎక్కాము. దారిలో కాలం వెళ్ళబుచ్చడానికి అనేక ఇంగ్లీషు నవలలు ఇంగ్లీషు మాసపత్రికలు కొన్నాను.

మా అత్తయ్యగారు చదువుకోనేందుకు కొన్ని వేదాంత గ్రంథాలు తెచ్చుకున్నారు. తెల్లవారగట్లనే వంటయిపోవడంవల్ల మేము భోజనం చేసే రైలెక్కాము. మధ్యాహ్నానికి టిఫిన్ కారియరు నిండా మా అమ్మ ఏవో పెట్టించింది! రైలు కాఫీహోటలు కూడా ఉండనే ఉంటుందా యను.

సాయంకాలం నాలుగున్నరకు తెనాలి చేరుకునేసరికి పదిరోజులు పట్టినట్లే ఉంది నాకు.

ప్రేమ అంటే ఇట్లాగే ఉంటుంది కాబోలు! మా బావ నాకు కనబడతాడా? మా బావ నన్ను చూస్తాడా? మా బావ!

అయిదడుగుల తొమ్మి దంగుళాల మనిషి! యోగమూ, ఆరోగ్యమూ, ఉత్తమజ్ఞానమూ అతని విశాలఫాలంలో, వెడదరొమ్ములో, ఏనుగు కుంభస్థలాల లాంటి భుజాస్కంధంలో, కండలుకట్టి, నునుపులుతేర, అతని అందమైన చేతుల్లో పొడుగాటి వేళ్ళల్లో గోమూర్ధకటిలో చంద్రబింబంలోని వెన్నెలలా, బంగారంలోని కాంతిలా తామరపూవులోని మసృణత్వంలా, మరువపు మొక్కల పరిమళంలా చుట్టూ ప్రసరిస్తూ ఉంటాయి. ఎంతతీయని, గంభీరమైన మందరపు కంఠ మాతనిది.

అతని ప్రేమ గంగాఝరి కాగలదు. అతని ప్రణయము నిశ్చలతచేనోనికి చొచ్చుకొనివెళ్ళే హిమాలయ శిఖరంలా స్వచ్ఛమై, దివ్యోన్నతరూపమై, నిత్యమై ఉండగలదు. అతని కామం కాళిదాస కవితవలె దివ్య

నంద పూరితం కాగలదు. ఆతని పూజ నిత్యనీల నిర్మలాకాశపథాత్మికమై ప్రసరించగలదు.

ఆతడు మోహనమూర్తై తల్పంమీద కూర్చుని ఉంటే నేను ఆతని పాదాలకడ మోకరించి, ఆతని కళ్ళల్లోకి చూస్తూ, ఆతని రెండుచేతులూ నా హృదయానికి అదుముకుని, నాజీవిత సర్వస్వమూ నిండి ఉన్న ప్రేమను ప్రేమ గీతిగా మలచుకొని దివ్యలయగా నా బ్రతుకు స్వనిస్తూ ఉంటే, వినిపిస్తాను. ఆతడు నా చేతులు రెండూ తీసుకొని తన హృదయానికి అదుముకుంటాడు. అప్పు డాతని అనన్యప్రేమ విశ్వకృతిలో స్పందిస్తూ ఉంటే నే నా శ్రుతిలో లీనమైపోతాను!

ఆతని ప్రేమ ఆనందరాత్రియగు అమృతమే కాదు నా జీవితానికి మహత్తరశక్తి ప్రసాదించి, నేను నిజమైన స్త్రీనై, సర్వమానవకోటికీ సేవచేయగల దాసినై; సర్వ శిశు లోకానికి సేవచేయగల మాతినై, సర్వ మహిళామండలానికి సేవచేసే భక్తురాలనై; సర్వ పురుషజాతికీ సేవచేసేసోదరినై, నాభర్తకు, నాపురుషునకు, నా ప్రియునకు, నా స్వామికి అర్ధదేహనై, స్త్రీనై, ప్రియురాలినై ఆతని ప్రేమసముద్రం తరిస్తూ, నా ప్రేమసముద్రంలో ఆతన్ని తరింపజేస్తూ ఓలలాడింపజేయగలదు. ఇద్దరం ఒక మహా చరిత్ర రచిస్తాం!!

ఈలా ఆలోచించుకుంటూ, ఒకమాటు రైలువేగం గమనిస్తూ, ఆ గంటలన్నీ అతి నెమ్మదిగా ప్రవహిస్తోంటే మతిలేకుండా పుస్తకాలు తిరగవేస్తూ, నాబావను భావించుకుంటూ, కాంక్షిస్తూ, రాబోయే మా దాంపత్యాన్ని ఎదుట ప్రత్యక్షం చేసుకుంటూ, ప్రయాణం ఎలాగోఎలాగో చేశాను.

రైలు దిగినవెంటనే తెనాలిలో శ్రీనాథమూర్తిబావ చుట్టాల ఇంటికి వెళ్ళాం. అక్కడ స్నానంచేశాము! వారుపెట్టిన ఫలహారాదులు నోట వేసుకొన్నాము. నాజుట్టు పొగవేసి ఆరవేసుకొన్నానును. ఆరగానే వదులు జడ వేసుకొన్నాను. పువ్వులు తెప్పించుకొని అలంకరించుకొన్నాను. పొందూరు ఖద్దరుచీర ఖాదీదుకాణంనుంచి తెప్పించుకొని ధరించాను. సాయంకాలం ఏడుగంటలకు మావాళ్ళు కుదిర్చిన టాక్సీవచ్చింది! అందుపై కొల్లిపర ప్రయాణంచేసి రాత్రి ఎనిమిదింటికి చేరాము. మాతో మా చుట్టాలవారి అబ్బాయి ఆతనిభార్యా చిన్నబిడ్డడూ మా రంగనాయకమ్మ అత్తగారి ప్రోత్సాహంవల్ల కొల్లిపర వచ్చారు.

నా భావగారి ఇంటిదగ్గిర దిగాము. నా కేదో సిగ్గు అలుముకుపోయింది. ఆ ఇల్లు నేను చిన్నతనంలో చూచినా, అంతా కొత్తగా ఉంది. నాలో ఏదో కొత్తతనం ఆవహించినట్లయింది.

మా బావ ఇంట్లో లేడు. ఆతడు గుమ్మందగ్గిరకు, మమ్మల్ని లోపలికి ఆహ్వానిస్తూ రాలేదని, గుండెగుబుక్కుమన్నది. కాని అదీ మంచిదే అనుకున్నాను.

'అబ్బాయిగారు యినాయికరావుగారి తోటలోకి ఎళ్ళారండి' అని ఎవరో చెప్పారు. ఇల్లంతా గడబిడగా ఉంది. భట్టిప్రోలునుంచి శ్రీనాథమూర్తి

బావ మేనమామ కొడుకు సుబ్రహ్మణ్యమూ, అతని భార్యా వచ్చారట. మా బావగారి ఇద్దరు అప్పగార్లూ బిడ్డలూ ఇంటినిండా కళకళలాడుతూ ఉన్నారు. ఇల్లంతా పెళ్ళివారిల్లులా ఉంది.

నేనూ రంగనాయకమ్మత్తయ్యా కారు దిగగానే వెంకటరంగమ్మ వదినగారూ, అలివేలు వదినగారు 'అమ్మ వచ్చిం' దంటూ పరుగుల్లో వచ్చారు. నన్ను చూచి 'శకుంతలా?' అని తెల్లపోయారు. రంగనాయకమ్మత్తయ్య 'శకుంతల చెల్లెలు హేమను ఎరుగరట్రా?' అన్నారు. వాళ్ళిద్దరు నన్ను కౌగిలించుకొని ఎన్నో ప్రశ్నల వర్షాలు కురిపించారు. 'ఎప్పుడో చిన్నతనంలో చూచాను! అచ్చంగా శకుంతలే!' 'అమ్మా! నువ్వూ తమ్ముడూ చెన్నపట్నంలో కాపురం పెట్టిన తర్వాత, ఒకసారైనా మమ్మల్నిక్కడకు తీసికొచ్చేశా?' అంటూ వాళ్ళిద్దరూ ఏవేవో అన్నారు. పిల్లలందరూ అమ్మమ్మా అంటూ మా రంగనాయకమ్మత్త మీదకు ఎగబడ్డారు. ఆవిడ తెనాలిలో కొని తెప్పించిన పూలు, మిఠాయి పొట్లాలూ, నేను తెప్పించిన బిస్కట్టు డబ్బాలూ, బొమ్మలూ, పిప్పరమెంటు బిళ్ళల డబ్బాలు పిల్లలందరికి పంచి యిచ్చారు.

'అమ్మా, హేమా వచ్చారని తమ్ముణ్ణి తీసుకురారా! సుబ్బులూ!' అని అలివేలు వదినగారు సుబ్రహ్మణ్యంగారితో చెప్పి పంపిస్తోంది. ఆ మాటలు వింటూ ఏదో భయంతో వణికిపోయాను.

రంగనాయకమ్మత్తగారు 'హేమకు మేడమీద గది ఒకటి ఇవ్వండత్తా'' అంది. అలివేలు వదినగారు 'సుబ్బులూ నీగదిపక్కగదిలో హేమ సామాను పెట్టించరా!' అని చెప్పింది.

నా సామాను మేడమీదికి తీసుకుపోయి మేడమీది గదిలో పెట్టారు. అక్కడ డీజ్జు దీపం వెలుగుతోంది. నేను ఒక్కదాన్నీ ఆ గదిలో ఏలా ఉంటాను గనుక, శారద అనే మా బావ రెండో మేనకోడలుకూ నాకూ ఆగది ఏర్పాటయింది. శారదకు ఇరవై ఏళ్లు ఉంటాయి. నాకన్న ఏడాది పెద్దదనుకుంటాను. ఇంతవరకు పిల్లలెవరూ లేరు. అనేకమంది దేవుళ్ళకు మొక్కుతున్నారు, పూజలు, వ్రతాలు, జపాలు చేయిస్తున్నారట, కానీ ఏమీ లాభం లేకపోయింది. ఆ అమ్మాయి నన్ను వింత మృగాన్ని చూచినట్లు చూసింది. నా చీరకట్టే విధానాలూ, నేను తలదువ్వుకొనే విధానమూ, అన్నీ కొత్తగానే ఉన్నాయి ఆమెకు. ఆ అమ్మాయి అక్కగారు సరోజని ఇరవైమూడు ఏళ్ళు ఉంటాయి. నలుగురు బిడ్డలతల్లి.

ఇంతట్లో మా బావను తీసుకుని సుబ్రహ్మణ్యంగారు చక్కావచ్చాడు! నేను హాలులో కుర్చీమీద కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్నానన్న మాటేగాని, మనస్సందుమీద లేనేలేదు. బావరాగానే, 'హేమా! ఎప్పుడు వచ్చావు? అమ్మా నువ్వూనా? పొద్దున్నే బయలుదేరి వచ్చారా?' అని అడిగాడు. నాకు మాట రాలేదు. ఊరికే తలఊపుతూ నిలుచున్నాను.

2
నీ రా జ న ం

నన్ను చూచిన మా బావను మోము తెల్లపోయింది. అది నేనుమాత్రం గ్రహించాను. మా బావ దేహవర్ణం నాచాయకన్న రెండుడిగ్రీలు తక్కువ; కొంచు బంగారంచాయ అనవచ్చును. నాచాయ బాగాపండిన దబ్బపండు చాయలో గులాబిపూవు చాయ కలిపినట్లుంటుంది. అలాంటి అతని మోము చాయ ఒక్కసారి తెల్లబడి పోయింది. ఇంతట్లో అతడేదో గంభీర మౌనముద్ర వహించినాడు.

రాత్రి మే మందరం కలిసి భోజనాలు చేశాము. నాకు మా బావ వెండి కంచం పక్కనే వెండికంచం వేశారు. మా కొంటివదినలు చేసినపని అది. సుబ్రహ్మణ్యం అన్న ఎదురుగుండా కూర్చుంటే, అతనిపక్క అతనిభార్య కూచుంది. వెంకటరంగమ్మ, అలివేలు వదినలున్నూ, సరోజినియున్నూ పిల్లల కోళ్ళలా తమ చిన్నబిడ్డలను చుట్టూ పెట్టుకొని కూర్చున్నారు. పెద్దపిల్లలు విడి విడిగా కూర్చున్నారు.

మా బావ కొల్లిపర వస్తూనే మనుష్యులను పంపి తన అక్కలను సుబ్రహ్మణ్యం గార్నీ, అతని భార్యనూ రప్పించాడట. మేము సాయంకాలానికి వస్తామనగా ఆ ఉదయమే సుబ్రహ్మణ్యమూ, అలివేలు వదినగారూ, పది పది కొండు గంటలకు వెంకట రంగమ్మ వదినగారున్నూ వచ్చారు.

మా బావపక్కనే కూరుచుండి కిక్కురుమనకుండా భోజనంచేశాను. ఎందుకాతనిమోము తెల్లబోయింది? అతడు నేనంటే అనుమానిస్తున్నాడా? నాకంత భోజనం సయించలేదు. మా బావ చల్లగా భోజనం చేశాడు. మా అలివేలు వదిన ఒకటే వాగుడు. నన్ను లక్షవేళాకోళాలలో ముంచింది. నేను నవ్వుమాత్రంతో భోజనం ముగించాను.

భోజనంచేసి మండువామందు ఆరుబైట సావడిలో కుర్చీలలో కూర్చుని తాంబూలాలు వేసుకుంటూన్నాము.

మాబావ నావైపుచూచి, 'హేమా! నిశాపతి వచ్చాడా?' అని అడిగాడు.

ఆప్రశ్న నాలోని భిడియాన్నీ కుములుకుంటున్న దుఃఖాన్నీ మాయం చేసింది.

'నిన్న సాయంకాలానికి వచ్చాడు బావా! లోకేశ్వరీ నిశాపతుల ఆనందం వర్ణనాతీతం?'

'కాబోలు! వివాహముహూర్తం ఎప్పుడు?'

'వైశాఖశుద్ధమందుట, నేను పూర్తిగా తెలుసుకోలేదు.'

మా బావ తాంబూలం వేసుకొని, లేచి నెమ్మదిగా వీధిలోకి జారాడు.

విపరీత వేదన నా హృదయంలో మొలకెత్తింది. అయినా ధైర్యం వీడక, శారదా, సుబ్రహ్మణ్యాలతో, మా అక్క సమాధి చూద్దామని బయలుదేరాను.

మా అక్క సమాధి మామిడితోటలో నిర్మించారుట. అక్కడకు అంతకు ముందే ఉదయించిన కృష్ణపాడ్యమి చంద్రుని కాంతిలో, నెమ్మదిగా అడుగులు వేస్తూ తోటలోనికి బయలుదేరాము. శారద 'అత్తయ్యా! నీకీ ఊరు బాగా జ్ఞాపకంలేదా?' అని అడిగింది.

'లేదు శారదా! నేను మిమ్మల్నెవరినీ ఎరగను. మా అమ్మగారి వైపు వాళ్ళు చెన్నపట్నం వచ్చేవారు. నా ఆరవఏటనే కాదూ, ఈఊరు వదిలి చెన్నపట్నం వెళ్ళాము!'

'నేను మా మూర్తిబావ చెన్నపట్నంలో ఉంటూన్నప్పుడు మూడు నాలుగు సారులు వచ్చానుగాని మీయింటికి రాలేదు.' అని సుబ్రహ్మణ్యం అన్నాడు.

మాతోట వచ్చింది. ఆ తోటలో చక్కని ఎత్తయిన తులసికోట దగ్గరకు వెడుతూంటే నాకు కళ్ళు గిఱ్ఱున తిరిగిపోయినవి!

అక్కా! నువ్వు లేకపోవడం నా జన్మకిలాంటి విచిత్ర చరిత్ర ఉదయించింది. ఏ లోకాలలో ఉన్నావు అక్కా? ఏ వెలుగు రూపంలో ఉన్నావు? అని నా హృదయాంతరాలలో కుంగిపోయాను.

మేము ముగ్గురమూ ఆ సమాధి దగ్గరకు వెళ్లేసరికి అక్కడ మా బావ ఆ సమాధి కెదురుగా పద్మాసనంలో అధివసించి ఉన్నాడు. అతన్ని చూచి మేము ముగ్గురమూ ఆగిపోయినాము. ఆ ప్రదేశంలో చెట్లేమీ లేవు కాని, ఆ సమాధి బృందామందిరమును చుట్టి వెనుకగా ఎన్నియో పుష్పనికుంజా లున్నవి. ఆ సమాధిపైన ఆలయమందిరం కట్టించడానికి పునాదులు తీసి ఉన్నాయి. అక్కడక్కడరాళ్ళు సున్నమూ మొదలైనవి ఉన్నాయి. ఇవన్నీ తర్వాత చూడగలిగాను నేను.

వెళ్ళగానే, ఆ సమాధీ మాబావే మాకు కనబడుతా! నెమ్మదిగా వెళ్ళి, నా కాలి చెప్పులు వదలి, మాబావపక్క కూచున్నాను. ఎదురుగుండా మా అక్క సమాధి! నా హృదయంలో ప్రార్థనలేదు, విచారములేదు, ఆవేదన లేదు. ఏదో కాంతి నన్నలుముకుంది. అవిరళమైన నిశ్చలత, అననుభూతమైన తృప్తి, అనవధిరహితమైన ఆనందము నన్నలమివేశాయి. చంద్రబింబ రహిత పూర్ణజ్యోత్స్నార్ద్రిత పరమపద మధ్యస్థ పద్మాసనావసిత పురుషుని చెంత నే నధివసించి యున్నాను!

ఎదుట నొక మహామందిరం. ఆ మందిరములో నేనూ, నా ఎదుట మోకరించి మాబావా!!

ఎక్కడనుండో వీణాస్వనాలు అస్పష్టంగా వినిపిస్తున్నవి. అవి ప్రవహించి మాదగ్గిరకు, దగ్గిరకు వస్తున్నవి!!

ఇవన్నీ కరిగిపోయాయి. మా బావ, నేనూ మా అక్క సమాధిదగ్గర కూర్చుని ఉన్నాము. నన్ను ఎవరో 'శ్యామా!' అని పిలుస్తున్నారు. నిద్రలో

ఉన్న వారికై పిలుపు! సగం మెలకువవచ్చి కలలుకంటున్న వారికై పిలుపు! మెలకువ వచ్చిన వారిని పిలుపు! నాకు మెలకువ వచ్చింది. హేమా! అంటూ మా బావ! నావైపు తిరిగి పిలుస్తున్నాడు. ఆతని మాటలలో ఏదో భయం, ఏదో ఆవేదన వ్యక్తం అవుతున్నది.

'ఆ!' అంటూ ఆతనివైపు తిరిగాను.

బావ: హేమా! ఎందుకువచ్చావు? నేను నీ జీవితాన్ని చెరువు చొచ్చిన మదపుటేనుగులా కదిల్చి పారవేశాను?

నేను: బావా! నీకోసం వచ్చాను. అతి చిన్నతనపు క్షుద్రత్వంతో నా హృదయం నేను తెలుసుకోలేక పారిపోయాను.

బావ: దానికేమి హేమా! ఎవరి ఆత్మను వారే దర్శించుకోవాలి. కాని నా మూర్ఖత్వం నిన్నింతవరకూ వెంటాడించింది. నీజీవితం నీది, నీ ప్రేమ నీది అని తెలిసి ఉండీ, నిన్ను వాంఛించి కృత్రిమవేషంతో, దురాశయంతో నీజీవితం భగ్నం చేయడానికి మదరాసు వచ్చాను.

బావ మాటలు నాకు శూలాలైనవి. గుండె రక్తసిక్తమై పోయింది. ఆతని బుజాలు రెండూ పట్టుకుని కళ్ళనీళ్ళు కారిపోతూ ఉండగా, ఆతని కళ్ళలోకి చూస్తూ నా పెదవులు వణుకుతూ ఉండగా, 'బావా! నా అక్క సమాధిసాక్షిగా చెబుతున్నాను! నేను నాదేహాన్ని అణుమాత్రం పంకిలం చేసుకోలేదు! నామనస్సులో అలా రైలులో వెళ్ళేటప్పుడు నీమీద నిష్కారణమైన కోపం ఒక్కటే ఉంది. ఇంకేమీ లేదు బావా! నాజీవితం అంతా నీమీదే ప్రేమే నిండి ఉంది! అందుకనే నేను నాకు తెలియకుండా నువ్వు వచ్చేటంతవరకూ ఎదురుచూస్తూ మదరాసులో ఉన్నాను శాబోలు. ఈ ప్రేమ నేను పుట్టినప్పటినుంచీ ఉండి ఉండాలి. ఈనాడు, నా శిశుత్వం రోజులు, బాలికాదినాలు జ్ఞప్తికి వస్తున్నాయి. అంత చిన్నతనంలోనూ మాఅక్క ప్రేమలోనూ, నీ ప్రేమలోనూ నేన జీవించాను, అంతే! నిన్నువదిలి ఉండలేను. నేను అర్హురాలను అ[illegible] నన్ను నీ హృ[illegible]యంలోనికి తీసుకో! లేదా! నా జన్మ అంతా [illegible] [illegible] పూజించుకుంటూ భగవంతుడు [illegible]చ్చిన శక్తితో [illegible] చేస్తూ కాలం గడుపుతాను;' అని గద్గదస్వరంతో పలికాను.

మా బావ నాకేసి ఆ వెన్నెలలో తేరిపార ఒక నిమేషమాత్రం చూచినాడు. మరు నిమేషం నాబావ నన్ను తన హృదయానికి కదుముకుని గాఢంగా కౌగిలించాడు.

నా మోమెత్తి నాకళ్ళల్లోకి చూస్తూ నా కన్నీళ్లు తన కండువాతో తుడుస్తూ 'హే...మం!...కు...మిం...చు' అని నా పెదవులు ముద్దు పెట్టుకున్నాడు.

శ్రీ

మహాదాశీర్వచనం

౧

నా బావ నన్ను ముద్దు పెట్టుకున్నాడు; నన్ను హృదయాని కదుముకున్నాడు; నా కళ్ళ రెప్పలు చుంబించినాడు. అలాగే పది నిముషాలు మేమిరువురమూ చైతన్యరహితులమై ఉన్నాము. అతడు లేచి, నన్ను లేవదీసినాడు.

నా బావ నాకు వరమిచ్చిన ముద్దులు బంగారు పళ్ళేన అమరించిన ఎట్టని కొబ్బరాలు దానిమ్మగింజలులా ఉన్నాయి.

నాలో అమృత ప్రవాహాలు ప్రవహింపచేసి నాకు దివ్యత్వమిచ్చి నన్ను లోకలోకాలు ఆవరింపచేసినవి.

నాకు పరవశత్వము కలిగి, నా చెలికానిముందు, నా భర్తకడ, నా స్వామి ఎదుట, నా ఆత్మేశ్వరుని పాదాలపై సాష్టాంగమయ్యాను.

అతను నన్ను చేతులుపట్టి పైకెత్తి మరలమరల నా నేత్రాలు, నా కంఠము, నా నుదురు, నా చెవులు, నా పెదవులు, నా చిబుకము, కెంపలు ముద్దులిడగా మేము ఇద్దరం మా అక్క సమాధి గదిలోనికి సాష్టాంగం పడినాము.

౨

వెనక్కు తిరిగి ఆ వెన్నెట్లో నా బావా నేనూ తిరిగి మా యింటికి వస్తున్నాము.

మాలో మాటలు లేవు, మాకు సంభాషణ స్ఫురింపదు. మా చుట్టూ లోకమైన ప్రపంచం తన్నదై ఒకవేపు, ఒకప్రక్క ఈల వేసుకూసింది; వేరే ఎక్కడో మాగంగా వాలాల్లో మనుష్యుల పాటలు.

దూరాన యూరోపులో, ఆఫ్రికాలో, శాంత అట్లాంటిక్ మహా సముద్రాలలో దారుణ సంగ్రామబంధనలు! షగ్గిర ... స్వాతంత్ర్యము లేని ఆర్తనాదం, కమ్ముకువచ్చే కోటీశ్వరు! చీనాలో ... రాక్షసత్వంపై ఎదిరిస్తూ భయంకర పోరాటం చేస్తూ, ఆ రాక్షసత్వానికి ... అవుతూ చీనా జాతీయత.

౩

మేము ప్రేమమూర్తులమై ఇంటికి చేరాము. ఇంటిల్లిపాదీ మేము ఒక్క మానవవ్యక్తిగా ఒకరిలో ఒకరమై నడిచి రావడం చూచారు కాబోలు. మాపై ఆనంద వీక్షణాలు పన్నీటిజల్లులా కురిసినవి.

తిన్నగా మేము లోపలికిపోయి, ఇతరులు చూస్తున్నారన్న భయంలేక మారంగనాయకమ్మత్త ఎదుట పాకరించి మా తలలు ఆమె పాదాలమీద ఆన్చినాము.

ఈ యుగాలబాధ తమలో ఇముడ్చుకొని చిరునవ్వుతో తాను నడుస్తూ తన బిడ్డల నడిపిస్తూ కూలుతూ కుంగుతూ వేయిరెట్లు బలంతో తిరిగిలేస్తూ విజాతీయుల దాడుల భరిస్తూ, సర్వకష్టాలూ ఆనందంతో గ్రహిస్తూ నూతన పుత్రకుల హృదయాల కదుముకుంటూ లోకానికెప్పుడూ దివ్య సంగీతము వినిపిస్తూ ప్రయాణించే భారతధాత్రివంటి మహాఇల్లాలు ఆ తల్లి.

ఆ తల్లి కన్నీటినవ్వుతో, వణుకుతూ మా ఇద్దర్నీ లేవదీసి మాటలులేని దివ్య మంత్రాల మమ్ము ఆశీర్వదించి తన హృదయానికి మమ్మిద్దరనూ అదుముకొంది.

౪

మా బావ పెట్టిన స్త్రీ లలిత కళాశాలలో, సంగీత పీఠము, సాహిత్య పీఠము, చిత్రవిద్యాపీఠము, శిల్పపీఠము, నాట్యపీఠము, భవన నిర్మాణ పీఠము, లోకజ్ఞానపీఠము, కళాస్వరూప వృత్తివిద్యాపీఠము అని ఎనిమిది శాఖలుంటాయట.

లోకజ్ఞానపీఠంలో ప్రాథమిక, మాధ్యమిక, ఉత్తమవిద్యాభాగాలు ఉంటాయట. భూగోళశాస్త్రము, ప్రజాశాస్త్రము, రాజకీయ, అర్థ, పదార్థవిజ్ఞాన రసాయనిక, పారిశ్రామిక శాస్త్రాలు వైద్యారోగ్య శాస్త్రాలు, చరిత్ర వ్యవసాయశాస్త్రము మొదలయినవి ఉంటాయట.

కళాస్వరూప వృత్తి విద్యాశాఖలో, లక్కబొమ్మలు, కర్రబొమ్మలు, పింగాణీలు, తివాసీ నేతలు, శాలువకుట్టు, [illegible] కౌంకత్వము, [illegible], అల్లికపనితపు అల్లిక, [illegible]సామాను, కంచు మొదలైన లోహాలతో శిల్ప వస్తువులు తయారు, పుస్తకముల కుట్టు, రైండింగు, చేతికాగితములు [illegible], ఫొటో అచ్చులు తయారు మొదలయిన పనులన్నీ నేర్పుతారట.

అందరూ ఖద్దరు వడకాలట, ఖద్దరు కట్టాలట! ఇంక కళ [illegible] చెప్పనక్కరలేదు కదా. ఇది మహాప్రయత్నము. మా బావ [illegible] పొందుతారో. నాకు మా తల్లిదండ్రులు నా [illegible] ఇచ్చిన ముప్పయి ఎకరాల [illegible] భూమి. ఇతరత్రా [illegible] ఉన్న మా [illegible] కళాశాలకు ఇవ్వాలని ఆరాత్రే సంకల్పించుకొన్నాను. ఆ రోజు రాత్రి బావా నేనూ మేడమీద మాట్లాడుకొన్నప్పుడు చెప్పాను. మా బావ దగ్గరకు వచ్చి నా చేతులు రెండూ పట్టుకొని "నువ్వు శకుంతల చెల్లెలివి. శకుంతలవూ! నా హేమకుసుమాను!" అన్నాడు.

ఆరాత్రి మా బావను నిద్రపోనీయలేదు. నేను నిద్రపోలేదు. నాకు తక్కిన ప్రపంచమంతా లేనేలేదు. నాకు చంద్రుడు లేడు, వెన్నెల లేదు! నాకు నా బావ త్యాగతిమాత్రం ఎగుట!

నా అదృష్టాన్ని నేను నమ్మలేకపోయాను. ఈ ఉత్తమ పురుషుడు నాకు భర్తా? నాది ఎంత ఉత్కృష్ట జన్మ!

ఐరోపీయను పరపీడనం నాశన మవడం తథ్యం; జగత్తులో త్వరలో ధర్మం నెలకొలుపబడి తీరుతుంది అనుకున్నాను.

బావను చూస్తూ అల్లా కూచున్నాను. నా కుర్చీ అతని కుర్చీకి అతి దగ్గరగా జరుపుకున్నాను. ఏదేని వంకతో అతనిచేతులుపట్టి, ఏ మాటలకోరణినో అతని చెంపలు పుణికి, ఏ యాదాలాపననో అతని ఒత్తు నల్లటి జుట్టు నిమిరి, అతని ఒళ్లోకి వాలి, అతని కంఠముచుట్టూ చేతులుచుట్టి, అతిసంతోషం తెలపడానికి అతని నుదురు చుంబించి, శరీరం వెడెక్కి పరవశత్వం అలుముకొనిపోయి, అతని పెదవులను గాఢంగా చుంబించాను.

సేసలు

౨

నా వివాహము చెన్నపట్నంలోనే అయింది—మా చుట్టాలు ఎక్కెక్కడివారూ వచ్చారు. నా వివాహంతోపాటే లోకేశ్వరి వివాహమూ అయింది. ఉదయలగ్నంలో మా వివాహం, లోకేశ్వరి నిశాపతుల వివాహం రాత్రిలగ్నంలో జరిగింది.

లోకేశ్వరి చుట్టాలు, నిశాపతి చుట్టాలు అందరూ కిటకిటలాడిపోయారు. మా మేడ చుట్టుపక్కల మేడలు నాలుగు విడిదలు ఏర్పాటుచేశారు.

ప్రసిద్ధాంధ్రగాయకుల కచేరీలు, నారాయణదాసుగారి హరికథాకాలక్షేపం, కూచిపూడివారి నాట్యం, బాలసరస్వతి నాట్యమూ ఇద్దరు ఉత్తరాది గాయకుల సంగీత సభలు ఈ రెండు పెళ్ళిళ్ళ ఉత్సవాల రోజులలో ఏర్పాటయినవి. చెన్నగరంలో ప్రసిద్ధులందరూ ఈ వివిధసభలకు వేంచేశారు.

నలభీమపాకాల విందు అర్పించారు మా నాన్నగారు. లోకేశ్వరికి వివాహకాలంలో మా నాన్నగారు రెండెకరాల మాగాణి పసుపూ కుంకంక్రింద చదివించారు. వేయిరూపాయల నగలిచ్చినారు.

ఈ వివాహోత్సవాలు జరిగిన మూడు రోజులూ నాకేదో లోకంలో విహరిస్తున్నట్లే ఉంది. అది గంధర్వలోకమో! స్వర్గలోకమో!

మా బావ రాజకుమారుడులా వచ్చి పెళ్ళిపీటలమీద కూర్చునప్పుడు, నా మెళ్ళో మంగళసూత్రం కట్టేటప్పుడు చిరునవ్వుతో మైగుబాళింపులలో మేము ఇరువురము తలంబ్రాలు పోసుకునేటప్పుడు, నేను ఒక లోకోత్తర వధువునని అనుకున్నాను. మా బావ నాకుమాత్రం వినబడేటట్టు "అతివ సతీకకోన్నమితయై విభునావల సేసచల్లె" అని పద్యం చదివినాడు. నాకు చిరునవ్వూ, సిగ్గూ పొంగి పొర్లుకువచ్చాయి.

పెళ్ళిళ్ళయి ప్రథమ గృహప్రవేశానికి మాబావ త్యాగరాజనగరం ఇంటికి వెళ్ళాము.

నిశాపతి లోకేశ్వరులూ మా బావగారింట్లోనే గృహప్రవేశమైనారు. నిశాపతి త్యాగరాజనగరంలో సర్వోదయ పాఠశాల కెదురుగా ఒక చిన్న మేడ కొనుక్కున్నాడు. లోకేశ్వరీనిశాపతీ అక్కడ కాపురం ఉంటారట.

ఈ రోజులలో ఏకరాత్రి వివాహములవలెకాక మా వివాహంతంతు నాల్గురోజులు నడచింది. రెండవరోజున సదస్యమయినది. మూడవరోజున శేష హోమమయినది—శేషహోమమయిన వెనుక నాలుగవనాడు నాకబలి జరిగింది.

అక్కడనుంచి మా బావగారింటికి గృహప్రవేశానికి వచ్చాము. ఆ మరునాటి ఉదయం నన్నలంకరిస్తున్నారు – మా పెద్దవదినెగారు; అప్పుడు బావ లోపలికి వచ్చి "హేమా ఒకసారి ఇల్లారా" అని పిలిచారు. నేను వెంటనే లేచి "ఎందుకూ" అని మా బావదగ్గరకు వచ్చాను.

బావ నన్ను పిలిస్తే, ఏవో దివ్యరాజ్యాలన్నీ నాకు అందినట్లే అవుతుంది.

"అబ్బా! సిగ్గన్నా లేదు అత్తయ్యకు" అంది శారద! పకపక నవ్వుతూ నేను బావవెనకాలే వెళ్ళాను. బావ నన్ను తన శిల్పమందిరములోనికి తీసుకొని పోయారు. అక్కడ మే మిద్దరమూ బుద్ధభగవానునకు ప్రణుతులర్పించాము. నా చేయి పట్టుకుని బావ నన్ను ఆ విగ్రహం వెనకాల ఉన్న గుమ్మందగ్గిరకు తీసుకువెళ్ళినారు.

ఆ తెర ఒత్తిగించి తాళంతీసి, తలుపులు తెరచి, లోపలికి నానడుము చుట్టూ చేయి వేసి తీసుకువెళ్ళినారు.

ఎదురుగా ఒక లోహ పద్మాసనముమీద పంచలోహమూర్తులు రెండు ఉన్నాయి. ఆ విగ్రహాలు రెండూ ఒకేపోలిక కొంచెం తేడా ఉందేమో?

ఒక విగ్రహం నా మూర్తే! రెండవ విగ్రహం మా అక్క ప్రతిమ! ఆ విగ్రహాల ముందు పూజాపరికరాలన్నీ ఉన్నాయి.

అతడా విగ్రహాల ఎదుట మోకరిస్తే నేనూ మోకరించాను. సువాసన ధూపాలలో, వెండిపూవులలో అమరింపబడిన విద్యుద్దీపాలతో ఆ మందిరము దేవ లోకంలోని మందిరంలా ఉంది.

"హేమా! శకుంతలా నువ్వూ నా ఆశయమూర్తులు. శకుంతల నీలో సంపూర్ణరూపంతో ఉంది. మీ ఇద్దరూ ఒకటే! నా సర్వస్వం ఏ అణువూ మినహాయింపుకాక నీకు ఇదివరకే అర్పించుకొన్నా! శకుంతలాపూజ, నీపూజ దినదినమూ చేస్తూనే ఉంటున్నాను. నా సర్వేశ్వరీ, నా కళామూర్తీ! నీతో నేను మానవాభ్యుదయంకోసం మన ప్రేమను అంకితం ఇస్తున్నాను. ఇప్పుడే ఆ అంకితం అంటూ ఆ రెండు విగ్రహాలకూ షోడశోపచారపూజ తన భార్యయైన నాతో కలిసి అర్పించారు.

పూజ అయినతర్వాత మేము ఇద్దరం బావ శిల్ప గృహంలోకి వెళ్ళి కూర్చు న్నాము. మా బావ నే కూర్చున్న సోఫాదగ్గర క్రిందగా కూర్చొని నా ఒళ్లో తలపెట్టి నా నడుంచుట్టూ చేయివేసి, "హేమా! నా ప్రేమలోకాలూ విశ్వాలూ ఆవరించే వెలుగువు. ఆ వెలుగు మధ్యంలోనూ నువ్వే ఆ వెలుగుకు మూలంగానూ నీవే అయివున్నావు! హేమా! నువ్వే శకుంతలవు. నీలో శకుంతల లీనమై పోయింది. నన్ను ప్రేమించవేమో అని ఒక్కొక్కసారి మానవమాత్రుణ్ణవడం చేత అధైర్యంకలిగి సప్తపాతాళాలకీ కుంగిపోయేవాడిని. ఒక్క మాటలోగాని చూపులోగాని నేను ప్రేమిస్తున్నాను అని నీకు తెలియకుండా సంచరిస్తూ,

నిన్ను ప్రతినిమేషమూ, ప్రేమిస్తూ ఉంటిని. నా శిల్పదేవీ! నా కళాపద్మాసనాధిష్ఠానమూర్తీ! ఈనాటికికదా నీయీ భక్తుని అనుగ్రహించావు' అన్నాడు. మాబావ కళ్ళవెంట అమృతమే బాష్పాలై ప్రవహించింది.

'బావా! నువ్వు నన్నెంత మహోత్కృష్టంగా ప్రేమిస్తున్నావో, అంత మహోత్తమంగా నేనూ నిన్ను ప్రేమిస్తున్నాను. నేను పుట్టినప్పటినుంచీ మా అక్కలాగే నిన్నుమాత్రమే ప్రేమించాను కాబోలు. అది ఇప్పుడు నాకు అతి స్పష్టమై, ప్రత్యక్షమైంది' అని నేను సోఫానుంచి దిగజారి మాబావ ఒళ్ళోకి వాలాను.

వెన్నెల ప్రవాహాలు, వెన్నెల తరంగాలు, వెన్నెల మున్నీర్లు, వెన్నెల గభీరాలు విరిగిపడే నీలాల రేఖలు, ఒరుసుకుపోయే నీలాలదూరాలు.

ఆ రాత్రి మేడమీద నేను, నాబావా!

నా బావను ఎంత గాఢంగా చూడగలను? నా బావను ఎంత దగ్గరగా అదుముకోగలను?

ఇద్దరం మా గదిముందు వరండాలో వెన్నెల్లో నుంచున్నాము. మేమిద్దరమూ ఆ వెన్నెల అంతా ఒక్కటిగా చేరిన ఒక్క దివ్యకిరణమైపోయాము.

“ఓం అంతోమాసద్గమయ, తమసోమాజ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతం గమయ!”

సంపూర్ణం